3268

రాత్రిభీష్టవృష్టిర్ఘ సస్యవృద్ధి ఫలాదిభిః । అథమేఘఫలం । మహా వాయోర్విసరణాన్మేఘో ఘోరం మహాభయం । ఫలంతి సర్వధాన్యాని వాయుమేఘస్య లక్షణం॥

అథరాజాదీనాంఫలాని:— రాజ్ఞో భౌమస్యఫలం। వాతోద్ధతో వహ్ని తి ప్రచండోదవాత్య లం గ్రామపురాన్యవాని। నవారి ముంచంతి ఘనాస్తవ [illegible] యుద్ధం నృపాణాంచితి [illegible] నాథే। ఇదంఫలం పాంచాల సౌరాష్ట్ర విదర్భదేశేషు ప్రశస్తం। మంత్రిణః కుజస్యఫలం। పురగ్రామ వనాదీన్ దహ్యంతే వహ్నినా భృశం। మందవృష్టిర్భవేద్యుద్ధం, మంత్రి స్యాద్భూమినందనః। ఇదం ఫలం పౌండ్రకళింగదేశయోః ప్రశస్తం। రాజమంత్రిత్వైకస్యఫలం। స్వయం రాజాస్వయంమంత్రిః యస్మిన్నబ్దే యథాభవేత్ ॥ చోరాగ్ని శస్త్ర భాధైశ్చ పీడ్యంతే భూభుజాదయః । సేనాధిపతేః కుజస్యఫలం॥ వహ్నిబాధా గ్రామేచరః క్షితౌస్సకలాజనాః । అన్యంత యుద్ధం భూపానాం భౌమే సేనాధిపే సతి। ఇదంఫలం సర్వదేశేషు ప్రశస్తం। సస్యాధిపతేః శుక్రస్యఫలం॥ జలధాన్యాని సర్వాణి స్థలధాన్యానియా నిచ। పాండుభూమిషు ఫలితా శుక్రే సస్యాధిపే సతి, ఇదంఫలం సర్వ దేశేషు ప్రశస్తం । ధాన్యాధిపతే [illegible] స్యఫలం। మధ్యవృష్టిర్మ [illegible] సస్యంమేఘవాహేన [illegible] త్రాసస్సర్వ నృపాణాంచబుధే ధాన్యా [illegible] పేసతి । ఇదంఫలం సర్వదేశేషు ప్రశస్తం । అర్ఘాధిపతే శ్చంద్ర స్యఫలం। సువృష్టి [illegible] వృష్టిసు [illegible] । మహతీ [illegible] వృద్ధిశ్చ [illegible] । ఇదంఫలం సర్వదేశేషు ప్రశస్తం। మేఘాధిపతే శ్చంద్రస్యఫలం॥ సువృష్టి స్సర్వదేశానాం [illegible] । బహుక్షీర [illegible] । [illegible] ఫలం [illegible] స్వల్ప [illegible] । ఇదంఫలం సర్వదేశేషు ప్రశస్తం [illegible] స్యఫలం। [illegible] । ఇదంఫలం [illegible] దేశయోః ప్రశస్తం। నీరసాధిపతే శుక్రస్యఫలం। కస్తూరాగరు గంధానాం [illegible] శుక్రే నీరస నాయకే। ఇదంఫలం [illegible] ప్రశస్తం। [illegible] శుక్రస్యఫలం। వసుధాధన ధాన్యాఢ్యా ద్విజా [illegible] । సర్వేషాం క్షేమ [illegible] ।

[illegible] స్యఫలం। వర్ధంతి శూకధాన్యాని ఫలితా వృక్ష జాతయః। బహుక్షీర [illegible] భృగుః [illegible] ఫలం। మంగళాని [illegible] కామంద బుద్ధయః తిలమాష [illegible] ఫలితాని భవంతిహి । గ్రామపాలకః కుజస్యఫలం। గ్రామాణాం పాలకే భౌమే గ్రామా స్యుర్వహ్ని [illegible] వృష్టిజనితా పీడాస్యాత్ప్రచురో భువి। దైవజ్ఞస్య చంద్రస్యఫలం। సంపూర్ణ సస్యా వసుధా ఫలితా వృక్షజాతయః. మహావృష్టి [illegible] చంద్రే దైవ జ్ఞనాయకే। ఇమాని పురోహితాది ఫలాని స [illegible] దేశేషు ప్రశస్తాని। పశు నాయకస్య శ్రీకృష్ణస్యఫలం। పశువృద్ధి సుభిక్షంచ బహుసస్యార్ఘ వృద్ధయః సంపూర్ణతృణ వృష్టిశ్చ గోపాలే పశునాయ [illegible] గ్రంథాం తరే పశునాయకస్య యమస్యఫలం। అనర్ఘమల్ప వృష్టి [illegible] స్వల్ప క్షీరం తృధాన్యణం। పశుపీడా భవే [illegible] నాయకః॥ దండనాయకస్య [illegible] స్యఫలం । గ్రామారణ్య వనాదీని వహ్నినా దహ్యంతే భృశం రోగపీడా ప్రజానాం [illegible] దండాధిపే సతి।

అథ ఆర్ద్రాప్రవేశకాల ఫలాని:— అస్మిన్నబ్దే జ్యేష్ఠ శుక్ల నవమీయుక్త దశమ్యాం సోమవాసరే చిత్రానక్షత్రే చతుః పంచాశద్ఘటికా వేళాయాం పరిఘనామయోగే తైతులకరణే భానో రార్ద్రానక్షత్రే ప్రవేశత్వాత్తత్ఫలాని- కాలఫలం । రాత్రౌ సస్యాభి వృద్ధయే । తిథిఫలం । దశమ్యాం శుభ సంప్రోక్తం । వారఫలం। సోమ వారే సుభిక్షకృత్ । నక్షత్రఫలం । చిత్రాయాం చిత్రధాన్యదః। యోగఫలం । పరిఘేచా [illegible] నాశస్యాత్ । కరణఫలం । తైతులే శుభకృద్భవేత్ । అథ భరణ్యాది మండలఫలం। వృష్టినాశః॥

మేషసంక్రాంతి ఫలం:— అస్మిన్నబ్దే [illegible] త్రికృష్ణపక్షు [illegible] ద్దశ్యాం భౌమవాసరే రేవతీనక్షత్రే త్రింశద్ఘటికావేళాయాం భానో [illegible] మేషప్రవేశత్వాత్తత్ఫలం । [illegible] మేషసంక్రాంతి [illegible] ఫలం [illegible] । [illegible] ంతరే । సాయంకాలే సువృష్టిస్యాద్రాత్రౌ సస్యాభి వృద్ధయే । [illegible] చోరభయాదం । [illegible] నాశనం । [illegible] త్యాం శుభదం ప్రోక్తం [illegible] సంక్రాంతి [illegible] ఫలం । ఇదంఫలం [illegible] దేశయోః ప్రశస్తం॥

జ్యేష్ఠ [illegible] ప్రతిపత్ప్రవృత్తి [illegible] ఫలం ॥ [illegible] యుద్ధా [illegible] । సస్యాః [illegible] । [illegible] । అష్టమ్యాం [illegible] ఫలం ॥ [illegible] ।

[illegible] తిథిఫలం ॥ [illegible] స్యాద్దశమీ రోహిణీయుతా- [illegible] చతుష్టయం [illegible] ప్రశస్తం ॥ అస్మిన్ వత్సరే [illegible] ప్రవేశే [illegible] పశువృద్ధిః సుభిక్షం [illegible] పశుపీడా [illegible] ంప భవితు మర్హతి॥

అథ కుజచారఫలం:— [illegible] తాం [illegible] చేత్ । తథాకరోతి భూమానుః దుర్భిక్ష కలహప్రదః। నైఋతి [illegible] రోహిణీమా [illegible] ప్రచ్ఛన్న వృష్టిదో భౌమః రోహిణీయామ్యగోపిచా । శుభద స్సర్వసస్యానాం [illegible] గాయీ ధరాసుతః । యామ్యగో [illegible] ఫలదో [illegible] నృణాం ॥ ఇత్యాదినా రోహిణీ మృగశీర్ష యో సంచారకాలే సువృష్టి ర్భవతి । ఆర్ద్రా ఆశ్లేషయో స్సంచారకాలే అనావృష్టిః । అస్మి

...నక్షత్రాత్ ...నక్షత్రే నక్షత్రాత్ ద్వాదశే వక్రం॥ తదుక్తం। యథా త్రయోదశే ధిష్ణ్యే వక్రే ...శే। తద్వక్రం వ్యాళసంజ్ఞశ్చ వహ్నిభీతి ప్రదః॥

గురుచారఫలం.— ...జనైర్ధాత్రీ సంపూర్ణా వృష్టిభిః। ... కుంభగతే వీరగోగాశ్చ ...ఫలం చైత్ర శు ౧౦ ప్రభృతి తద్వైశాఖ అష్టమీ ...తదుపరి ఆశ్వయుజ శు ౩ సోమవార పర్యంతం అతిచార ...రాశి స్థితిఫలం— నానావిధోద్యాన లోకాః సస్య మహో... సుభిక్షయా ద్విశ్యః। మీనస్థితే దేవగురౌ ధరిత్రీ ... క్షితిశా నాశ్చ॥ తత్ప్రభృతి మార్గశిర శు ... పర్యంతం వక్ర ...రాశి స్థితి ఫలం పూర్వమేవోక్తం॥ తదుపర్యబ్దాంతం ...రాశి స్థితిఫలమేవ॥

...శనైశ్చర చార ఫలం — ... మాళవ దేశేషు ఇదంఫలం। అబ్ద ప్రభృతి చైత్ర బ ౧౦ తదుపరి ఆర్ద్రా నక్షత్ర స్థితిఫలం। ఆర్ద్రాగో ... తైలిక నాశకృత్। ఇదంఫలం। ... బ ౧౧ ప్రభృతి ... పర్యంతం॥ తదుపరి మాఘ బ ౧౧ పర్యంతం పునర్వసు ...ఫలం। నందనా... దేశస్థానాం వినాశః। తదు... ఆర్ద్రా నక్షత్ర స్థితిఫలం పూర్వమేవోక్తం। అథ రాశి ... యుగ్మస్థితే ... జాయేత సస్య ... సువృష్టిః। నష్టాశ్చ తైలిక ... రజకాశ్చ చోరాః ... దరదాశ్చ సురాష్ట్ర దేశాః॥

అథ గురు శుక్రయో మౌఢ్య నిర్ణయః.— ... ౧౩ ప్రభృతి ఆశ్వయుజ శు ౧౪ పర్యంతం శుక్రాస్తమిత మౌఢ్యః॥ ఫాల్గుణ బ ౬ ప్రభృతి అబ్దాంతం గురుమౌఢ్యః॥

అథ పుష్కర నిర్ణయః:— అస్మిన్నబ్దే మార్గశిర బ ౩ ...రే శుద్ధ... ప్రాణహితానద్యాః పుష్కరప్రవేశః॥

మకరసంక్రాంతిఫలం:— ఏతత్సంవత్సర పుష్య శు ౧౦ ...రే భరణీనక్షత్రే సాధ్యనామక యోగే తైతులకరణే ... కిం చిదూనాష్ట ఘటికా వేళాయాం భానోర్మకరసంక్రమణత్వాత్తత్ఫలం॥ త్రిశీర్షం ద్విముఖం చైవ పంచవక్త్రం త్రిలంబకర్ణం రక్తవంతం లంబభ్రూ దీర్ఘనాసికం। అష్టబాహుం ...చవిక్రృతం కృష్ణవర్ణకం। శతయోజన ...విస్తీర్ణం ద్వావృతం స్త్రీరూపం సువిజ్ఞేయం సంక్రాంతేః పురుషలక్ష... పురుషస్య మిశ్ర నామధేయః। శంఖోదక స్నానం- పీతాంబరధారణం। రోచనగంధం। మల్లికాపుష్పధారణం। వజ్రభూషణం। అయః ...పాత్ర యుక్తి అపూపాహారం। జంబూఫలభక్షణం। దండా...ధారణం। నీలఛత్రం। ...వాహనం। సుప్తస్థితి-విస్మయచేష్టా- దిగ్గమనం। వాహనఫలం ... నాశనం। ...ఫలం సుఖప్రదం। ...ఫలం శుభంభవతి। ...ఫలం శుభప్రదం। భూషణఫలం వృష్టివినాశనం। పాత్రఫలం శుభదంభవతి। ... స్ఫోటక భయంభవతి। భక్షణఫలం శుభప్రదం। ఆయుధఫలం। దానాంపీడా। ఛత్రఫలం మహీపాలహాని॥

వాహనఫలం ఖరాణాంనాశః। సుప్తఫలం శుభంభవే... ఫలం విస్మయంత్వశుభం భవేత్। యానఫలం। పశ్చిమాభిముఖ... రనావృష్టిర్భవిష్యతి। పక్షఫలం। పుష్యమాసే యథా శుక్లే మకరే। హాహాకారం జగత్సర్వం దుర్భిక్షం డామరాంబరం। ... జనానురాగం। గ్రంథాంతరే। దశమ్యాం శుభదం భవతి। వాసరఫలం। క్షేమం। ఆరోగ్యం। సువృష్టిః। గ్రంథాంతర ఫలం మహా... ఫలం। పూర్వాహ్నే నృపహాని। లగ్నఫలం। రోగసమ... ముహూర్త ఫలం తామసఫలం భవతి। సంక్రాంతి పురుష ద్రవ్యం న వృద్ధిదం। తస్మాత్సర్వ ప్రయత్నేన వస్త్ర ద్రవ్యం నివృ... ఏతహూలోక్య నిశ్చితఫలం తృణాది సర్వ సస్యాంతం సస్యాంశఫ...

అథ చాంద్రమాణార్ఘాః॥ చైత్ర। నిజ వైశాఖ। భాద్రపదేషు। ఫాల్గుణ మాసేషు అర్ఘః॥ అధిక వైశాఖ ... జ్యేష్ఠ ఆషాఢ। శ్రావణ। ఆశ్వయుజ। కార్తిక మార్గశిర। మాఘమాసేషు సమార్ఘః॥

సౌరార్ఘః॥ మేష మిథున తులా మకరేషు మీనే ... వృషభ। కటక। సింహ కన్యా కుంభమాసేషు అర్ఘః। ధనుర్మాసేషు సమార్ఘః॥

అథ కందాయాని.

అ	భ	కృ	రో	మృ	ఆ	పు	పుష్య	ఆశ్లే	మ	పు	ఉ	హ	చి	స్వా
౬	౧	౪	౭	౨	౫	౦	౩	౬	౧	౪	౭	౨	౫	౦
౦	౧	౨	౦	[illegible]	౨	౦	౧	౨	౦	౧	౨	౦	౧	౨
౩	౧	౪	౨	౦	౩	౧	౪	౨	౦	౩	౧	౪	౨	౦

వి	అనూ	జ్యే	మూ	పూ	ఉ	శ్ర	ధ	శ	పూభా	ఉభా	రే
[illegible]	౬	౧	౪	౭	౨	౦	౩	౬	౧	౪	౭
౦	౦	౨	౦	౧	౨	౧	౨	౦	౧	౨	౦
౩	౧	౪	౨	౦	౩	౪	౨	౦	౩	౧	౪

కందాయఫలం, విషమేత్వర్థలాభ స్యాత్సమేతు సమతా భవేత్। శూన్యే శూన్యమాప్నోతి త్రైతత్కందాయ లక్షణం। ఆది శూన్యే మహావ్యాధి। మధ్య శూన్యే మనోవ్యథా। అంత్య శూన్యే ఫలం స్వల్పం త్రి శూన్యే నిష్ఫలం భవేత్॥

ఆదాయవ్యయాః.

మేష వృశ్చికయోః ఆ ౮ వ్యయః ౧౪	సింహస్యాదాయః ౨ వ్యయః ౧౪
వృషభ తులయోరాదాయః ౨ వ్యయః ౨	మకరకుంభయోరాదాయః ౧౪ వ్య ౧౪
[illegible]	[illegible]

అశ్విన్యాదీనాం సంవత్సర ఫలాని.

అశ్విని పుష్య స్వాతి అభిజిదానాం రాజపూజ్యం॥
భరణ్యాశ్లేష విశాఖ శ్రవణానాం యుద్ధం॥
కృత్తికా మఖా అనూరాధ ధనిష్ఠానాం భూమనం॥
రోహిణి పూర్వ ఫల్గుని జ్యేష్ఠా శతతారాణాం రోగం॥
మృగశీర్షోత్తరామూలా పూర్వాభాద్రాణాం ఆయువ్యం॥
ఆర్ద్రహస్త పూర్వాషాఢోత్తరా భాద్రాణాం అర్థలాభః॥
పునర్వసూ - చిత్రోత్తరాషాఢ రేవతీనాం మనస్తాపః॥

దేశారిష్టయోగాః:— అస్మిన్నబ్దే రాజమంత్రిత్వ మంగారకస్య సంభవాత్తదుక్తం। స్వాఙ్గం రాజాస్వయం మంత్రి యస్మిన్నబ్దే యదాభవేత్ చోరాగ్ని శస్త్రభాయైశ్చపీడ్యంతే భూభుజాదయః। అబ్దప్రభృతి నిజవైశాఖశు ౧ పర్యంతం కుజగుర్వోరేక రాశిస్థితిదోషః అషాఢ బ ౧౨ ప్రభృతి భాద్రపద శు ౧౫ పర్యంతం శన్యాంగారకయోరేకస్థితిదోషః। పుష్య శు ౮ ప్రభృతి అబ్దాంతం కుజవక్రదోషః। కార్తిక శు ౧౫ ప్రభృతి మార్గశిర శు ౧౩ పర్యంతం కుజగుర్వోస్సమసప్తకదోషః। ఏతేషాంఫలం। అథాధనుర్మేష వృషాలిసింహే ధరాసుతసూర్య సుతేచవక్రే। హయాంశ్చనాగాంశ్చ నరాంశ్చ గోకులంత్రి భాగశేషం కురుతేవసుంధరాం। యథారాశౌ సౌరీసుర రాజమంత్రీ యద్యేకరాశౌ కుమసుస్తకేవా। అవంతి లంకా పురమధ్య దేశేషుథాభయం శస్త్రభయం నరాణాం॥

వర్షయోగాః చైత్రమాసః:—చైత్ర శు ౯ ప్రభృతి యీ శు ౧౪ పర్యంతం చంద్ర కుజ గురు బుధ శుక్రాణాం సౌమ్య సుధా జలనాడీ సంచారాత్తదితరో వాతాంతి వాతనాడీ సంచారాచ్చ ప్రచండ వాయునాసహా వృష్టిర్భవతి। ఏద్యవహుళ ౮ ప్రభృతి బ౧౨ పర్యంతం సూర్యశ్శనో ర్దహనవాడీ సంచారే విద్యమానేపి కుజ గురు శుక్ర చంద్ర మసాం సౌమ్యసుధాజల మేఘనాడీ సంచారాద్వృష్టిర్భవతి॥

అధికవైశాఖమాసః ఈ శు ౨ ప్రభృతి ౯ పర్యంతం గురు చంద్ర శుక్రాణాం జలనాడీ సంచారాదితరేషాం వాతాతి వాతదహన నాడీ సంచారేవిద్యమానేపితత్ర తత్రవాయునా సహ వృష్టిర్భవతి తదుపరిమాసాంతం పశ్చిమవాయు రత్యుష్ణంభవతి॥

నిజవైశాఖమాసః:—ఈ శు ౬ ప్రభృతి ౯ పర్యంతం చంద్రగుర్వో ర్జలనాడీ సంచారాద్గురుణా చంద్రదృష్టిత్వాత్తదితరేషాం దహనాతి వాతవాతనాడీ సంచారే విద్యమానేపి వాయు నాసహ వృష్టిర్భవతి అనయావృష్ట్యా ఉత్తరత్రసస్యాభి వృద్ధిర్భవతి।

జ్యేష్ఠమాసః:—ఈ శు ౧ ప్రభృతి శు ౮ పర్యంతం చంద్రగుర్వోరేకనాడీ సంచారాత్క్వచి ద్వృష్టిర్భవతి। త్వదితరేషాం ...షాంచ వాతాతివాతదహననాడీ సంచారాదతీవ వాతాతపవృద్ధి ర్భవతి. బ ౧౪ ప్రభృతి అమావాస్యపర్యంతం బుధ శుక్ర చంద్ర మసాం మేఘనాడీ సంచారాద్వాయు ... వృష్టిర్భవతి॥

ఆషాఢమాసః:—ఈ శు ౧౪ ప్రభృతి ౨ ౪ పర్యంతం కుజేతరాణాం సర్వేషాం గ్రహాణాం సుధా జలమేఘనాడీ సంచారాత్ ... చంద్రమసా ఏకనాడి స్థితవశాత్సమాగాచ్చ అతీవ ...

...మాసాంతం కుజేతర గ్రహాణాం సుధాజలసౌమ్యనాడీ ... చంద్రయోగ కాలేషు సువృష్టిర్భవతి॥

శ్రావణమాసః:—ఈ శు ౧ ప్రభృతి శు ౯ పర్యంతం బుధ శుక్ర సమాగమవశాత్కుజ గురురహితానాం గ్రహాణాం సుధాజల నాడీసంచారాచ్చసు వృష్టిర్భవతి ఈ శు ౧౨ ప్రభృతి ఈ బ ౪ పర్యంతం చంద్రమసో జలరాశిస్థితివ శాద్రవి బుధ శుక్ర శశినాం సౌమ్య సుధాజల నాడీ సంచారాత్తదితరేషాం దహనసీమ నాడీసంచారే విద్యమానేపి వృష్టిర్భవతి॥

భాద్రపదమాసః:—భాద్రపద శు ౧౦ ప్రభృతి యీ బ ౩ పర్యంతం బుధేతరాణాం గ్రహాణాం సౌమ్యసుధాజల మేఘ నాడీ సంచారాద్వాయునాసహ వృష్టిర్భవతి। తదుక్తం। నాగశ శనుధాప్రాప్తావేకనాడీగతేభువి జలరాశిగతే చంద్రేసుస్యాద్ధేకార్ణవం జగత్। ఇతి। ఈ బ ౯ ప్రభృతి ఈ బ ౧౫ పర్యంతం కుజగురు శశినాం మేఘజలనాడీ సంచారాత్తదితరేషాం వాతాతివాతనీరస నాడీ సంచారే విద్యమానేపి జలచంద్రవశాద్వృష్టిః॥

ఆశ్వయుజమాసః:—ఈ శు ౧౩ చంద్రగుర్వోరేక నాడీ యోగాదితరేషాం దహనాతి వాతనాడీసంచారే విద్యమానాపి వృష్టిర్భవతి। ఈ బ ౭ ప్రభృతి దశమీ పర్యంతం చంద్రాంగారక సౌమ్యజల నాడీసంచారాద్వృష్టిర్భవతి। ఏకనాడీ సమారూఢ చంద్రమా ధరణీసుతౌ। యథా చంద్ర స్తథా ... కుర్యాదేకార్ణవం మహత్

కార్తికమాసః:—శుద్ధ ... మ్యాం చంద్రగుర్వోరేకనాడీ సంచారాద్వృష్టిః। అస్మిన్ మాసే కుజగురు శశినాం జలామృతనాడీ సంచారాత్తదితరేషాం దహనాతివాత నాడీసంచారే ...మానేపి జలరాశౌ చంద్రేగతే సతితత్రత త్రవృష్టిస్సంభవతీతి వాచ్యం। మార్గశిర పౌష్యమాఘమాసేషు ఫాల్గుణమాసే చగుర్వస్తమానాంగారకచలన శనివక్రాదిషు తత్ర తత్ర వృష్టిర్భవతి। తదుక్తం। గురావస్తంగతే వృష్టి వృష్టి స్యాద్భార్గవోదయే చలత్యంగారకే వృష్టిస్త్రీ ... వృష్టిశ్శనైశ్చరః॥

పంచాంగశ్రవణ ఫలం:—దైవజ్ఞః పూజనీయోసౌ। హితార్థం స్వస్యవైనృప। తస్మాత్సంపూజ్య దైవజ్ఞం శృణుయాచ్ఛత ... ం। సంవత్సరఫలం సమ్యగ్యత్ఫలిన్యోత్యేక మానసః। తస్య సర్వేగ్రహాస్తస్మిన్నబ్దే సత్ఫలదాయకాః యత్ఫలిన్యోతిమధు శుక్ల పక్ష కేవలం సాధనచివాదికం ఫలం। ప్రాప్నుయాద్యుక్తముక్త విగ్రహాశ్చాయుర్వృద్ధి మతుల ... సుఖం। కవ్యాకనీ కాంచనదిగ్గజానాం గవాసహస్రం సకలం ద్విజేభ్యః। దత్తాత్ఫలం యల్లభతే మనుష్యస్తత్ఫలాన్యబ్దఫలం శృణోతు॥

సూర్యునియొక్క ఉదయాస్తమయ కాలములు.

మాసము	తేదీ	ఉదయం ఘం	ఉదయం ని	అస్తం ఘం	అస్తం ని	మాసము	తేదీ	ఉదయం ఘం	ఉదయం ని	అస్తం ఘం	అస్తం ని
చైత్రము	౧	౬	౪	౬	౧౪	ఆశ్వయుజ	౧	౫	౫౬	౫	౫౪
	౧౦	౫	౫౭	౬	౧౫		౧౦	౬	౦	౫	౪౪
	౨౦	౫	౫౧	౬	౧౮		౨౦	౬	౨	౫	౩౭
	౩౦	౫	౪౪	౬	౨౦		౩౦	౬	౫	౫	౩౩
వైశాఖ	౧	౫	౪౪	౬	౨౦	కార్తీక	౧	౬	౬	౫	౨౮
	౧౦	౫	౪౧	౬	౨౨		౧౦	౬	౧౦	౫	౩౦
	౨౦	౫	౩౭	౬	౨౬		౨౦	౬	౧౫	౫	౨౭
	౩౦	[illegible]	౩౬	౬	౨౬		౩౦	౬	౨౧	౫	౨౭
జ్యేష్ఠ	౧	౫	౩౬	౬	౩౦	మార్గశిర	౧	౬	౨౨	౫	౨౭
	౧౦	౫	౩౬	౬	౩౨		౧౦	౬	౨౮	౫	౩౦
	౨౦	౫	౩౭	౬	౩౫		౨౦	౬	౩౨	౬	౩౫
	౩౦	౫	౩౬	౬	౩౮		౩౦	౬	౩౫	౫	౩౬
ఆషాఢ	౧	౫	౩౬	౬	౩౮	పుష్య	౧	౬	౩౧	౫	౪౬
	౧౦	౫	౪౨	౬	౩౮		౧౦	౬	౩౫	౫	౫౫
	౨౦	౫	౪౬	౬	౩౬		౨౦	౬	౩౮	౬	౦
	౩౦	౫	౪౭	౬	౩౨		౩౦	౬	౩౭	౬	౫
శ్రావణ	౧	౫	౪౬	౬	౩౧	మాఘ	౧	౬	౩౭	౬	౫
	౧౦	౫	౫౧	౬	౨౮		౧౦	౬	౩౫	౬	౧౧
	౨౦	౫	౫౩	౬	౨౨		౨౦	౬	౩౩	౬	౧౪
	౩౦	౫	౫౫	౬	౧౫		౩౦	౬	౨౬	౬	౧౬
భాద్రపద	౧	[illegible]	౫౬	౬	౧౪	ఫాల్గుణ	౧	౬	౨౬	౬	౭
	౧౦	౫	౫౬	౬	౭		౧౦	౬	౧౬	౬	౧౦
	౨౦	౫	౫౮	౫	౫౬		౨౦	౬	౧౨	౬	౧౨
	౩౦	౫	౫౭	౫	౫౨		౩౦	౬	౪	౬	౧౫

అమృతయోగములు.

ఆ॥ రో-ఉత్తర-ఉత్తరాషాఢ-ఉత్తరాభాద్ర-హస్త-రే-శ్రవ-[మూల.

సోమ॥ మృగ-స్వాతి-రేవతి-పున-శ్రవ.

మం॥ రోహి-మూల-అశ్వ-ఉఫ-ఉషా-ఉభా.

బు॥ పూవ-పుష-పూభా-కృ-ఉఫ-ఉసా-ఉభా.

గు॥ అశ్వ-పుష్య-స్వా-మి.

శు॥ మూ-హ-రే-అశ్వ-అనూ-స్వా-ఉఫ-ఉషా-ఉభా.

శ॥ మ-స్వా-కృ-రో-శత.

మరణయోగములు.

ఆ॥ అనూ-జ్యే-మ-విశా-ధని.

సో॥ విశా-కృ-మ-పూభా-ఉపా.

మం॥ శత-ఆర్ద్ర-వి-పూభా.

బు॥ ధని-మూల-రే-అశ్వ-హ.

గు॥ మ-రో-శత-ఆర్ద్ర-వి-పుష

శు॥ పుష్య-రో-జ్యే-శ్ర-అ-ను.

శ॥ ఉఫ-హ-చి-ఉషా-పూభా-ఉభా-రే

రాహుకాలం మొదలైనవి.

సూర్యో 6 ఘం॥లు అన్యోన్య గంటలకు.

వారములు.	రాహుకాలం మొదలు	రాహుకాలం వరకు	గుళిక కాలం మొదలు	గుళిక కాలం వరకు
ఆదివారము	$4\frac{1}{2}$	6	3	$4\frac{1}{2}$
సోమవారము	$7\frac{1}{2}$	9	$1\frac{1}{2}$	3
మంగళవారము	3	$4\frac{1}{2}$	12	$1\frac{1}{2}$
బుధవారము	12	$1\frac{1}{2}$	$10\frac{1}{2}$	12
గురువారము	$1\frac{1}{2}$	3	9	$10\frac{1}{2}$
శుక్రవారము	$10\frac{1}{2}$	12	$7\frac{1}{2}$	9
శనివారము	9	$10\frac{1}{2}$	6	$7\frac{1}{2}$

15-0-0

శంకుస్థాపనాది ముహూర్తములకు శుభమైన తిథివారనక్షత్రములను తెలియుచేయు పత్రము.

ముహూర్తము పేరు.	తిథులు.	వారములు.	నక్షత్రములు.	లగ్నములు	విశేషములు.
శంకుస్థాపనం	౩-౫-౭-౧౧-౧౩	బు-గు-శు	రో-మృ-హ-రే-అనూ-ఉ.ఫ-పుష్య-శ్ర-పున-ధ-శ-అశ్వ-స్వా	వృ-క-కుం-మీ	[illegible] శుద్ధి
గృహప్రవేశం	౩-౫-౭-౧౩-౧౫-౧౦-౨	బు-గు-శు-సో	అశ్వ-రో-మృ-పున-పుష్య-ఉ.ఫ-స్వాతి-అనూ-శ్ర-ధ-శత	వృష-సింహ-వృశ్చి-కుంభ-మి-క-ధ-మీ	[illegible]శుద్ధి
[illegible]షేకం	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	అశ్వ-రో-ఉ.ఫ-హ-స్వా-అనూ-మూల-ఉ.షా-శ్ర-శ-ఉ.భా	వృ-మి-కన్యా-సిం-తు-ధను-కుం-మీ	లగ్నశుద్ధి
గర్భాధానం	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	రో-ఉ.ఫ-హ-స్వాతి-అనూ-ఉ.షా-శ్ర-శత-ఉ.భా-ధని-మృగ	వృ-మి-క-సిం-తు-ధను-కుంభ	లగ్నశుద్ధి-సప్తమమందు పాపగ్రహములు లేకుండుట. పర్వవర్జనముగా
పుంసవనం	౨-౩-౫-౭-౧౩-౧౫-౧౦	సో-బు-గు-శు	అశ్వ-రో-మృగ-పున-పుష్య-ఉ.ఫ-హ-చి-స్వా-అనూ-మూ-ఉ.షా-శ్రవ-ధ-శ-ఉ.భా-రే	మి-ధ-మ-మీ	నవమశుద్ధి-మూడవమాసం
సీమంతం	౨-౩-౫-౭-౧౦-౧౩-౧౫	ఆ-మం-గు	అశ్వ-రో-మృ-పున-పుష్య-ఉ.ఫ-హ-చి-స్వా-అనూ-మూ-ఉ.షా-శ్ర-ధ-శ-ఉ.భా-రే	మే-[illegible]-మీ	౪-౬-౮ మాసములు నవమశుద్ధి
జాతకర్మ	౨-౧-౫-౭-౧౧-౧౩	సో-బు-గు-శు	రో-ఉత్త-ఉత్తరాషాఢ-స్వా-పున-శ్ర-ధని-శత-అశ్వ-హస్త-పుష్య-అనూ	వృ-తు-మి-క-ధను-మీన-కటక	అష్టమశుద్ధి
నామకరణం	౨-౩-౫-౭-౧౧-౧౩	సో-బు-గు-శు	అశ్వ-రో-ఉత్తరాత్రయం-స్వా-పున-శ్ర-ధ-శ-అశ్వ-హస్త-పుష్య-అనూ	వృ-తు-మి-కన్యా-ధను-మీన-కటక	అష్టమశుద్ధి
డోలారోహణం	౨-౩-౫-౭-౧౧-౧౩	సో-బు-గు-శు	అశ్వ-రో-మృ-ఉత్తరాత్రయం-పున-హ-చి-స్వా-వి-అనూ	వృ-మి-కన్యా-క-తు-ధను-మీ	౧-౩-౫ మాసములం శుభం అష్టమశుద్ధి
అన్నప్రాశనం	౨-౩-౫-౭-౧౦-౧౩	సో-బు-గు-శు	అశ్వ-రో-మృ-పున-పుష్య-ఉత్తరాత్రయం-హ-చి-స్వా-అనూ-శ్ర-ధ-శత-రే	వృ-మి-కన్యా-క-తు-ధను-మీ	పురుషులకు ౬-౮-౧౦ మాసములయందును స్త్రీలకు ౫-౭-౯ మాసములు శుభం దశమశుద్ధి, లగ్నమందు [illegible] గ్రహములు [illegible]
కర్ణవేధః	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	అశ్వ-మృ-పున-పుష్య-హ-చి-స్వా-అనూ-శ్ర-ధ-శ-రే-ఆర్ద్ర-ఉత్తరాత్రయం	వృ-మి-కన్యా-క-తు-ధ-మీ	౬-౮ మాసములయందు శుభం అష్టమశుద్ధి
కేశఖండనం	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	అశ్వ-మృ-పున-పుష్య-హ-చి-స్వా-శ్ర-ధ-శ-రేవతి	వృ-మి-కన్యా-క-తు-ధ-మీ	ఉత్తరాయణం - పూర్వాహ్ణం
అక్షరస్వీకారము	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	అశ్వ-పున-పుష్య-హస్త-చిత్త-అనూ-శ్ర-ధ-రేవతి	మే-కన్యా-తు-మ	ఉత్తరాయణం-గేవ సం॥ అష్టమశుద్ధి-సూర్యుడు చరస్థిరరాసులయందుండగా
విద్యారంభః	౨-౩-౫-౭-౧౦-౧౧-౧౩	ఆ-సో-బు-గు-శు	అశ్వ-మృ-ఆర్ద్ర-పున-పుష్య-ఆశ్లే-పూర్వాత్రయం-హ-చి-స్వా-అనూ-మూ	మే-కన్యా-తు-మ	అనధ్యయనములను విడచిపెట్టవలెను శస్త్రవిద్యాభ్యాసమునకు - ఆది-మంగళవారములు - శుభం
ఉపనయనం	౨-౩-౫-౭-౧౦	బు-గు-శు	అశ్వ-రో-మృ-పున-పుష్య-ఉత్తరాత్రయం-హ-చి-స్వా-శ్ర-ధ-శత		అష్టమశుద్ధి - లగ్నమందు పాపగ్రహములు లేకుండుట-పూర్వాహ్ణము

ముహూర్తముపేరు.	తిథులు.	వారములు.	నక్షత్రములు.	లగ్నములు.	విశేషవిధులు.
వివాహం	౨-౩-౫-౭-౧౦ ౧౩	బు-గు-శు	రో-మృ-మ-స్వా-హ-అనూ-శ్ర-రే-ఉత్తరాత్రయం-మూల-అనూ	వృ-మి-కర్కా-కన్య-తు-ధను-మీ-మే	సప్తమశుద్ధిః
కంఠకధారణం	౩.౫.౭-౧౦-౧౩	సో-బు-గు-శు	అశ్వి-పున-పుష్య-ఉత్తరాత్రయం-హస్త-చి-స్వా-అనూ-శ్ర-రే	వృ-మి-కర్కా-క-తు-మ-కు-ధ	పూర్వాహ్ణమందు శుభము
నవవస్త్రధారణము	౨-౩-౫-౭-౧౦ ౧౧-౧౩	బు-గు-శు	అశ్వి ఉత్తర-ఉత్తరాషాఢ-ఉత్తరాభాద్ర-హ-చి-స్వా-అనూ-శ్ర-ధ-శత-రే-	వృ-మి-కర్కా-క-తు-ధ-మీ-మ-కుం	తృతీయశుద్ధిః
ప్రయాణ	౨-౩-౫-౭-౧౦ ౧౩	సో-బు-గు-శు	మృ-అశ్వి-పుష్య-పున-హ-అనూ-శ్ర-మూ-ధ-రేవతి	మే-వృ-క-క-తు-ధను-మీనం-మకర	పంచమశుద్ధిః-వారశూల-తిథిశూల-నక్షత్రశూలలుకల దిక్కులు వదలిపెట్టవలె
[illegible]	౨-౩-౫-౭-౧౦ ౧౩-౧౫	సో-బు-గు-శు	రో-పుష్య-ఉత్తరాత్రయం-హ-అనూ-శ్ర-శత-ధ-రేవతి	[illegible]	[illegible]
[illegible]	౨-౩-౫-౭-౧౦ ౧౧ ౧౩	సో-బు-గు-శు	రో-హ-చి-స్వా-[illegible]-ఉత్తరాత్రయం-మూ-ధ-రే	వృ-మి-కర్కా-కన్య-[illegible]	శుభగ్రహదృష్టిగలలగ్నము శుభమైనది

ఈ ముహూర్తములకు ఏకవింశతి మహాదోషములు విడిచి పెట్టవలెను. పంచకరహితముగాలను చంద్రతారాబలయుక్తముగా నుంచవలెను. పాపగ్రహములు అంగా-రవి-చంద్ర-శుక్ర-రాహు-కేతు - క్షీణచంద్ర - పాపయుక్తబుధులు, లగ్నములు-లగ్నమునకు - ౩-౬-౧౧ స్థానములయందున్న శుభగ్రహములు గురు-శుక్ర-పూర్ణ చంద్ర పాపయుతముకాని బుధుడు వీరలు లగ్నమునకు ౧-౪-౫-౭-౯ ౧౦-౧౧ యీస్థానములయందును ఉండిన శుభము.

పంచకరహితము చేయువిధము.

శుక్లప్రతిపత్తు మొదలు- తిథిసంఖ్యయును ఆదివారము మొదలు వారసంఖ్యయును అశ్విన్యాదిగా నక్షత్ర సంఖ్యయును మేషాదిగా లగ్నసంఖ్యయును కలిపి తొమ్మిదిచే భాగించగా శేషము ౧ మిగిలెనేని మృత్యుపంచకము. ౨ మిగిలెనేని అగ్నిపంచకము. ౪ మిగిలెనేని రాజపంచకము. ౬ మిగిలెనేని చోరపంచకము. ౮ మిగిలెనేని రోగపంచకము. శేషసంఖ్యలు శుభమయినవి.

మతాంతరముగా తిథిసంఖ్య శుక్లపక్షములో శుక్లప్రతిపత్తు నుంచియు కృష్ణపక్షములో కృష్ణ ప్రతిపత్తు నుంచియు గణించుట కలదు. మార్తాండమతరీత్యా గతతిథులను లగ్న సంఖ్యను కలిపి తొమ్మిదిచే భాగించగా మిగత శేషము ముందు చెప్పిన మోస్తరుగానే చూచుకొనుట కూడ కలదు. ధృవకము కలుపుట శాస్త్రసమ్మతము కాదు.

నెలకొల్పము.

తామరతైలము

ఫలమధికము.

డబ్బి 1-కి వెల 0-4-0, 12-కి రూ. 2-10-0, 100-కి 20-0-0



తామర ఒకవిధమైన పురుగువలన చర్మముమీదగాని, వెండ్రుకలలోగాని, లోచర్మములోగాని, గోళ్లలోగాని పుట్టవచ్చును. పురుగులలోని భేదములబట్టి తామరలోను రెండుమూడు భేదములు గలవు.

రాజారాణిగుర్తుగల తామరతైలము పూతినాశకములగు చాల మంచి మందులతో తయారుచేయబడి ప్రఖ్యాతిగాంచినది అనేకవత్సరములనుండియున్న తామర నాలుగైదుసారులు రాచినతోడనే పోయినదని వేలమంది మాకు వ్రాసియున్నారు. కాన, తామర, తీట, ఏనుగగజ్జి మొదలగునవి గలవారందరు ఈతైలమును ఒకసారి వాడిచూడగోరెదము. దీనిని రాచిన మంటయుండదు, చర్మము నలుపెక్కదు పుండుపడదు.

రజస్వలా శాంతి నక్షత్రములు.

శ్లో॥ పూర్వత్రయే యామ్యర్క్షే సర్వర్క్షే చ రజస్వలా। ప్రథమే భర్తృగండస్స్యాద్ద్వితీయాం పుత్రనాశనీ। తృతీయాం ధనగండస్స్యాచ్చతుర్థ్యాంచ శుభప్రదం॥ కృత్తికార్ద్రా హిరాదిత్యం మఘా జ్యేష్ఠా రజస్వలా। పూర్వపాదే బుధువతి స్వాకర్ష్యాయం గళప్రదా। ద్వితీయ్యా పాదే బుధుమతి పంచవింశతి భోజనం త్రిణిపాదే చతుష్పాదే శాంతిం కుర్యాద్యథావిధిః॥

కృత్తిక, ఆర్ద్రా, భరణి, పున, ఆశ్లేష, మఘ, పుబ్బ, జ్యేష్ఠా, పూషా, పూభా, యీనక్షత్రములయందు రజస్వల అయిన యెడల యథావిధ్యుక్తముగా శాంతి జరుగవలయును.

రజస్వలా తిథిదోషములు.

1 పాడ్యమియందు మహాపాపియును 2 విదియయందు పుత్రవతియును 3 తదియయందు సౌఖ్యవతియును 4 చవితియందు వ్యభిచారిణియును 5 పంచమియందు శుభప్రదురాలును 6 షష్టియందు విక్రుతసంచారిణియును 7 సప్తమియందు శుభప్రదురాలును 8 అష్టమియందు వికృతిసంచారిణియును 9 నవమియందు విశేషకష్టవతియును 10 దశమియందు పుత్రవతియును 11 ఏకాదశియందు శుచిర్భూతురాలును 12 ద్వాదశియందు పరులను దూషించునదియును 13 త్రయోదశియందు పుత్రవతియును 14 చతుర్దశియందు కోపయును 15 పూర్ణిమయందు దుష్టవిచారణయును 16 అమావాస్యయందు దుష్టచారిణియును అగును.

రజస్వలానక్షత్ర పాదగండములు.

పుబ్బ, పూ-షా, పూ-భాద్రలయొక్క 1వ పాదము భర్తృగండమనియు, 2వ పాదము పుత్రనాశమనియు, 3వ పాదము ధననాశమనియు, 4 పాదము శుభమనియు చెప్పినను, కృత్తిక, ఆర్ద్రా, ఆశ్లేష, పున, మఘ, జ్యేషా, యీనక్షత్రములయొక్క 1 పాదము మంగళప్రదమనియు, రెండవపాదమునకు 25 మంది భోజనమనియు, 3,4 పాదములు, యథావిధి శాంతియనియు, చెప్పబడియున్నది.

ప్రసూతి తిథిగండ విభాగములు.

శ్లో॥ కృష్ణపక్షే చతుర్దశ్యాం ప్రసూతిఫలముచ్యతే చతుర్దశ్యాంతు షడ్భాగం ప్రథమే నచదోషకృత్, ద్వితీయే పితరంహంతి తృతీయే మాతరంతథా। చతుర్థే మాతులంహంతి పంచమే వంశనాశనం, షష్ఠే చైవశిశుంహంతి శాంతింకుర్యా ద్యథావిధి॥ తా. అనగా, కృష్ణపక్షమందైన చతుర్దశి ఘడియలు ఆఱుభాగములుచేయవలయును. అందులో 1 భాగమునకు దోషములేదు. 2 భాగమునకు పితృగండము. 3 భాగమునకు మాతృగండము. 4 భాగమునకు మేనమామగండము. 5 భాగమునకు వంశనాశము, 6 భాగమునకు శిశుగండము.

ప్రసూతి జ్యేష్ఠానక్షత్ర గండములు.

శ్లో॥ జ్యేష్ఠాదౌ జననీమాతా ద్వితీయే జననీపితా। తృతీయే జననీ భ్రాతా శిశుమాతా చతుర్థకం। పంచమే ఆత్మనాశాయ, షష్ఠే గోత్రక్షయం భవేత్। సప్తమే చోభయకులం, అష్టమే జ్యేష్ఠభ్రాతరం నవమే శ్వశురంహంతి దశమే పితరం హరేత్॥

పదిభాగములకు ప్రత్యేకగండములు.

1 భాగము తల్లియొక్క తల్లికిని, 2 భాగము తల్లియొక్క తండ్రికిని 3 భాగము తల్లియొక్క అన్నకును 4 భాగము శిశువుయొక్క తల్లికిని 5 భాగము శిశువునకును 6 భాగము శిశువుయొక్క గోత్రజులకును 7 భాగము ఉభయ కులములకును 8 భాగము శిశువుయొక్క అన్నకును 9 భాగము మామకును 10 భాగము తండ్రికిని గండములని తెలియవలయును.

మరణమునకు ద్విపాది త్రిపాదినక్షత్రములు దుష్టతిథ్యాదులు.

రో-కృత్తిక, మృ, పున, ఉత్తర, చిత్త, విశా, ఉషా, ధని, పూ-భా, ఉ-భా, రేవ, శత, భరణి, యీనక్షత్రములయందు, మృతిబొందినవారున 3 మాసములవరకు దీపము పెట్టుటగాని మనుష్యసంచారము గాని చేయకూడదు. 1-6-11 13-18-2-7-12 యీ తిథులయందును- శుక్ర-శని-ఆది- మంగళవారముల యందును, మరణము సంభవించిన యెడల దోషకరమయినది.

క్షౌరమునకు యోగ్యనక్షత్రములు, తిథులు, వారములు.

పూషా-పుష్య, పున, రేవ; హస్త, శ్రవ, ధని, మృగ, అశ్వి, చిత్త, జ్యేష్ఠ, స్వాతి, శతభిషం, ఈ నక్షత్రములయందును సోమ బుధవారములయందును విదియ తదియ పంచమి సప్తమి యీ తిథులయందును క్షురకర్మప్రశస్తము.

ప్రయాణయోగ్య నక్షత్రాదులు.

మృగ - అశ్వ-పుష్య-పున - హస్త-అనూ - శ్ర-మూ-రే-ధని- ఈ నక్షత్రములయందును 2-3-5-7-10-11-13 యీతిథు[illegible] యందును ప్రయాణము శుభకరమయినది.

వారశూలలు.

ఆదివారము శుక్రవారము పడమరకు సోమవారము శ[illegible]రము తూర్పునకు మంగళవారము బుధవారము ఉత్తరమునకు గు[illegible]రము దక్షిణమునకు వెళ్లగూడదు.

సుశకునములు.

ఒకరాజు, ఇద్దరు బ్రాహ్మణులు, వేశ్యా, [illegible] స్త్రీ, ఏనుగు, గుఱ్ఱము, తెల్లనియెద్దు, ఆవు, గోమయము [illegible] మృత్తిక, ధౌతవస్త్రరజకుడు, మంగళధ్వని, మండెడి [illegible] దీపము జలపూరితకుంభములు, కల్లు, మాంసము, రక్తము, [illegible]ములు, మిత్రులు, చెఱుకుకట్టలు, తేనె, తాంబూలము, [illegible] అలంకారములు, బంగారము, వెండి రాగి, అద్దము, [illegible], జెండా, చామరము, గొడుగు, గరిక, దగ్ధ, రధము, [illegible] చందనము, తెల్లనిపువ్వులు, పాలు, పెరుగు, నెయ్యి, [illegible], శంఖము, గోరోచనము,

ముత్యములు, ఆరోహణము, శుభవాక్యములు, బ్రహ్మచారి, గురువు దైవజ్ఞుడు, పద్మములు, లాజలు తెల్లధాన్యము, గేదె, కోడి, కాకి, భరద్వాజము, నెమలి, ముంగిస, మేకపోతు, ఇవి మార్గ యాయికి దక్షిణముగ వెళ్ళిన సర్వార్థసిద్ధి॥ తుమ్మెద, ఒంటె, ఆడకుక్క, చిలుక, పిచ్చిక, యెడమభాగమున వెళ్ళిన శుభము.

దుశ్శకునములు.

తాను ప్రయాణమునకు పట్టుకొనిపోయెడి వస్త్రాదికము భూమియందుపడుట, కిరీటాదులను, భుజవాదులను విడుట తుమ్మ ... నీరసముగనుండుట-భోజనముచేసి. వెళ్ళుమని ... ధించుట, ప్రయాణము వెళ్లినప్పుడు వెనుక పిల్చుట, పిచ్చివాడు, శత్రువు, ఘాతకుడు-దుష్టుడు, బోడివాడు-దిగంబరి-సన్యాసి-దొం... తైలాభ్యంగుడు మలినుడు-జాతిభ్రష్టుడు, తాను చేతులోకలవాడు ... స్త్రీ, ... గొడ్డు-సాము-... పంది ... వస్త్రము-యుముకలు - ... అమేధ్యము-రాగ్గి-ఉప్పు-... నూనె, తెలకపిండి-నవ్వులు-మినుములు-గోదనము-మజ్జిగ-... ప్రత్తి, యెఱ్ఱని పువ్వులు ... గోత్రము - నపుంసకుడు ఈ ... దుశ్శకునములు.

సుస్వప్నఫలములు.

మేడయును, పర్వతమును, రథమును, గజమును ఎక్కినట్లును; గుఱ్ఱమును, ఆందోళికమును యెక్కినట్లు; ప్రభువులతో మాట్లాడు నట్లు, చంద్రసూర్యులను చూచినట్లు; అమేధ్యములోపడినట్లు, తెల్లని వస్తువుల చూచినట్లు తనకు వివాహమైనట్లు శరీరమంతయు పసుపు అయినట్లు అలంకారములు ధరించినట్లు తాను మృతిపొందినట్లు ఫలములు పుష్పములు ఒకరికిచ్చినట్లు విద్యాధ్యయనము చేసినట్లు తాను గంగాస్నానము చేసినట్లు దేవతలను గోవులను ఎఱ్ఱని రక్తమును చూచినట్లు పసులగృహము కాలినట్లు ఇత్యాదిస్వప్నములు గలిగిన శుభము ద్రవ్యలాభము గలుగును.

దుస్స్వప్నఫలములు.

దుస్స్వప్నములు సర్పము మొదలయిన క్రూరజంతువులు నువ్వులు నూనె, కుముదం, ఎముక, ప్రత్తి, నిప్పు, ఇనుము, మురికినీళ్ళు, పడిన ఇళ్ళు, ... చినట్లు సముద్రమందున్నట్లు, జలమధ్యమందున్నట్లు బురదయందు మునిగినట్లు, ఖైదైనట్లు, అవయవములు ఖండించినట్లు, ప్రవాహమున కొట్టుకొని పోయినట్లు, మృగవార్తవిన్నట్లు, తనకుటుంబములో చనిపోయినట్లు గ్రహణస్పర్శ చూచినట్లు, విధవను చూచినట్లు, తనకు రోగమువచ్చినట్లు వైద్యుని చూచినట్లు, అవుషధసేవ చేసినట్లు, ఇత్యాది దుస్స్వప్నములవలన దరిద్రము, ద్రవ్యహాని, ఆపదయును కలుగును. తెలిసి వచ్చినపిమ్మట ... మహామంత్రము ౧౦౮ సార్లు ఉచ్చరించిన యెడల ఆదోషము పోవు. మం॥ సహస్రపరమాదేవీ॥ అను మహామంత్రము ఉచ్చరించి ... రికతీసికొనివచ్చి యీమంత్రోచ్చారణ ... సున్నయందు ... కొని గజేంద్రపారాయణమైనను, పంచాక్షరీమహామంత్రమైనను, నారాయణాష్టాక్షరి మంత్రమైనను, పారాయణము చేసినట్లులయిన దుస్స్వప్నదోషము నివారణమైపోవును.

గండపురుషస్థితి.

గండపురుషుడు కార్తీక-ఆషాఢ-ఫాల్గుణ వైశాఖ మాసములయందు ఆకాశమునను-మాఘ-భాద్రపద-చైత్ర-ఆశ్వయుజమాసములలో పాతాళమునను, జ్యేష్ఠ-శ్రావణ మార్గశిర పౌష మాసములలో భూమియందును ఉండును-రజస్వల-ప్రసూతి - మొదలగునవి సంభవించిన పుడు శాంతికలిగిన యెడల గండపురుషుడు భూమియందుండెనేని దోషప్రాబల్యముగుటచే విశేష శాంతి. మిగిలికాలములలో దోషము సామాన్యము.

వారదుర్ముహూర్తములు.

ఆ	సో	మం	బుధ	గురు	శు	శని

ఘ. వి. విఘు విఘు విఘు విఘు విఘు విఘు విఘు

౧౬,౨౪|౧౬,౧౮| ౭,౮| ౧౫,౧౬| ౧౧,౧౨, ౭,౮| ౧,౨

౨౩,౨౪,౪౩ ౪౪| ౨౩,౨౪ ౧౬,౧౮,౩.౪

బల్లిపాటువలన శుభాశుభములు.

... కహము-ముఖమందు బంధుదర్శనము-... లనడుమ రాజానుగ్రహము-పైపెదవి ధనవ్యయము-క్రిందిపెదవిని ధనలాభము-ముక్కుచివర రోగము, కుడిచెవియందు దీర్ఘాయువు-ఎడమ చెవియందు వర్తకలాభము-నేత్రములయందు ఖైదు-కంఠమున రాజదండనము-నోటియందు భయము-కంఠమున శత్రుహాని-కుడిభుజమున ఆరోగ్యము-ఎడమ భుజమున స్త్రీసంగమము-కుడిముంజేతియందు కీర్తి-ఎడమముంజేతియందు రోగము - స్తనయుగ్మమున దోషము-ఉదరమున ధాన్యలాభము-... నాభియందును ధనలాభము - పిక్కలయందు సుఖము-పాదములయందు ప్రయాణము-వీపు శుభము-గోళ్ళయందు ధనవ్యయము-లింగమున దారిద్ర్యము- జుట్టుకొనను మృత్యువు ఈప్రదేశములయందు తొండప్రాకినను ఫలమిట్లే.

ప్రసూతివిషయమై తిథ్యాదిగండములు.

అమావాస్యా ప్రతిపత్తులయొక్క సంధియందును పంచమీషష్ఠియొక్క సంధియందును దశమీ ఏకాదశులయొక్క సంధియందును పూర్ణిమా ప్రతిపత్తులయొక్క సంధియందును రెండుగడియలకాలము తిథిగండమనంబడు కటకసింహములయొక్క సంధికాలమందును వృశ్చికధనుస్సులయొక్క సంధికాలమందును మీనమేషములయొక్క సంధికాలమందును అరగడియకాలము లగ్నగండమనబడును. రేవతి అశ్వినులయొక్క సంధికాలమందును ఆశ్లేషామఖలయొక్క సంధికాలమందును జ్యేష్ఠామూలలయొక్క సంధికాలమందును ఎనిమిదిగడియలు నక్షత్రగండమనంబడును. ఈగండకాలములయందు జనించిన శిశువులకు శాస్త్రోక్తరీతిగా శాంతిజరగవలెను. దుష్టనక్షత్రములయందు జనించినయెడలను శాంతివిధ్యుక్తముగా చేయవలెను.

నవగ్రహములు ద్వాదశస్థానములయందుండునప్పుడిచ్చుచుండెడి గోచారఫలమును తెలియజేయు చక్రము.

శ్రీ	౧	౨	౩	౪	౫	౬	౭	౮	౯	౧౦	౧౧	౧౨
రవిః	స్థానచలనం	భయః	సంపత్	మానభంగం	భయం	శత్రుక్షయ	దేహపీడ	రోగః	భయః	లాభః	ఆరోగ్యం	వ్యయః
చంద్రః	సౌజన్యం	వ్యయః	లాభం	రోగం	కార్యనాశః	ధనం	[illegible]	వ్యయః	వ్యాధిః	లాభః	సుఖం	దుఃఖం
కుజః	ఖేదః	వ్యయః	లాభం	శత్రుపీడ	రిపుభయం	ధనలాభః	కలహః	భయః	వ్యయః	చలనం	లాభం	రోగం
బుధ	బంధః	లాభః	వ్యయ	శత్రుభయం	దరిద్రం	భూషణం	వ్యసనం	సంతోషః	దుఃఖం	శుభం	సుఖం	వ్యయః
గురుః	గమనః	ధనలాభః	ఆపత్	నాశనం	సంపత్	క్లేశః	ఆరోగ్యం	హానిః	ధనాగమనం	హానిః	సంతోషం	పీడా
శుక్రః	ఆరోగ్యం	భాగ్యం	సౌఖ్యం	సుఖం	పుత్రలాభః	మానహాని	క్లేశః	భయః	ధనలాభః	హానిః	సౌఖ్యం	లాభః
శనిః	అఫలః	హానిః	సంపత్	శత్రురోగం	బంధుక్షు	[illegible]	రాజదండ	దుఃఖః	రోగః	జాడ్యం	లాభః	క్లేశః
రాహుః	భయః	కలహః	సౌఖ్యః	మానహానిః	ధనవ్యయం	సుఖం	భయం	మృత్యుః	సంతాపం	కలహం	లాభః	హానిః
కేతుః	భయః	విరోధః	సుఖం	మానహానిః	ధనక్షయం	సుఖం	ప్రీతిః	హానిః	కలహం	విరోధం	ధనాగమః	హానిః

గౌరీపంచాంగం కాలము ౧కి ౩¾ ఘడియలు గంట ౧ నిమిషం ౩౦.

వారః		ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
[illegible]	౧	ఉద్యో	అమృ	రోగం	విషం	ఉద్యో	రోగం	విషం
	౨	లాభం	విషం	ఉద్యో	అమృ	విషం	జ్వరం	అమృ
	౩	విషం	ఉద్యో	జ్వరం	శుభం	జ్వరం	అమృ	జ్వరం
	౪	అమృ	లాభం	లాభం	ఉద్యో	లాభం	కలహం	ఉద్యో
	౫	శుభం	జ్వరం	అమృ	రోగం	అమృ	లాభం	శుభం
	౬	ధనం	అమృ	ఉద్యో	శుభం	విషం	సుఖం	లాభం
	౭	అమృ	ఆనా	విషం	ధనం	కలహం	ధనం	ధనం
	౮	విషం	ధనం	లాభం	అమృ	జ్వరం	అమృ	లాభం

వారః		ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
[illegible]	౧	శుభం	రోగం	జ్వరం	లాభం	సుఖం	అమృ	విషం
	౨	అమృ	లాభం	ఉద్యో	రోగం	రోగం	జ్వరం	ఉద్యో
	౩	జ్వరం	ధనం	కలహం	విషం	కలహం	కలహం	శుభం
	౪	రోగం	ఉద్యో	లాభం	ఉద్యో	లాభం	లాభం	అమృ
	౫	కలహం	రోగం	రోగం	శుభం	ఉద్యో	శుభం	కలహం
	౬	లాభం	అమృ	లాభం	లాభం	జ్వరం	ధనం	రోగం
	౭	ఉద్యో	విషం	ఉద్యో	ధనం	లాభం	అమృ	అమృ
	౮	రోగం	జ్వరం	ధనం	లాభం	ఉద్యో	విషం	లాభం



16 ౩ ౧౧ శు॥ [illegible] శ్వేతవరాహకల్పః చాంద్రమానాబ్దాదిః । తైలాభ్యంగం నింబకుసుమ భక్షణం నూతనవస్త్రధారణాదిః [illegible] భు ౦-౧౬ [illegible]
17 ౪ ౧౨ ద్వి॥ [illegible] అహః [illegible] అమృతసౌభాగ్య గౌరీవ్రతం [illegible] పుణ్యదినం చంద్రోదయః [illegible] భు క్తి ౦-౨౪ [illegible]
18 ౫ ౧౩ తృ॥ [illegible] త్యాజ్యం [illegible] భుక్తిం ౦-౩౭ [illegible]
19 ౬ ౧౪ చ॥ [illegible] త్యా ౪-౨౫ ప్రదోషః భు క్తి ౦-౪౦ [illegible]
20 ౭ ౧౫ పం॥ [illegible] అహః [illegible] లక్ష్మీపంచమీ [illegible] భు ౦-౪౮ [illegible] ౩
21 ౮ ౧౬ ష॥ [illegible] త్యాజ్యాభావః భు క్తి ౨౦-౫౬ [illegible] [భు ౧-౩ [illegible]
22 ౯ ౧౭ స॥ [illegible]
23 ౧౦ ౧౮ అ॥ [illegible] భు ౧-౧౧ [illegible]
24 ౧౧ ౧౯ న॥ [illegible] నవమీతిథిః । భవాన్యుత్పత్తిః అశోకాష్టమీ బుధాష్టమీ భు ౧-౨౦ [illegible] [న్యాదివ్యః భు ౧-౨౭ [illegible]
25 ౧౨ ౨౦ ద॥ [illegible] శ్రీరామనవమీ [illegible]
26 ౧౩ ౨౧ ఏ॥ [illegible] ధర్మరాజదశమీ భు క్తిం ౧-౩౫ [illegible]
27 ౧౪ ౨౨ ద్వా॥ [illegible] ఏకాదశీతిథిః [illegible] భు ౧-౪౩ [illegible] [భు ౧-౫౧ [illegible]
28 ౧౫ ౨౩ త్ర॥ [illegible] వామనద్వాదశీ ప్రదోషః
29 ౧౬ ౨౪ చ॥ [illegible] చతుర్దశీతిథిః [illegible] పూజాపత్ర [illegible]
30 ౧౭ ౨౫ పూ॥ [illegible] దమనపూజా [illegible] [[illegible] మన్వాదిః భు ౨-౧౧ [illegible]
31 ౧౮ ౨౬ పా॥ [illegible]
1 ౧౯ ౨౭ ద్వి॥ [illegible]
2 ౨౦ ౨౮ తృ॥ [illegible] పుణ్యదినం భు క్తి ౨-౩౧ [illegible] [భు ౨-౩౯ [illegible]
3 ౨౧ ౨౯ చ॥ [illegible] ప్రదోషః [illegible]
4 ౨౨ ౩౦ [illegible] మృత్యుయోగః భు ౨-౪౭ [illegible]
5 ౨౩ ౩౧ [illegible] భు ౨-౫౫ [illegible]
6 ౨౪ ౧ [illegible]
7 ౨౫ ౨ [illegible] బుధాష్టమీ భు ౩-౧౧ [illegible]
8 ౨౬ ౩ [illegible] [౩-౨౭ [illegible]
9 ౨౭ ౪ [illegible]
10 ౨౮ ౫ [illegible]
[illegible] ఏకాదశీతిథిః సర్వేషామేకాదశీ భు ౩-౩౫ [illegible]
11 ౨౯ ౬ [illegible] ప్రదోషః
12 ౩౦ ౭ [illegible] చతుర్దశీతిథిః [illegible] వ్యతీపాతం [illegible] పుణ్యదినం భు ౩ [illegible]
13 ౩౧ ౮ [illegible] ౩౦ [illegible] మేషరవిః ౩౦-౫౯ [illegible] విషువత్పుణ్యకాలం భు ౧౦ [illegible] [భు ౦-౪౭ [illegible]
14 ౧ ౯ అమా॥ బు॥ ● [illegible]

ర			
కుజ	బ౧౪ మేషే		
కుజాంశ	బ౭ మీనే కుజః		
	౨౫ మీనే బుధః		
	శు౧౦ కుంభే శు		

[illegible]

15 ౨ ౧౦ శు॥ ప్ర॥ గు॥ ౭౭-౫౭ భ౭౫-౮౧౯-౪౦ బ౭౭-౫౭ ౧౪-౧౪ తా౪ ౧౧౭౦-౩౯ యోగ కాల సంప్రదాయః దక్షిణ [illegible]
కృంగః రవి క్రాంతం ఘం-౧౧ [illegible]

16 ౩ ౧౧ ద్వి॥ శు॥ ౩౭-౩౮ ఫ౩౧-౧౬ ప్రీతి౧౭-౪౬ త్యా ౦-౧౬ త్యాజ్యాభావః అహః౩౦-౫౬ అశ్వ [illegible] ౫౫-౩౯ ఘం [illegible]

17 ౪ ౧౨ తృ॥ శ॥ ౩౩-౫౪ కృ౩౭-౪౮ ఆ౧౯-౧౫ [illegible] ౩౭ శు ధయ ప్రదోష ఘం-౭ [illegible]

18 ౫ ౧౩ చ॥ ఆ॥ ౪౩-౫౯ ౪౪-౧౯ [illegible] ౪౯౧౦-౭ [illegible] త్యా౪-౭౬ [illegible] ౩౫ [illegible]

19 ౬ ౧౪ పం॥ సో॥ ౪౭-౪౮ మృ౫౦-౭౭ [illegible] త్యాజ్యాభావః అ౦దయా [illegible] ౪౩ [illegible]

20 ౭ ౧౫ ష॥ మ॥ ౫౧-౪౫ ఆర్ద్ర ౫౫-౪౯ అతి [illegible] త్యా౪-౭ [illegible] అహః ౩౧-౬ [illegible]
క్రాంతం యం బెయమా సాయ తిరునక్షత్రం ఘం-౫౧ ౫

21 ౮ ౧౬ స॥ బు॥ ౫౪-౩౫ పు ౬౦-౮ [illegible] త్యా౪-౭ ప్రదోష [illegible] తిరుమహా సాకేతియ ఘం-౫ [illegible]

22 ౯ ౧౭ అ॥ గు॥ ౫౬-౬ పుష్య౬౦-౮ [illegible] త్యా౪-౧౩ అనధ్యయ [illegible]

23 ౧౦ ౧౮ న॥ శు॥ ౫౬-౩౪ పుష్య౩-౫ [illegible] త్యా౪-౭ అహః౩౧-౧౭ [illegible]

24 ౧౧ ౧౯ ద॥ శ॥ ౫౫-౩౬ ఆశ్లేష-౪౭ [illegible] ౪౭ వ్యతీపాతం [illegible]

25 ౧౨ ౨౦ ఏ॥ ఆ॥ ౫౩-౭౪ మ౧౧-౩౫౩-౫౩ [illegible] త్యా౩-౫౮ [illegible] ఘం-౭ [illegible] ౧౦౦

26 ౧౩ ౨౧ ద్వా॥ సో॥ ౫౦-౫ పుఫ౪-౪౮ [illegible] త్యా౩-౫౩ [illegible] ఘం-౩ [illegible]

27 ౧౪ ౨౨ త్ర॥ మ॥ ౪౫ ఉఫ౩-౭ [illegible] త్యా౩ [illegible] అహః౩౧ [illegible] ప్రత్యే [illegible]
పుర్వజలరాశి రవి ౧౭-౩ ఘ ౧ ౪ ౫ [illegible]

28 ౧౫ ౨౩ చతు॥ బు॥ ౪౧-౩ హ౦-౩౯ [illegible] త్యా౩-౪ అనధ్య [illegible] ఘం ౧ ౫౩ [illegible]

29 ౧౬ ౨౪ పూ॥ గు॥ ○ ౩౫-౭౫ [illegible] త్యా౩-౪౬ అత్యా [illegible]

30 ౧౭ ౨౫ కృ॥ ప్ర॥ శు ౭౯-౭ [illegible] అహః౩౧ [illegible] ప్రతిపత్తిః
యోగ [illegible] ఘం [illegible]

1 ౧౮ ౨౬ ద్వి॥ శ॥ ౭౩-౭౩ [illegible] త్యా [illegible] ౩-౪౪ తిథిద్వయం అభ్యం [illegible]

2 ౧౯ ౨౭ తృ॥ ఆ॥ ౧౭-౧౭ జ్యే [illegible] ౧౪ పుణ్యస్త్యాజ్యా [illegible] ప్రదో [illegible] సార్థ [illegible]
సంక్రమణ ఘం-౭౪ [illegible]

3 ౨౦ ౨౮ చ॥ సో॥ ౧౦ మూ ౩౭-౩౫ [illegible] ౭౦ త్యా౩-౫౬ ఘం [illegible]

4 ౨౧ ౨౯ పం॥ మ॥ ౬-౦ పూషా ౭౪-౭౦ ౯ [illegible] ౭౦-౫౭ అహః౩౧-౩ [illegible] ఘం-౪౦

5 ౨౨ ౩౦ ష॥ బు॥ ౧-౬ ఉషా ౫౫-౪౩ ఉషా౩౧-౪౮ [illegible] త్యా౩-౫ ప్రదో [illegible]

6 ౨౩ ౩౧ అ॥ గు॥ ౫౩-౪౧ శ౩౧-౪౭ [illegible] ౩౧ [illegible] ౫ ౧౫ [illegible] అనధ్యాయః [illegible] ౭౩ ఘం ౫౫ [illegible]

7 ౨౪ ౧ న॥ శు॥ ౫౧-౪౦ శత ౩౦ [illegible] ౭౭ [illegible] త్యా౪-౧ [illegible] ౩౧-౩౭ [illegible] ఘం [illegible]

8 ౨౫ ౨ ద॥ శ॥ ౫౦-౪౭ [illegible] ౫౦ ౪౪-౪౦ [illegible] త్యా౪ [illegible] ఆనంద [illegible] ౩ ౧౧ [illegible]

9 ౨౬ ౩ ఏ॥ ఆ॥ ౫౧-౧౨ పూభా౩౧ ౩౫ [illegible] త్యా౪-౧౧ [illegible] ఘం౩ [illegible]

10 ౨౭ ౪ ద్వా॥ సో॥ ౫౨-౫౩ ఉభా౩౪-౭ [illegible] ౧౪ [illegible] పుణ్యస్త్యాజ్యాభావః అహః౩౧-౪౭ [illegible]
[illegible] ఘం౩-౭౭ [illegible]

11 ౨౮ ౫ త్ర॥ మ॥ ౫౫-౪౫ ౭౩ ౩౩ రే౩౫ [illegible] త్యా౪ ౧౬-౫ [illegible] ఘం౩-౩౪ [illegible]

12 ౨౯ ౬ చతు॥ బు॥ ౫౯-౪౦ అ౪౩-౪౪ ఆ౩౬౧౧ [illegible] అనధ్యయన [illegible]

13 ౩౦ ౭ అమా● గు॥ ౦ [illegible] త్యా౪ [illegible] ఘం౩ ౫ [illegible]

14 ౩౧ ౮ ప్ర॥ శు॥ ౪౦ కృ౫౬-౧౬ [illegible] త్యా౪-౭౬ [illegible] ౩౧ [illegible]
[illegible]

[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]

15 ౧ ౯ శు॥ ప్రా॥ ౯-౪౦ శో౬౧-౦ ఆ౪౦-౨౭ చ౯-౪౦ రా౮-౪౨ చంద్రోదయః సుముహూర్తః భుం-౪చ౩౦

16 ౨ ౧౯ కృ॥ ఆ౧౪-౪౪ శో౨ ౫౫ ఘ౪౩-౧౪ శా౧౪-౪౪ ద౧౮-౨౨ తృతీయాతిథిః అక్ష ౩ పరశురామజయంతిః భు-౧౩చ౧

17 ౩ ౧౧ తృ॥ సో౧౯-౨౮ మృ౯-౬ వృ౪౩-౫౫ గ౧౯-౨౮ ద౩౨-౦ అహః౩౨-౨ కృ౩౪౫౭-౧౯ చతుర్థీతిథిః త్రేతాయుగాదిః ప్రదోషః శ్రీశాం ఆనందయోగః విద్యాధిరాజతీర్థానాం పుణ్యం భుం-౨౧చ౨.

18 ౪ ౧౯ పు॥ మ-౨౩-౧౦ ఆర్ద్ర౧౪-౩౩ శూ౪౩-౨౧ ధ౨౩-౧౦ రా౧౪-౪౮ శూన్యతిథిః భౌమ చతుర్థి భుం-౩౦చ౩

19 ౫ ౧౩ పు॥ బు౨౫-౫౬ పున౧౯-౯ ౪౨-౪౯ బా౧౭-౧౯ రా౮-౪ పంచమితిథిః శ్రీశంకరాచార్యారాధనం భుం-౩౯చ౪

20 ౬ ౧౪ మ॥ గు౨౭-౨౯ పుష్య౨౯ ౨౫ వృ౪౧-౨౦ తై౨౧-౨౮ రా౨౩-౧౩ త్యాజ్యం ప్రాప్తం౧-౫౦ ౧౩-౪భుం-౪౭ చ౫

21 ౭ ౧౫ శు॥ శు౨౭-౪౬ ఆశ్లేష౪-౧౫ వృ౩౮-౫౪ వ౨౭-౪౬ రా౨౨-౩౯ త్యాజ్య౪-౪ అహః౩౨-౧౦ కృ౪౭౨౪-౩౬ అనధ్యయనద్వ

22 ౮ ౧౬ శ॥ శ౨౬-౪౬ మఘ౫-౨౨ వ్యా౩౫-౧౯ బ౨౬-౪౬ రా౧౩-౨ త్యాజ్య౩ ౫౮ భుం-౪చ౭ (యంత్రవృక్ష్యయోగః భుం-౫౬చ౬

23 ౯ ౧౭ స॥ ఆ౨౪-౩౫ పుబ్బ౪-౫౭ హ౩౧-౨౯-౪-౩౪ రా౧౦-౧౯ మిథునాయనః గోర ౩౫-౫౫ సః౧-౧౩ శుక్ర భుం-౧౩చ౮

24 ౧ ౧౯ మ॥ సో౨౧-౨౦ ఉత్తర౩-౩౫ హర్ష-౧౩౫ ౨౧-౨౧ రా౧౧-౪౦ త్యాజ్య౩-౫౨ అహః౩౨-౧౪ ౧౯ పుంపున్నశుక్రే పూర్వే జయాం ౪౫౩-౫౧ తిథిక్షయం అపరాహ్ణ కాలః౨-౭ అమృతయోగః భుం-౨౧౬౯

25 ౧౧ ౧౯ మి॥ ౧౭.౭ హ౨౧-౩౮ సి౧౯-౪౯ ధ౧౭.౭ రా౮-౧౩ త్యాజ్య౩-౪౬ సర్వేషాం ఏకాదశీ ద్వాదశీతిథిః భుం-౩౦చ౧

26 ౧౨ ౨౦ కృ॥ బు౧౨ ౧౯-౨౧ ౧౯ చిత్ర౨-౫౭ వ్యా౨-౧౯౪౩౧-౨౦ త్యాజ్య౩-౪౫ ప్రదోషః పరశురామజ ౧౨ భుం-౩౮చ౧౧

27 ౧౩ ౨౧ శ్రీ॥ గురు-౩౯ స్వా౧౪-౩౫ వ౬ ౧ ప౫౨-౩౬ తై౬-౩౯ ౭ ౨౭-౩౮ త్యాజ్య౩-౪౩ నృసింహజయంతిః అనధ్యయనత్రయం అళహసింగ తిరువరదరాజస్వామినాం బ్రహ్మోత్సవం భుం-౪౭-చ౧౨

28 ౧౪ ౨౨ శు॥ ౧-౩౪ విశాఖ౩-౫౨ ౧౧-౩౩ శివ౦-౩౮ వ౦౩౪ ద౧౮-౧౨ త్యాజ్య౩-౪౩ అహః౩౨-౧౮ ౭౨-౫౯ యోగకాసంపత్ శ్రీశతం మహావైశాఖిపర్వన్న కృజన క్షత్రపాడు కోపధానానిక గరికల్పక: సమ్మర్ష్యాత్ తిర్ భుం-౫౬చ౧౦

29 ౧౫ ౨౩ బ॥ ప్ర॥ ౪౪౮-౨౩ అను౬-౧౫ శివ ౫౬ శా౨౧-౨౪ ద౧౯-౨ త్యాజ్య౩-౪౩ అమృతయోగః భుం-౪౬౧౪

30 ౧౬ ౨౪ ద్వి॥ ౪౨-౧౬ జ్యే౨-౧౭ ౫౬-౪ సా౩౫-౨౭ తై౧౫ ౨౪ రా౨౦-౩౯ త్యాజ్య౩-౪౪ భుం-౧౩చ౧౫

31 ౧౭ ౨౫ తృ॥ సో౩౬-౫౫ మూ ౫౪-౫౪ ౨౮-౧౭ ౪౧ ౨౦ ౫౮ త్యాజ్య౩-౪౬ అహః౩౨-౨౦ శో౩ ౫౨-౨౯ పాదకల్పః ప్రదోషః శ్రీ వే. నరసింహోత్సవః ఉత్పాత్యః భుం-౨౧చ౧౬ (వై ప్రశ-౧౯ ౧౪-౫౩ భుం-౩౦చ౧౭

1 ౧౮ ౨౬ మ॥ ౩౦-౦ పూర్వాషాఢ౧౦ ౩౮౪ ౨౨౧౩-౫౯ త్యాజ్య౩-౪౯ ప్రదోషాధికాదౌ మ చతుర్థి అధికకాలం-కే

2 ౧౯ ౨౭ బు॥ ౨౭-౪౯ శ్రవ ౧౪ ౧౫-౩౨ ౪౯ ద౧-౫౯ త్యాజ్య౩-౫౨ భుం-౩౮చ౧౮ [క్షీణః భుం-౪౭చ౧౯

3 ౨౦ ౨౮ గు॥ ౪-౩౨ ౪౯ ౧౩ ౧౯ ౪౨-౩౨ ౧-౩ త్యాజ్య౩-౫౬ షష్ఠీతిథిః ప్రదోషః వరదరాజస్వామినాం రథో

4 ౨౧ ౨౯ శు॥ ౨౨-౩౦ ౪౪-౩౪ ౫౫-౨౩ ద౭-౧౯ అహః౩౨-౨౪ ౪౪ ౧-౧౬ తిథిద్వయం సప్తమి అష్టమీ భుం-౫౫

5 ౨౨ ౩౦ శ॥ ౨౧ ౨౭ పూర్వాభాద్ర ౫౦-౫౦ ౨౧ ౫౭ ౨౧-౩౪ ౫౫ త్యాజ్య౪ నవమీతిథిః భుం-౪చ౨౧

6 ౨౩ ౩౧ ౨౧ ౪౧ ఉత్తరాభాద్ర ౩-౬౪ ౫౭ ౪౧-౪౦ ౨౧౫-౫ త్యాజ్య౪-౧౦ దశమీతిథిః భుం-౧౩చ౨౨

7 ౨౪ ౧ ౨౩ ౧౯ ౫౭ ౫౭ ౪౪ ధ౨౩ ౫౪ ౨౦ త్యాజ్య౪-౧౫ అహః౩౨-౨౪ వృషభ ఉత్తరాయణ జలరాశౌ స్త్రీ నపుంసకనక్షత్ర త్రేతాదివిని ౫౦ ౬ క్షయతిథిః అమృతయోగః హనుమజ్జయంతిః భు౩-౧౯చ౨౩ [భు౩-౩౦చ౨౪

8 ౨౫ ౨ ఏ॥ మ॥ ౨౬ అశ్వి౦-౧౦ శో౫౭-౧౨ బా౨౬-౭ రా౧౯-౭ త్యాజ్య౪-౨౦ ఏకాదశీతిథిః సర్వేషాం ఏకాదశీ అమృతయోగః

9 ౨౬ ౩ ద్వా॥ బు౯-౪౩ భర౨-౫౫ అతిగ౮ ౧౩ తై౯-౪౩ ౨౨౦ త్యాజ్య౪-౨౩ శుభ ప్రదోషః సుశాంభవ్రయోగః

10 ౨౭ ౪ త్ర॥ గు॥౩౪ ౧౫ ౧౫ ౫౯-౪౩ ౧ ౫౯ ౦-౦ త్యాజ్య౪-౨౬ భు౩-౪౭చ౨౬ (భు౩-౩౮చ౨౫

11 ౨౮ ౫ శు॥ ౩-౧౭ కృ౧౪ ౪౨ ౬-౦-౧౬ ౪౬ రా౨౬-౩౪ త్యాజ్య౪-౨౬ అహః౩౨-౨౮ ౪౧ అనధ్యయనత్రయం మాసశివరాత్రిః భు౩-౫౫చ౨౭

12 ౨౯ ౬ అమా॥ ౪౪౪-౧౬ రో౨౧-౧౨ ౩ ౭-౧౬ శోభ ౨-౨౪ రా౪-౭ త్యాజ్య౪-౨౪ అ న్వాధానం దర్శాంతం భు౪-౪చ౨౮

శుక్రః	కుజ	గురుః	బుధ				
శుక్రు॥ సిం ౩ బు ౩౭-౩౧	కుజము॥ ౯౪ బు౩౭-౩౧	గురుః	బ౪ మధ ౩ శు౪౦-౧౯	గు	శు	కుజ	బు
శు౧శు ఆ౧ మేషు౪౧-౪౭	శు౬ శుమృగశి బు ౩౬-౮	శు౯ ఆ ఉత్తరా౧ శు౫౦-౪౭	బ౭ శు భర శు౨౬-౧౨				
శు౬ శు॥ అశ్వి౨ శు ౧౧-౧౯	శు౯ ఆ॥ మృగ౨ బు౩-౨౨	శుక్రః	బ౧ః సోకృ ౧శు౪-౨౩	రా	శు౧౪-మేషేషు		
శు౧౧ము॥ అశ్వి౩ శు౩౩-౫౭	శు౧౧ ము॥ మృ౩ బు-౫-౦	శు౧౪ ఆశ్వి౧ మేషే శు౫౯	౧౨ బు కృ౨కృ శు౪౯-౨౩		శు౧౧ మిను షేబు		
బ౧౪॥ అశ్వి ౪ శు౧౦-౧౮	శు౧౪ శు మృ ౪బు౩౩ ౫౨	౧౧	బ౩౦ శకృ ౩ శు౩౫-౧౭		బ ౧౨ వృషేశు		కే
బ౫ బు॥ భ౧ శు౨౯-౨౯	బ౩ సో ఆర్ద్ర౧ బు౧౨-౧౯	శు౪ ము అశ్వి౨ శు౫౫-౩	కే				
బ౯ ఆ॥ భ౨ శు౫౬-౧౬	బ౭ శు ఆర్ద్ర౨ బు౨౭-౨౦	శు౭ శు అశ్వి ౩ శు౩౦-౫౦	బ౧౩ ఆర్ద్ర౩ శు౨-౧౧				
బ౧౪ శు భ ౩ శు౩-౧౭	బ౧౦ సో ఆర్ద్ర౩ బు౧౪-౧౭	౧౨ సో అశ్వి౪ శు౧౬-౫౭	రాహుకేతునారాశిషు ౩				
బుధః	బ౧౪ శు బుధ వక్రగతిః	శు౧౩ శు భ౧ శు౨-౨౪	బ౧౩ పశ్చాద్దర్శనం శివః				
శు౨౨॥ రో౩ బు ౩౨-౪౮	౧౯-౪౯	బ౧౪ భ౨ శు౪౭-౫౫					

సమ్మతాంచనము అన్నినోప్పులకు సిద్ధామృతము :— చక్కనిదబ్బితో సహా సీసా 1 కి 0-8-0 అణాలుమాత్రమే.

13	౩౦	౭	[illegible]
14	౩౧	౮	[illegible]
15	౧	౯	[illegible]
16	౨	౧౦	[illegible]
17	౩	౧౧	[illegible]
18	౪	౧౨	[illegible]
19	౫	౧౩	[illegible]
20	౬	౧౪	[illegible]
21	౭	౧౫	[illegible]
22	౮	౧౬	[illegible]
23	౯	౧౭	[illegible]
24	౧౦	౧౮	[illegible]
25	౧౧	౧౯	[illegible]
26	౧౨	౨౦	[illegible]
27	౧౩	౨౧	[illegible]
28	౧౪	౨౨	[illegible]
29	౧౫	౨౩	[illegible]
30	౧౬	౨౪	[illegible]
1	౧౭	౨౫	[illegible]
2	౧౮	౨౬	[illegible]
3	౧౯	౨౭	[illegible]
4	౨౦	౨౮	[illegible]
5	౨౧	౨౯	[illegible]
6	౨౨	౩౦	[illegible]
7	౨౩	౩౧	[illegible]
8	౨౪	౧	[illegible]
9	౨౫	౨	[illegible]
10	౨౬	౩	[illegible]
11	౨౭	౪	[illegible]
12	౨౮	౫	[illegible]

[illegible]

18	౨౯	[illegible] ... ఉత్తరఫల్గునీ [illegible] తిథిః త్యాజ్యకాలః చంద్రోదయః ఉత్తరఫల్గునీ [illegible]
14	౩౦	[illegible] ద్వితీయాతిథిః [illegible]
15	౩౧	[illegible] ప్రదోషః సత్యాది రాజత్రిరాత్రం [illegible]
16	౩౨	[illegible] చతుర్థీతిథిః సంక్రమణాత్పూర్వం ... పుణ్యకాలః [illegible]
17	౧	[illegible] పంచమీ [illegible]
18	౨	[illegible] షష్ఠీతిథిః ప్రదోషః కుమారషష్ఠి [illegible]
19	౩	[illegible]
20	౪	[illegible] సత్యాదిరాజత్రిరాత్రం [illegible]
21	౫	[illegible]
22	౬	[illegible] గోపద్మ [illegible]
23	౭	[illegible] మధ్వరాహుస్తు [illegible]
24	౮	[illegible]
25	౯	[illegible]
26	౧౦	[illegible]
27	౧౧	[illegible] తిథిః త్యాజ్యకాలః ఆశ్వలాయనోపాకర్మ [illegible]
28	౧౨	[illegible]
29	౧౩	[illegible] ప్రదోషః [illegible]
30	౧౪	[illegible] పంచమీతిథిః [illegible]
31	౧౫	[illegible]
1	౧౬	[illegible] సప్తమీతిథిః ప్రదోషః [illegible]
2	౧౭	[illegible] [illegible]
3	౧౮	[illegible] శ్రీ శ్రీ [illegible]
4	౧౯	[illegible]
5	౨౦	[illegible]
6	౨౧	[illegible]
7	౨౨	[illegible]
8	౨౩	[illegible]
9	౨౪	[illegible]
10	౨౫	[illegible]

కుజః	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	గురుః	[illegible]	[illegible]
బుధః	[illegible]	[illegible]	రాహుచారః	[illegible]
[illegible]	[illegible]	[illegible]	కేతుః ౩-౩	[illegible]

11 ౨౬ ౪ శు॥ పుబు ౫౫-౧౩ ఆశ్రే ౨౧-౪౯ శర౫౫-౨౦ కం-౨౪-౩౭ రా౨౦-౫౭ త్యా౪-౬ యోగకాలః ౪-శా౧౦ రాఖీ పండగ్రి స్వామిదాంపు॥ ఘు౪-౩౧ వ౨౯ [వ౩౦

12 ౨౭ ౫ శ్వ॥ గు౫౪-౨౮ మ౨౩-౨౮ ప-౪౨-౨౫ శా౨౪-౫౦ రా౧౧-౫౮ త్యా౪-౧ చంద్రోదయః ఉత్తరశృంగోన్నతి ఘు ౪-౪౨

13 ౨౮ ౬ శ్వ॥ శు౫౨-౨౭ పుబ౨౩-౫౨ ౪౮-౨౫ శి౨౩-౨౬ రా౧౦-౩ త్యా౩-౫౭ అహః౩౧-౩౮ అశ్లేష౩౧-౧౬ ఘు౪-౫౩ వ౧

14 ౨౯ ౭ ॥ శ౪౯-౨౫ శుఫ౨౩-౧౬ న౩౩-౩౭ వ౨౦-౫౬ రా౧౨-౩ త్రిదోషః ఉత్పాతఅమృతజ్వాలాముఖియోగః ౮ ఘు౫-౩౨

15 ౩౦ ౮ ॥ అ ౪౫-౧౮ హా౨౧-౩౧ పా౨౭-౫౪ ౧౭-౨౧ ౯-౫ నాగపంచమీబదరీనారాయణ పెరుమాళ్ళుతిరు ఘు౫-౧౪ వ౩

16 ౩౧ ౯ వ॥ సో౪౦-౨౪ చి౧౮-౫౪ శు౨౦-౫౦ కా౧౦-౫౦ రా౦-౩౬ త్యా౩-౪౭ ఉభయపుత్రిదోషః ఘు౫ ౨౫ వ౪

17 ౩౨ ౧౦ ద॥ మ౩౪-౫౬ స్వా౧౫-౩౮ శుభ౧౪-౩౮ ౧౧-౨౭ త్యా౩-౪౫ అహః౩౧-౩౪ సింహసం౧ కృత యుగాంశః అమృతయోగః హరిపదపు॥౧౬ శ్వ వరతీదానాం పు॥ పుత్ర౧౨-౫౭ ౯ ఘు౫-౩౫ వ౫

18 ౧ ౧౧ అ॥ బు౨౯ వి౧౧-౫౭ బ౭-౨౦ వ౫-౨౯ ౩౭ ౨౧-౧౧ త్యా౩-౪౩ అవధ్యాయుః బుధాష్టమి ఘు౦-౧౦-౬

19 ౨ ౧౨ ॥ గు౨౨-౫౬ అనూ౭-౪౬ వై౫౭ ౩౩-౩౭ ౨౦-౪౬ త్యా౩ ౪౩ తిథిద్వయం అనంద యోగః ఘు౦-౨౧ వ౭

20 ౩ ౧౩ ద॥ శు౧౬-౪౫ జ్యే౩-౩౬ మూ౫౫-౫౩ విష౪-౨౪ ౧౭ ౬ రా౨౪ ౧౩ త్యా౩-౪౩ అహః౩౧-౨౬ ౨౯-౧౪ శాద తిథి॥ దధివ్రతారంభః వరలక్ష్మీవ్రతం ఘు౦-౩౨ ౮ ౦-౪౨ వ౭

21 ౪ ౧౪ పూ॥ శ౧౦-౪౬ పూ॥ షా౫౫-౪౧ ౩౬ ౫౮ ౧౦-౪౬ శేషః ౩౮ ౨౧-౫౪ త్యా౩-౪౫ సర్వేషాం హయగ్రీవ ఘు

22 ౫ ౧౫ వ్యా॥ ౫౮ ఉ॥షా౫౨ ౨౩ ఆ౨౯-౫౫ బా౫-౮ ౧౪-౩౫ ప్రదోషః ౫-౮ దామోదర ద్వాదశి ఘు౦-౫౨ వ౧౦

23 ౬ ౧౬ త్రి॥ సో౦-౧౫ హే॥ శ్వ౦ ౫౫-౩౦ శ౪-౪౯ సా౨౩-౨౩ తై౦-౧౫ ౧-౫౭ త్యా ౩-౪౯ రా౨౮-౧౩ అహః౩౧-౨౦ ౩ ౫౬-౦ శరాహజయంతి - అవధ్యయాత్రయాం శ-౪౦ ప్రయోగః ఘు౧-౩వ౧౧ (ఘు౧-౧౪ వ౧౨

24 ౭ ౧౭ భౌ ◯ ౫౨-౧౪ ౮ ౩౫-౩౫ శేషః ౩-౨౪ పుష్యార్కయోగః హయగ్రీవోత్పత్తిః ఉత్పాతయోగః

25 ౮ ౧౮ బు॥ ప్ర॥ బు౫౦-౩ శ౭-౩౦ ఆ౧౨ ౨౫ బా౨౧-౧౫౭ ౫-౫౩ త్యా౩-౫౭ యోగకాలః ఘు౧-౨౪ ౧౩

26 ౯ ౧౯ ద్వి॥ శ౮ ౨౯ పూభ ౪౮-౩౬ ౧౮ తై౧౯-౨౯ ౩-౩౯ త్యా౪-౦ కన్యాయనం ౬-౨౨ చాతుర్మాస్యద్వితీయాష్టక కూష్మాండ వ్రతంఘు౧-౩౫౦౪ (త్రి౦ సాం పు॥ ఘు౧-౪౬ వ౧౫

27 ౧౦ ౨౦ కృ॥ గు ౪౮-౩౦ ఉభా౪౯-౪౫ వృ౪-౫౪ ౧౮ ౨౯ ౬౧౨-౪౪ త్యా ౪-౬ అహః౩౧ ౧౨ మ౪౨౨-౩-౪౯ రాఘవేంద్ర

28 ౧౧ ౨౧ వ॥ శ౯-౪౫ రే౫౨-౪౪ ౩౮ ౯ ౧౮ ౨౧-౧౪ ప్రదోషః అమృ॥ వై ప్ర౩౩-౩౨ ౨౭ ౪౭-౧౨ ఘు౧-౫౬ వ౧౬

29 ౧౨ ౨౨ శ॥ ౫౩-౧౪ అ౫౬ ౫౪ ౧-౨౩ కృ౫౯-౨౬ కా౨౧-౩౨ రా౧౫-౪ త్యా౪-౧౬ ఘు౨ ౭ వ౧౩

30 ౧౩ ౨౩ ఫ॥ సో౫౫-౪౭ భ౦-౦ కృ౫౮ ౧౭౫ ౨౪-౩౦ ౨౩ ౪ అహః౩౧-౬ పూఫ౧౪౫౦ ౫౮-౪ ఘు౨-౧౭ వ౧౮

31 ౧౪ ౨౪ ద॥ మ౬-౦ భ౨-౧౯ వ్య౬౦ ౫౭ ౫-౫౩ రా౪-౧౮ ప్రదోషః అమృతయోగః ఘు౨-౨౮ వ౧౬

1 ౧౫ ౨౫ స॥ బు౦-౪౨ కృ౮-౨౨ వ్యా౨-౩౭ బ౦-౪౨ రా౨౧-౪ శ్రీకృష్ణజయంతిః అవధ్యయాన అమృతయోగః ఘు౨-౩౮ వ౨౦

2 ౧౬ ౨౬ అ॥ గు౫-౪౨ రో౧౪-౫౦ హ౪-౧౫౫-౪౨ ౩౦-౧౬ శ్రీజయంతి ఉత్పాతయోగః జ్వాలాముఖి॥ ఘు౨-౪౯ వ౨౧

3 ౧౭ ౨౭ ॥ శ౧౦-౪౯ మృ౨౧-౧౯ ౫౪-౪౦ ౧-౪౯ రా౧౩-౩౩ త్యా౪-౨౪ అహః౩౦-౫౬ పూఫ౨౧౭-౪౦ ఘు౨-౫౬ వ౨౨

4 ౧౮ ౨౮ ॥ ౧౫-౪౧ ఆర్ద్ర౨౭-౨౬ ౭-౧౫ ౧౫-౪౧ త్యాజ్యభాగః ఘు౩-౧౦ ౨౩ [శాంకః ఘు౩-౨౧ వ౨౪

5 ౧౯ ౨౯ ఏ॥ ఆ౧౯-౩౮ పు౩౨-౪౯ వ్య౭-౫౦ బా౧౯-౩౮ ౭ త్యా౪-౨౧ ౨౩-౨౭ త్యా౪-౧౭ ద్వాదశితిథిః సర్వేషాం

6 ౨౦ ౩౦ ద్వా॥ సో౨౨-౪౪ పు౩౭-౧౩ హ౭-౫౬ తై౨౨-౪౪ త్యాజ్యభాగః అహః౩౦ ౫౦ పూఫ౩౮ ౪౩-౧౮ కూర్మతిథిః ప్రదోషః ఘు౩-౩౧ ౨౫ [సర్వత్ర అనందయోగః ఘు౩-౪౨ వ౨౬

7 ౨౧ ౧ త్ర॥ మ౨౪-౩౫ ఆశ్లేష౦-౨౬ ప౭-౧౮ ౨౪-౩౫ ౧౯ త్యా౪-౧౨ త్రయోదశితిథిః అవధ్యయాన చతుష్టయంమాస

8 ౨౨ ౨ ॥ బు౨౫-౧౫ మ౪౨-౨౫ ౫౫ ౬-౨౫ ౧౫౧౧ ౨౫ త్యా౪-౭ ఘు౭-౫ ౨౭ (మాసశివరాత్రిః ఘు౪-౩ వ౨౮

9 ౨౩ ౩ అమా ● గు౨౪-౪౦ పుఫ౪౩-౧౧ ౨-౩౮ సా౫౬-౩౦ శా౨౪-౪౦ ౨-౪౦ దర్శ తిథిః అగ్ని సావర్ణికమన్వాదిః శుక్ల

శుక్ర	౫ ఆర్ద్ర౧సింహ౧౪-	రవిః సింహం-౨౦	౬ మఖ శ్రీకుం౧౫ ౯౦	బధశుక్ల ౨౪ ౦-౧౨
శు॥ సుప్తర్క ౧౬-౦	౭ మ సింహ ౪ ౪	౧౦ శని కర్కాం ౧౫	౯ శుభ శ్రీ ౪ ౫ ౧౩	రాహుకాలంసాస్త్రి
౭ మంగళ ౧౫ ౪౫-౧౬	౯ శు॥ మ౩ ౭	౧౯ పఫస్వా ౩౯ ౨౧	౧౯ అమ౧సింహ౩౩, ౪౯	
౧౨ ఆ॥ అ ౨ ౨౯-౩౦	౧౦ శుమ ౪ ౧-౪౦	౧౨ సింహ ౪౫ ౨౪	౭ బు ౧౯-౫౩	
బ౩ శు॥ అ౩ ౨౮-౩౪	౧౨ అపూ౧ ౩౩-౧౯	౧౪ బుహా౨ ౫౨-౩౦	౩ శుమ ౩ ౫౮	
౭ బు॥ అర్ద్ర ౪ ౪౪-౨౧	౧౫ శుపూ౨ ౫౭	గురుః ౯	౬ సౌమ్య ౪ ౨౭	
౧౩ మం॥ పు౧ ౧౯-౨౬	౨౦ పూఫ ౧౪	శు బుధ భార్గ కృశ ౦-	౮ శుపూ ౧౪ ౯-౫౦	
బుధ	౪ శపూ ఫ ౩౬	శుక్ర ౪౯	౧౧ అపూ ౨ ౧౨ ౪౬	
శు౧ బు ఆశ్లే బు ౩౫-౦	౫ అశుఫ౧బు ౫౯-౩౬	శు౧ బు ఆశ్లే ౧ శు ౪౯-౩౧	౧౩ శుపూ ౩ శు ౫౩-౨౨	
౩ శు ఆశ్లే బు ౨ ౪-౪౦	౭ మ శు ౨ బు ౫౭-౪౮	౪ శ ఆశ్లే శు ౩౨-౫౮	శని	

గు		శు
	శుక్ర సింహారవిః	కే
	ఉదయాస్యం	
	యోగం	ర
గా	౧౨ సింహేం శు	శు
	•	బు

అమృతాంజనము అన్నివిధములైన నొప్పులకు అమృతసంజీవినివంటిది వెల 0-8-0 లు మాత్రమే.

10	౨౪	౪	[illegible] త్యా ౩ [illegible] తిథిద్వ యుక్త [illegible]
11	౨౫	౫	[illegible] త్యా ౩ [illegible] తృతీయా త్రిథిః [illegible]
12	౨౬	౬	[illegible] త్యా ౩ [illegible] జయంతీ ప్రదోషః [illegible]
13	౨౭	౭	[illegible]
14	౨౮	౮	[illegible]
15	౨౯	౯	[illegible] ప్రదోషః [illegible]
16	౩౦	౧౦	[illegible] త్యాజ్యభాగః [illegible]
17	౩౧	౧౧	[illegible]
18	౧	౧౨	[illegible]
19	౨	౧౩	[illegible]
20	౩	౧౪	[illegible] ప్రదో[illegible]
21	౪	౧౫	[illegible]
22	౫	౧౬	[illegible]
23	౬	౧౭	[illegible] ప్రతిపత్తిథిః [illegible]
24	౭	౧౮	[illegible] ద్వితీయా తిథిః [illegible]
25	౮	౧౯	[illegible] త్యాజ్యభాగః [illegible]
26	౯	౨౦	[illegible] తృతీయా తిథిః ప్రదోషః [illegible]
27	౧౦	౨౧	[illegible] ప్రదోషభాగః
28	౧౧	౨౨	[illegible]
29	౧౨	౨౩	[illegible] ప్రదోషః [illegible]
30	౧౩	౨౪	[illegible] త్యాజ్యభాగః [illegible]
1	౧౪	౨౫	[illegible] సూర్య [illegible]
2	౧౫	౨౬	[illegible]
3	౧౬	౨౭	[illegible]
4	౧౭	౨౮	[illegible]
5	౧౮	౨౯	[illegible] ప్రదోషః [illegible]
6	౧౯	౩౦	[illegible]
7	౨౦	౧	[illegible]
8	౨౧	౨	అమా [illegible]

కుజః [illegible]

గురుః [illegible]

శుక్రః [illegible]

బుధః [illegible]

శని [illegible]

రాహుః [illegible]

కస్తూరి

పిత్తజ్వరములకు, కలరాకు, సంధికి, బాలింత రోగములకు, వాతములకు, చిన్న బిడ్డల జబ్బులకు పుష్టికి కస్తూరి యుపయోగమైన మందని సర్వత్ర తెలిసియున్నది. కాని కస్తూరి బంగారముకన్న ప్రియముగుట చేతను నవసర సమయములందు దొరకుట దుస్తరము. మా డిపోయందలి కస్తూరి మొదలగు ఇతర పదార్థము లేవియును [illegible] తెలిసియున్న [illegible] చిన నిజము తెలియగలదు. అట్లు చేయుటవలన కలికి కస్తూరికిగాని మోసపోరు. తులం 1-కి రూ. 30-0-0

ఆదిపచ్చకొన లేక జున్ను

తులం 1 కి రూ. 3-4-0

గోరోజనము

[illegible]

కలరామాత్రలు.

డబ్బీ 1 కి మాత్రలు వెల రూ 0-6-0.

కలరా ప్లేగువలెనే ఒక విధమైన అంటుజాడ్యము. ఇది గాలియందు నీటియందు పరమాణుప్రాయులైన విష పురుగులు చేరుటవలన గలుగును. తగిలినవెంటనే మందును తినుట ఆవశ్యకము. కలరాయున్నచోట నీటిని కాచి త్రాగుట యుక్తము.

గ్రహణిమాత్రలు

20 మాత్రల డబ్బీ 1 కి రు 0-8-0 వి. పి. 0-12-0

రక్తవిరేచనములు, బంక విరేచనములు, జిగట విరేచనములు, అజీర్ణ విరేచనములు మొదలగునవి ఈ మాత్రలను [illegible] పోవును. పిదప పిల్లలకుకూడ వాడవచ్చును.

అమృతాంజనం డిపో, 109 ఫ్రేరిరోడ్డు, బొంబయి.

మూలశంకకు తైలము

డబ్బీ 1-కి వెల రూ. 0-12-0

మూలశంకవలన ఆసనముదగ్గర చర్మము లావు బారి క్రమముగ చిన్నచిన్న మొలలు ఏర్పడును. ఇది పైత్యకోశపు మందతవలన (Torpid liver) కలుగును. అతికాక, బడలిక, విశేషకాలము ఒకచోట కూర్చుండుట, మలావరోధమువలన బహిర్దేశమునకు పోయినపుడును ఇతర సమయములందును రక్తముపడును. విడువక కొంత కాలము వాడిన మూలశంకరోగము తగ్గగలదు.

కఫహారి

సీసా 1 కి రూ 1-0-0. వి. పి. సహా రూ 1-1-0.

దగ్గు శ్వాసకోశములందు బలహీనతవలన ఏర్పడును, ఇది అనేక విధములు. శైత్యమువలన ఏర్పడిన దగ్గు. శీతకాలమున ప్రబలించు దగ్గు, శ్వాసకోశముల సూక్ష్మ నాళములందు ఏర్పడుదగ్గు ఉబ్బసము, క్షయదగ్గు దగ్గుకు సేవించవలసినమందు దగ్గు విధమును బట్టి యుండును.

కఫహారిచూర్ణము

చిన్న డబ్బీ 1-కి 0-8-0 (6 డబ్బీలనుండు గలది)
వెల 1-కి 2—0—0 మాత్రమే.

ఈ చూర్ణము వనమూలికలచే చేయబడినది. దగ్గు, ఉబ్బసము, కాసపీనస శైత్యజ్వరము మొదలగు వానికి మిగుల ఉపయోగించును. దీని వెంట నుంచుకొనుట మంచిది.

గజ్జికి తైలము.

వెల డబ్బీ 1-కి రు. 0-8-0 వి పి. సహా 0-7-0.

గజ్జి, చీడ శరీరమంతట వ్యాపించి ముఖ్యముగ చిన్న పిల్లలకు విశేషబాధను గలిగించుచున్నవి. ఈ తైలమును నాలుగుపూటలు రాచిన తప్పక పనిచేయును.

చుండుకు నూనె

సీసా 1-కి 0-6-0. వి. పి. సహా 0-10-0.

ఈనూనెను రాచిన చుండు, పొట్టరాలుట, జిల, గోకుడుపుండ్లు మొదలగునవి మానును. దీనివలన వెండ్రుకలకు హానిగలుగక చక్కగా పెరుగ గలవు.

అమృతాంజనము డిపో, 6 తంబుశెట్టివీధి, మదరాసు.

అమృతాంజనము గాయము పుండ్లకు ఘనమయినమందు.

9 [illegible] స్వర్ణ్ణవృది గౌరీవ్రతం ... ఉత్తరాఫల్గునీ ... వరలక్ష్మీ ... [illegible]
10 [illegible] శ్రీ ... త్రిలోకేశ్వరీ ... చంద్రోదయః ... [illegible]
11 [illegible] ఉభయద్వాదశీ ... [illegible]
12 [illegible]
13 [illegible] గౌరీవ్రతం
14 [illegible] త్రిదిద్వయం ప్రదోష ... [illegible]
15 [illegible] అష్టమీ ... ఉభయాన ... ధ్యాయః సర్వ్వపరాయణ ... [illegible]
16 [illegible]
17 [illegible] తులాయాం రవిః ... విజయదశమీ ... [illegible]
18 [illegible]
19 [illegible] మధ్వరామానుజ ... ఉభయప్రదోషః ... మృత్యుయోగః [illegible]
20 [illegible]
21 [illegible]
22 [illegible]
23 [illegible]
24 [illegible]
25 [illegible]
26 [illegible]
27 [illegible] అమృతయోగః [illegible]
28 [illegible]
29 [illegible] ప్రదోష ... [illegible]
30 [illegible] సప్తమీ ... [illegible]
31 [illegible]
1 [illegible]
2 [illegible]
3 [illegible] సర్వేషా ... [illegible]
4 [illegible] ప్రదోష ... [illegible]
5 [illegible] నరకచతుర్దశీ ... [illegible]
6 [illegible] శ్రీ ... దీపావళి ... [illegible]
7 [illegible] సౌభాగ్యవ్రతం కేదార [illegible]

[illegible]

☞ అమృతాంజనము అనేకవేల యోగ్యతాపత్రములు పొందియున్నది.

8 ౨౨ ౩ శుక్ర॥సో౧౩-౫౯౧౧-౨౫సా౪-౨౩శో౫౭-౩౩బ౨౭-౩౯౭౦-౪౬నక్షా॥ తుమ౭చంద్రో॥ఉత్తరశృంగః భు౪-౩౬
9 ౨౩ ౪ శ్న॥మ౭-౪౭అనూ౭-౩౧అ౪౭-౪౪కా౭-౫౭౭౦-౩౩అహః౭౭-౭౬వి౭రవిః౪౩-౪౬శు-వే భు౩-౫౭చ౧
10 ౨౪ ౫ శ్న బు౧-౫౭వ్యశ్యం౫౪-౧జ్యే౩-౭౩మూ౫౫-౪౭కు౪౧-౧౦౫౧-౫౭౯-౭౭-౫ప్రదోషః త్రిలోచనగౌరీ॥ నాగచతుర్థి
11 ౨౫ ౬ గు॥ శు౫-౧పూషా౫౫-౫౯౩౩-౨౫బ౨౭-౫౭౭౧ ౩౭త్యా౩-౪౪భు౪-౧౭చ౩ [శ్రీ-వే భు౪ ౭చ౨
12 ౨౬ ౭ శు॥ శు౪౪-౩౫ఉషా౫౧-౨౬మూ౨౫-౪౯కా౧౭-౧౭౭౧౩-౫౭ప్రదోషాభావః షష్ఠీపూజా భు౪-౫౯చ౪
13 ౨౭ ౮ శ॥ శ౩౯-౪౪శ్ర౪౭ ౨౪౫౧౭-౪౨౫౧౭-౯౭౦-౫౫౯౭౯-౪౫అహః౭౭-౧౭వి౩౧-౪౭ సావిత్రీకల్పః సావిత్రీ
వ్రతం అగిరిపల్లి శోభనాచలపతిస్వామినాం ధ్వజారోహణం స్వప్రః౨౫-౭నిద్రః౪౦-౧భు౪-౩౯చ౫
14 ౨౮ భౌ ౯ ఆ॥ఆ౩౫-౩౭ధ౪౬-౪వృ౧౭-౭భ౭-౪౦శేషః౧-౫౧పునస్త్యాజ్యాభావః-గోష్ఠమిక్షు-శేష-శే-పభు౪-౫౦చ౬
15 ౨౯ ౧౦ సో॥ సో౩౨-౨౪౪౪౪-౫౦వృ౬-౧౫బా౪-౦౭౩-౪౨త్యా౩-౫౫వృశ్చికయుగాదిః అమృతయోగః భు౫-౦చ౭
16 ౩౦ ౧౧ మ॥ మ౩౦-౨౪పూభా ౪౪-౨౩వ్యా౧-౬హా౫౫-౯త్రై౧-౨౪౭౦-౪౩త్యా ౩-౫౭అహః ౨౭-౧౨వి౪ వృశ్చికేరవిః
౯-౩౧త్రేతాయుగాదిః హరిపదపుణ్యకాలః పూర్వం౧౬ సత్యవరతీర్థానాం పు॥ రం(హ్రయోగః భు౫-౧౧చ౮
17 ౧ ౧౨ బు॥ బు౯,౨౨ఉభా౪౫,౭౦౪౫౩,౧౪భ౯,౨౭౭,౪౫త్యా౪,౩సర్వేషా మేకాదశీ బోధనైకాదశీ తులసీవ్రతో
ద్యాపనం వేదనిధితీర్థానాం పు॥ కల్యాణోత్సవః భు౦-౭చ౯ [వ్రతం భు౦,౧౭చ౧౦
18 ౨ ౧౩ ద్వా॥గు౯,౪౧శ౪౭,౨౨౩౫౦,౫౭బా౯,౪౧౬ ౨౧త్యా౪,౭స్వాయంభువమన్వాదిః ఉభయప్రదోషః క్షీరాబ్ధి
19 ౩ ౧౪ త్ర॥ శు౩౧,౧౭అశ్వి౫౦,౪౫వ్య౪౯,౪౪తై౦,౯౭౧౭,౫౦అహః౨౭,౬అనూ౧రవిః౩౭,౫భు౦,౯చ౧౧
20 ౪ ౧౫ చ॥శ౩౪,౧౦భ౫౫,౧౬వ౪౯,౨౧౫౨,౪౩౭౧౬,౩౩అనధ్యయనత్రి పురుంత చతుర్దశి యమదీపంతర వే॥శ వే భు౦,౪౧
21 ౫ ౧౬ పూ ◯ శు౩౭,౨౪కృ౬౦,౯౪౯,౪౭భ౬,౬రా౦,౬త్యా౪,౨౨జ్వాలాతోరణం,కేశబంధనగౌరీవ్రతం ధాత్రీపూజా మహా
కార్తికీ శోభనాచలపతిస్వామినాం రథోత్సవః భు౦ ౫౨చ౧౨ (త్సవః భు౧,౩చ౧౪
22 ౬ ౧౭ కృ॥ప్ర॥సో౪౨,౫౫కృ౦,౫౭శ౫౦,౫౫బా౧౦,౯౭౧౭ ౫అహః౭౭,౨అనూ౭రవిః౫౪,౨౧యుగకాలః అవభృథో
23 ౭ ౧౮ ద్వి॥మ౪౭,౪౭రో౭,౯శి౫౨,౯తై౧౫,౨౧౭౨,౪౦త్యా౪,౨౬చాతురాస్యదితియ్యాదిపోత్సవః భు౧,౧౪చ౧౪
24 బు ౧౯ తృ॥బు౫౩,౪౧మృ౧౩,౪౦సా౫౩,౩౯౨౦,౪౪రా౭,౫౩త్యా౪,౨౫ఫ౭రయానం ౫౯,౨౭దగ్ధః ఆర అమృతయోగః
విద్యానిధితీర్థానాం పు॥భు౧,౨౬చ౧౬
25 ౮ ౨౦ చ॥శు౫౭-౪౬ఆర్ద్ర౭౦-౪శు౫౪-౩౭బ౨౬-౧౩రా౨౬-౩త్యా౪-౨౪ప్రదోషః సంపూర్ణయోగః భు౧-౩౭చ౧౭
26 ౯ ౧౦ ౨౧ శు॥శు౬౦-౧౦పు ౨౬-౫౯శుద్ధం౫౫ ౧౦కౌ౯-౨౩రా౧౯ ౩౯అహః౭౭-౫౪అనూ౩రవిః౧౧-౧౭ మ॥ప్ర౪-౨౭
27 ౧౧ ౨౨ శ॥శ౨-౫౩పుష్య౩౦-౫౩బ్ర౫౫-౧౮౨-౫౩త్యాజ్యాభావః భు౨-౦చ౧౯ (సిద్ధమః౭౭-౭౦భు౧ ౪౭చ౧౮
28 ౧౨ ౨౩ మ॥ఆ౬-౭ఆశ్లే౩౫-౭౫౩-౫౩వ౬-౭౫౯త్యా౪-౧౭ప్రదోషః భు౨-౧౧చ౨౦
29 ౧౩ ౨౪ సు॥సో౭-౧౩మ౩౭-౦శై౫౧-౪౭౭-౧౩౬-౩౪త్యా౪-౧౯౩౦-౪౦త్యా౩-౬అహః౨౭-౫౭అనూ౪రవిః ౨౭-
౩ఇంద్రసావర్ణికమన్వాదిః ఉభయోః ధ్యాయః-కార్తి భు౨-౨౧
30 ౧౪ ౨౫ అ॥మ౭-౫౩పూఫ౩౯-౩౪వి౪౭-౪౨౭-౫౭శేషః౭-౩౭రా౯-౫౦త్యా౪-౧౪-వే౪౦పభు౨-౩౩చ౨౨
1 ౧౫ ౨౬ న॥బు౭-౨౫ఉఫ౩౯-౫౬ప్రీ౪౪-౩౯౭-౨౫శేషః౧-౪౧పునస్త్యాజ్యాభావః భు౨-౪౫-౨౩
2 ౧౬ ౨౭ క॥గు౬-౪౭హ౩౯-౭ఆయు౩౯-౩౦భ౬-౪౭౦-౩౯౩౦-౪౭అహః౨౭-౪౭జ్యే౧౪౪-౩౫భు౨-౫౬చ౨౪
3 ౧౭ ౨౮ ఏ॥శు౩-౫౧చి౩౭-౧౭సౌ౩౩-౪౦హా౩-౫౧శేషః౨-౭౭రా౭౭-౫౨త్యా౩-౯సర్వేషామేకాదశీ భు౩-౭౨౫
4 ౧౮ ౨౯ ద్వా॥శ౦.౪వ్యశ్యం౫౫-౩౩స్వా౩౪-౩౭శోభ౭-౯౦-౪రా౭౦-౪ప్రదోషః శనిత్రయోదశీ భు౩-౧౯చ౨౬
5 శేషం ౧౯ ౩౦ త్ర॥ఆ౫౦-౧౭వి౩౧-౧౬అ౨౦-౧౨క౨౨-౫౫౧౨-౫౧త్యా౩-౪౪ అనధ్యయనత్రయం మాసశివరాత్రిః ఉత్పాతయో
గః పద్మనాభతీర్థానాం పు॥ భు౩-౩౦చ౨౭ (వారవ్రతం భు౩-౪౨చ౨౮
6 ౨౦ ౧ అమా ●॥సో౪౪-౩౪అనూ౨౭-౨౫సు౧౨-౩౫బ౧౭-౨౬రా౧౨-౪౭అహః౨౭-౫౩జ్యే ౭౪ః౨-౩౧ అమా సోమ

కుజః	౭౧సో॥వి౨బు౫౫-౧౨	గురుః	౮౩బుజ్యే౪శు౨౪-౨౩
శు౭శ॥ ఆశ్లేశు౧౭.౩౭	౮౩బు॥వి౩బు౫౯-౦	శు౧౧బు॥ గురువక్ర త్యా	౫శమూ౧ధను శు౪-౨౧
౧౫ఆమ౧౭ః శు౨౩-౧౭	౫శు॥ప్రాగ్స్తంబు౩౩-౦	౫౭ ౫౩-౫౭	౭సో-మూ౨శు౪౨-౫౭
బుధ మ॥మఘ శు౧౫-౩౫	౫శువిశృశ్చిక బు౧౬-౪౦	శుక్రచార	౧౦౫॥మూ౩శు౨౭-౬
బుధః	౭సో॥అనూ౧బు౧౪-౪౦	శు౧సో॥అనూ౨శు౨౬-౯	౧౪ఆమూ౪శు౧-౩౯
శు౩బు॥స్వాతి౧బు౪.౧౨	౯బు॥అనూ౨బు౧౨-౧౯	౫శు॥అనూ౩శు౭-౧౭	శనిచారః
౭శ॥స్వా౨బు౧౫-౩౨	౧౧శు॥అనూ౩బు౨-౫౦	౭శు॥అనూ౪శు౪౫-౧౭	౫శపున౨వక్రి శ౪౭-౧౬
౧౦మ॥స్వా౩బు౨-౨౬	౧౨శ॥అనూ౪బు౫౯-౩౫	౧౦మ॥జ్యే౧శు౨౫-౩౪	రాహుకేతుచార
౧౨౫॥స్వా౪బు౨౭-౪	౩౦సో॥జ్యే౧బు౫౬-౩౭	౧౩జ్యే౨శు౫-౩౫	శు౧౨శ॥ త్ర౩రాహు ఆ
౧౪శ॥వి౧బు౪౬-౧౨		౧౫ఆ॥ జ్యే౩శు౪౪-౩౭	శ్లే౧కేతుః౪౭-౫౬

	శు కు	ర	శ
గు	శు౧వృ॥రవిః శు౧౫సింకుబుః		కే
రా	౫వృశ్చికేయు బ౫ధ॥శుక్రః		కు
శు	బు		

7	౨౧	౩ శు॥ ప్రా॥ మ ౩౮-౪౦ జ్యే ౨౩-౧౧ ధృ ౪-౪౯ ఫూ ౫౨-౮౬౧౧-౩౭ త్యాజ్యాజ్యభాగః యామకాలః రక్తాంశ-ఘ ౩-౫౩
8	౨౨	౪ ద్వి॥ బు ౩౨-౪౩ మూ ౧౯-౦౪ ౪౯-౧ శా ౫-౪౨ ది ౧౫-౨౩ ౫౧౩-౪౧ సంక్రాంత్యుదయః ఉత్తరకృత్యః ఘు ౪-౪ ౩౦
9	౨౩	౫ తృ॥ గు ౨౬, ౫౯ పూ.షా ౧౫ ౩ వృ ౪౧, ౨౧ ౨౬, ౫౯ రా ౬ ౯ అహః ౨౭, ౪౪ జ్యే ౩ రవిః ౧౭, ౭ ప్రదోషః ఘు ౪, ౧౫ వ ౧
10	౨౪	౬ చ॥ శు ౨౧, ౩౯ ఉ.షా ౧౧, ౧౫ ధృ ౩౪, ౪ భ ౨౧, ౩౯ ౨౦, ౪౪ త్యా ౩, ౪౭ తిథిద్వయం పంచమీతిథిః అపరాహ్ణః ౦, ౩౩ వ రచతుర్థి దూర్వాచతుర్థి ఆనందయోగః ఘు ౪, ౨౭ వ ౨
11	౨౫	౭ ప॥ శ ౧౬ ౫౫ శ్ర ౮ వ్యా ౨౭, ౧౬ బా ౧౬, ౫౫ ది ౧౭, ౪౪ త్యా ౩, ౫౦ షష్ఠీతిథిః అపరాహ్ణః ౦, ౧౬ శుక్లపక్ష ఘు ౪, ౩౮ వ ౩
12	౨౬	౮ ష॥ ఆ ౧౨, ౫౪ ధ ౫, ౪౧ హ ౨౧, ౪ తై ౧౨, ౫౪ ౨ ౩, ౧౩ త్యా ౩, ౫౩ అహః ౨౭, ౪౦ జ్యే ౪, రవిః ౩౨, ౫౭ ప్రదోషః మహా ఉపుష్యక్రవ్యమష్టిఘు ౪, ౪౯ వ ౪
13	౨౭	౯ స॥ సో ౯, ౫౦ శ ౪, ౯ వ ౧౫, ౩౮ హ ౫౦ ది ౧౯, ౫౯ ఉత్సవ యానధ్యాయః మిత్రసప్తమీ కాలభైరవాష్టమీ ఘు ౫, ౦ వ ౫
14	౨౮	౧౦ అ॥ మ ౭, ౫౧ పూ.భా ౩, ౩౨ వి ౧౧, ౩ బ ౭, ౫౧ ది ౨౭, ౪౦ త్యా ౪, ౨ ప్రథమయతికృత్యః అమృతయోగః ఘు ౫, ౧౨ వ ౬
15	౨౯	౧౧ న॥ బు ౭, ౩ ఉ.భా ౪, ౧౦ శ్రీ ౭, ౨౫ కౌ ౭, ౩ రా ౭, ౨౮ అహః ౨౭, ౩౮ మూ ౧౯ ధను షీరవిః ౪౮, ౪౨ సంధ్య ధనుర్మాసారంభః
16	౧	౧౨ ద॥ గు ౭, ౩౩ రే ౬, ౧౫ ౪ ౫ ౭, ౩౩ రా ౩౦, ౪౯ త్యా ౪, ౧౨ పదశీతిముఖః ఘుం, ౨ వ ౮ (ఉత్సాహి ఘు ౫, ౨౩ వ ౭
17	౨	౧౩ ఏ॥ శు ౯, ౨౦ అశ్వ ౯, ౮ వ ౩, ౪౯ ౨౦ శేషః ౨, ౪౯ రా ౭, ౧౪ సర్వేషాం ౧౧ః సర్వైకాదశీ గీతాజయంతి ఘుం ౧౩ వ ౯
18	౩	౧౪ ద్వా॥ శ ౧౨, ౩౦ భ ౧౩, ౨౪ శి ౨, ౨౦ బా ౧౨, ౩౦ రా ౧౮, ౧౬ ప్రదోషః శిక్రయోదశి, మత్స్యద్వాదశీ, ఘుం, ౨౪
19	౪	౧౫ త్ర॥ ఆ ౧౬, ౨౬ కృ ౧౮, ౪౨ సి ౨, ౩౦ తై ౧౬, ౮ త్యాజ్యాజ్యభాగః అహః ౨౭, ౩౬ మూ ౨ రవిః ౪, ౨౫ చతుర్దశీతిథిః అష్టయన చతుష్టయం హనుమద్వ్రతం, జలశయనవ్రతం దత్తాత్రేయజయంతి కపునాధితీగాం వాంథు॥ ఘుం, ౩౫ వ ౧౧
20	౫	౧౬ ॥ సో ౨౧, ౨౦ రో ౨౪, ౪౬ సా ౩, ౩౯ ౨౧, ౭ ౦ ౨౨, ౪౪ రా ౧౨, ౪౩ పూర్ణతిథిః పాషాణ చతుర్దశీ ఘుం, ౪౬ వ ౧౨
21	౬	౧౭ పూ ◯॥ మ ౨౬, ౪౪ మృ ౩౧, ౧౬ శు ౨, ౨ బ ౨౬, ౪౫ ౨౭, ౦ త్యా ౪ ౨౫ పూర్ణిమాతిథిఘుం ౫౮ వ ౧౩
22	౭	౧౮ కృ॥ ప్ర॥ బు ౩౨, ౮ ఆ ౩౭, ౪౪ శు ౧౫-౪౨ కౌ ౩౨, ౮ త్యాజ్యాజ్యభాగః అహః ౨౭-౩౨ మూ ౩౪ ౧౯, ౫౪ ఘు ౧, ౯
23	౮	౧౯ ద్వి॥ గు ౩౭, ౧౧ పు ౪౩, ౫౩ బ్ర ౬, ౪౮ తై ౪, ౩౯ ౧౦, ౪౭ త్యా ౪, ౨౪ ౪౪ అమృతయోగః ఘు ౧ ౨౦ వ ౧౫
24	౯	౨౦ తృ॥ శ ౧, ౨౨ పు ౪౯, ౧౭ ౭, ౧౩ ౯, ౧౬ ౫, ౪౦ త్యా ౪, ౨౧ ప్రదోషాభావః మకరాయనం ౨౨, ౧౫ ఉత్తరాయణ ౨౭, ౩౦ సర్వమునీనాం ప్రణీతానదీవుష్కరప్రవేశః ౪౬, ౫౨ ఉత్పాతయోగః ఘు ౧, ౩౨ వ ౧౬
25	౧౦	౨౧ చ॥ శ ౪౪-౪౧ ఆశ్లే ౫౩-౩౫ వై ౭-౩౩ బ ౧౩-౧౭ ౨౩-౩౩ అహః ౨౭-౩౦ మూ ౪౩ ౩౫ ప్రదోషః అమృత ఘు ౧-౪౩
26	౧౧	౨౨ ప॥ శు ౪౬-౪౩ మ ౫౬-౪౬ ౬౪౮ కౌ ౧౫-౪ ౨౭ ౫ ౧౧ త్యా ౪-౧౨ సౌభాగ్యలాభయోగః ఘు ౧-౫౫ వ ౧౮
27	౧౨	౨౩ ష॥ సో ౪౭-౧౮ పుబ్బ ౫౮-౪౫ ప్రీ ౫౮ ౯ ౭-౯ ౨ ౧౭-౫ త్యా ౪-౮ ప్రదోషాభావః ఘు ౨-౬ వ ౧౯
28	౧౩	౨౪ స॥ మ ౪౬-౫౩ ఉత్తర ౫౯-౨౮ ఆయు ౨-౧౨ సా ౫౬-౪ భ ౧౭-౫౧ ౫౬ త్యా ౪-౨ అహః ౨౭-౬ ౪ పూ.షా ౧ రవిః ౫౦-౩౪ త్రిస్పృశా ప్రదోషః అమృతయోగః ఘు ౨-౧౮ వ ౨౦ (వ ౨౧
29	౧౪	౨౫ అ॥ బు ౪౫-౧౫ హ ౫౮-౪౬ శో ౫౩-౫౭ బా ౧౫-౫౭ ౦-౯ త్యా ౩-౫౭ అనధ్యాయః బుధాష్టమి ఆనందయోగః ఘు ౨-౨౯
30	౧౫	౨౬ న॥ గు ౪౨-౫౬ ౫౭ ౧౧ అతి ౨౧ గ౧౩-౩౩ ౧౮-౧౫ త్యా ౩-౫౩ ఘు ౨-౪౧ వ ౨౨
31	౧౬	౨౭ ద॥ శు ౩౮-౧౦ స్వా ౫౪-౪౦ సు ౪౮-౪౩ ౩-౧౫ ౧౦-౩౫ త్యా ౩-౪౯ ఘు ౨-౫౨ వ ౨౩ (ఘు ౩-౪ వ ౨౪
1	౧౭	౨౮ ఏ॥ శ ౩౩-౩౦ వి ౫౧-౧౬ ధృ ౩౫-౪౭ ౫౭ ౬-౫ త్యా ౩-౪౬ అహః ౨౭-౩౪ పూ.షా ౨ రవిః ౬-౩ సర్వేషామేకాదశి
2	౧౮	౨౯ ద్వా॥ ఆ ౨౮-౧౪ అనూ ౪౭-౩౯ శూ ౨౭-౪౧ కౌం ౫౨-౩ ప్రదోషః కూర్మద్వాదశి సత్పృత్యః ౩-౧౫ వ ౨౫
3	౧౯	౩౦ త్ర॥ సో ౨౨-౩౪ జ్యే ౪౩-౩౪ ౦౧౯ ౫౯ ౨౨-౩౪ ౦-౮ త్రయోదశీతిథిః అనధ్యయనం శివరాత్రి ఘు ౩-౨౭
4	౨౦	౧ చ॥ మ ౧౬-౪౦ మూ ౩౯-౨౬ వృ ౧౨-౩౭ శ ౧౬ ౪౦ రా ౮ త్యా ౩-౪౩ అహః ౨౭-౪౦ తిథిద్వయం చతుర్దశీతిథిః పూ.షా ౩ రవిః ౨౧-౨౭ అపరాహ్ణః ౪౪ ఘు ౩-౩౮ వ ౨౭ (దియామ కాలః రక్తాంశ ఘు ౩-౪౯ వ ౨౮
5	౨౩	౨ అమా ● బు ౧౦-౪౮ పూ.షా ౩౫-౧౪ ధృ ౪-౧౨ వ్యా ౫౧-౫౭ నా ౧౦-౪౮ ది ౧-౫౫ త్యా ౩-౪౫ రా ౨౬ - ౧౫ త్యా ౩-౪౪

కుజః	౧౨ శమూ ౩ బె ౩౦-౨౮	ధ ౩౪-౪౦	౯ బు పూ.షా ౪ కు ౫-౪
కు ౫ శమ ౩ క ౯-౫౨	౧౪ సో మూ ౪ బు ౨౫-౩౭	౧౩ సో ఉ.షా ౩ బు ౪౩-౩౫	౧౧ గు ఉ.షా ౧ కు ౪౧-౫౯
బ ౫ అమ ౪ కు ౪-౩౫	౭ ౧ మ పూ.షా ౧ బు ౨౧-౨౬	౩౦ బు ఉ.షా ౩ బు ౫౭-౫	౧౪ సో ఉ.షా మకరే కు ౦-౨౩
బుధః	బ ౩ శు పూ.షా ౨ బు ౨౦-౪౭	గురుః	౫౨ బ ౨ ఉ.షా ౩ కు ౪౦-౩౭
కు ౨ బు జ్యే ౨ బు ౫౦-౫౭	౭ ౫ ఆ పూ.షా బు ౨౨-౨౩	బ ౩ శు పూ.భా ౪ మీనే శ ౪	౫ ఆ ఉ.షా ౪ కు ౨౧-౫౦
౪ కు జ్యే ౩ బు ౫౦-౩౬	బ ౭ మ పూ.షా ౪ బు ౨౦-౩౭	శుక్రః	౬-౮ బు శ్ర ౧ కు ౦-౩౬
౬ ఆ జ్యే ౪ బు ౫౫-౩౭	౭ మకర ద్వాదశ ౧౪-౪	కు ౧ మ పూ.షా ౧ కు ౪౧-౩౨	౧౦ కు శ్ర ౨ కు ౩౨-౧౪
౮ మ మూ ౧ బు ౩౯-౨౧	౯ గు ఉ.షా ౧ బు ౨౧-౪౭	౮ ౪ శ పూ.షా ౪ కు ౨౧-౨౩	౧౩ సో శ్ర ౩ కు ౧౮-౨౬
౧౧ గు మూ ౨ బు ౩౨-౧౧	౧౧ శ ఉ.షా ౨ మకరే బు	౭ సో పూ.షా ౩ కు ౯-౫౦	కు రా కే చారః నాస్తి

గు			శ
		కు ధనుషీరవిః కు ధనుషీబు బ ౧౧ మకరే బు బ ౩ మీనేగురుః కు ౧౪ కు కేతు	కే
రా			కు
బుకు	శ		

1916 డిసెంబరు

అమృతాంజనము తలబాధను తీసివేయును. వెల 0-8-0 లు.

6	౨౨	౩ శు॥ ప్ర॥ [illegible] చంద్రోదయః ఉత్తరాకృ[illegible] ధు౪-౧[illegible]
7	౨౩	౪ శ్ర॥ [illegible] ధు౪-౧[illegible]
8	౨౪	౫ చ॥ [illegible] త్యా౩-[illegible] ప్రదోషః అమృత[illegible] ధు౪-౨౩[illegible]
9	౨౫	౬ శు॥ [illegible] త్యా౩-[illegible] ధు౪-౩౫[illegible] (ధు౪-౪[illegible]
10	౨౬	౭ శ॥ [illegible] పూర్వాభా [illegible] అహః [illegible] ప్రదోషాభావః
11	౨౭	౮ ర॥ [illegible] త్యా౪-[illegible] ప్రదోషః అమృత[illegible] ధు౪-౫[illegible]
12	౨౮	౯ ఆ॥ [illegible] అనధ్యాయః [illegible] ధు౫-[illegible]
13	౨౯	౧౦ స॥ [illegible] త్యా౪-౧[illegible] త్యా౪-[illegible] ధు౫-౨౦[illegible]
14	౩౦	౧౧ బు॥ [illegible] త్యాజ్యాభావః అహః [illegible] ఉత్తరాయణ పుణ్యకాలః ౨౦ఘ॥ ప-[illegible] ధు౫-౩౧[illegible] (నాథస్వామి నామధ్యయనోత్సవః ధు ౦-[illegible]
15	౧ మాఘమాసః	౧౨ గు॥ [illegible] త్యా౪-౨౦ [illegible] సర్వేషాం ఏకాదశీ గొల్లపల్లి [illegible]
16	౨	౧౩ శు॥ [illegible] త్యా౪-౨౩ [illegible] త్యా౪-[illegible] మధ్వరామానుజైకాదశీ ప్రదోషాభావః [illegible] వ్రతానాం పు॥ ధు౦-౧[illegible]
17	౩	౧౪ శ॥ [illegible] అహః [illegible] ప్రదోషః ధు౦-౨[illegible]
18	౪	౧౫ [illegible] త్యా౪-[illegible] అనధ్యయనచతుష్టయం ధు౦-౪౦[illegible]
19	౫	౧౬ చ॥ [illegible] త్యా౪-[illegible] మాతిథిః ధు౦-౫౧[illegible] (౧-౧[illegible]
20	౬	౧౭ భౌ॥ [illegible] అహః [illegible] ప్రతిపత్తిథిః ధు[illegible]
21	౭	౧౮ [illegible] కాలః [illegible] ధు౧-౧[illegible]
22	౮	౧౯ [illegible] ద్వితీయాతిథిః [illegible] ధు౧-౨౩
23	౯	౨౦ శ॥ [illegible] అహః [illegible] ప్రదోషః [illegible] ధు౧-౩౩[illegible]
24	౧౦	౨౧ ర॥ [illegible] త్యా౪-౩ ప్రదోషాభావః ధు౧-౪౩[illegible]
25	౧౧	౨౨ సో॥ [illegible] త్యా౩-[illegible] ధు౧-౫౪[illegible]
26	౧౨	౨౩ మం॥ [illegible] ప్రదోషః అనంతయోగః సత్యకామతీర్థానాం పు॥ ధు౨-౪
27	౧౩	౨౪ బు॥ [illegible] త్యా౩-[illegible] అహః [illegible] రథసప్తమ్యాం తీర్థానాం [illegible] అనధ్యయనసప్తకం॥ ధు౨-౧[illegible] (ధు౨-౨[illegible]
28	౧౪	౨౫ గు॥ [illegible] త్యా౩-[illegible] తిథిః భీష్మతర్పణం [illegible] పాతాభావః
29	౧౫	౨౬ శు॥ [illegible] త్యా౩-[illegible] ధు౨-౩[illegible] [౨-౪[illegible]
30	౧౬	౨౭ శ॥ [illegible] అహః [illegible] సర్వేషాం ఏకాదశీ మృత్యుః ధు౨-౪[illegible]
31	౧౭	౨౮ ర॥ [illegible] త్యా౩-౪౩ మధ్వరామానుజైకాదశీ ఉభయప్రదోషః ఆకి-పల్లెశోధనా॥ స్వామినామధ్యయనోత్సవః ధు౨-౨[illegible]
1	౧౮	౨౯ శ్ర॥ [illegible] త్యా౩-౪౩ [illegible] ధు౩-[illegible]
2	౧౯	౩౦ చ॥ [illegible] త్యా౩-౪౪ అహః [illegible] అనధ్యయనత్రయం మాసశివరాత్రిః విద్యాధీశతీర్థానాం పు॥ ధు౩-౧[illegible]
3	౨౦	౧ అమా ● [illegible] త్యా౩-౪౫ [illegible] త్యా౩-౪౮ విశ్వనాథస్వామినాం ప్లవోత్సవః శు-పురందరదాసానాం పు॥ ధు౩-౫[illegible]

కుజః	౧౨ఆశ్ర ౪ [illegible]	శుక్రః	౭గురుశ్ర[illegible]
[illegible] కుజ వక్రారంభః [illegible]	[illegible] బుధవక్రారంభ ౩-౦ [illegible]	[illegible]	౧౦ఆపూర్వాభా[illegible] ౧౪బుపూర్వాభా[illegible]
బుధః	గురుః	[illegible]	శనిః [illegible] రాహుకేతువులు [illegible] పుష్యే ౪ కేతుః ౪౭-౪౫

గు		శ
శు	౧౦మకరే ర ౧౦కుంభే శుక్రః	కే
రా ర బుకు		కు

అమృతాంజనము తలనొప్పులకును అన్ని నొప్పులకును మంచిమందు

4	౨౧	౭ శు॥ పు॥శు౩౩-౨౮ ... పునస్త్యాజ్యాభా ... వర్జ్య ... [illegible]
5	౨౨	౩ స్థి॥ ... [illegible] ... శ్రీరామనవమీ ... [illegible]
6	౨౩	౪ శ్వ॥ ... పూర్వాభాద్ర ... [illegible] ... ఆశ్లేష ... శ్రీకృష్ణస్వామి వారి పట్టాభిషేకము ... [illegible]
7	౨౪	౫ చం॥ ... ఉత్తరాభాద్ర ... [illegible] ...
8	౨౫	౬ కం॥ ... [illegible] ...
9	౨౬	౭ మ॥ ... [illegible] ...
10	౨౭	౮ గు॥ ... [illegible] ...
11	౨౮	౯ శు॥ ... [illegible] ...
12	౨౯	౧౦ శ॥ ... [illegible] ...
13	౧	౧౧ ర॥ ... [illegible] ...
14	౨	౧౨ సో॥ ... [illegible] ...
15	౩	౧౩ మం॥ ... [illegible] ...
16	౪	౧౪ బు॥ ... [illegible] ...
17	౫	౧౫ గు॥ ... [illegible] ...
18	౬	౧౬ శు॥ ... [illegible] ...
19	౭	౧౭ శ॥ ... [illegible] ...
20	౮	౧౮ కృ॥ ర॥ ... [illegible] ...
21	౯	౧౯ ద్వి॥ సో॥ ... [illegible] ...
22	౧౦	౨౦ తృ॥ మం॥ ... [illegible] ...
23	౧౧	౨౧ చ॥ బు॥ ... [illegible] ...
24	౧౨	౨౨ పం॥ గు॥ ... [illegible] ...
25	౧౩	౨౩ ష॥ శు॥ ... [illegible] ...
26	౧౪	౨౪ స॥ శ॥ ... [illegible] ...
27	౧౫	౨౫ అ॥ ర॥ ... [illegible] ...
28	౧౬	౨౬ న॥ సో॥ ... [illegible] ...
29	౧౭	౨౭ ద॥ మం॥ ... [illegible] ...
1	౧౮	౨౮ ఏ॥ బు॥ ... [illegible] ...
2	౧౯	౨౯ ద్వా॥ గు॥ ... [illegible] ...
3	౨౦	౩౦ త్ర॥ శు॥ ... [illegible] ...
4	౨౧	౩౧ అమా ● శ॥ ... [illegible] ...

[illegible]

5	[illegible]	గురు॥ [illegible] పూర్వాభాద్ర [illegible] చంద్రోదయః [illegible]
6	[illegible]	శుక్ర॥ [illegible] ఉత్తరాభాద్ర [illegible] అహః [illegible] పూర్వాభాద్ర [illegible]
7	[illegible]	శని॥ [illegible] ప్రదోషః [illegible]
8	[illegible]	ఆది॥ [illegible] మృత్యుయోగః [illegible] (భు [illegible])
9	[illegible]	సోమ॥ [illegible] ప్రదోషః [illegible]
10	[illegible]	మంగళ॥ [illegible] అహః [illegible]
11	[illegible]	బుధ॥ [illegible] అమృతసిద్ధయోగ [illegible]
		[illegible]
12	[illegible]	గురు॥ [illegible] అమృతయోగః [illegible]
13	[illegible]	శుక్ర॥ [illegible] అహః [illegible] పూర్వాభాద్ర [illegible]
		[illegible]
14	[illegible]	శని॥ [illegible] అమృతయోగః [illegible]
15	[illegible]	ఆది॥ [illegible]
16	[illegible]	సోమ॥ [illegible] అహః [illegible]
17	[illegible]	మంగళ॥ [illegible]
18	[illegible]	బుధ॥ [illegible]
19	[illegible]	గురు॥ [illegible]
		వసంతపూర్ణిమా [illegible]
20	[illegible]	శుక్ర॥ [illegible] అహః [illegible]
		[illegible] అమృతసిద్ధయోగః [illegible]
21	[illegible]	శని॥ [illegible]
22	[illegible]	ఆది॥ [illegible]
23	[illegible]	సోమ॥ [illegible] ప్రదోషః [illegible] అహః [illegible]
24	[illegible]	మంగళ॥ [illegible]
25	[illegible]	బుధ॥ [illegible]
26	[illegible]	గురు॥ [illegible] అహః [illegible]
		[illegible] అమృతయోగః [illegible]
27	[illegible]	శుక్ర॥ [illegible] అమృత [illegible]
28	[illegible]	శని॥ [illegible]
29	[illegible]	ఆది॥ [illegible] (వే-భు [illegible])
30	[illegible]	సోమ॥ [illegible] అహః [illegible]
31	[illegible]	మంగళ॥ [illegible] అమృతయోగః [illegible]
1	[illegible]	బుధ॥ [illegible] మాసశివరాత్రిః [illegible]
2	[illegible]	అమా [illegible] అహః [illegible]
3	[illegible]	శుక్ర॥ [illegible] అహః [illegible]

[illegible]

ఆనందాది యోగములు

ఆ॥	సో॥	మం॥	బు॥	గు॥	శు॥	శ	
అ	మృ	ఆశ్లే	హ	అ	ఉ	శ	ఆనందయోగము-కార్యసిద్ధి (శ్రేయముగును
భ	ఆ	మ	చి	జ్యే	అ	పూ	కాలదండయోగము-ఆయాసమువిూదకా
కృ	పు	పు	స్వా	మూ	శ్ర	ఉ	ధూమ్రయోగము-కార్యహాని ధననష్టము
రో	పు	ఉష	వి	పూ	ధ	రే	ధాత్రీయోగము-కార్యసిద్ధి శుభశకునము
మృ	ఆ	హ	అ	ఉ	శ	అ	సౌమ్యయోగము-కార్యసిద్ధి సౌఖ్యకరము
ఆ	మ	చి	జ్యే	అ	పూ	భ	ధ్వాంక్షయోగము-కార్యనాశనము దుఃఖ
పున	పు	స్వా	మూ	శ్ర	ఉ	కృ	ధ్వజయోగము-ద్రవ్యప్రాప్తి (ప్రదము
పు	ఉష	వి	పూ	ధ	రే	రో	శ్రీవత్సయోగము-లాభకరము
ఆ	హ	అ	ఉ	శ	అ	మృ	వజ్రయోగము-కార్యనాశనము
మ	చి	జ్యే	అ	పూ	భ	ఆ	ముద్గరయోగము-కలహప్రదము అవశకు
పు	స్వా	మూ	శ్ర	ఉ	కృ	పు	ఛత్రయోగము-స్త్రీలాభము ధనము (
ఉష	వి	పూ	ధ	రే	రో	పు	మిత్రయోగము-మిత్రలాభము
హ	అ	ఉ	శ	అ	మృ	ఆ	మానసయోగము-సర్వకార్యసిద్ధి
చి	జ్యే	అ	పూ	భ	ఆ	మ	పద్మయోగము-ఐశ్వర్యప్రదము
స్వా	మూ	శ్ర	ఉ	కృ	పున	పు	లంబయోగము-కార్యవిలంబము, శ్రమ.
వి	పూ	ధ	రే	రో	పు	ఉష	ఉత్పాతయోగము ద్రవ్యనాశనము, శ్రమ
అ	ఉ	శ	అ	మృ	ఆ	హ	మృత్యుయోగము మృత్యుప్రదము
జ్యే	అ	పూ	భ	ఆ	మ	చి	కాణయోగము-అవమానము
మూ	శ్ర	ఉ	కృ	పు	పు	స్వా	సిద్ధియోగము-కార్యసిద్ధి శుభకరము
పూ	ధ	రే	రో	పు	ఉ	వి	శుభయోగము శీఘ్రకార్యకారి
ఉ	శ	అ	మృ	ఆ	హ	అ	అమృతయోగము-కార్యసిద్ధికరము
అ	పూ	భ	ఆ	మ	చి	జ్యే	ముసలయోగము-హానిప్రదము
శ్ర	ఉ	కృ	పున	పు	స్వా	మూ	గదాయోగము-కార్యహాని
ధ	రే	రో	పు	ఉష	వి	పూ	మాతంగయోగము-లాభము
శ	అ	మృ	ఆ	హ	అ	ఉ	రాక్షసయోగము-పనినాశనము
పూ	భ	ఆ	మ	చి	జ్యే	అ	చరయోగము-దుర్వార్తాశ్రవణము
ఉ	కృ	పున	పు	స్వా	మూ	శ్ర	సిద్ధియోగము-మిశ్రఫలప్రదము
రే	రో	పు	ఉష	వి	పూ	ధ	ప్రవర్ధమానయోగము-ఉత్తమము

ఆంధ్రపత్రిక

ఆఱవ సంవత్సరాది సంచిక

ఇందు

ఐరోపా మహాసంగ్రామ చరిత్రము

విశేషాంశము

సంగ్రామచరిత్రము విద్వాంసులగు నాంధ్రప్రముఖులచే మనోహరముగ వర్ణింపఁబడినది. చక్రవర్తులు చక్రవర్తినులు సేనానాయకులు సైన్యనివహములు రణరంగములు విమానములు యుద్ధనౌకలు దేశములు మున్నగు సమస్తమును ప్రత్యక్షపఱచెడి పటములును చిత్రపటములును విశేషముగ కలవు.

ఆంధ్రపత్రికా ముద్రాలయమున ముద్రితము: ఆంధ్రపత్రికాధిపతిచే ప్రకటితము
6 & 7, తంబుసెట్టి వీథి, జార్జిటవును, మదరాసు
1915-వ సంవత్సరము జూలై నెల 14-వ తేదీ

PRINTED AND PUBLISHED BY

K. NAGESWARA ROW, PROPRIETOR, ANDHRA PATRIKA

6 & 7, Thambu Chetty Street, Georgetown, Madras

ANDHRAPATRIKA PRESS MADRA.

విషయానుక్రమణిక

ప్రత్యేకముగా ప్రకటించిన చిత్రపటముల వివరణము

వ్యాసములతో ప్రకటించిన చిత్రపటముల వివరణము

ప్రస్తావన

శ్లో. ఓమ్ నమః ప్రణవార్థాయ శుద్ధజ్ఞానైకమూర్తయే । నిర్మలాయ ప్రశాంతాయ దక్షిణామూర్తయే నమః

చాంద్రమానాబ్దాదిని సంవత్సరాదిసంచిక ప్రచురించుట యాచార మైనది. సంవత్సర మారంభమై నాలుగు మాసములు గడచినవి. అయిన సంవత్సరాది సంచికను ప్రచురించుటయం దాలస్య మైనది. కారణ మనర్థపరంపరలకు మూల మైన మహాసంగ్రామము. ఆనందనామసంవత్సరాంతము భయంకరము. గతసంవత్సరఫలములందు యుద్ధము ప్రముఖము. మహాసంగ్రామము విప్లవమయము, లోకవ్యాప్తము, అదృష్టపూర్వకము, ధర్మసంస్థాపనానుకూలము. ఆనందవత్సరారంభమునం దీ ఘోరసంగ్రామ ముత్థితము. ఏఁడాదిని లోకమునకు రానున్న విపత్పరంపరలు దురవగాహములు. మూఁడు మాసములు ముగిసినవి. నాల్గవ మాసమునందు యుద్ధము దాపరించినది; బడబానలము వలె లోకము నావరించినది. సంక్షోభ మంకురించినది. విప్లవ మేర్పడినది. విపత్పరంపరలు మూఁడినవి. దండధరుఁడు విలాసార్థమై విహరించుట కుపక్రమించెను. కాలున కొక యేఁడు నిండినది. ఆనందవత్సర మంతము నొందినది. రాక్షస సంవత్సర మారంభ మైనది. సంగ్రామదావానలము వ్యాపించినది; సకలరాజ్యములను చుట్టుకొనినది; లోకసంహారమున కుపక్రమించినది. ఆ యుపక్రమణము రాక్షసనామ సంవత్సరము నందు గోచరము.

వర్తమాన సంవత్సర ఫలము

రాక్షసనామ సంవత్సరమునకు రాజు కుజుఁడు: దానికి ఫలము రాజులకు యుద్ధములు, లోకదహనము; మంత్రి కుజుఁడు: ఫలము యుద్ధములు, మందవృష్టి, లోకదహనము; సేనాధిపతి కుజుఁడు: ఫలము ఘోరసంగ్రామము, ప్రజాదుఃఖము; గ్రామపాలకుఁడు కుజుఁడు: ఫలము గ్రామములం దగ్నిభయము, క్షుద్బాధ, శస్త్రవృష్టిసంజాత మైన పీడ; దండనాయకుఁడు కుజుఁడు: ఫలమగ్నిభయము, రోగపీడ; మేఘాధిపతి కుజుఁడు: ఫలము మహావాయువు, స్వల్పవృష్టి (మతాంతరమున చంద్రుఁడు: ఫలము మంచివానలు, పాడిపంటలు) సస్యాధిపతి శుక్రుఁడు: ఫలము జలధాన్యసమృద్ధి, తెల్లభూముల పంటలు; నీరసాధిపతి శుక్రుఁడు: ఫలము కర్పూరాగరుగంధములు వృద్ధి, బంగారు ముత్యములు బట్టలు వృద్ధి; పురోహితుఁడు శుక్రుఁడు: ఫలము క్షేమారోగ్యములు; పరీక్షకుఁడు శుక్రుఁడు; ఫలము పాఁడిపంటలు; ధాన్యాధిపతి బుధుఁడు: ఫలము మధ్యమవృష్టి, మందసస్యములు, రాజులకు పీడ; అర్ఘాధిపుఁడు చంద్రుఁడు: ఫలము సువృష్టి, అభివృద్ధి; దైవజ్ఞుఁడు చంద్రుఁడు: ఫలము మంచివానలు, మంచి పంటలు; రసాధిపతి శుక్రుఁడు: ఫలము సౌన్యార్ఘ్యము, నూనె పంటలకు హాని; గణకుఁడు శని: ఫలము గణకులకు మాంద్యము, నూనెవస్తువుల పంటలు; పశునాయకుఁడు గోపాలకృష్ణుఁడు: ఫలము పశువృద్ధి, సుభిక్షము.

రాక్షసనామసంవత్సరమునందు కుజుని బలము ప్రబలుటవలన సంగ్రామాది విప్లవంబులు కలుగునని దైవజ్ఞుల నిర్ణయము. వర్తమాన సంగ్రామస్థితి యా నిర్ణయంబుల కనుకూలంబుగ నున్నది.

సంవత్సరాది సంచిక

ఆనందనామ సంవత్సరమునం దారంభ మైన మహాసంగ్రామము రాక్షసనామ సంవత్సరమునందు బలతర మైనది. సంగ్రామమువలన సకలవిషయములందును స్థితిగతులు మారినవి. యూరపు రాజ్యములు యుద్ధమునందు మునిఁగినవి. పరిశ్రమలు చెడినవి. వ్యాపారము తగ్గినది. సంపదలు తఱిఁగినవి. యంత్రాలయములు యుద్ధసామగ్రులను సిద్ధము చేయుటకై వినియోగింపఁబడినవి. పొగయోడలు యుద్ధసన్నాహములకై యుపయోగింపఁబడినవి. పాశ్చాత్యపరిశ్రమలపై నాధారపడియున్న హిందూదేశపు వ్యాపారపరిశ్రమలకు పనిపాటులకు భంగము కలిగినది. నియతకార్యములందు వ్యత్యాస మేర్పడినది. సంవత్సరాదిసంచికను నియతరీతిని ప్రచురించుట యసాధ్య మైనది. విదేశములనుండి మార్గశీర్ష మాసమునందు చేరవలసిన కాగితములు యంత్రాద్యుపకరణములు చైత్రమాసమునందు

చేరినవి. చేరిన తరువాత నింత పెద్ద పుస్తకమును—అనేక దేశపటములను, యుద్ధపటములను, మహాజనుల పటములను, వ్యాసములను చేర్చి—ప్రచురించుట యందుఁ గల ప్రయాసము విచారశీలురకు విదితము.

ఆఱవ సంవత్సరాదిసంచికను ప్రచురించుట యందు కలిగిన కాలాతీతమునకు యుద్ధముతోఁబాటు దినపత్రిక కూడ కొంతవఱకు తోడ్పడినది. అచ్చుయంత్రములు దినపత్రిక పనితో నిండినవి. సంగ్రామమువలన సంచికయందు నూతనపద్ధతి నవలంబించుట కూడ నవసరమైనది. ఈ సంచికయందు గతసంచికలందువలె కేవలము మహాజనుల వ్యాసములేకాక లోకదృష్టి నాకర్షించు యుద్ధచరిత్రము యుద్ధమునకు సంబంధించిన విశేషాంశములు కూడ ప్రకటింపఁబడినవి. తెలుఁగు భాషయందు యూరపురాజ్యముల పటములను యుద్ధపటములను సిద్ధము చేయుటయందుఁ గల సాధకబాధకములను వ్యయప్రయాసములను పాఠకమహాశయులు నిర్ధారణ చేయనోపుదురు. సంచికయొక్క ప్రతులను 10,000 ముద్రించుటయందుఁ గల ప్రయాసమును కూడ కార్యజ్ఞులు గ్రహింపఁ గలరు. పై కారణములచే సంవత్సరాదిసంచికను ప్రకటించుటయం దేర్పడిన యాలస్యమును చందాదారులు మన్నించెదరుగాక!

దినపత్రిక

ఆనందసంవత్సరారంభమునం దాంధ్రపత్రిక దినపత్రికగ వెలువడినది. దినపత్రికను నిర్వహించుట యందుఁ గల సాధకబాధకము లాంధ్రమహాజనులకు విదితములు. దేశబాంధవుల సహాయపోషణములవలనను భగవదనుగ్రహమువలనను దైనికపత్రికానిర్వహణమునం దొక యేఁడు గడచినది. ఆ కాలమునం దాంధ్రపత్రిక యథాశక్తిని దేశసేవ చేయుటకై పాటుపడినది. ఆ పరిశ్రమయందలి గుణదోషములను నిర్ణయించుటకు పత్రికాపాఠకులె యర్హులు. నూతనప్రయత్నములు సామాన్యముగ లోపభూయిష్ఠములు. ఆంధ్రప్రపంచమునకు దినపత్రికాప్రచురణము నూతనము. పత్రికానిర్వాహకులకు, పాఠకవర్గమునకు, లేఖకులకు, పోషకులకు, చందాదారులకు తెలుఁగు దినపత్రిక నూతనము. నూతనప్రయత్నములం దుండు లోపములు సహజముగ నాంధ్రదినపత్రికయందును కలిగియుండును. కాని యాంధ్రప్రపంచమునం దుదయించిన గాఢమగు దేశాభిమానభాషాభిమానములును మహాసంగ్రామమును పత్రికాభ్యుదయమునకై తోడ్పడినవి. పత్రికాభ్యుదయమునకై తోడ్పడిన దేశబాంధవులకు పత్రికానిర్వాహకులు కృతజ్ఞులు. దేశబాంధవుల సహాయప్రోత్సాహములవలన పత్రికోపయోగమును వ్యాపింపఁజేయుట కవకాశము గలదు.

దేశభాషలందు దినపత్రికను ప్రచురించుటకు వ్యయప్రయాసములు మెండు. తంత్రీవార్తలకై సంవత్సరమునకు 12,000 రూపాయలను చెల్లింపవలెను. కాగితములకు ముద్రణమునకు పనివాండ్రకు నిర్వాహకులకు సంపాదకులకు విశేషమైన ద్రవ్య మవసరము. ద్రవ్య మున్నను, నిర్వాహణభారము దురారాధ్యము, దేశభాషాపత్రికానిర్వాహకులపట్ల పాలకపాలితులకు గౌరవము తక్కువ, అధికార మధికము. నిర్వాహణభారము క్రమక్రమముగ తగ్గి పత్రిక నిర్విఘ్నముగ ప్రచురిత మగుచు నత్యంతమైన ప్రతిభతో దేశసేవ చేయు సామర్థ్యమును పొందునటులు సహకారులగుటకు దేశబాంధవులు ప్రార్థితులు.

పరస్పరసంబంధము

పత్రికావ్యాపనమునకును సంవత్సరాదిసంచికకును సన్నిహితసంబంధము గలదు. పత్రికాప్రచారము హెచ్చినకొలఁది లేఖకులు చందాదారులు వర్ధిలి సంచికను బాగుగ ప్రచురించి జనోపయోగకరముగ చేయుటకు వీ లుండును. పత్రికాప్రచారము తగ్గినపుడు సంచికను ప్రచురించుటకు కూడ నవకాశములు తగ్గును. పాఠకుల సంఖ్య హెచ్చినపుడు వ్యాసలేఖకులు గ్రాహకులు ప్రబలి సంచికకు స్వయంపోషణ మేర్పడి మంచి వ్యాసములు గలిగిన చక్కని సంచిక ప్రచురిత మగును. పత్రికకువలె సంచికకును దేశబాంధవుల సహాయ మత్యవసరము గాన, నుచితరీతిని రెంటిని పోషించి పెంచుటకు భాషాభిమానులు ప్రార్థితులు.

వ్యాసములు

ఆఱవ సంచికయందు 15 వ్యాసములు ముద్రింపఁబడినవి. అందు ప్రాచి-ప్రతీచి, నిర్బంధసైనికసేవ, వ్యవసాయము, రజస్వలావివాహములు, దేశచరిత్ర-నవలలు, ఆంధ్రోద్యమతత్త్వము, మన గొప్ప దురవస్థ-దానిని

తొలగించు నుపాయము, వ్యవసాయము-యుద్ధము, పరపతిసంఘములు, యుద్ధము-హైందవులు, కర్ణాటక గానము, హోమ్‌రూలు మొదలగు విషయములకు సంబంధించిన వ్యాసములు గలవు. యుద్ధము, రాజభక్తి, గోపాలకృష్ణగోఖలె, భయము, సత్యము మొదలగు విషయములను వర్ణించు పద్యములు గలవు. ఈ యేడు యుద్ధవిషయములు నూతనంబు లగుటంజేసి యుద్ధమునకు సంబంధించిన వ్యాసము లెక్కువగ చేర్పబడినవి. వ్యాసములందలి గుణాగుణములను పాఠకమహాశయులు నిరూపింప నర్హులు.

"ఐరోపామహాసంగ్రామచరిత్ర" అను వ్యాసమునందలి నాలుగు ప్రకరణములను వ్రాసిన ఎమ్. వేంకటరంగయ్యగారికి పత్రికాసిర్వాహకులు కృతజ్ఞులు. వీరు చరిత్రయందు ఎమ్. ఏ. పరీక్ష నిచ్చి యుత్తీర్ణులై విజయనగరము మహారాజుగారి కళాశాలలో చరిత్రోపాధ్యాయపదవియందున్నారు. ఆ వ్యాసమునందు యుద్ధకారణములు, యుద్ధమును చేయు రాజ్యముల బలాబలములు, ఐరోపారాజ్యముల రాజనీతి మొదలగు విషయములు విపులముగ వివరింపఁబడినవి. ఆ నాలుగధ్యాయముల తరువాత, పండ్రెండు మాసములందును జరగిన యుద్ధవ్యూహములు యుద్ధములు సంక్షేపముగ వర్ణింపఁబడినవి. యుద్ధమునందుపయోగింపఁబడుచున్న కోటలు, కందకములు, ఫిరంగులు, గుండ్లు, విమానములు, జలాంతర్గామినులు, నీటిగనులు మొదలుగాఁ గల విషయములు చిత్రపటముల సమేతము ప్రచురింపఁబడినవి. యుద్ధము చేయుచున్న ఫ్రాన్సు, జర్మని, బెల్జియము, రుష్యా, ఇంగ్లాండు మొదలగు రాజ్యముల సంక్షేపచరిత్రములు పటములతో కూడ ముద్రింపఁబడినవి. ఆకాశయానములను గురించి ప్రత్యేకవ్యాసము ప్రచురితమైనది.

చిత్రపటములు

గత సంచికలయందు హైందవప్రముఖుల యొక్కయు ఆంధ్రప్రముఖుల యొక్కయు చిత్రపటములు విశేషించి ముద్రింపఁబడినవి. ఇంక ముద్రింపఁదగిన చిత్రపటములు విశేషముగ నున్నవని తోఁచదు. ఒకవేళ నున్నను నవి సౌలభ్యములు గావు. గతసంవత్సరమునందును వర్తమానసంవత్సరమునందును సకలజనుల నాకర్షించిన ముఖ్యవిషయము మహాసంగ్రామము. ఆ సంగ్రామమునకు సంబంధించిన నూతనాంశము లనేకములు గలవు. అందు దేశముల స్థితిని తెలుపు దేశపటములు ముఖ్యములు. పడమటి యుద్ధరంగమును, హిందూదేశమును, యూరపుఖండమును, బ్రిటీషు జర్మను ఫ్రెంచి సామ్రాజ్యములను తెలుపు రంగుల దేశపటములు ముద్రింపఁబడినవి. ఫ్రాన్సు, జర్మని, రుష్యా, తుర్కి, ఇటలి, ఆస్ట్రియా, ఆఫ్రిక మొదలగు దేశముల పటములు, లీజి, నామూరు, ఆంట్వర్పు మొదలగు స్థలముల పటములు, తూర్పున పడమటఁ గల యుద్ధరంగముల పటములు మొదలైన వివిధపటములు చేర్పఁబడినవి. యూరపు చక్రవర్తుల, సేనాధ్యక్షుల, యోధుల, సైనికుల, యుద్ధరంగముల ప్రత్యేకమైన రంగుపటములు 160 గలవు. ఇవి గాక, యుద్ధమునకు సంబంధించి నల్లసిరాతో ముద్రించిన పటములు 200 గలవు.

దేశభక్తులలో నగ్రగణ్యుఁడును, ప్రజ్ఞానసంపన్నుఁడును, త్యాగశీలుఁడును, కీర్తిశేషుఁడును నైన గోపాలకృష్ణ గోకలె రంగుల పటము చేర్పఁబడినది.

పైన వివరించిన పటములతోఁ బాటు గాంధ్రమహాజనుల చిత్రపటములు కొన్ని ప్రచురింపఁబడినవి. శేషించిన పటములు నలసంచికయందు ప్రచురింపఁబడును.

ముఖపటము

ముఖపటము క్రొత్తరీతిని ముద్రింపఁబడినది. చిత్రకారుఁడు వంగదేశీయుఁడు గాన భావరూపవిలాసములు వంగీయసాంప్రదాయముల కనురూపముగ వర్ణింపఁబడినవి. గోపాలకృష్ణగోకలె స్థూల దేహమును విడిచినను, సూక్ష్మదేహముతో భరతవర్షాభ్యుదయమునకై తపం బొనరించుచున్నాఁడు. భారతమాత తన ప్రియసంతతికి గోపాలకృష్ణగోకలె పవిత్రజీవితమును నిదర్శనముగ చూపుచు శ్రేయఃప్రాప్తికై పుష్పాంజలి సమర్పించుచు, బ్రిటీషు సామ్రాజ్య విజయమును భారతజాతీయాభ్యుదయాదివరప్రసాదములను దయచేయుమని సర్వేశ్వరు నారాధించుచున్నది.

లోకము త్రిగుణాత్మకము. సత్వరజస్తమోగుణములు సృష్టిస్థితిలయములకు కారణములు. తామసావృతమైన రాజసభావము వర్తమాన మహాసంగ్రామమునకు మూలము. విజయసాధనంబులైన సైనికులు,

యుద్ధనౌకలు, విమానములు, శతఘ్నులు, నిప్పుగుండ్లు, సుంష్లీంగలు, పార్శ్వములందు చిత్రితములు. అయ్యవి రాజసభావచిహ్నములు. ఆంగ్ల హైందవసైనికుల సంయోగబలమువలనను రాజస సాధనసంపదల వలనను, బ్రిటీషు విజయపతాకము సుస్థిరస్థాపితము. రాజసభావము భౌతికసుఖసంపదలకు సాధనభూతంబైనను, సాత్త్వికభావమువలె ప్రశాంతంబై లోకకల్యాణంబునకు పరమసాధనంబు గాదు.

మహాసంగ్రామంబులకు నిలయంబైనను, భరతఖండంబునం దవతరించిన సత్త్వసంపన్నులు నిరపాయంబైన శాశ్వతసుఖంబునకు మార్గదర్శకులు. వ్యాస వశిష్ఠాదిమహర్షులు, శుకాదియోగీంద్రులు, బుద్ధదేవుండు, శంకరరామానుజాద్యాచార్యవర్యులు సాత్త్వికగుణసంపన్నులు. గోపాలకృష్ణగోకలె, మోహనదాసకరుణాసాంద్రగాంధులు సాత్త్వికవిజయవిశ్వాసులు. భారతజనని రాజసచిహ్నములచే పరివృత యయ్యును, తన ముద్దుబిడ్డలకు దేశాభ్యుదయమూలములును, సాత్త్వికభావసంజాతములును, చిరవర్ధితములును నైన సారస్వతకళాద్యైశ్వర్యసంపదలను సుమనః పూర్వకముగ నిచ్చి వారిని భావిభాగ్యోదయమునకై హెచ్చరించుచున్నది. భారత జననీ పరిస్థితులు పావనంబులు, రమ్యంబులు, గంభీరంబులు, ప్రశాంతంబులు. పవిత్ర దేవాలయంబులు, ఉన్నతనగంబులు, సుందరవనంబులు, నదీప్రవాహంబులు ప్రశాంతస్థితిద్యోతకంబులు. జాతీయాభ్యుదయమున కవసరమైన గుణములు, పరిశ్రమలు, కళలు, విజ్ఞానము పుష్పాంజలిరూపమునను రాజసచిహ్నములు పార్శ్వములందును వర్ణింపఁబడినవి. ఈయుదారభావముల నాంధ్రులు గ్రహించి యాంధ్రప్రపంచాభ్యుదయమునకును భరతవర్షాభ్యుదయమునకును పాటుపడుచు గోపాలకృష్ణగోకలెవలె తమ జీవితములను దేశారాధనకై సమర్పించుచు భారతమాత మన్ననలకును సర్వేశ్వరుని దయకును పాత్రు లగుదురుగాత!

వందనములు

గతసంవత్సరంబులందువలె నీయేఁడును సంచికకుపయోగకరములైన వ్యాసములను వ్రాసి సాహాయ్యము చేసిన దేశబాంధవుల కనేకవందనములు. ప్రచురణార్థమై చిత్రపటముల నంపిన మహాజనులకును, చందాదారులకును, పోషకులకును, నితరవిధముల సహాయము చేసిన దేశబాంధవులకును వందనశతములు. కార్యాలయమునకు చేరిన వ్యాసములలోను పటములలోను కొన్ని యనివార్యములైన యాటంకములవలన ముద్రితములు కాకుండులకు పత్రికానిర్వాహకులు చింతిలుచు ప్రేషకుల మన్ననను వేఁడుచున్నారు. శేషించిన వ్యాసములను పటములను రాఁగల సంచికయందు ప్రచురించుట కేర్పాటు చేయఁబడును. పంపినవారు మఱల దీ విషయమును జ్ఞాపకము చేయుట యవసరము.

ఇన్ని పటములను ప్రశస్తమైన వ్యాసములను కలిగి మంచి కాగితములపై బాగుగ ముద్రితమైన యీ సంచిక ఆంధ్రపత్రిక చందాదారుల కొక రూప్యము వెలకే యియ్యఁబడుచున్నది. సంచికను ప్రచురించుట యందుఁ గల వ్యయప్రయాసములను, లాభనష్టములను చందాదారులు గమనించెదరుగాత!

లోకసంక్షోభకరం బగు భీకరసంగ్రామముతో నారంభమైన రాక్షససంవత్సరము లోకచరిత్రమందు సుఖప్రదంబై కల్యాణకరంబై ప్రసిద్ధి పడయుటకును, సకలజనులును సుఖులై యుండుటకును దయామయుఁడైన సర్వేశ్వరుఁ డనుగ్రహించుఁగాత!

గతసంవత్సర వృత్తాంతములు

ప్రజాసభ్యత—జాతీయస్వాతంత్ర్యము

ఆనందనామ సంవత్సరము భీకరసంగ్రామ సంకలితంబైనను, లోకచరిత్రమునందు కాలాంతరమున శాశ్వతంబైన ప్రశస్తిని పడయఁగలదు. ఐరోపామహాసంగ్రామము ప్రస్తుతము దారుణంబైనను, కాలక్రమమున సౌమ్యము కాఁగలదు. పందొమ్మిదవ శతాబ్దపు చరిత్రను పరిశీలించినవారలకిట్టి నిండు విశ్వాసము తప్పక జనించును. పదునెనిమిదవ శతాబ్దమంతమందు యూరపురాజ్యములలో ప్రజాసభ్యత లేదు. వ్యక్తిస్వాతంత్ర్యము ఫ్రెంచి పరివర్తనముతో పుట్టినది. అంతకు పూర్వము ప్రజాసామాన్యము మతరాజ్యమునకును, కులాభిమానమునకును, ధనాఢ్యత్వమునకును బలియగుచుండెను. ఫ్రెంచి పరివర్తనము, అమెరికా సంయుక్త రాష్ట్రస్థాపనము ప్రజాసభ్యతను సుస్థిరముగ స్థాపించినవి. రాజ్యవిప్లవకారుఁడైన నెపోలియను 1815-వ సం. నందు పరాజితుఁడైన పిదప, ప్రజాసభ్యతకు జాతీయస్వాతంత్ర్యము జతపడినది. పందొమ్మిదవ శతాబ్దమునందు ప్రజాసభ్యత్వభావము జాతీయస్వాతంత్ర్యభావము వర్ధిల్లినవి. 1832-వ సం. నందు గ్రీసు, 1832-వ సం. నందు బెల్జియము, 1860-వ సం. నందు ఇటలీ, 1879-వ సం. నందు బల్గేరియా, రుమేనియా, సర్వియా, మాంటినిగ్రోలు స్వతంత్రరాజ్యములుగ నంగీకరింపఁబడినవి. పందొమ్మిదవ శతాబ్దమునందు యూరపురాజ్యములలో ప్రజాసభ్యతకై పరివర్తనము లేర్పడుచుండెను. ఇరువదవ శతాబ్దము ప్రారంభమున దేశాభ్యుదయమునకును ప్రజావబోధమునకును ప్రజాసభ్యతయు జాతీయస్వాతంత్ర్యమును ముఖ్యసాధనము లని స్థిరపడినది.

స్వార్థపరత్వము, పరార్థపరత్వము

మానవ ప్రకృతియందు రెండు భావములు వ్యక్తములు—స్వార్థపరత్వము, పరార్థపరత్వము. స్వార్థపరత్వమువలన సంతృప్తికలుగక నిరంతరము ఖేదము కలుగుచుండును. స్వార్థపరత్వము నాత్మరక్షణ మని భ్రమింపఁజనదు. ఆత్మరక్షణము ధర్మానుకూలము, స్వార్థపరత్వము ధర్మప్రతికూలము. పరార్థపరత్వము ధర్మానుకూలము. వ్యక్తులనువలె జాతులను గూడనీ యుభయభావములు కర్మపరతంత్రులను చేయుచుండును. పరదేశములను సయితము స్వలాభమునకుఁ గాని పరుల లాభమునకుఁ గాని యేలుటకు వీలు గలదు. బ్రిటీషు సామ్రాజ్యమునందు సకలదేశములును క్రమక్రమముగ స్వాతంత్ర్యమును పడయుచున్నవి. 19-వ శతాబ్దమున నారంభమైన ప్రజాసభ్యత్వభావమును జాతీయస్వాతంత్ర్యభావమును ఇరువదవ శతాబ్దమునందు స్థిరపడవలయును. రాజ్యవిప్లవకారుఁడైన నెపోలియను 1815-వ సం. నందు సంయోగబలముచే పూర్ణముగ నోడింపఁబడెను. లోకమునకీ ముప్పు తప్పి నూరేండ్లు గతించినవి. జాతీయవిప్లవకారుఁడైన విలియము కెయిజరునకును సంహారావస్థ 1915-వ సం. నందు సంభవించుటయే సన్నిర్ణయము కావచ్చును. పందొమ్మిదవ శతాబ్దమునందు స్థాపితములైన ప్రజాసభ్యతయు జాతీయస్వాతంత్ర్యమును ఇరువదవ శతాబ్దమునందు స్థిరపడి విజృంభించుటకై దైవ మైరోపామహాసంగ్రామమును సాధనంబుగఁ జేకొనియుండును.

హైందవసైన్యములు

ఈ మహాసంగ్రామమునందు బ్రిటీషు సామ్రాజ్యము చేరుటవలన సామ్రాజ్యాంతర్భాగము లన్నియు చేరి సామ్రాజ్యవిజయమునకై ధనమును ప్రాణములను సమర్పించుచున్నవి. భరతఖండము గూడ నుచితరీతిని సంగ్రామమునందు పాల్గొన నారంభించినది. వివిధరణరంగములకు హిందూదేశమునుండి 2,00,000 మంది సైనికులు పంపఁబడిరి. హైందవసైనికులు పారసీకము, ఈజిప్టు, ఆఫ్రికా, బెల్జియము, తుర్కి, ఫ్రాన్సు దేశములందు బ్రిటీషుసామ్రాజ్య సంరక్షణమునకై పోరాడుచు ప్రాణములను సమర్పించిన విధము పత్రికాపాఠకులకు విదితము. దర్వానసింగు నేగి, ఖుదాదాదు, గంగాసింగు మొదలగు వీరులు తమ సాహసపరాక్రమములవలన విక్టోరియా పతకములను గడించిన యుదంతము పత్రికాపాఠకులకు తెలిసియున్నది. యుద్ధమునకు పోయిన బ్రిటీషు సైన్యములకు బదులు బ్రిటీషు ద్వీపములనుండి టెరిటోరియలు పటాలము లిండియాకు పంపఁబడినవి.

యుద్ధరంగమునకు పంపఁబడిన పటాలముల వ్యయము నిండియాదేశము భరించునట్లు తీర్మానింపఁబడినది.

హైందవుల రాజభక్తి

మహారాజులు, నవాబులు, శ్రీమంతులు, యుద్ధనిధికి ద్రవ్యము నిచ్చిరి. మైసూరు మహారాజు 50 లక్షలు, నైజాము 60లక్షలు యుద్ధనిధి కిచ్చిరి. అన్ని రాష్ట్రములందును యుద్ధసహాయనిధు లారంభింపఁబడినవి. లక్షల కొలంది ధనము వసూ లైనది. చెన్న రాష్ట్రమునందు వసూలైన ధనమును వ్యయము చేసి వైద్యసహాయనౌక నిర్మింపఁబడినది. సంస్థానాధీశులు తమ రాజ్యములలోని పటాలములను యుద్ధరంగమునకు పంపిరి. ప్రజలు రాజభక్తి తత్పరులై సభలు చేసి ప్రభుభక్తిని విశదీకరించిరి. హైందవుల గాఢమైన ప్రభుభక్తికి జార్జిచక్రవర్తి, రాజప్రతినిధి, బ్రిటీషు ప్రజలు—అందఱు నాశ్చర్యభరితులై సంతసించిరి. దేశమునం దచ్చటచ్చట రాజద్రోహకార్యములు పొడసూపుచున్నను, హైందవుల నిశ్చలమైన రాజభక్తియందు పాలకజాతికి గట్టి నమ్మకము కలిగినది. రాజనీతిజ్ఞులు యుద్ధానంతరము హిందూదేశపరిపాలనమునందు నూతనశక మేర్పడవలయు నని శ్లాఘించిరి. హైందవుల రాజభక్తిని శంకించిన సంశయాత్ముల ప్రలాపములు కట్టుపడినవి. యుద్ధమువలన బ్రిటీషుద్వీపవాసులకు హిందూదేశపు ప్రముఖత వెల్లడి యైనది.

నౌకాబలము

ఆంగ్లనౌకాబలరక్షణమువలన హిందూదేశపు వర్తక వ్యాపారములు నిర్భయముగ సాగుచున్నవి. సెప్టెంబరు అక్టోబరు నెలలలో మాత్ర మెమ్డెను భయమువలన హిందూమహాసముద్రమునందు వర్తకవ్యాపారముల కవరోధ మేర్పడినది. ఎమ్డెను కీయచౌనుండి తప్పించుకొనిన జర్మను యుద్ధనౌక. ఆ నౌక సెప్టెంబరు 22-వ తేది రాత్రి 9-15 గంటలకు చెన్నపురిమీఁద నిప్పుగుండ్లను వేసి కొంత నష్టము కలిగించెను. రెండు మాసములలో 22 స్టీమరులను ముంచినది. నవంబరు మాసారంభమునందు కోకోసులంకల చేరువ నెమ్డెను తెగులఁ బెట్టఁబడిన తరువాత వర్తకవ్యాపారములు నిర్భయముగ సాగుచున్నవి.

ఒక్కయెమ్డెను దురంతకార్యములవలన హిందూ మహాసముద్రమునందు కలిగిన సంక్షోభము వర్ణనాతీతము. హిందూదేశవ్యాపారమున కాంగ్లనౌకారక్షణమే శరణ్యముగ నున్నంతవఱకును నిట్టి నిస్సహాయ స్థితి యేర్పడుట సహజము. భరతఖండమునందు తరతరములుగ నౌకావృత్తియం దారితేరిన నావికుల కులములు గలవు. నౌకాదళమును నిర్మించుటకు తగిన సాధనసంపదలు గలవు. ఆ సాధనములు నౌకాదళనిర్మాణమునకై వినియోగింపఁబడినచో, ఆపత్సమయమందు హైందవసైనికుల రీతిని, నౌకాసైనికులు కూడ బ్రిటీషు సామ్రాజ్య సంరక్షణమునకును భరతవర్ష సంరక్షణమునకును ప్రాపు కాఁగలరు.

వర్తకము, పరిశ్రమలు

వర్తకవ్యాపారములు నిర్భయముగ సాగుచున్నను, యుద్ధమువలన వ్యాపారమునకు భంగము కలిగినది. దిగుమతి సరకులయొక్కయు నెగుమతి సరకులయొక్కయు మొత్తము తగ్గినది. హిందూదేశమునుండి జర్మనీ యాస్ట్రియా దేశములకు 1913-14-వ సంవత్సరమునందు 42 కోట్ల రూప్యముల విలువ గల యెగుమతులును, జర్మనీ యాస్ట్రియాలనుండి 9 కోట్ల రూప్యముల దిగుమతులును జరగినవి. యుద్ధమువలన నా వ్యాపార మంతయు నిలిచిపోయినది. స్వదేశపరిశ్రమ లుండియున్నచో, హిందూదేశమునకు సంగ్రామము మహోపకారియై యుండును. సహజపదార్థములు నిర్మితపదార్థములై పరిశ్రమలు వృద్ధి చెంది దేశాదాయము పెక్కురెట్లు హెచ్చియుండును. పాలకుల యౌదాసీన్యమువలనను ప్రజల మాంద్యమువలనను నీ పని జరగియుండలేదు. సంగ్రామమువలన దేశాదాయము సంకుచితము కాఁగలదు. జపాను దేశమునకు యుద్ధమువలన నమితమైన లాభము కలుగుచున్నది. ప్రాచ్యదేశముల వ్యాపార మంతయు జపానీయుల వశమైనది. జపాను దేశమునందు ధనలక్ష్మి తాండవ మాడుచున్న దని వార్తలవలన తెలియుచున్నది. జపానీయులు తమ ప్రాంత మందుసామానులను తుపాకులను ఫిరంగులను 50 కోట్ల రూప్యములకు విక్రయించినట్లును, కోట్ల రూప్యముల సామానుల ననుదినము పంపుచున్నట్లును తెలియుచున్నది. హిందూదేశాభ్యుదయమునకు కూడ పరిశ్రామికాభ్యుదయము

సాధన మని ప్రజాపాలకులు గ్రహించి కార్యోపక్రమమునకు పూనినం గాని సంపద లభివృద్ధి చెంది ప్రజా సౌఖ్యము హెచ్చదు.

సంగ్రామఫలము

యుద్ధము పరిసమాప్తి నొందిన తరువాత హిందూదేశపరిపాలనమునందు నూతనయుగ మేర్పడి, స్వపరిపాలనాదర్శమునకు పునాది యేర్పఱుపఁబడి, ప్రజాసభ్యతకును జాతీయస్వాతంత్ర్యమునకును సోపానం బేర్పడు నని గంపెఁడాశ ప్రజలకుఁ గలదు. చిన్న జాతుల స్వాతంత్ర్యమును సంరక్షించుటయె యుద్ధమునకు మూలకారణ మని మంత్రిపుంగవుఁడు ఆస్క్విత్తు గారు చెప్పియుండిరి. ఆ రాజ్యాంగసిద్ధాంతము నాంగ్ల రాజ్యతంత్రజ్ఞులు హిందూదేశపరిపాలనమున కన్వయింపఁజేసి దేశీయుల కృతజ్ఞతను పడయుదురుగాత!

విద్యావ్యాపనము

బ్రిటీషు హిందూదేశమునందు 1912-13-వ సం. నందు పురుషులకు కళాశాలలు 128, ఉన్నతపాఠశాలలు 1278, ప్రారంభపాఠశాలలు 1,13,955 గలవు. అందు 32,931; 4,28,132; 44,28,531 మంది విద్యార్థులు విద్య నభ్యసించుచున్నారు. స్త్రీలకు కళాశాలలు 10, ఉన్నతపాఠశాలలు 114, ప్రారంభ పాఠశాలలు 13,694 గలవు. అందు 318; 18,515; 8,32,962 మంది విద్యార్థినులు గలరు. మొత్తమున 71,49,669 మంది స్త్రీపురుషులు విద్య నభ్యసించుచున్నారు. విద్యాభ్యాసమునకై వ్యయమగు సొమ్ము వివరము:—

రాష్ట్రాదాయము	రూ.	3,39,25,000
స్థానికాదాయము	,,	1,23,08,000
మ్యూనిసిపలు ద్రవ్యము	,,	33,28,000
విద్యార్థుల జీతములు	,,	2,40,52,000
ఇతరాదాయము	,,	1,65,96,000
మొత్తము		9,02,09,000

దేశాదాయము

యుద్ధము సంప్రాప్తమగుటవలన దేశాదాయముకంటె వ్యయము హెచ్చినది. దేశాదాయము రూ. 127,54,95,000లు; వ్యయము రూ. 130,44,30,000లు; కొఱఁత రూ. 2,89,35,000 లు. ఆదాయమునుండి విద్యకై 6 కోట్లును వైద్య సహాయమునకై 270 లక్షలును వ్యయము చేయఁబడినవి. సైన్యమునకై రూ. 22,35,49,000 లును, ఇది గాక యింగ్లాండునందు పెన్షను సామానులు మొదలగు వానికి రమారమి 7 కోట్ల రూప్యములును వ్యయ మగును. సంవత్సరమునకు మొత్తమున 30కోట్ల రూప్యములు సైన్యదళములకును 54 లక్షలు నౌకాదళమునకును వ్యయ మగుచున్నవి.

సామ్రాజ్యశాసననిర్మాణసభ

యుద్ధసమయమందు వివాదాంశములు శాసననిర్మాణసభలో చర్చింపఁబడకుండుట సమంజస మని రాజప్రతినిధి యభిప్రాయపడినందున, విశేషమైన శాసనము లామోదింపఁబడలేదు. వానిలో అధికార విభజనశాసనము, ప్రావిన్షలు స్మాల్కాజు కోర్టు చట్టము, మోటరు బండ్ల చట్టము, స్థానికాధికారుల యప్పు చట్టము, కాపీరైటు చట్టము, విమానశాసనము పేర్కొనఁదగియున్నవి. సురేంద్రనాథ బెనర్జిగారు స్థానిక స్వపరిపాలనమును గుఱించి యుపపాదించిన తీర్మానము లన్నియు నిరాకరింపఁబడినవి.

దేశభాషలయందు విద్య కఱపుటను గుఱించి గౌరవనీయు లగు రామారాయణంగా రుపపాదించిన తీర్మానము నిరాకరింపఁ బడుట మిగుల సంతాపకరము. రామారాయణంగారు "మధ్యమపాఠశాలలందు విద్య దేశభాషలలోఁ గఱపుటయును, నిర్బంధముగ రెండవ భాషగ నాంగ్లభాషను గఱపుటయును విద్యావ్యాపనమునకును దేశాభ్యుదయమునకును సాధనములు గాన, నా మార్గమును పాలకు లవలంబించుట శ్రేయస్కర" మని యొక తీర్మానము నుపపాదించిరి. సురేంద్రనాథ బేనర్జి మొదలగు దేశభక్తులకు సయితము మీ తీర్మానమునందలి తత్త్వార్థము బోధ్యము కాలేదు. ఎన్ని తరములు గడచినను నెంత ద్రవ్యము వ్యయము చేసినను నాంగ్ల భాష దేశభాషయై జనసామాన్యమునకు విజ్ఞానము గఱపుటకు సాధనము కాఁజాలదు. ఉన్నతపరీక్షలందు త్తీర్ణులైనవారు సయితము దినచర్య యంతయు దేశభాషయందే గడపుచు నాంగ్లభాషను బాగుగ నుపయోగింపఁజాలకున్నారు. విద్యావంతుల స్థితి యిటు లుండ, కేవల మాంగ్లానక్షరజ్ఞులైన పామరుల గతి యెటు లుండును? ఆంగ్లభాషాముఖమున విజ్ఞానవ్యాపనము సాధ్య మని యంగీకరించినను, దేశభాషావిజ్ఞానపు గతి

యేమి కావలయును? వర్తమానకాలమునందు మధ్యమ పాఠశాలలలో దేశభాషలందు విద్య గఱపఁగోరుట వింతగా తోఁచినను, కాలాంతరమున దేశభాషలందు విశ్వవిద్యాలయములు స్థాపితము లగుట కూడ సంభవము. విజ్ఞాన వ్యాపనమునకు దేశభాషలు ముఖ్యసాధనము లని పాలక పాలితులు సమ్మనంతవఱకును దేశాభ్యుదయము కలలోని వార్త.

ఈ యేఁడు చేయఁబడిన శాసనములలో "ప్రజాక్షేమసంరక్షణశాసనము" యుద్ధస్థితివలన నవసరమైనను, కష్టములకు కారణము గావచ్చును. యుద్ధము త్వరలో ముగిసి యీ శాసనము పాలకులచే నుపసంహరింపఁబడుట శ్రేయస్కరము.

గత సంవత్సరోదంతములలోను హిందూ విశ్వవిద్యాలయ శాసనమును గుఱించి పాలకులకును విశ్వవిద్యాలయ కార్యనిర్వాహకులకును సంయోజమగుచుండుట ప్రశంసాపాత్రము.

గాంధిగారు

దేశభక్తాగ్రగణ్యులైన గోపాలకృష్ణ గోకలె యొక్కకస్మికమరణము సేతు శీతనగ మధ్య వ్యాప్తమైన భరతవర్షము నెల్ల దుఃఖసాగరమునందు ముంచినది. హిందూదేశ సేవకసంఘము నందు గోకలె స్థానమును శ్రీనివాసశాస్త్రిగారలంకరించుట సంతోషప్రదము. సత్త్వగుణసంపన్నులైన మోహనదాస కరుణాసాంద్ర గాంధీగారి స్వదేశాగమన సమయంబున భారతీయసోదరులు గాంధీదంపతులకు హృద్గతంబైన స్వాగతంబు నొసంగిరి. ఆ మహాపురుషుఁడు హిందూదేశసేవక సంఘమునందు చేరుటవలన దేశమునకు గొప్ప ప్రయోజన మేర్పడనున్న దని విశ్వసింపఁబడుచున్నది.

జాతీయోద్యమములు

జాతీయమహాసభ

ఇరువది తొమ్మిదవ జాతీయ మహాసభ సుప్రసిద్ధన్యాయవాదులైన భూపేంద్రనాథబాసుగారి యధ్యక్షతక్రింద జయప్రదముగ జరగినది. ఆహ్వానసంఘాధ్యక్షులు సర్ సుబ్రహ్మణ్యయ్యరుగారు. ఉభయుల ప్రసంగములును గంభీరభావభరితంబులై సభ్యుల నుత్సాహపరవశులను చేసినవి. అగ్రాసనాధిపతి యుపన్యాసములోని యీ క్రింది వాక్యములవలన స్వరాజ్యాదర్శమే జాతీయసభాదర్శ మని వ్యక్తమగుచున్నది.

"హిందూదేశసంతానము బ్రిటీషుసామ్రాజ్యమునందలి యితర రాజ్యవాసులకుఁ గల బ్రిటీషుసామ్రాజ్యాంతర్గతంబైన స్వపరిపాలనాస్థితిని కలిగియుండుటయే జాతీయమహాసభాదర్శము.

"భవిష్యత్సందేశమును ప్రకటించుచు సముద్రములోనికి ప్రవహించుచున్న యీ మహానదుల గానములో నా కర్ణపుటంబులు నిండుచున్నవి. సోదరప్రతినిధులారా! మనము పూర్వమువలె మన డెందములను పరిశుద్ధముగ నుంచుకొందము. అప్పుడే యీ సందేశము ఫలప్రద మగును. మానవులు కల్పించుకొనిన స్వల్పభేదములను మఱచిపోవుదము. మన మతమును కలిగి మెలఁగుదము. దుర్భిమానమును పరిత్యజింతము. అవిచారపూర్వకముగ తెచ్చిపెట్టికొనిన యభిప్రాయభేదముల నణఁగఁద్రొక్కుదము. భవిష్యత్ఫలసంపాదనార్థమై మనము నిశ్చలవ్యవసాయముతో దేవుని దేశము నారాధించుచుందము. మన యభీష్టము మనకు సిద్ధించుట తథ్యము. ప్రపంచ మంతయు నెదిరించినను, మన సంకల్పము నెఱవేఱకమానదు."

భూపేంద్రనాథబాసుగారి వాక్యములను మననము చేయుచు భారతీయు లందఱు నేకభావబద్ధులై దేశారాధనపరాయణులై దేశమాత నారాధించుచు భగవత్ప్రసాదమును పడయుదురు గాత!

అధికారుల సానుభూతి

గతజాతీయ సభాసమావేశమునం దొక విశేషము గలదు. ఉదాత్తభావసమన్వితులై శ్రీ పెంట్లండు ప్రభువుగారు, దేశభక్తాగ్రేసరుఁడు సురేంద్రనాథ బెనర్జిగారు ప్రసంగించుచుండఁగా, సభారంగము నధిష్ఠించి సభకు నూతనవికాసమును కలిగించిరి. ప్రథమ కార్యనిర్వాహకసభ్యుఁడు సర్ హెర్బర్టు స్టువర్టుగారును దేశీయ మహాసభకు దయచేసి సానుభూతిని తెలిపిరి.

సంఘసంస్కరణసభ

ఇరువదియెనిమిదవ సంఘసంస్కరణసభకు ఎస్. శ్రీనివాసయ్యంగారు ఆహ్వానసభాధ్యక్షులు, మైసూరు యువరాజుగారు సభాధ్యక్షులు. శ్రీనివాసయ్యంగారు గతవత్సరంబున సాంఘికుల కలవరంబులకు కారణంబైన రజస్వలా వివాహ శాసనమును విపులముగ చర్చించి దాని యనవశ్యమును స్థిరపఱచిరి. మైసూరు యువరాజుగారు సంస్కరణప్రియు లనుటకు వారి విదేశగమనమే నిదర్శనము. వారి భావగర్భితోపన్యాసమునందలి యీ క్రింది వాక్యమువలన వారికిఁ గల సంస్కరణాభిమానము వ్యక్తము.

"అభివృద్ధిదశను గాని క్షీణదశను గాని పొందక నిలుకడ స్థితియం దుండుట ప్రకృతిధర్మము గాదు. మనము సందర్భముల ననుసరించి యేయే మంచిమార్గముల నవలంబింపవలయునో వాని నవలంబింపకుని, క్రమక్రమముగ క్షీణదశ నొంది తుదకు నాశన మగుదుము."

యువరాజుగారి హితోపదేశము సంఘసంస్థానములకు సంస్మరణీయము.

పరిశ్రామికసభ

ఐరోపామహాసంగ్రామమువలన మన దేశమునందు పరిశ్రమలు లేని గొప్ప కొఱంత యాబాలగోపాలము విదితమైనది. విదేశములనుండి రావలసిన యన్ని వస్తువులు ప్రియమైనవి. ఎంత వెల పెట్టినను, కొన్ని వస్తువులు దొరకుట లేదు. ప్రతిదినమును కావలసిన కాకితములు, నిప్పుపుల్లలు, మందులు తగని ప్రియమైనవి. రంగుల వెల విపరీతముగ పెరిగినది. చక్కెర ధర హెచ్చినది. గాజు సామానుల ధర రెట్టింపైనది. జపానుదేశపు పంట పండినది. పరిశ్రమలు స్థాపితములైనచో, మనదేశమునందు సులభముగ చేయదగిన వస్తుసముదాయము విశేషముగ కలదు. పరిశ్రమలు స్థాపితములగుటకు సాంకేతికవిద్యయు ద్రవ్యసంచయమును సాధనము లని త్యాగరాయసెట్టిగారును మనమోహనరాంజీగారును చేసిన హితోపదేశమును పాలకులు గమనింపవలసియుందురు. మన దేశమునందు పరిశ్రామికయంత్రాగారము లుండియుండినచో, బ్రిటీషు సైన్యమునకు యుద్ధరంగములందు మందుగుండు సామానులకు కొఱంత యుండునా? ఆర్థికస్వాతంత్ర్యము లేని దేశమునకు బలము కలుగుట సంభవము గాదు. ఆర్థికబలమునకు పరిశ్రమలు సాధనము లని జపాను దేశచరిత్రవలన స్పష్టముగ తెలియుచున్నది. పాలకులు పరిశ్రమల స్థాపనమునకు తోడ్పడియు ప్రజలు స్వదేశవస్తువులను పోషించియు హిందూదేశమునందు పరిశ్రామికౌన్నత్యమును స్థాపింపవలయు నని సభాధ్యక్షులు చేసిన హితోపదేశము నాచరణమునకు తెచ్చుట పాలకపాలితుల నియతధర్మము.

ఇతరసభలు

ఆస్తికమహాసభ బ్రహ్మజ్ఞానసభ మొదలగు దైవారాధనవిషయకసభలును గూడినవి. సకలసభల కార్యక్రమమును సంభాషణములను విమర్శించినవారలకు హైందవజాతీయనిర్మాణమునకై రాజ్యాంగములందును మతసాంఘికవ్యవస్థలయందును పరిశ్రామికవిషయములందును నూతనభావము లుదయించిన వనియు భావానుగుణ్యముగ ప్రజలును పాలకులును కార్యపరతంత్రులయినం గాని ప్రయోజనము కలుగ దనియు విశదమగుచున్నది.

చెన్నరాష్ట్రము

ప్రజలు

చెన్నరాష్ట్ర విస్తీర్ణము 1,41,075 చదరపు మైళ్లు, జనసంఖ్య 4,14,02,000. ప్రజలు ద్రావిడ జాతీయులు. ముఖ్యభాషలు అఱవము, ఆంధ్రము, మలయాళము, కన్నడము. ప్రతి 1000 మంది జనులందును 407 మంది యఱవమును, 377 మంది యాంధ్రమును, 74 మంది మలయాళమును, 37 మంది కన్నడమును 23 మంది హిందుస్థానిని వాడుదురు. వృత్తులలో ముఖ్యమైనది వ్యవసాయము, 100 కి 68 మందికి వ్యవసాయము జీవనాధారము. పంటలలో వరిపంట ముఖ్యము. నేతపరిశ్రమ పరిశ్రమలలో ముఖ్యము.

వ్యాపారము

సముద్రవ్యాపారము 1913-14-వ సంవత్సరమునందు రూ. 58,15,93,000 ల మొత్తమునకు జరగినది. దిగుమతుల మొత్తము రూ. 16,97,76,951 లు; ఎగుమతుల మొత్తము రూ. 26,90,23,740 లు. ఎగుమతులలో నూనెగింజలు రూ 5,32,89,000 లవి, తోళ్లు రూ. 3,47,72,000 లవి, దూది రూ 3,08,96,000 లవి.

విద్యావ్యాపనము

చెన్నరాష్ట్రమునందుం గల 414 లక్షల ప్రజలలోను 31,30,000 మంది మాత్రమె వ్రాయను చదువను నేర్చినవారు. 1000 కి 138 మంది పురుషులును 13 రు స్త్రీలును మాత్రమె యక్షరజ్ఞులు. 1000 కి 6 రు వంతున పురుషులును 40 0 కి 1 రు వంతున స్త్రీలును ఆంగ్లభాషాభిజ్ఞులు. 1913-14-వ సం. నందు పురుషులకు 29 శాస్త్రకళాశాలలు, 5 ప్రాచ్యకళాశాలలు, 3 వృత్తికళాశాలలు, 364 మధ్యమపాఠశాలలు, 26,018 ప్రథమపాఠశాలలును, స్త్రీలకు 2 శాస్త్రకళాశాలలు, 69 మధ్యమపాఠశాలలు, 1,443 ప్రథమపాఠశాలలును గలవు. పాలకపోషితవిద్యాలయములు గాక 720 ప్రజాపోషితవిద్యాలయములు గలవు. అందు ప్రథమపాఠశాల

లలో 12,00,249 మందియు, మధ్యమ పాఠశాలలలో 1,28,157 మందియు వృత్తికళాశాలలందు986 మందియు, ప్రాచ్యకళాశాలలలో 7094 మందియు, శాస్త్రీకళాశాల లలో 7094 మందియు, మొత్తము 14,69,945 మంది విద్యార్థులు గలరు ప్రతియేటను చెన్నపురి విశ్వవిద్యాలయమునుండి 600 మంది యుపపదాధియుక్తులు వెలువడుచున్నారు.

ఆదాయవ్యయములు

రాష్ట్రీయాదాయము 1912-13-వ సంవత్సరమునందు రూ 740లక్షల రూప్యములు. అందు రమారమి 350లక్షల రూప్యములు భూమి సిస్తువలనను 174లక్షలు మద్యమువలనను వచ్చుచున్నవి. వ్యయమునందు పాలనమునకు 147, విద్యకు 82, పోలీసునకు 93, కోర్టులకు 70, వైద్యసహాయమునకు 30 లక్షల రూప్యములు వ్యయమగుచున్నవి.

పాలనము

పాలనము సభాప్రయుక్తరాష్ట్రీపాలకునిచే నిర్వహింపఁబడుచున్నది. శ్రీ పెంట్లాండు ప్రభువు రాష్ట్రాధీశుఁడు. సర్. పి. ఎస్. శివస్వామయ్యరు, సర్ హెచ్. ఏ. స్టువర్టు, ఏ. జి. కార్డ్యూ గార్లు కార్యనిర్వాహక సభ్యులు. శాసనసభయందు ప్రజానియుక్తసభ్యులు 21 మందియు, పాలకనియుక్తసభ్యులు 21 మందియు, కార్యదర్శులు 6గురును గలరు.

రాష్ట్రీయశాసనసభ

గతసంవత్సరమునందు పాలకులచే, తిరుపతి దేవస్థానవిద్యాశాసనము, ఎస్టేటు శాసనము, వైద్యుల నామలేఖనశాసనము, అధికారవిభజనశాసనము ఆమోదింపఁబడినవి. నీటిపారుదల శాసనము, గా. రామచంద్రరావుగారు రుపపాదించిన నీటి పంచాయతీ శాసనము, అవిభక్తహిందూకుటుంబశాసనము, గా. శ్రీనివాసశాస్త్రిగారు రుపపాదించిన రజస్వలావివాహశాసనము విచారణార్థమై నిలుపుదల చేయఁబడియున్నవి. రజస్వలావివాహశాసనవిషయమై తీవ్రచర్చలు జరగుటయు భిన్నాభిప్రాయము లేర్పడుటయు పత్రికాపాఠకులకు విదితము. నీటి పంచాయతీ శాసనము ముందు విచారణకు రానున్నది. శాసనములోని యేర్పాటులు ముఖ్యముగ కృష్ణా గోదావరీ గుంటూరు జిల్లాలలోని రయితుల కన్వయించును గాన, ప్రజలును ప్రజానాయకులును నిబంధనలను నిర్ణయించి నిశ్చితాభిప్రాయములను పాలకులకును రామచంద్రరావు పంతులుగారికిని తెలియఁజేయుట యత్యంతావశ్యము.

రాష్ట్రీయసభ

చెన్నరాష్ట్రీయసభలు నెల్లూరుపురంబున మెయినెల మొదటివారములో కూడినవి. రాజకీయసభకాహ్వానసంఘాధ్యక్షుఁడు గా. ఆమంచర్ల కృష్ణారావుగారు, అధ్యక్షులు గా. బయ్యా నరసింహేశ్వరశర్మగారు. ఇరువురి వ్యాసములును భావగర్భితములై స్వరాజ్యాదర్శమును నానాముఖముల ఘోషించుచున్నవి. స్వపరిపాలనావిధానము గ్రామములం దారంభమై రాష్ట్రములకును దేశమునకును నంతరంగములుగ నిర్మితముగావలయును. శర్మగారి యుదారాదర్శములను తెలుపుటకు వారి వ్యాసములోని చివర భాగ మిచట వ్రాయఁబడుచున్నది:—

"నేనే బ్రహ్మమును-అను నుపనిషద్వాక్యమందలి సత్యమును హిందువు లందఱును స్వానుభవమునకు తెచ్చుకొనవలసియున్నది. బాలసూర్యుని యుదయమున విరియు మంచువలె నీ విజ్ఞానభానూదయమున పరస్పరభేదములు స్వోత్కర్షలు ఉత్తమాధమభిన్నభావములు మున్నగునవన్నియును గూడ మాయమైపోవును. అట్టిజ్ఞాని యప్రతిహతుఁడగును. మహాత్మదీయులు కేవలము ప్రజాప్రభుత్వవాదులు. క్రైస్తవుఁడనిన ప్రజాప్రభుత్వవాది యని వేఱుగ నుడువనక్కఱలేదు. ఈ రీతిగా ప్రజాప్రభుత్వ సమస్యను బోధించుటలో సర్వమతములు నేకీభావమును కలిగియున్నవి. స్థితిగతు లనుకూలముగ నున్నవి. స్థానిక స్వపరిపాలనమునుండి సామ్రాజ్యాధీన మగు స్వపరిపాలనమును పడయుట దూరస్థ మగు స్వప్నభ్రాంతి కాఁజాలదు; తన విలాసమున మనల నాకర్షించుచు దరిచేరినకొలంది దూరమునకు పరుగిడఁబోవునది గాదు. మిగుల ప్రాచీన మైనట్టియు, గతించిన పెక్కు శతాబ్దములనుండి వంశపరంపరాగతముగ లభించిన పరిజ్ఞానముచే నిండియున్నట్టియు, అచిరకాలముననే యఖండభూమండలము నంతటిని పరిశుద్ధాస్తికమార్గమునను శాంతభావమునను నడపుటకును ప్రతిమానవుఁడు తనయందున్న దైవత్వమును గ్రహించునట్టియుత్తమస్థితికి రాఁగలుగునట్లు చేయుటకును నుద్దేశింపఁబడినట్టియు, భరతఖండమునకు న్యాయమగు సహాయము చేయుటకు తగిన ధైర్యమును పుట్టుకనుండియు స్వాతంత్ర్యముచే నభ్యసించిన యాంగ్లేయులకు కలుగునట్లు సర్వేశ్వరుఁడు వారి యాత్మలయందు ప్రవేశించి వారి కుత్సాహము కలిగించును గాక!"

భగవదనుగ్రహామువలన బ్రిటీషు పరిపాలకుల కును హైందవప్రజలకును నీ యుదారసంకల్పంబులు హృదయస్థంబు లగుఁగాత!

సంఘసంస్కరణసభ

సంఘసంస్కరణసభ కాహ్వానసంఘాధ్యక్షుఁడు ఎమ్. చెంగయ్యగారు, సభాధ్యక్షుఁడు మహాదేవశాస్త్రి గారు. చెంగయ్యగారు రజస్వలావివాహములను చర్చించుచు శాసనసహాయము ధర్మసమ్మత మనియు నవసర మనియు సిద్ధాంతీకరించిరి. మహాదేవ శాస్త్రిగారు దేశాభ్యుదయమునకు బాల్యవివాహములును కులభేదములును పోవలయు ననియు, సంఘము వర్ణాశ్రమధర్మపద్ధతి ననుసరించి నిర్మితము గావలయు ననియు, ఇతరవర్ణముల వారి నుద్ధరించి బ్రాహ్మణులను చేసి దేశమునం దంతట నొక్క బ్రాహ్మణవర్ణము మాత్రమే యుండునట్లు చేయుట సమంజస మనియు వాదించిరి.

ఇతరసభలు

పండిత సుందరయ్యరు గారి యాధిపత్యముక్రింద సనాతనధర్మరక్షిణీసభయుం గూడినది. పరిశ్రామిక సభకు నెమలి పట్టాభిరామారావుగా రగ్రాసనాధిపత్యము వహించిరి. దేశాభ్యుదయమునకును పరిశ్రామికాభ్యుదయమునకును గల సన్నిహిత సంబంధము వారి వ్యాసమునందు బాగుగ విమర్శింపఁబడినది.

ప్రజావబోధము

చెన్నరాష్ట్రమునందలి యన్ని మండలముల లోను కదలిక యేర్పడినది. దేశాభ్యుదయమునందు ప్రజలకును నాయకులకును నభిమాన ముదయించినది. ఆ యభిమానము సకలవ్యవస్థలయందును గోచరము.

ఆంధ్రదేశము

ఆంధ్రదేశము కొంత చెన్నరాష్ట్రమునకు వెలుపల నున్నను, చెన్నరాష్ట్రములోని తెలుఁగుభాగము నందలి గతసంవత్సర వృత్తాంతములు మాత్రమే యిచట పేర్కొనఁబడుచున్నవి. చెన్నరాష్ట్ర విస్తీర్ణము 141,075 చదరపు మైళ్లు, ఆంధ్రదేశపు విస్తీర్ణము సుమారు 70,000 చదరపు మైళ్లు. జనసంఖ్య 16,000,000 అది విస్తీర్ణమునందు రాష్ట్రములోని సగము ప్రదేశము నాక్రమించుకొని యున్నది; ప్రజాబాహుళ్యమునందును సంపదలందును సగము భాగమునకు తక్కువగ నున్నది. ఆంధ్రభాషా స్థితియు ఆంధ్ర ప్రజాస్థితియు ఆంధ్రదేశ వృద్ధిక్షయములను కనుఁగొనుటకు సాధనములు. ఆంధ్రదేశమునందు సాంఘిక నైతిక రాజకీయార్థిక జీవనము దినదిన ప్రవర్ధమాన మగుచున్నది. సంఘ స్థితియందు మార్పులు కలుగుచున్నవి. మతభావనలు మాఱుచున్నవి. ఆర్థికస్థితి బాగుపడుచున్నది. భాషాభిమానము ప్రబలుచున్నది. రాజకీయ జీవనము నందు నూతనాదర్శములు ప్రజల హృదయముల నాక్రమించుచున్నవి. గతసంవత్సరమునం దాంధ్రదేశమున సమావేశమైన శాఖాసభలయొక్కయు ఆంధ్రమహాసభయొక్కయు కార్యక్రమమును విమర్శించినపు డాంధ్రదేశమునం దుదయించిన నూతనోజ్జీవము వ్యక్తము కాఁగలదు. ఆనందసంవత్సర చైత్రమాసాదిని అయిదవ సంచిక ప్రకటింపఁబడినది. రాక్షస సంవత్సరమునం దాషాఢ మాస మారంభమైనది. పండ్రెండు నెలల వృత్తాంతము నిచట సంక్షేపముగ నైనను చేర్చుట కలవి గాదు.

పుస్తకభాండాగారసభ

ఏప్రిలు 1-వ తేదిని మొదటి పుస్తకభాండాగార సభ బెజవాడయందుఁ గూడినది. సన్మానసంఘాధ్యక్షులు సూరి నరసింహశాస్త్రిగారు, అమెరికా సంయుక్త రాష్ట్రములందువలె నాంధ్రదేశమునందును పుస్తకభాండాగారవ్యాపనము చేయుట దేశాభ్యుదయమునకు సాధన మనియును, ప్రస్తుతము 120 తెలుఁగుదేశము నందుఁ గల వనియును తెలిపియుండిరి. సభాధ్యక్షులు చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు. అధ్యక్షులు సహజమైన యనర్గళ వాగ్ధోరణితో శ్రోతల వీనులకు విందు గొలుపుచు పుస్తకభాండాగారంబుల ప్రయోజనంబును విపులముగ వివరించిరి.

రెండవ యాంధ్రమహాసభ

ఏప్రిలు నెల 11-వ తేది నాంధ్రుల నూతనోజ్జీవనమునకు కేంద్రస్థానముగ నెంచఁదగిన యాంధ్రమహాసభ విజయవాడయందుఁ గూడినది. నానాభాగములనుండియు 2000మంది ప్రతినిధులు వచ్చియుండిరి. రావు బహదూరు పురాణము వేంకటప్పయ్య పంతులుగా రాహ్వానసంఘాధ్యక్షులు. న్యాపతి సుబ్బారావు పంతులుగారు సభాధ్యక్షులు. వేంకటప్పయ్య పంతులు గారి కాంధ్రోద్యమ ప్రయోజనమునందు సంపూర్ణ

విశ్వాసము గల దని వారి వ్యాసమునందలి యీ క్రింది వాక్యములు విశదీకరించుచున్నవి.

"ఈ యుద్యమము న్యాయము లగు నభిలాషలవలన నుద్భవించినది గాన, నాంధ్రులయొక్క మతమే కాక యాంధ్రేతరులయొక్కయు మన ప్రభుత్వమువారియొక్కయు సాదరపోషణములకు పాత్ర మగుచున్నది. ప్రచురింపఁబడిన గ్రంథములలో నీ యుద్యమముయొక్క యావశ్యకత చక్కని హేతువులతో నిశ్చయింపఁబడినందున నెంత మాత్రమును వివాదాస్పదము కాదని నిశ్చయింపఁదగును?

"ఏకభాష యనునది మనుష్యుని మనుష్యునితోడను మనస్సును మనస్సుతోడను నేకీభావమును పొందింప శక్తి గలిగి పరస్పరసానుభూతిజనక మయియుండుట సహజము. ఏక భాషను మాటలాడువారు సాధారణముగా సమానచారిత్రము సమానాచారములు ధర్మములు మతము అభిలాషలు మొదలగునవి గలిగి సమాన వాఙ్మయ సాధనముననే పురోవృద్ధిని పొందవలసియుందురు.

"ప్రతి మనుష్యుఁడును స్వభాష సహాయము చేతనే గ్రహించును యోచించును; నూతనవిషయములను భావించును, కల్పించును; అన్యభాషయం దట్లు చేయఁజాలఁడు. కావున స్వభాషయందు విద్యాపరిశ్రమము కలుగనిచో మనుష్యులకు సాధారణముగ ప్రతిభ యుదయింపదు. అందువలన స్వదేశవాఙ్మయవృద్ధి కానేరదు. దేశమునకు ముఖ్యముగా కావలయు జ్ఞానసంపత్తి జనసామాన్యులందఱకు నింగ్లీషు భాషామూలముగ లభించుట కష్టతరము. ఆభాష సులభసాధ్యము గాదు. అరువదివత్సరములకంటె నెక్కువకాలమునుండి ప్రభుత్వమువారా విద్యను వ్యాపింపఁజేయుచుండినను, నిప్పటి కది స్వల్పముగ నేర్చుకొనఁబడియున్నది. సామాన్య జనమున కది యబ్బనే లేదు. ఇఁక ముందు క్రమేణ సర్వశాస్త్రానాదులయందుఁ గూడ సర్వత్ర స్వభాష మూలముగ విద్య నేర్పుటకు తగు నేర్పాటులు చేయఁబడునని నమ్మఁదగియున్నది. ఇట్టి కారణములచేత నాయా భాషలు మాటలాడఁబడు ప్రదేశములను విద్యా పరిపాలన వ్యవహారమునకు తగిన ప్రత్యేక ఖండములుగా నేర్పఱచుట మిక్కిలి సహజమైన పద్ధతి గాని బహుభాషలు మాటలాడఁబడు నేక ప్రదేశము నట్టి ఖండముగా చేయుట లాభకారి కాదు. ఇతర వ్యవహారములకును నట్టి ప్రదేశములే యోగ్యమయిన ఖండములుగా నెంచుట శ్రేయస్కరము ఈ కారణముననే యీ యుద్యమము తెలుఁగు జిల్లాల ప్రయత్నము లేక 'యాంధ్రోద్యమ' మను రూపమున వికాసమును పొందిన దని తలఁచుచున్నాను."

వేంకటప్పయ్య పంతులుగారు స్థూలాంధ్రప్రపంచాభ్యుదయమునకు తమ సూక్ష్మదేహముతో సయితము తోడ్పడెదరుగాక!

సభాధ్యక్షుని సందిగ్ధావస్థ

సభాధ్యక్షులైన న్యాపతి సుబ్బారావు పంతులుగారు చిరకాలము తమ జీవితమును దేశారాధనకై వినియోగించిన ప్రసిద్ధపురుషులు. యౌవనదశయందలి యుత్సాహము వార్ధకదశయందు సామాన్యముగ కన్పట్టదు. స్థిరవ్యవస్థలను మార్చుటయం దుదారభావసంపన్నులు సయితము వెనుకంజ వేయుచుందురు. ఐర్లాండు స్వరాజ్యాదర్శమును వంగవిభజనసంహారమును తీవ్ర వివాదములకు గుఱియైనవి. సుబ్బారావు పంతులుగా రాంధ్రోద్యమముపట్ల సంపూర్ణసానుభూతిని కలిగియుండియు, నాంధ్రరాష్ట్రాదర్శముపట్ల సంశయము కలిగియుండుట యొక వింత గాదు. దీనికి కారణంబులు పెక్కు లుండును. పంతులుగారి యుపన్యాసమునందలి కడపటి వాక్యములను చదువువారలకు వారి కాంధ్రోద్యమముపట్ల సంపూర్ణవిశ్వాసము గల దని నమ్మకము గలుగుచున్నది.

"ఈ మార్పు ఇండియా దేశములోని పరగణాల మార్పులో చేరవలసినదిగానున్నది. భాషలప్రకారము పరగణాల నేర్పఱచినందువలన లాభము కలుగు ననియు, ఆంధ్రరాష్ట్ర మేర్పడిన ప్రతి తెలుఁగు జిల్లాలోని యాంధ్రులు నభివృద్ధి పొందుదు రనియు ప్రజాభిప్రాయము నేకముఖమునకు తెచ్చుటకై యాంధ్రరాష్ట్రము కోరువారెల్లరును ఒక సమాజముగా నేర్పడి పనిచేసినయెడల బాగుండు నని నా యభిప్రాయము. నభిప్రాయములను వెల్లడిచేసి యెల్లరచేతను ఒప్పింపవలసినప్పుడు ఇట్టి సమాజము లేర్పడుట ముఖ్యము. అట్లు చేసినయెడల ప్రభుత్వమువారు గూడ పరగణాలయొక్కయు, సాధ్యమైనంతవఱకు స్వదేశ సంస్థానముల యొక్కయు హద్దులను భాష ననుసరించి సాధ్యమగునంతవఱకు మార్చుట యావశ్యక మని యెంచిగాని, తెనుఁగు జిల్లాల యభివృద్ధిని పట్టి ప్రస్తుతపు రాజధానిక్రింద నుండుట రాజ్యపరిపాలనకు అననుకూల మని యెంచి గాని తెనుఁగుభాష మాటలాడువారిలో అందఱికిని గాని పలువురకుఁ గాని ప్రత్యేకరాష్ట్ర మీయవచ్చును.

"ఆంధ్రోద్యమము ఆంధ్రులలో ఐకమత్యమును పురికొల్పి తన్మూలమున భారతజాతీయ గమ్యస్థానమును కాంక్షించుచున్నది. ఈ కార్యము కష్టసాధ్య మైనది. అయినను పవిత్ర మైనదియు, యశస్కర మైనదియు నగు కార్యమై యున్నది. ఈ యేకభారతీయనిర్మాణమున ఆంధ్రులు ముందంజ వేసి యితరసంఘములవారికి మార్గదర్శులుగా నుండుటకంటె యశస్కరమైన యుత్కృష్టకార్యము మఱేది కలదు? మీ రచ్చటికి పోయినను సత్యసంధులనియు, మీరు దేశసేవకై స్వార్థత్యాగము చేయుటయందు మార్గదర్శకు లనియు మీకి పేరు వచ్చుటకంటె వేఱు గౌరవ మేది కలదు? పూర్వకాలమందు ఆంధ్రవంశమువారు భరతఖండములో అధిక భాగమును పరిపాలించుచు ఔన్నత్యమును పొందినారు. ఆ ప్రకారముగా మీరు ఐకమత్యమును

గాంచి తమ బుద్ధికుశలత వికసించినప్పుడు ముందు కూడ ఇతర జాతులవారికంటె అధికౌన్నత్యమును పొందుట కేమి సంశయము? విహితాముష్మికవిద్యలు అభివృద్ధి చెందినప్పుడు వీరి పేరు పరదేశములయందు వ్యాపించి వీరు భారతమాతకు గౌరవమును తేకపోవుదురా? ఈ యుద్యమమును భగవంతుఁడు జయప్రదముగా చేయునుగాక!

హిందూదేశమునందు జాతీయజీవనాభ్యుదయ సౌకర్యమునకును స్వారాజ్యాదర్శప్రాప్తికిని భాషాప్రయుక్తరాష్ట్రములు సాధనము లనియు నాంధ్రదేశాభ్యుదయమున కాంధ్రరాష్ట్రనిర్మాణము సాధన మనియు నొక తీర్మానము, వాదప్రతివాదములు ప్రబలముగ జరిగిన పిదప, సభ్యులచే నామోదింపఁబడినది. కార్యసాధనమునకై యాంధ్రదేశసేవకసంఘము స్థాపింపఁబడినది. అయి దెకరముల భూమియు 6,000 రూప్యములును సహాయార్థ మొసంగఁబడినవి.

కార్యదర్శి నివేదిక

• ఆంధ్రోద్యమప్రాప్తికై సకలవిధముల పాటుపడుచు, కార్యదర్శిగ నున్న కొండ వేంకటప్పయ్యగారి నివేదికలోని చివర భాగము ఆంధ్రుల భావపీఠమునందు సుస్థిరముగ నిలువ నర్హము గాన నిచట పునర్ముద్రితము.

"కాని, ఆంధ్రమహోద్యమ కార్యక్రమము అనంతము. కార్యసాఫల్య సాధనములు మితసంఖ్యాకములు. ద్రవ్యోపపత్తి స్వల్పము. కార్యసాధకులును అంతగాఁ గానుపింపరు. కావున కార్యఫలములు చాల భాగము మృగ్యములే. ఆంధ్రులు తమ పూర్వచారిత్రమును ఇంకను చక్కగా నెఱుంగరు. స్వశక్తిసామర్థ్యములయందు విశ్వాసము ఇంక నంతగా నుద్భవింపలేదు. జాతీయౌన్నత్య సాధనము లంతగా పట్టుపడుట లేదు. జీవితాదర్శములందు చిరతరాభ్యస్తమార్గములు తప్ప క్రొత్తత్రోవలు త్రొక్క నేరరు. ప్రముఖులు సయితము నూత్నాదర్శ శ్రవణమాత్రమున బెదరి తారుమారగుచున్నారు. తూర్ణమార్గమునుండి బుద్ధిని మరల్చుట కియ్యకొనరు. కావున ఆంధ్రమాతృ సేవకులు ఆంధ్రోద్యమము యొక్క నిజస్వరూపమును ఊరూరులను పల్లెపల్లెలను జనుల హృదయాంతరంగముల ప్రతిఫలించునట్లు ఉపదేశింపవలయును. బుద్ధిమంతులు తమ బుద్ధియును, విద్యావంతులు తమ విద్యయును, ధనవంతులు తమ ధనమును దేశమాతకు అర్పణంబు గావించి ఆంధ్రజాతీయోద్ధారణకు సన్నద్ధులు కావలయును. ఆంధ్రనాయకులు ఆంధ్రవాణి సునాదంబునకు చెవియొగ్గి ఆంధ్రోద్యమసత్యమును అభిలషించి గాఢమగు దేశభక్తితో కార్యకలనంబునకు దిగి, ఆంధ్రజనాళి యుత్సాహంబుగ తమకుంగల బుద్ధిబలమును, విద్యాబలమును, ద్రవ్యబలమును ఆంధ్రమాతృదేవతాపాదపద్మంబులకు సమర్పణంబు గావించి, తమ నాయకత్వమును నిలుపుకొని, సార్థకము చేసికొందురని నమ్ముచు ఇంతట విరమించెద."

ఆంధ్రమహిళాసభ

అయిదవయాంధ్రమహిళాసభ కూడ బెజవాడలో ఏప్రిలు నెలయం దాంధ్రమహాజనసభవలెనె కూడినది. సన్మానసంఘాధ్యక్షురాలు సూరి భ్రమరాంబగారు, సభాధ్యక్షురాలు కొటికలపూడి సీతమ్మగారు. స్త్రీవిద్యాభివృద్ధికై పాటుపడిన వీరేశలింగము పంతులు గారిని గుఱించి సీతమ్మగారు నుడివిన వాక్యము లిచట పొందుపఱుపఁబడినవి.

"కష్టములకు వెఱవక యీశ్వరునిపై భారముంచి తమ ప్రయత్నముయొక్క ఫలాఫలముల నీశ్వరుని హస్తమందే యుంచి యోపికతో సత్కార్యముల నాచరించినవారి కీశ్వరుండు తోడుపడి కార్యసాఫల్య మొనర్చునని మన మీ యుదాహరణమువల్ల నేర్చుకొని మనము మంచివనినమ్మిన సత్కార్యములను విడువక కొనసాగించుకొనవలయును. మన కట్టి యుత్కృష్టత కలిగించుటకే మహిళాసభలు తోడ్పడి వర్ధిల్లునుగాక!"

ఆంధ్రసనాతనధర్మసంరక్షణసభ

ఈ సభ కిది మొదటి సమావేశము. బెజవాడయందు కూడినది. తుర్లపాటి శేషాచలము పంతులుగారగ్రాసనాధిపతులు. వారి యుపన్యాసములోని యీ క్రింది వాక్యములవలన సభోద్దేశములు గ్రాహ్యములు:

"ఆంధ్రుల దృష్టి యంతయు ప్రస్తుతకాలమున రాజకీయవిషయములయందే ప్రసరించుచుండి, సనాతనధర్మసంరక్షణమం దొకించుకయు ప్రసరింపకుండుట కడు శోచనీయము. రాజకీయ విషయములలో పాటుపడుట కితర దేశస్థులు మార్గదర్శకు లయిరి. సర్వకాలములకును సనాతనధర్మవిషయమున దేశముల కాదర్శముల నిచ్చునది భరతవర్షమే గాని, మరియొక దేశము కానేరదు. ఇదియే మన పూర్వులు దాఁచియుంచిన ధనము. కావున సనాతనధర్మమున కేమాత్రము భంగము కలుగకుండ, దేశాభివృద్ధి కలుగుట యెట్టులో యోచించుట మన యాంధ్రులకు ముఖ్య కర్తవ్యము."

ఆంధ్రసాహిత్యపరిషత్తు

ఇయ్యది కాకినాడపురంబున ఏప్రియలు 14-వ తేదిని కూడినది. సన్మాన సంఘాధ్యక్షులు పోలవరము జమీందారుగారు. సభాధ్యక్షులు కిళాంబి రామానుజాచార్యులుగారు. వారి యుపన్యాసమునందలి వాక్యము లిచట నుదహరింపఁబడుచున్నవి.

"కొంతకాలము క్రిందట నుచ్ఛదశ ననుభవించిన యాంధ్ర సారస్వత మిటీవల క్షీణించి మరల నభివృద్ధికి వచ్చుచున్నది. ఇట్టి సమయమున విశేషోపయోగములు కాని నిర్బంధములచే దాని నరికట్టక వాఙ్మయాభివృద్ధిని చేయుట కాంధ్రవిద్వన్మహాజనులను ప్రార్థించుచున్నాను."

ఏప్రియలు నెల 11, 12 తేదులయందు ఆదివెలమ మహాసభయును బెజవాడలోఁ గూడినది. సంఘాభివృద్ధికి అవసరములైన తీర్మానము లామోదింపఁబడినవి.

విశాఖపట్టణమండలసభలు

రాజకీయసభ మెయి 14-వ తేదిని అనకాపల్లి యందుఁ గూడినది. భూపతిరాజు వేంకటపతిరాజుగా రగ్రాసనాధిపతులు. వారి కాంధ్రరాష్ట్రప్రయోజనము పట్ల సంపూర్ణ విశ్వాసము గలదు. ఆంధ్రోద్యమ విషయమై రాజుగారు చేసిన ప్రసంగ మంతయు ముద్రింపఁదగినది. అయినను కొన్ని వాక్యములు మాత్రమే యిచట ముద్రింపఁబడు చున్నవి.

"దాఁదాఁపుగ నాంధ్రులలో నాయకు లనఁదగినవా రందఱును, ఆంధ్రులకు ప్రత్యేకరాష్ట్ర మేర్పడవలయు ననుట యుక్తమని యు, ఇది పొందఁదగిన యొక యాదర్శముగ నుండఁదగిన దనియు, ఏకాభిప్రాయులై యున్నారు. మొన్నటి యాంధ్రసభలో వీరియం దిటువంటి మార్పు కనఁబడుట నాకు సంతోషకరముగ నున్నది. ఆదర్శమని యొకసారి యంగీకరించిన తర్వాత, దానికై యాందోళన మునర్చుట నెప్పటికో నిలిపివేయుట కేవలము పొరపాటు. తాము చేయుచున్న యీ ప్రధానకార్యమును, దానివలన కలుగఁబోవు పర్యవసానములను, వివేకముతో గ్రహించునట్లు జనసామాన్యమునకు బోధించుట యీ విషయమునందు శ్రద్ధగల ప్రతివానికిని విధియై యుండుట నిజము."

ఏ. పి. పాత్రోగారి యాధిపత్యముక్రింద పరిశ్రామికసభయు, అప్పయపంతులుగారి యాధిపత్యము క్రింద సంస్కరణసభయుఁ గూడినవి. అవసరములైన తీర్మానము లత్యుత్సాహముతో నామోదితములైనవి.

ఏడవ యార్యవైశ్యమహాసభ

ఈ సభ యేలూరునందుఁ గూడినది. చల్లా గురుస్వామిశ్రేష్ఠిగా రధ్యక్షులు. మోతే గంగరాజుగారు సన్మానసంఘాధ్యక్షులు. వారి యుపన్యాసమునందు, వైశ్యుల పురోభివృద్ధికి సాధనంబులైన విద్యను వ్యాపారమును పరిశ్రమలను నభివృద్ధిచేయు సాధనంబులు చర్చింపఁబడినవి. అందలి కొన్ని వాక్యము లిచట నుదహరింపఁబడుచున్నవి.

"ఆర్యవైశ్యుల మగు మన కీ రాజధానియం దాంధ్రంబే మాతృభావగా నున్నయది. అధికసంఖ్యాకు లాంధ్రదేశంబుననే యుండుట చేతను, మన సభలుకూడ నాంధ్రదేశంబుననే జరపఁబడుటచేతను నాంధ్రప్రవర్తనము తదభివృద్ధి గ్రంథనానామార్గవిజయము మొదలగు వానింగూర్చి ప్రశంసింపక తీఱదు. అది హిందూదేశీయ మహాజనుల, భాషయందుఁ దప్ప తక్కినవానిలో, ననుసరించుచున్నది. అదియు నానాకులజాతియుతంబై యున్నయది. దానియందును వైశ్యభావము సూచింపఁబడుచున్నను, తదభివృద్ధికి నితరేతరభావగ్రాహ్యంబునకును సామాన్యభావ యావశ్యకం బనియు దానిచే పరోపకారముకొఱకు పాటుపడనగు నవియు నెంచఁబడుచున్నది. ఆంధ్రరాష్ట్రమును తృవ వార్తాపత్రికలచేతను తదితరులచేతను వివాదింపఁబడినను, నిరాక్షేపణీయంబే."

గుంటూరుమండల రాజకీయసభ

జూను నెల 4-వ తేదిని ఒంగోలునందు 23-వ గుంటూరుమండలసభ గూడినది. సన్మానసంఘాధ్యక్షులు బి. లక్ష్మీనారాయణరావుగారు. సభాధ్యక్షులు వింజమూరి భావనాచార్యులుగారు. ఉభయులును నాంధ్రరాష్ట్రాదర్శమును ప్రస్తుతించిరి.

"ఆంధ్రరాష్ట్ర నిర్మాణ మవసరమని మన గుంటూరు మండలము వారును గడచిన మండలసభయొక్క 10-వ తీర్మానమున నీ యుద్యమమును ఆమోదించియున్నారు. కమ్మ, వైశ్య మహాజనసభలీ యుద్యమమున కనుకూలములుగా నున్నవి. ఈ నడుమ మదనపల్లి డివిజనలు కాన్ఫరెన్సునందును ప్రత్యేకరాష్ట్రవిషయము నంగీకరింపక పోయినను, ఆంధ్రోద్యమము నామోదించుచుఁ దీర్మానింపఁబడెను. ఇట్టి యుద్యమము కొలఁదికాలములోనే యాంధ్రదేశ మెల్ల వ్యాపించి జనాంగీకారము పొందియున్నది."

"మన యభివృద్ధి నిమిత్తమును సౌఖ్యము నిమిత్తమును ప్రభుత్వమువారు చేయవలసిన విధు లనేకము లున్నను స్వయంకృషిచే మనము పూనవలసిన యభివృద్ధిమార్గములు కూడను సంఖ్యకు మీఱి యుండుటను మనము మఱచిపోరాదు. ప్రపంచమునం దేదేశము గాని ప్రజలయొక్క, అందును విద్యాధికులయొక్క, స్వయంకృషియు స్వార్థత్యాగమును లేకయే కేవలము ప్రభువుల యౌదార్యమువలననే యున్నతస్థితికి వచ్చియుండినట్లు కానము. ప్రజలయొక్క యభివృద్ధికిఁ దగిన మార్గములను పూనుట ప్రభుత్వమువారి పనియే యయినను, వారు చేయు పనులు విద్యాధికుల కృషియు స్వార్థరహితబుద్ధియు లేక వర్ధిల్లఁజాలవు."

సంఘసంస్కరణసభ

మఱునేడవ గుంటూరుమండల సంఘసంస్కరణసభ కూడ ఒంగోలునందు చిలకమర్తి లక్ష్మీనరసింహముగారి యధ్యక్షతక్రిందఁ గూడినది. సుప్రసిద్ధులైన లక్ష్మీనరసింహము గారి భావము లాంధ్రప్రపంచమునం దంతటను వ్యాపించియున్నను, వారి వ్యాసమునందలి కొన్ని వాక్యము లిచట పాఠకుల భావౌన్నత్యమునకై చేర్పఁబడినవి.

"జపాను అమెరికా మున్నగు దేశములలో తులదూగవలె నన్నవారితోఁ బాటు సంఘసంస్కరణము చేయుఁడు, కార్యాచరణశూరు లగుఁడు. కొంతమంది తమకు ధైర్యము లేనిచో, ముందంజ వేయువారికి సాయము సేయఁబూనకొనుఁడు. అప్పుడే సంస్కరణము జయమొందును. ఆర్యఋషిసంతతివార మని చెప్పుకొనుచు మనసంఘమును ఇంత యధోగతికి తెచ్చుట సమంజసము కాదు. మన యాంధ్రోద్యమమునొక్క పురోవృద్ధి ముఖ్యముగా సంఘసంస్కరణముపై నాధారపడియున్న దని దృఢముగా నమ్ముఁడు. కాలానుగుణముగా మన ప్రస్తుతావసరములను బట్టి సంఘము నెప్పుడు సంస్కరించుకొందుమో మన యాంధ్రోద్యమము సయితమప్పుడే యభ్యున్నతదశకు వచ్చును

దత్తమండల సాంఘికసమావేశము

ఇయ్యది జూను నెల 6,7 తేదులలో గుత్తియందుఁ గూడినది. గా. కేశవపిళ్లగారతిథులకు హృదయంగమమైన స్వాగతం బొసఁగిరి. రావుబహద్దరు సుబ్రహ్మణ్యము పంతులుగారు అగ్రాసనాధిపత్యము వహించిరి. వారి వ్యాసము సంఘాభిమానమును దేశాభిమానమును సూచించు భావములతో నిండియున్నటు లీ క్రింది వాక్యములు తెలుపుచున్నవి.

"అందఱు నిప్పు డాంధ్రోద్యమమును గూర్చి మాటలాడుచున్నారు. ఈ విషయమును నిష్పక్షపాతముగ నాలోచించుట మంచిది. ఈ జిల్లాల ముఖ్యభాష యాంధ్రము. మనకు తెలిసినంతవఱకాంధ్రరాజులచేతనే యీ దేశము పరిపాలింపఁబడుచుండెను. ఇచ్చటి కన్నడ భాగమునందలి యాచారములు తెలుఁగువారి యాచారములఁ బోలియున్నవి. ఈ జిల్లాలలో నెచ్చటను కన్నడ భాషయందు సాహిత్య గ్రంథములు వెలువడుట లేదు. కన్నడజనులందఱును సాధారణముగా వ్యవహారకార్యముల వ్రాఁతలను తెలుఁగు అక్షరములతోనే వ్రాసికొందురు. నిర్దేశింపవలసినచో నీ జిల్లాలు ఆంధ్రములే కాని యన్యములు కావు. అట్టి యీ జిల్లాలలోని మన మాంధ్రోద్యమమును గూర్చి యుపేక్ష వహింపరాదు. ఈ యుద్యమము కాదు. ప్రపంచమందే యుద్యమమందైనను మన ముత్సాహము లేనంత మాంద్యము కలవారము."

"ఆంధ్రోద్యమము మన దేశమునం దన్ని చోట్లను వ్యాపించియున్నదా యని యుపాధియే గాని వేఱు కాదు. తమ స్థితి నభివృద్ధి నొందించుకొనుటకై దేశీయులందు కల్గిన యశాంతియే యిట్లు పరిణమించినది. తమ పూర్వ చరిత్రము, సుందర సారస్వతము, ఫలవంతమగు భూమి యింక నిట్టి స్వాభావికైశ్వర్యముల యాధిక్యము నెఱింగియుండి తమ యుదారభావముల మఱచిపోని జమీందారులతో గూడియున్న యుత్తర సర్కారు నివాసులగు నాంధ్రజనులు మేల్కాంచి చూచి, తాము అన్యజాతుల కన్న జీవితయాత్రయందు వెనుకఁబడియుండుటను గమనించి నిద్రనుండి లేచినవారివలె ననేక దిశల ననేకవిధముల తొందఱగా ప్రయత్నములు సల్పుచున్నారు.

"ఈ విషయమును ఆంధ్రనాయకులు మమకార రహితులై తమ న్యాయబుద్ధి నెల్ల నుపయోగించి యీ ప్రశ్నను విమర్శించుట తగును. ఉన్న దున్నట్లు చెప్పువారిపై కొన్ని విరోధి విమర్శనలు కలుగక తప్పవు. పెద్ద సమస్యల నాలోచించి చర్చించునప్పుడు అధిక సంఖ్యాకుల యుద్దేశము నే మనము నంగీకరింపకపోయినను బాధలేదు."

కర్నూలుమండలసభ

ఆగస్టు 22-వ తేదిని కర్నూలునందు మొదటి కర్నూలుమండలసభ గూడినది. ఇంతవఱకును 24 కృష్ణామండల సభలు గూడుటయును, కర్నూలునం దిది మొదటి సమావేశ మగుటయును కర్నూలు మండల మాంధ్రదేశమునందు రాజకీయ సాంఘిక జీవనమునందు ముందంజ వేయుట లేదని సూచించుచున్నవి. గతమునకు వగచుటవలన ప్రయోజనము కలుగదు. దత్తమండల వాస్తవ్యులు మున్ముందు తమ మండలాభ్యుదయమునకై యధికతరోత్సాహముతో పాటుపడి వెనుకటి మాంద్యమునకు ప్రతీకారమును కల్పించుట శ్రేయస్కరము.

మండలసభకు ఎస్. వి. నరసింహారావు పంతులుగారు సన్మానసంఘాధ్యక్షులు, దివాన్ బహద్దరు కరుణాకర మీనన్‌గారు సభాధ్యక్షులు. సన్మానసంఘాధ్యక్షుల యుపన్యాసమునందలి కొన్ని వాక్యము లిచట చేర్పఁబడుచున్నవి. వానిని చదివినవారల కాంధ్రోద్యమ తత్త్వము బోధ్యమగును. నరసింహారావుగారు స్థానిక స్వపరిపాలనమును గుఱించి చేసిన విమర్శనము బాగుగనున్నది.

"ఆంధ్రదేశీయమైన యొక జిల్లాలో జరగు నీ (ప్రతినిధి)సభలో నాంధ్రోద్యమమును గుఱించి నేను ప్రస్తావించుట విధి. ఈ యుద్యమము పత్రికలలోను వేదికలమీఁదను భిన్నాభిప్రాయములచేఁ జర్చితమగుచున్నది. ఈ యుద్యమమును గొందఱు తిన్నగ గ్రహింపక అపార్థము చేసికొనిరి. కార్యసాఫల్యమును బొందు నాధారములయందంతగ ముండవచ్చును గాని, యీ యుద్యమ మిండియాదేశీయ మహాసభయొక్క పరమావధులను బొందఁగోరుచున్నదే గాని యందులకు తగ్గినది కాదు. ఇండియా కా గొప్ప దేశీయోద్యమమువలె, నీ యాంధ్రోద్యమము, జననమువలనఁ గాని స్థిరనివాసమువలనఁ గాని యాంధ్రదేశమును స్వదేశముగఁ గలవారి నందఱ నొక్కటిగఁ జేర్చుటకుఁ గోరుచున్నది. ఇది భావనుబట్టి యేర్పడిన యుద్యమము. మన లోకవ్యవహారములకు సంబంధించిన దేశీయమహాసభయొక్క యుద్దేశమునే యనుసరించినది. ఈ యుద్యమముయొక్క ఆసరాగొని చెప్ప

బడు నన్నింటిని గాని చేయఁబడు నన్నింటిని గాని యంగీకరించుట సాధ్యము కాకపోవచ్చును గాని, మన మాతృదేశాభివృద్ధిఁ గోరు సదాశు హృదయుఁ డెవ్వఁడు గాని యీయుద్యమోద్దేశము నాక్షేపింప నోపఁడు. ఈ యుద్యమసందర్భమున వివాదమునకుఁ జోటిచ్చు నంశముల ప్రస్తావన నటుండనిచ్చి, యింతతో సంబంధించిన విద్యావిషయిక (ఈ విషయమున మాత్ర మభిప్రాయభేద ముండఁజాల దని తలఁచెదను.) ప్రస్తావనను గుఱించి మాత్రము కొన్నిమాటల నుడువఁ బూనెదను. విద్యతోఁ జేరినంతమట్టుకు యోచించినచో, నీ యుద్యమముయొక్క యుద్దేశ మాంధ్రదేశమున నొక విశ్వవిద్యాలయ మేర్పడవలయు ననుటయే.

"సామాన్యముగ నొక్క దేశభాషకు యొక్కువ ప్రచార మెంతవఱకుఁ గలదో అంతవఱ కొక భాగముగ గ్రహించి యంత కొక విశ్వవిద్యాలయము నేర్పఱచినచో, దేశభాషలద్వారా విద్యావ్యాపనకుఁ బూనుకొనుటకుఁ గడు సులభముగ నుండును. దేశభాషల యుపయోగము విద్యార్థుల విషయగ్రహణశక్తికిని, బుద్ధివికాసమునకును, పరిశోధనాశక్తికిని జాల తోడ్పడఁగలదు. ఆంధ్ర విశ్వవిద్యాలయస్థాపన మాంధ్రజిల్లాల నివాసులయందు గొప్ప మార్పును కలిగించును. ఈ తీరున, ఇండియా దేశమునందలి పలుభాగములలో నభివృద్ధి సంఘటిల్లెనేని, దేశ మంతయు సమష్టి నభివృద్ధిఁ గాంచి ప్రపంచమందు గౌరవనీయము లగు గొప్ప దేశములలో నొక్కటి కాఁగలదు. బోధనాశాలయు, బసవసతులును గల విశ్వవిద్యాలయ మొం డాంధ్రదేశమునకుఁ ద్వరలో స్థాపింపఁబడునని నెమ్మదిని కోరుచున్నాను."

కర్నూలుమండల సంఘసంస్కరణసభకు సి. వి. కృష్ణస్వామయ్యరుగారు సన్మానసంఘాధ్యక్షులు, దివాన్ బహద్దరు వారణాసి సుబ్రహ్మణ్యముపంతులుగారు అగ్రాసనాధిపతులు.

బళ్లారిమండలసభ

మొదటి బళ్లారి మండలసభ సుప్రసిద్ధ న్యాయవాదులైన ఎస్. శ్రీనివాసయ్యంగారి యాధిపత్యము క్రింద ఆగష్టు 22-వ తేదీని బళ్లారియందుఁ గూడినది. అయ్యంగారి యుపన్యాసము విద్యావ్యాపన కనుకూలములైన విమర్శనలతో నిండియున్నది. అన్ని ప్రయత్నములకును విద్యయె మూలము గాన, దేశహితైకపరాయణులు వారి హితోపదేశములను గ్రమనింపవలసి యుందురు.

మూఁడవ కడప మండలసభ

మూఁడవ కడప మండలసభకు సన్మానసంఘాధ్యక్షులు టి. ఎమ్. నరసింహాచార్యులుగారు. ఏ. ఎస్. కృష్ణారావు పంతులుగా రధ్యక్షులు. సన్మానసంఘాధ్యక్షులు మండలస్థితి న్యాయవిచారణ అటవీ పరిపాలనము నీటి పారుదల మొదలగు విషయములను గుఱించి విపులముగ చర్చించిరి. కృష్ణారావు పంతులుగారును విద్యావ్యాపనము ఆరోగ్యము పారిశుద్ధ్యము భూమిసిస్తు మొదలగు మండలాభ్యుదయమున కవసరమైన విషయములను తమ యుపన్యాసమునందు బాగుగ చర్చించిరి.

కృష్ణామండల రాజకీయసభ

ఇరువది మూఁడవ కృష్ణామండలసభ యేలూరు నందు అక్టోబరు 24-వ తేదిని గూడినది. సన్మానసంఘాధ్యక్షులు సుప్రసిద్ధులైన మోచెర్ల రామచంద్రరావు పంతులుగారు. వారి యుపన్యాసమునందలి నౌకాసైన్యావశ్యకతను గుఱించిన వాక్యము లిచట నుదహరింపఁబడుచున్నవి.

"ఇండియా సంరక్షణకు కావలసిన నౌకాసైన్య విషయమయి ఇండియా ప్రభుత్వమువారును ప్రజలును కూడ ఆలోచింపవలసియున్నది. సదరు స్వదేశరాష్ట్రములు తమ సంరక్షణకొఱకును ఇంగ్లండుదేశ సంరక్షణకొఱకును నౌకాసైన్యాభివృద్ధికిఁగాను కట్టఁబడు నూతనయుద్ధనౌకలకు వెచ్చించు ద్రవ్యములసంగతి మీ కెఱిఁగియుండును. మన దేశమున కున్న విస్తీర్ణసముద్రతీరమును ఆలోచించి చూచినయెడల, మన దేశసంరక్షణార్థము నౌకాసైన్యస్థాపన మత్యావశ్యక మని మీకు తోఁచకపోదు. మిగిలిన కష్టము లటుండ, ఇందునుగుఱించి ద్రవ్యకష్టమే యధికముగా నున్నది. ప్రజలపై నిదివఱకున్న పన్నులను అమితముగా హెచ్చింపకుండ నీ విషయమును సాధింపఁగల మార్గము త్వరలో కనుఁగొనఁబడి ఏదో యొకరూపకముగ దేశసంరక్షణార్థము నౌకాసైన్య మేర్పఱుపఁబడు నని నా నమ్మకము. ఇండియా సంతతివారికి నౌకాసైన్య పదవులను పొందుట కవకాశ మిచ్చు నౌకాసైన్యస్థాపనవిషయమై ఇండియాదేశపు ప్రజలకు హెచ్చరిక పుట్టకమానదు."

సభాధ్యక్షులు పోలవరము జమీందారు గా. కొచ్చెర్లకోట వేంకటకృష్ణారావు పంతులుగారు. నీటితీరువ, రిమిషనులు, భూమి సిస్తు, పుఱుగు కాలువలు, సెటిల్మెంటు, గ్రామకంఠములు మొదలగు రయితుల కుపయుక్తములైన విషయములు వారి వాన్యాసమునందు విమర్శింపఁబడినవి.

కృష్ణామండల మాంధ్రోద్యమమునకు పుట్టినిల్లు. గా. పంతులుగా రిరువురును నాంధ్రులు. అట్టియుద్యమ

శుభయుసభాధ్యక్షులును నాంధ్రోద్యమమును గుఱించి తమ యుపన్యాసములందు ముచ్చటించకుండుట విచిత్రము. అయినను నాంధ్రరాష్ట్రపు తీర్మానము సభ్యులచే నంగీకృత మైనది.

సంఘసంస్కరణసభ

మండల సంఘసంస్కరణసభ పి. లక్ష్మి నరసు నాయఁడుగారి యాధిపత్యముక్రిందఁ గూడినది. లక్ష్మి నరసు నాయఁడుగారు దేశాభ్యుదయమునకు సర్వతోముఖమైన సంఘజీవనము సాధన మనియును దానిని పొందుటకై విద్యావ్యాపనమునకు మించిన సాధనాంతరము లేదనియును చెప్పియుండిరి.

నియోగిమహాజనసభ

రాజమహేంద్రపురంబు గౌతమీతీరంబున అక్టోబరు 30, 31 తేదులందును నవంబరు 1-వ తేదిని 12-వ నియోగిమహాజనసభ గూడినది. రావు బహద్దరు చిత్రపు వేంకటాచలము పంతులుగారు సన్మానసంఘాధ్యక్షులు. ద్రోణంరాజు వేంకటాచలపతి శర్మగారు సభాధ్యక్షులు. సన్మాన సంఘాధ్యక్షుని యుపన్యాసమునందలి చివర వాక్య మిచట నుదహరింపఁబడుచున్నది.

"మన మిప్పుడు అందఱకు ఐక్య మంగీకరించునట్టియు, అభిప్రాయ భేదముల కవకాశము లేనట్టియు, పురోభివృద్ధికి సాధనభూత మైనట్టియు రాజకీయ విద్యాభివృద్ధిని గుఱించియు మత విద్యాభివృద్ధిని గుఱించియు తదుపోద్బలకరములగు సాంఘిక విషయములను గుఱించియు అత్యుత్సాహపూర్వకముగ విచారించి నిర్ణయించి స్వసంఘమును సేవించెదము గాక!"

ఆంధ్రదేశ సభలు

ఏఁటేఁట నిట్టి సభ లెన్నియో తెలుఁగుమండలంబులందుఁ గూడుచున్నవి. సభలు రెండు తెఱఁగులనున్నవి—మహాజనసభలు, మహిళాసభలు. ఆంధ్రదేశమున కంతకును ఆంధ్రమహాజనసభ ఆంధ్రమహిళాసభ నిర్ణీతస్థలములందుఁ గూడుచున్నవి. మహాజనసభకంటె మహిళాసభయే పురాతనము. మహాజనమహిళాసభలందు జాతికులవివక్ష లేక దేశాభ్యుదయమును గోరువారందఱును కూడఁగలరు. మహాజనసభకును మహిళాసభకును శాఖాసభలవలె మండలసభలు గలవు. ఆంధ్రదేశమునందు దాదా పన్ని మండలంబులందును మండలసభలు గలవు. కొన్ని మండలములందు రాజకీయసభలు, సంఘసంస్కరణసభలు, పరిశ్రామిక సభలు గూడుచున్నవి. పైన వివరించిన మండలసభలు గాక ప్రత్యేకశాఖాసభలును గూడుచున్నవి. శాఖాసభల ప్రయోజన మంతశ్శాఖాభివృద్ధి. నియోగులు, శైవులు, ఆర్యవైశ్యులు, విశ్వబ్రాహ్మణులు, కమ్మవారు, వెలమవారు, ఈడిగవారు, మొదలగువా రందఱును తమ తమ శాఖల నభివృద్ధి చేయుటకై యేఁటేఁటను సభలు చేయుచు పాటుపడుచున్నారు. ఈ సభాసమావేశము లాంధ్రదేశమునందు ప్రవర్ధమానం బగుచున్న నూతనోత్సాహంబునకు ప్రబలనిదర్శనంబులు.

హిందూదేశమునందే యుత్తరభాగములందును నాంధ్రదేశమునందుఁ గూడినన్ని సభలు గూడుట లేదు. ఆంధ్రదేశమునం దుదయించిన నూతనోత్సాహము సర్వతోముఖ మైనది. స్త్రీలు పురుషులవలె సంఘాభ్యుదయమునకై పాటుపడుచున్నారు. మండలసభలు రాజకీయాందోళనమునందు మాత్రమే మునుఁగక సంఘసంస్కరణసాధనములను ద్రవ్యోపార్జనోపాయములను నన్వేషించుచున్నవి. అంతశ్శాఖలవారీ సభలతో సంతృప్తి చెందక తమ కులమువారికై శాఖాసభలను చేయుచున్నారు. ఆంధ్రదేశమునకు జాతీయ జీవనము నూతనము గాదు. కృష్ణామండలసభకు 24 ఏండ్లు నిండినవి. చెన్నరాష్ట్రీయసభకు 21 ఏండ్లు మాత్రమె గడచినవి. కృష్ణా గుంటూరు మండలసభలు చెన్నరాష్ట్రీయ సభకంటె పురాతనంబులు.

ఆంధ్రరాష్ట్రము

సమస్తసభాదర్శంబులును నాంధ్రమహాజనసభయందు కేంద్రీకృతములు. మండలసభాదర్శములు శాఖాసభాదర్శములు మహాజనసభాదర్శములం దిమిడియున్నవి. ఆర్యవైశ్య కమ్మ మహాజనసభలందును, కృష్ణా గుంటూరు విశాఖపట్టణ మండలసభలందును నాంధ్రరాష్ట్రపు తీర్మాన మంగీకృత మైనది. కొన్ని సభలం దీ విషయము సంస్తుతింపఁబడినది. ఇంకను కొందఱి కీ భావము గ్రాహ్యము గాలేదు. వారు కూడ బాగుగ యోచించినచో, ఆంధ్రరాష్ట్రాదర్శమునందలి ప్రయోజనమును గ్రహింపఁగలరు.

భావమును జాతిని బట్టి రాష్ట్రములు

సచివోత్తముఁడు ఆస్క్విత్తుగారు, యూరపుఖండమునందు శాశ్వతమైన శాంతి స్థాపిత మగుటకై,

యుద్ధము ముగిసిన పిదప భాషను జాతిని బట్టి రాజ్యముల నేర్పఱచుట సమంజస మని చెప్పిరి. ఈ నీతియె కొంతవఱకు పందొమ్మిదవ శతాబ్దమునం దవలంబింపఁబడిన విధ మీ వ్యాసమునకు మొదట తెలుపఁబడినది. చిన్న జాతుల స్వాతంత్ర్యమును సంరక్షించుటకై యుద్ధమునందు బ్రిటీషు సామ్రాజ్యము చేరిన విషయము సర్వత్ర తెలిసియున్నది. ఇరువదవ శతాబ్దమునం దవలంబింపఁబడఁదగిన రాజ్యనీతి ప్రజాసభ్యత్వ జాతీయస్వాతంత్ర్యములం దిమిడినది. ప్రజాసభ్యతకు విజ్ఞానవ్యాపనము సాధనము. విజ్ఞానవ్యాపనమునకు దేశభాషలు శరణ్యములు. జాతీయభావమును బలపఱచుటకు మాతృభూమి, మాతృభాష, సాంప్రదాయేతిహాసములు దృఢపాశములు. ఆ పాశములు రాష్ట్రాదర్శమునందు సులభములు. భాషను జాతిని బట్టి రాష్ట్రమును నిర్మించుట యనెడి ఆస్క్విత్తుగారి రాజనీతి యభివృద్ధి చెందిన రాజ్యముల కవసరమై యుండఁగా, అభివృద్ధి లేక వెనుకఁబడియున్న యాంధ్రదేశమున కవసరము గాదా?

ఆంధ్రరాష్ట్ర నిర్మాణ విషయమును గుఱించి యోచింపఁదగిన యంశములు రెండు గలవు. మొదటి సందేహము—ఆంధ్రరాష్ట్రము హైందవజాతీయత కనుకూలమా, ప్రతికూలమా యనునది. బ్రిటీషు సామ్రాజ్యమునందలి భిన్నరాజ్యములును హింధూదేశమునందలి భిన్నరాష్ట్రములును వలె నాంధ్రరాష్ట్రము కూడ హైందవజాతీయత కనుకూలపడును గాని ప్రతికూలపడదు. రెండవ సందేహము—ఆంధ్రరాష్ట్రనిర్మాణము వలన నాంధ్రదేశసామాన్యమున కుపకృతి కలుగునా, లేదా యనునది. రాష్ట్రనిర్మాణమువలన నాంధ్రభాష వికాసము నొందును; ఆంధ్రు లభివృద్ధిని చెందుదురు; ఆంధ్రదేశము బాగుపడును. హిందూదేశమునందు రాష్ట్రీయ స్వపరిపాలనా పద్ధతి సాధ్య మగుటకును యూరపునందు జాతీయ స్వాతంత్ర్య సంరక్షణము సురుచిరముగ స్థాపిత మగుటకును భాషను జాతిని బట్టి యేర్పడెడి రాజ్యములే శరణ్యములు. అందుకు భిన్నములైన రాజ్యములు ప్రజావబోధమున కననుకూలములు.

ఆంధ్రరాష్ట్రము ప్రత్యేక ప్రాంతమునకుఁ గాని మండలమునకుఁగాని శాఖకుఁగాని లాభదాయకము గా వచ్చును గాని నష్టదాయకము కాఁజాలదు. దేశసామాన్య ప్రయోజనము నిర్ణయింపఁబడునపుడు ప్రత్యేక వ్యక్తులయొక్కయు ప్రదేశములయొక్కయు లాభనష్టములు పాటింపఁదగినవి గావు. విపరీతాభిప్రాయములు గల దేశసోదరు లీ యాదర్శసారమును గ్రహించెదరుగాత!

ఆంధ్రులును నాంధ్రేతరులును స్వలాభ దురభిమానములను మఱచి పవిత్రంబును సుఖావహంబును కామ్యార్థప్రదంబును నైన మాతృపూజయెడ తత్పరులై ఆంధ్రలోకాభ్యుదయమునకును భారతజాతీయ నిర్మాణమునకును బ్రిటీషుసామ్రాజ్య సంరక్షణమునకును లోక కల్యాణమునకును తమ జీవితంబులను వినియోగించి గమ్యస్థానమును చేరునట్లు భగవంతుఁ డనుగ్రహించుఁగాత!

మ. ధరలోఁ జార్జినృపాలశేఖరసముద్ధాటీజవాతంబుచే
నరిసేనల్ కడు దూది పింజలుగ దవ్వై రవ్వరవ్వంత లై
సురమార్గంబున కేగుఁగాత తిరుగన్ జూడంగ రాకుండఁగన్
వర కోడూరు జనార్దనేశు కరుణాపాంగప్రభాదృష్టిచేన్.

బ్రిటిష సామ్రాజ్య విజయస్తోత్రః.

ఒంగోలు వేంకటరంగసోమయాజినా విరచితం.

శ్లో. శ్రీలసద్వేణుగోపాల జయం దేహి మమ ప్రభో:
యుధ్యతే యత్ర యత్రాస్తే కింగ్జార్జి చక్రవర్తినే. ౧

అన్యాయతస్తు బెల్జియన్యాం యే ప్రవిశ్యాదహాన్ స్థలాన్.
వేణుగోపాల తాన్ జేతుం విక్రమం దేహి మత్ప్రభో:. ౨

ఫ్రాన్సుదేశే జర్మనీభి రభియుధ్యంతి మామకాః
ఆంగ్లేయసైనికై ర్యుక్తాః గోపాలవిజయం దిశ. ౩

ఐరోపాయుద్ధరంగేషు యుధ్యంతే యేస్వసైనికాః
తేషాంతు వేణుగోపాల విజయం దేహి సత్వరం. ౪

యమ్డన్ క్రూజరుతో స్మాకం అభయం యోహి దత్తవాన్
వేణుగోపాల విజయం దేహ్యస్మచ్చక్రవర్తినః. ౫

కింగ్జార్జి చక్రవర్తీ యో భారతంచాభిరక్షతి
అనిశం తస్యవిజయం దేహి గోపాల ధీమతేః. ౬

గజేంద్రరక్షణం యేన కృతం పూర్వయుగే తదా
భోస్వామిన్ వేణుగోపాల త్వామైవాభయ మస్తునః. ౭

జయతుజయతుజార్జీ శ్రీబ్రిటిష్ చక్రవర్తీ
భరతధరణిభాగ్యం చాస్తుతస్యైవ నూనం
బ్రిటిషు రష్యయ ఫ్రెంచీ మండలే మైత్రి శోభా
దిశిజ విజయభాగ్యం శీఘ్రమేవా తనోతు. ౮

ఆంగ్లేయదేశ జనపోషక పారిజాతం
ఆస్ట్రేలియాభరత ఖండమఖండరాజ్యం
స్త్రీరత్నలోకజన సాదరభావరూపం
గోపాలదేవ జయినం కురు చక్రవర్తిం ౯



బ్రిటీషు సామ్రాజ్యాధీశులకు భారతమాతృ విజయసమర్పణము



యూరపుఖండఘోరఖండనభాస్వద్రత్నావళము

మహామహోపాధ్యాయ కొక్కొండ వేంకటరత్న శర్మగారు

మానవు లందఱు మహించరు లగుటన్ - మహినే యుద్ధ మొనర్తురుగా!
యీ నవాహవంబున నస జలచరు - లింక వియచ్చరు లై రహహా!
పూనికి నందందే పోరుం బోరిఁ - బొనరింతురు వేఁగులు, తీఁగెల్
గానఁబడమి నవి వేఁ గాకస మిటఁ - గాంచ మహాయుద్ధ మిదె కదా! 1

జయాపజయములు దైవికములె యై - సమకొనుఁ దాద, నిప్పటియూహల్
ప్రయోజనము లేనివి యనుచుం జె - ప్పనెం; నైన, నే నుడివెద సం
దియ మేటికిఁ? గైజరున కందఱుం - దెలియఁగ శత్రులు, మిత్రులుగా
నయమున న్జార్జిచక్రవర్తికి - జ్జయము సిద్ధ మని యననగుఁ గా! 2

సాయపడిరి యాస్ట్రియావారి కని - జర్మను; లింగ్లిషువా రన్నన్
దోయమువా రగు ఫ్రాన్సువారికిని - దుర్బలు లగు బెల్జియనులకున్;
న్యాయం బీయది యగుట నందఱు స - హాయు లైరి యీ పక్షమునన్;
శ్రేయం బిదె కద నైనము దోఁడగు - సిద్ధము జయ మాంగ్లేయుల కౌ. 3

హైందవు లాంగ్లేయులతోఁ గూడి మ - హాహవముం జేయుటఁ జూడన్,
బొందగుఁ గృష్ణార్జునులు గూడుకొని - పోరికిఁ దొడఁగినయ ట్లహహా!
సందేహంబుం గలదే జయ మిట - సమకొనుటకు, ధర్మం బెందుం
బొందుపడునో యందే మేల్గెలు పగుఁ; - బోలుంగద శాంతియె మేలై. 4

అప్రార్థితు లయ్యును సమయజ్ఞత - నాంగిలేయులకు సహాయులునై
దీప్రప్రవిదారణముఁ జలుపుటం - దెలిసి వారలు కృతజ్ఞతతో
క్షిప్రముగనె తమతో సమానులుగఁ - జంతించి సమస్వాతంత్ర్యం
బే ప్రసిద్ధముగ నొసఁగనలయుటన్ - హిత మిది హైందవులకు నెంచన్. 5

తన దొరునిది బలతారతమ్యమును - దలఁపక, వృషభము వ్యాఘ్రముతో
నని సేసి వినాశముఁ గాంచె; నటులె - యక్కటా! యేనుఁ గహా!
ఘన మగు భల్లూకంబు న్మార్కొనె, - కనునె గెలుపు? గడు గాసిపడున్;
గనుఁగొన నఖలమృగంబుల సింహము - ఖ్యాతిగ గెల్చి జయముఁ గాంచున్. 6

ఫ్రెంచివార లింగ్లీషువారలును - ప్రేముడిఁ గూడుటఁ జూడఁగ స
త్ర్యాంచితచందనకర్పూరంబులు - వలనొప్పఁగఁ బొందినయట్లౌ;
గాంచన్ జర్మను లాస్ట్రియనులు వే - డ్కం గూడుట రసమును బులుసున్
మించి కలసిన ట్లగపడు నెవరికి; - మేలగు రుష్యావారి ధ్రుమ్నల్. 7

సర్వవిధంబుల స్వతంత్రశక్తిని - జనుట బ్రిటిషుప్రభుతయె సూర్యా;
పూర్వోక్త ప్రజాప్రభుతచేతఁ జాత్రుని - యోజం దోఁచును ఫ్రాన్సు; మహా
గర్వాంబుధిఁ గ్రౌర్యంబున జర్మను - ఖ్యాతిగ సంగారకుఁ డనినౌ;
గుర్వర్థము రష్యాసామ్రాజ్యము; - గొలుసులు సర్వయాబుధుభంగిన్. 8

ఆలమునకు మూలం బగు నాస్ట్రియ - యా శని; జర్మనుపతిమునం
దాలోచి పని చేరెఁ గాక సు - న్రాచామ్యం బగుఁ దుర్కీ; వే
ఱేమిలా? యాంగ్లేయప్రభుత్వ మును - సిద్ధబలుంచు జనార్దనుఁడే
కేల వచ్చు గాక; జపాను భూపాలుఁడు; - కేతువు బల్గేరియ మసలెఁ జనున్. 9

నెపోలియనునవలెఁ బ్రపంచజయముకు - నెగడెగడెగ నఁ క్లిగ్గ యగున్;
విపులబలము లబ్బిన యాంగ్లేయులు - ఫ్రెంచివారితోఁ గలసిరి స
ర్వప్రపంచ తురంగులు గాన్పుర, వారలు - సేరకె చేరిరి గిరి లగ్గ;
నిపుణ ప్రపులకున్ హింత మిది; కైజర - యోచనలెసఁగఁగోరుని కాంతిన్. 10

భూమిఁ గొనుటకు గెలువఁ బిబ్బనె శ్రీ - పుత్రమిత్రులు కర్ణాదులన్;
భీమశక్తి శల్యాసకృన్ జయము నొయ్యనె - భీమాగ్రజుఁడు యుధిష్ఠిరుఁడే
శ్రీమంతుఁడు విజయము హరికృపఁ గనెఁ; - జోదు నె కైజరు గర్వితుఁ డౌ
స్వామి హరికృపన్? ధర్మిష్ఠుండగు - జార్జిచక్రవర్తి విజయుఁ డౌ. 11

ఆయనయసంపన్నుండు స్మృతి - న్యాయధర్మపరిపాలకుఁడున్
దయాంబుధిఁ డాయోధనపరుఁడు - తంత్రావాహవిశారదుఁడున్
క్రియాప్రధానుఁడు కైజరు లోఁగొని - కీర్తనీయశాంతిం జేకొన్
జయాంకితుం డట జయము ప్రాంతియె - జార్జిచక్రవర్తి విజయుఁ డౌ. 12

తేటగీతి

శ్రీ మహామహోపాధ్యాయనామవినుత - రత్నకోకొండ వేంకటరత్నశర్మ
సముదితం బిసరత్నావళి యిది శ్రీమ - ఖండననివారకము శాంతిభద్రదంబు. 13

సమరశాంతి రస్తు సర్వేజనా స్సుఖినో భవంతు.

ప్రాచి, ప్రతీచి

కవికొండల సాంబశివరావు గారు

పూర్వము కూడ పూర్వఖండవాసులకును పశ్చిమ ఖండవాసులకును విశేషసంబంధ ముండెడిది. క్రీస్తు జన్మింపకపూర్వమే భారతవర్షమునకును ఇటాలియాదేశమునకును వాణిజ్యము జరగుచుండె నని మన కిప్పుడు తెలియవచ్చుచున్నది. ఇటీవల కూడ చీనా దేశపు వస్తువులు పశ్చిమప్రాంతములకు పోవుటయు, ఐరోపాఖండవాసులు భారతవర్షపు శాలువులను పట్టువస్త్రవిశేషములను గొనుటయు క్రీ.శ. పదునైదు పదునారవ శతాబ్దంబులలోఁ గూడ మామూలై యుండెడిది. గ్రీసుదేశస్థులు రెండువేలసంవత్సరములకు పూర్వమే మనదేశము వచ్చి చూచి వెళ్లిరి. క్రీ.శ. రెండవశతాబ్దమందు శిష్టులగు బ్రాహ్మణులు ఈజిప్టుదేశమునందలి అలెగ్జాండ్రియాపట్టణమున బ్రహ్మతత్త్వమునుగూర్చి బోధించుచుండిరి. ఆసియాఖండవాసు లగు బాక్త్రియనులు ఐరోపాఖండమందలి ఆస్ట్రియాప్రాంతములు సంచరించుచుండిరి. క్రీ.శ. ఆఱవశతాబ్దమునందు నెస్టోరియను క్రైస్తవమిషనరీలు మన యాసియాఖండమం దంతటను వ్యాపించియుండిరి. ఇవ్విధముగ ననేకశతాబ్దములనుండి పూర్వపశ్చిమఖండవాసులకు అన్యోన్యసంబంధబాంధవ్యము లుండెడివి. కాని యిట్టివి యత్యల్పముగ నుండుట చేతను, పూర్వపశ్చిమప్రాంతములందుఁ దిరుగు బాటసారులసంఖ్య స్వల్పమగుటచేతను, వర్తకవ్యాపారములును మతబోధకైన యత్నములును విరివిగ నుండకుండుటచేతను, ఈ సంబంధబాంధవ్యములు విశేషము స్థిమితము గాక, బాగుగ నాటుకొని ప్రకాశింపలేక, పైపైకి మాత్రము తళతళలాడుచు, పూర్వపశ్చిమ వృత్తాంతములు ఏయిద్దఱుముగ్గురకో తెలిసినవై యుండెను.

కాని కాలక్రమమున పూర్వఖండవాసులు బలహీనులై యుక్తాయుక్తవివేకశూన్యు లగుటచే, పశ్చిమదేశస్థులు ఆసియాకై దండువెడలి చాల దేశముల నాక్రమించుకొనిరి. ఇండియా బర్మా దేశములు ఇంగ్లాండు అధికారమునకు లోఁబడియున్నవి; సైబీరియా రష్యాకు లోనైనది. చీనా నామమాత్రము స్వాతంత్ర్యము గల్గి యున్నను, నిజమునకు ఐరోపాఖండమునకును జపానునకును లోఁబడినదిగా నున్నది. ఆస్ట్రేలియాయుం గూడ తెల్లవారలదే. పశ్చిమవాసులు వేలకొలఁది ఆసియాకు వచ్చి వర్తకము చేసికొనుచున్నారు; మతబోధ చేయుచున్నారు; ఉపాధ్యాయులుగ నున్నారు; రాజ్యాంగవ్యవహారములందు ఉన్నతపీఠముల నాక్రమించుకొని యున్నారు. పూర్వఖండవాసులును పశ్చిమప్రాంతములకు పోవుచున్నారు; అచట విద్య గఱచుచున్నారు; వారి సాంఘికాచారములు కొన్ని నేర్చుకొని వచ్చుచున్నారు; ఆధునికవాణిజ్యపద్ధతుల నేర్చుచున్నారు. ఈప్రకారముగా నేఁడు పూర్వపశ్చిమఖండవాసులు అన్యోన్యవిజ్ఞానమును గ్రహించుచున్నారు. వివిధ మాచారవ్యవహారములలో కొన్నికొన్ని యక్కడి నిక్కడికిని, ఇక్కడి నక్కడికిని మారుచున్నవి. పశ్చిమదేశస్థుల యాధునిక వైజ్ఞానిక శాస్త్రములు మన దేశములలో వ్యాపించుచున్నవి; మనదేశపుఁ బురాతనతత్త్వశాస్త్రాదులు పశ్చిమమున పండితుల హృదయపీఠముల నధిష్ఠించుచున్నవి. కావున తెలిసియో తెలియకయో మానవు లెల్లరకు తమతమ తత్త్వములు మారిపోవుచున్నవి. ఆధునిక ధూమశకటాది శీఘ్రవాహకములును తంత్రీవార్తలును తంత్రీశూన్యవార్తలును ఈ పూర్వపశ్చిమ సంబంధమును మఱింత బలపఱచుచున్నవి.

ఇక్కారణములచేతనే యీసంబంధము ముందుముందు మఱింత దృఢమగును. కాని యిది సుఖకారణము గాక దుఃఖదాయకమైన శోచనీయము గదా!

ఇది విశేషముగ మొదట రోగికి చికిత్సవలెను బాలకునకు శిక్షణవలెను సుఖదాయకము గాకుండును. ఆంగ్లేయులు విశేషముగ వర్తకలాభమునకై మనదేశమున నివసించియున్నారు గాని వారికిని మనకును నింకను సంపూర్ణముగ సోదరభావ మేర్పడలేదు. పాశ్చాత్యులు భారతీయుల నప్పుడప్పు డక్కడక్కడ సోదర సమాన ప్రతిపత్తితోఁ జూడకుండుట తటస్థించుచున్నది. చీనాలో ఐరోపాఖండ వాసులు కొందఱు శక్తికొలఁది స్వలాభప్రాప్తికై పాటుపడుచున్నారు. కావున ఈ పూర్వపశ్చిమ సంబంధము మొదట కష్టదాయకి మనుమాట నిక్కము. అట్లని యీసంబంధమును వదలఁగొట్టఁ గోరఁజూచిన నది యసాధ్యము. అది గాక అట్లు చేయుట మానవజాతికి శ్రేయోదాయకము గాదు. గృహకల్లోలము లుండిన నట్టివానిని తొలఁగింపవలయునే గాని కుటుంబనాశనమును చేసికొనఁగూడదుకదా! అట్లే మనకును పాశ్చాత్యులకును అన్యోన్యానురాగము లేకుండిన దానిని కలిగించుకొనవలయునే గాని, రెండుమూడువేల సంవత్సరములక్రింద "ఎవరికి వారే యమునాతీరే" యని యుండిన ట్లుండుటకు యత్నించుట మూఢత్వము. ఎప్పటికైనను మానవజాతి యొక్కటి కావలయును. అంతఃకలహములు నశింపవలయును. జాతిస్పర్థలు చావవలయును. ప్రేమయే ప్రధానము కావలయును. పృథ్వి మీఁది కీస్థితిని తెచ్చుటకు మనము పూర్వపాశ్చాత్య ఖండవాసుల ఆచారవ్యవహారములను పరిశీలింపవలయును; కాని యిప్పుడు ఉభయుల కున్న భేదములను కప్పి మాసిపుచ్చుట శ్రేయస్కరము గాదు. ఎవరు పూర్వపశ్చిమఖండవాసులకు స్నేహము కల్గింపఁజూతురో వారీరెండుఖండముల నాగరకమును బాగుగ పరిశీలించి, రెంటియందును నుండు మంచిచెడుగులను చూపి, ఉభయవిధనాగరకతలను సమన్వయించి సమ్మేళనము చేయవలయును.

పాశ్చాత్యుల మత సిద్ధాంత ప్రకారము పరమేశ్వరుఁడు సృష్టిస్థితిలయ కారణుఁడు. సకలము నాయన పాలించుచుండును. ఆయన సర్వమయుఁడు గాని, సర్వవ్యాపకుఁడు గాని, సర్వాధారుఁడు గాని కాఁడు; కేవలము ప్రభువు. ఆయనకొక స్వర్గలోకము కలదు. అం దాయన యొక యుచితాసనముపై కూర్చుండి ప్రపంచమును తన యిచ్ఛానుసారముగ నేలుచుండును. ఇది తప్ప మానవులకును ఆయనకును వేఱు సంబంధము లేదు. అందుచే తన్మతావలంబకులు అట్టి సిద్ధాంతమును విశ్వసించి, కార్యములోనికి దిగినప్పుడు మాత్రము అతీంద్రియుఁడగునట్టి భగవంతునితో సంబంధము నుంచుకొనఁజాలక తమ కనుకూలముగ తమకార్యములను చక్కఁబెట్టికొనిరి. నిజమునకు అట్టి భగవంతునకును తదనుచరులకును ఎట్టి సంబంధము నుండుటకు వీలులేదు. మతసిద్ధాంతములు వేఱును రాజ్యాంగపద్ధతులు వేఱును నయ్యెను. పరమేశ్వరుఁడు నిరంకుశస్వామి యైనను, వారలకది యంటక వారు సంఘమును సర్వజనసమ్మత పద్ధతుల ప్రకారము దిద్దుకొనిరి. పునర్జన్మ విషయమై గాని, మానవజన్మ పరమావధిని గూర్చి గాని విశేషముగ తర్కములోనికి దిగక, నా గైహిక జీవనమునే స్వర్గీయముగ మార్చుటకు యత్నించుచుండిరి; సంఘజీవనమును ఎల్లరికు సుఖకరముగ బాగుచేసిరి. గ్రుడ్డికుంటి మొదలగు వికలాంగులకు జీవనాధారము నేర్పఱచిరి. మతాచార్యుల యమిత ప్రవర్తన నాఁపిరి. రాజ్యాంగమందు నిరంకుశత్వమును దీసివేసిరి. స్త్రీలకు పురుషులతోడి సమానాధికారమును విద్యను నిచ్చిరి. స్త్రీ పురుషులు గలసి మెలసి యానందింపఁగల యామోదముల ననేకము నేర్పాటుచేసిరి. బాలికాబాలకులను చక్కఁగ పెంచి వారియందు నిహితమైయుండు గుణములను వృద్ధిపొందింపఁగల్గిరి. వారలకు స్వేచ్ఛ నెక్కువ కలిగించి చుఱుకుఁదనమును పుట్టించిరి. యువజనులకు తగురీతిని వివిధములగు పరిశ్రామిక కళాశాలలను స్థాపించిరి. బాలురను చిన్నతనమునందే కర్మయోగమున ప్రవేశపెట్టి నానాయంత్రములను త్రిప్పను నడుపను వారలకు తగు సామర్థ్యము కలిగించిరి. యువజనుల మేధాశక్తియు బాహాబలమును తీక్ష్ణత చెందునట్లు పలు తెఱంగులగు నాటపాటలను సృష్టించిరి. గ్రుడ్డితనము

చెవుడు మూగతనము మొదలగు వైకల్యములు గల విద్యార్థులకు ఆయాయవస్థలందే నిపుణముగ విద్యను నేర్పిరి. సంఘజీవనమునందు ఐకమత్యాది గుణములు పెంపొందునట్లు చేసిరి. తమతమ దేశములలో నుండు వివిధజాతులవారికి పరస్పరప్రేమను పురికొల్పిరి. కూలి నాలిచేసికొని జీవించువారి వినోదార్థము అనేక సదుపాయములను చేయుచున్నారు. వారిని బాధించు యజమానులను తిరస్కరించి, యాబాధలను తగ్గించి, కూలి నెక్కువ చేయించుచున్నారు. రోజునకు కూలివాండ్రు తొమ్మిది పది ఘంటలకంటె నెక్కువ పరిశ్రమచేయు నవసరము లేనట్లు అధికారులతో చెప్పి చట్టముల నేర్పరచుచున్నారు. బీదకుటుంబములలోని బాలురు చదువు కొరకు విద్యాలయమునకు పోయినపుడు, వారి యార్జన లోపముచే కుటుంబములకు ఇబ్బంది లేకుండునట్లు కొలదిధనము నాయాగృహస్థులకు ముట్టునట్లు యత్నించుచున్నారు. కూలివాండ్రు పెద్దపెద్ద కర్మాగారములలో పనిచేయుచు వికలాంగు లయినపుడు, వారికి జీవనసదుపాయములను ఆయా కర్మాగారముల యజమానుల చేతనే చేయించుచున్నారు. చిన్నతనమునందు చదువుకొనకుండుటచే పెద్దతనమునందు అజ్ఞానావస్థలో నున్న వారికి ప్రత్యేకముగ పాఠశాలలను పెట్టి ఆ వయస్సున కవసరమగు విద్యను గఱపుచున్నారు. భాగ్యవంతులతో బీదలకు కూడ రాజ్యపరిపాలకులను, మంత్రులను, గవర్నరులను నెన్నికొను నధికారము నిచ్చుచున్నారు. సంఘమందు కొందఱు నిఱుపేదలును కొంద అమిత భాగ్యవంతులు నుండిన హాని వాటిల్లు నని ధనమును భూమిని అందఱకు సమానముగ పంచఁజూచుచున్నారు. ఇంకను వర్ణింపరానట్టియు, వర్ణింపసాహసించినను తెగనట్టియు అనేకానుకూల్యములను పాశ్చాత్యదేశములలో చేయుచున్నారు. ఇవి చాలనిచో, భూమిని స్వర్గముగ మార్ప నింకేమి కావలయును? ఇదంతయు పశ్చిమప్రాంతముల జరుగుచున్నందుకు అమెరికా సంయుక్తరాష్ట్రములే నిదర్శనము. అచ్చట జరగని మార్పెద్ది? అచ్చట మానవుల సౌఖ్యముకొఱకై తలపెట్టని కార్యమెద్ది? ఓహో! అచ్చోట మానవసంఘ పరిణామమునకై చింతింపని చింత యెద్ది?

కాని యీ సాహసకృత్యము లన్నియు ఈశ్వర సహవాసబలముచేఁ గాక, తత్సహవాస మెడమై తమకుఁ దాము తలపోయుటవలనఁ గలిగినవి యని పైని సూచించియుంటిని. పాశ్చాత్యు లిట్టి యౌన్నత్యమును వారి కుశాగ్రబుద్ధికంటె, వారి యుదార హృదయముకంటె, వారి తీక్ష్ణమైన యిచ్ఛాశక్తిచేతనే పొందుచున్నారు. వారలు బహుకాలము జీవించి హాయి ననుభవింప మిగుల కోరిక గలరు. వారికి అమితమైన సాహసము గలదు. వారు కర్మయోగులు. వారి కుండు ఇచ్ఛాశక్తి ఆయుష్కాలమును వృద్ధిచేసి ఇహసౌఖ్యముల నెక్కువచేయుచున్నది. కాని ఏయిచ్ఛాయోగము సాంఘికసౌఖ్యములకు తోడ్పడినదో అదియే పాశ్చాత్యుల సంఘమునకును మన దేశమునకును ఆపదలను గూర్చుచున్నది.

పాశ్చాత్యులు కర్మయోగు లని చెప్పితిని. ఈ కర్మయోగమునకు కారణము కొంతవఱకు ఆదేశపు శీతోష్ణస్థితి. ఇంక కొంత అక్కడి పలుయుగములందలి స్థితిగతులు. మూడవకారణము ఆదేశములు సముద్రపు టొడ్డు వర్తకవ్యాపారమునకు అనుకూలముగ నుండుట. ఇవన్నియు చేరి పాశ్చాత్యదేశస్థులను కర్మవీరులను చేసినవి. ఈ కర్మకుశలత వారి యిచ్ఛాశక్తికి పదునుపెట్టినది. ఈ యిచ్ఛాశక్తిచే వారు తిరిగి మరింత కర్మవీరులైరి. వీరి కుండు సకల సుగుణసంగ్రహములును ఈ యిచ్ఛాశక్తి కధీనములు; దీనివలననే మొలకలెత్తినవి; దాని నతిక్రమింపవు. వీరలకు మేధాశక్తి యున్నది. కాని యది యీ యిచ్ఛాశక్తి కధీనము; ఈ శక్తిచేతనే జననమందినది, కాన దానియానకు దాటి నడువదు. వీరికి దయాదిగుణము లున్నవి. కాని యవి కూడ ఈ యిచ్ఛాశక్తివలననే ప్రభూతములు; దాని కధీనమై యున్నవి గాని, అవ్వాని కధీనమై యిచ్ఛాశక్తి లేదు. ఈ రెండుకారణములచే వీరి దూరదృష్టి మిక్కిలి మందమైనది. పరమావధివిషయమై వీరు బాగుగ నాలోచిం

వుడు. అందుచే వీరి రాజ్యాంగపద్ధతులు స్వార్థపర మైన స్వత్వస్థాపనమున కనుకూలములు. వీరికి ప్రమత్త తక్కువ; విధేయతయు తక్కువ. వీరయుద్ధము స్వప్రయోజనార్థము; అహంకార మధికము. కావున వీరి సంఘము మన సంఘమునకు లేని యనేక లోపములను గలిగియున్నది. వీరి కున్న ధీరత్వమునకు తగినట్లు స్వాతంత్ర్యమీద ప్రేమయు నైకమత్యము నుండదగియును. వ్యాపారలాభము రాజ్యవ్యాపనము సుఖసాధనము పాశ్చాత్యరాజ్యముల పరమాదర్శములు. ఆ యాదర్శప్రాప్తికే నేటి మహా సంగ్రామము జరుగుట లోకవిదితము.

ఇక ప్రాచ్యఖండము లెన్ననో మనకి స్మృతి రక్షణము. వీరి యిచ్ఛాశక్తి కంటె నెక్కువ మేధాశక్తికిని ఇంగితజ్ఞానము దయార్ద్రహృదయమునకును అధికము. దానికి స్వాధీనత లేదు. మనలో ప్రజ్ఞాగుణము విచిత్రముగ పెంపొందినది. ఏయుత్ప్రయోగమునైనను ముక్కలు ముక్కలుగ విడదీసి భారతీయుడు పలువిధములుగ న్యాయము చెప్పగలడు. వీని మేధాశక్తి యత్యద్భుతము. వీడు త్రిలోకములలోని సూక్ష్మ భావముల నన్నిటి నెఱుంగును. వీని కందని యంత్ర తత్త్వము లేదు. వీడు గాంచి చూడని ధ్యానమార్గము లేదు. వీడు పరిశోధించని పరమావధివిషయము లేదు. వీడు బోధించని ధర్మము లేదు. తర్కము, తత్త్వము, అధ్యయనము వీనికి జన్మముతో పుట్టినవి. ఇందు వీడు అనన్యసదృశుడు. ఆహా! భారతీయునకు తెలియని జ్ఞానమార్గము గలదే!! వీని మేధాశక్తి నెవ్వడు మించగలడు!!!

భారతీయుని హృదయము మెత్తన. వీడు "పెద్దల బొడగన్న భృత్యుని చందమున" నడచువాడు; "తన కన్నుల కన్యకాంత లక్ష్మి యైన మాతృభావముచేత మసలు వాడు". వీనికి పశ్వాదులమీద కూడ నమితదయ. వీని హృదయము మెప్పుడును దయారసముచే పొంగుచుండును. ఒక్క కఠినోక్తి వీనికి ములుకువలె గ్రుచ్చుకొనును. వీడు కోపమును భయంకరముగ చూచును; నమ్రభావము లేమిని రాక్షసత్వముతో సమానముగ నెంచును. జీవహింస కిచ్చగింపడు; తన ప్రాణము నైనను కోల్పోవును గాని మరియొకని చంపుట కొప్పుకొనడు. ఇతనికి బంగారము మట్టితో సమానము. వీడు పొరుగువానిని కాపాడుటకు ఆత్మహత్యకైన నొప్పుకొనును. వీనికి తల్లిదండ్రులు గురువులు, దైవ సమానులు. అన్నార్తుడని దూడను వెదకుకొనుచు తిరుగుచున్న పశువును చూచిన, వీని గుండె ఝల్లుమనును. ఇతరుల బాధను చూడజాలడు. వీని దయారస మిట్టిది.

కాని యీశక్తులు ప్రాచ్యదేశములలో ప్రధానమై సంఘమునకు శిరోభూషణములై మెఱయుచు, సంఘమునకు శాశ్వత స్థితికి తోడ్పడుచున్నవు, అవియే వాని దౌర్బల్యమునకు కారణము లగుచున్నవి. ఈ ప్రాగ్దేశము లందు ఇచ్ఛాశక్తికి స్వాధీనత లేదని నుడివితిని. అదొక విధమున కుశాగ్రబుద్ధికిని, ఇంకొకవిధమున దయార్ద్రహృదయమునకును అధీనమైయుండు నని కూడ సూచించితిని. ఏ కార్యమును గాని మనము ఇచ్ఛాశక్తి ప్రేరేపణమువలన చేయము. మన కుశాగ్రబుద్ధి ముందు వెనుక లాలోచన చేసి యెవ్విధముగ దారిఁదియునో మన యిచ్ఛాశక్తి యాదారి త్రొక్కును; లేదా మన దయార్ద్రహృదయము విషయమును చూచి అందు స్థగితమగునో మన శక్తియు కూడ నచటనే యుండును. మన మేకార్యమును గాని సాహసించి చేయము. మన కాలోచన లెక్కువ. ఒక కార్యము కర్తవ్యాభావముచే చెడిపోవుచున్నను, దానిని మనము సకాలమందు చేయుటకు అనవసరముగ నాలోచించి లేనిపోని కష్టములను కల్పించుకొందుము; లేదేని దాని కర్తవ్యాభావమునకు తలపోయుచు మితి మీఱిన దుఃఖములో మునుగుదుము. మన యిచ్ఛాశక్తికి బలము లేదు. దానికి ధారణ లేదు. ఇందుచేతనే మనము జ్ఞానయోగుల మైతిమి. మనకు జంకు హెచ్చు. కష్టసమయములో కాలూని నిల్చుండలేము. మన వినయము కూడ హద్దుదాటినది. దాని నపాత్రులయెడ చూపిన మనకే హాని వాటిల్లును. మూర్ఖునకు బుద్ధు లెందుకు? అంధునకు సౌందర్య మేల? బధిరునకు సంగీత మేమి? కొందఱకు వినయమునకును పిఱికితనమునకును ప్రభే

దము తెలియదు. అది గాక, మన మెల్లపు జతివినయమునే చూపుచుండిన మన స్వభావమున కదియే యలవడును గాని, ఇక శౌర్యమును సాహసమును మనలక్షణములలో నుండవు. మనదేశపు ప్రస్తుతస్థితియే దీని కుదాహరణము. మనసంఘమం దున్న అతిబాల్యవివాహములు, వివిధములగు సంఘజీవనశోషణము లగు నాచారములు, బాలవితంతువులు, జన సామాన్యము యొక్క యజ్ఞానస్థితి మొదలైనవి దీననే పోషించుచున్నవి. మనసంఘబలము నానాటికి క్షీణించుచున్నది. దేశమందు ధనము లేదు; శరీరబలము తక్కువ; బుద్ధిపటుత్వము హీనము. ఇట్లింకొక కొలంది శతాబ్దములు నడచిన, ప్రాచ్యదేశములలోని యనేకజాతులు నశించును; భారతవర్షము నశించును.

మన మిప్పుడు ప్రాచ్య పాశ్చాత్య దేశములలో నుండు లోపాలోపములను స్పష్టముగా చూచితిమి. వీరి కున్న లోపములు వారికి లేవు. వారి కున్న మెఱుగులు వీరికి లేవు. ప్రాచ్య పాశ్చాత్య దేశీయు లొక్కచోట కలసికొనినపుడు, ఇరువురు సంఘర్షణరూపమున భావప్రదేశములందును కారణమగుచున్నది. పాశ్చాత్యులయందు మనోబలమును, యోగపటుత్వమును వర్ధిల్లినవి. ప్రాచ్యులందు అవి అడుగంటినవి. పాశ్చాత్యులందు దయార్ద్రహృదయము బలవత్తరము గాలేదు. ప్రాచ్యులందు అది హద్దు దాటినది. ప్రాచ్య పాశ్చాత్య ఖండములకు చెలిమి పొసంగవలెనన్న, ఈ సంఘర్షణ మంతరింపవలెను. ఇది యున్నంతవఱకు ఒకరొకరిని సన్మానింపరు, విశ్వసింపరు, ప్రేమింపరు; వారివారి జ్ఞానవిజ్ఞాన శాస్త్రములు ఒండొరుల కర్థము గావు; అన్యోన్య ప్రేమా గౌరవము లుండవు. ఎవ్వాని కైన ఈ యొండొరులకు సమభావము, సహనభావము కుదుర్పఁదలఁచినచో, ఈభేదమును తొలఁగింపవలయు. వారిలో సుకోమలభావములను వీరిలో కర్మయోగ వాంఛను ఎక్కువ చేయవలయును. "ఏవం త్వయి నాన్యథే తోఽస్తి." ఇది గాక, మఱియొక మార్గము లేదు.


అయిన, దీని నొనఁగూర్చు టెట్లు? దీనికి సదుపాయము లెవ్వి? ఇందులకు సాధన మేమి? ఇరుతెఱంగులగు జాతీయాదర్శములందును ఇట్టి సంపూర్ణమైన మార్పును కలుగఁజేయవలయునన, దానికగు నుపాయములు రెండును తెగునట్లు యుండవలయును గాని, తెప్పకొయ్యతో సముద్రమును దాటు యత్నించిన ట్లుండఁగూడదు. ఈ భేదాభేదము లెప్పుడు అసలు జాతీయమనస్సులలోనే యున్నవిగా, మనము చేయు యత్నము కూడ ఆ యసలునే మార్పవలయును. వేఱు పురుగు పట్టినపుడు సున్నమును చెట్టు మొదటనే ప్రయోగింతుము. ఆత్మను వ్యాధివచ్చి నడతచెడినపుడు వైద్యమందులు నిరర్థకము. పాశ్చాత్యులదృష్టిస్వభావములకు వారి మతమే ముఖ్య కారణము. వారి మతమునందు నవస్సూరణ సుకోమల భావములను పుట్టించు సాధన సంపత్తి చెప్పవలయునను. యేసు క్రీస్తు స్వజీవనమును ఉత్సర్గార్పణము చేసినవాఁడే. కాని రోమనులయం దంతకంటె ఆత్మపటుత్వము యోగబలము ఎక్కువ. అయిన యూదీయజాతివారలు అన్యమతసహనము తక్కువ. ఎంతవఱకును ఇహలోకసుఖము గాని పరలోకమోక్షవిషయమైన యాలోచన లేదు. యూదీయులు 'ఆత్మ నాశనరహిత' మని నమ్మరు. శరీరముతోనే యాత్మ కూడ చెల్లునని వారి నమ్మకము. వారికి తదనుసారముగనే భక్తిభావములవలన పుట్టుకోమలత్వము పుట్టనేలేదు. యేసుక్రీస్తు యూదీయమతమును దాటిపోవుటకు యత్నించినను, తా నావలలోనే పడెను. ఆయనకు శాంతస్వభావము స్వతస్సిద్ధము గాదు; శౌర్యమును సాహసమును లక్షణము. కావుననే క్రైస్తవ మతమందు వస్సియు మీఱిపోయినవి. కాఁబట్టి క్రైస్తవమతమందు సాధనసంపత్తి మాఱవలెను. సృష్టిజాలముమీఁదికి దృష్టి యొక్కవపోవలెను. జంతుజాలముమీఁద దయ పుట్టవలెను. సుఖము మానవసంఘమునకే యున్నదానని యనరాదు, విశ్వజనీన దృష్టి రావలెను. కర్మయోగము తగ్గవలెను. ధ్యానయోగము, భక్తియోగము ఎక్కువ కావలయును. మానవజాతిలో ప్రభేదములు కల్పింపరాదు. అందఱు

భగవత్పుత్రులని నమ్మవలెను. మోక్షము కేవలము క్రైస్తవులకే కాదు, మానవ జాతికిఁ గావలయును.

అట్లే హిందూధర్మమునందును సాధనసంపత్తి మాఱవలెను. ఎంతవఱకును మనలో "నా కేమి చేతఁగా" దనియే కాని, "నాకు చేతౌను; నేను చేయఁగలను; నేను చేసితీరెదను" అను సాహసము తక్కువ. ఎంతవఱకును జీవించునది హాయిగ మృతిచెందుటకే గాని, మఱింతకాలము మఱియు జన్మములు హాయిగ బ్రతుకుటకుఁ గాదు. మనకు కర్మయోగము లేదు. మన కుండు నిత్యనైమిత్తికకర్మములు శరీరశోషణము చేయునే గాని శరీరపోషణము చేయవు. మన కుండు సాధనసంపత్తి యాత్మగౌరవమును నాశనముచేసి జీవన్మృతులనే చేయును. మన కున్న భక్తి యుత్సాహమును పుట్టించుటకు మాఱు ఆత్మను నమిలి పిప్పిపిప్పిచేయుచున్నది. ఇహలోకసౌఖ్యమును పొందుట పాప మని యెంచరాదు. ఇహలోక సౌఖ్యము లేనిదే పరలోక విషయమును చింతించుటకైన వీలుండదు. ఇహమును వదలుకొనినవారికి పరమును దక్కదు. మన జ్ఞానము గూడ మన యిచ్ఛాశక్తిని హీనముచేయుచున్నది. అది హద్దుమీఱుటచే ఇహ పరములకు రెంటికిని అక్కఱకు వచ్చుట లేదు. మనకు ధ్యానయోగము, భక్తియోగము, జ్ఞానయోగము తగ్గి, కర్మయోగము, శౌర్యయోగము, ఇచ్ఛాయోగము, మనోబలము, ఆత్మగౌరవము ఎక్కువ కావలయును.


ఈ ప్రకారముగా నుభయదేశస్థుల యాదర్శములలోను మార్పు గలిగిన నిఁక భయ ముండదు. ఆ ప్రకారము సాధన సంపత్తులు మాఱిన మానవతత్త్వములు మాఱిపోవును. ఆ కారణముచేతనే ప్రాచీ ప్రతీచీ సంయోగము లోక కల్యాణమునకై నిర్ణితమైన భగవత్సంకల్ప మని విశ్వసింపవలయును. అటుపిమ్మట హిందువుల వినయము పాశ్చాత్యులకు పిఱికితనముగఁ గన్పట్టదు; పాశ్చాత్యుల సాహసము ప్రాచ్యులకు దౌర్జన్యముగఁ గాన్పింపదు. ఒండొరుల గౌరవింతురు, ప్రేమింతురు. ఒండొరులఁ జూచి నేర్చుకొందురు. సౌహృదభావ ముదయించును. సహనము హెచ్చును. ప్రేమ యుప్పొంగును. ఆత్మ వికసిల్లును. ప్రాక్పాశ్చాత్య ఖండములు ఐకమత్యము గలిగియుండును. మానవ సంఘము సౌఖ్యమునఁ దేజరిల్లును. మానవసంఘమున నేకత హెచ్చును. దారిద్ర్యములు పోవును. అవిద్య నశించును. స్త్రీలకు విద్య యబ్బును. రాజులు ప్రజాపరిపాలనమునకు లొంగుదురు. ప్రపంచ మంతట సంయుక్తరాష్ట్రము లేర్పడును. అంతర్జాతీయపరిపాలనము ఘన మగును. దుష్టులు మాయ మగుదురు. శిష్టులు ఎక్కువగ నుందురు. అప్పుడే భగవంతుఁడు కూడ మానవుల యత్నములకు సంతసించి యాశీర్వదించును! ఓహో!! ఆ కాల మెప్పుడు వచ్చును!!!

MAHARAJAH MAJOR-GENERAL SIR PRATAP SINGH



మహారాజ మేజరు జనరలు సర్ ప్రతాపసింగు

COLONEL GANGA SINGH, MAHARAJAH OF BIKANIR



కర్నలు గంగాసింగు, బికనీరు మహారాజు

LORD KITCHENER SHAKING HANDS WITH A GALLANT INDIAN SOLDIER



కిచ్నరుప్రభువు హైందవయోధునితో హస్తస్పర్శనము చేయుట

GANGA SINGH NEGI, V. C.



విక్టోరియాక్రాసును గడించిన భారతయోధుడు గంగాసింగు నేగి

KING IN THE FIRING LINE BEFORE INDIAN SOLDIERS



శ్రీజార్జి సార్వభౌముఁడు యుద్ధరంగమునందు హైందవసైనికుల కుశలమునరయుట

హైందవ సామ్రాజ్య శూరశిఖామణులు

భోగరాజు నారాయణమూర్తిగారు

మందారప్రతిమానకీర్తులు బ్రిటిష్‌సామ్రాట్పాలమూర్తుల్ మహా
నందం బొందఁగ నీ కుమారు లనిలోనన్ భీమసంకాశు లై
ముం దెందుం గననట్టి యుద్ధపటిమమ్ముం జూపుచున్నా రదే
హిందూరాజ్యరమా! యదృష్ట మన నీదేసమ్ము ముమ్మాటికిన్. 1

ఉ. మెత్తనివారిఁ గాంచి కడు మెత్తగ మొత్తుట నైజ మాటచే
మొత్తిరి నీ కుమారులను ముస్నలగ్రీక్కులు నింక నెందఱో;
మెత్తనివారె కాని చలమే గొని రేఁగిన, వారు లోకి మొ
క్కెత్తయినన్ భయంపడుదురే ప్రభుకోటిసహాయ ముండఁగాన్. 2

ఉ. క్షత్రిక లెల్ల నీ సుతుల బాహుబలాఢ్యుల విక్రమ మ్మదే
స్తోత్ర మొనర్చుచుండె నటు చూడఁగదమ్మ మొగమ్ము నెత్తి; నీ
పుత్రులు జర్మనీనివహభూరిమహాపంక్తికి నగ్నిహోత్రు లై
క్షాత్రముఁ జూపఁజొచ్చి; రిదె చాలుఁగదా పదివేలయోష్లకున్! 3

శా. మార్కొల్లేరు సురాసురాదు లయినన్ మ మ్మాజిలో నంచుఁ జం
డార్కాకారత, నైజధైర్యగరిమం బాంగ్లేయసాహాయ్యసం
పర్కప్రాప్తి మరింత గా, రిపుచమూవర్గమ్ము నుగ్గాడరే
ఘూర్కాలున్ రసపుత్రవీరులును సీక్కుల్ గూడ నుద్దండు లై? 4

సీ. యుద్ధనావను బాద ముంచనే లేరు, సంగిరి మెట్లొనర్తు రం చఱచినారు;
మనవారలు తుపాకులను బట్టనే లేరు, సమునిమా యని కూయసాఁగినారు;
రణభూమియం దొక్క క్షణమైన నిలువంగఁగలరె వీ రని నవ్వఁగడఁగినారు;
ప్రభులబల్మిని బోనవలసెఁగా, కంతటి వీరులా వీ రని చేరినారు;
హిందువులె తొల్తఁ గొందఱు మందమతులు — హిందువులఁ దూలనాడినా రిందు నందు;
అట్టి దేశాభిమానశూన్యవచనములఁ — బాటిసేయకు మోతల్లి! భరతమాత! 5

సీ. భరతఖండాన మున్నటి ద్రోణభీష్ముల శౌర్యప్రతాపముల్ చావలేదు;
భీమార్జునుల మహోభీలప్రతాపానలజ్వాల లింకఁ జల్లవడలేదు;
రథి నభిమన్యుపరవ్యూహభేదనాకౌశలమును నేలఁ గలయలేదు;
ఆచార్యపుత్రకృపాచార్యశౌర్యమహోదార్యధైర్యంబు లడఁగలేదు;
అస్థిరకళేబరమ్ములే యడఁగుఁ గాని — వినుము జీవాత్మ కెపుడు నాశనము లేదు;
తన్మహాత్ములఁ గాంచిన ధన్య వీవు; — కొఱఁత నీ కెందుఁ గలదమ్మ? భరతమాత! 6

చ. విదితపరాక్రముల్ సమరవేషములన్ ధరియించి నీ సుతుల్
తదుచితభీకరాయుధశతంబులతోఁ బొగరోడ నెక్కి ప్రా

న్నుదరిని జేర, వారలను జూచి పరాసు లనంతసంభ్రమం
బొదవఁగ నార్చినార లోహోహో యనుచున్ జయనిశ్చితాత్ము లై. 7

సీ. జాళువాబంగారుజల్తారుపగిడీల దట్టంపుగుచ్చులు తళుకు లీన,
పట్టుఫాయిజమాలపై నొప్పు మఖమలంగరఖాలరంగుల్ జిగాల్ మనంగ,
పటుతరభీకరవదనమండలములు చూపర కతిభీతిఁ దోఁపఁజేయ,
నిమ్మపండుల నిల్పు నీకైన మీసాలు తమ రాచఠీవి నందఱకుఁ జూప,
ధవళసుందరదంతసంతానతరళ - ధాళధళ్యంబు తమకుఁ జిత్రముగఁ దోఁప,
ఆ పరాసులు భారతీయాళి నెంత - యాదరించిరో యెఱుఁగవే యార్యధాని! 8

ఉ. నిన్నును నీ కుమారుల గణింతురు పెద్దగ నన్యదేశవి
ద్వన్నుతు లెల్ల, నైనను కృతఘ్నులు కొందఱు నిర్విచారు లై
ని న్నిరసించుచుండు టది నిక్కమ; యైనను నింతమాత్రలో
నన్నెఁ దొఱంగెదే ? పొరుగువారల కూరలె రుచ్యముల్ గదా! 9

సీ. ప్రకృతిశాస్త్రజ్ఞానపటిమమ్ము తొలుదొల్తఁ దల్లిరో! నీ మూలధనమ కాదె ?
మొదట "న్యాయమ్ము" నీ ముద్దుబిడ్డలు శేముషీప్రతిభన్ రచించినది కాదె ?
ఈ విమానానళి హిందురాజ్యమ! నీకు వింతయే ? కొట్టినపిండి గాదె ?
తగ నభోమార్గయంత్రపు సృష్టి హైందవప్రజ్ఞాధురంధరత్వమ్ము గాదె ?
సకలవిద్యలు నీయందె సంభవించె - ధర్మదేవత కీవె యాధారమమ్మ !
బల్లిదుల నెందఱినో కన్న తల్లి వీవు - పూజ్యురాల వో హైందవరాజ్యలక్ష్మి ! 10

సీ. విజ్ఞానశాస్త్రకోవిదురాల వనుటకు "జగదీశచంద్రుండు" సాక్షి గాఁడె ?
ఘనతరకవితానిపుణురాల వనుటకు జననీ! "రవీంద్రుండు" సాక్షి గాఁడె ?
బలవంతురాల వంబరో ! నీ వనఁగ "ప్రొఫెసరు రామమూర్తి" యు సాక్షి గాఁడె ?
తతరాజకీయమంత్రజ్ఞ వంటకు యశశ్శాలి "ఘోఖ్లే" యొక్క- సాక్షి గాఁడె ?
ఆజిలోన నజేయ వీ వనుట కిపుడు - వినుత "విక్టోరియా క్రాసు" బిరుదు గన్న
శౌర్యశాలి "గంగాసింగు" సాక్షి గాఁడె? - సరసగుణగణోపేత! యోభరతమాత! 11

ఉ. చండశతఘ్నికానికరసంజనితానలకీలికాళి బ్ర
హ్మాండము నిండ, శత్రునివహమ్మునకున్ లయకాలమూర్తు లై
భండనచాకచక్యవిభవ మ్మరుదార భవత్కుమారకుల్
మెండుగ మిత్రమండలికి మెప్పు ఘటింతురు దేశమాతరో! 12

చ. కొడుకుల క్షేమమున్ మదిని గోరెద వేని, "బ్రిటిష్ జగాన సూ
ర్యుఁ డెపుడు గ్రుంక లేఁ డను బుధోక్తి యథార్థము గాఁగ నీశ్వరా !
కడువడి నాంగిలేయుల కఖండజయమ్ము ననుగ్రహించి నా
యిడుమలఁ బాపు" మంచు స్మరియింపు మనారత మార్యదేశమా ! 13

నిర్బంధసైనిక సేవ

భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు

ఇప్పుడు జరగుచున్న యుద్ధమును గూర్చి ముచ్చటించుచు, "నిర్బంధసైనిక సేవాపద్ధతులను బ్రిటీషుదొరతనమువారు అవలంబింపవలసియుండును" అని ఇటీవల సెల్ఫోర్న్ ప్రభువు నుడివియున్నారు. ఈయుద్ధము ఒకటి రెండు సంవత్సరము లైనను పట్టు నను నిశ్చయమును, యుద్ధమునం దవలంబింపఁబడు నూతన విధులును ఇట్టి యూహకు కారణములు. ఇట్టిసందర్భమున నిర్బంధ సైనిక సేవయొక్క చరిత్రయు, వివరమును, లాభనష్టములును, భావిస్థితియు ఆలోచించుట ప్రస్తుతముగ నుండును.

సైనికులను దీసికొనుట మూఁడు పద్ధతుల ననుసరించి యున్నది:— 1. తమ యభీష్టమును బట్టి జనులు సైనికులుగ చేరుట. (ఉ. బ్రిటను.) 2. నిర్బంధముగ కొంతకాలము ప్రతిమనుష్యుఁడును సేనలో సేవచేయుట. (ఉ. జర్మని, ఫ్రాంసు.) 3. స్విట్జర్లాండులో ఆచరణలో నున్న "మిలీషియా" అను మూఁడవ పద్ధతినిగూర్చి మనము ముచ్చటింపనక్కఱలేదు. నిర్బంధ సైనికసేవ ప్రథమమున 1793-వ సం.న ఫ్రెంచిదేశపు మహావిప్లవములో ప్రారంభింపఁబడెను. అప్పుడే సైనికులు యుద్ధమధ్యమున రంగమును వదలి పారిపోవుదురను భీతిచే వారిని గుడారములం దుంచి జాగ్రతపెట్టెడి యావశ్యకము తగ్గి, దేశాభిమానపూరితు లగు పౌరుల సేనలు యుద్ధరంగములకు క్రొత్తకళను తేఁగల్గెను. ఆ కాలములో ఈనిర్బంధము క్రొత్తమార్పే అయినను, దేశమునందు ప్రబలియున్న యరాజకము నడుమ ప్రజల ప్రాణములు, పట్టణములలోని న్యాయస్థానముల యెదుటకన్న, బహిఃప్రదేశమునందలి యుద్ధరంగములలో ఎదిరికక్షి వారి ఫిరంగుల యెదుట ఎక్కువ భద్రముగ నుండెను. కావున ప్రజలు విశేషముగ సేనలో చేరిరి. 1798 లో నిర్బంధ సైనికసేవ శాసనరూపకముగ స్థాపింపఁబడెను. అప్పటి నిర్ణయకాలము 5 సంవత్సరము లయినను, సామాన్యముగ సైనికులు గడువు నతిశయించి సేవచేయవలసి వచ్చుటచే, అది సేనగనే కాక ఉద్యోగముగఁ గూడ పరిగణింపఁబడుచుండెను. అందుచే సైనికులు తమకు ప్రత్యామ్నాయముగ నితరులను సేనలోనికి పంపు నాచారము ప్రబలెను. ఇట్టి ప్రతినిధులతోఁ గూడిన సేన పూర్వము డబ్బున కాసించిన సేనకన్న హీనమై రాను రాను నీచదశలోనికి వచ్చెను. నెపోలియనుచే పీడింపఁబడుచున్న జర్మనీదేశమునఁ గూడ జీనాయందలి యపజయమైన పిమ్మట "క్రంపరు" పద్ధతి ననుసరించిన విధానముచే నొక విధమగు నిర్బంధ సైనికసేవ అభివృద్ధిలోనికి వచ్చెను. ఇట్టినిర్బంధము కొంతవఱకు సైనికసేవను దుస్థితికిఁ దెచ్చినను, అమెరికాలో 1861-1865 సంవత్సరములలో బానిసతనమును నిర్మూలము చేయుటకు ప్రజల నడుమ జరగిన యుద్ధముతో దాని గౌరవము పునరుద్ధారణ సేయఁబడెను. 1870-వ సంవత్సరములో ఫ్రెంచివారిపై జర్మనీకిఁ గలిగిన సులభజయము ఈ పద్ధతియందు జర్మనులు చేయఁగలిగిన సంస్కారము వలననే లభించిన దని చెప్పుదురు. అప్పటినుండియు, బ్రిటను తప్ప ఐరోపాఖండమునందలి దేశము లన్నియు ఈపద్ధతి నవలంబించినవి. రెండు సంవత్సరములనుండి బ్రిటీషు సామ్రాజ్యములో చేరిన ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, న్యూజీలాండు అను వలసలు గూడ ఫ్రాంసు జర్మనీదేశములలో నున్న నిర్బంధసైనికపద్ధతులను విశేషముగ సంస్కరించి యాచరణలోనికిఁ దెచ్చి, ప్రపంచకమున కంతకును మార్గదర్శులుగ నున్నవి. ఈ పద్ధతి యొక్క వివరము ముందు తెలుపఁబడును.

నిర్బంధసేవ మొదట అయిదు సంవత్సరముల కాలమువఱకు నిర్ణయింపఁబడెను కాని, దేశములోని సైనికసేవకు తగిన యువకుల నెల్ల నేటేట సేనలోనికి తీసికొనుట దుస్సాధ్యమయ్యెను. కావున రాను రాను

సేవాపరిమితి(ఇప్పుడు జర్మనీలోవలె) 2 సం.లకు తగ్గింపఁబడెను. అప్పటికిని ఒకసమయమునందు శిక్షనొందవలసిన సైనికులసంఖ్య అపరిమితముగ నుండుచుండెను. మఱియు శిక్షాకాలము తక్కువగ నుండెను. ఇట్లు అందఱను చేర్చి శిక్షనొసంగుటకు సదుపాయము తక్కువగుటచే, జనసంఖ్య వృద్ధియయినకొలఁది సైనికులసంఖ్య వృద్ధియగుటలేదు. 1905-సం.న జర్మనీలో, వైద్యపరీక్షలో దుర్బలులని గాని ఇతరకారణములవలనఁ గాని నిర్బంధమునుండి మినహాయింపగు జనము గాక, సైనికులుగ నుండఁదగిన జనుల సంఖ్యలో సగముమంది సైనికసేవనుండి తప్పింపఁబడిరి. ఈ పద్ధతిలో వ్యయము బహు స్వల్పముగ నుండును. నిరంతరము సైనికులుగ తమజీవితమును సలుపవలసిన మొదటిపద్ధతిలో దీనికన్న మూడురెట్లు ఎక్కువ వ్యయమగు నని నిశ్చయింపఁబడినది. మొదటిపద్ధతిలో లేని లోపములు కొన్ని నిర్బంధపుపద్ధతిలోఁ గల వని కొందఱి యభిప్రాయము. తమ యభీష్టమునను సరించి యావజ్జీవము భటులుగనుండఁదలఁచిన సైనికులు మనస్ఫూర్తిగ శిక్షనొంది ఉత్సాహముగ పోరాడుదురు. నిర్బంధముగ తీసికొనఁబడినవారిలో కొందఱు తమసేవను బలవంతపుసేవగ నెంచుకొనెదరు. కాని దేశములోని యువకు లెల్లరు శిక్ష నొందియుండుటచే, పిఱికిపందలును దేశాభిమానహీనులగువారును కడపటకు యుద్ధములో చేరకపోయినను, మిగిలినవారే అసంఖ్యాకులుగ నుందురు గావున రాజ్యాంగమున కెట్టియాపత్తును గలుగఁజాలదు. అభీష్టము ననుసరించి సేనలో చేరు పద్ధతి ఇంగ్లాండులో నాచరణలో నుండి ఐరోపాఖండములో నుండకుండుటకు తగిన కారణములు గలవు. బ్రిటను గొప్పద్వీప మయి యున్నది. దానిపై దండయాత్ర చేయుట కష్టము. ఒకవేళ చేసినను, మొదట నౌకాదళముతో పోరాడవలెను. ఈలోపుగ సివిల్ జనమును యుద్ధమునకు తయారుచేయుటకు తగిన యవకాశ ముండును. ఈపద్ధతి ననుసరించువారు కొద్దిసేనను మాత్రమే యుంచుకొనఁగలరు. అందువలననే బ్రిటిషు సామ్రాజ్యములో 6 లక్షల సేన మాత్రమే గలదు, కాని ప్రస్తుతపు యుద్ధమువంటి మహాయుద్ధము తటస్థించిన యెడల 20లక్షలసైన్యమునుగూడ సిద్ధముచేసికొనుటకు అవకాశమున్నది. అట్లే ఇప్పుడు సిద్ధము చేయఁబడుచున్నది. భూభాగము సరిహద్దుగాఁగల దేశములకిది సాధ్యముగాదు. శత్రువు వచ్చి దేశముమీఁద పడుటకు విశేష కాలము పట్టదు. జర్మనీ ఫ్రెంచిదేశముపై పడుటకు ఎంతకాలము పట్టినది? ఆపత్సమయమునందు వీరు క్రొత్తగ మీటింగులు చేసి జనులను ఉత్సాహపఱచి వారిని సేనలో చేర్చికొని వారికి శిక్షను గఱపి వారిచే పోరాడించుటకు అవకాశము చాలదు. కావుననే ఐరోపాయం దెల్ల నిర్బంధసైనికపద్ధతి ఆచరణలో నున్నది.

నిర్బంధసైనికసేవనుగూర్చి వివిధాభిప్రాయములు గలవు. దీనివలన నిర్మింపఁబడు బహుళమైన సేనల వలన యుద్ధములకన్న శాంతమే ఎక్కువగ ప్రబలు నని దానిని సమర్థించు కొందఱు వాదింతురు. నిర్బంధ సైనికసేవయును, ఆయుధములయొక్క మహాబలమును, వానిని వినియోగించుటయం దుండెడి విశేషకష్టమును, పోరాటముల జయాపజయములను గూర్చి గల యనిశ్చయమును, మహాసంగ్రామములవలన పరిశ్రమలకు తప్పక కలుగు సంక్షోభమును, అపజయమువలన సంప్రాప్తమగుపరిపూర్ణనాశనమును, దేశముయొక్క యైశ్వర్యమునకు భంగము గలిగించు నను నిశ్చయము గలదు కనుక, యుద్ధములు తగ్గిపోవు నని కొందఱు తలంతురు. వృత్తిరీతిని పోరాడు యుద్ధభటులతోఁబాటు మానాభిమానములతో పౌరభటులు పోరాడఁజాల రను కొందఱి యభిప్రాయము నిర్వివాదము గాదు.

నిర్బంధసైనికసేవవలన కొన్ని యితర ప్రయోజనము లుండును. అనేకకారణములవలన జాతీయాభిమానము తగ్గి, విశ్రాంతియందును భాగ్యభోగములందును, మానవకోటియొక్క సర్వసాభ్రాతృత్వమునందును కోరికలను బలపఱచు నీకాలమునందు, ఇట్టి నిర్మాణమువలన దేశాభిమానము హెచ్చి, పౌరధర్మము, స్వార్థత్యాగము, ధైర్యము, దేశోద్ధరణమునకుఁగాను ప్రజాసామాన్యమునకు వలయు నుత్సాహము వృద్ధియగును. ఆ దినపు

కలిమిలేములను, ఆయాగ్రామపు కష్టసుఖములను మాత్రమే గమనించు జనబాహుళ్యమున కిది జాతీయభావమును నచ్చఁజేయును. ఇటలీలో సభ్యతను వృద్ధిచేయుటయందును, రాజధానులకుఁ గల పరస్పర వైషమ్యములను మాన్పి జాతీయభావమును పురికొల్పుటయందును ఈనిర్బంధమువలన కలిగిన ప్రయోజనము విశేషముగ కనఁబడెను. మఱియు సైనికు లెల్లరు కొంతవఱకు విద్యాభ్యాసము చేయవలసినవారగుటచే వారిమనోవికాసము ఇట్లు హెచ్చగును. ఇంతియ కాక జ్ఞానమునకు మూలము శిక్షయను లోకోక్తి ననుసరించి సైనికులకు నిర్బంధసేవ ఒకవిధమగు విద్యను బుద్ధిబలము నొసంగును; శుభ్రత, సకాలకార్యాచరణము, విధేయత, అధికారమున కనువర్తనము, క్రమమైన యలవాట్లు సైనికసేవవలన వృద్ధినొందు, సుశీలత, మనస్స్థైర్యము ఏర్పడును; సభ్యత నొందిన జనుల కుండు అభిరుచులను, అభ్యాసములను కలిగించి, మూఢవిశ్వాసములను తొలఁగించి, పౌరులను దేశాభిమానులుగను, ధైర్యవంతులుగను, ఉత్సాహపూరితులుగను చేయును; నిరుద్యోగుల కుద్యోగము కల్పించియు, నిఱుపేదతనమును తొలఁగించియు, సంఘములోని సోమరులను, అల్లరివాండ్రను బాగుచేయును. వీరిని బాగుపఱచుటకు, విద్యాభ్యాసము ధర్మబోధన దేవాలయముల కన్న, నిదియె మహత్తరమైన బల మని చెప్పవచ్చును.

కొందఱీ యేర్పాటును గూర్చి ఇంకను శ్లాఘించిరి. దేశములోని యువజనుల నెల్ల సేనలోనికి తీసికొనుటవలన వ్యయము హెచ్చినట్లు కనుపించినను, వీరికి రెండుమూఁడు సంవత్సరముల సైనికశిక్షవలనఁ గలుగు శక్తిసామర్థ్యములు వీరిపాటును ఎక్కువ ఫలవంతముగ చేయు నని జర్మనీలోను, ఇంగ్లాండులోను అనేకులు అభిప్రాయపడుచున్నారు. ఇందులో కొంత సత్య ముండవచ్చును గాని, ఏవయస్సులోఁ జనులు విశేషము కష్టమునకోర్చి పరిశ్రమలయందు పాటుపడవలెనో, ఆవయస్సునందు రెండుమూఁడు సంవత్సరముల కాలము వారిని తమ సహజవృత్తులనుండి తప్పించి సైనిక జీవితమునకు లోఁబఱచుటవలన, సైనికోత్సాహములచేతను, సైనిక సాంప్రదాయముల మూలమునను, ఏదూరమునకో ఏపల్లెయందో ఏపేదసాదల మధ్యమునకో తమ పూర్వపు వృత్తులను వీరు తిరిగి యవలంబించుట తమకు గౌరవహీనముగ నుండు నని తలంపవచ్చును.

బహిరంగ శత్రువులను సంహరించుటకు నిర్బంధసైనికసేవయొక్క ప్రయోజన మెట్లున్నను, అంతరంగ కలహములను, కలవరమును మాత్రము నివారించుటకుఁ గాని సృష్టిచేయుటకుఁగాని ఇది తగుప్రతిక్రియ కాఁజాలదని కొందఱి యభిప్రాయము. ఆంగ్లేయభాషను మాటలాడు ఇంగ్లాండు అమెరికా దేశము లీవిధాన మవలంబింపలేదు. కాని ఐరోపాఖండమ మఱియు కొంచెము హెచ్చుతగ్గుగ నీవిధానము నవలంబించినది. ఆదేశములందే యరాజకము కూడ ఎక్కువగ ప్రబలియున్నది. ఒకప్రక్క నిరుద్యోగులకును, సోమరులకును, దురాగతులకును పనిని గల్పించి వారి నెల్ల సంస్కరింపఁ బ్రయత్నించినను, మఱియొకప్రక్క దేశమునం దూరపీడి యసంతృప్తిని బలపఱచి యట్టి యసంతుష్టి నొందినవారు ఎప్పుడైనను గలసి యంతఃకలహములను విప్లవములను గల్పింపఁ బ్రయత్నించినచో వారి కిదివఱ కుండిన సైనికశిక్షవలన వారిని రాజ్యాంగమునకు బలవద్విరోధులుగ చేయు నని ఇందు నొకలోపము చూపఁబడినది. ఈయెన్నికయందు కొంత అతిశయోక్తి గూడ ఉన్నట్లు తోఁచుచున్నది. పాశ్చాత్యదేశములలో ప్రజలెల్లరు సాయుధులుగాని నిరాయుధులు గారు. కావున తిరుగుఁబాటు సేయుటకు వారికి సైనికశిక్ష యనావశ్యకము. ఐర్లాండులో నిర్బంధసైనికసేవ లేకపోయినను, ఇటీవల స్వరాజ్య మొసంగు శాసనము పార్లమెంటులో చర్చింపఁబడునపుడు అల్స్టరువారు లక్షమంది తిరుగుఁబాటు చేసెద మని సాయుధులై రాజ్యాంగమునకు తొందర కలిగించిరి.

సైనికశిక్షవలనఁ గలుగు ప్రయోజనము లనేకములు గలవు. కాని దానివలనఁ గలుగు నష్టములు గూడ కొన్ని గలవు. సైనికాధికారమును మీఱక చెప్పినపనులను చేయించుచు, ఆత్మవిచక్షణలేని నిరంతరవిధేయతను నేర్పెడి యీశిక్షవలన, స్వతంత్రాలోచనయు, ప్రత్యేక

వ్యక్తితయు నశించు నని కొందఱి యభిప్రాయము. బుద్ధి కౌశలమును, చుఱుకుందనమును గలిగిన యువజన శ్రేష్ఠుల బుద్ధిప్రసారమున కిది గొప్ప యంతరాయ మందురు. ఇట్టిపురుషులలో నెందఱి మహాశక్తులు వ్యర్థ మగుచున్నవో, యెందఱి మనస్సులు సంతాపము నొందుచున్నవో యూహించుట సులభము.

కాని ప్రజాస్వామికమును గోరు దేశములలో ఈ నష్టములను నివారించుటకైన గమనింపక, నిరంతరము ప్రజలు సైనిక జీవిత మాహాత్మ్యమునందు నిమగ్నులై యుందురు. ఎట్లు ప్రతియువకునకును వోటియ్యవలెనో, అట్లే ఈ దేశములలో ప్రతియువకుఁడును సైనికుఁడుగ నుండవలెను. నిర్బంధ సైనికసేవ జాతి మత భేదములను నిర్మూలముచేసి, ప్రజల నందఱను కులము ధనము మున్నగువానివలనఁ గలుగు తారతమ్యములనుండి తొలఁగించి, వారికి సర్వసమానత్వమును గలుగఁజేయును. కాని, నిర్బంధ సైనిక సేవకును ప్రాతినిధ్యపు పరిపాలనను గోరు ప్రజాస్వామికమునకును గొన్ని యసంబద్ధములు గలవు. ప్రజాస్వామికమునందు అధికారము, అనువర్తనము అను భావములు తిరస్కరింపఁబడి, తెలివిగల వక్త నాయకత్వము వహించును. ప్రతి సమస్యయు జనబాహుళ్యముయొక్క యభిప్రాయము (వోట్ల) ననుసరించి నిర్ణయింపఁబడును. మఱియు ప్రజాస్వాతంత్ర్య మను భావము పోను పోను అరాజకమునకు సమీపించుచుండును. నిర్బంధసైనికసేవ యన్ననో, నిరంకుశాధికారము, చర్చగాని విచారణగాని లేని విధేయత. ఇందలి ఆదర్శములు అభ్యాసములు భావములు, ప్రజాస్వామికమునకు వర్తించువానికి అతిదూరములై యుండును. రానురాను సర్వత్ర ప్రజాస్వామికము వృద్ధియగుచున్న దేశములలో నిర్బంధ సైనికసేవ ఎంతవఱకు వర్థిల్లఁగల దని మహనీయు లనేకులు సంశయించుచున్నారు. ఎంతకాలము గరుత్మంతులు చిలుకలవలన పరిపాలింపఁబడుదురు ?—— అని వీరు ప్రశ్నింతురు.

ఈ తర్కవాదము లెట్లున్నను, సభ్యత నొందిన ప్రపంచ మంతటను నిర్బంధసైనికసేవ అవలంబింపఁబడుచున్నది. ఇంగ్లాండు అమెరికాలలో దీని యనావశ్యకతకు కారణము లిదివఱకే నుడువఁబడినవి. లాభనష్టము లెట్లున్నను, ఇంగ్లాండులోని పద్ధతులవలన సైనికవ్యయము విశేషముగ హెచ్చుచున్నది. ఈవ్యయము హెచ్చిన కొలఁది దేశముయొక్క ఋణము వృద్ధియగును. ఇది యొక ఇంగ్లాండుదేశమున నేగాదు, కాలక్రమమున సకలదేశములలోను రాజ్యాంగమువారి యప్పులు వృద్ధియగుచున్నవి. ఈ యప్పులు ఆయాదేశపు ప్రజలనుండియే గాక ఇతర దేశపుప్రజలనుండి కూడ పుచ్చుకొనఁబడుచున్నవి. వీనికి ముఖ్యకారణము వత్సరవత్సరము సైనిక సంబంధమగు వ్యయముయొక్క వృద్ధియే. ఇంగ్లాండు దేశముయొక్క యప్పు 1835-1888 సం.లనడుమ నూటికి173 పెరిగి273 అయినది. ఇటీవల నిరంతరము యుద్ధనౌకలయందును ఆయుధములందును జరగుచున్న మార్పులే ఈ వృద్ధిని ఇంకను హెచ్చించుచున్నవి. ఇంగ్లాండుయొక్క స్థితిగతులను గమనించువారు ఆదేశముయొక్క భద్రతకు ఇట్టి వ్యయము అత్యవసరమని గ్రహింపకమానరు. తనప్రజలకైనను వలయు నాహార పదార్థముల నెల్ల పండింపఁజాలనట్టియు, తన జీవితమునకు పూర్ణముగ విదేశీయమైన వాణిజ్యముపై నాధారపడవలసినట్టియు, తన రాజ్యపరిమితినిబట్టి, తఱుచుగ నితరరాజ్యములతో కలహింపఁదగినట్టియు, ఇతరుల దండయాత్రకు ఆశను గలిగించునట్టియు ఈద్వీపము మఱియొకరీతిని తనస్వాతంత్ర్యమును నిలుపుకొనఁజాలదను నంశము ఆంగ్లేయ ప్రజలును పాలకులును గ్రహింపఁగలిగియుండుట మిక్కిలి శ్రేయోదాయకము.

ఈ వ్యయమునందు వృద్ధి అన్ని దేశములయందుఁ గన్పట్టుచు, అన్ని రాజ్యములను గలవరపఱచుచున్నది. ఇది ఎట్లు అంత్యము గానున్నదో ఎవరును గ్రహింపఁజాలకున్నారు. కాని వ్యయమును గొంతవఱకు తగ్గించుటకు నిర్బంధ సైనికసేవ యను నూతన ప్రక్రియ వర్తించుచున్నది.

ఇంగ్లాండుయొక్క స్థితినిబట్టి నిర్బంధ సైనిక సేవ ఇంగ్లాండులో నాచరణలోనికి రాకున్నను, ఆదేశమునకు చేరియున్న ఆస్ట్రేలియా న్యూజీలాండు దక్షిణాఫ్రికా

లను వలసలలో అది కొంతమార్పుతో రెండు సంవత్సరములనుండి అవలంబింపఁబడుచున్నది. దీనికి 'సిటిజన్ ఆర్మీ' అనఁగా 'పౌరులసేన' యని యీవలసలలో నామకరణముచేయఁబడినది. ఆస్ట్రేలియా న్యూజిలాండు దేశములు ఇంగ్లాండునకు ఎక్కువ దూరముగ నుండి, ఆసియా దేశస్థుల దండయాత్ర భీతి నొందిన వగుటచేతను, దక్షిణాఫ్రికాలో వలసకువచ్చిన పాశ్చాత్త్యుని ప్రతియొక్కనికిని అయిదుగురు చొప్పున దేశీయుల సంఖ్య హెచ్చుగ నుండుటచేతను, ఈ మూఁడు వలసలలోను పౌరులసేన యను నిర్బంధ సైనిక పద్ధతి యవలంబింపఁబడినది. ప్రతి పౌరుఁడును 12 సం.ల వయసు మొదలు 25 సం.ల వయసువఱకును, అనఁగా 13 సం.ల కాలము సేవ చేయవలెను. ప్రతిసంవత్సరమును మొత్తముమీఁద 16 రోజులు సేవ చేయవలసియుండును.

వయసు	
12-14 సంవత్సరమునకు	90 గంటలు శిక్ష.
14-18 ,,	4 రోజులు డ్రిల్లు.
14-18 సంవత్సరమునకు	12 అర్ధదినములు డ్రిల్లు.
	14 రాత్రులు ,,
18-25 నడుమ పౌరుల సేనలో చేర్చుకొనఁబడి సం.కు	16 రోజులు శిక్ష.
,,	8 ,, పర్యటనము.
మొత్తము కాల్బలమునకు	6½ మాసములు శిక్ష.
టెక్నికల్ సేనలో	8½ ,, ,,

ఈ విధముగ ఫ్రాన్సు జర్మనీ దేశములలోని పద్ధతి సంస్కరింపఁబడినది. ఇది యైనను, వాలంటీర్ల సంఖ్య తగినంతగ నుండనియెడల, తగిన వయస్సుగల వారిలో కావలసినవారిని లాటరీవలన తీసికొనెదరు. సేవచేయుకాలములో రోజునకు రు. 2-4-0చొ. వేతన మొసఁగఁబడుటచే, వ్యయము విశేషము కాఁజాలదు. మన దేశములోఁ గూడ నిట్టినిర్మాణము అవలంబింపఁబడునెడల అమితమగు సైనికబల మేర్పడుట కవకాశము కల్పింపఁబడును.

భాషాయోష

కన్నేపల్లి సాంబశివరఘురామస్వామిగారు

ధనికవరేణ్యులార! కవితాప్రియులార! నవీనమార్గసా
ధనపరులార! నా యనుఁగుఁదమ్ములు మీరలు, సచ్చరిత్రమున్
వినుఁడు: ప్రపంచరంగమునఁ బేరు ప్రతిష్ఠలఁ గాంచి వాసికె
క్కిన ఘన యాంధ్రదేశమునఁ గీర్తివహించినదానఁ; దొల్లి నన్
గనియను భారతాంబ, తదనంతర మందు మహాత్ము లెందఱో
ననుఁ గని 'దీర్ఘ మాయు' వనినా; రతిబాల్యమునందు సోదరీ
మణులను దక్కువారలను మన్ననమైఁ దిలకించి వారి స
ద్గుణముల ముద్దుమాటలను దోఁచినయట్టుల నేర్చుకొంటి; నా
మనికితఁ జూచి కొంద ఱభిమానమునన్ ననుఁ జేరఁదీసినా
రని వినుచుండు; నా యెలఁగినంతకు నన్నయ యాదిమూర్తి, యా
ఘనుఁడు ముదంబు మీఱ ననుఁ గాంచి 'సతీమణి! నీ విశేషముల్
గనుఁగొన వేడ్క మీఱె నిను గాదిలి పుత్రికరీతిఁ బెంచెదన్
జనవున రమ్ము; నీజనకు సంస్కృతభాషయె నాఁ జెలంగు నా
తనయను సర్వసంస్కృతవిధాననిధానవచోవిలాసిఁ గాం
త్తు' నను మఁ బోషించుచుఁ జని తోఁచిన తీరులు కిం మకొందులున్
దనిసి ఘనంగ నిచ్చె ప్రకృతం బగు నం నము హెచ్చునట్లు న
న్నయయుఁ జేఁ పఁ; సంస్కృతమయు నాపిరబుద్ధిని గల్గు లోపముల్
గనుఁగొని దిద్ది నన్ను కలంబును సోదరరీతిఁ గన్నతె
ల్లినియతి ముద్దుచేసి యానతీలను నన్ దినలోన నైక్యమొం
దునటులు చేసి; నిట్లు సంతోషము నొంది వసించుచుండ నా
జనకుఁడు పంచమాగమము సంస్మృతిమీఱ నరణ్యపర్వమున్
దనుకను బోధచేసి ననదాలని స్వర్గముఁ జేరె; నందుకై
వనటను మాలి నాప్రతు తపాస్తసుఖం బని గోఁచుచుండఁ ది
క్కనకవి యేగుదెంచి ననుఁ గౌఁగిటఁ జేరఁగఁదీసి 'బిడ్డ! పో
యిన కవివర్యుఁ డెవ్వడటకు సెన్వరుఁ జాలము; కాని నీ మన
మ్మునఁ గల కోర్కెఁ దీర్ప నరపోవమె? భారతశేష మెల్ల నీ
కును సఁచియించి సంస్కృతకుఁ గోర్చనతీమనఁ గాంతిమద్విభూ
షణనిచయమ్ము నీకును నొసంగెద' నంచును నాఱడించె; నా
తనివయ భారలమ్ముఁ దుదదాఁక నెఱింగితి; నాఁటనుండియున్
దినదినమున్ గవీశ్వరులు దివ్యపురాణములున్ ప్రబంధముల్
గొనబగు నాటకంబు లనుకూలను లౌ నవలల్ రచించి; రం
దనుకను వక్కవీశ్వరుల నన్నున్ భూషలతో లేలినారు; పూ
ర్వనియతగౌరవంబునఁ గొలంది యొకింత హృదంతరాళము
దునఁ గననయ్యె రాజుల యనుగ్రహ మించుక దక్కనైనకా
రణమున; నిష్ఠు గుండె యదురన్ వినవయ్యె విశేష మొండు: నా
మనికిత మార్పనెంచిరఁట మాన్యులు కొందఱు; భూషణమ్ములే
యనవసరమ్మటందురఁట యార్యులు కొందఱు; బుద్ధిలేని ల
క్షణవియనమ్ముఁ బోవిడిచి గ్రామ్యపదంబులఁ బుస్తకంబులన్
దనుపుఁ వటంచుఁ గొందఱును దక్కములాడెదరంట నాయమా?
యనశతాశకమ్ముగ నహీనముదమ్మను గాంతు నంచు నుం
డిన నను పీడఁజూడనగునే? నగలన్ గయి సేయకున్నఁ బో
డౌను, గలవానిఁ దీయఁదగునే? యిప్ప మీరలు దీసి పారవే
సిన నిఁక నేమి యౌఁ? బ్రకృతిసిద్ధముగాఁ గలరూపు నాఁడె నా
శనమును జెందె; నిప్పుడు ననహ్యము గొల్పుచు నంగమందునన్
గణుపులు గానవచ్చు నధికమ్ముగ; నా పలు కాలకింపుఁడీ
జనములు! పూర్వనీమములఁ జంపిన భాషయె కాదు, లోకమం
దునఁ గల వస్తుసంతతుల దోషము నొందని దెద్ది? కట్టుఁబా
ట్లనుచిత మంచుఁ బల్కనగునా? వ్యవహారకభాష నందఱున్
బనిఁబడి పుస్తకంబులను వ్రాయుచుఁ బటన్నను ధర్మమా? మహో
న్నవనను గ్రాంథికంబు వ్యవహారిక నంచును రెండు రూపముల్
గనియెను భాష; తొల్లిటిది గ్రంథములందును బేరుఁ గాంచె; ద
క్కినయది మాటలాడునెడఁ గీర్తిని గాంచెను; రెండుఁ గూర్చనన్
ఘనతఁ జెలంగు టెట్టు? లొకకాముకుఁ డయ్యెడు భార్యమీఁద వే
శ్యను నొకదానిఁ దెచ్చుకొని ప్రాపకమున్ బచరించి దానితో
ననఘుగ రాత్రియుంబవలు సౌఖ్యసుఖంబులఁ దేలుచుండినన్
జనములు లెక్కసేయ; రలసానియుఁ దాను మంత్రతంత్రయు
క్తనియతకార్యజాలముల నస్మృతిఁ జేసెద యన్న నొప్పవా
రినను గలరె? సతీమణియె రూఢి తెదంశములందు; నట్టులే
జనములు మాట్లాడునది సానివిధమ్మున నుండు; గ్రాంథిక
మ్మనినను నగ్నిహోత్రమును సాక్షిగఁ గైకొని పెండ్లియాడుకొ
న్న నలిననేత్ర! రెండు నొకనాఁటికి సామ్యము గావు; మచ్చర
మ్మును విడనాడుఁడందఱును! పూర్వమునుండియు వచ్చు గ్రంథముల్
చెనకి మహాత్మకవీశ్వరులకుఁ జేయకుఁ డాహుతిగాఁగ; ఖేదమున్
గనుఁగొని తోఁచినట్టి యుపకారము చేయుఁడు, వేనవేలు వం
దనములఁ జేయుదాన నృపధర్మము లూనుఁడు రాజులెల్ల; మీ
ఋణమును దీర్చుకొందుఁ దగురీతిని సోదరులార! మిమ్ముఁ జే
రిన నను రెంటికిన్ జెడిన రేవడఁ జేయకుఁడయ్య! యంతరా
త్మను గనుఁడయ్య! వేలొకవిధమ్మునఁ ద్రిప్పకుఁడయ్య నన్ను! నా
మనికిత నాకుఁ జాలుఁ గొఱమాలిన మార్పులు వద్దు నా కిఁకన్.

THE KUMARA RAJAHS OF VIZIANAGARAM





శ్రీ విజయనగరపు కుమార రాజులు

AGRICULTURAL COLLEGE, COIMBATORE



కోయంబుత్తూరులోని వ్యవసాయ కళాశాల

MR. G. LAKSHMANNA B.A. B.L.



గంటి లక్ష్మన్నగారు (రాజమండ్రి)

MR. A. P. PATRO B.A. B.L.



ఏ. పి. పాత్రోగారు (బరంపురం)

MR. M. KRISHNA RAO B.A.



ఎం. కృష్ణారావుగారు (ఒంగోలు)

RAO BAHADUR MOOPUR APPA GARU



రావుబహదూర్ మూపూరు అప్పగారు (మదరాసు).

వ్యవసాయము

వ్యవసాయశాఖ డైరెక్టరు

కూనపురెడ్డి రామశాస్త్రులు నాయుడుగారు, బి. ఎస్ సి.

వ్యవసాయ మనఁగా "త్రవ్వుట, పుట్టించుకొనుట" అని సంగ్రహముగాఁ జెప్పవచ్చును. భూమిని త్రవ్వనిది పంటలు పండవు. పంటలు పండనిచో ప్రాణ్యు పుట్టించుకొన శక్యము కాదు. మనుష్యులకు ఆహారము ముఖ్యము. వ్యవసాయఫలము ఆహారము కావున వ్యవసాయ మనేది సృష్టి సృష్టిలలోని మొదటి సృష్టియని చెప్పవచ్చును. ఈ సృష్టి లేనిచో ప్రపంచము సాగనేరదు.

వ్యవసాయఫలము ఆహార మేగాక, ఇతరమైన ముఖ్యమగు అనేకఫలములను ఇచ్చుచున్నది; మనము ధరించు వస్త్రములకు కావలసిన సామానులను, మనము [illegible]చుట నివసించునట్టి గృహములకు [illegible] మూలాధారములగు కలప మొదలగు సామగ్రిని, శరీరారోగ్యమునకుఁ గావలసిన ఔషధములగు మూలికలను, వేళ్లను, రంగులను, [illegible], ఇంకను పెక్కు వస్తువులను ఇచ్చుచున్నది. లోహసంబంధములగు వస్తువులు తప్ప, మనుష్యులకు కావలసిన యన్ని వస్తువులును వ్యవసాయము మూలముగానే వచ్చుచున్నవి.

చదువు లేకనే బ్రతుకవచ్చును. వస్త్రములు [illegible]నిచో బ్రతుకవచ్చును. కాని వ్యవసాయము లేక క్షణమాత్రమైనను బ్రతుకలేము. దీనిని [illegible] వాఁడు మన్నుదిన్న పాముఁబోలె ఉన్నచోటనే [illegible] ముడుఁగువానితో సమానము. వృత్తులలోని కెల్ల ఆదివృత్తి వ్యవసాయ మని చెప్పితిని. మనుష్యు లెట్లు మూఢత్వమునుండి క్రమక్రమముగా నాగరికతను బొందుచున్నాఁడో ఆరీతిగానే వ్యవసాయము కూడ వృద్ధి చెందవలసినదే. ఇట్టి యభివృద్ధి అన్యదేశములలో అగపడుచున్నను, జాతులలో నెల్ల నాదిజాతి యగు ఆర్యులజాతికిఁ బుట్టినిల్లగు భరతఖండమున అగపడు[illegible]. ఇందుకు కారణములు చరిత్రము[illegible] తెలియును.

ఆదియందు మనుష్యులకు ఆహారము అడవులలోని కాయలు, పండ్లు, ఆకు, అలము, జంతువులు మొదలగునవియే. జనసంఘములు [illegible] యొక చోటనుండి మరియొకచోటికిఁ బోవుచు వేఁటాడి, [illegible] ఆహారములను భుజించుచు కాలము గడపెడివారని మనము గతి యూహింపక తప్పదు. కాని, నానాటికి జనసంఖ్య హెచ్చినకొలఁది ఆ యడవులలోని ఆహారము చాలకపోయెను. మనుష్యుఁడు [illegible] తానే స్వయముగా కృషి చేసి తనకుఁ గావలసిన ఆహారములను సృష్టి చేసికొనుటకుఁ బ్రయత్నించవలసి [illegible] సమయము లేదు. ఇట్టి ప్రయత్నము పుట్టుటయే వ్యవసాయము పుట్టుట యని చెప్పవచ్చును. సృష్టిలోని గల యాహారములు చాలక మనుష్యునకుఁ దనకుఁ గావలసిన వస్తువులను తానే సృష్టించుకొనవలసిన బుద్ధికుశలత యెప్పుడు కలిగెనో, అప్పుడే సృష్టిని తిరస్కరించుచు "మనుష్యసృష్టి" యను వ్యవసాయపుబీజము భూమిలోఁ బడెను. అప్పటినుండి వ్యవసాయము రానురాను అభివృద్ధిని జెంది మనుష్యునియొక్క బుద్ధికుశలత ననుసరించి యనేకరూపములను దాల్చి ప్రపంచమంతటను వికసించుచున్నది.

దైవసృష్టిని తిరస్కరించుచున్నట్లు ఉద్భవించిన వ్యవసాయ మనెడు మనుష్యసృష్టి యెట్టిదియో దానికి కాలక్రమమున వచ్చిన మార్పులకు కారణము లేవియో కొంచెము మూహించెదము.

వ్యవసాయ మనఁగా మనుష్యునకుఁ గావలసిన వృక్షజాతులను జంతుజాతులను పుట్టించుకొనుట. ఇదియే గాక, వృక్షజాతులనుండియు జంతుజాతులనుండియు వచ్చు వస్తువులను అనేకరూపములుగా మార్చుచున్నట్టి

వ్యవసాయక పరిశ్రమలు కూడ వ్యవసాయమునకు సంబంధించినవియే. గంజి తీయుట, చక్కెర చేయుట, సారాయి కాచుట, జనుపనార తీయుట, కర్పూరము తీయుట, పరిమళద్రవ్యములను జేయుట, ఆకులనుండియు పూలికలనుండియు మందులను తీయుట, చమురులను తీయుట మొదలగునవి వృక్షములకు సంబంధించిన వ్యవసాయపరిశ్రమలే యైయున్నవి. తోళ్ల వ్యాపారము, పెంపుడుకుల వ్యాపారము, మాంసము, క్రొవ్వు, గ్రుడ్లు మొదలగు యనేకవ్యాపారములు కూడ జంతుసంబంధమగు వ్యవసాయపరిశ్రమలే యైయున్నవి.

వ్యవసాయవృత్తి వృద్ధిచెందుటకు అనేకశాస్త్రములు కారణములుగ యున్నవి. అనుభవము రానురాను మనుష్యులకు వృద్ధిచెందినకొలంది శాస్త్రపరిచయము వృద్ధిచెందెను. భౌమికశాస్త్రము, వాతావరణశాస్త్రము, జంతుశాస్త్రము, వృక్షశాస్త్రము, పురుగులశాస్త్రము, క్రిమికీటకాదులశాస్త్రము, రసాయనశాస్త్రము, భౌతికశాస్త్రము, ఇంకను లోహసంబంధములగు శాస్త్రములు తప్ప, తక్కిన యన్ని శాస్త్రములును వ్యవసాయవృత్తికి దోడ్పడు శాస్త్రములే. కాబట్టి వ్యవసాయమనెడి వృత్తి యొకానొక మిశ్రమశాస్త్రమనియు చెప్పవచ్చును. పైజెప్పిన శాస్త్రములను చక్కగా చదివి వ్యవసాయమును చేసికొనుట అత్యావశ్యకమగుచున్నది. ఇట్లు చేయువాడే రైతు గాని మరియొకడు రైతుగా నెన్నదగడు. రైతునకు తాను వ్యవసాయమునందు జేయు ప్రతిక్రియకును శాస్త్రము ఆధారములుగా నున్నవి. కాబట్టి శాస్త్రాధారము ననుసరించి వ్యవసాయమును నడపించువాడు కలకాలమును వృద్ధిలోనే యుండును. ఇదియే కాక రైతు తాను ఫలించు వస్తువులకు ఏకాలమున ఏదేశములలో ఏసంతలలో ఏరీతిగా తా నెక్కువ క్రయమును బొందగలుగునో దానిని దెలిసికొనుటయు ముఖ్యమై యున్నది. కాబట్టి పైజెప్పిన శాస్త్రము లన్నియు బాగుగా దెలిసిన గాని వ్యవసాయశాస్త్రము వృద్ధి చెందదు. మన దేశములో ఇట్టిశాస్త్రములందు పరిచయము బహుస్వల్పము గాన వ్యవసాయము రానురాను అణగిపోవుచున్నది. అన్యదేశములందో మనుజులు శాస్త్రములందు మునుగుచుండి తేలుచు జయమును బొందుచు అభివృద్ధిని జెందుచున్నారు. అమెరికావారును, ఫ్రాంసువారును, జర్మనీవారును, ఇంగ్లీషువారును, ఆస్ట్రేలియావారును వ్యవసాయమునందు కొలదిలేని ఘనతను వహించుచున్నారు. 12 అంగుళముల వెడల్పును 9 అంగుళముల లోతును గల చాళ్లను లాగు ఇనుపనాగళ్లను సృష్టించి గుఱ్ఱములబలముతో నాగళ్లపై నెక్కి భూమిని దున్నుచున్నారు. ఇది చాలక ఆవిరియంత్రముల మూలముగా 7 లేక 8 నాగళ్లను కలిపి ఒక్క సారిగా భూమిని పెళ్లగించుచున్నారు. దున్నిన భూమిని సవరణచేయుటకు అనేకవిధములగు యంత్రములను కనిపెట్టియున్నారు. ఏలోతున కావలయునో ఆలోతున విత్తనము వేయుటకును, ఒత్తుగా కావలసిన ఒత్తుగా వేయుటకును, పలుచగా కావలసిన పలుచగా వేయుటకును యంత్రములను కనిపెట్టియున్నారు. మరియు ఒక్కగింజ వేయు యంత్రములను, రెండుగింజలను వేయు యంత్రములను గూడ కనిపెట్టియున్నారు. కోతలు కోయు యంత్రములను, కోతలను కోసి కట్టలను కట్టు యంత్రములను, నూర్పుడుయంత్రములను, మరియు పలువిధములగు యంత్రములను కనిపెట్టియున్నారు.

దేశవాళికని విదేశీస్థితికని భూస్థితికని తగిన పైరుల జాతులను వృద్ధిచేసి, వాని విత్తనములను దీసి, రానురాను వానిని వృద్ధిచేసి, వానినుండి అమితఫలమును బొందుచున్నారు. అకాలములో కాయుటకును సాధారణకాలముకంటె తక్కువకాలములో ఫలించుటకును తగిన సదుపాయములను కనిపెట్టియున్నారు. కొన్ని కాలములలో మంచుయొక్క యుపద్రవము తగులకుండ ఫలవృక్షములను జాగరూకతతో గాచుకొనుటకు థర్మామీటరునకును అలారము గడియారమునకును సంబంధము నేర్పఱచి, తోటలలో పండుకొని ఉట్లలో వ్రేలాడగట్టియున్న బొగ్గును ముట్టించి కాకను బుట్టించి మంచును చెదరగొట్టుచున్నారు.

క్రొత్తజాతులను తమదేశములోనికి స్వీకరించుకొనుటకు అనేకశాస్త్రజ్ఞులను పరదేశములకుఁ బంపి కోట్లకొలఁది రూపాయలను కర్చుపెట్టుచున్నారు. ఈ రీతిగా అమెరికావారు తమదేశములోని యత్తిపంటను పెద్దదిగాను రసవంతముగాను జేయుటకు అత్తిపురుగును స్మర్నా దేశమునుండి తెచ్చి తోటలలో ఉంచుకొనుచున్నారు. పంటల తెగుళ్లను చీడలను తీసివేసి, వాని యుపద్రవమును తప్పించి మేలు కలిగించు పురుగులను పెంచుచున్నారు.

ఈపైఁజెప్పినవి గాక వేయువిధములయిన యేర్పాటులను జేయుచు వినుగు చెందని వ్యవసాయమును వృద్ధి చేయుచు దేశసౌఖ్యమును గనిపెట్టుచున్నారు.

మనదేశములోనో "ఎక్కడ నున్నావే గొంగళి? అంటే వేసినచోటనే యున్నానే కంబళి" అన్నలోకోక్తి ననుసరించి ఉన్నస్థితినుండి మారుటకు చెందఁజాలక యున్నాము. కొన్ని సంవత్సరములక్రిందట నేను మనరాసులో చదువుకొనుచున్నప్పుడు కట్టుచున్న రామునియిల్లు కూలి పనివాండ్రలోఁ గొందఱు క్రిందఁ బడి రాళ్లక్రిందఁ గప్పఁబడిరి. అప్పుడు ఊరంతయు గుమిగూడి 'రాళ్లను ఎత్తవలెను, పడినవారిని రక్షించవలెను' అనువారే తప్ప, ఒక్కరైనను ఒక్క రాయినైనను జేతితో నెత్తి ఆవలఁ బడవైచినవారు కారు. ఈరీతినే మనదేశములోఁ జదువుకొన్నవారందఱును ప్లాట్‌ఫారముల మీఁద బెకబెకలాడుట తప్ప క్రియలయందు శూన్యులు. వ్యవసాయము మనదేశములో అభివృద్ధిచెందక దేశము క్షామములకు లోనగుటను చూచి, ఘనతవహించిన మన గవర్నమెంటువారు దేశోపకారముకొఱకు వ్యవసాయశాఖను సృష్టిచేసి వీలయినంతవఱకు ఉపకారము చేయుచున్నారు. కోయంబత్తూరులో వ్యవసాయకళాశాలను నేర్పఱచి పిల్లలకుఁ జదువు నేర్పుచున్నారు. కోయంబత్తూరు, తాలిపరంబా, పాలూరు, మంగనెల్లూరు, కోయలపట్టి, హాగరి, నందియాల, సిరవళ్ల, చామర్లకోట, అనకాపల్లి మొదలగు గ్రామములలో పరిశోధనస్థానముల నేర్పఱచి రయితులకు అవసరమయిన సంగతులను నేర్పుచున్నారు. చెఱుకుజాతులలో శ్రేష్ఠమైన జాతులను దెచ్చి గోదావరి, కృష్ణా, దక్షిణార్కాటు జిల్లాలలో స్థాపించిరి. మాగాణులలో ఒంటికఱ్ఱి యూడ్పును నేర్పుచున్నారు. నష్టావష్టము ఎడతెగని వరిసాగుచేత క్షీణించుచున్న భూములలో జనుము, వెంపలి, పిలుసు మొదలగు ఆకుపైరులను పెంచి దున్నుకొనుమని చెప్పుచున్నారు. కావలసిన విత్తనములను కొన్నధరలకే రయితుల కిచ్చుచున్నారు. ప్రత్తిపైరులలో మంచివిత్తనములను ఎత్తి రయితులు భూములలో వేసికొనుటకు పంచిపెట్టుచున్నారు. దక్షిణజిల్లాలలో ఎచ్. సి. సాంప్సన్ దొరగారు కరంగన్నిప్రత్తిని, ఉత్తరజిల్లాలలో జి. ఆర్. హిల్సన్ దొరగారు నెల్లప్రత్తిని సృష్టిచేసి ప్రజల కిచ్చుచున్నారు. వ్యవసాయశాఖవారి సహాయమువల్ల కంబోడియాప్రత్తి చెన్నరాష్ట్రమంతటను వ్యాపించి పెక్కు బీదలను వారిఋణములనుండి తప్పించినది. కాని, అజ్ఞానముచేతను ధనాపేక్షచేతను ఈప్రత్తిని అన్ని భూములలోను వేయుటవల్ల కొంత క్షీణించి ఫలము తగ్గుచున్నట్లు కనఁబడుచున్నది. ఇంకను కోయంబత్తూరులో పరిశోధనాలయము మను నొక శాఖను పెట్టి అనేక మార్గములను వెలపుచేయుచు పురుగులశాస్త్రములలోను, క్రిమికీటకశాస్త్రములలోను, వృక్షశాస్త్రములలోను, పైరులలోను పరిశోధనలు చేయుటకును క్రొత్త సంగతులను గనిపెట్టుటకును విద్వాంసులను నియమించియున్నారు. ఈరీతిని అనేకవిధముల ధనమును వ్యయపఱచి వ్యవసాయశాఖ నేర్పఱచిన గవర్నమెంటు వారికి మన మందఱము కృతజ్ఞులము. వారికిఁ దోడ్పడి సహాయము చేయుట మన యొక్క ముఖ్యకర్తవ్యమై యున్నది.

రయితు బీదవాఁడు. ఇతఁడు పరిశోధనలను జేయ శక్తిగలవాఁడు కాఁడు; శాస్త్రములను జదువుకొన్నవాఁడు గాఁడు; చదువు లేనందున అతనివృత్తి యేవిధముగా వృద్ధియగుచున్నదో దానిని పరిశోధించుటకును గ్రుడ్డివాఁడుగా నున్నాఁడు. కాఁబట్టి యిట్టి బీదరయితునకు మన మహారాజులు, దేశముఖులు, లాయర్లు,

స్త్రీడన్లు, షట్టాదార్లు, మిట్టాదార్లు మొదలగునారంద ఱును ప్రస్తుత ఫలము కావలసినప్పుడు తక్కువవడ్డీకిచ్చుచు, వ్యవసాయశాఖవారు పరిశోధించి తెచ్చిన సంగతులను రహితులకు గ్రామములలో నిదర్శనపూర్వకముగ తెలియఁజేయుచు, రహితులకుఁ గావలసిన సహాయము చేయుచు వచ్చినచో, మన దేశ సుభిక్షవృద్ధిలోనికి వచ్చును.

ప్రస్తుతము మన దేశములో వ్యవసాయము ఏయేవిధములుగా వృద్ధిని బొందఁగలదో ఆ మార్గములను సంగ్రహముగా నుడివెదను.

రహితునకు విద్య యవశ్యము. విద్యవలన శాస్త్ర పరిచితి గలుగును. దీనిచే క్రొత్తసంగతులను తెలిసికొనుటకు హెచ్చరిక పుట్టును. ఇదియే యభివృద్ధికి కారణము.

గొప్పగొప్ప మిరాసీదార్లును, మిట్టాదార్లును, జమీన్దార్లును పట్టణములను విడిచిపెట్టి తమతమ గ్రామములకుఁ బోయి మేడలను మిద్దెలను గట్టుకొని నివసించుచు తమ రహితులఁ జేరఁదీసి వారికి కావలసిన సదుపాయములను జేయుచు వారు చేయు కృషిఫలమును అనుభవించుట యుక్తము. ప్రస్తుతము పట్టణములలో నుండి, గ్రామములలో మేనేజరులను బెట్టి కార్యము నిర్వహించుకొను ప్రయత్నములవల్ల, భూములు పాడగుచున్నవి ; ఫలమును తగ్గుచున్నది. డబ్బుగలవారగుటచేత, ఈ మిరాసీదార్లును, మిట్టాదార్లును వ్యవసాయశాస్త్రమును జదివి తా మనుష్ఠించుట ముఖ్యావశ్యము.

వ్యవసాయసంబంధమగు పరిశోధనస్థలములు పెక్కులు కావలయును; జిల్లాజిల్లాకును ఒక్కటియైనను నుండవలయును. గవర్నమెంటువారు వీలయినంతవఱకు స్థాపించిరి; ఇంకను మరికొన్నిటిని స్థాపించుటకు ప్రయత్నించుచున్నారు.

వ్యవసాయపుసంఘములను ప్రజలు స్థాపింపవలయును. ప్రస్తుత మక్కడక్కడ నుండెడలికి వ్యవసాయసంఘములు నెలకొలుపఁబడినవి. వీనికి జిల్లాకలెక్టరులు సాధారణముగా అగ్రాసనాధిపతులుగా నున్నారు. అనేకములగు నితరకార్యముల తొందరలవల్ల వీరు వ్యవసాయమున రహితునకు తగిన సహాయము చేయుటకవకాశము దొరకుట లేదు. ఈ సంఘముల మెంబర్లెవ్వరో లాయర్లు, పింఛనుపుచ్చుకొన్న పెద్ద పెద్ద యుద్యోగస్థులు. వీరి జరీతలపాగాలు వీరి దుస్తులు వీరి యాడంబరములు వీరిమాటలు రహితును బెదరఁగొట్టునవియే గాని రహితునకు హితోపదేశము నిచ్చునవి కావు. వీరికి దానిమ్మపండ్లకు ఎరువులు కావలయును; పుష్పజాతులకుచికిత్సలుకావలయును. ఇట్టియుపయోగకరము కాని జిల్లా వ్యవసాయ సంఘములను నెలకొలుపుటకన్న గ్రామవ్యవసాయసంఘములను స్థాపించి సహకారపద్ధతుల ననుసరించి బాగుగాఁ దెలిసిన రహితులను మెంబర్లగుటకు హెచ్చరించుట దేశక్షేమమునకు ముఖ్యము. ఇట్టి సంఘములలో శ్రద్ధవహించిన విద్యగలవారు గూడ రహితులతో సమానముగఁ గూర్చుండి ఈ దిగువ నుదహరించు వ్యవసాయాంశములను కొన్నిటిని రహితులకుఁ జెప్పినచో వ్యవసాయ మభివృద్ధిచెందఁగలదు :—

1. చవుడుభూములను బాగుచేసికొనుట, వ్యవసాయశాఖవారు 1912-వ సంవత్సరమున ప్రకటించిన నెం 1 రు కరపత్రమును జదివినచోఁ, దెలియును.

2. పశువుల యెరువులను కాల్పకుండ జాగ్రత్త చేసి దానితో ఆకు అలము చొప్ప మన్ను మొదలగునవి చేర్చి పూడ్చిపెట్టి కొంచెము నీరుపెట్టి మంచి యెరువుగా మగ్గునట్లు చేసికొనినచో, దేశములోని యెరువులను వృద్ధిచేయవచ్చును.

3. కొన్నికొన్ని మ్యునిసిపాలిటీలలో ఊరికుప్ప వ్యర్థముగా పోవుచున్నది. దీనిని జాగ్రత్తచేసి మంచి యెరువుగాఁ జేసికొనవచ్చును. బాపట్లలో రివరెండు జి. ఎన్. తామ్సన్ దొరవారు కుప్ప నంతయు జాగ్రత్త చేసి గోతులలో పాతిపెట్టి, తగిన మన్ను చెత్త మొదలగువానిని జేర్చి అప్పుడప్పు డెండకుండ నీరుపెట్టుచు మంచియెరు వగునట్లు మగ్గఁబెట్టి ఆ యెరువులవల్ల చవిటి

పల్లపుభూములను బాగుపఱచి వానిని మంచి మాగాణి స్థితిలోనికిఁ దెచ్చినారు.

4. గ్రామాదులలోఁ జచ్చు పశువులయెముక లన్నియును మాదిగలమూలముగా తురకలచేతిలోఁ బడి పరదేశములకుఁ బోవుచున్నవి. వీనిని గ్రామస్థులే స్వాధీనపఱచుకొనుట అతిసులభము. కొన్నికొన్ని గ్రామములను సంఘములుగాఁ జేర్చి, చిన్నయంత్రములతో వానిని బొడిచేసికొని ఆపొడినే యెరువుగా నుపయోగింపవచ్చును.

5. రహితు బీదవాఁడగుటవల్ల గొప్పగొప్ప వ్యవసాయపుఁ బనిముట్లను కొనుటకు శక్తి గలవాఁడు గాఁడు. సాధ్యమగునంతవఱకు తక్కువ క్రయమునకు వచ్చెడి యినుపనాగళ్లను అమర్చవలయును. ఇట్టి నూర్పు యంత్రములను చెఱకు యంత్రములను మన దేశములోనే చేసికొనవచ్చును. పెద్దపెద్దయుపకరణములు కావలయునన్నచో, అయిదారు గ్రామములవారు చేరి తెప్పించుకొని గాని, ఏదోయొక సంఘమునుమూలముగా తెప్పించి రహితున కిచ్చి గాని యుపయోగింపవచ్చును.

6. మన దేశములోని విత్తనములు రానురాను క్షీణించుచున్నవి. మంచివిత్తనముల నెత్తి రహితుల కిచ్చు సంఘములు కొన్ని యేర్పడినఁ గాని వ్యవసాయ ఫలము వృద్ధిచెందదు. వ్యవసాయశాఖవారు దీనిలో వీలగునంతవఱకు పనిచేయుచున్నారు. శ్రద్ధవహించిన కొన్ని సంఘము లేర్పడినఁ గాని త్వరగా వృద్ధిలోనికి రానేరదు.

ఇంకను అనేకవిషయములలో శ్రద్ధవహించినవారు వ్యవసాయమును వృద్ధిచేయవచ్చును. వాని నన్నిటిని ఇచ్చటఁ జెప్పుట కవకాశ ముండదు.

తుదవఱకు దీనిని జదివినవారికి వ్యవసాయము వృత్తులలోని కెల్ల ఆదివృత్తి యనియు, ఇది లేనిది ప్రపంచము సాగదనియు, దీనిని సాధించిఁ గాని ప్రజలకు క్షేమము గలుగదనియు తెలియును. భూమిని జీల్చి ప్రపంచమును పోషించుచున్న రహితును మన మాదఱము కాపాడవలయును. ప్రస్తుతము చక్కఁగాఁ జదువుకొన్నవారు, వ్యవసాయమును దప్ప, ఇతరవృత్తులం దెల్ల ప్రవేశించుచున్నారు. ఇట్లు ప్రవేశించి రహితుయొక్క ధనమును ముఖ్యముగా తమసౌఖ్యముకొఱకుపయోగించు పెద్దమనుష్యులు, దేశక్షేమముకొఱకును వృద్ధికొఱకును పాటుపడుచున్న అనేక సంఘములలోఁ జేరుచున్నప్పటికిని, రహితువృద్ధికొఱకు ఏమాత్రమును శ్రద్ధపుచ్చుకొన్నట్లు కనుపించదు. ఇది మాని, అందఱికి నాధారమగు రహితుయొక్క యభివృద్ధి గమనింపకుండుట మిక్కిలి వ్యసనకరము.

శ్రీ గోపాలకృష్ణగోకులనిర్యాణతారావళి

గో. రమాకాంతాచార్యులుగారు

కడుపునఁ గంటివి మొదటినో కారణజన్ముల లోకమాన్యులౌ
కొడుకుల; నందు నెవ్వరును గోకులకృష్ణుని కీడునత్తురే?
కడుపునఁ జిచ్చుపెట్టి చనెఁ, గంటికిఁ గుంచెడు గాఁగ నేడ్చినన్
బడయఁగలావె క్రమ్మరను భారతమాతరొ! యింక నాతనిన్? 1

చ. వయసునఁ జిన్న యయ్యును భవత్సుతత్వములందు సద్గుణో
దయుఁ డయి సర్వభూతహితతత్పరుఁడై భవదంఘ్రిపద్మసే
వ యనఁ దలన్ ధరించి తన ప్రాణము లర్పణచేసె భక్తి న
ట్టి యమితమాతృవత్సలుఁ గడింతుమె యెన్నటికైన? నమ్మరో! 2

ఉ. ఎందఱో నాకలోకమున కేగిరి సీతనయుల్ ధురంధరుల్,
హిందువు లేతదర్థముగ నేడ్చిరి; గోకులకృష్ణుఁ డేగ, నే
మందును? జక్రవర్తిమొద లంత్యజుదాఁక సమస్తమానవుల్
కుందుచునున్న వా రతనికోసము; తన్మహిమం బదెట్టిదో? 3

ఉ. పిల్లలకోడి వీ; పౌరులపిల్లల కోడి, భవత్సుతుల్ సిరుల్
కొల్లఁగ నున్న విశ్వధనకోశమునం జొరలేని వేళ, భీ
తిల్లకుఁ డంచు వారి కొక తన్నును జూపిన ధీరుఁ డేగ; ని
పిల్లల కింక దిక్కెవరు? వేఱుగ నన్యగు దేవుఁ డొక్కఁడే. 4

ఉ. లేరె సురేంద్రవైభవులు లేరె సునీతిలకుల్ జగన్మనో
హారిసరస్వతీరసవిహారులు లేరె వివేకమండితుల్
లేరె నరేంద్రచంద్రులును లెక్కకు నొక్కఁడె గాని శ్రీమహా
భాగవతోత్తముం గృష్ణునలెఁ బ్రాజ్ఞుఁడు గోకులకృష్ణుఁ డమ్మరో! 5

ఉ. సందియ మేల కృష్ణుఁ డగు సర్వవిధంబుల నెంచి చూడ నా
యందము చందముం గనిన నాతఁడె జ్ఞప్తికి వచ్చుఁ గాని శ్రీ
నందసుతుండు చాలఁడు గుణంబుల నేకసతీవ్రతంబునన్
నందసుతుండు గాఁడు రఘునందనుఁ డాతని కీడు తల్లిరో! 6

శా. గీతాశాస్త్రపయోధివీచికలలోఁ గ్రీడించినా రెందఱో
ఖ్యాతిన్ దన్నవనీత మొక్కరికిఁ జిక్కన్ లేదు శ్రీకృష్ణగీ
తాతాత్పర్యము కర్మయోగ మని స్వార్థత్యాగి యై దేశసే
వాతంత్రజ్ఞుఁడు గోకులుం డలరె యావజ్జీవకర్మిష్ఠుఁడై. 7

ఉ. కర్మము జ్ఞానగర్భ మగు జ్ఞానము భక్తిరసప్రగర్భ, మీ
మర్మ మెఱుంగ కున్న ఋజుమార్గమునం జన దాత్మ; కర్మమున్
నిర్మలబుద్ధిఁ జేసెడు మనీషులు లోకహితాభిలాషు; లీ
ధర్మము వృద్ధి చెందక యధర్మ మడంగి దడంగ దమ్మరో! ౮

శా. హిందూనూత్నయుగోదయార్కసుషమాదృప్యన్మహాదేవగో
విందశ్రీరణదేవదేశికపదస్వీకారలబ్ధాఖిలా
స్పందజ్ఞానధనుండు గోకులుఁడు, తద్జ్ఞానంబు సామాన్యమే ?
మందప్రజ్ఞుల కందరాదు తదసామాన్యాంతరార్థధ్వనుల్. ౯

మ. ఘనగంగాలహరీతరంగవిలుఠద్గంభీరవాగ్గుంభజృం
భణ దేశీయసభాగ్రపీఠపతి యై భాషింప, సామ్రాజ్యశా
సననిర్మాణసభాంతరాళమున శాస్త్రిశ్రీఁ బోరాడఁ గాం
చినవా రెవ్వరు విస్మరింపరుసుమీ శ్రీకృష్ణగోపాలునిన్. 10

ఉ. పాలకపాల్యబంధపరిపాలనమంత్రవిమర్శదీర్ఘదృ
క్శాలి నరాంగ్లరాజ్యహితకాంక్షి స్వదేశజనోపకారదీ
క్షాలలితాంతరంగుఁ డని చాటిరి ముప్వురు హైందవప్రభుల్
చాలదె నీ తనూజుఁ డగు జన్మము నెత్తినదాని? కమ్మరో! 11

మ. అతికారుణ్యము నిమ్నజాతిపయి, విద్యాహీనులైనన్ బను
ప్రతతిం బోలుచు రాచు రాట్సభలఁ దత్పక్షంబు వాదించి యీ
ప్రతతాసేతుహిమాద్రిమధ్యప్రజకున్ బ్రారంభవిద్యామహా
న్నతి నర్థించెను జక్రవర్తి వలనన్, సాధించెఁ దత్సమ్మతిన్. 12

మ. తరమే యెవ్వరికే నెఱుంగ భగవత్సంకల్పముల్? గోకులున్
హరియించెన్ సుకృతీ గతాయు వను వాక్యంబే ఫలింపన్; జగ
ద్భరణం బెట్టులొ ధీరు లందఱి హరింపన్? మర్చెనో యద్యదా
చరతి శ్రేష్ఠ యటన్న సూక్తిని? జగత్సామ్రాజ్యమే యొల్లఁడో! 13

ఉ. వేలకువేల్ గణింపఁగల విద్యలు నేర్చినవాఁడు, చాలియున్
జాలని వేతనంబునను సల్పెను జీవనయాత్ర పేదవి
ద్యాలయమందుఁ; బేద యన నాస్తికభాగము గాని దానినిన్
బోలునె యేకళానిలయముల్ ప్రతిభానవశక్తిసంపదన్ ? 14

మ. తులసీదాసును రామదాసు నను భక్తుల్ పుట్టి రెచ్చోట, వి
ఠ్ఠలభక్తిన్ దరియించి రెచ్చట నఖండజ్ఞానవైరాగ్యని
ష్ఠులు లై, యట్టి పవిత్రదేశమునఁ దా జన్మించె గోపాలకృ
ష్ణుఁడు; వైరాగ్యపయోధి యైన నతఁడే శుద్ధప్రపన్నాత్ముఁ డై ? 15

శా. ముందుం వెన్కయుఁ జూడకుండఁగను నెప్డుం జేయఁ డెక్కార్య మే
మందుం దత్ప్రభుభక్తి భూతదయ; నిత్యక్షేమ మీరీతి న
బ్బుం దేశంబున కెంచు సర్వవిషయంబుల్ నిర్వహింపంగ శ్రీ
హిందూసేవకసంఘముం నిలిపెఁ దానే నాయకుండై దానికిన్. 16

ఉ. ఎన్ని యుగంబుఁ గణించి ధరియించెదవో కాలభుజంగ! యూదలన్
భిన్నఫణాసహస్రపృథుపీఠుల నుజ్జ్వలితనరత్నముల్ ?
తన్నవకాంతిపూరములు దక్కను ఘోటకిలోక మే మగున్ ?
గన్నులలో నీనులో కొంత గ్రక్కియుంచిన నిల్ల చేయుదే ? 17

మ. జననీ! లోకమునం బ్రవృద్ధిలు జరాజాడ్యంబులం జిక్కి యీ
తనువుం బాసి ముకుందపాదములఁ జేరం సిద్ధులై యుండ, వా
రిని గాదంచు జగద్ధితాచరణపూర్తిం జేయనీకుండ జ
న్మసమం దుండిన యుట్టి కృష్ణుఁ గొనిపోవన్ న్యాయమే మిత్తికిన్ ? 18

శా. ఆపత్కాలము తల్లి! మాకిది మహాయాసంబు ప్రాప్తించె మా
గోపాలుం భగవంతుఁ దేతలఁపునం గొంపోయెనో గాని తా
మాపత్కంబును బాసి దేవసభలో మాల్గాంచి సామ్రాజ్యమున్
గాపాడంగలవాఁ డతండు పరలోకంబందు సౌభ్రాతృతన్. 19

ఉ. ఏమి హరింపఁగల్గితి? వినీ! పచియింపు మకాలమృత్యువా!
యీ మహనీయు దేహమున నస్థులు చర్మము రక్తమాంసముల్
పాముకొనంగ వచ్చెనె ఫలంబు? తదాత్మపవిత్రసౌరభ
స్తోమము సోఁకెనే నతని కోలికిఁ బోదువ నాల్క లాస్పుచున్ ? 20

మ. అదియుం దక్కెనె నీకు; నస్థికలు గంగాంతర్జలంబందు శి
ష్యవరుల్ కల్పఁ బ్రయోగ నెల్లిరగదా! చర్మంబు రక్తంబు మాం
సవసాదుల్ పుపహాపురంబునను భస్మంబయ్యెఁ; దత్ఖ్యాతిసో
నవహిందూజనభవ్యభూతికి ననంతత్వప్రదంబయ్యెడిన్ ! 21

ఉ. భీరులు నాస్తికాగ్రణులు భీతిని జెందెద రోసి మృత్యువా!
నారకలోక మేగెదు జనంబులు నీ యధికారధాటికిన్ ;
ధీరులు కర్మయోగులు సధీనులు గా, రిలనీదుమాఁపుపై
స్వారి యొనర్చి పోవుదురు శాశ్వతలోకము ముక్తసంగులై. 22

శా. గంగాదేవిరో! నీ జలంబులను గ్రుంకం బున్నమ న్నాటకు
ప్పొంగుం నామది; యోగశాంతియుతు మహాత్ముల్ నీదుగర్భంబులో
నంగం బస్థులు దాఁచి వెళ్ళిరి, తదీయాసూనసంగంబునన్
మాంగళ్యం బగు నీశరీరమును నస్మద్దేహచైతన్యముల్. 23

మ. అలుకా పల్కవదేన్ని పిల్పులకుఁ? బోవా పిల్చుచున్నారు ని
ర్మలసామ్రాజ్యసభాసదుల్ ప్రథితమీమాంసాసభాసభ్యులున్ ?
నిలుచున్ నీ వట కేగకున్నఁ బను లోసీతిజ్ఞ! ప్రార్థించినన్
బలుకన్ రాదటె మౌనముద్ర ధరియింపన్ బాడిగే యిత్తఱిన్ ? 24

చ. అశరణ లై భవత్సుతలు హా యని యేడ్చుచునున్న వారు; నీ
విశదవచస్సుధావిహృతి వీనుల కెక్కెడి దింక నంచు నీ
యశము దలంచి శిష్యజను లక్కట! కుందుచునున్నవారు; తా
మశనము మానినారు ప్రజ లందఱుఁ; బల్కఁగరాదె? గోకులా! 25

ఉ. సోదరులార! లెండు మన శోకము దా వినునేమొ గాని యీ
గోదసి వానిపల్కులకు రూక్షము చేరఁగనీదు వీనులన్;
వాదుల మాని యిం కతని పాదముఁ బట్టి చరింత మాపయిన్
భేదముఁ బుట్టనీయఁడు సుమీ మన దిక్కగు శ్రీనివాసుఁడే. 26

ఉ. శ్రీ కరసద్గుణార్ణవుఁ డశేషజగద్భరణైకదక్షుఁ డ
ప్రాకృతదివ్యమంగళవిరాట్పురుషుండు విశుద్ధమూర్తి య
స్తోకవిలాసబుద్ధిమహితుండు కృపారసికాంతరంగుఁ డై
గోకులకృష్ణు నాత్మకును గూర్చుఁ బ్రశాంతరసానుభూతినిన్. 27

రజస్వలా వివాహములు

వల్లూరి సూర్యనారాయణరావు గారు

వీనిని శాస్త్రములు నిషేధించినను, నిషేధింపకపోయినను, ఇవి జరగించుటవలన గొప్ప సాదిత్యము వచ్చుననిగాని, దేశమునకు అరిష్టము వచ్చుననిగాని నా యభిప్రాయము కాదు. పూర్వము మనశాస్త్రములు నిజముగా వీనిని నిషేధించినను, సంఘమునకు సంబంధించిన వగుటచేత, సంఘాభివృద్ధి కనుకూలముగ నున్నయెడల, వీనిలో మార్పులు చేసికొనవలసినదే. కాబట్టి ముఖ్యముగా మన మాలోచించుకొనవలసిన విషయము : ఈ సంస్కరణమును హిందూ సభ్యతలో చొప్పించుట అవసరమా ? ఇది మన కిష్టమైనయెడల, చొప్పించుటకు మార్గ మెద్ది? ఈవిషయములలో వాదనలు రెండు తరగతులుగ భాగింపవచ్చును—— (1) హేతువాదము (2) కులక్రమాగతమైన భావనవాదము.

హేతువాదము

(ఎ) చిన్నపిల్లలకు పెండ్లిండ్లు చేసినయెడల వారిలో గండములు మెండు గనుక వారికి వైధవ్యము రావచ్చును. కాబట్టి పురుషులకు ఇరువదియైదు సంవత్సరములకుపైన, పూర్వకాలమునందువలెనే, పెండ్లి చేసినయెడల, బాలవితంతువులు తగ్గుదురు. వధూవరులకు వయస్సులో మిగుల వ్యత్యాసము ముండఁగూడదు గనుక, ఆడుపిల్లలకుం గూడ 18 సంవత్సరములు దాటిన తరువాతనే వివాహము చేయుట న్యాయము.

(బి) ఆడుపిల్లలకు 18 సంవత్సరముల తరువాతనే గర్భోత్పత్తి కలుగుట మంచి దనియు, ఈలోపుగ వారికి పురుషునితో సంసర్గము కలిగినయెడల వారి శరీరపాటవమునకు మిక్కిలి నష్ట మనియు, బలశాలులగు పిల్లలు కలుగ రనియు మన శారీరకశాస్త్రములు కూడ ఘోషించుచున్నవి. కనుక ఆడుపిల్లలు మేజర్లయిన తరువాతనే వివాహమాడవలెను.

(సి) సంఘాభివృద్ధికి స్త్రీవిద్య మూలము గనుక మగపిల్లలవలె, స్త్రీలకుగూడ కనీసము 18 సంవత్సరముల వయస్సు వచ్చువఱకైనను విద్య నేర్పనియెడల, వారు నిజముగా సంఘాభివృద్ధికి ఉపయోగింపరు. ఈలోపుగ వివాహముచేసినయెడల, వారి విద్యకు భంగము కలుగును. ఇప్పటి మిడిమిడి జ్ఞానమువలన స్త్రీల కెంతమాత్రము లాభము లేదు.

(డి) ఆడుపిల్లలను బాగుగ చదివించి జ్ఞానవతులుగ చేసి వయసు వచ్చిన తరువాత పెండ్లిచేసినయెడల కన్యావరశుల్కములు మొదలగు దురాచారము లడుగంటును.

(ఇ) వివాహ సంబంధము మిక్కిలి పవిత్రమైనది, వధూవరులు యావజ్జీవము త్రెంపఁగూడనిది గనుకనే, వారియుభయుల యిష్టమునుబట్టి వివాహము చేయవలయును. ఇట్టి వివాహమునకు ఉభయులు మేజరులై యుండవలెను. స్వయంవరమే నిజమైన వివాహము. ఉభయులకు ఒండొరులయందు అత్యంతప్రేమ జనించుటకు వారు వివాహమునకు ముందు సమావేశమగుచుండు దినములే వారికి సుదినములు, ఎప్పటికిని మఱపురానివి.

(ఎఫ్) పురుషుఁడును, స్త్రీయును సమాన స్వాతంత్ర్యము అన్నివిషయములలోను కలిగియుండవలసినది. ఉభయులలోనుండు ఆత్మ ఒక్కటే. ఉభయులు సమానముగ జ్ఞానవంతులగుట యీశ్వరోద్దేశము. పురుషుఁడుగాని స్త్రీగాని తనయిష్టము వచ్చినపుడు వివాహము చేసికొనవచ్చును; లేదా బొత్తిగ మానివేసి బ్రహ్మచర్యమున నుండవచ్చును. వివాహము జరగినతరువాత ఉభయులకు ఏకారణమువలననైనను, ఒకరియం దొకరికి అనిష్టము జనించినయెడల వారు తమవివాహబంధమును త్రెంపివేయవచ్చును. అట్లు వారి కధికారము లేనియెడల వారు యావజ్జీవము దుఃఖసముద్రము పాలగు

దురు. కాఁబట్టి ఉభయులు ముందుగా కొంతకాలము దీర్ఘాలోచనచేసి, ఒకరిమంచిచెడ్డలు ఒకరు తెలిసికొని, మిక్కిలిస్నేహము కలసినతరువాతనే వివాహమాడుట కంగీకరించవలయును. ఇదియే స్వభావసిద్ధము.

కులక్రమాగతమైన భావనవాదము

పైన చెప్పిన హేతువాదము నంతయు అంగీకరించినను, అట్టి వివాహములు చేయుటకు జనసామాన్యమునకు మన సొప్పకున్నది. యువతీ వివాహములు ఆచరణలోనున్న పాశ్చాత్యదేశములవారి చర్య గమనింపఁగా, అవి మనకు పనికిరావని వీరి యభిప్రాయము. దీనిని గురించి కొంత వివరించెదను.

ఆఁడుపిల్లలను పెద్దవాండ్రనుచేసి వివాహములు జరిగించినయెడల, వారియిష్టప్రకారము భర్తలను సంపాదించుకొనుటకు వారిని విడిచివేయవలెను; లేదా క్షత్రియులలోవలె వారికి ఘోషాయైనను ఏర్పఱుపవలెను. ఈ రెండుమార్గములును సంఘమునకు అనర్థదాయకములే. పాశ్చాత్యులలో స్త్రీస్వాతంత్ర్యమువలన ఎందఱు వివాహమునకు ముందు తమ ప్రియులచేత మోసపుచ్చఁబడిరో, వివాహమైన తరువాత వివాహబంధమును ఎందఱు త్రెంపవలసివచ్చుచున్నదో, ఎంతమంది తల్లిదండ్రులను అక్కచెల్లెండ్రను దుఃఖసాగరములో ముంచుచున్నారో, ఆదేశములను చూచివచ్చినవారేగాక, వారి వార్తాపత్రికలను స్వభావ వర్ణనలతో నిండిన వారి నవలలను చదువుచున్నవారు కూడ గ్రహింపఁగలరు.

మన సంఘములో కొన్ని చెడుగు లుండవచ్చును గాని, పాశ్చాత్యసంఘములలో కూడ అనేకము లున్నవి. కాఁబట్టి మన యాచారములను త్యజించి వారి యాచారములను మన కాదర్శములుగ పెట్టుకొనఁగూడదు. వధూవరుల కనిష్టము కలిగినంతమాత్రముననే వివాహబంధమును త్రెంపవచ్చునని కొన్ని పాశ్చాత్య దేశములలో చట్టములు వెలువడుచున్నవి. వివాహసమయములో, పెనిమిటిని ప్రేమించెదనుగాని అనువర్తినిగా నుండెదనని ప్రమాణముచేయనని నిరాకరించు స్త్రీలు బయలుదేఱుచున్నారు. స్త్రీలు తమ పిల్లలకు పాలిచ్చుటలేదు; పురుషులతో సమానమగు హక్కులకు పోరాడుచున్నారు; తమరు నాటకములు విందులు మొదలగువానికి స్వేచ్ఛగా రాత్రింబగళ్లు పోకుండ ఆటంకము కలుగుననియు, తమ యౌవనమునకు భంగము కలుగుననియు, తమకు పిల్లలు కలుగకుండ ననేకోపాయములను కనిపెట్టుచున్నారు. అక్కడి మగవారు, తమ భార్యలను పరపురుషులు ముట్టుకొన్నను వారిని వాహ్యాళికి తమతో తీసికొనిపోవుచున్నను, వారియందు ఏవిధమైన దురభిప్రాయమును కలిగియుండఁగూడదు. భార్య పరపురుషునితో మాటలాడుచున్నపుడు భర్త నడుమ వచ్చి వారి రహస్యపుమాటలను వినఁగూడదు. భార్యాభర్తలలో ఎవరికి ఎక్కడనుండి ఏయుత్తరము వచ్చినను, ఒకరిది ఒకరు విప్పి చదువఁగూడదు. ఇంటికి స్త్రీయే యజమానిని. స్త్రీని పైకియును మిక్కిలి గౌరవింపక తప్పదు. స్త్రీని ముందుగ బండిలో నెక్కించుటయు, కూర్చుండఁబెట్టుటయు తరువాతనే పురుషుఁడు కూర్చుండుటయు న్యాయము. తమభార్యలు పరపురుషులతోనే నాట్యము సేయవలయును. ఇట్టి పనులు సామాన్యముగ జరుగుచున్నను స్త్రీల పాతివ్రత్యమునకు ఏ విధమైన భంగము కలుగుచుండదని పాశ్చాత్యులు నొక్కి చెప్పెదరు. దీనిలో నెంత సత్యమున్నదో మనము చెప్పలేము గాని, మన మనస్సులకు ఆ యవస్థలలో పాతివ్రత్యము నిలుపుకొనుట స్వభావవిరుద్ధమని తోఁచకమానదు. పాతివ్రత్యమునకు భంగముకలిగినపుడు తాము వివాహబంధమును త్రెంపివేయఁగలమనివారు చెప్పెదరుకాని, భార్యాభర్తలు కోర్టుల కెక్కి, ఒకరిమీఁద నొకరు నిందల నారోపించి, తుదకు ఒకానొకప్పుడు వానిని ఋజువుపఱచుకొనలేక, క్షమాపణచేసికొనుటయో లేక యావజ్జీవము తిరిగి వివాహము చేసికొనకుండ వేఱువేఱుగ నుండుటయో తటస్థించుచుండును. వీని కన్నిటికిని ఒప్పుకొనువారు యువతీ వివాహముల నాచరణలోనికి తెచ్చుకొనుట కెంతమాత్రము మనము అభ్యంతరము పెట్టఁగూడదు. తక్కినవారి విషయమై ఆలోచింతము.

యువతీ వివాహములు చేసినంత మాత్రమున,

మనలో పైన చెప్పినబాధలు రాకపోవచ్చుననియు, మన కనుశ్రుతముగ వచ్చుచున్న జాతీయభావనలనుబట్టి మన స్త్రీలు నడచుకొనెదరనియు కొందఱు చెప్పెదరు. ఇది కేవలము వారియూహ. మఱికొందఱు ఈ యూహతో నేకీభవింపక వివాహవిషయములలో కొంత సడలివదలఁగానే క్రమక్రమముగ నన్నియు సంస్కారములు వాటిల్లునని అభిప్రాయపడుచున్నారు. హేతువాదము చేయువారు మనసంఘములో ఇప్పుడున్న కొన్ని యిబ్బందులను తొలఁగించి, మరి కొన్ని బాధలను కలిగించుచున్నారు. ప్రతిసంఘములో కొన్ని దురాచారములవలన కొన్ని కష్టము లుండుట తప్పదు. కనుక ఆ దురాచారములను మార్చునపుడు, నూతనాచారములవలన నెక్కువ బాధలు కలుగవని చూపించుటకు హేతువాదులమీఁదనే ఋజువుభారము పడవలసియున్నది.

పండ్రెండు సంవత్సరముల పిల్లను ఇరువది సంవత్సరముల వయసుగల పిల్లవానికి వివాహము చేయుచునే యున్నారు. నిషేకము మరి నాలుగు సంవత్సరముల వఱకు ఆఁపినయెడల, ఎట్టి యిబ్బందులు కలుగింపవు. ఈనాలుగుసంవత్సరములలో ఉభయులు పండుగలకు వచ్చుచు పోవుచుండుటచేత, ఒకరియెడల నొకరికి ప్రేమ వృద్ధియగుచు, గర్భాధానసమయమునకు వారు చిరపరిచితులుగా నుందురుగాని, సీమలోనున్న మన క్షత్రియులు మొదలగువారిలోవలె ముక్కుమొగ మెఱుఁగనివారుగ నుండరు. మనము వివాహముచేసికొన్న వారిని మనచిన్నతనమునుండి ప్రేమించుటకు నేర్చుకొనెదము. పాశ్చాత్యులలో తమరు ప్రేమించినవారినే వివాహము చేసికొనెదరు. ఈరెండు ఆచారములను బాగుగ గ్రహించిన నివేదిత యను పాశ్చాత్యస్త్రీ వ్రాసిన (Web of Indian Life) "భారతీయ జీవితతంతుసమితి" యను పుస్తకమును ప్రతివారును చదువవలయును. దానిలో మనయాచారమే యుత్కృష్టమని సహేతుకముగ వ్రాసియున్నది. కాఁబట్టి మనలో వియ్యంకులు బుద్ధిమంతులైనయెడల రజస్వలలైనను కాకపోయినను 12 సంవత్సరములు వచ్చిన తరువాత పెండ్లియైన తమ బిడ్డకు మూఁడునాలుగు సంవత్సరములవఱకు నిషేకము నాఁపినయెడల బాల్యవివాహములవలన కలిగెడి యిబ్బందులు చాలభాగము తగ్గిపోవును. 12-వ సంవత్సరము మొదలు 16-వ సంవత్సరమువఱకు భార్యాభర్తలను వేఱుగ నుంచుట యేకారణమువలననైనను అనుచితమని తోఁచినపుడు గర్భాధానము జరగింపవచ్చును. ఇది ఆయాకుటుంబములవారి స్త్రీలవయసును బట్టియు ఇంటిలో భయభక్తులను బట్టియు ఇంటికి వచ్చు సహవాసగాండ్రను బట్టియు ఉండును.

ఈపైరెండువాదములను ఆలోచించుటకు మనలో ప్రతిశాఖవారును సభలుచేసి తీర్మానములు చేసికొనవలసియుండును. తుదకు, బ్రాహ్మణులందఱు అంతశ్శాఖాభేదమును పాటింపక సభ కూడి చర్చించుట యత్యావశ్యము. అట్లు చేయక వ్యక్తిస్వాతంత్ర్యముమీఁదనే యీసంఘసంస్కరణము నాధారపఱచినయెడల, తుదకు స్వతంత్రులైన పిల్లను కులశీలములులేక వీథిలోపోవు నెవ్వనికో కట్టిపెట్టవలసివచ్చును. తగిన మర్యాదగల సంబంధములు దొరకవు. "కుల మేమి? మర్యాద యేమి?" యనువారికి ఈవాదముతో సంబంధమే లేదు. అట్టివారు తమ యింటిపిల్లలను పెంచి పెద్దవారినిచేసి బాగుగ చదువుకొన్న బ్రాహ్మణేతరులకు నిచ్చుటకుఁగూడ సిద్ధపడవచ్చును. "కుల మెఱిఁగి కోతిని తెచ్చుకొనవలయు" నను సామెత ప్రకారము నడచుకొనుట మంచిది కాని, సామ్ము, ఎల్లితోలు దజ్జా మొదలగునవి యెంతమాత్రము పాటింపఁగూడదు. మాంసభక్షకకులంతో సంబంధముచేసికొనుట హేయము. బ్రాహ్మణులలో నుండి వెలిగాకుండ చేసికొనుట ముఖ్యము. ఒకవేళ వితంతూద్వాహులవలె వేఱుశాఖ నొకదానిని యేర్పఱచుకొనవచ్చును. కాని, తండ్రిమధ్వాచారి తనయుఁ డారాధ్యుండు—అనుసామెత ప్రకారము జరగించినయెడల, ఎంతవఱకు అట్టి వివాహములు సౌఖ్యప్రదములుగా నుండునో మనము ఆలోచించుకొనవలెను.

హేతువాదముమీఁదను వ్యక్తిస్వాతంత్ర్యము మీఁదను ఆధారపడి వివాహములు జరగించినయెడల,

ఎట్టి పాతిత్యము రాదని నా యభిప్రాయమేగాని, కులక్రమాగతమైన భావనల నింకను చంపుకొనలేని నావంటి వారు సాంఘిక నీతిసూత్రములను గమనించి, వివాహ విషయములలో సంస్కరణము ప్రారంభించెదరు. సంఘాచారములు చలిమిడి ముద్దలవలె మన యిష్టప్రకారము మార్పఁబడవు గనుక బ్రాహ్మణుల మని గర్వపడఁదలంచు కొన్నవారు అందఱు కూడి, ఎంతవఱకు కాలవశమున మార్పులు కావలసియున్నవో ఆలోచించుకొనుట ముఖ్యము. చట్టములు చేసికొన్నంత మాత్రముచేత ప్రయోజనము లేదు. మనలో కూడ క్రమక్రమముగ కులక్రమాగత భావనలు మాఱినకొలఁది మార్పులు చేసికొనవచ్చును. చిట్టచివరకు అద్వైత సిద్ధాంతము ననుసరించి, వర్ణాశ్రమభేదమును తొలఁగించి, విశ్వమానవకోటిలో భేదరాహిత్యమును గ్రహించి, ఆహారపదార్థములలోను వివాహములలోను ఇచ్చకు వచ్చినట్లు నడచుకొనుట కూడ తటస్థపడునేమో !

రాజకీయ పరిశ్రామిక విషయములలో సంఘీభావ ముండవలసి యున్నప్పుడు, సాంఘిక విషయములలో సహకార మావశ్యకము కాదా ! అడవిజాతుల నుండి సంఘము లేర్పడినవి. అవి క్రమముగా పెరిగినవి. నాగరకత ప్రబలినకొలఁది మతసూత్రములు, నీతిసూత్రములు, న్యాయ సూత్రములు వృద్ధియగుచు వచ్చినవి. ఏసంఘమున కా సంఘము తనచుట్టు నున్న సంగతి సందర్భముల ననుసరించి పరిపూర్ణత వహించినది. కాని ప్రతిసంఘములోను చలనమున్నది. అవి మనకు తెలియకుండ మార్పులు చెందుచునే యున్నవి. దూరము నుండి మనము నడచుచున్న ఒకపటాలమును చూచుచున్నయెడల, అది కొంతసేపటికిఁగాని చలించుచున్నట్లు కనఁబడదు; కాని దానిలోని ప్రతిపదాతుఁడు నడచుచునే యున్నాఁడు. మనసంఘాచారములు మతముతో సంబంధించినవగుటచేత, శీఘ్రముగ మన మనుకొన్న మార్పులు రానేరవు. అట్లని మనము తొందరపడి ప్రయోజనము లేదు. ఏమిచేయక యూరకుండుట కూడ ప్రయోజనకారి గాదు. సేన పోవుచుండఁగా, కొందఱు సిపాయిలు ముందుగానే పోయి శత్రువులు వచ్చుచున్నారేమో యని యెట్లు తెలిసికొనుచుందురో, ఆవిధముగనే మన సంఘములో కూడ ధైర్యశాలులు నూతనమార్గములను త్రొక్కుచుందురు. వా రవలంబించిన మార్గము సరియైనదని సంఘము గ్రహించినయెడల, అది వారిని తనలో చేర్చుకొనును, లేదా త్రోసివేయును. అట్టి సంఘసంస్కర్తలవలన మనము కొన్ని అపాయములను తప్పించుకొనెదము.

మన మెంత వేదాంతులమైనను కులక్రమాగతమైన భావనల నతిసులభముగ త్యజింపలేము. చనిపోయిన భార్యచెల్లెలిని వివాహము చేసికొనుట తప్పు కాదని శాసన మేర్పఱచుటకు ఎన్ని సంవత్సరములు ఇంగ్లాండులో తగవులాడిరి? మన కీవిషయము ఎంత యాశ్చర్యమును కలిగించుచున్నది! పాశ్చాత్త్యులలోను మహమ్మదీయులలోను పినతండ్రి పెత్తండ్రి బిడ్డలను వివాహము చేసికొనెదరు. ఇది మన కెంతరోఁత కలిగించును! ఇట్టి వివాహములు మనలో వ్యాపింపఁజేయుటకు మనవారు శాసననిర్మాణసభలో ఒక బిల్లును ప్రవేశపెట్టినయెడల మనలో నెంత గోల పుట్టును! హేతువాదమునుబట్టి దీనిలో తప్పేమున్నది? ఇష్టము వచ్చినవారు అట్టివివాహములు చేసికొనెదరు. అందఱును చేసికొమ్మని చెప్పినారా యని వారేల వాదింపఁగూడదు? [illegible] వివాహములు శాస్త్రసమ్మతములు కావని నమ్మువారికి ఈ ప్రస్తుతపు బిల్లును గుఱించి అంత యనిష్టము కనఁబడుచుట ఒకవింత కాదు. కాఁబట్టి యీబిల్లునుకోరువారు కూడ హేతువాదులవలె పూర్ణముగ నేకీభవింపక, సంఘసంస్కరణములో కొంతవఱకే వెళ్లెదమందురు కాని, పాశ్చాత్త్యాచారములుకూడ నని వాదింపరు. మతములోఁగాని, హిందూధర్మశాస్త్రములోఁగాని మార్పులు చేయనొల్లరు; వర్ణాశ్రమ భేదము లుండవలెనందురు; మనవారివ్రయసలు మాఱఁగూడదందురు; మతమును త్యజింపలేదు; సంధ్యావందనము కూడ చేయకపోయినను, యజ్ఞోపవీతము త్యజింపలేదు; ఇంత యేల, కులక్రమాగతమైన భావనలను చంపుకొన

లేదు; కాని, సంఘమువారు స్పష్టముగ ఆమోదించక పోయినను, తూష్ణీభావముతో నైనను చూచిననేగాని, యేసంస్కరణమునైననుతామాచరణలోనికి తెచ్చుటకు సిద్ధముగ లేమనువారిని లోకవంచకులని చెప్పుచుందురు; తమకు నమ్మకములేని సదాచారముల నెన్నిటినో చేయుచుందురు. ఇట్టి సంగతిసందర్భములలో మన మందఱము ముందుగా మనశాఖలలో సభలు గావించి కొంతవఱకు విద్యాధికులలో నైనను బహుజనాభిప్రాయమును తీసికొని సంఘములో సంస్కరణములను చొప్పించుటకు ప్రయత్నింపవలెను. అప్పుడే అవి శీఘ్రకాలములో అమలులోనికి రాఁగలవు. అట్లుకానియెడల వ్యక్తిస్వాతంత్ర్యవాదులు చేయుచుండు కొన్ని సంస్కరణములు జయప్రదముగ ఫలోన్ముఖమునకు శీఘ్రకాలములో రానేరక, కాలప్రవాహమునకు వదలివేయఁబడుచుండును. బ్రాహ్మణ సభల తీర్మానముల వలననే గాని శాసన నిర్మాణసభలగుండ నిట్టి సంస్కరణములను సంఘములో చొప్పించుటకు ప్రయత్నించుట నిష్ఫల మని నా యభిప్రాయము.

రాజభక్తి

భమిడిపాటి అయ్యప్పశాస్త్రిగారు

శ్రీమేరీ రమణీమణీ సహిత విష్ణుస్థైర్య జార్జిప్రభుం
బర్మన్యాంగ్ల మహాహవే విలసద్వైరోపాఖ్యఖండే భువి
శ్రీసర్వాధిపతిం వరం విజయలక్ష్మీయుక్త మూర్త్యం ప్రభుం
కృత్వా రక్షతు సర్వద స్సురవర శ్శత్రుప్రవిచ్ఛేదకః. 1

మ. విజయుం బాండవమధ్యముం గలసి యీ విశ్వంబునం దెంతయున్
విజయుం జేసినరీతిఁ బూర్వ మిపుడున్ వేవేగ మే గాఁడ యీ
విజయుం బాండవమధ్యముం బహుమన్ వీరాఖ్య జార్జిప్రభున్
విజయుం జేయుము నీవు ప్రముఖ్యవను సర్వేశా! ప్రపంచాత్మకా! 2

ఉ. భారతరాజ్యలక్ష్మి మును బాగుగ నోఁచిన నోముపంటచే
గూరుఁడు నాఁడెలంగు రిపుశోషితుఁ డాయ్యెఁడు జార్జిశేఖరుం
డీరణమందు నాయకుఁడయి యుండియు మమ్మును బ్రోచె నిట్టిఁడౌ
ధీరుని రాజశేఖరుని దిగ్విజయాన్వితుఁ జేయు మీశ్వరా! 3

మ. మును దా మెచ్చిరో యేలి రీభువిని జెంపుం బొంది పొందించి మా
ఘనజార్జీంద్రుఁ బలెన్ దయన్ మనుజులన్ గౌతూహలం బొప్పఁ గాఁ
గని పుత్రాళిని బ్రోచునట్లు ప్రజలం గావంగలే రిట్లు స
ద్వినయంబుల్ గొను జార్జి కిచ్చి జయమున్ రక్షింపుమా సర్వపా! 4

క. సంపూర్ణమనస్కులమై - సంపూజితు ని న్గొలుతుము జార్జినృపనకున్
బెంపొందఁగఁ జేయుము నిక - సంపూర్ణజయమ్ము నిమ్ము సర్వాధిపతీ! 5

న. పులులను మేఁకలున్ గరము పొల్పుగ నుండెడురీతి నొక్కటౌ
కొలనున నీరు ద్రావునటు గూర్చుచు వీరును వారు నాఁగ భే
దలవము లేక చేసి కడు ధన్యులఁ జేసిన జార్జిచక్రవ
ర్తి లలితవిక్రమున్ విజయతృప్తునిఁ జేయుము సర్వనాయకా! 6

చ. ఇదివఱ కెన్నఁడున్ ఫలిత మియ్యని భూముల నైన మిప్పు డీ
విదితుఁడు జార్జిపుంగవుఁడు వేలకొలందిఁగ నర్చ చేయుచున్
ముదమున రూప్యముల్ ఫలితమున్ గనునట్లుగఁ జేసె మమ్ము స
మ్మదమునఁ బ్రోచి జార్జినృప మాధవ! శ్రీజయయుక్తుఁ జేయుమా. 7

ఉ. భారతఖండమందుఁ గల భాగ్యపులక్ష్మిని జెంది స్థైర్యమున్
కూరత నొంది సద్వ్రలను జూచుచుఁ బత్రికహీన బుద్ధిచేఁ
గ్రూరులఁ ద్రుంచి సాధువులఁ బ్రోచుచు నెంతయు మీఱియున్న మా
వీరుని జార్జిశేఖరుని వేగ జయాంచితుఁ జేయు మచ్యుతా! 8

అస్తమయము

రాయప్రోలు సుబ్బారావుగారు

వాడిన తలపూలతోడ నాశ్రమతరుల్ చేతకొమ్మలు కదలింప వేల?
ఉదయగీతలు పాడు సదనశకుంతముల్ గద్గదశ్రుతుల మూల్గగ నేల?
పొడుచుచున్న సవితృముఖబింబమును గప్పి కాఱుమబ్బులు వ్రేలుకాడ నేల?
కులుకుంబోకడల డాగురులాడు పయ్యరల్ కదలక యెచటనో యొదుగ నేల?
శాంతిచే నవ్యరాగవితాంత మయిన
సుప్రభాత మెప్పటి కళాశుచిం దొరంగి
మయిలముసుంగు గీలించినట్లయిన దేల?
కలుగదుగద! దేశారిష్టకమ్ము? కృష్ణ! 1

ఉ. భారతవీరపుత్రులు ప్రవాసమునందు, బ్రిటీషు రాజ్యసే
వారతి, దిక్కరీంద్రములు భ్రాంతిల నెత్తురుకండ లిచ్చుచు
న్నారు; హసింపనున్న తరుణంబున నేటికి మోము మాసె నీ
ధారుణి? కన్యో! తెల్లసరదాల్గ ప్రమోదముం ద్రోసి మెచ్చఁగన్. 2

ఉ. పచ్చని కాశ్లతోటలను భాగ్యపదంబగు పైరుపచ్చలన్
విచ్చిన భోగగర్భ మగు బెజ్జియ ముక్కట! పాపునైరిచే
వెచ్చనినెత్తుటం దడిసి బీడయిపోయె; నటుల్ మహాపదల్
హెచ్చవుగా మటచ్చట నిసీ! గణాన్తవిదాహవీచికన్. 3

మ. * అనుచున్ భానస్సైసి భావన గుహూహల్ రేచి యేచన్, విసా
తనశాఖాహసితాశ్రమద్రుమసమృద్ధచ్ఛాయలం బోయితిన్;
వినిచెన్ గోకులదుర్వియోగహతసర్భిన్నాత్మహాహాకుల
స్వనముల్ గాంధికుమారవర్గముల షజ్జంబట్టి యంతన్ విధీ! 4

(స్తుతి)

సీ. జనియించినావు! పానసమహారాష్ట్ర ఖండమునందు శ్రీచందనమువిధాన,
చవిచూచినావు! శైశవమాది దేశసేవానందరుచిం జనుంబాలలీల,
సహియించినావు! దూషణభూషణలు నిశాదినములు కాలనైతికునిరీతి,
ప్రకటించినావు! పాలకపాలితాదర్శములు మాలయుభయాగ్రములను బోలె,
ధన్యమొనరించితివి జీవితమ్ము! కృష్ణ!
కీర్తికన్యక యింక మేలగింపంగలదు
భూభువనవీణ నీగుణమ్ములను బాడ,
పురుషగుణసాంద్ర! గోకిలేపూర్ణచంద్ర: 5

---

* శాంతినికేతనమునందు వ్రాయంబడినది. విషాదవార్త ప్రప్రథమమున గాంధి కందినది. ఈ యాశ్రమమందు వా రుండు భాగము ప్రాగుత్తరదిశాకోణము.

సీ. విప్పి చెప్పితివి వెల్బికమీషనుముందు భారతవర్ష దుర్వ్యయభరంబు ;
సాహసించితివి కర్జనునంతవానితో రాజ్యతంత్రములం బోరాట సలుప ;
స్థాపించితివి భ్రాతృజనజాగ్రదాదర్శ మయిన భారతసేవ కాలయమ్ము
కల్పించితివి మాతృగర్భసంతానమ్ము లుచితవిద్యాభాగ్య మొందునాస ;
మనసు వాక్కును గాయమ్ము ననవరతము
చిరదురంతపరిశ్రమం జివికి చివికి
నీరునీరగుసో ! తుది ధారవోసి
నావె? నవ్వుచు 'అస్థిప్రాణాలు' కృష్ణ ! 6

సీ. దొర లొడగించిన బిరుదుమోజునం ద్రుళ్ళి నాయకధర్మంబుం బాయలేదు ;
ప్రభువుల విశ్వాసపదవి మెక్కు, దుర్నీతిం బ్రజలపక్షము భంగపఱుపలేదు ;
స్వార్థలోభమునం గపటనాటకము లాడి తల్లికడుపు చెడం దలంపలేదు ;
సమయసేతిం ద్యజించి సంక్షోభ విజేనడ, కలహాకివాటముల్ కదపలేదు ;
నీతిచాతుర్యమును, ప్రవసీయ మగున
దేశసేవన దీక్షయుం దీర్చినావు
యోగివై లెను ఫలసస్పృహులండ వగుచు
మేలుకీర్తి సహించి గోపాలకృష్ణ ! 7

చ. తొలంగిన యున్నతాసన, మధోగతిం బర్చె శిరోవిభూషణా
వళియు నుదాత్తదృష్టిపరిపాకముచేం గని, భస్మసుప్తవ
హ్నిలతికమాత్రి నూన్పశిర యీ మహదార్యకుమారపాళి మే
ల్కొలిపితి దేశపూజకోత్తరుక ! జననాయక ! గోకులాగ్రణీ ! 8

చ. పులినములేని వృత్తిమిం బ్రమాణముగాంగను మాకుం జూపి, యు
జ్జ్వలితపు దేశభక్తిలతికల్ మనసాంగ నాటినావు సి
ర్మల మగు సంఘచెర్వనంబుమక్ సలిసింబలెం; గాని పూలతే
నెలం దలందూంగు భాగ్యసరణి దిలకింపకపోయి తక్కటా! 9

చ. కలంగి కృశించియున్న లతికామణి తాం గడసారిపూల న
ర్మిలి వనలక్ష్మి కిచ్చియె శమించువిధమ్మునం, వాడి వాడి శో
షిలిన శరీరబుద్ధిబలజీవములం గడ కొక్కటొక్కటే
నిలిపితివయ్యా ! దేశజనసేవ దసన్నిధిం బ్రాణపూజగన్. 10

మ. స్థిరమై లాలన లొందు నాభరతమాతృప్రేమపూర్ణాంకసుం
దరభాగమ్మునం దావకాత్మ ! నవనీతస్నిగ్ధముగ్ధాకృతిన్
చిఱుతల్ పెంపంగం బల్లవించు జననీనిష్కామసేవావ్రతాం
కురముల్ జూతువుగాత ! గోకులమణీ ! గోపాలకృష్ణాగ్రణీ ! 11

దేశచరిత్ర—నవలలు

తణికెళ్ల వీరభద్రుడుగారు, బి. ఏ. (ఆనర్సు)

స్వదేశచరిత్రను నేర్చియుండుట ప్రతిమనుజునకు నత్యావశ్యకము. అట్టి దేశచరిత్రాపరిజ్ఞానము దేశాభ్యుదయమునకు మిక్కిలి సహకారి. పూర్వమం దెట్టి వీరప్రధానులు మన మాతృదేశము నలంకరించిరో, ఏయే రాజ్యము లభివృద్ధి చెందెనో, వాని నెంతటి మహాచక్రవర్తులు పాలించిరో తెలిసియుండుట సంతోషదాయకము. అంతే కాక, అట్టి పుణ్యదేశమున కేల యిట్టి క్షీణదశ యబ్బెనో గ్రహించుట మిక్కిలి యుపయోగకారి. మన ప్రాచీనుల ఘనతను గూర్చి వినినప్పుడును, హైందవవీరుల పరాక్రమమును ఆర్యవనితల మానరక్షణమును దేశభక్తుల స్వార్థత్యాగమును గుఱించి చదివినప్పుడును, ఒడలు పులకరించి మనయం దొక నూతనశక్తి జనిరచును. ఇట్టి మహాపురుషుల సంతతివార మని మది యుప్పొంగ, మన జాతీయాభివృద్ధి కవకాశము కల దని యాశ పుట్టి, ఆత్మశక్తియం దొక విలువనమ్మకము కలుగును. ఆ యాత్మవిశ్వాసమునకును దేశాభ్యుదయమునకును పరస్పరసంబంధము కలదు. అట్టి స్వజాతీయవిశ్వాస ముద్భవించినపుడే మనకు మన ప్రాచీనుల పావనచరితములందు మఱింత కౌతూహలము కల్గుటయు, మనము సదా వారి నామోచ్చారణము సేయుచు హృదయములందు నూలిన బీజములు నాటుటయు తటస్థించును. ఆధునికాంధ్రదేశస్థితిని గూర్చి యించుక సేపు నాలోచనసేయువారికి 16-వ శతాబ్దమందు ఇంగ్లాండుదేశ మెట్లుండెనో జ్ఞప్తికి రాకమానదు. ఆంగ్లదేశము పరరాష్ట్రములతో పోరు సల్పుచు, స్వదేశరక్షణమునందు ప్రాణత్యాగమునకుద్యుక్తులయిన యాంగ్లశూరులు తమ దార్ఢ్యమునుగూర్చి సంతసించునపుడు, వారికి తమ పూర్వికుల చరిత్రములు వినవలె నని యాశ వొడముటయు, కవీశ్వరులును నాటకకర్తలును సమయము చూచి గ్రంథములను వ్రాసి దేశచరిత్రను నేర్పి, దేశభక్తిని హెచ్చించుటయు మనకు తెలిసిన యంశమే. అవ్విధముననే మన యాంధ్రదేశమందుఁ గూడ స్వదేశచరిత్రను తెలిసికొనవలె నను మితిలేని యాతురత జనించినది. ఇట్టి పిపాసమునకు చికిత్స యేమి యన, తగిన గ్రంథములు చరిత్రలు వ్రాయఁబడుటయు, మన ప్రాచీనుల పరాక్రమాది పుణ్యగుణములు వేనోళ్ళ ఘోషింపఁబడుటయు తప్ప, వేఱు లేదు.

దేశచరిత్రను ప్రజకు వాఙ్మయరూపమున తెలియఁజేయుట త్రివిధము. ఏదో యొక మహాశూరుని సాహసకృత్యము గాని, యొకానొక యుద్ధము గాని వర్ణించి పద్యకావ్యము వ్రాయవచ్చును. అట్టి కావ్యము లింగ్లీషులో వాల్టరు స్కాటు అను దేశభక్తుఁ డొకఁడు వ్రాసెను గాని మన భాషయం దున్నట్లు గాన్పింపవు. శివాజీవంటి మహారాజుయొక్క గాని, పద్మినివంటి మహాపతివ్రతయొక్క గాని పవిత్రచరిత్రము కథగాఁ గల కావ్యము హృదయమును రంజింప, మన మనస్సు పరిశుద్ధత నొంది యొకింత సేపు ప్రాపంచికవిషయముల మఱచుటయు, మనయం దొకవిధమయిన శక్తి జనించుటయు, మన ప్రతినాళమందును పవిత్రరక్తము ప్రవహించుటయు సహజము. చరిత్రను చిన్న కథలుగాఁ దీసి కావ్యములు రచించుటకు నాటకములును నవలలును నుచితములు. నాటకమునకును నవలకును నొక భేదము గమనింపవలెను. నవలయందు గ్రంథకర్త తానే కథను జెప్పును; పాత్రములను వర్ణించి తన యభిప్రాయమును వెల్లడిచేయుచుండును. నాటకమం దన్ననో గ్రంథకర్త మనకు గోచరము కాఁడు; అతని యభిప్రాయము గ్రహింపవలసినదే కాని తనంతట తాను తెలియఁజేయఁడు. పాత్రలు చేయు కార్యములను బట్టియు వా రాడు పల్కులను బట్టియు మనము పాత్రసంపోషణక్రమము నెఱుఁగఁగలము. నాటకకర్త ప్రతివిషయమును ప్రత్యక్షముగా రంగస్థలమున చూపును. నవలాకారుఁ డయినచో నొకానొక పురుషునిఁ గాని, పట్టణమును గాని వర్ణించినపుడు ప్రతివిషయమును విశదముగా చెప్పవలెను. ఇట్టి భేదములు కొన్ని యున్నను మనము నవలలను నాటకములను ప్రస్తుతసందర్భమున సమదృష్టితోఁ జూడవచ్చును. నవలయందయినను ఒక పురుషునిఁ గాని యొకస్థితిని గాని వర్ణించునపుడు గ్రంథకర్త దానిని జాగరూకతతో చిత్రించి, నాటకరంగస్థలమున దిదృక్షుఁ డేలాగు పాత్రమును గాని మఱి పట్టణమును గాని చూడఁగలుగునో యావిధముననే పాఠకుఁడు తన మానసిక నేత్రముతో స్పష్టముగా చూడఁగల్గులాగున, వర్ణింపవలెను. అట్టి వర్ణనమును నాటకోచిత మని వాడవచ్చును. ఈ నడుమ ప్రకటింపఁబడిన "విజయనగర సామ్రాజ్యము" లోని వర్ణనలు చిత్రముగాను స్వాభావికముగాను నున్నవి. జగన్మోహినీ విజయసింహుల పరస్పరప్రేమమును జ్ఞప్తియం దుంచుకొని యీ క్రింది వాక్యములను తిలకింపుఁడు:—

"అంత నామె కన్నులనుండి బాష్పములు ముక్తాఫలములవలెఁ గ్రిందఁ బడఁజొచ్చెను. దానిని మన విజయసింహుఁడు కనిపెట్టెను. అతని హృదయము కరఁగెను. అతని కేమియుఁ దోఁచకుండెను. అతఁ డేమి సేయను ప్రయత్నింపలేదు. కాని యప్రయత్నముగాఁ జేతిరుమాలుతోఁ గూడిన యాతని మంజులహస్త మా జగన్మోహిని కనులను దుడువనారంభించెను. రెండవ హస్త మా సౌభాగ్యశాలినియొక్క కేశపాశమునఁ బడి కాలజలదమువలెఁ బ్రకాశించుచున్న యా కేశపక్షమున సౌదామినివలె ప్రకాశింపఁజొచ్చెను. అతని హృదయము ఝల్లు మనియెను. అతనికి నిముసమువఱకు స్మృతి లేదు. అది యుభయత్ర సత్యే యుండెను. ఆమె మాటలాడుటకుఁ బ్రయత్నించెను. కాని మాట రాలేదు, ఎట్టకేలకు ట్లనియెను." [పుట ౬౨.]

ఇట్టి వర్ణనమే నాటకోచితము. ఆ సుందరుఁడు జగన్మోహిని కనులను రుమాలుతోఁ దుడుచుటయు వారు మాటాడలేక చేష్టలు దక్కి బొమ్మలవలె నిలుపఁబడుటయు రంగస్థలమందలి ప్రదర్శనమువలె స్పష్టముగా కండ్లయెదుట కాన్పించుచున్నది. ఈ శైలి సౌలభ్య

యేమి! ఈ వర్ణన మెంత స్వాభావికము! దీర్ఘసమాసములును పదగుంభనమును శైలి యగు నని యూహించు జను లెంతటి వెఱ్ఱివారు!

చరిత్రగ్రంథములు కావ్యము లనిపించుకొనుట కొకగుణము ముఖ్యముగాఁ గావలసియున్నది. దానినే మనము కవన మని పిలువవచ్చును. కవన మున్నచోఁ గావ్య మగును. ఈ కవితాచమత్కృతియే ప్రతిగ్రంథమునకును ప్రాణము. చరిత్రలయందువలె, చెప్పిన యంశములు వట్టి పొడిమాటలతోఁ జెప్పక, ఉపమానాద్యలంకారములు గల శైలితో హృదయరంజకముగా వర్ణించినచో నట్టి గ్రంథము రసపూరిత మగును. మఱియు దేశచరిత్రయందు విఖ్యాతి చెందిన యొకానొకపురుషుఁడు వర్ణింపఁబడినను, మనుష్యమానసము చిత్రింపఁబడి మానవునకు హితోపాయము చూపఁబడినను, అట్టి గ్రంథము కావ్యమే యగును. అందుచేత నవలలు కావ్యములు కావచ్చును గాని చరిత్ర లన్నియు కావ్యములు కావు. విమలాదేవి యను నవల ఔరంగజేబు జీవిత చరిత్రను కొంతవఱకు తెలియఁజేసిన మాట వాస్తవము. ఆ నవలయం దితరసుగుణములు కలవు గనుక నే యది కావ్యమయినది కాని ఔరంగజేబు చరిత్రను గూర్చి వ్రాయఁబడిన పుస్తకము లన్నియు కావ్యములా?

చరిత్రనవలలను మూడు తరగతులుగా భాగింపవచ్చును. (1) చరిత్రయే కథాభాగముగాఁ గలవి కొన్ని. వానియందు చరిత్రాంశములకు తప్ప మఱువిషయములకు చోటుండదు. (2) మఱికొన్ని నవలలు పేరునకు మాత్రము చరిత్రాత్మకములు గాని నిజముగా శృంగారము ప్రేమ మొదలగు నంశములే వాని కథాభాగముగా నేర్పడును. చరిత్రాంశము వట్టి మిషయే కాని నవలాకారుని దృష్టి యంతయు జవ్వనుల యనురాగమును వారిసౌఖ్యమును గూర్చియే యుండును. హూణభాషయందు వాల్టరు స్కాటుయొక్క నవల లిట్టివియే. "హేమలత" యందలి కథ రాజపుత్రస్థానచరిత్ర యయినను, హేమలతామదనసింహుల ప్రేమానుబంధమే ముఖ్యముగాఁ దోఁచును. (3) మఱికొన్ని నవలలందు, చరిత్రాంశము ముఖ్యమయినను, ఇతరకథలు నితరవిషయములును లేకపోవు; చరిత్రయే ముఖ్యభాగముగా నేర్పడును. "విమలాదేవి" "రాణీసంయుక్త" "సగుణ" "విజయనగర సామ్రాజ్యము"— ఇవి యట్టి వని చెప్పవచ్చును. విమలాదేవియందు విమలా విజయసింహుల ప్రేమయు, ఇందిరాదేవి చమత్కృతులును మిక్కిలి యానందమును గల్పించును గాని మొగలాయి చక్రవర్తితో రసపుత్రవీరులు పోరు సల్పిన విధమును, ఆ క్షత్రియశూరశిఖామణులు తమ స్వాతంత్ర్యమును గాపాడుకొనిన విధమును నవలయందలి ముఖ్యాంశ మని చెప్పుటకు సందేహ మేమి? మఱియు విజయనగరసామ్రాజ్యమందు ఆంధ్రసామ్రాజ్యమును ఆంధ్రపరాక్రమమును ఆంధ్రదేశభక్తియు వర్ణించుటయే గ్రంథకారుని ముఖ్యాభిప్రాయ మని తోఁచును. కథను రెండుభాగములుగా విభజింపవచ్చును. రామరాజును తురుష్కులు మోసపుచ్చుట కెన్ని కపటోపాయములఁ బన్నిరో, వారిబారినుండి చక్రవర్తిని దప్పించుట కాతని మిత్రు లెట్లు స్వార్థత్యాగము చేసిరో, తుదకెట్లు సామ్రాజ్య మస్తమించెనో కథకు ముఖ్యభాగము. జగన్మోహినీవిజయసింహులకును, స్వర్ణకుమారీ రాధాకుమారులకును గల ప్రేమానుబంధము రెండవభాగమయి యున్నది. ఈరెండుకథలకును పరస్పరసంబంధము కలదు. అది యంతయు నేల? ఆంధ్రుల యౌన్నత్యమును శూరత్వమును బాహుపరాక్రమమును శ్లాఘించుటయే గ్రంథకర్త ముఖ్యోద్దేశ మయినచో, సదా దేశాభిమానము గలిగి తమ భర్తలను ఆంధ్రమాతసేవకయి స్వార్థత్యాగము సేయుఁ మని పురికొల్పుచు పురుషవేషముతో యుద్ధభూమికి తామును బోయి తమ నాథులవెంటఁ దోడునీడవలెఁ దిరుగుచు, వారితోఁ బాటు శత్రుక్షయము సేయుచు, తుదకు వారితో నేకకాలమందే సమరరంగమునఁ బ్రాణములు విడిచిన యా వీరవనితల చరిత్ర నవలాకారుని ప్రధానోద్దేశమునకు భిన్నము కాదే! ఆంధ్రయువజనులే కాక యువతులు కూడ మానరక్షణమందును దేశరక్షణమందును ప్రాణములు గోల్పోయి రను విషయము కవి ప్రథమోద్దేశమునకు సహకారి యయి యాంధ్రశూరత్వమును వేనోళ్ళఁ జాటుచున్నది.

చరిత్రాత్మక మగు నవల వ్రాయునపు డొక విషయము మఱువఁదగినది కాదు. గ్రంథకర్త దేశచరిత్రను వాఙ్మయరూపమున దేశీయులకుఁ గఱపుటయే యుద్దేశముగా నూహించినచో దేశచరిత్ర ననుసరించియే వ్రాయుట మంచిది. ముఖ్యాంశములు చరిత్రాధారముల ననుసరించి వర్ణించినతర్వాత కొన్ని చిల్లరమార్పులను పాత్రోచితముగా చేయవచ్చును. కథను రసవంతముగా చేయుటకు కొన్ని విషయములను మార్పవలసివచ్చును. కాని మన యభిప్రాయమును బట్టి చరిత్రను మార్పఁగూడదు. ప్లాసీయుద్ధమును గూర్చి నవల వ్రాయునెడల సురాజాదౌలాను దూషింపవలసియుండును. క్లైవు సాహసవంతుఁ డనియు సురాజాదౌలా దుర్మార్గుఁ డనియు నెల్లరకును తెలిసిన యంశమే కాని క్లైవునందుఁ గల యభిమానముచే నతని లోపములను గుణము లనవచ్చునా? బ్రిటీషు ప్రభువులు వచ్చుటచే దేశము వృద్ధిచెందెను గాని మీర్జాఫరు తనరాజును మోసపుచ్చుటను గప్పిపుచ్చవచ్చునా? మనకు చరిత్రాజ్ఞానము ప్రధాన మయినది కనుక, సాధ్య మయినంతవఱకు చరిత్రభాగమును కథలో నింపుట మంచిది. సగుణ యను నవల యొకటి నూతనముగా ప్రకటింపఁబడినది. కథ మహారాష్ట్రదేశపుచరిత్ర. 19-వ శతాబ్దము నందలి మహారాష్ట్రదేశస్థితియు, మహారాష్ట్రప్రముఖులు హోల్కారు, సింధియా, బాజీరావు మొదలగువారి చరిత్రములును పూర్తిగా నందు చర్చింపఁబడినవి. ఆ నవలయం దితరకథలు లేకపోలేదు. సగుణకును పాండురంగహరికిని గల యనురాగము ముఖ్యమయినది. అది కాక వలసినంత హాస్యరసము కూడ ఆనవలయందుఁ గలదు. ఫజుల్ఖా నను తురుష్కశాలుని చేష్టలును, వానిచరిత్రమును మనకు హాస్యమును గలుగఁజేయును గాని యతఁడు ప్రధానకథకు కూడ నావశ్యక మయిన పాత్రమే. షేక్స్పియరు కవిసార్వభౌమునిచే రచియింపఁబడిన చరిత్రనాటకముల పద్ధతి పరిశీలించిన వారి కీసంగతి బోధపడఁగలదు. నాల్గవహెన్రీ నాటకమున రెండు

కథ లున్నవి. చరిత్రభాగము ప్రధాన మయినది. హాస్యరసము నిచ్చు రంగము లన్నియు రెండవ కథకు చెందినవి. కాని హెన్రీ యువరాజు రెండు కథలకును ముఖ్యుఁడగుటచే రెండింటికిని సంబంధము కలదు. క్రమముగా వీనికి పరస్పరసంబంధము హెచ్చు, రెండవకథ మొదటిదానితో నైక్యమగుటయు, దానికి సహకారి యగుటయు చూడఁగలము. వివిధరసము లున్నచోఁ గాని గ్రంథము సంతసము నీయదు. కనుక నొకటికంటె నెక్కుడుకథలను గలిపినను, అవి యన్నియు నొకఫలమునే సూచించుచున్నయెడల, చాల బాగుగా నుండును. అన్ని దారములు నొకచోట కలిసి ముడిపడవలెను. చమత్కారముతో వ్రాయఁబడిన నవలను గాని నాటకమును గాని స్తంభములమీఁద మోపఁబడిన ప్రాసాదముతోఁ బోల్పవచ్చును. హర్మ్యము క్రుంగకుండుటకు ప్రతిస్తంభము నెట్లవసరమో నాటకమం దన్ని యంశములు నవశ్యకమయి యుండుట మంచిది.

పాత్రపోషణము నవలకు ముఖ్యమయినది. మననవలాకారు లనేకులు నవలయందు పాత్రసంపోషణక్రమ మన నెట్టిదో యెఱుఁగరు. అది కాక కథాభాగమం దెక్కువ శ్రద్ధ చూపి, పాత్రములను గూర్చి యోచన చేయనే చేయరు. కథ యద్భుత కృత్యములతో నిండియుండవలె నని కొందఱి యభిప్రాయము. కథాభాగమం దెక్కువ యభిరుచి చదువరులకుఁ గల్పింపవలె నని యెంచి, పాత్రపోషణమునుగుఱించి శ్రమపడరు. చరిత్ర ననుసరింపవలెను. మఱి కొన్ని చిల్లర మార్పులను చేయవచ్చును. కథానాయకునియందు లోకమందలి సద్గుణము లన్నియు మూర్తీభవించె నని వ్రాయు నాచారము కలదు. లేక మఱియొకఁడు దుర్మార్గుఁడాయెనా ప్రపంచమందలి సర్వదుర్గుణములును నతనియందే వాసముచేయుచున్న వని చెప్పుదురు. కథానాయకుఁ డెంత ఘనుఁడయినను మనుష్యుఁడే యని జ్ఞప్తియం దుంచుకొనవలెను. లేనిచో వింత సంగతులను జూచి యద్భుతపడి యిది కల్లయా నిజమా యని చదువరులు సంశయ మొందవచ్చును. వారును మనవలెనే మనుష్యు లనియు, నట్టివారు మనదేశమం దుండి రనియు సూచించుచుండుట యుచితము. సన్మార్గులకంటె దుర్మార్గులను వర్ణించుట కష్టతరము. వారియూహలు వారియుద్దేశములును విశదముసేయవలెను. అది యేల? వారిహృదయ మంతయు మన కండ్లయెదుట నైపుణ్యముతో చిత్రింపఁబడిన ఛాయాపటమువలె నుండవలెను. ఈ విషయముననే కవి జాగరూకత వహింపవలెను. "విమలాదేవి" కంతకును నయనపాలుని పాత్ర స్వభావోద్భవము, మిక్కిలి కష్టమయిన దని చెప్పనివారెవరు? చరిత్రనవలయందు నూతన పాత్రములు కూడ కల్పింపవచ్చును. 'విమలాదేవి' యందలి యిందిరయే దీనికి దృష్టాంతము.

చరిత్రాత్మక మగు నవలలవలని ప్రయోజనము లెవ్వి యని యెవరయినను ప్రశ్నింపవచ్చును. మన పూర్వు లేకారణములచే హీనదశకు వచ్చిరో తెలియఁగలదు. ఏకథ చదివినను సంఘీభావము బలమనియు, నొక కుటుంబమున గృహకలహము పుట్టినచో నా కుటుంబ మభివృద్ధిచెందుట కల్ల యనియు మనకు స్పష్టమగును. ఇట్టి నీతులు బోధపడి ముందునకు మార్గ మేర్పడవచ్చును. ఈ సందర్భమున నొక్క విషయము కొంచెము విచారమును కలుగఁజేయుచున్నది. వ్రాయఁబడిన నవల లన్నియు హిందువుల యౌన్నత్యమును జాటుచు, తురుష్కుల దుష్కార్యములను గూర్చి దూషించుచున్నవి. తురుష్కులలో సత్పురుషు లగు చక్రవర్తుల చరిత్రలలోని భాగములను గూడ నవలలుగా మార్చి హిందువులకును తురుష్కులకును పరస్పరానుబంధమును సూచించు నవలయే, మన మందఱము నిత్యమును ప్రార్థించు హిందూమహమ్మదీయ సమ్మేళనమును సమకూర్చిన దగును. చరిత్రనవలలవలని ఫలములు రెండు: కావ్యములను జదువుటవలనఁ గల్గు నానందము మొదటి ఫలము. రెండవది దేశచరిత్రను తెలిసికొనుటయు, దానివలనఁ గలుగు లాభమును. మన పూర్వచరిత్ర మనకుఁ దెలిసినఁ గాని మనకు ముందు రాఁబోవు సౌఖ్యమందు నమ్మకము కలుగదు. దేశసేవ చేసినఁ గాని దేశాభ్యుదయమున కవకాశము లేదు. మనకు మన శక్తి తెలిసినఁ గాని మనము దీనుల మనియే యెంచుకొందుము. అప్పుడు మన యత్నములు నిష్ఫలము లని వెతఁ జెందుదుము. మన దార్ఢ్యమందు విశ్వాసము కలిగినఁ గాని మన మేపనిని నెఱవేర్పఁజాలము. హనుమంతుఁడు మహాబలశాలి యయ్యుఁ దన సామర్థ్యము తనయెదుట వర్ణింపఁబడినపుడే ధైర్య మూనుటయు, సప్తసముద్రములను దాఁటుటయు సంభవించినది. మన శక్తి తెలియవలె నన్న మన ప్రాచీనుల యౌన్నత్యము మనకుఁ దెలియవలెను. మానవజాతికి శిరోభూషణము లగు వీరాగ్రేసరులను పతివ్రతాతిలకములను గూర్చి చదివినపుడే మన మనస్సు పవిత్రమయి యా మహాపురుషుల సంసర్గముచే నానందమును బొందుటయే కాక, మనయందు దేశభక్తి జనించును. గాఢమయిన దేశభక్తి ప్రతిమనుజునియం దున్నఁ గాని దేశము బాగుపడ నేరదుగదా! ప్రపంచమందలి దేశము లన్నింటిలో మన దేశము ప్రాముఖ్యము వహింపవలె నన్న, ప్రజ లందఱు నెంతకాలము పాటుపడి యెన్ని కష్టముల కోర్చి యెంత స్వార్థత్యాగము చేయవలెను? తర్వాతఁ గద దేశమునకు సౌఖ్య మబ్బుట? "న మాతుః పర దైవత" మను మంత్రమును మనము నిత్యమును స్మరింపవలెనుగదా! ముప్పదిమూడుకోట్ల ప్రజల కేమియుఁ గొఱంత లేకుండ సమస్తసౌఖ్యముల నిచ్చి మన యాప్సితముల నెఱవేర్చు కామధేనువయి, మనకు జన్మ మిచ్చిన హైందవరాజ్యలక్ష్మి మనకు దేశమాత గదా! ఇట్టి పుణ్యదేశమునందు జన్మ మొంది సకలసౌఖ్యములతోఁ దులఁదూఁగుచు "ఇది నాయది. నా జన్మభూమి" యని మది నుప్పొంగని మానవుఁ డెవఁడు? తల్లిబిడ్డలకు కష్టములు సంభవించినకొలంది పరస్పరప్రేమ హెచ్చినట్లు మాతృదేశమునకయి స్వార్థత్యాగముఁ జేసినపుడే మన కామెయందలి భక్తి వేయిమడుంగు లధికమగును. అట్టి నిజమయిన దేశసేవ యెంతటివారికి లభింపవలయు? "జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ" యని వాక్రుచ్చిన మాతృసేవాతత్పరుఁ డెంత యనుభవశాలియో కదా!

ఆంధ్రోద్యమతత్త్వము

చల్లా శేషగిరిరావు, బి. ఏ. గారు

ఆంధ్రోద్యమము నాంధ్రులే గాక యాంధ్రేతరులు గూడ ఆమోదించుట సంతోషదాయకము. అట్టివారిలో ముఖ్యులును విద్వాంసులు నగు శ్రీధర వేంకటేశ కేట్కారు, ఎమ్. ఏ., పి. హెచ్. డీ. గారు ఆంధ్రోద్యమమునకు చేయుచున్న సాహాయ్య మమూల్యము. వీరు మహారాష్ట్రబ్రాహ్మణులు. వీరు గొప్ప సంస్కృతవిద్వాంసులు; అమెరికాదేశములో విద్య నభ్యసించి సాంఘికశాస్త్రమునందు డాక్టరు బిరుదును సంపాదించి ఘనతచెందినవారు. ఆంధ్రోద్యమ మేసూత్రమువలన హైందవజాతీయతకు తోడ్పడునో యా సూత్రము నాంధ్రదేశమం దంతటను బోధించుచున్నారు. వారి సిద్ధాంతములోని వివరము లన్నిటిని మన మేకీభవింపవలసిన పని లేదు. మూల సూత్రములు మాత్ర మిక్కడ వ్రాసెదను.

హిందూదేశములోని జనసామాన్య మంతయు దేశభాషల నుపయోగించుచున్నారు. వారు రెండవ భాష నభ్యసింపరు. హిందీ గాని యాంగ్లేయభాష గాని జనసామాన్యమునకు సామాన్యభాష కానేరదు. విద్యాధికులు మాత్రమే రెండు మూడు భాషల నభ్యసించెదరు. జనసామాన్యమునకు జ్ఞానాభివృద్ధి గావలయు ననిన, దేశ భాషలలోనే విద్యను బోధింపవలయును. పాశ్చాత్యవిజ్ఞాన మంతయు భాషాంతరీకరణము ద్వారా జనసామాన్యమున కందుబాటు చేయవలయును. అటులే సంస్కృతములో నున్న మన పూర్వుల జ్ఞాన మంతయు దేశీయులకు తెలియునట్లు చేయవలయును. విద్యను దేశభాషలలోనే కఱపినచో, అన్య భాష నభ్యసించుటకు వలయు దీర్ఘకాల మంతయు జ్ఞానసముపార్జననిమిత్త ముపయోగింపవచ్చును. జపాను దేశ మటులే వృద్ధిపొందినది. దేశభాషల నశింపజేసి యేకజాతీయతను పెంపొందింపజేయగలుగుదు మను దురూహ కేవలము భ్రమ. పెక్కువేల వత్సరముల నుండి దేశభాషలు పెంపొంది, యనేకమైన యుద్గ్రంథము లాభాషలలో వ్రాయబడి, యావాఙ్మయజ్ఞాన మంతయు దేశీయుల మనంబులలో జీర్ణమయిన కాలము నందు, భాషలను నిర్మూలింపజేసి యేకభాషను దేశమం దంతటను వ్యాపింపజేయగలుగుదు మనుటకంటె వెఱ్ఱి తలంపు కలుగనేరదు. దేశభాషల యభివృద్ధి మూలము ననే దేశీయులు జ్ఞానాభివృద్ధి గాంచుట సాధ్యము. ఎన్ని దినములు దేశభాషలను నిరసించి యాంగ్లేయభాష మీదనే మన దృష్టిని నిలిపెదమో యంతవఱకును దేశీయు లజ్ఞానాంధకారములో మునిగియుండుట నిశ్చయము. ఇదివఱకు మనము చేసిన లోప మదియే. కాంగ్రెసులు, కాన్ఫరెన్సులు, విశ్వవిద్యాలయములు, ఏవియు దేశీయులను నిద్రనుండి మేలుకొలిపియుండలేదు. దేశభాష లభివృద్ధి పొందవలయు ననిన, విశ్వవిద్యాలయములలో దేశభాష ప్రముఖత వహింపవలయును. అపుడు ప్రముఖ మగు ప్రతి దేశభాషకును ప్రత్యేక విశ్వవిద్యాలయ ముండవలెను. హిందూదేశములోని ముఖ్యమగు దేశభాషలను పదింపువేయగా, పదునా రని తేలినది. ముప్పది కోట్ల జనము గల దేశమందు పదునారు విశ్వవిద్యాలయము లుండుట యాశ్చర్యకరము గాదు. కాననే యాంధ్రభాషను పోషించుటకై యాంధ్ర విశ్వవిద్యాలయ మావశ్యకము.

ప్రజలకును దొరతనమువారికిని ఐకమత్య మభివృద్ధి గావలె ననిన, సర్కారుద్యోగులు దేశభాషలను నేర్చుకొనవలయును. పరిపాలన మంతయు దేశభాషలలోనే జరగవలయును. దొరతన మపుడే దేశీయుల యంగీకారముపై నాధారపడియుండును. ప్రజలు రాజ్యతంత్రమును గ్రహించెదరు. వారి రాజభక్తి నిర్హేతుకము గాక, సహేతుక మగును. జనులు తమకష్టనిష్ఠురములు దొరతనమువారికి తామే నివేదించుకొను సమర్థత గలిగియుండెదరు. ఎవరో యాంగ్లేయ విద్యాధికులు తమ స్వలాభము నిమిత్తము రాజకీయాందోళనము జరగించుచున్నా రనెడి యపవాదమునకు కెడ ముండదు. కోర్టులోని వ్యాజ్యెముల గ్రంథ మంతయు దేశభాషలలోనే జరగవలయును. సర్కారు రుత్తరవు లన్నియు దేశభాషలలోనే ప్రచురింపబడవలయును. జనసామాన్య మంతయు పరిపాలనమందు శ్రద్ధ దీసికొనుటకు రాజ

కీయవ్యవహార మంతయు దేశభాషలలో జరగుటకంటె మార్గము వేఱే లేదు.

పరిపాలన దేశభాషలో జరగవలయు ననిన పరిపాలనాభాగ మంతటిలో నేకభాష మాటలాడు ప్రజ లుండవలెను. అనఁగా దేశ మంతయు భాషలను బట్టి విభజింపవలెను. ఆ కారణమును బట్టియే యాంధ్రులకు ప్రత్యేకరాష్ట్రము ముండవలెను. ప్రత్యేకరాష్ట్రము పాలకులకును పాలితులకును గూడ నవసరమే. పాలకు లనేక దేశభాషల నభ్యసించుట దుష్కరము. పాలితులు దేశభాషలలోనే తమ వ్యవహారములు జరుపుకొనుటకు వీ లేర్పడును.

భాషలను బట్టి రాష్ట్రములను విభజించుటవలననే హార్డింజి ప్రభువు సూచించిన స్థానికస్వపరిపాలనా స్వాతంత్ర్యము సత్యము కాఁగలదు. అట్టి విభజన లేనిచో ప్రతిరాష్ట్రము నేకలక్షణము గల యొక యంగము కానేరదు. భాషాప్రయుక్తరాష్ట్రవిభాగమువలన హైందవజాతి సంయుక్తజాతి యగు నను సూచన కనఁబడుచున్నది. భిన్నజాతులు బలపడినచో, అవి యన్నియుఁ గలసి బలమైన సంయుక్తజాతి యగుటకు మార్గ మేర్పడును. హైందవజాతీయత యపుడే సాధ్యపడును. హైందవజాతి యెన్నడును నేకలక్షణము గల జాతి కానేరదు. ఆంధ్రాభివృద్ధికి ఆంధ్రరాష్ట్రము ప్రధానము. ప్రత్యేక విశ్వవిద్యాలయము లభించుటకును పరిపాలన దేశభాషలలో జరగుటకును ప్రత్యేకరాష్ట్రము మావశ్యకము. మతభేదములు, మహమ్మదీయ సమస్య—వీని నెట్లు దాఁటవచ్చు నను ప్రశ్నకు జవాబు పొసఁగఁబడుచున్నది. భాషాభిమానము మతమువలన కలిగెడియాక్షేపణలను పోఁగొట్టవలెను. మత మభిప్రాయముక్రింద మాఱవలెను. జాతీయతకు భంగము రాకుండ మతవిశ్వాసములను కాపాడవలెను. హిందూమత మను ప్రత్యేక మతము లేదు. మొదటినుండి 'హిందూ' యను శబ్దము రాజకీయసంబంధ మైనది. అందువలన హిందువు లన్న మహమ్మదీయులకు కోప మక్కఱలేదు. దేశభాషా ప్రాముఖ్యమువలన మహమ్మదీయులు గూడ దేశభాష నభ్యసింతురు. ఏ రాష్ట్రములోనివా రారాష్ట్రభాషను నేర్చుకొనెదరు. వారికి క్రమముగా రాష్ట్రాభిమాన మేర్పడును. పరదేశ మగు టర్కీయెడ వారి యభిమానము తగ్గును. స్వదేశాభిమానము వృద్ధియగును. ఇది గాక యీ దేశములోని జనులే విశేషముగ మహమ్మదీయ మతము స్వీకరించినారు. కాన వారికి దేశభాష నభ్యసించుటకు కష్ట మేమియు కలుగఁబోదు. భాషాభిమానము వారికి కలిగినచో, హైందవజాతిలో వారును మిశ్రిత మగుదురు. ఆంధ్రమహమ్మదీయులకు ఆంధ్రభాష యం దభిమాన మెక్కువగ కలుగును. వంగమహమ్మదీయులు వంగభాషాభిమానము చూపుదురు. క్రైస్తవులు దేశభాషలనే యుపయోగింతురు. ఆంధ్రక్రైస్తవు లాంధ్రభాషనే యుపయోగించుచున్నారు. వారికి భాషాభిమానము హెచ్చినవెంటనే యాంధ్రజాతికి బలము గూర్చెదరు. వారికిఁ గూడ హిందూ శబ్దార్థము తెలిపి యాంధ్రాభిమానమును వారిలో కలిగింపవలెను. ఆంధ్రదేశములోనివా రందఱు నాంధ్రుల మని పిలుచుకొనుటకు గర్వపడవలెను. "నేను ఆంధ్రుఁడను, నాది ఆంధ్ర దేశము" అని ప్రతియాంధ్రుఁడును స్మరించుకొనుచు తనదేశము నభివృద్ధి చేసికొనవలెను.

ఆంధ్రోద్యమమునకు పునాది యాంధ్రరాష్ట్రము. ఆంధ్రరాష్ట్ర మాంధ్రుల మైకమత్యమునకును శీఘ్రాభివృద్ధికిని తప్పక చేయూఁత యొసఁగును. ద్వితీయాంధ్రమహాజనసభలో ఆంధ్రరాష్ట్రము వాంఛనీయ మని తీర్మానింపఁబడినది. తృతీయాంధ్రమహాజనసభలో ఆంధ్రరాష్ట్ర మావశ్యక మనియు యుక్త మనియు తీర్మానింపఁబడినది. ఆంధ్రనాయకు లందఱు, గౌరవనీయులగు శాసనసభా సభ్యులుఁ గూడ, ఈతీర్మానము నైకకంఠ్యముగ నామోదించిరి. ఇది యంతయు శుభసూచకము, ఉత్సాహజనకము. కాని యాంధ్రు లింకను గట్టి యత్నములు చేయవలయును. ఆంధ్రోద్యమముయొక్క ముఖ్యసూత్రములు గ్రహింపవలయును. డాక్టరు కేశవ్కరుగారు సెలవిచ్చిన ప్రకార మవి మూఁడు:—

(1) భాషలనుబట్టి దేశమును విభజించుట, ఆంధ్రరాష్ట్ర మేర్పఱచుట.

(2) దేశభాషలలో విద్య గఱపుట. అందునకై భాషలను బట్టి విశ్వవిద్యాలయము లేర్పఱచుట. ఆ సూత్రమును బట్టియే యాంధ్రవిశ్వవిద్యాలయ మేర్పఱచుట యవసరము.

(3) పరిపాలన మంతయు దేశభాషలలోనే జరపుట.

ఆంధ్రోద్యమ మీ మూలసూత్రములమీఁద నాధారపడియున్నది. ఈ తత్త్వమును దేశీయు లందఱు గ్రహించెదరుగాక !

మన గొప్ప దురవస్థ—దానిని తొలఁగించు నుపాయము

ఏ. నంజుండప్ప, బి. ఏ., బి. ఎల్. గారు

ఈకాలమున లోకమునం దనేక విషయములలో మార్పులు గలుగ నారంభించియున్నవి. శాస్త్రజ్ఞులచే క్రొత్తక్రొత్త పద్ధతులు కనిపెట్టఁబడుచున్నవి. ప్రజలకు ప్రయోజనకరములగు వివిధయంత్రములు, సాధనములు కల్పింపఁబడుచున్నవి. వ్యవసాయము, వస్తుపరిశోధన, శరీరారోగ్యము, విద్యాభివృద్ధి, జ్ఞానవృద్ధి మొదలగు విషయములందు క్రొత్తమార్గములు కనిపెట్టఁబడుచున్నవి.

ఇట్టి సమయమున మానవులు తమ జన్మముయొక్క యుద్దేశమును కనుఁగొని యది సార్థక మగునట్లు వర్తింపవలయును. ఈశ్వరాజ్ఞ ననుసరించి స్త్రీపురుషు లేదియో యొక దేశమందును, జాతియందును, కుటుంబమందును జన్మించెదరు. అట్లు జన్మించినపుడు వారు తమయం దుండు లోపములను దుష్టప్రవృత్తులను కనుఁగొని వానిని నశింపఁజేసి పరిశుద్ధులై, జ్ఞానమును సంపాదించి తమజాతియందును కుటుంబమందును దేశమందును గల దురాచారములను తెలిసికొని వానిని తొలఁగించుటకు యత్నింపవలయును. తమ కుటుంబములలో పుట్టు బిడ్డలకు శరీరారోగ్యమును గలుగఁజేయుచు, మంచినడతను విద్యను జ్ఞానమును నేర్పుచు, వారిని చక్కఁగా పెంచవలెను.

మనము శరీరారోగ్యమును పొంది పరిశుద్ధుల మైనచో, మన దేశ మంతయు బాగుపడును. మనవలె మనబాలురకును బాలికలకును మనము దేహారోగ్యము నిచ్చి వారిని మంచి మార్గమందు పెంచినచో, ముందు కూడ మన దేశము మంచి స్థితిలో నుండవచ్చును. మనము గతించినపిదప మన బాలురును బాలికలును మన స్థానమునకు వచ్చుచున్నారుకదా! వారిని మన మిప్పటినుండియు మంచి స్థితిలో నుంచిన, వారు పెద్దవారైనపిదప మంచిత్రోవనే నడచుచు దేశమునకు మేలు చేయఁగలుగుదురు. వారి బిడ్డలకును నట్టి మంచి శిక్షనే యిచ్చుచు వారు దేశహితము నొనరింపఁగలరు. ఇట్లు వంశపారంపర్యముగా మంచి నడతయే మనదేశమందు వర్ధిల్లి, మనము పుణ్యమునకు పాత్రుల మగుదుము.

మన మందఱము జీవులము. జీవునికి స్థూల సూక్ష్మ కారణములను శరీరత్రయ మున్నది. భూలోకమున మనము పని చేయుటకుపయోగించు స్థూలదేహము మాత్ర మందఱికి గోచరించుచున్నది. తడిగుడ్డలో నీటివలె సూక్ష్మదేహము స్థూలశరీరమున వ్యాపించియున్నది. కామక్రోధాదుల కిదియే స్థానము. దీనికంటెను సూక్ష్మమై యుత్తమగుణముల కాశ్రయమైన కారణశరీరము స్థూలసూక్ష్మశరీరముల రెంటిని వ్యాపించియున్నది. దివ్యదృష్టి గల యోగులకు మాత్రమే సూక్ష్మకారణదేహము లగపడును.

జీవుల మగు మనము భూలోకమున పుట్టి ధర్మాధర్మస్వరూపమును తెలిసికొని, ధర్మమందే వర్తించుచు దేహములయం దుండు దుర్వాసనలను పోఁగొట్టుకొని, పరిశుద్ధులమై సర్వభూతముల మేలునకుఁగాను పాటుపడుచు పూర్ణులము కావలయు నని యీశ్వరుని సంకల్పము.

మేడకు పునాది బలమైనదిగా నుండుట యెట్లు ముఖ్యమో అట్లే పురుషార్థసాధనమునకు స్థూలదేహారోగ్య మవశ్యము. స్థూలదేహ మారోగ్యముగా లేకున్న, నింద్రియములను మనస్సును స్వాధీనమునకు తెచ్చుకొనుట కష్టము. వానియందలి దుష్టవాసనలను పోఁగొట్టుట యంతకంటె కష్టము. స్థూలదేహారోగ్యము మోక్షమునకు ప్రథమసోపాన మని వ్యాసులవా రానతిచ్చియున్నారు. "శరీర మాద్యం ఖలు ధర్మసాధనం" అనఁగా ధర్మసాధనములలో మొట్టమొదటిది శరీరము కదా! శరీర మారోగ్యముగా లేకున్న జీర్ణశక్తి తగ్గి, జాడ్యము ప్రబలమై, మెదడు నరములు బలహీనములై, శరీర మనోదార్ఢ్యములు లేకపోవును. ఏపని చేయుటకును శక్తిలేక యిచ్ఛలేక స్థైర్యము తప్పి చాపల్య మధికమగును. ఉదరపోషణమునకుఁగాను చేయవలసిన చేతిపనులు సేద్యము మొదలగు కార్యములను చేయుటకు కూడ త్రాణ లేకపోవును. దీనివలన దారిద్ర్యము హెచ్చును; విద్యను జ్ఞానమును నభివృద్ధి చేసికొనుటకు వీలు లేక ధర్మస్వరూపమును గ్రహింపఁజాలకపోదుము.

స్థూలదేహము అన్నమయ ప్రాణమయ కోశము లను రెండు భాగములుగా నున్నది. అనారోగ్యస్థితిలో నీ రెంటికిని బలము తగ్గును. సూర్యుఁడు ప్రాణశక్తిని సదా భూమిపై ప్రసరించుచున్నాఁడనియు, ప్రతిమనుష్యుని ప్రాణమయకోశమును ప్రాణశక్తిని స్వీకరించి అన్నమయకోశమునకు వ్యాపింపఁజేయుచున్నదనియు, ప్రాణమయకోశమునకు శక్తి తక్కువదైనచో, ఆవశ్యకమైనంత ప్రాణశక్తిని అది యన్నమయకోశమున కియ్యఁజాలదనియు యోగులును శాస్త్రజ్ఞులును చెప్పుచున్నారు. ప్రాణశక్తి తక్కువదైనచో, దేహమునకు దార్ఢ్యము తప్పి బహువిధము లగు జాడ్యములు కలుగును.

కాఁగుచుండు పాత్రయొక్క వేఁడిమి దానిలోని నీటికి వ్యాపించులాగున స్థూలదేహముయొక్క యనారోగ్యము సూక్ష్మదేహమునకును వ్యాపించును గాన, దానియందు కామక్రోధాదు లధికమై మనశ్చాంచల్యము గలుగును.

పాత్రలో పోయఁబడిన నీళ్లు వేఁడిగా నుండిన, ఆ వేఁడిమి పాత్రకు వ్యాపించులాగున సూక్ష్మదేహముయొక్క యనారోగ్యము

స్థూలదేహమునకు వ్యాపించును. ఇప్పటి డాక్టర్లు సహిత మీ యభిప్రాయమునే చెప్పుచున్నారు:—కోపము మొదలగు దుష్టసంకల్పములు స్థూలదేహములోని కొంత సామర్థ్యమును నశింపఁజేసి రక్తమందు విషాణువులను పుట్టించి జాడ్యమును కలుగఁజేయును. శాంతిని సంతోషమును వృద్ధిచేసికొనుటచే ఆరోగ్యము వృద్ధిచేసెడి యణువులే రక్తమందేర్పడును. ఈ సంగతులను పాశ్చాత్యవైద్యులు క్రమముగా పరిశోధించి నిరూపించినారు.

మంచి గాలి, సూర్యుని వెలుఁగు, సత్తువ, చుట్టు నుండు గడ్డి కలుపు తీసివేయుట, మంచి నీరు కట్టుట మొదలగునవి చెట్టుయొక్క యారోగ్యమునకు అత్యావశ్యకము గదా? అట్లే శరీరారోగ్యమునకు మంచి గాలి, మంచి నీళ్లు, మంచి యాహారము, ఆయా శరీరములకు తగిన సాము, ఇంటి చుట్టుప్రక్కల మంచి స్థలము, ఇంటిలోపల చక్కఁగ మంచి గాలియు సూర్యుని వెలుఁగును ప్రవేశించు నేర్పాటు ముఖ్యము. మరియు స్నానాదులచే దేహమును పరిశుద్ధముగ నుంచుకొని శుభ్రమయిన వస్త్రములను ధరించుటయు, సాత్వికాహారములను భుజించుటయు మిక్కిలి యావశ్యకము. భంగి సారాయి మొదలగు మత్తువస్తువులను తీసికొనఁగూడదు. అవి స్థూలశరీరమును చెఱిపి సూక్ష్మశరీరమును గూడ చెఱుపును. చెడ్డ కార్యములు వదలుట, యుక్తచేష్టలు, మితనిద్ర, శాంతము, ఇంద్రియనిగ్రహము, ధ్యానము, భూతదయ, [జీవుఁడు ఆనందస్వరూపుఁడు గాన కష్టములు దుఃఖములు వచ్చినను చలింపక కష్టములు తాను పూర్వమందు చేసిన అప్పు (ఋణానుబంధములు) తీఱుటకై వచ్చినవని తెలిసికొని] కష్టములను దుఃఖములను స్థైర్యముతో అనుభవించుట, సదా శాంతస్థితియందుండుట, సంతోషముగా నుండుట, సద్ధర్మానుష్ఠానము—ఇవి యన్నియుఁ గూడ స్థూలశరీర సౌఖ్యమునకు అత్యావశ్యకములు.

ఒకచెట్టు మంచిఫల మియ్యవలె నన్నచో, మొదట ఆచెట్టు మొలచు భూమి సారవంతమై సత్తువగలదిగ నుండవలెను. చెట్టు కూడ రోగము లేనిదిగను బలము గలదిగను ఉండవలెను. చవుటిభూమి యందు విత్తనము వేసిన మొలవకపోవును; మొలచినను బలహీనముగ పుట్టి యెంత పోషించినను చక్కఁగ పెరుగక జాడ్యములు మెండై చచ్చిపోవును; ఒకవేళ బ్రతికినను మంచిఫలము లియ్యకపోవును. ఇట్టి చెట్టునందు పుట్టు విత్తనములు మరల విత్తిన మిక్కిలి బలహీనమగు చెట్లు పుట్టి మరింత హీనమగు ఫలముల నిచ్చి బొత్తుగ విత్తనము లేకయే నశించి చెట్టు రూపము లేకపోవును. అట్లే మన స్థూలశరీర మనెడి చెట్టు ఆరోగ్యము బలము గలదిగ జన్మించి చక్కఁగ పెరుగవలె నన్న, స్థూలశరీరముయొక్క యుత్పత్తికి తల్లి దండ్రులు ఆదికారణము గాన, తల్లి భూమిగను తండ్రి విత్తనముగను నుందురు. చెట్టు వృద్ధికి భూమి ముఖ్యకారణముగ నుండునట్లు శరీరారోగ్యమునకు తల్లియొక్క శరీరారోగ్యము ముఖ్యకారణము. స్థూలశరీరము తల్లిగర్భమున మొదట ఏర్పడి నవమాసములు అచ్చట పెరుగును గదా? ఆ నవమాసములలో అవయవములు అన్నియు క్రమముగ నేర్పడి వృద్ధియై భూమిని ప్రవేశించును. గర్భమునందు శరీరము ఏర్పడి వృద్ధియగుటకుఁగాను తల్లి తనయొక్క రక్తమును బలమును పరిశుద్ధత్వమును నవమాసములందు నిమిష నిమిషము పిండమున కిచ్చుచుండును. తల్లియొక్క రక్తము బలము తేజస్సులచే గర్భమునందుండు పిండము దినదినము పెరుగుచుండును.

ఒక చెట్టునకు నిమిష నిమిషము వ్యాపించు భూసారము వలె పిండవృద్ధికి ప్రతినిమిషము తల్లి రక్తము బలము తేజస్సు సదా వ్యాపించుచుండును. ఇవి తక్కువ యైనచో తల్లియందు పిండమునకు చాలినంత రక్తము లేక పిండముయొక్క యవయవములు చక్కఁగ పెరుగక పిండమునకు సామర్థ్యము లేక బిడ్డ బలహీనమై రోగపీడితముగ జన్మించును కాన, తల్లికి తగు రక్తవృద్ధి శరీరారోగ్యము నుండవలెను.

గర్భధారణకాలమందు సాత్వికాహారములనే భక్షించుచుండవలెను. సులభముగ జీర్ణము కాఁదగిన యాహారమును మితముగ భోజనము చేయవలయును. ఎప్పుడు కదలక పనిచేయక కూర్చుండుట మంచిది కాదు. మితముగ పనిచేయుట పరిశుద్ధమగు గాలి గల స్థలములందు నడచుట మిక్కిలి శ్రేయస్కరము. దుఃఖము కోపము భయము మొదలగునవి గర్భిణీస్త్రీల కుండఁగూడదు. తల్లి సదాచారము గలదై శాంతముగను సంతోషముగను నుండవలెను. మనస్సులో దుఃఖము కోపము చింత క్రుంగియుండుట మొదలగు మనోవికారములు బొత్తిగ లేక యుండవలయును. తల్లియొక్క ప్రతి దుష్టసంకల్పమును మనోవికారమును బాణమువలె శిశువులకు తగిలి గర్భమునందు శిశువు బాధపడును. మరియు తల్లి మనసునందు పుట్టు దుఃఖము కోపము చింత మొదలగునవి తల్లి రక్తమును చెఱిపి విషము గలదానినిగ చేయును. ఇట్లు చెడురక్తము పిండమునకు వ్యాపించును. పిండము బలహీనమై యనారోగ్యము గలదగును. తల్లిని చిన్నప్పటినుండి శరీరబలము గలదిగను శాంతురాలుగను భక్తురాలుగను పెంచినచో గర్భధారణకాలమునఁ గూడ ఆ గుణములు గలిగియుండును గాన పిండమునకు మేలు కలుగును. గర్భధారణకాలమున తల్లికి దుఃఖము కోపము కలుగఁజేయరాదు. ఇవి యామె కుండరాదు. తల్లియింటియందు చుట్టు నుండువారు అతి దయ గలవారై శాంతులుగను భక్తులుగను వర్తింపవలెను. ఇట్లు చేసినచో తల్లి శాంతురాలుగను సంతోషిగను నుండును. తల్లియొక్క శాంతమును ఆరోగ్యమును మరియు నితరులయొక్క శాంతమును భక్తియును గర్భమునందుండు శిశువునకు వ్యాపించి యా శిశువు చక్కఁగ వృద్ధియగును; లేనిచో శిశువు బహువిధముల చెడును. సీమలో ఒక గర్భిణీస్త్రీ గొఱ్ఱెలను కోయు కటిక యంగడియొద్దికి దినదినము పోయి గొఱ్ఱెల నరుకుటను చూచి యుల్లాసపడుచుండెను. ఆమె కొడుకును గనెను. వాఁడు పెరిగిన వెనుక ఇతరులను చంపవలెనను బుద్ధిగలవాఁడై కత్తి తీసికొని పోయి యితరులను నిష్కారణముగ చంపఁబ్రయత్నించుచుండెను. డాక్టర్లు దీనిని పరీక్షించి కారణము యో

చింపఁగ గర్భధారణకాలమందు వానితల్లి కటికవారు చేయు హత్యయందు సంతసించుచున్న కారణమున ఆ సంకల్పతరంగములు గర్భమునం దుండినపుడు వానికి వ్యాపించి వాఁడట్టి బుద్ధిగలవాఁడై జన్మించినట్లు కనిపెట్టిరి. కాన గర్భధారణ కాలమున తల్లి శరీరారోగ్యము శాంతము భూతదయ భక్తి గలిగి, సద్గుణములు వృద్ధిచేయు కార్యములను చేయుచుండవలయును; మరియు పిండమును వృద్ధిచేయుటకు వలయు రక్తమును సామర్థ్యమును కలిగియుండవలయును.

చెట్టు పెరిగెడి కాలమందు అది గ్రహించెడి యాహారమంతయు దాని పెరుగుటకే వినియోగింపఁబడును. అట్టి కాలమందు చెట్టునకు రోగము పీడ గలిగిన, ఆ చెట్టు ఆహారమును గ్రహించు శక్తిలేక చక్కఁగ పెరుగక బలహీనమై గిటకబారి యుంచి ఫలమియ్యదు. ఫలించినను చప్పిఫలము లిచ్చును. ఇట్లు బాలురు బాలికలు పుట్టినపిదప కొన్ని సంవత్సరములవఱకు పెరుగుచుందురు. అనఁగా ఆహారాదులచే కొన్నేండ్లదాఁక తమయందు వృద్ధియగు రక్తము తమ శరీరమును పెంచుటకే వినియోగింపఁబడును. ఇది శరీరధర్మము, దేవుని యేర్పాటు. బాలికలు కనీసము 16, 18 సంవత్సరములవఱకు పెరుగుచుందురని డాక్టర్లు కనిపెట్టియున్నారు. ఒక బాలిక ప్రథమరజస్వల (మొదటిసమర్త) యగుట ఆ బాలిక పెరుగుటకు ప్రారంభించినదని సూచించుచున్నది. చెట్టు పుట్టిన కొంతకాలమువఱకు భూమినంటియుండి పిదప త్వరగా పెరుగునట్లు బాలిక ప్రథమ రజస్వల యయినది మొదలు రెండు సంవత్సరములవఱకు వేగముగ శరీరము పెరుగుచు వృద్ధియగుచుండునని డాక్టర్లు కనిపెట్టియున్నారు. ఇట్లు పెరుగు కాలములో మనము బాలికలను చక్కఁగ పోషించినచో, వారు రక్తవృద్ధి పొంది బాగుగ శరీరసౌఖ్యాభివృద్ధి గలిగినవారగుదురు. అట్లు చేయక ఈ రెండు సంవత్సరములలోపలనే నిషేకము చేసి మగనితో సంసారము చేయుటకు పంపిన భార్యాభర్తల సంబంధము వలన బాలికలయొక్క శరీరమందు ఉష్ణము పుట్టి, నరములు మాంసపు కండలు పెరుగుట మాని వృద్ధి కాక చెడిపోయి శరీరము బలహీనమై చెడును. చక్కఁగ పెరుగుచుండు వరిపైరునకు తెగులు తగిలినయెడల పైరు తగ్గి కృశించి ఫలము నియ్యక చెడు లాగున, బాలిక పెంపు తగ్గి బలహీనురాలై గిటకబారి శరీరము ఎముకలు మెదడు కూడ బలహీనము లగును. గర్భస్థానము కూడ కృశించును. జీర్ణశక్తి తగ్గును. జీర్ణశక్తి లేమిచే ఆహారము తగ్గి శరీరమునందు బలము రక్తము తగ్గిపోవును. ఇట్లు హీనమైన రక్తము ఆ బాలిక శరీరమును పెంచుటకే చాలకయుండును. కాన అట్టి సమయమున గర్భధారణము కూడ తటస్థించినయెడల, ఒకరికి కూడ చాలని యన్నము నిరువురికి పంచిపెట్టినచో నొకరికిని చాలక యుభయులు కృశించులాగున, తల్లిశరీరమునం దుండు స్వల్పరక్తము తల్లికిని గర్భమునం దుండు పిండమునకును ఈ యిరువురికిని చాలక పంచుకొనవలసివచ్చును. కాన ఈ యిరువురు బలహీనులై కృశింతురు. బాలికకు ఇదివఱకే దాంపత్యముచేఁ గలిగిన బలహీనత అనారోగ్యము గర్భధారణముచే హెచ్చును. దీనిచే ఆ బాలిక గర్భధారణకాలమందు అనేకజాడ్యములు బాధలు గలదై ఆహారమునం దసహ్యత కలిగి అన్నము చక్కఁగ సహింపక రక్తహీనత మరింత హెచ్చును. ఇందుచేత బలహీనత మరింత అధికమగును. ఇట్టి బలహీనత అనారోగ్యము మున్నగు బాధలచే తల్లికి దుఃఖము కోపము అధికమగును. వీనిచే పిండము విశేషించి బాధపొంది చెడిపోవును. రక్తము లేమిచే తల్లిశరీరము చెడి వివిధములగు జాడ్యములు పుట్టును. తల్లిశరీరము గిటకబారి గర్భసంబంధమగు నరములు మాంసపుకండలు ఎముకలు బలహీనములగును. సత్తువ యిచ్చుటకు చాలినంత రక్తము లేమిచేతను తల్లియొక్క దుఃఖము మొదలగు మనోబాధలచేతను, విషపుమన్ను గల చవిటిభూమియందు చెట్టు మొలచినను పెరుగకుండులాగున, పిండము గర్భమునందు పెరుగక నశించును. ఒకవేళ పిండము బ్రతికి జన్మించినను ఎలుకపిల్లవలె బలహీనమగు శిశువు పుట్టును. పైకారణములచే తల్లి గర్భస్థానము రక్తహీనమై బలహీనముగ నుండుటచే ప్రసవకాలమందు తల్లికి బిడ్డను గనుటకు సామర్థ్యము లేకపోవును. ఒకవేళ కనుటకు మాత్రము సామర్థ్యముండినను మైలను చక్కఁగ బయటఁ ద్రోయఁజాలకపోవును. అది శరీరమందు నిలిచి పలువిధము లగు బాలెంత జాడ్యములు గలిగి అనేకులు చచ్చుచుందురు. ఇట్లు వృద్ధికావలసిన కుటుంబము లనేకములు నాశనమగుచున్నవి. తల్లి బ్రతికినను బిడ్డను గనిన పిమ్మట బలహీనురాలై, బిడ్డకు చాలినన్ని పాలు లేకపోవును. ఒకవేళ పా లుండినను సారములేక నీళ్లవలె నుండి బిడ్డకు ఆరోగ్యమును సామర్థ్యమును నియ్యఁజాలకయుండును. ఇట్టి స్త్రీ ప్రతి కానుపునకును చచ్చుఁబాఱుచుండును. కొన్ని కాన్పులకే ముదిమిపాలౌను. అల్పవయస్సుననే యౌవనము పోయి ముసలిది యగును. ఇట్టి బాలిక యగు స్త్రీకి పుట్టిన శిశువు పుట్టుకలోనే బలహీనుఁడుగ పుట్టి చక్కఁగ పెరుగఁజాలక ఆరోగ్యము లేకపోవును. ఇట్టి శిశువులు పెరిగినను బలహీనులగుదురు. ఇట్లు దేశమం దుండు స్త్రీపురుషు లనేకులు బలహీనులై జాడ్యగ్రస్తులైన, దేశముయొక్క సౌఖ్యము తగ్గును. క్రమముగ దేశము క్షీణదశకు వచ్చును.

ఈ విషయము లన్నియు మనశాస్త్రములు బోధించుచున్నవి. ఇవి మన కనుభవసిద్ధమైనవి. విశేషముగ శరీరధర్మములు శోధించి కనిపెట్టిన గొప్ప డాక్టర్లు చెప్పునదియు ఇదియే. బాలికకు ప్రథమరజస్వలయైనది మొదలు రెండుసంవత్సరములు దేహమందు విశేషముగ మార్పులు కలిగి ముఖ్యముగ పెరుగు కాలము. ఇట్టికాలమందు నిషేకకార్యము కావించిన బాలికలు బలహీనలై వారి శరీరము చెడుననియును, ఇందుచే అనేక కుటుంబములు నశించి దేశము హీనదశకు వచ్చుననియును, ఈ యన్నికారణములనుబట్టి బాలికలకు ప్రథమరజస్వలయయిన రెండు సంవత్సరములలోపల నిషేకకార్యము బొత్తుగ చేయఁగూడదనియును గొప్ప డాక్టర్లు బోధించుచు ఖండితముగ నిషేధించుచున్నారు.

బాలికలకు బాల్యమున గర్భాధానముచేయుటవలనఁ గలుగు కీడులు, బాలురు ప్రాప్తయౌవనులు గాకమునుపు గర్భాధానకార్యము చేసిన, బాలురకును గలుగును. పక్వముకాని పచ్చికాయ

నుండి విత్తనము తెత్తి విత్తినచో మంచిచెట్టు మొలచునా? మొలచినను ఆచెట్టు బలముగ పెరుగునా? అందు ఫలించు పండ్లు సారవంతములుగ నుండునా? ఫలము బాగుగ నుండవలయు ననిన భూమి మంచిదిగను సారవంతముగను నుండవలెను. విత్తనము మంచిదిగను పక్వమైనదిగను నుండవలెను. అట్లే యతిబాల్యదశయందు స్త్రీలకుఁ గాని పురుషులకుఁ గాని నిషేకకార్యము చేయుట గొప్ప కీడు. ఇంతేగాక బాలునకు మొట్టమొదట బ్రహ్మచర్యాశ్రమము విద్య నేర్చుకొను కాలముగదా? చదువు పూర్తియై గురువునాజ్ఞ పొందిన పిమ్మటఁ గదా వివాహము చేసికొనవలసినది. అట్లు చేయక చదువుకొనుచుండు కాలములోనే బాలునకు నిషేక కార్యము చేసినను చేసికొనుట కవకాశములు కలుగఁజేసినను వాని మనస్సు విద్యయందు నిలువదు. బాలుఁడు చెడిపోవును.

శ్లో. ఊనషోడశవర్షాయ మప్రాప్తః పంచవింశతిం
యద్యాధత్తే పుమాన్ గర్భం కుక్షిస్థస్స విపద్యతే
జాతో వా న చిరంజీవేత్ జీవేద్వా దుర్బలేంద్రియః
తస్మాదత్యంతబాలాయాం గర్భాధానం న కారయేత్.

చరక సంహిత.

అనఁగా పదునారుసంవత్సరములునిండని స్త్రీయం దిరువదైదు సంవత్సరములు నిండని పురుషుఁడు గర్భాధానము చేసినట్లయిన ఆ గర్భము కడుపునందే ఆపదనొంది స్రవించును. ఒకవేళ గర్భము నిలిచి శిశువు జనించినను, బహుకాలము జీవింపదు. జీవించినను ఇంద్రియపటుత్వము లేక మిగుల బలహీనముగా నుండును. కనుక అతిబాల్యదశలో గర్భాధానము సేయఁదగ దని తాత్పర్యము.

శ్లో. పూర్ణషోడశవర్షా స్త్రీ పూర్ణవింశేన సంగతా
శుద్ధే గర్భాశయే మార్గే రక్తే శుక్రే నిలే హృది
వీర్యవంతం సుతం సూతే తతో న్యూనాబ్దయోః పునః
రోగ్యల్పాయురధన్యో వా గర్భో భవతి నైవ వా.

చరకసంహిత.

అనఁగా, పదునారు సంవత్సరములు నిండిన స్త్రీ యిరువది సంవత్సరములు నిండిన పురుషునితోఁ గలసినయెడల గర్భాశయమార్గము, రక్తము, శుక్రము, వాయువు—ఇవన్నియు శుద్ధంబై మంచి బలము గల కుమారుఁడు పుట్టును. అట్లుగాక తక్కువ వయసుగలవారైనయెడల రోగము అల్పాయువు గల శిశువుగాని పాపిష్ఠమైన శిశువుగాని పుట్టు నని యభిప్రాయము.

శ్లో కుమార్యృతుమతీ త్రీణి వర్షాణ్యుపాసీత
త్రిభ్యోవర్షేభ్యః పతిం విందేత్తుల్యం. వాసిష్ఠధర్మశాస్త్రము.

అనఁగా ఋతుమతియైన మూడు సంవత్సరములకు గర్భాధానము చేయవలయును.

ఇట్లు శరీరసౌఖ్యమునకు ఆదికారణము తల్లిదండ్రులే. బాలికాగర్భాధానమువలన అనేకబాలికలు బాలెంత జాడ్యములచే నశింపలేదా? శిశువు లనేకులు మృతిపొందలేదా? ఇట్టి స్త్రీహత్య శిశుహత్య దోషము మనకు తటస్థించును గదా? ఇట్లు చిన్న వయస్సున చేయు నిషేకములవలనఁ గలుగు కీడులను కొన్నిటిని వివరించెదము.

1. బాల్యదశయందు శిశువులు అనేకజాడ్యములు కలవారై, వారివల్ల తల్లిదండ్రులకును మిగుల కష్టములు కలుగును.

2. బాల్యదశయందు చక్కఁగ చదివి జ్ఞానవృద్ధి చేసికొనుటకు శరీరమనోదార్ఢ్యములు లేనిచో పెద్దవారైనపుడును దార్ఢ్యములేనివారై కుటుంబవృద్ధికిని దేశవృద్ధికిని పాటుపడుటకు సామర్థ్యము లేనివా రగుదురు. అనేక కుటుంబములకును దేశమునకును నష్టము దారిద్ర్యము గలుగును.

3. మనోదార్ఢ్యము లేమిచే, గొప్ప విద్యలు శాస్త్రములు వస్తుశోధన క్రొత్తవిషయములు కనిపెట్టుట—వీనికి శక్తి లేక, ప్రపంచమునకు మేలు చేయుటకు వీలు లేకపోవును.

4. చిత్తస్వాధీనత లేమిచే మనస్సు దుర్వాసనలు గలదై దుష్టబుద్ధు లధికమై దుష్కార్యములు కావించి తాను చెడి అనేకులను చెఱుపును. మనస్థిరత్వము లేనిచో భక్తి జ్ఞాన వైరాగ్యములు సాధించుట కవకాశము లేకపోవును.

5. దీనిచే దేశము చెడు ఇట్టివారి సంఖ్య వృద్ధి కాను కాను దేశము దినదినము హీనస్థితిని చెంద, మన దేశప్రజ లందఱును హీనదశను చెందుదురు. మంచి కుటుంబములు లేకపోవును.

6. భక్తులును పతివ్రతలును బ్రహ్మనిష్ఠులును సంఖ్య తగ్గును. మహాత్ములు జన్మమెత్తుటకు తగిన యోగ్యులును దృఢాంగులు నగు దంపతులు లేమిచే వారు మనదేశమందు జన్మమెత్తకపోదురు. ఈ కారణముచే పరిశుద్ధతేజస్సు తగ్గి మనదేశము దుష్టతేజస్సుచే నిండినదగును,

7. ఇందుచే దేశమంతయు చెడి దుష్టజాడ్యములు బలమైన, రోగములు క్షామములు పలువిధములగు గొప్ప కష్టములు దేశములో వృద్ధియగును.

8. ఈ పాపముచే పశ్వాదులును పైరులును కూడ చెడును.

ఇన్నివిధముల కష్టము కలుగఁజేసిన పాపము, బాలురకును బాలికలకును గర్భాధానము చేసి బాల్యదశయందు గర్భధారణమున కవకాశమిచ్చిన మన కెల్లరకును గలుగును. దీనిచే ఇట్టి మన మనేక నరకబాధలననుభవించి ముందు జన్మములం దధికకష్టములును జాడ్యములును దేహపీడలును గలవారమై మితిలేని బాధలు పొందుదుము. నానావిధములుగ హీనజన్మము లెత్తి కష్టపడుదుము. ఇట్లు బాధపడక సద్వృత్తియందు వర్తించుటకు దేవుఁడు మనకు జ్ఞానమును స్వాతంత్ర్యము నిచ్చియున్నాఁడు. సోదరీసోదరులారా! మన వంశములను కులములను దేశమును భక్తిజ్ఞానములను నాశనముచేసి ఇట్టి యమిత దోషము పొందుట మేలా? లేక మన దేశము నన్నివిధముల నాశనము చేయు బాలికాగర్భాధానమనెడి బ్రహ్మరాక్షసిని చంపి మనలను మనదేశమందు రాఁబోవు ప్రజాకోటిని సౌఖ్యస్థితికి దెచ్చి పరిశుద్ధులను చేసి కాపాడి యమితమగు పుణ్యమును పొందుట మేలా? ఇట్లు ప్రతి స్త్రీయును పురుషుఁడును బాలికాగర్భాధానము మాఁపుటకు తగు ప్రయత్నములు చేయవలయును. దీనికి తగిన బోధలు చేసి యేర్పాట్లు చేసి యట్లు ప్రతివాఁడును వర్తించి యితరులను వర్తించునట్లు చేయవలయును. మన బిడ్డల శరీరారోగ్యమును గాపాడి వృద్ధి చేయవలయును. ఇట్లు చేయుటకు వలయు జ్ఞానము, దార్ఢ్యము, దేశాభిమానము, శ్రద్ధ, భక్తి, భూతదయ జగదీశ్వరుఁడు మన కిచ్చుఁగాత!

భయము

గాడేపల్లి సూర్యనారాయణశర్మగారు

భయ మను బ్రహ్మరాక్షసి కృపారహితాత్మ జగంబు లెల్ల వి
స్మయగతి నాక్రమించుకొని మానవులన్ దన కీలుబొమ్మ గాఁ
గయి ధరియించి త్రిప్పుచు వికాసము మాసి కళావిహీనుఁడై
నయ మరయంగరాని పశునైపుణి నొంచి కలంచినై చెడెన్. 1

తే. జ్ఞాన మెచ్చినకొలఁదిని ప్రాణికోటి-సకలవిధముల భయమును నొంచఁగఁదలంచు;
ముందువెనుకలు దెలియని ముగ్ధబిడ్డఁ-డమితసంతుష్టితాత్ముఁడై యాడుకొనును. 2

తే. తెలివితేటల సరుకంబు సలఁతియైన-జంతువులకె యెక్కుడు సంతసంబు గలుగు;
నన్ని యుండిన మనుజున కెన్నఁడైన-నిర్భయముగా మెలంగుట దుర్భరంబు. 3

క. నిత్యానందుఁడె యయ్యును-మృత్యుంజయు మందిఁ గల్గు మేధయు నున్నన్
గత్యంతరమే లేదని-యాత్మాదిభయంబు లొంది యేడ్వఁగ నేలా ? 4

క. ఎక్కడ కక్కడనే తా-నొక్కమ్మడి విమలసౌఖ్య మొందఁగనైనన్
దిక్కే మాలితి నంచున్-జక్కఁగ్లైన కయ్యొ నంచుఁ జేడ్వడ నేలా ? 5

శా. ఆహాషంబుగ సర్వజంతువుల కాహా! మృత్యు వన్నన్ భయం
బై రాజిల్లఁ గతంబ దేమియొ కదా? యద్దాని దాఁటన్ మనో
ధీరత్వం బొకఁ డున్న మానవుఁడు సందీపించి యెల్లప్పుడున్
సారంబీ జగమంచెఱింగి ఘనసంచారంబు గావింపఁడే ? 6

సీ. తానె చుమ్మా సచ్చిదానంద మను మాట త్రికరణంబుగ నేర్పరించుకొంటకు
జగ మెల్లఁ దనరూపముగఁ జూచి విజ్ఞానమును బొంది ముదమునఁ దనరుకొంటకు
సర్వశక్తులఁ గడ శాశ్వతుండై యొప్పి తనఁగాంచి జనులను దనుపుకొంటకు
పరమాత్మస్వతంత్రభావంబుఁ బొనాడి 'సోహం బ్రహ్మ' మంచుఁ దా నరయుకొంటకు
అతినికృష్టంబు లైన భయంబు లెల్ల-దూరమై యవిచ్ఛిన్నసంతోష మొంద
మనసు సుస్థిరసంకల్పమునఁ జెలంగఁ-దవిలి మృత్యుంజయతఁ గాంచి తనరుఁ జెప్పుడు. 7

చ. ధరణి సమస్తజీవములఁ దిట్టయుఁ దా నధికారి శక్తిత
త్పరుఁడు నరుండు, కాన విశదంబుగ ధైర్యమునొంది దనంతద
న్నొరసెడి యార్తిబాధల మహోద్ధతిఁ బాసి విభాసితాంగుఁడై
చిరసుఖ మొందఁగల్గుటకుఁ జేయఁదగున్ దగు యత్నముల్ బ్బవిన్. 8

సీ. ప్రతికార్యమున కొక్క ప్రబలకారణ ముండఁ బూర్వజన్మ మని వాపోవ నేల?
సకలజీవములందు శక్తిమంతుఁడె తాను పరులకై చేయి సాపంగ నేల?
పాంచభౌతిక మైన పరమాణుతతిదేహ మై యుండ క్షణికమం చడల నేల?
కార్యకారణముల కారణుండై తాను జయ మొందలే నంచు భయ మదేల?
జగమున కొకింత సంబంధసరణి లేని-పాపపుణ్యంబు లంచు సంభ్రమ మదేల?
తనను పదవికిఁ దానె కారణము గాన-స్థిరతరానంద మొంద యత్నింపఁ డేల? 9

వ్యవసాయము — యుద్ధము

దువ్వూరి బాలకృష్ణమూర్తిగారు

కృషిః క్లిష్టాన్నపుష్ట్యా — అను నార్యోక్తి ననుసరించి వ్యవసాయము చేయుటకు అతివృష్టి యనావృష్టి దోషములచే కష్టముగా నున్నప్పుడు, గోరుచుట్టు మీఁద రోఁకటిపోటన్నట్లు ప్రస్తుతము జరగుచున్న మహాఘోర యుద్ధమువలన మన వ్యవసాయమునకు కలిగిన నష్ట మింతింత యని వక్కాణించుటకు వీలు లేదు. ముందాలోచన లేక మన వ్యవసాయకు లవలంబించు పద్ధతులు కూడ "అయ్యకు పెండ్లియైన దన్న సంతోషమే కాని అమ్మకు సవతి వచ్చు నన్న విచారము లే" దన్నట్లున్నవి. భోజనోపయోగకరమైన ధాన్యాదులు పండు భూములలో కేవలము వ్యాపారప్రధానమైన పైర్లను పండించుటవల్ల మన దేశమును ఇదివఱకే తెంపులేని కఱవులలో ముంచియున్నారు. అందు మఱియొక విశేషము. ఇదివఱలో అట్టి వ్యాపారయోగ్యమైన పైరు దినుసులకు విశేషముగ వెల వచ్చుటవల్ల ఆ హెచ్చు డబ్బుతో ధాన్యాదులను కొనుక్కొనెడివారు; ఇప్పుడో, యుద్ధారంభమునకు ముందు గరిసె రు 70 లకు పైఁగా అమ్ముచుండిన వేఱుసెనగలు రు 30 లకును, పుట్టి రు 75 లకు అమ్మిన గోఁగునార రు 25 లకును కూడ కొనువారు లేరు. ఈ వెలలను పట్టి పూర్తిగా ఫలించిన చేనిలో కూడ పంట కూలిపనులకైనను చాలదు. ఇఁక సిస్తు లెక్కడ? పన్ను లెక్కడ? హెచ్చు వడ్డీలకు పెట్టుబడి పెట్టిన సాహుకార్లకు ఇండ్లు వాకిళ్ళు భూములు తణఖా పెట్టవలసివచ్చినది. దీనికి తోడు కాలవ్యత్యాసము కూడ అలాగుననే తటస్థించినది. ధాన్యాదికముల క్రింద నున్న భూములు కూడ సరిగా పండుటకు వీళ్ళు పోయినవి. సెప్టెంబరు నెలలో కురిసిన అతివర్షములవల్ల జలాధారములకు గండ్లుపడి ఉన్న నీరు పోయినది. అటుపిమ్మట పొటుక్కున చినుకు పడకపోవుటవల్ల చెఱువులు, వాని క్రింది సస్యములు పొట్టకువచ్చినపుడు, పూర్తిగా ఎండిపోయినవి. నీటికఱవు లేని డెల్టాభూములలోని వరిచేల పాట్లు వఱదలవల్ల ఏలాగయినవో చదువరులకే యెఱుక. ఇఁక ముందు కాల మెట్లుండునో ఊహించుటకు శక్యము కాకుండ నున్నది.

పండినమట్టుకు అమ్ముద మన్నను, ధర లేదు; కొనువారు కనుపించరు. పాటల దినములలో అయిదు రూపాయీలకు పైఁగా అమ్మెడి ధాన్యపు బస్తా ఇప్పుడు మూడు రూపాయీలకు దిగిపోయినది. పండిన సరకులకు ఎగుమతులు లేక ధరలు పడిపోవుటవల్లను, జీవనాధారమైన బట్టలు మొదలగువానికి దిగుమతులు లేక ఖరీదులు హెచ్చుగుటవల్లను, రయితుల పాట్లు చెప్ప నలవికాకున్నవి. శత్రురాజ్యములలో తయారగు కొన్ని కొన్ని వస్తువులను పండించి లాభము పొందుటకు తరుణము మీఱిపోయినది. తిరిగి తరుణము వచ్చెడిసరికి కాల మెట్లుండునో ఎవరు చెప్పఁగలరు? ఇందు కుదాహరణముగా నొక విషయము వివరించెద. పూర్వము మన దేశములో విశేషముగా నీలిమందు తయారగుచుండెడిది. జర్మనీదేశమందు కృత్రిమపు నీలిమందు చవుకగా తయారు చేయఁబడుటవల్ల, దానితో మనదేశములో తయారగు మందు తూఁగలేక, ఆ వ్యాపారము పూర్తిగా నశించినది. దీనికి నిదర్శనముగా ప్రతిజిల్లాలోను పాడైపోయిన నీలిమందు తొట్లు వేనవేలున్నవి. ఇప్పుడు జరగుచున్న ఘోరసంగ్రామము కారణముగా జర్మనీనుండి మందు రాకపోవుటవల్ల దీనికి గిరాకీ హెచ్చయినది. కావలసిన మందు నిలువలేదు. స్వల్పముగా నిలువచేసిన సాహుకార్లకు నూటికి రెండు వందలకు పైఁగా లాభము వచ్చుచున్నట్లు కనిపించుచున్నది. ప్రస్తుతము ఇంత లాభము వచ్చుచున్న దని యుత్సాహపడి హెచ్చుగా నీలిమందు వ్యాపారము చేయుద మన్నఁ

ఏమి గతి వాటిల్లఁగలదో ఎవరు చెప్పఁగలరు? నిలిచేటు చల్లు కాలము ఇఁకను ముం దున్నది. కావలసిన విత్తనములు దొరకుట దుర్లభము. విత్తనముల ఖరీదు ఇప్పటికే హెచ్చుచున్నది. ఏలాగుననో చేలు చల్లి రొట్ట తయారు చేసినను, దానిని కొని మందు చేయు సాహుకార్లు కావలయును. ఈ వ్యాపారము స్థిరముగా నుండు నన్న నమ్మక ముండిననే కాని, తొట్లలను తిరిగి మరమ్మతుచేసి పనిచేయు స్థితిలోనికి విశేషవ్యయము చేసి తీసికొనివచ్చుటకు ఎవరును సాహసింపరు. రైతులకు సాహుకార్లు [illegible]డుపడిననే కాని నీలిమందు వ్యాపారము నడవదు. లాభము వచ్చు నన్న యాశ ముండుటకును, ఈ వ్యాపారము పూర్తిగా కొనసాఁగు నన్న ధైర్యము లేకపోవుటవల్ల భయము వెనుకకును లాగుచుండఁగా, ఇట్టి యందరాని పంట మన రైతుల కెట్లు దొరకును?

చక్కెర వ్యాపారము కూడ ఇదేరీతిగ నున్నది. దిగుమతులు లేక పంచదార ఖరీదు హెచ్చయినది. దానిని పట్టి బెల్లము ఖరీదు కూడ కొంతమట్టునకు లేచినది. దీని లాభము ముండుగా తక్కువ ధరలకు కొని నిలువచేసిన సాహుకార్లదే కాని రైతులది కాదు. కాని బెల్లము తక్కువ ధరకు దొరకిననే కాని మంచి లాభము దొరకదని పంచదార ఫ్యాక్టరీలవారు బెల్లపు ఖరీదును లేవనీయకున్నారు. ఇతరదేశములకు ఎగుమతి యుండిననే తప్ప బెల్లమునకు ఖరీదు హెచ్చదు. ఈవిధముగా మనము పండించు ప్రతి సరకునకును ధర పడిపోవుటవల్లను, మనకు కావలసిన వస్తువులకు ధరలు హెచ్చుటవల్లను మన రైతుల యవస్థ వర్ణించుట కలవికాదు. కాఁబట్టి యీ మహాసంగ్రామము అచిర కాలములో సమాప్తినొంది దేశము స్వస్థతలోనికి రావలయు నని వ్యవసాయదారు లందఱు ఏకగ్రీవముగా సదా భగవంతుని ప్రార్థించుచున్నారు.

శ్లో. స్వస్తిః ప్రజాభ్యః పరిపాలయన్తాం
న్యాయేన మార్గేణ మహీం మహీశాః
గోబ్రాహ్మణేభ్య శ్శుభ మస్తు నిత్యం
లోకా స్సమస్తా స్సుఖినో భవన్తు.

సత్యము

శిరిపి అంజనేయులుగారు

ప్రసయ "సత్యేన లోకాన్ జయతి" యనంగఁ
జనెడు వేదాంతవాక్యంబు ననుసరింప,
దైవసృష్టికి లోనైన జీవతతికిఁ
గలదె? నిజమునకంటె సౌఖ్యంబు మనస! ౧

తే. ఆదివేదాంగములను వేదములను
నఖిలశాస్త్రపురాణేతిహాసములను
నుపనిషత్తులకును సత్య మొంతకోల
పగిది నాధారముగ నిల్చెఁ దగుచు మనస! ౨

తే. వినుము "సత్యేన ధార్యతే పృథివి" యనఁగ
వెలయు "సత్యేన తపతే రవిః" యనంగ
నొదవు "సత్యేన వాతి వాయుశ్చ" యనఁగ
నిట్టిసత్యంబు నిత్యంబు నెంచు మనస! ౩

తే. పరఁగు "సత్యవతో [illegible]
గ్రాలు "సత్యవా క్సత్యసంకల్ప" యనఁగఁ
దనరు "సత్యప్రతిష్ఠ వదేద్వాచ" యనఁగ
నిట్టిసత్యంబు నిత్యంబు నెంచుమనస! ౪

తే. ఇదియ ధర్మస్వరూపమై యెసఁగుచుండు
నాదిమధ్యాంతరహితమై యలరుచుండు
భువి సనాతనమై కడుఁ బొలయుచుండు
నిట్టి నిజమునకంటె మే లెద్ది? మనస! ౫

తే. సత్యమునకన్న నతులసద్ధర్మ మేది?
సత్యమును మించి వెలయు సుజ్ఞాన మెద్ది?
అఖిలమున కాది యౌను సత్యంబు గనుక
సత్యదీక్షాధురీణతఁ జనుము మనస! ౬

తే. భక్తిమార్గంబు ప్రాపించి పరఁగు దీక్ష
ముక్తిపథమున కియ్యది మొదటిమెట్టు
[illegible] కాదిసోపాన మిద్ది
[illegible] మనస! ౭

[illegible]
స్వామి కెంతయు ద్రోహియై చనెడువాఁడు
వానికే యౌను నరకంబు వాస్తవంబు
గాన నిత్యంబు సత్యంబుఁ బూను మనస! ౮



THE FOURTH TELUGU ACADEMY



TRUSTEES, BAHOOTTAMA EDUCATIONAL FUND

THE LATE RAO BAHADUR
P. V. KRISHNAIAH NAIDU B.A.



కీ॥ శే॥ రాయబహదూర్ పసుపులేటి
వెంకట కృష్ణయ్యనాయఁడుగారు
[illegible] గుంటూరు

Mr. K. KRISHNA RAO B.A., L.T.



కె. కృష్ణారావుగారు [illegible]

Mr. R. SRINIVASA RAO B.A.



రాయసము శ్రీనివాసరావుగారు

Mr. R. PRASANNA VENKATESWARA RAO



ఆర్. ప్రసన్న వేంకటేశ్వరరావు గారు
[illegible]

పరపతి సంఘములు

భళభద్రపాత్రుని హనుమంతరావుగారు

మదరాసు రాజధానియందు 1913-వ సంవత్సరము జూన్ మాసముతో నంతమైన కోవాపరేటివు సంవత్సరమువఱకు 1,078 పరపతిసంఘములు గలవు. అందాంధ్రదేశమునందు 300 సంఘములు మాత్రమే గలవు. ఆ 300 సంఘములు నీక్రింద వివరించిన మండలములందుఁ గలవు:— గంజాము జిల్లా 4; విశాఖపట్టణము జిల్లా 7; గోదావరి జిల్లా 12; కృష్ణ జిల్లా 34; గుంటూరు జిల్లా 21; కర్నూలు జిల్లా 22; బళ్లారి జిల్లా 3; అనంతపురము జిల్లా 148; చిత్తూరు జిల్లా 17; నెల్లూరు జిల్లా 11. పై నుదహరించిన మండలములలో అనంతపురమునందు 148 సంఘములును మిగిలిన 10 మండలములలో 152 సంఘములు మాత్రమును కలవు. ఆంధ్రదేశమునందలి 300 సంఘములు గాక, యీరాజధానియందలి మిగిలిన 14 జిల్లాలలో 778 సంఘములు కలవు. ఇట్టి సంఘముల పనులు నెఱవేర్చుటకు రాజధానియందుఁ గల 25 జిల్లాలును నాలుగు భాగములుగా విభజింపఁబడి ప్రత్యేకాధికారులపరిపాలన క్రింద నుంచఁబడినవి. అందు 1 రిజిస్ట్రారు సెక్షను: దాని యధికారము క్రింద దక్షిణకన్నడము, మలబారు, చెంగల్పట్టు, మదరాసు జిల్లాలు గలవు; 2 తిరుచునాపల్లి అసిస్టెంటు రిజిస్ట్రారు సెక్షను: దాని యధికారముక్రింద తిరుచునాపల్లి, తంజావూరు, దక్షిణార్కాడు, మధుర, రామనాధము, తిరునెల్వేలి జిల్లాలు గలవు. 3 వెల్లూరు అసిస్టెంటు రిజిస్ట్రారు సెక్షను: దాని యధికారము క్రింద, సేలము కోయంబుత్తూరు, నీలగిరి, ఉత్తరార్కాడు, చిత్తూరు, కడప, జిల్లాలును అనంతపురముజిల్లాలో కదిరి తాలూకాయును గలవు; 4 బెజవాడ అసిస్టెంటు రిజిస్ట్రారు సెక్షను: దానియధికారము క్రింద గంజాము, విశాఖపట్టణము, గోదావరి, కృష్ణ, గుంటూరు, నెల్లూరు, బళ్లారి, అనంతపురము,కర్నూలు జిల్లాలు కలవు. బెజవాడ సెక్షను క్రిందనే (కడప చిత్తూరు జిల్లాలు తప్ప తక్కిన) ఆంధ్రమండలములన్నియు కలవు. 1913-వ సంవత్సరము జూన్ మాసాంతమువఱకు మొదటి మూడు సెక్షనులనుండి నూతన సంఘములకొఱకు వచ్చిన దరఖాస్తుల సంఖ్య 550; అందులో రిజిస్టరు చేయఁబడిన సంఘముల సంఖ్య 95. నాల్గవ సెక్షను అనఁగా బెజవాడ సెక్షనునుండి వచ్చిన క్రొత్త దరఖాస్తుల సంఖ్య 327; అందులో రిజిస్టరు చేయఁబడిన సంఘముల సంఖ్య 11. ఆంధ్రదేశమునం దిదివఱకు పనిచేయుచున్న సంఘముల సంఖ్యయు నూతనముగా రిజిస్టరుచేయఁబడిన సంఘముల సంఖ్యయు రాజధానియందుఁ గల తక్కిన మండలములయందలి సంఖ్యలకంటె మిగుల స్వల్పము. ఆంధ్రదేశమం దిట్టి సంఘములు వృద్ధి పొందకుండుటకు కారణములు మూడు:—(1) అధికారులు శ్రద్ధచూపకుండుట (2) అఱవదేశమునం దీయుద్యమమును వృద్ధిపఱచుటకు నిస్వార్థము పనిచేయువారలు గలరు. అట్టివా రాంధ్రదేశమునం దొక్కరును లేరు. (3) అఱవ పత్రికయగు స్వదేశమిత్రను సంఘములను వృద్ధిపఱచుటకు తోడ్పడినది; ఆంధ్రపత్రికలలో నొకటియైనను సంవత్సరమునకు పది వ్యాసములు ప్రకటించుట లేదు. 1914-వ సంవత్సరము జూలై మాసమునుండి బెజవాడ అసిస్టెంటు రిజిస్ట్రారుగారు అక్టోబరు మాసమువఱకు ఉత్తర సర్కారులలో 18 నూతన సంఘములను రిజిస్టరుచేసిరి. ఇంకను రిజిస్టరుచేయఁబడగలవు. ఇట్టి సంఘములు పల్లెటూరి చేతిపనులకును, వ్యవసాయమునకును ఎంతవఱకు నుపయోగించునో యొకింత వ్రాసెదను. హిందూదేశమునందు పేదల యుపయోగము నిమిత్తమే యీ సంఘము లేర్పఱుపఁబడుచున్నవి. వరిపంట ముఖ్యముగాఁ గల జిల్లాలలో ఊడ్పులగు పర్యంతము అనఁగా జూలై ఆగస్టు మాసములవఱకు మిక్కిలి బీదలగు పంచములు మొదలైనవారికి కూలి దొరకకుండును. ఊడ్పు లయినతరువాత పంటలు కోయువఱకు వీరికి కూలి దొరకుట దుర్లభము. ఇట్టి బీదలందఱు తమకు కూలి చిక్కని కాలములో నిత్యము కావలసిన యాహారపదార్థములను, ధాన్యము మొదలగువానిని సాహుకారులయొద్దకు వెళ్లి తెచ్చుకొను

చుందురు. వడ్డీ సంపాదించుటయే ప్రధానముగాఁ గల సాహుకారులు తా మప్పిచ్చు కాలమునం దాధాన్యము పుట్టి రు 60 ల కమ్ముచున్నను రు 65, 70 లు ధర వేసి నూటికి నెలకు రూపాయి చొప్పున వడ్డితో నిచ్చునట్లు నోటు వ్రాయించుకొందురు. తరువాత ఆ పేద వాండ్రు కూలిపనులు చేసి సంపాదించుకొనిన ద్రవ్య మంతయు అప్పునకు సరిపోకపోవుటవలన తమ పెద్దలు సంపాదించిన స్థిరాస్తిని సయితము సాహుకార్ల కొప్పగింపవలసివచ్చును. ఇట్టి బీదలను ఆప్పులపాలు కాకుండ చేయవలయు నన్నచో, చేతిపనుల సంఘములు స్థాపించి వారికి జీవనాధారము కల్పింపవలెను. మన దేశము నందు మాలలు నూలు వస్త్రములను, మాదిగెలు పాదరక్షలు మొదలగు తోలుసామానులను మిక్కిలి యందముగా చేయుచుందురు. ఇట్టివారు చేయు వస్తువులకు తగిన వెలలను మన మియ్యకపోవుటచేతను చేయువారికి పెట్టుబడి పెట్టువారు లేకపోవుటచేతను పై వృత్తులు క్రమముగా క్షీణించుచున్నవి.

హిందూదేశమునందు నూటికి ముప్పాతిక మందికి వ్యవసాయమే ప్రధానవృత్తిగా నున్నది. నవంబరు మాసము వచ్చినతోడనే జనుపవిత్తనములు కొనవలసియుండును. ఒక గ్రామమునందు 1,000 ఎకరముల భూమి యున్నచో, రు 1,000 ల విత్తనములు కొనవలసియుండును. ప్రత్యేకించి యొక్కొక్క మనుష్యుఁడు వెళ్లి తనకు కావలసిన విత్తనములు తెచ్చుకొనుట కంటె వ్యవసాయకులందఱు నొక సంఘము నేర్పఱచుకొని తమకు కావలసిన విత్తనముల నొక్కసారే తీసికొనినయెడల, విత్తనములు చవుకగా దొరకుటయే గాక మేలైన రకము కూడ లభ్యము కావచ్చును. వేయేల, ప్రతికార్యము నిట్టి సంఘములవలన నెఱవేర్చుకొనవచ్చును. సర్కారు సిస్తు సమయములో రయితుల పాలిటి కివి కల్పవృక్షములు. సాహుకారులు తమయొద్ద నున్న ధనము నిట్టి సంఘములలో దాఁచుకొనినచో, వారు న్యాయస్థానములకు తఱచుగా పోవుట తగ్గును. మన దేశమందు కూలీలును, తదితరులగు బీదలును తాము సంపాదించుకొనిన చిన్న మొత్తములను వృథా వ్యయము చేసి కల్లు సారాయి త్రాగుచుందురు. అట్టివారందఱిని తాము సంపాదించుకొన్న చిన్న మొత్తముల నిట్టి సంఘములలో దాఁచుకొనునట్లు చేసి వారికలనాటుగా నున్న త్రాగుఁబోతుతనమును మాన్పింపవచ్చును.

నూతనముగా సంఘములు స్థాపింపఁ బోయినప్పుడు కొన్ని చిక్కులు కలుగుచున్నవి. అవి యెవ్వి యనిన:—(1) మితి లేని యుత్తరవాదిత్వము (2) ఆస్తిపట్టి (3) సాహుకార్ల సలహాలు. గ్రామసంఘములన్నియు పరిమితి లేని పూచీసంఘములుగా నేర్పఱుపఁబడుచున్నవి. పరిమితి లేని పూచీ యనఁగా అట్టి సంఘము చేయు యావత్తు ఋణములకును సంఘములో చేరినవా రందఱును జవాబుదారి వహించుట. ఇట్టి పూచీమీఁద పనిచేయుచున్న సంఘము లేవియు నష్టము పొందియుండలేదు. ఇట్టి పూచీ యుండిననే గాని యైకమత్య మేర్పడఁజాలదు. మర్యాద గలవారినే సంఘములో చేర్చుకొనుచుండుటవలన నష్ట మేమియు రా దనియే దృఢముగా చెప్పవచ్చును. సంఘము ప్రారంభించుటకు పూర్వము సంఘములో చేరఁదలఁచుకొన్నవారియొక్క స్థిరచరాస్తుల వివరము వ్రాయవలసియుండును. ఇట్టి పట్టి తయారుచేయుచున్నప్పుడు దొరతనమువారు తమ యాస్తి నెల్ల తాకట్టు పెట్టుకొనుచున్నా రనియు సంఘము వడ్డి సాహుకారు వడ్డి యొకటియే యనియు సాహుకార్లు సలహా నిచ్చుచుందురు. ఆస్తిపట్టిక వ్రాయఁబడెడి యుద్దేశ మే మనిన, సంఘము మెంబర్ల యాస్తి నంతటిని లెక్కచూచుకొన్న తరువాత మొత్త మాస్తిలో 8-వ వంతు సంఘమునకు ఋణ మియ్యవచ్చు నని నిశ్చయించుకొనుటయే గాని ఆస్తిని తాకట్టుపెట్టుకొనుట గాదు. దొరతనమువారికి సంఘమువారి యాస్తితో పనిలేదు. దొరతనమువారి సహాయమువల్లనే మనదేశమందు సంఘములు వృద్ధి నొందుచున్నవి. చెన్నరాజధానియం దిట్టి సంఘముల పరిపాలన నిమిత్తమై దొరతనమువారు తమయుద్యోగస్థులకు సంవత్సరమునకు లక్ష రూపాయీలు జీతములుగా నిచ్చి వారిచే పని చేయించుచున్నారు గాని యొక్క తృణమైనను సంఘములనుండి పుచ్చుకొనుట లేదు. సాహుకారు వడ్డియు సంఘమువడ్డియు ఎప్పటికి నొకటి కాఁజాలదు.

కనుక, ఆంధ్రులారా! మనదేశమందుఁ గల ప్రతి గ్రామమునకు నొక సంఘమును ప్రతి మండలమునకు గ్రామ సంఘములకు ఋణము లిచ్చుటకై యొక్కొక్క డిస్ట్రిక్టు బ్యాంకును స్థాపించి దేశమును బాగుపఱచెదరు రని నమ్ముచున్నాను.

యుద్ధము–హైందవులు

బలభద్రుని కోటయ్యగారు

సత్త్వరజస్తమోగుణములలో నొక్కొక్క టొక్కొక కాలమున ప్రకాశించును. కేవలము సత్త్వగుణ ప్రధానముగాఁ గలది కృతయుగము. ఆ కాలమునందలి ప్రజలు మిగుల సాత్త్వికులు. వారు భుజించునది సాత్త్వికాహారము. అప్పటి వాతావరణస్థితి కూడ భేదమే. గడువు దప్పక నెలకు మూఁడు వర్షములు కురియుచుండుటవలన సస్యములు బాగుగా ఫలించి మనుజులకును మృగములకును సుఖదాయకముగా నుండెడిది. మృగములు కూడ కృతయుగమున సాత్త్వికవృత్తితో నుండుట కిదియే కారణము. ఆ కాలమునందలి మనుజులకు శోకము, కోపము, భయము, ద్వేషము, మోసము మున్నగువానితోఁ బని లేదు. కావున, ఆ ప్రజలను పాలించుటకు ప్రభు వవశ్యము లేదు. ఆ కాలమునందలి ప్రజలు సేవించుటయు నెఱుఁగరు. ఆ పని వారి కవశ్యము లేదు. ఆవశ్యకమును అలనాఁటను లేని కార్యములు నీచకార్యములుగా నెంచఁబడుట సుప్రసిద్ధము. దేశకాలస్థితులు క్రమముగా మార్పును చెందుటవలన రజోగుణము ప్రకాశింపఁజొచ్చెను. రజోగుణ ప్రధానమువలన పరాక్రమము కొందఱియందును సాత్త్వికము కొందఱియందును ప్రకాశించుచుండెను. అది త్రేతాయుగము. ఆ కాలమున కోపము, భయము మున్నగునవి ప్రకాశించుచుండెను. అప్పటికిని ప్రభువులు లేరు. చాలవఱకు సత్యమే ప్రకాశించుటచే ప్రజలు సమాజములను స్థాపించి తమతమ లోపములను సైరించుటకును, శిక్షించుటకును, జ్ఞానోపదేశము చేయుటకును నాయకుల నేర్పఱచిరి. వారి కాచార్యు లనియు గురువు లనియు పేరు. ఆచార్యులు కూడ నక్రమపద్ధతుల నవలంబించినప్పుడు వారిని తీసివేసి మఱియొకరి నేర్పఱచుటకు సాంఘికుల కధికారము గలదు. ప్రస్తుత మీ పద్ధతిని అమెరికా మున్నగుచోట్ల పరిపాలన జరగుచున్నది. రానురాను ప్రజలయందు సత్త్వగుణము చాలవఱకు తగ్గి రజోగుణ మధికమై యుంచుక తమోగుణము ప్రకాశింపఁజొచ్చెను. కోపము, ద్వేషము, భయము మున్నగునవి అప్పటికి ప్రధానగుణము లయ్యెను. అది ద్వాపరయుగము. రజోగుణ మధికమై ప్రతివాఁడును రెండవవానిని జయింపఁజూచుటవలనను, క్షాత్రము తమోగుణమిశ్రమమై యుండుటవలనను, నాయకులు రజోగుణప్రధానులగుటవలనను ప్రజలను పాలించుటకు ప్రభువు లగత్య మయ్యెను. సాధువులను రక్షించుట, దుర్జనులను శిక్షించుట వీరి పని. తరువాత క్రమముగా సత్త్వగుణము నామమాత్రావశిష్టమై, రజోగుణ మల్పమై, తమోగుణ మధికమైనది. ఇది కలియుగము. ఈకాలమున ద్వేషము, మోసము ప్రధానము. కలియుగమున సత్త్వగుణ ప్రధానులును, నీతిపరులును, సత్యవంతులును జీవయాత్ర ననాయాసముగఁ గడపఁజాలరు. వీరిని పోషించు ప్రభువులు లేరు. నాయకులు, గురువులు మున్నగువారు ధనాకర్షణమే ప్రధానముగా నెంచి సాంఘికనీతిని కాపాడుట తమ విధాయకమను మాటను మఱచియుండుటవలన, ప్రజాపక్షమున నుండవలసిన యధికారము లన్నియు ప్రభుపక్షమున చేరినవి. సమస్తమగు నేరములు ప్రభువులచేతనే పాలింపఁబడుచున్నవి.

కలియుగమున సమస్తకార్యములు ధనముచేతనే నడపఁబడుచుండుటవలన ప్రభువులకును ప్రజలకును ధనాకర్షణము ప్రధానమైనది. ప్రపంచ మీషణత్రయముచే చుట్టఁబడియున్నది. దారేషణ పక్షులయందును, పుత్రేషణ మృగములయందును, ధనేషణ మనుజులయందును గలదు. సమస్తధర్మములు ధనము ననుసరించి నడచుచుండును. యుద్ధములు కూడ ధనాకర్షణకొఱకుఁ దక్క వేఱొండు ధర్మరక్షణకొఱకుఁ గాదు,

ఇది యుగధర్మము. ఏ యుగమున నా యుగధర్మము నడుపవలెను గదా? ధర్మ మనేకవిధములుగా నుండును. అది దేశకాలస్థితుల ననుసరించి మాఱుచుండును. ఒకరి ధనగౌరవములను గాని ప్రాణమును గాని వేఱొకఁడు హరించుటవలన దండనీతి యుగ్రరూపము దాల్చి న్యాయస్థానమున నిలువఁజాలనప్పుడు రణరంగమున కేగును. ఒక్క ప్రాణి హరింపఁబడుట దుర్భరమైనప్పుడు రణరంగమం దనేకులు మృతినొందుట సంతసమగునా? అట్లయినచో, యుద్ధము చేయవచ్చునా? గయుని మూలమున కృష్ణార్జునులకు యుద్ధము సంభవించెను. ఐరోపామహాసంగ్రామము దాదాపీ విధముగనే ప్రారంభమయ్యెను. ప్రజలకు రజోత్సాహ మేల కలుగవలయును? భూభారమును తగ్గించుటకై యుద్ధమును కల్పించితి నని కృష్ణభగవానుఁడు సెలవియున్నాఁడు. యుద్ధమువలనఁ జేయునది శత్రుసంహారమా? పాపసంహారమా? శత్రువులు పాపులగుదురా?—— అనువానిని విచారింపవలెను. పాపులే లోకమునకు శత్రువులు. ధనగౌరవములను హరించుట, సత్కార్యములను పవిత్రస్థానములను నాశనము చేయుట, స్త్రీలను చెఱపెట్టుట మున్నగునవి పాపకార్యములుగా నెన్నఁబడును. ఇట్టి కార్యములను చేయువారు తమోగుణప్రధాను లనియు, పాపు లనియు, లోకమునకు శత్రువు లనియు చెప్పఁబడుదురు. వీరిని సంహరించుట లోకహితార్థము గాని వేఱు గాదు. ఆ పనికి రజోగుణము తన సహజధర్మములతో మూర్తీభవించి రణనీతిని చేకొనును గావున సమర మొనరించుట సమంజసమే.

ప్రస్తుత యైరోపాఖండమున ప్రతిమనుజునకును సమరోత్సాహము కలదు. అది యితరఖండములలో లేదు. అవశ్యమును లేదు. జ్ఞానము గలవానికే భయముండును. భయము గలవాఁడే పరాక్రమవంతుఁడుగా నుండుటకు ప్రయత్నించును. పసిబిడ్డలకు భయముతో పని లేదు. ప్రస్తుత మాంగ్లప్రభుత్వము హైందవులను పసిబిడ్డలవలె గారవించుచున్నది. ఆంగ్లేయుల పాదస్పర్శ కలిగినది మొదలు నేఁటివఱకును భారతమాత కష్టము లను మాట మఱచినది. దయగల బ్రిటీష్ ప్రభుత్వమువలన భారతీయులు చిరకాలమునుండి శాంతిభంగము లేక సుఖించుచు తమసాత్వికవృత్తిని సార్థకపఱచుకొనుచున్నారు. కాని వీరి కిప్పుడు రజోమాత్ర మవశ్యమని తోఁచుచున్నది. తల్లివలె ప్రభుత్వము పోషించుచున్నను ఆత్మరక్షణకై ప్రతిమనుజుఁడును పరాక్రమవంతుఁడై యుండవలయును. ఎమ్డెన్ చేసియున్న తుంటరి కృత్యములు సుప్రసిద్ధములే గదా? మదరాసుపై ఫిరంగులు విడువఁబడినప్పుడు వేనవేలు ప్రజలు తమకు కలిగిన యాపదను నివారింపుఁడని దొరతనమువారిని వేఁడుటకు మాఱుగా రోదనము చేయుచు పాఱిపోవఁజొచ్చిరి. అట్టివారిని ప్రభుత్వమువా రెట్లు రక్షింపఁగలరు? ఆపదలు సంభవించినప్పుడు గాని వానిని నివారించుకొనుట కుపాయమును గ్రహింపఁ బ్రయత్నింపరు. సాత్వికవృత్తి గల భారతీయులయెడల రజోగుణమునకు ప్రముఖత నిచ్చి ప్రతిమనుజుఁడును వీరుఁడుగా నుండవలె ననుట యొకింత ధర్మవిరోధముగా నుండును గాని, దేశకాలస్థితుల ననుసరించి యొప్పుకొనకతప్పదు.

ధర్మ మెట్లున్నను సమరముయొక్క ముఖ్యోద్దేశము సంహరించుట గావున బుద్ధిచాతుర్యముకొలఁది ననేకప్రయోగములు చేయఁబడుచున్నవి. ప్రస్తుతము జర్మనులు ఆగ్నేయాస్త్రములు, విషప్రయోగములు, శస్త్రములు మున్నగువానిని ప్రయోగించుచున్నారు. భూమిమీఁదను జలముమీఁదను ఆకసముమీఁదను యుద్ధము చేయుచున్నారు. పావురములచే యుద్ధవార్తల నంపుట, ఫోటోగ్రాపులను దీయించుట మున్నగు కార్యములను చేయుచున్నారు. ఇవి లోకోత్తర మగు కార్యములు. ఇట్టి కార్యములవలననే మనుజు లద్భుతశక్తివంతు లనియు, ఈశ్వరాంశసంభూతు లనియు చెప్పఁబడుదురు. కాని వీరి శక్తు లద్వితీయములు గావు. పూర్వకాలపు హిందూశిల్పముల నొక్కసారి స్మరింపుఁడు! మయుఁడు మేఘవాహనారూఢుఁడు. అనఁగా నంతరిక్షమునఁ బోవువాఁడు. గంధర్వులకు రెక్కలుండు ననుటవలన మన పూర్వులు మనుష్యున

కొక్క విమానము చొప్పున తయారుచేసి యిచ్చిరని తెలియుచున్నది. మయునిచే పాండవుల కొసఁగఁబడిన సభను స్మరించినచో ప్రస్తుతము జర్మనులు చేయు మోసకృత్యము లద్వితీయములు గావని తేటపడును. విమానాధికరణము ఆగమశాస్త్రము మున్నగు శాస్త్రముల యొక్క ప్రజ్ఞను చిరకాలమునుండి మఱచియున్న ప్రపంచమున జర్మనీ వైమానికుఁ డగు జపలిన్ మయుని యొక్క యపరావతార మని చెప్పవచ్చును. భీముని పుత్రుఁ డగు ఘటోత్కచుఁ డంతరిక్షమునుండి యుద్ధము చేసియున్నాఁడు. పూర్వకాలమున వేదముల నపహరించి సముద్రమధ్యమున దాఁగియున్న సోమకాసురుని వధించుటకై శ్రీకృష్ణుఁడు మత్స్యావతారము నెత్తి సముద్రములో యుద్ధము చేసియున్నాఁడు. ప్రస్తుతయుద్ధ మిట్టి సామర్థ్యములతోనే జరుగుచున్నది. ఇట్టి మహత్తర మగు ప్రజ్ఞలు కృతయుగమునందుండెడి వనియు, కలియుగమునందలి చివర పాదమున కృతయుగ ధర్మము నడచు ననియు కాలజ్ఞానము చెప్పుచున్నది.

కృషి చేయుట విధ్యుక్తధర్మము. జయాపజయము లీశ్వరాధీనములు. విరాట్పురుషుని కర్ణమలమునుండి పుట్టిన రాక్షసునకును నాభికమలమునుండి పుట్టిన బ్రహ్మకును అరువది వేల సంవత్సరములు యుద్ధము జరిగెను. రామరావణయుద్ధమును చిరకాలము జరిగెను. భారతయుద్ధము పదునెనిమిది అక్షౌహిణుల బలము మడియఁగా పదునెనిమిది దినములలో ముగిసినది. పరాక్రమమునం దద్వితీయు లగు భారతీయులు నిర్వీర్యులై తుదకు భారతమాత కష్టకష్టములనుండి కడతేర్చిన బ్రిటిష్ దొరతనమువారి కీ యుద్ధసందర్భమున తోడ్పడనైనఁ జాలలేకుండుట శోచనీయము. భారతీయుల భక్తి ప్రపంచమున నద్వితీయము. వీరికి దైవభక్తి మెండు. వీరి రక్తనాళములందు భక్తితో పాటు పౌరుషమును జీర్ణించియున్నది. కాని పరాక్రమమునందు విముఖులై యున్నారు. ఆయుధశాసన మనెడి చట్టాత్రిక్రింద నణఁగి పడియున్నారు. రాజశాసన మెట్టిదైనను చర్చించుటకుఁ గాని తిరస్కరించుటకుఁ గాని పూనుకొనక దాని సిద్ధాజ్ఞగా నెంచి శిరసా వహింతురు. వీరు కత్తిని గాని కట్టెను గాని తుపాకిని గాని యుపయోగింపఁజాలకుండుటచే ప్రస్తుతపు ఐరోపామహాసంగ్రామమున నాంగ్ల ప్రభుత్వమువారికి బాగుగా తోడ్పడఁజాలనందులకు మిగుల విచారించుచున్నారు. ఇకనైన దొరతనమువా రాయుధశాసనమును తొలఁగింపకున్న, భారతీయుల రాజభక్తివలన తాము పొందవలసిన ఫలమును ప్రభుత్వమువారు పొందఁజాలరని నిస్సంశయముగఁ జెప్పవచ్చును.

సీ. దుష్టులౌవారిని దునుమాడి శిష్టులఁ గారుణ్యమునఁ బ్రోచు కలితయశుఁడు
తనవారు పెరవార లనెడు భేదము లేక సమదృష్టితోఁ జూచు సన్నుతుండు
న్యాయైకదృష్టితో నన్నిదేశంబులఁ బాలించునట్టి భూపాలవరుఁడు
ఒరులతోఁ దుతఁ బగ నొల్ల కెవ్వేళల సాధుత్వమున నుండు సజ్జనుండు

అట్టి శ్రీజార్జి ప్రభున కిప్పట్టునందు
వచ్చె జర్మనురాజుతో వైర మిపుడు
గాన సర్వేశ్వరుండును గరుణతోడ
విజయ మిడుఁగాత శ్రీజార్జివిభున కెపుడు

కర్ణాటక సంగీత విద్యాభివృద్ధి

దువ్వూరి జగన్నాథశర్మగారు

సమస్త జగన్మోహనమైన ప్రధానవిద్యలలో సంగీతమే ముఖ్యమైనది. అందును శ్రోత్రపేయమై కర్ణామృతమైన మన తెలుఁగుభాషతో సమ్మేళనమంది యాంధ్రదేశమం దెల్లెడలను విశేషించి కర్ణాటకద్రావిడాదిదేశములందుఁ గూడ నిరుపమ వ్యాప్తినంది జనులకు ఆనందముఁ గొల్పు నుత్కృష్టమగు మన కర్ణాటకసంగీతము జగన్మోహనమాత్రమైనది కాదు. ఇది మోక్షసాధనమును. 'నాదబ్రహ్మ'యను ప్రోఁగరుపునకే యుదాహరణములు. వేయేల? ప్రయాసరహితముగా మోక్షమార్గము నొందింపఁగల ప్రతిభనుఁ జూపుటకు గుణసంపత్తి విదితమగు మన సంగీతమే సాక్ష్యమని తీరవలెను. “వీణావాదనతత్త్వజ్ఞః శ్రుతిజాతివిశారదః। తాలజ్ఞశ్చాప్రయాసేన మోక్షమార్గం స గచ్ఛతి.” అను వాక్యార్థమును ప్రత్యక్షముగాఁ జేసికొనవలెను. “దేవస్య మానవాః గానం వాద్యం నృత్యం సమీరితః। సర్వాద్రిష్టప్రసాదార్థ మితి శాస్త్రప్రకీర్తితః.” అను వచనమును సమ్మతింపవలెను.

నాదబిందూపనిషత్తు మొదలగు నిట్టి సంగీతవిద్యను ప్రాజ్ఞులు మోక్షవిద్యగాఁ బరిగణించుచుండఁగా, నవీనులు కొందరు ఆముష్మికావాప్తి నొసఁగెడు సంగీతము ఇనుపతెర మార్గమునకు ఫలమిచ్చునని వ్రాయుచుఁ జిరు ధర్మమైదుష్యమును వెల్లడించుకొనుచున్నారు. కాని యీ వ్రాఁతయు మన వాదమునకు బలమే! ఆముష్మికావాప్తికై యుపాసనము శక్తిగల జ్ఞానఘనులకేని ఆశ్రితస్థితులకేని మైమఱపింపఁగలయట్టి సమ్మోహనశక్తి యీ విద్యకుఁ గలదు గనుకనే వారట్లు నిరాకరించియున్నారు. ధర్మపరులు, లింతియే కాదు; ఇంద్రియములను గూర్చి యేమి చెప్పిరో చూతుము! “మాత్రా స్వస్రా దుహిత్రా వా నావివిక్తాసనో భవేత్। బలవానింద్రియగ్రామో విద్వాంసమపి కర్షతి” ఇంద్రియగ్రామములు జ్ఞానవృత్తిని గొల్లఁగొట్టి గ్రామ్యసౌఖ్యానుభవమునకు లాగుచున్నందున తల్లి చెంగట నేని ఒంటిగాఁ బ్రాజ్ఞుఁడు కూర్చుండుట తగదు. దీని యర్థమేమి? తల్లి కూఁతురు ఇట్టివారి చెంగట నెవఁడేని కూర్చుండుట దోసమనియా? కాదు. ఇంద్రియ స్వాభావికదుర్గుణసంఘర్షణ మంత బలవత్తరమైన దని మనము గుర్తించుటకుఁ గదా వారట్లు వ్రాసిరి. దుర్గుణసంఘర్షణ మింతటిది గనుక మనకు శరీరత్యాగమా కర్తవ్యము? గుణసంపాదనమా? అట్లే గుణదోషము లెండుండైనఁ గలవు. దోషము త్యాజ్యము. గుణము గ్రాహ్యము. ఇందుకొఱకే యజ్ఞులు విజ్ఞులు ప్రపంచమున నెల్లప్పుడును నెల్లకడల నేర్పడియుండిరి. కావున సంగీతముయొక్క స్వాభావికగుణోత్కర్షము సమ్మోహనశక్తి యనుట నిశ్చయమే యైనను, దానిబట్టి ప్రాకృతికసౌఖ్యావాంఛలుండువారలకు గుణగ్రహణమే గ్రహించి, విజ్ఞానవృత్తిచే అరిషడ్వర్గాదులను జయించియు విమలమైన యాత్మకు బ్రహ్మసంస్థితిఁ జేకూర్చియు శాశ్వతసౌఖ్యావాప్తిం జేయుటొప్పు. ఈయర్థము మఱచినవారి కనర్థములు వాటిల్లును. అట్లు మఱువకుండుటయే ప్రాజ్ఞులగువారికి ధర్మము కదా!

మఱియు:

౧. అస్మిన్ హోత్రం యత్ర కార్యం గానం కార్యం తథైవ హి
వేదోక్తత్వాత్ స్మృతిప్రోక్తా కర్తవ్యత్వా న్మనీషిభిః.

౨. సంగీతం వైదికై ర్వాగ్భిః బోధితం బ్రాహ్మణాః సదా
కృతవైర్భూతికం తథా పాపకం ప్రాప్నువంతి స్వర్గాన్వితాః.

3. సామ్నాశ్రయా మోహినీ మాయా యాతయా సంవృతాశ్చ తే
బ్రహ్మనిష్ఠా మహాత్మానః సంగీతోద్ధతుఖస్పృహాః.

౪. నిరీక్షాముక్తికై ... దేవర్షి ర్నారద స్సదా
బ్రహ్మానందపదం ... నాదనే నిరతో భవేత్.

౫. అతీతానాగతజ్ఞానీ బ్రహ్మజ్ఞో గతకల్మషః
నారదోపి మునిశ్రేష్ఠః సంగీతే నిరతో భవేత్.

౬. సంగీతనిరతో నిత్యం ... ఆనందరూపిణః
... నాదనే నిరతో భవేత్.

౭. దోలాయాం తాయితో బాలో రుదన్నాస్తే యథా క్వచిత్
తథా గీతామృతం పీత్వా హర్షోత్కర్షం ప్రపద్యతే.

౮. వృక్షస్యాపి తృణాహారో వివరస్థ అటవీం సదా
లుబ్ధకస్యాపి సంగీతం గీత్వా ప్రాణం ప్రయచ్ఛతి.

మహాత్ములచే రచింపఁబడిన యీ సంగీతశ్లోకాష్టకము నెల్లపుడును జయంతుగాక !

ఇట్టి యీ సంగీతవిద్య మన దేశమందు అనఁగా కర్ణాటకీయపద్ధతికి నెలయమైన యాంధ్రదేశమునందు బొత్తిగా క్షీణదశకు వచ్చియుండెననుట నిశ్చయము. దీని భావివృద్ధికి హేతుభూతమైన కార్యక్రమము నిర్ణయింపఁగల రని కొన్ని సంగతు లిప్పుడు ముచ్చటించుచున్నాఁడను.

భారతీయగానముకంటె చాల నవీన మనఁదగిన యాంగ్లేయగానము కూడ బహురీతుల నాగరికత నెసఁగి పెక్కు విషయములలో నభివృద్ధి నొందుచుండఁగా, మన భారతీయగాన మేల యభివృద్ధి నొందకున్నదో యూహింపఁ బ్రార్థితులు. ఈ తరుణమున నాంగ్లేయగానముం గూర్చి కొన్ని సంగతులు మన వ్యాసమున కలంకారభూతముగా ముచ్చటించుకొందము.

i ఆంగ్లేయగాన మను పేరున మనము భావించుకొనుచున్న పాశ్చాత్యుల సంగీతము ఇటలీ, ఫ్రాన్సు, జర్మనీ, ఇంగ్లండు, రష్యా,

ఆస్ట్రియా, స్పెయిను మున్నగు దేశములలో నెక్కు డాగతులు గా విస్తరిల్లుచున్నది.

ii. వారి సరళి గయిడో డారెజ్జోయను పండితునిచే యిరువదొకొండవ శతాబ్దమున నేర్పాటుపఱుపఁబడెను. వారి సప్తస్వరాలు యుట్ (డూ)రీ, మీ, ఫా, సాల్, లా, సీ అనునవి. వారికిని ప్రకృతి వికృతి శ్రుతి నియమాదులు కలవు. సి, సిస్, డి, డిస్, యి, యిఫ్ మున్నగు నవి యిట్టి యనియే మనము గ్రహింపఁగలము.

iii వారికిని తంత్రీసమన్వితములు, లోహదారు నిర్మితాదులగు నెక్కు వాద్యవిశేషములు కలవు.

iv మనవలెనే వారికిని సంగీతశాస్త్రపరిభాషగా నియమింపఁబడిన పదవిశేషములు వేనవేలు కలవు.

v మఱియు వారి విద్యాంసు లాదరింపఁబడుటకు నెక్కు మార్గము లున్నవి. అందు మహమండలము లగ్రగణ్యములు. ఇదొక విశేషము. ఆక్సుఫర్డు, కేంబ్రిడ్జి, డబ్లిన్, రాయల్యూనివర్సిటి ఆఫయిర్లండ్, డర్హాం, లండన్, విక్టోరియా, మాంచెస్టర్, టొరాంటో, యిడింబర్గు, వేల్సు మున్నగు సంజ్ఞల గలవారు మున్న విద్యాలయములు సంగీతవిద్వాన్, గాయకాచార్య, గాయక సార్వభౌమ బిరుదముల నొసంగు కార్యక్రమము నెఱవేర్చుచు సంగీతవిద్యను మిగుల నాదరించుచున్నవి.

vi వారి సంగీతగ్రంథరాజము లొక్క యాంగ్లభాషలోనే యొక్క మన దేశమందే నేనెఱిఁగినంతవఱకును వేయి రూప్యములు వెచ్చించి కొనఁదగినంత బాహుళ్యము కలవై యున్నవి. ఇతర దేశ స్థితి మనము నిర్ణయింపఁజాలము.

vii పేరెన్నికగన్న పాశ్చాత్య గాయకులలో సత్ప్రసిద్ధులో పాశ్చాత్య సంగీతముం గూర్చి యిప్పటికిని పాటుపడుచున్న సుజనులకు కొందఱి పేరులను మనము చెప్పుకొందము. సర్వాల్టర్ ప్యారట్. సర్ స్టేన్లీ, జోసెఫ్ సీబ్రిడ్జి, జె. ఫ్రెడ్రిక్ బ్రిడ్జి, వాల్టర్ మెక్ఫర్లేను, చార్లెస్ డబ్ల్యు. పియర్సు, సీ. హార్ఫోర్డు లాయిడ్, హెచ్. యే. ఆర్ట్లింజి—వీ గండలును పాశ్చాత్యసంగీతశాస్త్రవేత్తలే! పరీక్షాధికారులు కూడ నైయున్నారు.

viii ఇంకొక గొప్ప విశేషము. వారి సంగీతము వ్రాయుటకుఁ బ్రత్యేకము లిపివిధానము కూడ కలదు. ఇయ్యది మనలో లేక వారి యందుఁ గల గొప్ప సౌలభ్యవిశేషము కాదా!

ఎట్లయిన నేమి? మన సంగీతవిద్యావ్యాప్తికంటె వారి సంగీతవిద్యావ్యాప్తి నెక్కు మడుంగులయిన నధికమై యున్న దని చెప్ప వచ్చును. ఇందులకుఁ గారణ మేమయియుండును? ఆంగ్లపాలన భానుకిరణప్రసారమును స్థానికప్రభుకటాక్షదీప్తియు మన సంగీత విద్యపై పున కింకను ప్రసరింపకపోవుటయే మొదటి కారణముగా నెన్నవచ్చును. రెండవది అప్రయత్నసూచకముగా మూర్తీభవించి యున్న మనవారి నిరర్థకస్థితి చూడుఁడు! భారతీయగాన మిరు తెలుంగులలోను కర్నాటకపద్ధతికంటె నన్యమైన హిందూస్థానీపద్ధతిం గూర్చి బొంబాయి రాజధానిలో నాంగ్లపాలకులును స్వదేశపాలకులును గూడ కొంత ధనము వెచ్చించి సంగీతపాఠశాలలను సంగీతకార్యాలయములను మఱికొందఱు నాట్యమందిరాదులను అభివృద్ధి చేయుచున్నారు. సంగీతమునకుఁ బ్రత్యేకము పరగను లేర్పఱిచి పరీక్షాధికారులను నియమించి సంగీతజ్ఞుల బహువిధముల నాదరించుచున్నారు. మఱియు కీ. శే. సర్ శౌరీంద్రమోహనఠాకూరు, కె. టి., సి. ఐ. యి., డి. మ్యూజిక్కు అనువారు ప్రాచీనసంగీతగ్రంథములను నెన్నిటిని సంస్కృతాదిభాషలలో నెక్కు దేశములనుండి వ్రాయించి సంగీతగ్రంథాగారము నొకదాని నేర్పఱచుకొని కొన్ని గ్రంథములను తాము రచించి సంగీతసంజ్ఞాపద్ధతిని వ్యాపింపఁజేసి బహువిధములఁ బాటుపడియున్నారు. పూనా గాయనసమాజమువారు గ్రంథములను కొన్నిటిని సంస్కృత తాంగ్లేయ మహారాష్ట్రీ హిందీ గుజరాతీ భాషలలోను, లాహోరు గాంధర్వమహావిద్యాలయమువారు హిందీభాషలోను వ్రాయించి ప్రకటించుచున్నారు. బొంబయినగరమున పండిత విష్ణునారాయణ భట్ఖండేగారు సీతారామసుకథనకర్ మున్నగు విద్యాధికులును ధనాధికులును చాల సాయము చేయుచున్నారు.

మన కర్నాటకమున కిట్టి యాన్నత్య మేది? సామునకు విద్య నాదరింపఁగల ఏ. ఎం. చిన్నసామి మొదలారి, యం. యే., గారు కీర్తిశేషు లయిరి. ఘనులయిన సుబ్బరామదీక్షితులవారు సంగీతసాంప్రదాయప్రదర్శిని ప్రకటించిరి యతి కాలమున కీ పరమపదము నొందిరి. సింగరాచార్యసోదరులు మాత్రము కొన్ని గ్రంథములను వ్రాసి ప్రకటించి మించిరి. ఇతరులు కొందఱు అల్పగ్రంథములను కొన్నిటిని ప్రకటించియున్నను వాని ప్రయోజన మంతగాఁ గాన్పించుట లేదు. ఇదొక నాటిది సంగీతప్రకాశిక యను మాసపత్రికను ప్రకటించుచు నని వ్రాసి యాఱనెలలు నిష్ఫలప్రయత్నులయిరి. మైసూరునందు విద్యాభిమాను లొకరు ఇంగ్లీషునందు కాంబోజులను రాగవిబోధాదిగ్రంథములను పత్రికారూపమునఁ బ్రకటించుచున్నట్లు విని ప్రయత్నింపఁగా దాని గాంచుటకే యదృష్టమైన మాకు భగవంతుఁడు కటాక్షించినవాఁడు కాఁడు. దానిగతి యేమయినదో నిజస్థితి తెలియదు. కర్నాటక సంగీతమునకు సంతృప్తిలిపివిధానవిషయము క్రమము లొకకన్ననుమునకుఁ బూర్ణమే యుపపాదింపఁబడి కొలఁదిగా నీప్రాంతముల వాడుకలోనికిఁ దీసికొని రాఁబడినను దాని నాంధ్రలోకమునకై ప్రకటించు భాగ్య మింకను జనమాత్రు ప్రసాదింపకుండెను. ఎట్లయిన నేమి? అధికు లూరకుందురు. అల్పు లప్రయోజకులనఁబడుదురు. మన సంగీతవిద్యాభివృద్ధిని గూర్చి మన కెట్లు సంతోషము సిద్ధించును? దేశీయసోదరులారా! మన కర్నాటకసంగీతమె ట్లభివృద్ధిలోనికి రాఁగల దని నమ్ముదుము? అభిమానవంతు లన్యాకృత్యములు నిర్వర్తించి మేలు చేకూర్చుచున్నపుడు నమ్మెదము గాక! దిగ్విజయ మగుఁగాక!

హిందూదేశములో హోమియోపతి ప్రవేశము

డాక్టర్. కె.వి. సుబ్బారావుగారు, ఎం. బి. (హోమియోపతి)

వైద్యశాస్త్రమునకు సహాయములగు శరీర శల్యశాస్త్రములు హిందూదేశమందు పూర్వమునుండియు నుండినవియే. మహమ్మదీయులు హిందూదేశముపై దండెత్తినప్పుడనేక శాస్త్రములను నాశనము చేసిరి. ఈ రెండు శాస్త్రములును నశించిన గ్రంథములలోనివి. ఈ గ్రంథములే గాక హోమియోపతి ననుసరించెడి ఔషధపరీక్షణపద్ధతి గూడ మన దేశమునందు వాడుకలో నుండినట్లు తోచుచున్నది. ఆయుర్వేదమును ప్రపంచమున కనుగ్రహించినది మహాదేవుడని వాడుక. దేవతలు అమృత్యువును జయించుట కొఱకై యొక ఔషధమును కనిపెట్టవలెనని తలచిరనియు, అందులకుం గాను సముద్రమునందు సర్వ వస్తుమూలికలను వైచి మథింపసాగిరనియు, అందు విష ముద్భవిల్లెననియు, ఆవిషము లోకములను లోకస్థ పశులను సర్వస్థావరములను నాశనము చేయుచుండగా ఆర్తి నొందినవారి వినతులను మహాదేవుండు పానముచేసి కించిత్తు మూర్ఛనైన లేకయున్న సహజతేజస్సుతోనే ప్రకాశించుచుండెననియు పురాణములు చెప్పుచున్నవి—అనగా యూరపుఖండ వైద్యశాస్త్రజ్ఞులు పరిశీలించుటకు సాహసింపజాలని భయంకర విషములను మన పూర్వులు తాము తమ నిరోగశరీరములందు ప్రయోగించి వాని ఔషధశక్తిని గ్రహించిరని తెలుపుచున్నవి. హిందూవైద్యశాస్త్రమునందౌషధము యూరపుఖండశాస్త్రముల నియమానుసారముగా చిన్న మాత్రముగా నియ్యబడుచున్నను గుణము మాత్ర మధికముగా చూపుచున్నది. యూరపుఖండశాస్త్రజ్ఞులిండియాకు వచ్చి వైద్యశాస్త్రము యొక్క శస్త్రచికిత్సాభాగమునందు మాత్రము తమ సామర్థ్యమును చూపిరి గాని ఔషధమునందు వారి ప్రయత్నములు నిష్ఫలమాయెనని మా తలంపు. వారు బ్రిటీషు ప్రభుత్వమువారి సహాయముచేత దేశమందంతట నౌషధశాలలు స్థాపించి కొంత మేలు చేయుచున్నారు గాని దేశస్థులకు పూర్ణముగా తృప్తి పొందించుట లేదు. మనవారి ధ్యానము హోమియోపతి వైద్యమునందు చొరసాగెను. ఆ కాలమునందు ఇండియాలో హోమియోపతి వైద్యమును శాస్త్రోక్తముగా చదివినవారు లేకపోయినను సామాన్యజ్ఞానముచేత చేసెడి వైద్యమునందలి గుణము అత్యంతాశ్చర్యమును నమ్మకమును కలుగజేయుచుండెను. అయినను, వైద్యశాస్త్రపరీక్షలందు కృతార్థులై పేరువహించినవారలందరును ఈ నవీనశాస్త్రమును చదువుటను అభ్యసించుటను ప్రత్యక్షముగా ఖండించువారు. ఇట్లుండగా, ఇండియాదేశమునకు హోమియోపతి శాస్త్రము యొక్క సుగుణవిశేషములు బోధపడు సమయము తటస్థించెను. మన దేశములో నొక ప్రభువునకు చాల జబ్బుచేసి ఆ ప్రభుస్థానములో నుండెడి వైద్యులందఱును ప్రభువు యొక్క జబ్బు నెమ్మదిపడదని చెప్పి ఆశ వదలిపెట్టిరి. జర్మనిదేశస్థుడును హోమియోపతిశాస్త్రావలంబియు నైన డాక్టర్ హానిగ్ బర్గర్ అనునాతడు వచ్చి రాజును స్వస్థపరిచెను. ఇదియె హిందూదేశములో హోమియోపతి ఔషధము వాడుక ప్రారంభము. పిమ్మట 1851-వ సంవత్సరములో డాక్టర్ టనీర్ అను ఫ్రెంచి వైద్యుడు కలకత్తాకు వచ్చి యచ్చట హోమియోపతి వైద్యము చేయజొచ్చెను. ఈయన హిందూదేశమునందుండెడి యుద్యోగస్థులలో ప్రముఖుడుగా నుండెను; బంగాళాదేశపు గవర్నరు సహాయముచేత ఒక చిన్న హోమియోపతి వైద్యశాలను ఒక హోమియోపతి ధర్మపాఠశాలను స్థాపించెను. కలకత్తాలో ధనికుడును నుదారుడును నైన రాజేంద్రదత్తుగారు ప్రభుత్వమువారి వైద్యశాస్త్రమునందు తృప్తి లేక హోమియోపతి చదువుటకు ప్రారంభించెను. ఈ రాజేంద్రదత్తు శ్రద్ధతో చదివి డాక్టర్ టనీర్‌నకు ప్రథమశిష్యుండాయెను. వీరిద్దఱును కలసి కలకత్తాలో గవర్నమెంటు డాక్టరులు కుదుర్చజాలక వదలిపెట్టిన కష్టమైన జాడ్యములను పెక్కింటిని కుదుర్చసాగిరి. ఈ విధముగా హోమియోపతి వైద్యశాస్త్రము మన యిండియాకు ప్రవేశించినది. రాజేంద్రదత్తుగారి యింటి సమీపములో డాక్టర్ మహేంద్రలాలు సర్ కారు గారు కాపురముండెడివారు. ఈయన పాశ్చాత్య వైద్యశాస్త్రమునందు పేరు వహించినవాడు—అనగా యిండియా గవర్నమెంటు ఆసుపత్రులలో వాడుకయందుండు శాస్త్రమున నని యర్థము. ఇట్టి ప్రఖ్యాతి గాంచిన డాక్టర్ మహేంద్రలాలు సర్ కార్ కుదుర్చలేక వదలిపెట్టిన పెక్కురోగములను హోమియోపతి శాస్త్రము ననుసరించి రాజేంద్రదత్తుగారు కుదుర్చుట తటస్థించెను. డాక్టర్ మహేంద్రలాలు సర్ కార్ గారి మనస్సు హోమియోపతి శాస్త్రమునందు చొచ్చి యాయన దానిని చదువుటకు ప్రారంభించెను; 1867-వ సంవత్సరములో తనకు హోమియోపతియందున్న నమ్మకమును వెల్లడించెను. ఈయన యిట్లు తన నమ్మకమును వెల్లడించినప్పుడు సహచరులయిన యితర వైద్యశాస్త్రజ్ఞులందఱును ఆ వైద్యసంఘములనుండి యీయనను తొలంగించసాగిరి. 1867-వ సంవత్సరమునందు డాక్టర్ బెరిగ్నిగారు ఫ్రాన్సుదేశమునుండి కలకత్తాకు వచ్చి హోమియోపతి వైద్యమును చేయసాగిరి. వీరు విశేషప్రజ్ఞులని పేరు గాంచిరి; వీరు కలకత్తాలో నుండిన యల్పకాలములోనే రాజేంద్రదత్తు డాక్టర్ మహేంద్రలాలు సర్ కారుగార్ల సహాయముతో హోమియోపతి శాస్త్రమును కలకత్తాలో చాలవఱకు వృద్ధికి తెచ్చిరి. వీరి వెనుక డాక్టర్ బిహారిలాలు బదురిగారు వీరి పనిని బలపఱుపసాగిరి. హోమియోపతి యిండియాలో స్థిరపడినది ఈ బదురిగారి వలననే యనవచ్చును. వీరు 1891-వ సంవత్సరము వఱకు నుండిరి. వీరికాలములో ననేక విద్యార్థులీశాస్త్రమును చదువుట కారంభించిరి. వీరిలో విశేషఖ్యాతి వహించినవారు పి. సి. ముజుందార్; సి. యస్. కాళీ; డి.ఎన్. మిత్రా; పి. యన్. చటర్జి; యం. ఎన్. దత్త; గిరీశచంద్రదత్త. వీరుగారు సంపన్నుల గృహములయందీ వైద్యమును ప్రవేశపెట్టసాగెను. ఈ కాలములో కలకత్తానుండి యిద్దఱు విద్యార్థులు న్యూయార్కు పట్టణమునందుండెడి హోమియోపతి కళాశాలయందు చదువుటకు వెళ్లి పరీక్షలలో కృతార్థులై కలకత్తాలో వైద్యము చేయసాగిరి. వీరు యం. యం. బోసు; డి. యన్. రాయి యను వారు. ఈ డాక్టర్ యం. యం. బోసుగారు కలకత్తాలో 1883-వ సంవత్సరమునందు కలకత్తా హోమియోపతి పాఠశాలను స్థాపించిరి. 1892-వ సంవత్సరమునకు రెండౌషధశాలలును ఒక ధర్మరోగరక్షణశాలయును స్థాపింపబడినవి. సర్ రాజా సురేంద్ర మోహన్ టాగూరుగారి వలన వారి తల్లి జ్ఞాపకార్థము ఒక ధర్మౌషధశాల స్థాపింపబడినది. ఆ కాలములో హిందూదేశమునందు హోమియోపతి ప్రవేశమనగా బెంగాలు దేశమునకే యని తెలియవలయును; అనగా బెంగాళీదేశము తప్ప నితరభాగములలో ప్రవేశము గాలేదు. బెంగాళీలితరదేశములకు వెళ్లి యీ శాస్త్రమును చదివి తమదేశములో స్థాపించిరి. కొన్ని హోమియోపతి శాస్త్రగ్రంథములను బెంగాళీభాషలోనికి భాషాంతరీకరించిరి. ఇప్పుడీ శాస్త్ర మిండియాలో బెంగాలీదేశమునుండి యితరభాగములకు మెల్లగా వ్యాపించుచున్నది.

మానసగీతము

తల్లాప్రెగడ సూర్యనారాయణరావుగారు

కలుషమును గడల్ప మేధావి కాన మూన్పఁ
బనులఁ గల్పింపఁ గప్రలకుఁ దనరుదాని
నరయ మనసయ్యె; మనసయ్యె నరయ నదియె;
ఆది యయ్యెను జగమున కంత కదియె.
దానిఁ బట్టి బయల్ వెట్టఁ దలఁపు గలిగె;
బాహిరంబున కాంతరప్రకృతి కదియె
మూలకారణమై చెల్లు మూర్తి యయ్యె.
అఖిలమతములవారు తదాస్తికతను
నొప్పుదురు; దీనికిని గూడ నొకటి గల్గు
మూలప్రకృతి యటంచును జాల నరస.
పల్కు మతములు నున్నవి; పట్టి చూడ
నాదిభేదముల గణించి యుండ దైక
మత్యముగ నొప్పికొనినట్టి మతమునకును
మూలమైనట్టి మనసును లీలలనుచు
బాత్రముగఁ జేసి వెలిఁ జూప బ్రహ్మ వశమె?
ఎవని గుట్టు బయల్ వెట్ట నెవని కగును;
బలుకుఁ బలికింప నూహ యుద్భవము సేయఁ
దానె కర్తయుఁ గారయితయును నగుచు
నెలయు మన నది, తన చిత్తవృత్తి పగిది.
బయలుపడినను లోలోనఁ బ్రబలియున్న
మెలఁగునదె కాని యొరుచేత మెలగునదియె?
చిద్విలాసంబుగను నాను జహ్వాయుండి
తన విలాసంబు నొకయింత గనుపఱుపఁగ
నాంతరప్రకృతుల తత్త్వ మరయఁగోరు
వార లగును గా దన నిచ్చపడిరొ యేమొ
యిట్టి సంకల్ప మొదవించె నిచ్చ నొకటి;
కరము చంచల మగు దీని గతులఁ గనినఁ
జంచలత తామరాకున సలిలమునకు
ఘనతమం బని చాంచల్యగరిమ కెపుడు
నుపమగాఁగ గణించిరి నిపుణమతులు;
వారి పల్కులు వ్యర్థము గావలయు దీని
గతులఁ జాంచల్యమును సరిగాఁ గనంగ;
నెంతలో బుద్ధి మారునో యెఱుఁగరాదు;
తలఁపు లిష్టము తమఁ గూర్చి నిలిపె మదిని;
పుంకానుపుంకమై వడి వెలిఁబుచ్చు మనుచుఁ;
గాలమైలంబు నొకయింత గాక యుండ
వెడలఁబుచ్చంగవలె మనోవేగమునను;
కల మల మనోగతిని బోనఁగలదె యెంత
వడిగ వ్రాసెడి లేఖకు వ్రాఁతకైన?
కలము కోలపాత్ర, జలము తలఁపు లెన్న;
నెంత వశమౌనొ దానికి నంతవట్టు
పాఠకవిమర్శనముఁ దెచ్చి పాలుపఱుతు;
పాఠకమహాశయులు మీరు పట్టు విడక
మీ మనోనుభవంబులమీఁద దృష్టి
నిలిపి వినుఁడయ్య మాపల్కు నిజము దెలియుఁ;
గన మనోదృష్టి సమభావమునఁ జెలంగ
దేమి చిత్రమొ! తెలియరా దెవ్వరికిని;
ఇంద్రియంబుల నరికట్టి యిహసుఖముల
యాశ దిగఁద్రోసి యస్వస్థయయ్యునైన
మనసును జయింప శక్యమే మానదయ్యె
విషయపర్యాకులత బ్రహ్మవేత్తలకును;
విషయము లనంగ నెయ్యవి వీని జన్మ
నీవు యెయ్యది? యనుచుఁ బ్రశ్నించువారె?
మనసు నడుగుద మవి పుట్టి మనికిఁ గన్న
తావు లవి యౌనొ వేఱొక్కతాన మగునొ?
ఉభయపక్షంబులందుఁ బ్రశ్నోత్తరముల
కన్నిటికి నన్నె కర్తగా నరయువారె?
మనస! యొక్కింతసేపు నా మాట వినుము


నీ రహస్యంబు లోకకొన్ని జారవిడుము;
నిన్నుఁ గూర్చిన గీత మానించునెడల
లోటు వచ్చిన నదియు నీ లోటు గాదె?
మొటను ఛాయాపటముఁ దీయునెడ నొకింత
ప్రకృతిరూపంబు సెదరినఁ బనులవాని
నేర్పు కొఱఁతయైన ఫలము గణింప నొకట
పటము వైరూప్యమును బొంది పాడుపడుట,
నిన్నెఱుఁగనివారు నిందింత్రు నిన్ను;
నెఱుకఁ గలవార లంద్రు నన్నే మనినను;
హా యెఱుఁగరే నేను నీ వశత నుంట?
కాన లోకుల్ల నాదిగాఁ గాన రెవరు;
కేవలస్వతంత్ర మటంచి భావిఁ జూచి
యతుల ఖ్యాతి గనువారి యాడ గనుము;
అన్నియును గూడఁ జక్కనై యలరు నపుడు;
భారతీదేవి సాయంబుఁ బడయరావె?
తోడఁ బనిసేయుచుండు నీ కూడ నుండి,
యవయవంబులు మనస! నీ కఖిలవిషయ
సంచయంబును; నీవెగా జన్మభూమి
యింద్రియంబుల కిన్నింటికి కోటలు గనిసఁ;
దత్సహాయమున జగ మంతయు జయింతు;
వెలుపలను గల్గు సఖులంబుఁ దెలిసికొనుచుఁ
బట్టి లోపలి కీడ్చుచు బలిమి నొంచను
వునను మొప్పగించెదు లోనె పనులు సేయు
వానికిని గొన్ని యవియె గా బాహిరములు;
ఆంతరంగములోఁ గొన్ని యమరియుండి
చక్కఁ జేసెదు పను లెల్ల జగతియందు;
లోన వెలుపల నవి యేమి లోఁగొనినను
నెంత యవ్యగ్రముగ నవి యొసఁగుచున్న
నీకుఁ జిత్తంబు రానిదే నిలువ దెదియు;
నేడు గనుచున్న వినుచున్న నెచట నీకుఁ
దలఁపు పుట్టెడునో యది తర్క మొకటి
బుద్ధి కెక్కదు; నీ భావమును గ్రహించి
యాంతరంగానుచరులు; బాహ్యానుచరులు
నూడిగము సేయవలయు నీ కొప్పిదముగ
అందఱును నీకు వశవర్తులై మెలంగు
చుందురే గాని లోనుగా వుకరి కీవు;
సర్వతంత్రస్వతంత్రు లేజగతి నైనఁ
గలరె నీవంటివార లొక్కరుడు గాని?
స్వేచ్ఛ నీనుఁ జెప్పి మఱి యన్యుఁ జెప్పవలయు;
యతులు సామ్రాజ్యపట్టభద్రాయతులును
గను స్వతంత్రులటంచుఁ బేర్వడినవారు;
వారిపై నాధిపత్యంబు వఱలు నీకు;
నింతకంటెను స్వాతంత్ర్య మెటను గల్గు?
పాపిష్ఠులు ప్రకృతిచేఁ దుష్టిపడనివారు
వారిపైన నీ వధికారపథము గనుట,
యింత గా వినినను నొక విధము గాఁగ;
నీవు పరిణామమును గెల్చి నిను జయింప
నేకరీతిగఁ బనిసేయ నెసఁగువారు
ఋషియె నియమిగఁ గలవారు యతు లనంగ;
నిమదమావోహులఁ బరివారసరణిఁ గాంచి
శాంతిసాధనములకు దుర్దాంతు లగుచుఁ
బట్టి బాధించి నీ పరివారములను
ముట్టడించుదు రా వరికట్టి నిన్ను
నిను నవిరించి లోకిష్టనన్యుని వచింప
వలెను శత్రుఁడు వైఁజేయి గలిగియున్న
నొదిగియుండును సమయంబు పొదలుదనుక;
పట్టియుంచిన కొమ్మ చేపట్టు సడల
రివ్వునను దొల్లిటికి నూరురెట్ల వడిని
మింటికెగసెను క్రియ వారిమీఁద మరల
నీదు నధికారవిభవంబు నెఱపుచుందు.
అణువు నీ రూప మాకాశమంత యాశ
యాశలకు నెల్లఁ గూటస్థురాల వీవ
యఖిలయోజనలకు మూల మగుదు వీవ
పాపపుణ్యంబులకు నుక్కుపట్టు వీవ
మూడు లోకంబులును గాలములును గూడ
నెఱుఁగఁగలదాన వీవ; నిన్నెఱుఁగనగునె?
గతము దెలిపెడి తఱి నిన్ను స్మృతి యటండ్రు;
మఱి యటుందురు భావిసంగతుల నున్న

బుద్ధి వొదు తాత్కాలికముగ మెలంగి;
వంద లామడలను దూరమందు నున్నఁ
గనని విననట్టి వస్తువులఁ గాంతు వీవ;
కాలజలనిధి నడుగంటి గ్రాలుచున్న
యర్థములఁ దెచ్చి యెదుటఁ బ్రత్యక్షముగను
నిలుపఁజేయుదు; వెదుటఁ గన్పడుచునున్న
వారిఁ గనరాకుండఁజేతువు; దూరభార
మనెడి మాటలు లేవు; దాఁపనుచు లేదు;
మిత్రుఁ డని లేదు; లేదు బల్ శత్రుఁ డనుచు
సర్వసమురాల నిను నమ్మి చనఁగరాదు
నీదు సాంగిత్యమును నమ్మి నెగడువారి
మనసువచ్చిన రీతిని మనెడువారి
వర్తనము బోధపడునె యెవ్వరికి నైన?
ఒకని వృత్తంబు నొకరీతి నుండనీవు
మిత్రులను శత్రులుగఁ జేసి మెలపుమాదు
మిత్రులుగఁ జేతు త్రుటిలోన శాత్రవులను;
మంచిఁ జెడ్డగఁ జెడుగుల మంచివిగను
గనుఁగొనఁగఁ జేతు భ్రమ యనుకొనక యుండఁ
దిరుగులేనట్టి మందు దెచ్చి త్రిప్పుచుందు;
మందు తల కెక్కెనా, లవమాత్ర మైనఁ
దిరుఁగు మఱుఁగగు మఱుఁగగుఁ దిరుగు జగతి
సాధుసాంగత్యమునఁ ద్రోవఁ జనెడువారి
దారి దప్పించి మెలపుగఁ దప్పుత్రోవ
నరుగువారల నడుగంటఁ గణఁగి త్రొక్కి-
బయటఁబడకుండఁ జేయఁ జూల్పడుచునుందు
వ్యసనములలోఁ దగుల్కొనువారిఁ గనుఁడి.
దినదినంబును వృద్ధిగాఁ దనరుఁ గాని
తిరుగు గనరాదు; సుడిబడి తిరుగుచుంద్రు;
స్నేహమను నిముసము నమ్మి చెలఁగలేరు
వైరభావంబువలన లాభమును లేదు
ప్రకృతి యగు నీకు దుష్ప్రవర్తనంబు
సత్ప్రవర్తనకును నీకుఁ జాల దవ్వు,
అడుగు వడ దేలొకో నీకు నమలగతుల
నొక్కపట్టునఁ; జప్పునఁ జక్కఁబోదు
వెగుబుజంబున కాపక్ష మగపడఁగ నె
నిరుపల్లమునకు నేగు తీరు గాఁగ
అందునను నిన్ను మాయకు నాత్మజ వని
యాస్తికమతావలంబులై యలరువారు
పరమమతిఁ జూచి సిద్ధాంతపఱచినారు;
జడ మటంచును తాత్త్వికజ్ఞానమతులు
నిన్నుఁ గొందఱు; నే దంత్రి నీకు స్వప్ర
కాశితయె కొంద; ఱిందలి కెల్ల నిజము
లరయ శక్తు లెవ్వరు? స్వయంవ్యక్తి నగుదొ
గాయ నయ్యెడి వ్రా చెప్పఁగల మమ్మ!
ప్రకృతిచాంచల్యము భవత్స్వభావ మరయ
దాని యనుభవమునుబట్టి నీ నడవడు
లరసి చూచిన ఛాయవే యనుచుఁ దోఁచు;
లేకయుండిన స్థైర్యంబు లేది చెప్పు?
ఇందుచే స్వయంవ్యక్తగా వచ్చు నిన్ను
నురాల మున్నది యనుఁ ద్రిప్పఁజాలుదు;
ఇదియె యాస్తికు లబ్ధి నాత్మ యంద్రు
నీకుఁ గూడను మిత్రాలస్థై నెగడు దాని
హస్తినట్టి చేసి యుండితు నవవరితము;
పాత యగుఁగాదె యది మాయవిధముగాదె?
ఆత్మ యన్యె మగును మఱుఁ గగుదు వీవు.
నీవు నంగిలిచె నాత్మ నిశ్చయంపు
స్థితిని నేరములు మాదె, నీ గతియె గతిగ
నలరుచున్నది, కల్ల యథార్థ మనుచు
భ్రమను బడి దిరుగుచున్నది విమత మగుచు;
చటులసాంగత్యదోష మెంతటికిఁ గాదు?
అద్దమున మెఱుంగెటు లుండు నటులు గాదె
మొగము గన్పడు? నొకవంక మొగము పెద్ద
దొకటఁ జిన్న దొకటఁ గోల యొకట గుండ్ర
మొకట బుంగగ నుండెడు నొకటఁ జక్క-
శల్యముగఁ గానఁబడుఁ గాని సహజమూప
మెప్పుడో గాని కన్పడ దేర్పడంగ;
ఒకని మనమును బోలి వేఱొకని చిత్త
మలర దేలొకొ బుద్ధివృత్తులకుఁ గల్గు

మనము లన్నిటికిని లోన మమత గలదు;
స్నేహభావంబున నొకని జేరఁబోవ
నాదరంబుగఁ గను వాని నాతఁ డపుడు ;
వైరభావంబునను బొమ్మ వానికడకుఁ
జెప్పకయె దాని నాతఁడు చెప్పికొనును ;
త్రాఁగుఁబోఁతులఁ గను మొక్కతాపసందె
గానఁబడుచుందురు ; జూదరుల్ కల్లరులును
స్వచ్ఛమతులును నొక్కొక్క స్థలమునందె
చూడనయ్యెద రెప్పుడుఁ గూడఁ గూడ
వారికిని వీరికిని జెల్మి వఱల దెపుడు;
మంచికిని జెడ్డకును జెల్మి మనఁగనగునె?
భాష చెల్మియు దేశంబు బాంధవంబు
లేనివారలు గూడ లోలోనఁ జాల
నాప్తభావంబు గల్గి యన్యోన్యమైన
మైత్రి మెలఁగుచుందురు తత్సమాగమమును
నానుషంగికమే యగు నరసి చూడ ;
మనసు లాకర్షణము లేక తనరునేని
నొకవిధంబైన వన్నియు నొకటఁ జేరఁ
గారణం బెట్లు చూచినఁ గానరాదు
నిన్ను పురుషునిఁగాఁగ గణించినారు
తాత్వికులు దానిని యథార్థతగ వచింపఁ
జన దనుచుఁ దోఁచు ; హేతు వే మనుదు వేమొ
తనదు చిత్తానువృత్తి నందఱను ద్రిప్పు
నద్భుతపు శక్తి యొక్క స్త్రీయంత్రమునను
గాని యా శక్తి గన మఱెక్కడను లేము ;
అందుననె మూఁడు మూర్తుల కాదిపీఠ
మయిన శక్తి యొకం డుండు నాదిననిరి.
అట్టి శక్తులు నీయందు నమరియుంట
స్త్రీత్వ మారోపణముచేసి చెప్పినాము
స్త్రీత్వపుంస్త్వంబు లేర్పడఁజేయ నెవరి
కగును? దోఁచిన క్రియఁ జెప్పనగును గాని;
ప్రకృతిని నపుంసకత గల్గి ప్రభవమంది
పుంస్త్వమును బొంది విజ్ఞానపూర్ణులకడ
స్త్రీత్వ మందిరి యిచట నీ చేష్టితముల
స్త్రీత్వపుంస్త్వనపుంస్త్వముల్ చేరి యొకట
నుండు నెచట జగత్కర్తయొద్దఁ దక్క?
నందుననె నిన్ను జగమున కాది గాఁగఁ
జెప్పియున్నారు; జగతియుఁ దెలఁగు నటులె.
స్త్రీ లొక్కొక్కపుడు తమంత హేల గాఁగ
నెందరును గానివానిపై నెచట లేని
కూర్మి గలిగి మెలంగుట కూడఁ గలదు;
అట్లె యెపుడైన నీకు దయార్ద్రభావ
మొదవుటయు నుండు నెవ్వారొ యొకనిపైన
నపుడు సద్వృత్తివానికి నమరుచుండు
వారి వరవర్తనివిగాఁగ వఱలుచుండి
ముక్తికాంతను వానిపై మోహ మలరఁ
జేసి నిర్వాణపదయుక్తుఁ జేతు వతని;
నట్టి దయఁ జూపుదువు మాయందు నెపుడొ;
నీకుఁ గృప వచ్చినప్పు డందాక మాత్ర
మిటునటును ద్రిప్పి మమ్మతి కీడ్వకమ్మ!
అక్షరఖ్యాతి జగతి నీ కమరునమ్మ!

శా. మా జాగ్జీవు పరాక్రమాగ్నిశిఖ యుద్యజ్జాతకారుణ్యవీ
చీజాలానిల మీఁగుచుండఁగ రిపుక్ష్మాభర్తలం దంతటన్
బేజారై శలభాకృతిం బడసి భస్మీభూతు లౌనట్లుగా
వేఁ జేయున్ భువి శ్రీజనార్దను నిరున్ విష్ణున్ భజింతున్ మదిన్.

EARL KITCHENER



యుద్ధాంగమంత్రి, ఫీల్డుమార్షలు కిచినెరు ప్రభువు

MR. H. H. ASQUITH



ప్రధానమంత్రి, ఆస్క్విత్తుగారు

FIELD-MARSHAL SIR JOHN FRENCH



ఫీల్డుమార్షల్ సర్ జాన్ ఫ్రెంచి [illegible]

GENERAL SIR H. L. SMITH DORR-IEN



జనరల్ సర్ హెచ్. ఎల్. స్మిత్ డారియన్

GENERAL SIR CHARLES DOUGLAS



జనరల్ సర్ ఛార్లెస్ డొగ్లస్

GENERAL SIR IAN HAMILTON



జనరల్ సర్ ఐయన్ హామిల్టన్

ఐరోపా మహాసంగ్రామము

ప్రస్తావన

శ్లో. తస్మాత్త్వముత్తిష్ఠ యశో లభస్వ - జిత్వా శత్రూన్ భుంక్ష్వ రాజ్యం సమృద్ధం
మయైవైతే నిహతాః పూర్వమేవ - నిమిత్తమాత్రం భవ సవ్యసాచిన్. భ.౧౧-౩౩.

మహాసంగ్రామము బడబానలమువలె నాగరకప్రపంచము నావరించినది. యుద్ధము సకలారిష్టములకు మూలము. ద్రవ్యనష్టము, సుఖనాశనము, జనసంక్షోభము, ప్రజాక్షయము, సర్వసంహారము యుద్ధఫలములు. యుద్ధప్రకటనము రాజులకు భయమును, మంత్రులకు కంపమును, యోధుల కుత్సాహమును, శాంతికాములకు నిరాశను, ఆగ్నేయాస్త్ర నిర్మాతల కానందమును, లోభుల కాశావేశమును గలిగించెను. జనులు గుంపులు గుంపులు గూడి గుసగుసలాడఁ గడంగిరి. పండితులు పామరులు కలహకారణంబులను చర్చింప నుపక్రమించిరి, కలహకారకులను నిందించుచుండిరి. కొందఱు ఆస్ట్రియాయువరాజును యువరాజ్ఞిని చంపిన సర్వియా యువకుని నిందించిరి. కొందఱు చిరకాలముగ సర్వియనులను దౌర్జన్యముపాలు సేయుచున్న ఆస్ట్రియనులు మూలకారకు లని నిందించిరి. మఱికొందఱు సజాతీయులైన సర్వియనులకు చేయూఁత నొసంగిన రుష్యా కారణ మనిరి. మఱికొందఱు ఆస్ట్రియాకు భయహస్తము నిచ్చి స్వలాభమునకై కయ్యమునకు పురికొలిపిన జర్మనిని దూషించిరి. మఱికొందఱు పగను సాధించుటకై వేచియున్న ఫ్రాన్సు కారణ మనిరి. ఇతరులు చిన్నిరాజ్యములను లోకసామ్రాజ్యమును గాపాడుటకై ఇంగ్లాండవలంబించిన ధర్మమార్గమనిరి. కారకులెవ రైనను రాజనీతి కవమానకరం బైన యుద్ధము పొసఁగినది.

రుద్రుఁ డవతరించెను. విలయమున కేర్పడిన యాయుధములను ధరించెను. లయభారమును వహించెను. లయరూపంబు లైన ఝంఝానిలంబులకును, బడబానలంబులకును, జలప్రవాహంబులకును, భూకంపంబులకును, మహావ్యాధులకును కారణభూతుం డైన రుద్రుండు సంగ్రామరూపం డైన లయమునకును కారకుండు. ఇతరకారణములు నిమిత్తమాత్రములు.

అనంతదయామయుం డైన సర్వేశ్వరునకు భయానకం బైన రౌద్రావతారం బేల? ధర్మమూర్తికి నిరపరాధ దండనం బేల? విశ్వంభరునకు విప్లవవినోద మేల? దీనరక్షకునకు దీనసంహార మేల? సృష్టికర్తకు లయలీల యేల?—అను విషమసమస్యలు లోకవైచిత్ర్యమును పరిశీలించుటవలనఁ గలుగుచున్నవి. ఇట్టి సమస్యలకు సమాధానము సమస్తసృష్టిపరిణామమువలన గ్రాహ్యము కాఁగలదు గాని ప్రత్యేకకారణము నుపపాదించుటవలన గ్రాహ్యము కాఁజాలదు. జీవాత్మ పరిణామమునకు లయపరంపరలు సోపానంబులు. లయము అవస్థాభేదము గాని నాశనము గాదు.

శ్లో. న జాయతే మ్రియతే వా కదాచిత్
నాయం భూత్వా భవితా వా న భూయః
అజో నిత్యః శాశ్వతోఽయం పురాణో
న హన్యతే హన్యమానే శరీరే. భ.౨-౨౦.

సృష్టి లయము ననుగమించియుండును. ప్రాచీనభావ ప్రపంచమును రూపుమాపి నూతనభావ ప్రపంచమును నిర్మించుటకు వర్తమాన మహాసంగ్రామమును సాధనంబుగఁ గైకొనుట భగవత్సంకల్పము గావచ్చును. కార్యకారణ సంఘటనము దుర్లభ మైనను జీవాత్మపరిణామమునకు లయమును సృష్టివలె మూల మని నమ్మవలసియున్నది.

ఈసంచికయందు కలహకారకము లైన ఫ్రాన్సు,

బెల్జియము, జర్మని, రుష్యా మొదలగు రాజ్యముల చరిత్రములు సంక్షేపముగ వ్రాయబడినవి. ఆ చరిత్రలను పరిశీలించినపుడు భిన్నరాజ్యముల శ్రేయఃప్రాప్తికి, రాజ్యాభివృద్ధికి, వ్యాపారాభివృద్ధికి ఘోరములైన యుద్ధములు తఱచుగ జరగినట్లు తెలియుచున్నది. యుద్ధానంతరము భావప్రపంచమునందు మార్పులును నేర్పడుచుండెను.

యుద్ధములకు మొదటియుగమునందు దేశస్వాతంత్ర్యము, మధ్యమయుగమునందు మత స్వాతంత్ర్యము, తుది యుగమునందు ప్రజాస్వాతంత్ర్యము కారణములు. రాజ్యస్వాతంత్ర్యయుగమునందా కారణము పరిస్ఫుటము; తక్కిన భావము లంతర్గతములు. ఇట్టి నిర్ధారణము మూడు యుగములకును సన్వయించుచున్నది.

గ్రీకులు మొదట యూరపుఖండమునందు నాగరకాంకురములను నాటిరి. గ్రీకులకు విశ్వాత్మ సుందరాకారము. ఆయ్యది ప్రకృతియందు దృష్టము. గ్రీకులు నాగరకులు. తదితరు లనాగరకులు. రక్తబాంధవ్యమె దేశ బాంధవ్యము, జాతి బాంధవ్యము. రోమనులకు విశ్వాత్మ ధర్మమూర్తి. ఆయ్యది సామ్రాజ్య వ్యవహారములందు పరిస్ఫుటము. రోమకసామ్రాజ్య వాసులు నాగరకులు. తదితరు లనాగరకులు. సామ్రాజ్యవాసము జాతిబాంధవ్యము, దేశబాంధవ్యము. కాన్స్టెన్‌టైను చక్రవర్తి క్రైస్తవమతమును స్వీకరించిన పిదప మతబాంధవ్యము సామ్రాజ్యవాసబాంధవ్యమును బలపఱచెను. క్రైస్తవులు నాగరకులు, సజాతీయులు. తదితరు లనాగరకులు, విజాతీయులు. ఏకదేశవాసము, ఏకభాషాప్రచారము, ఏకమతావలంబనము మొదలగు చిహ్నము లేకజాతీయతకు నిదర్శనములుగ నుండెను. పదునాఱవ శతాబ్దమునందు మతభేద మేర్పడి మతకలహములు ప్రబలినవి. దేశములు సంక్షోభవశ మైనవి. పదునేడవ శతాబ్ద మంతమునందు మతస్వాతంత్ర్య మేర్పడినది. యూరపు రాజ్యములు నిర్ణీతరూపములను దాల్చినవి. పదునెనిమిదవ శతాబ్ద మంతమునందు ప్రజాస్వాతంత్ర్యమునకై పరివర్తన మేర్పడినది. పందొమ్మిదవ శతాబ్దమునందు యూరపురాజ్యములలోని ప్రజ లధికారదాస్యమునుండియు ఆచారదాస్యమునుండియు మతదాస్యమునుండియు విముక్తులై, మానవసమత్వమును సౌభ్రాతృత్వమును స్వాతంత్ర్యమును స్థాపించిరి. కాని, సిద్ధాంతమునందీభావము లంగీకృతములైనను వాడుకయందు వ్యక్తిస్వాతంత్ర్యమునకును జాతీయ స్వాతంత్ర్యమునకును బల సంపదలు మాత్రమె కారణములుగ నున్నవి. పాశ్చాత్య రాజ్యములు మతాభిమానమును నాగరకాభిమానమును బూని మహాసామ్రాజ్యములను నిర్మించి శాంతిని స్థాపించి లోకప్రఖ్యాతిని గడించినవి. యూరపియనులు నివాసయోగ్యములైన ప్రదేశములను విజయమువలననో నివాసమువలననో ప్రతిగ్రహణకారణముననో యాక్రమించుకొనిరి. ఇప్పుడు ఇంగ్లాండు 1,31,53,712, రుష్యా 84,00,000, ఫ్రాన్సు 53, 66,400, జర్మని 13,37,020, అమెరికాసంయుక్తరాష్ట్రములు 37,48,100 చదరపు మైళ్ల భూభాగము నాక్రమించుకొనియున్నవి.

మఱియు పందొమ్మిదవ శతాబ్దమున యూరపుఖండమునందు జనసంఖ్య హెచ్చినది; యంత్రసాధనములవలన పరిశ్రమలు విపరీతముగ వృద్ధిపొందినవి. యూరపునందు పరిశ్రమయుగ మేర్పడినది. ధనాశ ప్రబలినది. వ్యాపారవైరము హెచ్చినది. విషయలోలత్వము వ్యాపించినది. టాల్‌స్టాయి ప్రభువు వ్రాసినట్లు యూరపురాజ్యములందు ధనదేవత యిష్టదేవతయై వెలసినది. ధనదేవతను గొలుచువారలకు సంతృప్తి దుర్లభము. యూరపురాజ్యములందు రాజ్యవైరములకు వ్యాపారవైరము జతపడ, ప్రబలవైరము వర్ధిల్లుట కారంభమయ్యెను. భావప్రపంచమును భౌతికప్రపంచము వశపఱచుకొనెను. భావప్రపంచము క్షీణించినపుడు జీవాత్మపరిణామము వెనుకపడును. యూరపియను జాతులు భౌతికాడంబరములందు చిక్కుకొని భావార్థములను నిరసించినవి. యూరపుజాతులందు వ్యక్తిసౌభ్రాతృత్వ మంగీకృత మైనది కాని జాతీయసౌభ్రాతృ

త్వ మంగీకృతము గా లేదు. చిన్న దేశములను వీలైనంత వఱకు పెద్దరాజ్యములందు బలిమిని చేర్చుకొనుటయె యూరపురాజ్యముల రాజనీతి. నిస్సహాయుండైన వ్యక్తిని గాపాడుట మానవధర్మము; నిస్సహాయస్థితియం దున్న జాతిని రక్షించుట ధర్మవిరుద్ధము. జాతిస్వాతంత్ర్యమును స్థిరపఱచి రక్షించుట కీ మహాసంగ్రామ మవసరమైనది. పందొమ్మిదవ శతాబ్దమునందు వ్యక్తిస్వాతంత్ర్య భావము వ్యాపించి, ధర్మపరిపాలనమునకు ప్రాతినిధ్యనిర్మాణములును, ప్రజాతంత్రమును సాధనము లని యంగీకృత మైనది. ఆ భావములు మానవసోదరత్వమునకు సోపానంబు లైనను జాతీయమత్సరంబును మాన్ప లేకుండెను. వ్యక్తులకు మైత్రి జాతులకు వైరము పందొమ్మిదవ శతాబ్దమునందలి భావములు. జాతీయసోదరత్వమును గ్రహింపని మానవసోదరత్వము నిరుపయోగము, అసంభవము. మానవులు సోదరు లనియు దేవుని బిడ్డ లనియు బోధించుచు, నుత్తమజాతు లని నీచజాతు లని దురభిమానము పూనుట సమంజసమా, వివేకమా, ధర్మమా? పునాది లేని నిర్మాణము సాధ్యమా? జాతీయసోదరత్వము స్థాపిత మగుటకు వర్తమాన భావములు మాఱవలయును. ప్రాంత భావములు పోయి క్రొత్త భావములు గలుగుటకు లయము సాధనము. జాతీయసోదరత్వభావము పుట్టి పెరిగి స్థిరపడుట కెన్ని మార్పులు, యుద్ధములు, ప్రళయములు గావలయునో దేవున కెఱుక. వర్తమానసంగ్రామమున భిన్నరాజ్యములకును భిన్నజాతులకును రణరంగమునందు సమావేశము గలిగినది. మహోపద్రవావస్థయందు దురభిమానప్రకర్షణమున కవకాశము లేదు, ప్రశాంతస్థితి యందును లేదు, సామాన్యస్థితియందు మాత్రము గలదు. దండధరునకు ఆంగ్ల హైందవ జర్మను జపాను రాజ్యభేదములు లేవు; తెల్ల నల్ల పచ్చ జాతిభేదములు లేవు; భాగ్య దరిద్ర స్థితిభేదములు లేవు; హిందూ మహమ్మదీయ క్రైస్తవ మతభేదములు లేవు; ధర్మాధర్మభేదము మాత్రము గలదు. లోకకల్యాణమునకును జీవాత్మపరిణామమునకును భేదభావము నమసి సోదర భావము స్థిరపడుటకు సృష్టిస్థితిలయములు సమాన సాధనములు.

జాతీయాభిమానము జర్మనులకు విశేషము. గతించిన నేబదేండ్లలోను జర్మనుజాత్యభిమానము స్థిరముగ స్థాపిత మైనది. జర్మను లతిసులభముగ డెన్మార్కునుండి షెల్సువిగును ఆష్ట్రియానుండి గలీషియాను ఫ్రాన్సునుండి ఆల్సెసు లొరేనులను జయించిరి. విజయమువలన దిగ్విజయాభిలాష గలిగినది. క్షాత్రధర్మము విజృంభించినది. ప్రపంచవ్యాప్తసామ్రాజ్యనిర్మాణమునకై సకల సంపదలు వినియోగింపఁబడినవి. నిర్బంధసైన్యశిక్షణము విధింపఁబడినది. బలవత్తర మైన యుద్ధనౌకాబలము నిర్మింపఁబడినది. యుద్ధోపకరణములను నిర్మించుటకై శాస్త్రజ్ఞాన ముపయోగింపఁబడినది. సంపదల వృద్ధికై పరిశ్రమలు బలపఱుపఁబడినవి. బిస్మార్కు మొదలగు మంత్రివర్యుల పరిజ్ఞానము జర్మను ప్రతిభను విస్తరింపఁజేయుటకై వినియోగపడినది. ట్రీట్ష్కె మొదలగు తాత్త్వికులు జర్మను ప్రతిభ నుగ్గడించిరి. వారి మతమునందు లోక ముత్తమపురుష పరిణామమునకై సృజింపఁబడినది. ఉత్తమపురుషులు వర్ధిలుట తదితరులు నశించుట సృష్టినియమము. జర్మనులుత్తమపురుషులు, జర్మనుజాతి యుత్తమజాతి. ఆంగ్లేయులు మాయకులు, ఫరాసులు నిర్వీర్యులు, రుష్యనులు ప్రాకృతులు. లోకము జర్మనుతత్త్వమును వ్యాపింపఁజేయుటకై పుట్టినది. జర్మను తత్త్వమును వ్యాపింపఁజేయుట జర్మనుల విధి. బర్న్హార్డి యుద్ధము ధర్మములలో నుత్తమధర్మ మని బోధించెను. ఆయన మతమునందు జగత్తున ధర్మము బలమూలము; బలవంతులు బలహీనులను నిర్జించుట సమంజసము; జర్మనులు లోకసామ్రాజ్యమును పొందవలయును, లేదా చెడిపోవలయును; జర్మను లవక్రపరాక్రములు, ఆంగ్ల ఫ్రెంచి రుష్యను బలములను నిర్జించుటకు సమర్థులు; అభీష్టార్థమును జర్మనులు కష్టపరంపరలకు పాలై సాధింపవలయును. మోల్ట్కె మొదలగు వ్యూహనిర్మాతలు జర్మనుల విజయమునందు విశ్వాసము గలిగియుండిరి. సైని

కులు విజయగీతములను పాడుచుండిరి. విద్యాలయము లందు విజయోత్సాహము బోధింపఁబడుచుండెను.


జర్మను సామ్రాజ్య పరిపాలన మిట్టి యూహలను పోషించుటకు తగిన స్థితియం దున్నది. జర్మను సామ్రాజ్యము సంయుక్త సామ్రాజ్యము. సంయుక్తరాజ్యము లందు ప్రష్యా ప్రధాన రాజ్యము. ప్రష్యారాజులు జర్మను సామ్రాజ్యమును నిర్మించి ముఖ్యాధికారమును తమ యధీనమునం దుంచుకొనిరి విధ మీ సంచికయం దివలి జర్మనుదేశ చరిత్రమునందు తెలుపఁబడిన ని. హోహెన్ జొల్లెర్న్ వంశస్థు లాశాపరాయణులు. ఫ్రెడరికు మహా మహుఁడు ఆశాపరాయణుఁ డైనను సంగతజ్ఞుఁడు; సమయానుకూలముగ సామ్రాజ్యమును పెంచి బలపఱచెను. ఇప్పటి చక్రవర్తి కట్టి సహనము లేదు; ప్రజ్ఞ లేదు; అత్యాశానురభిమానములు గలవు.

జర్మనుల యత్యాశ కైజరు విలియము నందు మూర్తీభవించినది. జర్మను రాజ్యాంగ నిర్మాణమునందు చక్రవర్తి శాసకుఁడు, మంత్రి, కోశాధ్యక్షుఁడు, సేనాపతి, నౌకాదళాధ్యక్షుఁడు. పాలనము నియమితపాలన మైనను చక్రవర్తి సర్వాధికారి, సర్వ స్వతంత్రుఁడు. విలియము చక్రవర్తి సర్వజ్ఞత్వాభిమాని. విలియము కవులకు కవి, గాయకులకు గాయకుఁడు, సేనాధ్యక్షులకు సేనాధ్యక్షుఁడు, మతబోధకులకు బోధకుఁడు, పండితులకు పండితుఁడు. ఇంతి యేల?— సర్వజ్ఞశిఖామణి. ప్రజలు, అధికారులు, చక్రవర్తి— అందఱు తమ బలవిజయములందు సంపూర్ణ విశ్వాసము గలిగియుండ, సమయము మాసన్న మైనపుడు యుద్ధము తప్పునా? జర్మనుల మతమునందు "జర్మని దేవదేశము, జర్మనులు దేవతలు, చక్రవర్తి దేవేంద్రుఁడు. సురాసుర సమరమునందు సురలకు విజయము ధ్రువము." సమరోత్సాహము జర్మనులందు మూర్తీభవించినది. ఇతరభావము లన్నియు రాజస భావముచే నావరింపఁబడినవి. దేశాదాయములో మూడవ వంతు యుద్ధసన్నాహములకై వినియోగపడుచుండెను. ప్రజలు వ్యయభారమున క్రుంగుచుండిరి.

జర్మనీయుద్ధప్రయత్నములను చూచి ఫ్రాన్సు రుష్యా ఇంగ్లాండు మొదలగు రాజ్యము లన్నియును [illegible] యుద్ధప్రయత్నములు చేయుచుండెను. సకలరాజ్యములును తమ యాదాయమును, ప్రజాసౌఖ్యమునకుఁ గాక, యుద్ధసన్నాహములకై వినియోగించుచుండెను. సమరోత్సాహము మితిమీఱి సకలదేశము లందును వ్యాపించినపుడు దేశస్వల్పకారణమె సమరాగ్ని ప్రజ్వరిల్లఁజేయుట సహజము. మహాసంగ్రామమునకు సర్వియా నిమిత్తమాత్రము. సంగ్రామమునకు మూలకారణములు చిరవర్ధితములు గాని యాకస్మికములు గావు. యూరపురాజ్యముల ప్రబలతరము జర్మనుల దురభిమానము జర్మను చక్రవర్తి నిరంకుశాధికారము సంగ్రామమునకు మూలాంకురము లని యూరపుదేశచరిత్ర వలన విదిత మగుచున్నది. భావప్రపంచమును మార్చి జాతీయసమస్యను విప్పి మానవసోదరత్వమును జాతీయసమత్వమును స్థిరముగ స్థాపించుటకై ఈ వర్తమాన సంగ్రామమును నిమిత్తమాత్రముగ నుపయోగించుట భగవత్సంకల్పమై యుండును. ధర్మసంస్థాపనార్థము సంహార మవసర మని శ్రీకృష్ణుండు చేసిన తత్త్వోపదేశము విశ్వసనీయము.


తే. తొల్లి సంహారకృద్రుద్రుఁ డగుచు [illegible]
నొచ్చి సత్యస్వరూపంబు వచ్చి కాదె
దుష్టయం[illegible]గు [illegible] దొలంచి యాశము
గవిర లోకంబులు నుతింపఁ గదము కుసుప!

PRESIDENT POINCARE




ప్రెసిడెంటు పోయిన్ కేర్

M. MILLERAND



ఫ్రెంచి యుద్ధాంగమంత్రి ఎం. మిల్లెరాండు

M. DELCASSE.



ఫ్రెంచి విదేశాంగమంత్రి ఎం. డెల్కాసి

M. VIVIANI



ఫ్రెంచి ముఖ్యమంత్రి ఎం. వీవియాని

GENERAL JOFFRE



జనరలు జోఫ్రే

GENERAL D'AMADE



జనరల్ డి అమాడె. టుర్కీ మీదికి పంపబడిన ఫ్రెంచి సేనాధ్యక్షుడు

THE END OF A TERRIFIC ENCOUNTER



ఫ్రెంచిపదాతులును, ప్రష్యన్ గార్డులును మాండిమాంటు ఛాటో కొరకయి నాలుగుపర్యాయములు పోరాడినపిమ్మట, తుట్టతుదకు ఫ్రెంచి సైనికులు దానిని వశము జేసికొనుట

ఫ్రాన్సు దేశ చరిత్రము

భగవల్లీలావిలాసంబులు విచిత్రంబులు, దుర్గ్రాహ్యంబులు. అఖండంబులైన బ్రహ్మాండంబులు, విస్మయదాయకంబులైన సూర్యమండలతారకాగణంబులు, అనంతములైన జీవజాలంబులు భగవల్లీలాసంజాతంబులు. సృష్టి స్థితి లయములు జీవపరిణామమునకు మార్గంబులు. సృష్టిని లయమును, లయమును సృష్టియు ననుసరించుచు గమించును. వృద్ధిక్షయములు ప్రకృతిధర్మములు. మహాపురుషులు పుట్టి యంతరించినను దైవసంపద లైన వారి సద్భావనలు చిరస్థాయిగ నిలిచియుండును. మహాసామ్రాజ్యములు ప్రబలి క్షీణించినను సామ్రాజ్యంబుల సచ్చరిత్రంబులు లోకాభ్యుదయంబునకు దోహదంబులుగ నుండును. భౌతికస్థితి యస్పృశ్యత్వదను భావానస్త ప్రశస్త్యంబుగ నుండెను. గ్రీకు రోమక సామ్రాజ్యంబులు నామావశిష్టంబులైనను వాని మహత్తత్త్వంబులు జగంబు నాక్రమించుకొనియున్నవి. హిందూసామ్రాజ్యముల ప్రతిష్ఠ క్షీణించినను వారి విజ్ఞానము లోకవ్యాప్తి చెందియున్నది. సృష్టివలె ప్రళయమును, శాంతివలె సంక్షోభమును జీవపరిణామమునకు కారణంబులుగ నుండుట భగవత్సంకల్పముగ నుండును. దేశచరిత్రము లిట్టి సందిగ్ధసమస్యలతో నిండియున్నవి. జాతులు సామ్రాజ్యములు స్వకీయగౌరవంబును కాపాడుకొనుటకై విపత్పరంపరలపాలగుచున్నవి. ఈ భావము ఫ్రాన్సు దేశపు చరిత్రమువలన విశదమగుచున్నది.



ఫ్రెంచి సైనికులు యుద్ధమునకు పోవునపుడు సంసారవియోగమును దెలుపుచున్నది

ఆధునికరాజ్యంబులలో ఫ్రాన్సు రాజ్య మొక యుత్తమరాజ్యముగ పరిగణింపఁబడుచున్నది. వర్తమాన సంగ్రామమునకు మూలాంకురముల నెఱుఁగుట కా దేశపు సంక్షిప్తచరిత్రము నెఱుఁగుట యవసరము. లోకమునందు వ్యక్తిని బోలిన వ్యక్తి, జాతిని బోలిన జాతి, దేశమును బోలిన దేశమును సామాన్యముగఁ గనవట్టవు. గుణరూపములందు వ్యక్తులవలె నాకారపరిస్థితులందు దేశములును ప్రత్యేకములైన లక్షణములను గలిగియుండును. వ్యక్తులందు గుణవంతులు రూపవంతులు, బలవంతులు గలరు. దేశములందు ఫలవంతములు, రమణీయంబులు, సారవంతంబులు నైన దేశములు గలవు. దేశస్థితియును ప్రజాస్థితియును సన్నిహితసంబంధము గలిగియుండును. దేశములు సహజసౌందర్యములకును సంపదలకును నిలయము లైనపుడు ప్రజలు భోగపరాయణులై నిర్బలులగుటయును, సామాన్యస్థితియందున్నపుడు ప్రజలు స్వయంసాధనపరాయణులై పెంపొందుటయును సామాన్యముగ సంభవించుచున్నది.

ఫ్రాన్సు దేశమునకు పడమట నాంగ్లసముద్రశాఖ; దక్షిణమున పిరినీసుపర్వతములు, మధ్యధరాసముద్రము; తూర్పున ఆల్ఫ్సు జూరా, వాస్జెసు పర్వతములు, రైనునది; ఉత్తరమున బెల్జియము—ఇవి ప్రకృతిసిద్ధము లైన సరిహద్దులు. ఈ సరిహద్దులను చేరుటకును, చేరినను పరాక్రమణమును చేయుటకును ఫ్రాన్సుదేశ మనేక శతాబ్దములు యుద్ధములందు మునిఁగియుండినది. ఆ యుద్ధములఫలము నేఁటికిని ఫ్రాన్సుదేశమునందుఁ గానవగును. వర్తమాన సంగ్రామమునకు కూడ నిదియే మూలకారణము.

ప్రాచీనఫ్రాన్సుదేశచరిత్రమును గనుఁగొనుట కవకాశములు లేవు. ఆ దేశపు ప్రథమవాస్తవ్యులను నిర్ణయించుట కష్టము. దేశము నాక్రమించుకొనిన రెండవ తెగవారు అయిబీరియనులు, లిగూరియనులు. ఆ తెగలును నార్యసంతతికి చెందినవే. కెల్టుతెగ అయిబీరియనులను గెలిచి దేశము నాక్రమించుకొనినది. కెల్టులు నల్లసముద్రమునుండి జిబ్రాల్టరువఱకు వ్యాపించి దక్షిణయూరపును నేలిరి. కెల్టులును నార్యసంతతికి చెందినవారు. గ్రీకులు క్రీ.పూ. 600 సంవత్సరమునందు మస్సీలాయం దధినివేశమును స్థాపించిరి. ఫ్రాన్సునందలి కెల్టుల దేశమును, ఉత్తరమునుండి బెల్జులు దక్షిణమునుండి అయిబీరియనులు

వశపఱచుకొనిరి. ఆ కాలమున రోమకసామ్రాజ్యము నలుదిశలను వ్యాప్తమగుచుండెను. (ఫ్రాన్సునందలి దక్షిణరాష్ట్రము) క్రీ. పూ. 58-వ సంవత్సరమునందు రోమకసామ్రాజ్యములో చేరియుండెను. ఆ భాగమునకు "ప్రావిన్సు" అని పేరు. అప్పటి ప్రజలు అయినీయాను పైగల మిశ్రమములుగా దేశ్నవిరి. జూలియస్ సీజరు దేశము నంతను జయించి, ఆక్విటేనియా గాలియా బెల్జికా భాగములను రోమకసామ్రాజ్యమునందు చేర్చెను. దేశమంతయు సైన్యములలో నిండి సామ్రాజ్యాంతర్భాగముగా నుండెను. గాలులకు నాగరకతయు లేకుండెను. గాల్ల్య సని రాజ్యపాలనము సాగెను. ప్రాయుక్తమను మతాధికారులు నిర్మలైన దేవాలయములు. ప్రాయుడు "బర్గాండియను" అనువారు లైన ప్రజలు లైనయుగ నుండిరి. గాలులు జర్మను లనుప్రాచ్య కాలాంతరమున సీజరు నకు లోబడిన వారైరి. సీజరు నకు గాలుల రోమకసామ్రాజ్యమునందు చేర్చెను. పిమ్మట నాలుగు శతాబ్దములు గాలు శాంతి ప్రసన్నమై వర్ధిల్లెను. గాలులు రోమకుల భాష నవలంబించి నాగరికులైరి; వారు రోమకుల వ్యవహారములను నేర్చుకొనిరి. నాలుగు వందల యేండ్లలో గాలు రోమకనాగరకమునకు నిలయముగ నున్నదనవచ్చును.

నాల్గవ శతాబ్దాంతమున మహాధాతుక్లైన గాథులు విసిగొథులు రోమకసామ్రాజ్యముపై దాడివెడలి సామ్రాజ్యమును విధ్వంసము చేసిరి. అయిదవ శతాబ్దమునందు హూన్ను నాయకుండైన అటిల్లా నేనలతోవచ్చిటిన గాథులు కెల్టులు మిశ్రములైరి. ఫ్రాంకులు జర్మనులైన గాథుల శాఖకు చెందియుండిరి. వారు రైనునదికి పడమటి తీరమున నివసించుచుండిరి. అప్పటినుండియు గాలుదేశమునకు ఫ్రాంకుదేశ మనియును పిమ్మట ఫ్రాన్సుదేశ మనియును నామ మేర్పడినది.

ఫ్రాంకులు చిన్నచిన్న తెగలుగ శాఖోపశాఖలుగ విడిపడి ఐకమత్యము లేక దుర్బలులై యుండిరి. ఫ్రాన్సుదేశము నేకభాగములుగ చేయబడి పాలింపబడిన రాజులలో మెరొవింజియను వంశజుండైన క్లోవిసు. క్లోవిసు పాలనము నందు ఫ్రాంకులు, కెల్టులు, అయిబీరియనులు, బర్గండియనులు, విసిగాథులు మొదలగు వారి జాతిభేదములను మఱచుటయే గాక, యేకజాతీయులకు సోపానంబైన గాలియా రాజ్యమునందు ఐక్యమును చేర్పబడెను. క్లోవిసు క్రీ.శ. 500 సంవత్సరమునందు క్రైస్తవమతము నంగీకరించెను; కాథలిక మతాభిమాని యైన బర్గండియును గాక్రమించెను; ప్యారిసు నగరమును రాజధాని చేసెను.

యూరపునందు నూతన పరిస్థితులనేకంబు లేర్పడెను, నేటికిని ఫ్రాన్సుదేశమునందు కాథలికు మతము ప్రాముఖ్యము గలిగియున్నది. తరువాత 400 యేండ్లవఱకు ఫ్రాన్సుదేశ మంతఃకలహముల కాటపట్టుగ నుండెను. మెరొవింజియను రాజవంశజులొండొరులతో కలహించుచు జర్మనుల ప్రతాపాగ్ని కాహుతులగుచుండిరి. ఫ్రాంకుల నిరంకుశాధికారము కూడ వారి క్షీణదశకు తోడ్పడినది. ఛార్లమేను తొమ్మిదవ శతాబ్దము ప్రారంభమునందు యూరపుదేశము నంతటిని జయించి మహాసామ్రాజ్యమును స్థాపించెను. ఆ సామ్రాజ్యమునందు ఫ్రాన్సుదేశము సయితము చేరియుండెను. ఛార్లమేను మరణానంతరము, సామ్రాజ్యము వాని సంతతివారిచే పంచు

కొనఁబడెను. ఆ వంశజులకు 843-వ సంవత్సరమునందు వరుననొద్ద నొక యొడంబడిక జరిగెను. ఆ సంధివలన ఫ్రాన్సుదేశము చార్లెసు ధబాల్డుసంతునకును, జర్మనిదేశము లూయిసంతునకును వచ్చెను. లోథేయిరునకు బర్గండి మొదలగు దేశములు సంక్రమించెను. కాని, రాజ్యముల సరిహద్దులు సరిగా నిర్ణీతములు కాలేదు. అప్పుడే ఫ్రాన్సు జర్మను దేశముల సరిహద్దు సమస్య పుట్టినది. అపుడు లోథరింగియా యనఁబడిన లోరయిను కలహమునకు ముఖ్యకారణము. సరిహద్దు దేశముల నాక్రమించుకొనుటకై యుద్ధయత్నములును నేఁటికిని మహాసంగ్రామానలంబునఁ బడి వినాశనము నొందుచున్నవి. కార్లొవింజియను రాజవంశము 987-వ సంవత్సరములో నంతరించినది. ఆ రాజుల కాలమునందు నార్మనులు ఫ్రాన్సుదేశములో నెలవుల నేర్పఱచుకొని స్వతంత్రరాజులుగ నుండిరి. నార్మనుల రాజ్యము నందే స్వతంత్రరాజ్యము లనేకము లుండెను. ఆ సామంతులలో నొకరైన హ్యూగ్ కేపెట్ ఫ్రాన్సు దేశమునకు రాజాయెను. ఆ వంశజులు 800 ఏండ్లు ఫ్రాన్సు దేశము [illegible] [illegible] రాజ్యమునకు [illegible] [illegible] కారణులైరి.

సామ్రాజ్య నిర్మాణమునకు [illegible] కేంద్రీకృత [illegible] [illegible] [illegible] [illegible] కలదు. సామంతరాజులు [illegible] రాజ్యాధికారమునకు బద్ధులై యుండవలయును. ఈ విధాన [illegible] సామ్రాజ్య నిర్మాణ సుసంఘటము. హ్యూగ్ కేపెటు పాలకుఁ డయినపుడు వానితో సమానాధికారము కలిగియున్న రాజులు 150 మంది గలరు. వారి దోర్దర్పము నడఁచి సకల రాజ్యాధికారమును కేంద్రీకృతము చేసినది కేపెటు వంశజులు. సామంతుల యధికారసంహారమును చేయుట కయిదు శతాబ్దములు పట్టినది. కేపెటు రాజులు నిరంకుశాధికారులైనను, పరాసులందు గాఢమైన దేశాభిమానము నుదయింపఁజేయుటకు కారకులు. నేఁడు దేశభక్తి విషయమున లోకమునందు పరాసులను మించినవారు లేరనుట యతిశయోక్తి గాదు.

పదునొకండవ శతాబ్దమునందు ఆఱవ లూయి రాజుగ నుండెను. ఆయన సామంతాధికారమును భేదించుటకై [illegible] పతులను సామంతులుగ చేసెను; పట్టణనిర్మాణమును వ్యాపింపఁ జేసెను; [illegible] యభివృద్ధికి తోడ్పడెను. ఆ కాలమునందే నార్మనులు ఇంగ్లాండును జయించిరి. ఈ [illegible] ఇంగ్లాండునకును ఫ్రాన్సునకును శాశ్వతమైన వైరము సంప్రాప్తమైనది. ఆ వైర [illegible] [illegible] [illegible] [illegible] నొందిరి.

ఏడవ లూయి ఎలీనరును పెండ్లి [illegible] రాజ్యలాభము పొందెను. కాని, ఆమెను [illegible] ఆమె యింగ్లాండునకు [illegible] [illegible] హెన్రిని [illegible] పెండ్లి [illegible]. [illegible] ఫ్రాన్సు దేశములోని [illegible] [illegible]. పదుమూడవ శతాబ్దమునందు [illegible] [illegible] 1214-వ సంవత్సరము [illegible] [illegible]



[illegible]

చేసెను. ఆ [illegible] కాలమునందు సమస్త న్యాయాధికారములు రాజాధీనములను సిద్ధాంతి మేర్పడెను. ఈ విషయము నిర్ణయమునకై రాజులకును [illegible] వైర మేర్పడెను. ఆ [illegible] [illegible] రాజు ప్రజాసభను సమావేశపఱచెను. కాని, దాని కింగ్లాండులోని పార్లమెంటువలె [illegible] మెప్పుడును కలుగలేదు.

పదునాల్గవ శతాబ్దమునందు కేపెటు శాఖావంశజుఁ డైన [illegible] ఫిలిపు రాజ్యము నేలెను. ఆ రాజు కాలమునందు ఫ్లాండర్సు, బర్గండి బ్రిటని గ్వియాన్ భాగములు తప్ప, తక్కిన దేశ మంతయు సంపూర్ణముగ రాజాధికారమునకు లోఁబడెను. ఆ కాలమునుండి

నూరేండ్లవఱకు నింగ్లాండునకును ఫ్రాన్సునకును నడుమ విరామములు లేక యుద్ధములు జరుగుచుండెను. క్రెసి పాయిటర్సు అజిన్‌కోర్టు యుద్ధములందు ఫ్రాన్సు సంపూర్ణముగ నోడిపోయెను. కాని, యా యోటమి ఫలము చిరకాలము నిలువలేదు.

దైవనిర్ణయంబు లలంఘనీయంబులు. ప్రజలు కష్టపరంపరల పాలై పరితపించునప్పుడు భగవంతుడు వారి మొఱల నాలకించును. వారి సంరక్షణార్థమై సాధనంబులను కల్పించును. ఫ్రాన్సుదేశమునందు నిరంతరయుద్ధములవలన ప్రజలు పీడాపరవశులైరి. అధికారము దుర్బలదౌర్జన్యాయత్తమై యుండెను. వీరులు భీరులుగ మారిరి. ప్రభువులు సేవాపరతంత్రులైరి. దేశముపట్ల పరాసులకుం గల గాఢమైన యభిమానము నివురుగప్పిన నిప్పువలె నదృశ్యముగ నుండెను. ఆ గాఢాభిమానమును ప్రజ్వరిల్లఁజేసి దేశము నుద్ధరించుటకు నొక వనితాశక్తి యవసరమాయెను.

ఆ శక్తి జోఅన్ ఆఫ్ ఆర్కు రూపమున నవతరించెను. ఆ యువతి ఫ్రాన్సుదేశపు భాగ్యదేవత; మూర్తీభవించిన స్వదేశాభిమానదేవత; ఉత్సాహగరిష్ఠయైన విజయలక్ష్మి. జోఅను లోరేయిను మండలమునందలి డోంరెమి యను గ్రామమున బీద కాపు కుటుంబమున జనించినది; దేశదుస్థితిని చూచి పరితపించినది; దైవపరిరక్షణమును వేడినది; దైవప్రసన్నత్వమును నమ్మి విజయపతాకమును చేకొని నాయకత్వమును పూనినది; రెండు మాసములలో ఆర్లిన్సు పట్టణపు ముట్టడిని విడిపించినది; ప్యారిసునగరము సంరక్షణమునకై పాటుపడినది. ఆమె యప్రతిమానత్యాగము పరాసులను మేలుకొలిపినది. అస్తమించిన దేశభక్తి నుదయించి ప్రజలను ప్రభువులను దేశారాధనమునకై పురికొలిపినది. భీరులు ధీరులైరి. ఫ్రాన్సుదేశము స్వాతంత్ర్యమును పడసెను.

విజయలక్ష్మి యైన జోఅను గతి విపరీతముగ పరిణమించినది. ఆ ధీరురాలు ప్యారిసు ముట్టడియందు బర్గండియనుల చేత చిక్కినది. బర్గండియను లామె నాంగ్లేయుల కప్పగించిరి. ఆంగ్లేయులు కుత్సితహృదయులైన మతగురువుల కప్పగించిరి. మతగురువు లామె మతభ్రష్ట యని నిర్ణయించి యా ధీరాత్మురాలి నిండు ప్రాణములతో 1431-వ సంవత్సరమునందు కాల్పించిరి. జోఅను ఆఫ్ ఆర్కు తన బుద్ధిని తనువును ప్రాణములను దేశహితార్థమై సమర్పించి కృతార్థురాలాయెను. ఆ బాలిక సచ్చరిత్రము దేశసేవాయత్తమైన విశ్వాసమునకు ధైర్యమునకు త్యాగమునకు ప్రమాణమై లోకములోని సుప్రసిద్ధేతిహాసములందు వన్నెకెక్కియున్నది.

నూరేండ్ల యుద్ధము ముగిసినది. ఫ్రాన్సున కాంగ్లేయులనుండి ముప్పు తప్పినది. కాని, యంతఃకలహముల బాధ తప్పలేదు. ప్రభువులు ప్రజలను పీడించుచుండిరి. రాజులను బెదరించుచుండిరి. పదునొకండవ లూయి దేశము నీ విపత్తునుండి కాపాడ సమకట్టెను. ఆ రాజు బర్గండి ప్రావెన్సు కాస్టిల్లను భాగముల నాక్రమించుకొనెను. పదునైదవ శతాబ్దాంతమునందు ఎనిమిదవ చార్లెసునకు వివాహమువలన బ్రిటని నేపిల్సు సంక్రమించెను. నేపిల్సు సంక్రమణము ఫ్రాన్సుదేశపు దృష్టి ఇటలీదేశముపైకి ప్రసరించుటకు కారణమాయెను.




పదునారవ శతాబ్దమునందు యూరపులో నూతనయుగ మారంభమైనది. లూథరు మొదలగు నూతనమతస్థాపకులు బయలువెడలిరి. ప్రొటెస్టెంటు మతము స్థాపితమైనది. పదునారు పదునేడు శతాబ్దములందు యూరపుఖండమున ప్రొటెస్టెంటు క్యాథలికు మతములకు ప్రబలమైన వైరమేర్పడెను. ఆ వైరము మహాసంక్షోభమునకు కారణమైనది. ప్రజలు హేయములగు దండనములకు పాలుసేయబడిరి. దేశములు రక్తప్రవాహములతో నిండినవి. ఫ్రాన్సు క్యాథలికు మతమును, జర్మనీ ప్రొటెస్టెంటు మతమును నవలంబించినవి. ఇది కూడ నీ యుభయదేశములకును గల కలహకారణములలో నొకటిగ నప్పుడప్పుడు తలచూపినది. అమెరికా దేశమును కొలంబసు కనిపెట్టెను. యూరపు రాజ్యములు ప్రాగ్వాణిజ్యమును చవిచూచెను. ప్రజలయందు వ్యగ్రోత్సాహభావము విజయకాంక్ష యంకురించెను. శూరులు, ధీరులు, పండితులు, మతాభిమానులు, భాషాభిమానులు, దేశాభిమానులు, రాజ్యతంత్రజ్ఞులు యూరపు రాజ్యములందు బయలువెడలిరి. ఆ సందిగ్ధసమయమునందు ఫ్రాన్సుదేశము యూరపురాజ్యములకు నాయకత్వ

మును వహించుటకు తగిన సామర్థ్యము కలిగియుండెను.

పదునారవ శతాబ్దారంభమునందు అయిదవ ఛార్లెసు ఆస్ట్రియా స్పెయిను సామ్రాజ్యములకు చక్రవర్తి. ఆయన జర్మని యందు వ్యాపించుచున్న ప్రొటెస్టెంటు మతమును నాశనము చేయుటకై సమకట్టెను. జర్మనులు ఫ్రాన్సురాజైన రెండవ హెన్రీ సహాయమును కోరిరి. ప్రతిఫలముగ మెట్జు, టౌలు, వర్డూను పట్టణంబుల నిచ్చుట కంగీకరించిరి. ఆ పట్టణంబులందా కాలమున జర్మనుభాష వాడుకలో లేదు. అప్పటినుండియు నేటివఱకును నీ పట్టణంబులకయి ఫ్రాన్సు జర్మనీ దేశములకు యుద్ధములు జరుగుచున్నవి. వర్తమానసంగ్రామమునందీ పట్టణముల పేర్లనుదినమును వినవచ్చుచున్నవి.

పదుమూడవ లూయి ఫ్రాన్సుదేశమును 1626-43-వ సంవత్సరములలో పాలించెను. ఆ రాజునకు భాగ్యవశమున రిషిల్యూ అను మంత్రి సత్తముఁడు లభించెను. ఆ మంత్రి జనకంటకుఁడయినను దేశారాధన పరాయణుఁడు; కఠినాత్ముఁడైనను ధర్మప్రవర్తకుఁడు; అహంకారుఁడైనను స్వార్థారాధన విముఖుఁడు; అధికారాభిమానియైనను రాజసేవాతత్పరుఁడు; క్రూరుఁడైనను కార్యజ్ఞుఁడు. ఆమంత్రిపుంగవుఁడు దుష్టులను రూపుమాపెను; మత కలహములనునిలిపెను; శాంతిని స్థాపించెను; దేశాదాయమును హెచ్చించెను; సైన్యబలమును స్థాపించెను; రాజ్యాధికారమును బలపఱచెను. రిషిల్యూ నిందాస్తోత్రములను పాటింపక నిష్కామభావముతో తన యావచ్ఛక్తిని దేశారాధనమునకు ధారపోసిన మహాపురుషుఁడు.



జర్మనులు ఫ్రెంచివారిచేత బలవంతముగా మూటలు మోయించుట

ఆ మంత్రి నాటిన బీజములు పెరిగి పదునాల్గవ లూయి కాలమున ఫలవంతము లయినవి. లూయి 1648-1715 సంవత్సరముల నడుమ ఫ్రాన్సు దేశము నప్రతిమానవైభవముతో నేలెను. ఆయన ఫ్రాన్సు దేశమునే కాక యూరపుఖండము నంతటిని వశపఱచుకొనవలయునని యత్నించెను. యూరపురాజ్యముల నన్నిటిని ప్రతిఘటించి యుద్ధములు చేసెను. రాజు ప్రతిభావంతుఁడు. మంత్రి నిపుణుఁడు. సేనాధిపతులు సమర్థులు. సంపదలు సంపూర్ణములు. అట్టి సందర్భములందు భూపతులకు విజయకాంక్ష సహజము. యుద్ధములకు సామాన్యముగ కీర్త్యభిలాషయు, రాజ్యలాభమును, వ్యాపారాభివృద్ధియు కారణములు. లూయియొక్క దిగ్విజయారంభమున నీ కారణంబు లన్నియు తోడ్పడినవి.

వెస్టుఫేలియా సంధికలన యూరపురాజ్యముల రూపములు స్థిరపడినవి. ఆస్ట్రియా స్పెయిను సామ్రాజ్యము విభక్తము కావలసిన కాల మాసన్నమైనది. ఫ్రాన్సురాజ్యము పెనుగుట కిదే యదను. లూయి రాజ్యతంత్రజ్ఞుఁడు, ఆశాపరుఁడు, సంపన్నుఁడు, బలవంతుఁడు. లూయి తన శక్తిసామర్థ్యములను రాజ్యవ్యాప్తికై వినియోగింపఁదలఁచెను. ఆయన నెదుర్కొనఁజాలిన రాజ్యములు లేవు.

ఒలాందు దేశము లూయి యాక్రమణమునకు వెఱగొంది ప్రతిఘటించిరి. ఆంగ్లేయులు, జర్మనులు, ఒలాందులు, ఆస్ట్రియనులు చేరి ఫ్రాన్సునకు గర్వభంగము చేసిరి. "ప్రబలరాజ్య భంజనము" అను రాజనీతి లూయి కాలమునందు స్థాపితమై నేఁటికిని యూరపు రాజనీతి నియమముగ వర్తించుచున్నది. ఆనీతి నొక నయజ్ఞుఁ డిట్లు చమత్కారముగ వర్ణించెను. "ఒక బలముగల కుక్క యితరుల సొత్తును బలాత్కారముగ తీసికొనఁబూనినప్పుడు మిగిలిన కుక్కలా సొత్తును దానికి దక్కకుండఁ జేసి యన్ని కుక్కలు పంచుకొనుటకై వచ్చెడి వన్నమాట" ప్రబలరాజ్య భంజన నీతి.

లూయి కాలమునందు ఫ్రాన్సు మహోచ్ఛదశ నధిష్ఠించినది. రాజ్యస్థానము సౌందర్యమునకు, సారస్వతమునకు, నాగరికమునకు, బలసంపదలకు ప్రమాణముగ నుండెను. కాని, యా రాజన్యుని మితిలేని యుద్ధములు దేశారిష్టములకు కారణంబు లయ్యెను. పన్నులు పెరిగెను. ప్రజలు దరిద్రులైరి. ఆంగ్లేయులు జిబ్రాల్టరు, కనడా, ఇండియాలను గైకొనిరి. ఫ్రెడరికు మహాశయుని విజయములవలన జర్మనీసామ్రాజ్య బీజాంకురములు స్థాపితము లయ్యెను. ఫ్రాన్సునకు పడమట నింగ్లాండు తూర్పున జర్మనీ బలవద్విరోధు లేర్పడిరి.

అనంతరము ఫ్రాన్సుదేశమును పదునైదవ లూయి 1715-1774 సంవత్సరములనడుమ పాలించెను. ఆ రాజసమర్థుఁడు, భోగపరాయణుఁడు, విషయలోలుఁడు, వివేకశూన్యుఁడు. వాల్టేరు డిడరొటు రూసో మొదలగు విజ్ఞులు రానున్న రాజ్యవిప్లవమును తెలియఁబల్కిరి. అవినీతుఁడైన రాజు తన తరము గడచు నని యానందించెను. కాపెటు రాజులు చేసిన యుపకృతులను ప్రజలు మఱచిరి,

అపకృతులకై పదునారవ లూయి భార్యాపుత్రసమేతముగ బలి వేయఁబడెను.

పదునారవ లూయితో ఫ్రాన్సునందు రాజుల రాజ్యము తుదముట్టినది. ప్రజల పాలన మారంభమైనది. కాపెటుల కాలమునందు ప్రజల పని పాటుపడుట, పండించుట, పన్నులను చెల్లించుట; రాజుల పని యుద్ధము చేయుట, వ్యయము చేయుట, సుఖపడుట. రాజు శాసకుఁడు, నిర్వాహకుఁడు, దండధరుఁడు; ప్రజలకు స్వాతంత్ర్యము లేదు, ప్రాతినిధ్యము లేదు, అధికారము లేదు. ఆదాయవ్యయములను నిర్ణయించుటకును, నిరూపించుటకును, పరిశీలించుటకును ప్రజలకు స్వాతంత్ర్యము లేదు. ప్రజలు తిరుగుఁబాటు చేసిరి. రాజ్యవిప్లవ మేర్పడెను. దేశము హత్యలకును దౌర్జన్యములకును నిలయముగ నుండెను. ఆ సూపత్కాలసమయమునందు నెపోలియను రాజ్యాంగమునందు ప్రవేశించెను.

నెపోలియను శూరాగ్రేసరుండైన క్షత్రియకులసూనుప్రియుండు; యుద్ధవ్యూహములను నిర్మించుటయందు అద్వితీయుండు. సాహసవంతుండైన ప్రజ్ఞాశాలి. ప్రజాతంత్రజ్ఞుడు; రాజనీతిజ్ఞుండు; అత్యాశాపరుండు; లోకకంటకుండు. ఆ శూరుం డప్రతిమానమైన పౌరుషముతో యూరపు రాజ్యముల నోడించి సకలరాజ్యములందును సంక్షోభము పుట్టించెను. ప్రజలు పాలకులు భీతావహచిత్తులైరి. ఎప్పు డే రాజ్యమునందు జయపతాకమును స్థాపించునో తెలియకుండెను. ఇటలీ, స్పెయిను, జర్మనీ, ఆస్ట్రియా, రుష్యా రాజుల నోడించి తనవారికి కొన్ని రాజ్యములందు పట్టము గట్టెను. రాజ్యాంగములందు సేనాధ్యక్షుఁడుగ చేరి ఫ్రాన్సుదేశమునకు చక్రవర్తి కాఁజాలెను. ఆశకు హద్దులేదు. నెపోలియనునకు సంతృప్తి కలుగలేదు. తన రాజాధిపత్యముక్రింద యూరపుఖండమునందు రోమక సామ్రాజ్యమువలె మహాసామ్రాజ్యమును స్థాపింపనెంచెను. ఆసియాఖండమును జయింప సమకట్టెను. ఆశాపిశాచమునకు లొంగనివా రెవరు?



యూరపురాజ్యములు మేల్కొనినవి. ఐకమత్యమును గనుపించినవి. ప్రబలరాజ్యభంజననీతి నవలంబించినవి. ఇంగ్లాండు నాయకత్వము వహించెను. నెపోలియను, జర్మనులు వర్తమాన సంగ్రామమునందు వర్తించుచున్న రీతిని, ఆంగ్లవ్యాపారబహిష్కారమును ప్రకటించెను. ఆ నీతివలన పరాసుల వ్యాపారము పడిపోయినది. యూరపు రాజ్యములకు నష్టము గలిగినది. ఆంగ్లేయుల వ్యాపారమునకు భంగము కలుగలేదు. ఫ్రెంచి ప్రజలకు సయితము నెపోలియనుపట్ల ననూయ గలిగినది. నెపోలియను రాజ్యభారమును పరిత్యజించెను. ఎల్బాద్వీపమునందు నివసించుట కంగీకరించెను. లోభోపహతుండై తిరిగి రాజ్యభారమును పూనినపుడు 1815వ సంవత్సరమునందు సంయుక్తరాజ్యబలముచే వాటర్లూకడ్డ నోడింపఁబడెను. ద్వీపాంతరవాసిగ చేయఁబడి సెయింటు హెలీనాయందుంచఁబడెను.

పల్లెకులమున జన్మించి జగదేకవీరుండై చక్రవర్తియై సెయింటు హెలీనాయందు బలాత్కృత ప్రవాసియై సామాన్యమానవునివలె కాలధర్మము నొందిన నెపోలియను చరిత్ర భౌతికసంపదల యస్థిరతను చాటుచున్నది.

తిరిగి ఫ్రాన్సునందు రాజుల పాలనము స్థాపింపఁబడినది. కాని రాజుల బలము తగ్గి ప్రజాతంత్రము స్థాపితమైనది. రాజుల పాలనము చిరకాలము నిలువలేదు. 1830-1848 సంవత్సరములందు పరపర్యాయము లేర్పడి ప్రజాసత్తాక పాలనము స్థాపితమైనది. మరల 1851-సం.నందు రాజాధికారము స్థాపితమైనది. లూయి నెపోలియను రాజ్యము చేసెను. ఆ రాజునకు నెపోలియనునకుఁ గల సామర్థ్యము లేదు కాని, ఆశ మాత్రము గలదు. ఫ్రాన్సుదేశమున కన్నిదేశములందును మానభంగము గలిగెను.

ఆసమయమునందు స్పెయిను దేశమునకు రాజు గావలసియుండెను. జర్మనులు తమ రాచకొమరుని నియమింప సమకట్టిరి. పరాసులు సమ్మతింపలేదు. జర్మని ఇప్పటివలె నప్పుడును యుద్ధమునకు సిద్ధముగ నుండెను. జర్మనీ ఫ్రాన్సులకు యుద్ధము పొసఁగెను. మూడు మాసములలో ఫ్రాన్సు సంపూర్ణముగ నోడింపఁబడెను. ఫ్రాన్సుదేశము ఆల్సెసుమండలమును, లొరయినునందు కొంత భాగమును, 320,00,00,000రూప్యములను జర్మనులకు సమర్పించి సంధిచేసికొనెను.

1870వ సం.నందు తిరిగి ప్రజాసత్తాక పాలనము స్థాపింపఁ

బడెను. అప్పటినుండి నేటివఱకు ప్రజాపాలనముక్రిందనే ఫ్రాన్సు దేశమున్నది. ప్రజాస్వామ్యము వ్యాపించి, జాతీయాభిమానము ప్రబలి, ఫ్రెంచి సామ్రాజ్యము వర్ధిల్లి ప్రఖ్యాతమైన సామ్రాజ్యములలో నొకటిగ పరిగణింపఁబడుచున్నది.

జర్మనీ దేశమునకును ఫ్రాన్సు దేశమునకును బలవత్తరమైన వైరమేర్పడినది. యుద్ధానంతరము జర్మను లూహించినట్లు ఫ్రాన్సు దేశము చెడలేదు. ఫ్రాన్సు కోలుకొనకమునుపే దానిని నిస్సహాయస్థితికి పాలుసేయవలయునని జర్మనులు తలపెట్టిరి. కాని వారి సంకల్పము ఫలింపలేదు. జర్మనుల యుద్ధసన్నాహములను చూచి ఫరాసులు భయకంపితులైరి. ఆంగ్లేయులకును ఫరాసులకును చిరకాలాగతంబైన సహజశత్రుత్వము గలదు. ఆంగ్లేయులకును జర్మనులకును చిరకాలసంవర్ధితంబైన సహజమిత్రత్వము గలదు. ఈ విపన్మాపస్థనుండి తప్పించుకొనుటకు ఫ్రాన్సు రుష్యా రాజ్యములకు సంధి యేర్పడినది. జర్మని ఫ్రాన్సు రుష్యాదేశముల నడుమ నున్నది. ఈ సంధికి ప్రతిగానముగ జర్మని, ఆస్ట్రియా, ఇటలీ రాజ్యములకొక యొడంబడిక జరిగినది. ఏడవ యెడ్వర్డుకాలమున నింగ్లాండు ఫ్రాన్సులకొక సంధి యేర్పడినది. పై సంధులవలన నొక పక్షమున జర్మనీ ఆస్ట్రియా ఇటలీలును రెండవ పక్షమున ఫ్రాన్సు రుష్యా ఇంగ్లాండులును చేరినవి. వర్తమాన మహాసంగ్రామమున నీపక్షముల బలాబలములు తేలవలసియున్నవి. ఇటలీదేశము మిత్రమండలిలో చేరి జర్మనులకు శత్రువైనది.


ఫ్రెంచిసైనికులు సంసారములను విడచి యుద్ధమునకు పయనమై పోవుట


ఫ్రాన్సుదేశచరిత్రము నిరంకుశాధికారముకొఱకును, మత కలహములకొఱకును, సామంతుల దౌష్ట్యముకొఱకును ప్రారంభమైనది. రాజులు సర్వస్వతంత్రులై యేలిరి. రాజ్యపరివర్తన మేర్పడి ప్రజాసత్తాకపాలనము స్థాపింపఁబడినది. మానవుల నధికారదాస్యమునుండియు, ఆచారదాస్యమునుండియు, మనోదాస్యమునుండియు రక్షించినది ఫ్రాన్సుదేశ పరివర్తనమే. ఫరాసులు ఉత్సాహసంపన్నులు, స్నేహపాత్రులు, సదయహృదయులు, స్వాతంత్ర్యప్రియులు. వారి దేశభక్తి జాతీయాభిమానము శ్లాఘాపాత్రములు. ఫ్రాన్సుదేశము చిత్రకళలకు నాగరికమునకు పేరెన్నికకెక్కినది. ఆ మహాజాతి వినాశనము లోకాభివృద్ధికి సంకటముగ నుండదా?

ఫ్రాన్సుదేశ విస్తీర్ణము 2,07,170 చదరపు మైళ్లు; జనసంఖ్య 4,00,00,000; మూఁడవ నంబరు ప్రజలకు [illegible] సాధారణము; సంవత్సరాదాయము 19,00,00,000; వ్యయము సంవత్సరమునకు 19,00,00,000; పాలనము ప్రజాసత్తాకము; శిష్టసభయందలి సభ్యులు 300; ప్రజాప్రతినిధి సభయందలి సభ్యులు 580; రాజ్యపాలకుఁడు ప్రజానిర్ణీతుఁడు; సైన్యబలము అన్ని తరగతులు చేరి 24,00,000; నౌకాబలము అన్నితరగతులు కలిసి 660; అధినివేశముల విస్తీర్ణము 51,59,230 చదరపుమైళ్లు; జనసంఖ్య 5,47,30,039.

తే. "గురుసుతుం డీల్గె రణము దుర్భరము కాఁగ"
నంచు ధర్మజుఁ డొకపరి యనృతవాక్యుఁ
బలికినందున దుఃఖరూపమునఁ దాను
దురితమును బొందెఁడే తొలుదొల్త మనస!

బెల్జియము దేశ చరిత్రము

దేశచరిత్రములు దుర్బోధ్యములు. కొన్ని దేశములు కష్టపరంపరల ననుభవించును. కొన్ని దేశము లైశ్వర్యప్రదశ ననుభవించును. కాలాంతరమునందు గొప్పదశ పోయి నీచదశ కలుగును. కొన్ని సమయములందు దేశములను గుర్తించుటకు వీలులేని దురవస్థ యేర్పడును. కొన్ని వేళల దేశములె మాయమగును. [illegible] యూసామ్రాజ్యములు నశించినవిగ మాయమైనవి. స్వస్థానమందుండియు నిట్టి మార్పు లనంతములు జరిగియుండెను. మార్పులకు కారణములను నిర్ణయించుట సాధ్యము గాదు. ఆస్తికులు దైవసంకల్ప మని సరిపెట్టుకొనవచ్చును. కర్మవాదులు కర్మఫల మని యూహింపవచ్చును. కాని దాని కారణ ఫలములను నిర్ణయించుట యసాధ్యము.



జర్మనులు నాశనముచేసిన దినాంటుపట్టణములోని సుప్రసిద్ధ దేవాలయము

బెల్జియము దేశము [illegible] కారణములను నిర్ణయించుట సుసాధ్యము గాదు. ఆ దేశము నేక సంగ్రామములకు రంగ మైనది; అనేక సామ్రాజ్యములకు సాక్షి యైనది. ఇపుడు జరుగుచున్న యుద్ధమునందు జర్మనుల వలె పూర్వము స్పెయిను దేశస్థులు ఫ్రాన్సువారు ఆంగ్లేయులు బెల్జియమును తమ ఘోరయుద్ధములకు రంగస్థలముగ చేసి దేశమును కష్టపరంపరలకు పాలుచేసిరి. ఆ యుద్ధములందు బెల్జియము స్వేచ్ఛగ చేరినది. ఇపుడు నిర్బంధముగ చేయవలసివచ్చినది. బెల్జియము పడుచున్న యాగచాట్లను తలంచినపుడు కఠినహృదయములకైనను తీవ్రమైన విచారము కలుగకమానదు.

దేశము పరుల యాక్రమణమునందున్నది. పట్టణములు పాడైనవి. పంటచేలు కందకములుగ మారినవి. ఇండ్లు పరశురామ ప్రీతి నొందినవి. కుటుంబములు నశించినవి. స్త్రీలు పురుషులు బిడ్డలు ప్రహారహింసలకు గురియైరి. పురుషులు నిర్బంధసేవకావృత్తియందు నియోగింపబడిరి. స్త్రీలు చెఱపెట్టబడిరి. బిడ్డలు చంపబడిరి. ఆలుమగలకు తల్లిపిల్లలకు ఎడబాటు కేర్పడినది. సౌభాగ్యకరంబులైన గృహంబులు దుఃఖనిలయంబులై పరసైన్యంబులకు వాసస్థలంబులైనవి. రాజకుటుంబము విదేశవాసమును గైకొనినది. శ్రీమంతులైన ప్రజలు భిక్షాటనము చేయుచున్నారు. బెల్జియము దేశ మాపత్పరంపరలకు పాలైనది.

ఇట్టి యాపదల పాలగుటకు బెల్జియము చేసిన యపరాధము నిర్ధారణ చేయుట సాధ్యమా? ప్రారబ్ధమునందు విశ్వాసము గల హిందువులు బెల్జియము కష్టములు పూర్వార్జిత కర్మఫలము లని నమ్మవచ్చును. విషాదపర్యవసానమును విశ్వసించు క్రైస్తవులకు కూడ నట్లే తోచవచ్చును. కాని బెల్జియము దేశచరిత్రమును చదివి చదువరులు విపత్కారణమును నిర్ణయింపవలసియున్నది.

బెల్జియము 1831 వ సంవత్సరమునందు ప్రత్యేక రాజ్యముగ నిర్మింపబడినది. అంతకు పూర్వము దేశచరిత్రము హాలెండు దేశచరిత్రమునం దిమిడియున్నది. నెదర్లాండ్సు అను దేశమునందు హాలెండు బెల్జియము చేరియుండెను. నెదర్లాండ్సు దేశచరిత్రము జూలియసు సీజరు దిగ్విజయములతో నారంభమగుచున్నది. భూమి పల్లము గాన దేశమున కా పేరు వచ్చినది. దేశమునకు దక్షిణమునందు ఫ్రాన్సు, తూర్పున జర్మని, పడమట నుత్తరసముద్రము గలవు. దేశము సముద్రజలప్రళయమున కనుకూలముగ నుండెను. కాని ప్రజల పరిశ్రమవలన దేశ మా యాపద నుండి రక్షింపబడినది.

సీజరు కాలమునందు నెదర్లాండ్సులలో జర్మనులు కెల్టులు నివసించుచుండిరి. ఉత్తరమునందు స్వాతంత్ర్యప్రియులైన ఫ్రిజియనులుండిరి. "లోకము నిలిచి యుండు నంతవఱకు గాలి వీచుచుండు నంతవఱకు ఫ్రిజియనులు స్వేచ్ఛను గలిగియుందురు" అను లోకోక్తి వారియందు పరిపాటిగ నుండెను. వారికి దక్షిణమునందు బటేవియనులు అను ట్యూటను జాతివా రుండిరి. వారును స్వేచ్ఛాప్రియులు. ఫ్రిజియను బటేవియనుల సంయోగమువలన డచ్చిజాతి

THE KING OF BELGIUM



బెల్జియము రాజు

THE QUEEN OF BELGIUM



బెల్జియము రాణి

THE HERO OF THE ARMOURED MOTOR CAR LIEU. HENKART IN HIS CAR




లెఫ్టినెంటు హెన్ కార్టు ఫిరంగులతో సమర్చబడిన తన మోటరుబండి ప్రతియుదయమెక్కి జర్మను అశ్వసైనికులగు ఉల్లానులను వెతకుచు మొత్తముమీద 70 మందిని చంపెను. అయిదుగురిని ఖయిదీలుగ జేసెను. 7 మందికి గాయములు కలిగించెను. జర్మను లీ మోటరుకారు వచ్చుచున్నప్పుడు భయకంపితులగుచుండిరి.

BELGIAN REFUGEES IN LONDON



లండనులోని ఆల్‌డ్విచ్‌లో ప్రవాసులగు బెల్జియనులు. జర్మనుల క్రూరకృత్యములవలననిట్టివారు 60 లక్షలమంది అన్నములేక అల్లాడుచున్నారు. వీరిని అమెరికావారును, ఇంగ్లీషువారును జాలకొంతము రక్షించుచున్నారు.

యేర్పడి రోమకసామ్రాజ్యమునకు పరమమిత్రములుగ నుండెను. సీజరు బెల్జియా దళమును గతుకదళముగ నియోగించెను. దక్షిణాఫ్రికా నివాసస్థులైన బోయర్లు బెల్జియనుల సంతతివారే. కావననే వారలకు కూడ స్వేచ్ఛాప్రియత్వమును శౌర్యసాహసములును నలవడినవి. దక్షిణభాగమునందు నివసించెడి ప్రజలు కెల్టుజాతికి చేరియుండిరి. వారును ఫ్రెంచిదేశస్థులును నొకతెగకు చెందియుండిరి. ఫ్రాంకులకు కెల్టులకు బెల్జియనులకు కలిగిన సంబంధబాంధవ్యమువలన వలూనులను జాతివా రేర్పడిరి. వారు 27,83,919 మంది కలరు; ఫ్రెంచి భాషకు సంబంధించిన భాషను వాడుదురు. మిగిలిన ప్రజలు 46,79,865 మంది ఫ్లెమింగ్సు అనఁబడుదురు. వారు జర్మను భాషకు సంబంధించిన భాషను వాడుదురు. దేశమునందు రెండు భాషలు వాడుకయందున్నను రాజకీయ వ్యవహారములందు ఫ్రెంచిభాషయొక్కటియే వాడఁబడుచున్నది. దేశము భాషాభేదమును గల్గియున్నను రోమను కాథలిక్ మతపాశముచే దృఢముగ బంధింపఁబడినది. భూతలమందు మానవార్జితమైన దేశ మెద్దియైనఁ గలదేని యది నెదర్లాండు దేశము. జయదగ్ని వలె డచ్చివారు సముద్రమునుండి దేశమును నిలువఁబెట్టి సాగరాక్రమణమునుండి కాపాడినట్లు పరాక్రమణమునుండి కూడ కాపాడుటకై పాటుపడుచు వచ్చిరి.



దేశాభ్యుదయమునకు సహజస్థితియు ఎడతెగని యుద్ధములును ప్రతికూలములైనను, బెల్జియనులు మంచి స్థితిని చెందుట యాశ్చర్య జనకము. ప్రజల పాటుపడు స్వభావమును, పొదుపరితనమును, నేర్పరితనమును, యుద్ధసమయములందు నయితము దేశముయొక్క సుఖస్థితికి కారణములు. సహజసంపదలు గల దేశములందు మాంద్యమును తద్వ్యతిరిక్తములైన దేశములందు చురుకుఁదనమును ప్రజలకు సహజముగ కలుగుచున్నవి. ఈ పరిస్థితియె హిందువుల యాలసత్వమునకును పాశ్చాత్యుల నిరంతరపరిశ్రమపరాయణతకును కారణము. ఈసిద్ధాంతము నెదర్లాండు దేశస్థులపట్ల సంపూర్ణముగ చెల్లుఁబడి యగుచున్నది.

అయిదవ శతాబ్దమునందు రోమకసామ్రాజ్యము విచ్ఛిన్నమైనపుడు, నెదర్లాండులలోని దక్షిణభాగము ఫ్రాంకులపరమైనది. కాని ఫ్రీజియనులు మాత్రము స్వాతంత్ర్యమును కాపాడుకొనిరి. షార్లమేను దేశము నంతటిని జయించి తన సామ్రాజ్యమునందు చేర్చెను. దాని యనంతరము దేశమునందు స్వతంత్రరాజు లనేకు లేర్పడిరి. పదవ శతాబ్దమునందు పరాసుల సామంతాధికారము పోయి జర్మనుల సామంతాధికారము స్థాపింపఁబడెను. పిమ్మట దేశము పవిత్రరోమకసామ్రాజ్యాంతర్గతమైనను, క్రియచే స్వతంత్రులైన ప్రభువులచేతను మతాధిపతులచేతను పాలింపఁబడుచుండెను. పన్నెండవ శతాబ్దమునందు దేశము ప్రధానాధికారశూన్యమై స్వతంత్రులైన ప్రభువులవశమునందుండెను. ప్రభువు లొండొరులతో కలహించుచు దేశశాంతికి భంగమునకు కారకులైరి. ప్రజలు [illegible] పన్నులను చెల్లించుచుండుటవలన భాగ్యములకు కొఱఁత లేకుండెను. ప్రభువులు స్వలాభ భోగ్యముకై ప్రజల పరిశ్రమాభివృద్ధిని పోషించుచుండిరి. ప్రజలు ప్రభువుల యవసరమును గ్రహించి సహాయము చేయుచు స్వాతంత్ర్యమును పడయుచుండిరి.

ఇట్టి సందర్భములందు నాగరికప్రాతినిధ్యమును స్వతంత్రపరిపాలనంబును గలిగిన పట్టణంబులు విజృంభించుటకు కారణంబు లేర్పడినవి. పట్టణంబులలోని ధనవంతులైన వర్తకులు నాగరికప్రభుత్వాధికారమును గలిగియుండిరి. ప్రజలు వృత్తిగణములను స్థాపించి స్వాతంత్ర్యమును పొందుచుండిరి. స్వాతంత్ర్యప్రియులైన వర్తకులును ప్రజలును చేరి ప్రభువులనుండి స్వాతంత్ర్యములను పడయుచు, స్వపరిపాలనంబునకు నిలయంబులుగ పట్టణంబులను చేయఁగలిగిరి. స్వతంత్రపట్టణంబులు సేనల నాయత్తపఱచుటకును సంధులను చేసికొనుటకును రాజులకుఁ గల సర్వాధికారములను గలిగియుండెను. పన్నెండవ శతాబ్దము ముగియకమును పే ఘెంటు, బ్రూజెసు, అర్రాసు, ఆంట్వెర్పు, బ్రుస్సెల్సు, కాలేయిస్ మొదలగు నలుపది పట్టణంబులు స్వతంత్రపాలనంబును గలిగియుండెను.

ఆర్ట్రివెల్డివంటి పౌరప్రముఖుల చరిత్రవలన పౌరశ్రేష్ఠుల ప్రతిభ స్పష్టము కాఁగలదు. ఆర్ట్రివెల్డి ఘెంటు పురవాసి, ఆ పురమున కధిపతి, సేనాధ్యక్షుఁడు; ఆంగ్లరాజునకు మిత్రుఁడు; ఎడ్వర్డు పక్షమున నేడేండ్లు పరాసులతో యుద్ధము చేసిన పురుషశ్రేష్ఠుఁడు. అట్టి ప్రతిభాసంపన్నుఁడు కూడ ప్రజాభిప్రాయములను పాటింపనపుడు బలవన్మరణము వాతఁబడెను.

పౌరులు యుక్తాయుక్తము లెఱుఁగక స్వామిని ధారవోసిన నాయకులను వధయించుట లోకప్రసిద్ధముగనె యున్నది.

ఫ్లాండర్సునందు స్వాతంత్ర్యమును పడసిన పట్టణంబులు కలుగక పోయినను వానికి వైభవము మెండౌను గాని స్వాతంత్ర్యము లేకుండెను. ప్రపంచమునందుఁగల కృషీవలులను స్వాతంత్ర్యము లేక శత్రువులై ప్రబలెను. ఆ పట్టణంబులు, స్వాతంత్ర్యము గలిగి మెలఁగిన యెడల, బెల్జియము దేశచరిత్రము మాఱియుండును.



బెల్జియమునందలి ... రాజవీథిని జర్మనులు తగులఁబెట్టిరి



జర్మనులు తగులఁబెట్టిన లోవేయిను

పట్టణంబులు ప్రభువుల యధికారమును నిరోధింపఁ గలిగినను, ఆశాపమ్మైన రాజుల యధికారమును నిరోధింపలేకపోయినవి. పదునాల్గవ శతాబ్దమునందు యూరోపుఖండములో స్వతంత్రిసామంతపరిపాలన మంతరించి నిరంకుశ రాజపరిపాలనము స్థాపితమైనది. పదునైదవ శతాబ్దారంభమున ఫ్లాండర్సునకు బర్గండియను వంశజు లేలికలైరి. బర్గండియను రాజులు చిత్రకళలను పోషించి చిత్రకళాకౌశలమును వృద్ధిచేసిరి. కాని పౌరులు బర్గండియను పరిపాలనమును సులభముగ నంగీకరింపలేదు. ఆ రాజుల పరిపాలనమును నిరోధించిన ఘెంటు రాజాగ్రహమునకు గుఱియయ్యెను.

బర్గండియను రాకొమారి మేరీ యను నామె 1477-వ సంవత్సరమునందు మేక్సిమిలియనును పెండ్లియాడెను. ఆయన పిమ్మట జర్మను చక్రవర్తియైనందున నెదర్లాండ్సు దేశము హాప్సుబర్గువంశమునకు చేరెను. ఆయన మనుమఁడు అయిదవ చార్లెసు. వాని కాలమునందు దేశములో మతకలహములు పుట్టెను. అప్పటికి దేశమునందు కాల్విను మతము స్థాపింపఁబడినది. అయిదవ చార్లెసు కాల్విను మతమునకు శత్రువు, క్రూరవ్యాపేక్ష గలవాఁడు. ఆయన ఘెంటుపౌరులను నిర్మూలనకై బాధలపాలు చేసెను. పౌరుల మెడల కురిత్రాళ్లు తగిలించి పాదాక్రాంతులను చేసి హేళనము చేసి వంచించెను. పట్టణస్వాతంత్ర్యశాసనములను రద్దుచేసెను. పౌరులను దండించెను. ఈ హేయకృత్యముతో తనివోందక చిరకాలములుగ ప్రజాస్వాతంత్ర్యమునకు చిహ్నముగను పవిత్రముగను సంభావింపఁబడుచున్న పెద్ద ఘంటను నూడఁదీయించి వారిచేతులతో పగులఁగొట్టించెను. అంతయు పూర్తియైనపుడు ప్రజలను మన్నించెను.

పిమ్మట రెండవ ఫిలిపు రాజాయెను. ఆయన నెదర్లాండ్సు దేశమును స్పెయిను దేశముగ మార్పనుంకించెను. రెండు దేశములందును మతములు వేఱు, భాషలు వేఱు, జాతులు వేఱు, సాంప్రదాయ

ములు వేఱు. కాని సంకల్పసిద్ధికై సామాన్యసాధనము లనుపయోగ్యము లైనపుడు ఘోరసాధనంబుల నుపయోగింప సమకట్టెను. ప్రజలు క్రూరహింసలకు పాలు సేయఁబడిరి. ఆ కాలమునందు యూరపులో వాడుకయం దుండిన భయంకరాన్వేషణము నెదర్లాండ్సు దేశమునందు వాడుకలోనికి దేఁబడెను. ఆ పద్ధతిని వాడుకయందు పెట్టి ప్రజల పౌరుషస్వాతంత్ర్యములను పాడుసేయుటకు క్రూరాత్ముఁడైన యాల్వా ప్రభువు నియమింపఁబడెను. అపుడు దేశము వర్ణనాతీతములగు కష్టపరంపరల కాలవాలం బాయెను. దౌర్జన్యమువలన ప్రజలు రోషావేశులై రాజాధికారమును ధిక్కరించిరి. ఆల్వాప్రభువును తిరస్కరింపఁజాలిన దేశభక్తులు బయలుదేఱి డచ్చిరిపబ్లికను స్థాపించిరి. ఎగ్మాంటు హార్ను ప్రభువులు నెదర్లాండ్సు దేశమును, విలియమ్ ఆరంజిప్రభువు స్పెయిను దురాగతమునుండి స్వదేశమును రక్షించి శాశ్వత కీర్తిని గడించిరి.

పదునైదవ శతాబ్దమునందు స్పెయిను దేశము విశాలమైన సామ్రాజ్యమును స్థాపించెను. కాని మతాభిమానమును ధనలోభమును అధికారలోభమును సామ్రాజ్యవినాశనమునకు కారణము లయ్యెను. ఇండియనులను నోలాందులను ధనాశాపరత్వముచేతను మతావేశముచేతను స్పెయినువారు హింసించిరి. ఆ క్రూరహింసలకు ప్రతిఫలమో యనునటు 1588-వ సంవత్సరమునందు స్పెయిను దేశపు నౌకాబలమాంగ్లేయ నౌకాబలముచే నోడింపఁబడెను. స్పెయిను సామ్రాజ్యము క్షీణింప నారంభించెను.

దేశము దీనదశయం దున్నపుడు స్వార్థత్యాగులైన దేశాభిమానులవతరించి ప్రజలయం దైకమత్యమును స్థాపించి దేశోద్ధరణమును చేసిరని సుప్రసిద్ధేతిహాసము లన్ని దేశముల చరిత్రలందును గానఁబడును. శ్రీ రామకృష్ణాదులు శివాజీ కృష్ణదేవరాయాదులు పూజ్యు లగుట కిదియె గదా కారణము. హాలండు దేశచరిత్రమునందు విలియమ్ ఆరెంజి చరిత్రము సంస్మరణీయ మైనది. విలియము ప్రజాసత్తాక పాలనమును స్థాపించెను. కాని, యంతఃకలహములవలన నది సుస్థిరము గాలేదు.

రెండవఫిలిప్పు కూఁతు రైన ఇసబెల్లాకును ఆస్ట్రియా రాకొమారుఁ డైన ఆల్బర్టునకును 1598-వ సం. నందు వివాహము జరిగెను. ఫిలిప్పు బెల్జియమును తనకూఁతునకు బహుమానముగ నిచ్చెను. ఆ రాజదంపతుల కాలమునందు బెల్జియము శాంతిప్రసన్నమై యుండెను. వారికి సంతతి లేనందున బెల్జియము తిరిగి స్పెయినునకు సంక్రమించెను. తదనంతరము నూ ఱేండ్లవఱకును ఫ్రాన్సు స్పెయిను హాలండు దేశములకు పొసఁగిన యుద్ధములందు బెల్జియము రంగస్థలముగ నుండెను. దుర్దశాగ్రస్థ దేశమైన బెల్జియమున కప్పటి దురవస్థ యూ కాలమునందును గలిగెను.

జాతివాంఛల్యము గల హాలెండువారికిని బెల్జియమునకును శత్రుత్వ మేర్పడెను. డచ్చివారు బెల్జియము రేవులను బంధించిరి. వ్యాపారమును నాశనము చేసిరి. పదునెనిమిదవ శతాబ్దమునందు బెల్జియము మరల ఆస్ట్రియనుల పాలాయెను. దేశము 1744-1792 సంవత్సరములలో శాంతిభూయిష్ఠమై వర్ధిల్లెను. మేరియా థెరీజా కాలమునందు దేశములో విద్యాలయములు స్థాపింపఁబడి, దేశాభివృద్ధి చెందెను. కాని, జోసెఫు నిరంకుశాధికారాభిమానమువలన ప్రజలు తిరుగుఁబాటుచేసి 1790-వ సంవత్సరమునందు సంయుక్త బెల్జియము రాజ్యమును స్థాపించిరి. కాని 1792-వ సంవత్సరమునందు నెపోలియను దిగ్విజయమువలన బెల్జియము ఫ్రాన్సుదేశమునందు చేర్పఁబడెను. నెపోలియను 1815-వ సంవత్సరమునందు పరాజితుఁడైనపుడు హాలెండు బెల్జియములను విలియము ఫ్రెడరికు పాలించెను. కాని యుభయదేశములకును మిత్రత్వము కలుగలేదు. మతభేద



మును సాంప్రదాయభేదమును స్థిరపడినవి. రాజునకు దచ్చిపత్తుపాత మధికము.

1830 వ సంవత్సరమునందు రాజ్యపరివర్తన మేర్పడెను. లియొపోల్డు 1831 వ సంవత్సరమునందు బెల్జియమునకు రాజుగ నెన్నుకొనంబడెను. ఆ యేర్పాటును 1831 వ సంవత్సరమునందు జరగిన లండను సంధి స్థిరపఱచెను. ఆ సంధికి ఫ్రాన్సు గ్రేటుబ్రిటను ఆస్ట్రియా ప్రష్యా రుష్యా యొడంబడినవి. ఆ సంధివలన బెల్జియము తటస్థమైన స్వతంత్రరాజ్యముగ నుండవలయునని నిర్ధారణ చేయంబడినది. ఆ యొడంబడికవలన బెల్జియము రాజ్యము పరదేశాక్రమణము చేయంజనదు; సంధినొడంగూర్చిన యైదు రాజ్యములును బెల్జియము స్వాతంత్ర్యమును కాపాడవలయును; బెల్జియమునకు తన స్వాతంత్ర్యమును కాపాడుకొనుటకును, మిత్రులతో చేరి దేశము నాక్రమించిన శత్రువుల నెదుర్కొనుటకును, హక్కు గలదు. ఈ సంధిని జర్మను లోకాధ్యక్షుండు ప్రస్తావవశమున కాగితపు ముక్క యని నిరసించెను; గ్రేటుబ్రిటను ఫ్రాన్సు దేశములు సన్మార్గమని పరిగణించినవి. వర్తమాన సంగ్రామమునకు కారణంబులలో నొకటి జర్మను లీసంధిని నిరసించుట యని నమ్మంబడుచున్నది.



1914 అగష్టు 25 వ తేదిని బెల్జియములోని లోవైన్ నగరమును తగులంబెట్టి, పురవాసులను జర్మను అశ్వసైనికులకు ఉల్లానులు దొడ్డికి తోలుచున్నారు.

లియొపోల్డు 1831–1865 సం.ల వఱకు దేశమును బాగుగ నేలెను. రెండవ లియొపోల్డు 1865–1909 సం. చివఱకు బెల్జియమును పాలించెను. ఆయన కాలములో బెల్జియము రాజ్యమునం దాఫ్రికాఖండమునందలి కాంగోభాగము చేర్పంబడెను. ఆయన మరణానంతరము ఆల్బర్టు రాజ్యభారమును వహించెను. ఆల్బర్టు రాజును రాణియు యుద్ధ మారంభమైన కాలమునుండియు దేశహితైకతత్పరులై ప్రజాక్షేమమునకును, సైనికుల సౌఖ్యమునకును, ప్రవాసుల సంరక్షణమునకును పడెడి పాట్లు సర్వజనవిదితములు.

బెల్జియనులు స్వాతంత్ర్యప్రియులు; కృషిపరాయణులు; మితవ్యయము చేయువారు; దేశాభిమానులు; పరాక్రమ సంపన్నులు. స్వాతంత్ర్యమును రక్షించుకొనుటకై సంపదలను గృహములను ప్రాణములను సమర్పించుటకు వారు జంకరని వారి దేశచరిత్రవలన విస్పష్టమగుచున్నది. పరాక్రమణమునుండి దేశమును రక్షించుటకై సుక్షేత్రములను జలమయము చేసిన ధీరులు బెల్జియనులు. వీరి పూర్వికులైన ఫ్రీజియనులవలె బెల్జియనులును "లోక ముండునంతవఱకును గాలి వీచునంతవఱకును స్వేచ్ఛను గలిగియుందురు" అను ప్రమాణమును నిలుపుచున్నా రనుట యతిశయోక్తి కాంజాలదు.

దేశవైశాల్యము చ. మై. 11,373

జనసంఖ్య 7,516,730

ఆదాయము రూ. 28,155,300

వ్యయము 26,826,600

దిగుమతులు 210,000,000

ఎగుమతులు 181,000,000

కాంగో వైశాల్యము చ. మై. 802,000

„ జనసంఖ్య 15,000,000

„ తెల్లవారు 5,[illegible]

దేశమునందు తొమ్మిది భాగములు గలవు:— అంట్వెర్పు, బ్రాబాంటు, ఫ్లాండర్సు, హైనాటు, లీజి, లింబర్గు, లూక్సెంబర్గు, నామూరు. రాజధాని బ్రుస్సెల్సు; పరిసరములతోం గలసి జనసంఖ్య 720,827.

THE KAISER



THE KAISERINE



PRINCESS VICTORIA



THE CROWN PRINCESS OF GERMANY




F

THE GERMAN ROYAL FAMILY




జర్మను రాజకుటుంబము


THE FAMOUS KRUPP GUN FACTORY




సుప్రసిద్ధమయిన క్రుప్ ఫిరంగుల కర్మాగారములోని అంతర్భాగము




1715 లో జర్మనీ దేశము



1815 లో జర్మనీ దేశము



1871 లో జర్మనీ దేశము



1915 లో జర్మనీ సామ్రాజ్యము

జర్మనీ సామ్రాజ్య చరిత్రము

శ్లో. హతో వా ప్రాప్స్యసే స్వర్గం జిత్వా వా భోక్ష్యసే మహీం
తస్మా దుత్తిష్ఠ కౌంతేయ యుద్ధాయ కృతనిశ్చయః. గీ. ౨. 32.

లోకతంత్రమునందు దివారాత్రములవలె సుఖదుఃఖములు, సృష్టిలయములు, జననమరణములు, ధర్మాధర్మములు తప్పనిసరిగ పర్యాయప్రాప్తికై నియతరీతిని వ్యక్తమగుచుండును. కాని దివారాత్రములకుఁ గల నియమము సుఖదుఃఖాదులందు వ్యక్తముగాదు. వ్యక్తమైనను తెలియదు. రేయింబవళ్లవిచ్ఛిన్నముగ వచ్చుచుండును. సుఖము పోయి దుఃఖ మెప్పుడు వచ్చునదియు ధర్మము పోయి యధర్మ మెప్పుడు ప్రబలునదియు నూహించుట యసాధ్యము. ఇంతియె కాక, ధర్మాధర్మముల సూక్ష్మమును గ్రహించుట సులభసాధ్యము గాదు. అధర్మమునందు ధర్మము, ధర్మమునం దధర్మము సంస్కార వాసన కనురూపముగ వ్యక్తులకు జాతులకు గోచరించుచుండును.



శ్రీకృష్ణుఁడు కౌరవుల పుణ్యవశమున మహాసంగ్రామములు సంభవించుచుండు నని విజయున కుపదేశించెను. వర్తమానకాలము నందు సంగ్రామకౌతూహలము హేయము. జర్మనుల ప్రాచీన నిస్పృహాయతను గీర్తించుచు చరిత్రకారులు విచారమును తెలుపుచుందురు. జర్మనుల వర్తమాన రాజసవిజృంభణము లోకమునకు హేయము. కాలమును బట్టి లోకమునందు ధర్మాధర్మములు కూడ మాఱుచుండును.

భారతయుద్ధమునందు ధర్మజుఁడు విజయకాంక్షచే వ్యంగ్యార్థమును తెలుపు వాక్యము నుచ్చరించి యనృతదోషమునకు పాత్రుఁడయ్యెను. వర్తమానసంగ్రామమునం దాయాదర్శము వెతకి చూడవలయును. శత్రుసంహారమునకై జర్మనులు ధర్మవిరుద్ధమైన సకల మాయోపాయములను పన్నుచున్నారు.

ఐరోపామహాసంగ్రామ మారంభము గాక పూర్వము జర్మనుల విజ్ఞానము, శౌర్యసాహసములు, తత్త్వజ్ఞానము, కొనియాడఁబడినవి. సంగ్రామ మారంభ మైనతరువాత వారు హూణులని నిందింపఁబడుచున్నారు. జర్మనులు నిందాస్త్రములను గమనింపక తమ పూనికను నెగ్గించుటకై సకలాధర్మోపాయములను పన్నుచు లోకవిజయమున కుపక్రమించిరి. జర్మనుల వర్తమానప్రవర్తన మధర్మబద్ధమైనను నేఁబదేండ్లలో జర్మనులు సాధించిన మహత్తరంబైన ప్రతిభ లోకచరిత్రమునందు నిరుపమానముగ నుండఁగలదు.

జర్మను దేశము పదునేడవశతాబ్దపు మధ్యకాలమువఱకును అంతఃకలహముల కాటపట్టు; మతవైరములకు నిలయము; సంగ్రామములకు రంగము; స్వతంత్రరాజ్యములకు సదనము. కాలక్రమంబున నంతఃకలహములను నుపసంహరించి దేశములను కేంద్రీకృతము చేసి జర్మను సామ్రాజ్యమును సమగ్రగౌరవంబులకు భాజనంబు చేసిన దేశభక్తులు సంస్తవనీయులు. దేశభక్తి కూడ మితి మీఱినపు దుఃఖకలహములకలె, సర్వనాశకంబు కాఁగల దనుటకు జర్మను సామ్రాజ్యచరిత్రము నిదర్శనము.

ఇతరపాశ్చాత్య దేశముల చరిత్రములవలెనే జర్మనీ చరిత్రమును జూలియస్ సీజరు దండయాత్రతో నారంభమగుచున్నది. రైనునది జర్మనులకును గాలులకును సరిహద్దుగ నుండెను. క్రీ. పూ. 72-వ సం. నందు జర్మనులు ఆల్సెసు నాక్రమించుకొనిరి. అప్పుడే జర్మను ఫ్రెంచి వైమనస్య ముత్పత్తి యనేకసంగ్రామంబులకు కారణంబై నేఁటికిని విడక వర్తమానసంగ్రామంబునకును కారణంబుగ నున్నది. జర్మను ప్రజలు పలుమాఱు కెల్టులను తఱిమి రైనునదిని సరిహద్దుగ జేసికొన యత్నించిరి. ఆప్రయత్న మిప్పటికి నంతము నొందలేదు. రోమక సామ్రాజ్యము రైనునదికి తూర్పు ప్రదేశమున వ్యాపించి యుండలేదు. ఆర్మినియసు విజయము లేటిను ప్రజలకును ట్యూటను ప్రజలకును ప్రత్యేకమైన వ్యక్తతను స్థిరపఱచినది.

జర్మను దేశమునందు క్రీ. శ. ఒకటవ శతాబ్దమునం దనేకము లగు తెగలకు చెందిన ప్రజలు నిరంతరము కలహమునకు కాలు దువ్వుచుండిరి. మార్కొమనులు, స్యూచికులు, ల్యూగులు, గాథులు, చౌసులు, చట్టులు మొదలగు తెగలు నిరంతరము కలహించుచుండిరనియును మొదటి శతాబ్ద మంతమునందు చౌసులు చట్టులు బలవంతులైరనియును చరిత్రకారుఁడు టసీటసు వ్రాసియున్నాఁడు. రెండవ శతాబ్ద మంతమునందు రోమనులకు జర్మనులకు యుద్ధము పొసఁగి 180-వ సం. నందు చక్రవర్తి కమ్మోడసు సంధి చేసికొనెను.

మూడవ శతాబ్దము మొదట అలమన్ని తెగకును రోమకచక్రవర్తి కారకిల్లాకును యుద్ధము పొసఁగెను. గాథులు ఆగ్నేయదిశను విజృంభించి రోమను చక్రవర్తియైన డిసియసు నోడించిరి.

రోమకవిజయము జర్మనులకు కీర్తిప్రదమైనను లోకాభివృద్ధికి ప్రతిబంధకమైనది. రోమ గ్రస్తమైనపుడు లోకవిజ్ఞానతేజము

చల్లారినది. ఆ తేజము తిరిగి ప్రజ్వరిల్లుట కనేక శతాబ్దములు పట్టినది. వర్తమాన మహాసంగ్రామ ఫలితమును నిట్టిదిగ నుండవచ్చు నని భయము కలుగుచున్నది.

ఆశతాబ్దమునందే సాక్సనులు ఫ్రాంకులు పశ్చిమసముద్రతీరములందు పాదమూనిరి. ఫ్రాంకులకు, సాక్సనులకు, గాథులకు, జర్మనుదేశము జన్మభూమి. నాల్గవ శతాబ్దమునందు గాథుల బలము హెచ్చి వారి రాజు హర్మనరికు నల్లసముద్రమునుండి బాల్టిక్ సముద్రము వఱకు గల దేశము నేలెను. వాని మరణానంతరము హూణులు రష్యాను తూర్పు జర్మనీని నాక్రమించుకొనిరి. స్లావులు పడమటి దిశను వ్యాపించిరి. హూణ నాయకుడు అటిల్ల అయిదవ శతాబ్దమునందు జర్మనుల నోడించెను.

ఆరు ఏడు శతాబ్దములందు పడమట సాక్సనులు, తూర్పున స్లావులు, దక్షిణమున లాంబార్డులు పాలానులు, ఉత్తరమున డేనులు ప్రష్యనులు లిథుయేనులు మొదలగు జాతులు జర్మనియందు నివసించుచుండిరి. ఏడవ శతాబ్దమునందు బానిఫేసియను యను నాంగ్లసన్యాసి తురింగియనులను బవేరియనులను క్రైస్తవమతమునందు చేర్చెను. కాలక్రమమున మతాభిమానము జర్మనియందు హెచ్చినది. ఎనిమిదవ శతాబ్దమునందు ఛార్లమేను సాక్సనుల నోడించి ట్యూటనుల యాక్రమణమునందున్న జర్మను దేశమును తన సామ్రాజ్యమునందు చేర్చుకొనెను.

అయిదవ శతాబ్దమునందు జర్మనిదేశము సాక్సని, తురింగియా, స్వాబియా, ఫ్రాంకోనియా, బవేరియా యను నైదు భాగములుగ విభజింపబడి యుండెను. ఫ్రాంకులు బలవంతులుగ నుండిరి. ప్రాంకుల రాజైన క్లోవిసు రోమనుల నోడించెను; జర్మనుదేశమునందలి కొంత భాగమును తన రాజ్యమునందు చేర్చుకొనెను. కాని సాక్సనుల నోడింపజాలకుండినను ఫ్రాంకుల రాజ్యము రెండు భాగములై కాలక్రమమున జర్మనీ ఫ్రాన్సు దేశము లేర్పడినవి.



జర్మను చక్రవర్తిగారి సోదరుడగు ప్రిన్సు హెన్రీ. నౌకాసేనలో అధికారిగా నున్నాడు.

తొమ్మిదవ శతాబ్దము మొదట జర్మను జాతీయాంకురములు తలయెత్తినవి. సాక్సనులను ఛార్లమేను గెలిచెను. దేశమంతయు నొక రాజ్యమునందు చేర్చెను. సాక్సనులు క్రైస్తవమతమును పరిగ్రహించిరి. సత్పరిపాలనము స్థాపింపబడినది. ధర్మశాస్త్రము నిర్మింపబడినది. భిన్నజాతులకుం గల స్వాతంత్ర్యప్రియత్వమున కాటంకములు కల్పింపబడినవి. ఛార్లమేను మనుమడైన లూయిజర్మను అనువాని కాలమునందు జర్మనుదేశమునకు రోమకసామ్రాజ్యమునందు ప్రత్యేకవ్యక్తిత యేర్పడినది. వర్డును మర్సెను సంధులవలన మధ్యయుగమునందు జర్మనుదేశములో చేరియున్న దేశమంతయును లూయి యొక్క రాజ్యమునందు చేరియుండెను.

ఒకటవ హెన్రి 919వ సంవత్సరమునందు రాజుగ నెన్నుకొనఁబడెను. వాని కాలమున దేశమునందు శాంతి స్థాపితమై యంతఃకలహములు పోయి, కోటలు కట్టఁబడి సైన్యములు నిర్మితములై ప్రజలు సుఖపడిరి. ఆయన స్లావులను మాజియారులను నోడించి దేశము నుపద్రవమునుండి కాపాడెను. ఆయన సుతుఁడు ఓటోమహాముఁడు 936వ సంవత్సరమునందు రాజుగ నెన్నుకొనఁబడెను. ఓటోమహాశూరుఁడు, రాజతంత్రజ్ఞుఁడు, కీర్తికాముఁడు.

961వ సంవత్సరమునందు రోమక సామ్రాజ్యమునకు చక్రవర్తిగ పోపు ఓటోను సింహాసనాసీనుని చేసెను. అప్పటినుండియు అయిలావ చెలునందు సింహాసనాసీనులైన రాజులు రోమక సామ్రాజ్యమునకు చక్రవర్తులుగ పరిగణింపఁబడుచుండిరి. చక్రవర్తిత్వము జర్మనురాజుల పేరునకు పెద్దదైనను క్రియయందు కష్టములకు కారణముగ నుండెను.

చక్రవర్తులు దక్షిణభాగమునకు పోయినప్పుడు జర్మను సామంత ప్రభువులు స్వాతంత్ర్యాధికారమును పెంచుకొనుచుండిరి. జర్మనుల బలసంపదలు స్వదేశాభ్యుదయమునకై కాక విదేశవిజయములకై వినియోగింపవలసి యుండెను. చక్రవర్తుల విదేశదండయాత్రలు స్వదేశమునందు దుర్బలస్థితికి కారణములు. పోపులకు చక్రవర్తులకు వైరభావ మేర్పడినపుడు పోపుల శక్తిసామర్థ్యములు పరరాజ్యములందే కాక స్వరాజ్యమునందు సయితము భేదభావమును పుట్టించుటకు వినియోగింపఁబడినవి. జర్మనురాజుల రోమక చక్రవర్తిత్వము దేశాభ్యుదయమున కాటంకమైనది, ప్రజాపీడకు కారణమైనది, మతకలహములకు మూలమైనది. ఇంతియె కాక, ఓటో మతాధిపతులకు భూముల నిచ్చి రాజులను చేసెను. ఇది రాజ్యాధికారమునకు విలయము కలిగించెను.

ఓటో 973వ సంవత్సరమునందు మృతి నొందెను. రెండవ ఓటో 983వ సం. వఱకును మూడవ ఓటో 1002 సం. వఱకును నేలిరి. మూడవ ఓటోతో నా రాజవంశము నశించినపుడు రెండవ హెన్రి రాజుగ నెన్నుకొనఁబడెను. రెండవ హెన్రీ కాలమున లారెయినునందు ఫ్లాండర్సునందు తిరుగుబాటులు జరిగెను; పోలులతో మూడు యుద్ధములు సంభవించినవి. వాని తరువాత రెండవ కాన్రాడు 1089వ

విజ్ఞానప్రదంబులై జాతీయపరిణామంబునకును, మానవస్వాతంత్ర్యమునకును సాధనంబులుగ నేర్పడినవి.

ఫ్రెడరికుతో నారంభమైన జర్మనుజాతీయతను ఫ్రెంచి పరివర్తనము పెంచి బలపఱచినది. పదునెనిమిదవ శతాబ్దమంతము నందు యూరపురాజ్యములలో ప్రజలు సామంతుల దౌర్జన్యమునకు బలి యగుచుండిరి. బ్రిటీషు ద్వీపములందు మాత్రము ప్రజలు స్వాతంత్ర్యము గలిగియుండిరి. ఫ్రెంచిపరివర్తనము యూరపురాజ్యములకు విషాదమును పుట్టించినది. ఫ్రెడరికు ఫ్రెంచిరాజునకు యుద్ధారంభమునందు సహాయముచేసెను. కాని నెపోలియను రణరంగమునందు చేరి రాజ్యబీభత్సము చేసినపుడు జర్మను లాంగ్లేయులతో చేరి నెపోలియను నోడించిన యితిహాసము సుప్రసిద్ధము. ఆ సందర్భమునం దాస్ట్రియాచక్రవర్తి రెండవ ఫ్రేన్సిసు జర్మనురాజ్యపదము నందు గల హక్కును వదలుకొనెను. అపుడు జర్మనీ ఆస్ట్రియా రాజ్యములకు చిరకాలబద్ధమైన హాప్సుబర్గుసంతతిపాశబంధము విడి, రెండు సామ్రాజ్యము లేర్పడినవి. ట్యూటనుజాతి రెండు భాగములుగ విభజింపఁబడినది. వర్తమాన సంగ్రామాంతమునం దీరాష్ట్రములు తిరిగి యొక రాష్ట్రముగ నిర్మిత మగుట భగవత్సంకల్పము కావచ్చును.

ఫ్రెంచిపరివర్తనము నాటిన బీజములు పెరిగి యూరపురాజ్యములందు సుస్థిరము లైనవి. నెపోలియను సంక్షోభము వల్లనె జర్మను ప్రజలయందు దేశాభిమాన ముదయించినపుడు జర్మనుజాతీయ నిర్మాణము సాధ్యమైనది. జాతీయనిర్మాణమునకు రాజ్యధర్మము కంటె బలతరంబైన సాధనంబు లేదు. జర్మనుదేశమునందు సామంత రాజులు స్వతంత్రులుగ నుండినపుడు కేంద్రీకృతాధికారమున కవకాశము లేక, బలము చీలి ప్రజాసౌఖ్యమునకును దేశసంరక్షణమునకును ననుపయోగముగ నుండెను. సామంతరాజ్యములు స్వతంత్రరాజ్యాధికారము గలిగియుండెను. రాజ్యములకు సంయోగ మేర్పడి సంయోగపరిపాలనము స్థాపింపఁబడెను. ముప్పది తొమ్మిది సామంత రాజ్యములును చేరి సంయుక్తజర్మనురాజ్యమును స్థాపించినవి. సంయుక్త రాజ్యపు రాజ్యతంత్రము ఫ్రాంకుఫోర్టునందు కూడెడి సభలో నిర్ణయింపబడుచుండెను. ఆస్ట్రియా ప్రతినిధి ఆ సభ కధ్యక్షుఁడు. ఇది జర్మనురాజ్యాంగ నిర్మాణంబునకు మూలబీజముగ నుండెను. జర్మనీయం దుదయించిన ప్రజాప్రబోధమును చల్లార్చుటకై మూడవ ఫ్రెడరికు విలియము రాష్ట్రీయశాసన సభలను నిర్మించెను. కాని వానికి జర్మనుసామ్రాజ్యపాశమును దృఢపఱుపఁజాలినశక్తి లేకుండెను.

1835-వ సం. నందు నిర్మితమైన (జొల్లవరిన్ Zoilpeerein) శుల్కపాశబంధమువలన సంయుక్తపాలనము దృఢతర మైనది. ఆ సంయోగమునం దాస్ట్రియా తప్ప తక్కిన జర్మనురాజ్యములు చేరినవి. నాల్గవ ఫ్రెడరికు విలియము 1840-61 సం.ము ప్రష్యాను పాలించెను. 1848-వ సం. నం దేర్పడిన పరివర్తనమున ప్రజలు రాజ్యాంగ సంస్కరణము నేకగ్రీవముగ కోరిరి. రాజు ప్రజాసంరంభము నుపశమింపఁజేయుటకై జాతీయసభను స్థాపించెను. ఆ సభయం దాస్ట్రియా దక్క తక్కిన రాజ్యముల ప్రతినిధులు గలరు. పత్రికలకు స్వాతంత్ర్య మేర్పడెను. ప్రాతినిధ్యము నిర్ణయింపఁబడినది. న్యాయవిచారణము నందు పంచాయతీ సభలు సమకూర్పఁబడినవి. నిర్బంధప్రాథమిక శిక్షాంకురములు స్థాపితములైనవి. విద్యావ్యాపనమునకు సదుపాయములు కల్పింపఁబడినవి. పరిశ్రమలు వృద్ధిచెంద నారంభించినవి.

జర్మనురాజ్యమునకు ఆస్ట్రియా ప్రతిబంధకము వదలలేదు; చాలినంత బలము గలుగలేదు; ప్రష్యారాజ్యము సామ్రాజ్యమునకు కేంద్రస్థానము కాలేదు. ఫ్రెడరికు విలియమునకు గలిగిన చిత్తవైకల్యమువలన వాని యనుజుఁడు మొదటి విలియము ప్రష్యాకు రాజాయెను. ఆ రాజునకు పుణ్యవశమున బిస్మార్కు మంత్రిగ నేర్పడెను.

పందొమ్మిదవ శతాబ్దమునందు యూరపుఖండమున బిస్మార్కును మించిన రాజనీతిజ్ఞుఁడు లేఁడనుట యతిశయోక్తి గాదు. చంద్రగుప్తునకు చాణక్యునివలె విలియమునకు బిస్మార్కు రాజ్యప్రాప్తికై తోడ్పడెను. బిస్మార్కు ప్రజ్ఞావంతుఁడు, దృఢచిత్తుఁడు, కఠినాత్ముఁడు, రాజసేవాపరాయణుఁడు, దేశభక్తుఁడు. ఆ మంత్రివర్యుఁడు సమయోచితముగ సామదానభేదదండోపాయముల నుపయోగించుచు రుష్యా, ఫ్రాన్సు, ఆస్ట్రియా, ఇటలి, ఇంగ్లాండు మొదలగు రాజ్యములను లాలించుచు బెదరించుచు నోడించుచు జర్మను సామ్రాజ్యమును వ్యాపింపఁజేసి బలపఱచెను.

ఆస్ట్రియా యొక్క యధికారమును, సామంత రాజ్యముల నానాత్వమును జర్మనురాజ్యదుర్బలత్వమునకు గారణములు. ప్రష్యా 1886-వ సం. నందు ఆస్ట్రియాను కోనిగ్రాట్జునొద్ద నోడించి ప్రేగు ఒడంబడికవలన షెల్సువిగు హోల్‌స్టీను దేశములను తన రాజ్యమునం జేర్చుకొనెను. ఈ సంధివలన జర్మనీ యాస్ట్రియాలకుఁ గల సంబంధము సంపూర్ణముగ విడిపోయినది. జర్మనురాజ్యముల నేకభావబద్ధములుగ చేయుటకై 1870-వ సం. నందు ఫ్రాన్సునకును జర్మనీకిని యుద్ధము సంప్రాప్తమైనది. యుద్ధకారణములు బిస్మార్కునిర్మితము లని ప్రతీతి. 1871-వ సం. నందు ఫ్రాన్సు సంపూర్ణముగ నోడింపబడెను. మూడవ నెపోలియను లక్షలకొలంది సైనికులును ఖైదీలుగ చిక్కిరి. 320 కోట్ల రూప్యములను ఆల్సేసు లోరేను దేశములను నిచ్చి ఫ్రాన్సు సంధి చేసికొనెను. విలియము మహావైభవముతో సామంతరాజపరివేష్టితుఁడై ఫ్రాన్సుదేశమునందు వర్సెలు పట్టణమున సంయుక్త జర్మను సామ్రాజ్యంబునకు చక్రవర్తిగ పట్టాభిషిక్తుం డయ్యెను. బిస్మార్కు రెండవ సంకల్ప మీడేరినది. హోహెన్ జొల్లెరిన్ వంశజులు జర్మను సామ్రాజ్యాధిష్ఠాత లైరి. జర్మను సామ్రాజ్యమునకు యౌవనదశ సంప్రాప్తమైనది.

బిస్మార్కు నిరుపమానంబైన బుద్ధివైభవముతో జర్మను సామ్రాజ్యసంపదలను ప్రతిభను నభివృద్ధి చేయుచుండెను. కతిపాత్ము

లకు నిరంకుశాధికారాభిమానము సహజము. రాజ్యతంత్రములందు చతురుపాయములలో ముఖ్యముగ దండోపాయమునందు బిస్మార్కున కభిమానము మెండు. 1871-వ సం. తరువాత జర్మనియందు పరిశ్రమలు వ్యాపించి సంపదలు పెరిగినవి. మతస్వాతంత్ర్యమునకు నిలయమైన జర్మనియందు వ్యక్తిస్వాతంత్ర్యము ప్రబలినది. వ్యక్తిస్వాతంత్ర్యము ప్రజాసభ్యతకు కారణమైనది. నిరంకుశాధికారాభిమాని యైన బిస్మార్కున కీ భావనలు రుచ్యములు కావు. దండోపాయముచేలన ప్రజాసభ్యత్వ వాదులను సంహరింపఁదలపెట్టెను.

అపుడు స్వాధికారాభిమానమునందు బిస్మార్కునకు సాటివచ్చిన రెండవ విలియము చక్రవర్తి జర్మనురాజ్యరంగమునందు ప్రవేశించెను. స్వాధికారప్రియులైన యిరువురకు పొందు పొసఁగుట కష్టము. చక్రవర్తి మతము నెగ్గినది. ధర్మాధర్మములను తెలిసికొనక హోహెన్ జొల్లెరను వంశాభివృద్ధికని జర్మను సామ్రాజ్యాభివృద్ధికని యనవరతము తన జీవితము ధారవోసిన మంత్రిపుంగవుఁడు 1890 సం. సంగు మంత్రిత్వమును నిర్బంధముమీఁద మానుకొనెను.

1872-వ సం. నుండియు ఫ్రాన్సునకు జయించిన దేశము జర్మను సామ్రాజ్యమునందు నూతనయుగ మేర్పడెను. నూతనాదర్శములు తెలియవచ్చినవి. నూతనోత్సాహము వ్యక్తమైనది. విజయము నతిసులభముగ రుచిచూచిన జర్మనులకు విజయాపేక్షాపాలనదాశ యేర్పడినది. నష్టపూరణమునకై ముట్టిన 400 కోట్ల రూప్యములు ధనలోభమును పుట్టించినవి. ధనలోభమునకు రాజ్యలోభము జతపడినది. జర్మనులు తలంచినట్లు ఫ్రెంచిరాజ్యము చెడక యతిత్వరితముగ కోలుకొనినది. జర్మనులు విజయాకాంక్షతో సమరసన్నాహములు చేయఁగడంగిరి. ఇటలీ ఆస్ట్రియా దేశములతో సంధి చేసికొనిరి; విజయాదయసంబునకై సంపూర్ణంబైన విశ్వాసముతో చక్రవర్తి, మంత్రి, యోధులు, విద్వాంసులు, కవులు, మతబోధకులు, సామాన్యులు అందఱును నిరీక్షింపుచుండిరి. పాఠశాలలు, నాటకశాలలు కోటలు, శిబిరంబులు సమస్త విజయధ్వనులతో పిక్కటిల్లుచుండెను.

పందొమ్మిదవ శతాబ్దము ప్రారంభమున జర్మనీదేశమునందుఁ గలిగిన భావపరివర్తనమువలన జర్మనుజాతీయ వ్యక్తత బలపడినది. పందొమ్మిదవ శతాబ్దమంతమునందు వ్యక్తివ్యక్తత బలపడ నారంభమైనది. ట్రీష్కి నీషి మొదలగు తత్త్వజ్ఞులు వ్యక్తిజీవనమే సంఘజీవనమునకు కీలకమని బోధించిరి. వ్యక్తిప్రకర్షణమునకును జాతీయప్రకర్షణమునకును ననుసంధాన మేర్పఱుపఁబడినది. కెయిజరునందు జర్మనువ్యక్తియు జర్మను జాతీయతయు మూర్తిభవించినవి. జర్మనుజాతీయ బలమును స్థాపించిన బిస్మార్కునకు లోకవ్యాప్తంబైన సామ్రాజ్య నిర్మాణమునందు విశ్వాసము లేదు. కెయిజరునకును వాని యనుచరులైన బర్ణహార్డి మోల్ట్కే మొదలగు దేశాభిమానులకును గలదు. లోక సామ్రాజ్యప్రాప్తికై కెయిజరు జర్మనుసామ్రాజ్యసంపదలను వినియోగింప నుపక్రమించెను. సుశిక్షితమైన సైన్యము, యుద్ధనౌకాదళము నిర్మింపఁబడెను. యుద్ధోపకరణములు విపరీతముగ నిర్మింపఁబడెను. పరిశ్రమలు వృద్ధిచేయఁబడెను. జర్మనుల శాస్త్రజ్ఞానము పదార్థనిర్మాణములకును, మారణసాధననిర్మాణములకును వినియోగింపఁబడినది. సకలరాజ్యములందును జర్మనులు ముష్టిప్రహారముల నుపయోగించుటకు సంసిద్ధులై యుండిరి.

అన్ని యుగములందును లోకకంటకులకు ముప్పు తప్పక కలుగుచుండెను. కెయిజరు దురాశ మితి మీఱినది. జర్మనుల క్షాత్రభావనిర్బంధనము లోకసంక్షోభమునకు కారణమైనది. యూరపు రాజ్యములందు సైన్యములు, సైన్యోపకరణములు, యుద్ధనౌకలు, యుద్ధవిమానములు సకలభాగములను నావరించినవి. ప్రష్యారాజు లిట్టి భావవ్యాపనమునకు కారకులు. క్షాత్రదౌర్జన్యసంహారము చేసి శాంతిని స్థాపించుటకై బ్రిటిషుసామ్రాజ్యము యుద్ధమునందు చేరినది. సామ్రాజ్యాంతర్గతమైన భారతఖండమును చేరినది. భారతయోధులు విజయాకాంక్షతో యుద్ధము చేయుచున్నారు.

జర్మను సామ్రాజ్య విస్తీర్ణము	చతురపు మైళ్లు	208,780
ప్రజాసంఖ్య		64,925,993
ఆదాయము 1913 లో	సవరనులు	178,869,935
వ్యయము	,,	178,869,935
సైన్యబలము		5,400,000

యుద్ధమునకు ముందు జర్మను అధినివేశముల

విస్తీర్ణము	చతురపుమైళ్లు	1,131,489
ఆదాయము	సవరనులు	2,886,500
వ్యయము	,,	6,054,500
జనసంఖ్య		12,969,300

పాలనము సంయుక్తపాలనము. శిష్టుల సభ, ప్రజల సభ రెండు సభలు గలవు.

తే. ఈసునకుఁ బ్రీతికరంబులై యొసఁగునట్టి
అష్టవిధపుష్పములను నీ వతులభక్తిఁ
బొందుమీ వానిచే దేవుఁ బూజఁ జేయఁ
దగదు సమరుండు తనయును దాన మనస !

NIETZSCHE



కీర్తిశేషుడయిన నీష్కీ. జర్మను తత్వశాస్త్రజ్ఞుడు

TREITSCHKE



కీర్తిశేషుడయిన ట్రీష్కీ. జర్మను చరిత్రకారుడు

VON MOLTKE




గతించిన వాన్ మోల్కీ. జర్మను సైన్యనిర్మాత

HERR VON JAGOW



హెర్ వాన్ జాగో. ప్రకృత జర్మను విదేశాంగమంత్రి

CROWN PRINCE OF GERMANY



జర్మనీ యువరాజు

VICE ADMIRAL INGENOHL



వైస్ అడ్మిరల్ ఇంగినోల్. జర్మను యుద్ధనౌకా సేనాధిపతి

ADMIRAL VON TIRPITZ




వాన్ టిర్పిట్జ్. జర్మను యుద్ధనావాంగ మంత్రి

CAPTAIN VON MULLER



ఎమ్డెన క్రూయిజరుకు కప్తాను వాన్ ముల్లర్




బ్రిటీషు సామ్రాజ్యము

సుఖదుఃఖములు జయాపజయములు కలిమి లేములు కర్మఫలసంజాతములు నైవానేసములు. లోకమునందు వ్యక్తులకు జాతులకు దశాభేదము లనంతములు. అట్లాంటిసు లెమూరియా సామ్రాజ్యము లంతరించినవి. అస్సిరియనులు గ్రీకులు రోమనులు దిగ్విజయముచేసి మహాసామ్రాజ్యములను స్థాపించిరి. కాని లోకచరిత్రమునందింత పటుకును బ్రిటీషు సామ్రాజ్యమును బోలిన మహాసామ్రాజ్యము గానరాదు. వైశాల్యమునందును, వైభవమునందును, పరిపాలనమునందును, ప్రతిభయందును, ధర్మసంరక్షణమునందును బ్రిటీషు సామ్రాజ్యము భూత వర్తమాన సామ్రాజ్యములందు సాటిలేనిది. సామ్రాజ్యము భూతలమునందంతటను నాల్గవభాగము నాక్రమించి వ్యాపించి యుండుటవలన దానియందు సూర్యుం డస్తమింపఁడు. సామ్రాజ్యసంపదలకు మితిలేదు. ఇది ప్రజాపరిపాలనా నిర్మాణములకు మాతృస్థానము; గౌరవసన్మానములకు ప్రమాణముగ నెన్నఁదగినది. ఈ సామ్రాజ్య చరిత్రమును సంక్షేపముగ నైనను నీ సంచికయందు ప్రకటించుట యలవిగాని పని. బ్రిటీషు సామ్రాజ్య చరిత్రమును వ్రాయవలయు ననిన మూఁడు నాలుగు వందల యేండ్ల లోక చరిత్రమును వ్రాయఁబూనుటయై యుండును. మఱియు బ్రిటీషు సామ్రాజ్య చరిత్రము కొంతయైనను విద్యావంతులకు తెలిసియున్నది. ఇచట బ్రిటీషు సామ్రాజ్యములోని భిన్నభాగముల వైశాల్యాది విశేషాంశములు మాత్రము తెలుపఁబడును.



బ్రిటీషు సామ్రాజ్య సైన్యము



బ్రిటీషు యుద్ధనౌక

బ్రిటీషు సామ్రాజ్యమునకు మాతృస్థానము బ్రిటీషుద్వీపములు. వానియందు ఇంగ్లాండు స్కాట్లాండు ఐర్లాండు చేరియున్నవి. వాని సంక్షేపచరిత్ర యాంధ్ర భాషయందు ప్రకటింపఁబడియున్నది.

సామ్రాజ్య భాగములయొక్క విస్తీర్ణము జనసంఖ్యయు వ్యాపారమును

దేశము	విస్తీర్ణము	జనసంఖ్య	దేశము	విస్తీర్ణము	జనసంఖ్య
బ్రిటీషు ద్వీపములు	1,21,377	4,64,07,037	మధ్యఅమెరికా	8,600	50,000
యూరపు	121,512	458,78,500	వెస్టు ఇండీసు	12 500	1,730,000
ఆసియా	2,187,550	323,158,000	దక్షిణఅమెరికా	97,800	3,14,000
ఆఫ్రికా	3,618,215	49,458,150	ఆస్ట్రేలేషియా	3,211,685	6,210000
ఉత్తరఅమెరికా	3,893,020	7.458,000	మొత్తము	1,3,1,53,685	43,42,86 650

ఖండములలోని రాష్ట్రములు	ఎట్లు లభించినది	సంవత్సరం	చతురపు మైళ్లు	జన సంఖ్య	ఎగుమతులు	దిగుమతులు
యూరపు					పౌ.	పౌ.
సంయుక్తరాష్ట్రము	మాతృదేశము	—	121,090	45,500,000	714,650,000	599,000000
మాను ద్వీపము	,, ...	—	230	50,000	—	—
చానలు ద్వీపములు	,, ...	—	70	97,000	—	—
మాల్టా గోజా	సమాధానము మీఁద నిచ్చివేయఁబడి	1814	120	211,000	2,620,000	980,000
జిబ్రాల్టరు	,, ,, [నది	1713	2	20,000	826,000	24,000
ఆసియా						
హిందూదేశము	జయింపఁబడినది.	1757 1897	1,900,00	315,000,000	152,000,000	171,000,000
సింహళము	సమాధానము మీఁద నిచ్చివేయఁబ	1801	25,50	4,100,000	12,500,000	13,500,000
స్ట్రెయిట్ సెట్టిల్మెంటులు	,, ,, [డినది	1785 1909	1,660	700,000	45,000,000	38,000,000
సంయుక్తమలయా రాష్ట్రములు	,, ,, ...	1874,1888	27,700	1,000,000	12,000,000	22,000,000
ఇతరమలయా రాష్ట్రములు	,, ,, ...	1909	14,200	800,000	—	—
హాంగ్ కాంగు	,, ,, ...	1842-1906	390	410,000	—	—
వీహైవాయి	,, ,, ...	1898	300	160 000	—	—
ఉత్తరబోర్నియో	ఇచ్చివేయఁబడినది	1877	31,100	201,000	1,100,000	1,300,000
బ్రూనెయి	సమాధానము మీఁద నిచ్చివేయఁబడి	1888	4,000	30,000	—	—
సరవాక్	రక్షణార్థము చేరనది. [నది.	1888	50,000	650 000	800 000	1.000,000
సైప్రసు	సమాధానము మీఁద నిచ్చివేయఁబడి 1911-లో కలుపుకొనఁబడినది. [నది	1878	3,600	275,000	700,000	790,000
ఆఫ్రికా						
కేపురాష్ట్రము	సమాధానము మీఁద నిచ్చివేయఁబ	1814	277,000			
నేటాలు	కలుపుకొనఁబడినది. [డినది	1843	35,100	5,100,000		
ట్రాన్సువాలు	,, ,, ...	1900	110,400			
ఆరంజి ఫ్రీస్టేటు	,, ,, ...	1900	50,400			
బసుటోలాండు	,, ,, ...	—	10,300	350,000	39,000,000	63,000,000
బెచ్వానాలాండు	,, ,, ...	1895	275,000	126,000		
రొడీసియ	,, ,, ...	1889	450,000	1,750,000		
గాంబియ	సమాధానము మీఁద నిచ్చివేయఁబడ	1807	4,000	146,000	756,000	785,000
గోల్డు కోస్టు	,, ,, [నది.	1672	80,000	1,400,000	4.025.000	4,307,000
సియెరాలియోను	,, ,, ...	1787	31,000	1,100,000	1,400,000	1,500,000
ఉత్తరనైజీరియ	,, ,, ...	1891	255,700	10,000,000	6,500,000	6,100,000
దక్షిణనైజీరియ	,, ,, ...	1891	78,000	7,000,000		
సోమాలిలాండు	,, ,, ...	1884	68,000	300,000	250,000	215,000
తూర్పుఆఫ్రిక	,, ,, ...	1888	182,000	4,000,000	1,850,000	1,200,000
ఉగండ	,, ,, ...	1894	223,500	2,500,000	630,000	400,000
జాంజిబారు	,, ,, ...	1890	1,020	200,000	1,000,000	1,100,000
న్యాసలాండు	,, ,, ...	1891	300,000	1,000,000	280,000	175,000

ఖండములలో నిరాష్ట్రములు	ఎట్లు లభించినది	సంవత్సరం	చతురపు మైళ్లు	జన సంఖ్య	ఎగుమతులు	దిగుమతులు
ఈజిప్టు	ఆక్రమించుకొనబడినది.	1882	400,000	12,000,000	28,000,000	29,000,000
సుదాను	జయింపబడినది.	1898	1,000,000	2,000,000	—	—
మారిషసు	,, ఇచ్చివేయబడినది.	1810-1814	720	370,000	2,300,000	2,500,000
సిచిలీసు	సమాధానమువిూఁద నిచ్చివేయబడినది.	1811	150	23,000	78,000	110,000
ఆసెన్షను	ఆక్రమించుకొనబడినది.	1815	40	150	—	—
సెయింటు హెలీన	జయింపబడినది.	1673	47	3,500	12,000	6.000
అమెరికా						
ఒంటారియో	జయింపబడి ఇచ్చివేయబడినది.	1759-1763	407,250			
క్విబెకు	,, ,, ...	1759 1763	706,850			
నోవాస్కోషియా	,, ,, ...	1627-1713	21,500			
న్యూబ్రన్సువికు	సమాధానమువిూఁద నిచ్చివేయబడినది.	1763	28,000			
ప్రిన్సుఎడ్వర్డు ద్వీపము	జయింపబడినది.	1745-1763	2,200			
బ్రిటీషుకొలంబియ	అధినివేశింపబడినది.	1670	355,900	7,200,000	140,000,000	79,000,000
మెనిటోబా	,, ...	1813	251,900			
ఆల్బర్టా	,, ...	1670	255,300			
సస్కాచెవాను	,, ...	1670	251,700			
పశ్చిమోత్తరరాష్ట్రములు	,, ...	1670	1,250,000			
న్యూఫౌండ్లాండు	సమాధానమువిూఁద నిచ్చివేయబడినది.	1583	40,000	240,000	2,700,000	2,400,000
జమెయిక	జయింపబడినది.	1655	4,200	850,000	3,050,000	2,710,000
బాహామ్సు	అధినివేశింపబడినది.	1629	4,400	56,000	358,000	276,000
లీవరు ద్వీపములు	,, ...	1623-1659	750	140,000	640,000	503,000
విండ్వర్డు ద్వీపములు	ఇచ్చివేయబడినది.	1763-1783	510	200,000	800,000	800,000
బార్బొడాసు	అధినివేశింపబడినది.	1605	170	196,000	1,460,000	1,086,000
ట్రినిడాడు,టోబాగో	జయింపబడినది.	1797	1,860	330,000	4,700,000	4,500,000
బ్రిటీషు గ్వయానా	జయింపబడి ఇచ్చివేయబడినది.	1803-1814	90,300	310,000	1,700,000	1,577,000
బ్రిటీషు హాండురాస్	,, ...	1798	8,600	40,500	700,000	550,000
బర్మ్యూడా	అధినివేశింపబడినది.	1612	20	19,000	637,000	117,000
ఫాక్లాండు ద్వీపములు	సమాధానమువిూఁద నిచ్చివేయబడినది.	1771	6,500	3,240	100,000	620,000
దక్షిణజార్జియ	,,	1771	1,000	—	—	—
ఆస్ట్రేలేషియా						
న్యూసౌతువేల్సు	అధినివేశింపబడినది.	1788	310,400	1,650,000		
విక్టోరియ	,, ...	1832	88,000	1,320,000		
దక్షిణఆస్ట్రేలియ	,, ...	1836	904,000	409,000	78,000000	80,000,000
క్వీన్సులాండు	,, ...	1824	670,500	606,000		
టాస్మానియ	,, ...	1803	26,220	191,000		
పశ్చిమఆస్ట్రేలియ	,, ...	1828	976,000	282,000		
న్యూజిలాండు	,, జయింపబడినది.	1845	105,000	1,050,000	31,000,000	22,000,000
ఫిజి	స్వదేశీయులచే ద్వయుడు ప్రతిగ్రహింపబడినది	1874	7,500	130,000	950,000	1,060,000
పాపువ	కలుపుకొనబడినది	1884	90,540	360,000	—	—
పసిఫికు ద్వీపములు	సమాధానమువిూఁద నియ్యబడినది	1893-1906	12,500	200,000	350,000	300,000

సర్వియా చరిత్రము

ప్రాచీనగాథ

ప్రస్తుత యూరోపామహాసంగ్రామమునకు ముఖ్యకారకులుగ నెన్నఁబడుచున్న సర్వియను లీ రాష్ట్రమువారే. బాల్కాను ప్రజ లందఱిలోను సర్వియనులు స్వేచ్ఛాసామర్థ్యములు గలవారు. సర్బు లని పిలువఁబడువా రీ సర్వియారాష్ట్రమునందే గాక తక్కిన బాల్కనురాష్ట్రములలోఁ గూడ ననేకస్థలములందుఁ గలరు. వీ రతిశూరులు. రణ మన్న నత్యుత్సాహము. క్రీస్తుశకము రెండు మూడు శతాబ్దములందు వీరు కార్పేతియన్ పర్వతప్రాంతములనుండి వచ్చి బాల్కానుద్వీపకల్పమునందంతట నక్కడక్కడ ప్రవేశించిరి. వీరు క్రమక్రమముగ వృద్ధియై యాఱవ శతాబ్దము మధ్యమున దక్షిణయూరపు నంతను దోఁచుకొన మొదలుపెట్టిరి. క్రీ. శ. 620-వ సంవత్సరమునందు హెరాక్లియ సను గ్రీసు చక్రవర్తి సర్బులను డాన్యూబునది దాఁటి కుడిగట్టున నున్న దేశము నాక్రమించుకొనునట్లు ప్రోత్సాహపఱచెను. వా రట్లే ద్వీపకల్పమునందలి పశ్చిమభాగము నాక్రమించుకొని క్రమక్రమముగ నిప్పటి మాంటినీగ్రోను గూడ చేర్చుకొనిరి; ఈ విధముగ క్రీ. శ. 650-వ సం. నాఁటికి బాల్కాను రాష్ట్రములో చాలభాగమును వశపఱచుకొనిరి; అప్పటి గ్రీకు చక్రవర్తికి కప్పము కట్టుచు, ఆయనకు నామమాత్రమున లోఁబడియుండిన స్వతంత్రప్రభుత్వమును గలిగియుండిరి. అప్పటి సర్బుల రాజుల పేర్లంతగ తెలియరాకున్నవి. 830-వ సం. లో వాయిస్లా వనునతఁడు రాజ్యము చేయుచుండెను. సర్బు లతిస్వాతంత్ర్యేచ్ఛ గలవారగుటచే వారి యంతశ్శృంఖలవా రొకనాయకునిచే నడుపఁబడనేరక, వారి రాజ్య మంతగ ప్రబలినది గాదు.



కడపట 1143-వ సం. లో స్టైఫెన్ నిమాన్జా యనునతని ప్రభుత్వమువఱకును తమ జాతీయలక్షణమునకు తగిన కులీనప్రభుత్వమునే కలిగియుండిరి. తూర్పు దేశములలో రాజకీయజీవనముతోఁబాటు మతజీవనము గూడ మిశ్రమమయి యుండును గావున సర్బులకు మతాభిమానము హెచ్చుగ నుండెడిది. కాన్స్టాంటైన్ మెతోడియస్ అను మతబోధకులు వీరికి ప్రచారకులైరి.

తొమ్మిదవ శతాబ్దము నడుమ సర్బుల కధ్యక్షుఁడగు రడోస్లావ్ అనునతఁడు క్రైస్తవమతమును స్వీకరించెను. అతని తరువాతి రాజును క్రైస్తవమునే స్వీకరించుటచే, క్రమక్రమముగ ప్రజ లందఱు క్రైస్తవు లయిరి. క్రైస్తవమతప్రచారముతో పాటు నాగరకత గూడ వ్యాపించి, సర్బులకు సహజమై యుండిన క్రూరలక్షణము లనేకము లంతరించెను గాని, యుద్ధాసక్తి మాత్రము వీరిని విడువమిచే, తమ ప్రాంతములం దున్న బల్గేరియారాష్ట్రముతోను తుర్కీతోడను వీరు తఱచుగ పోరాడుచుండిరి. వీరి యంతఃకలహములవలన, గ్రీకు చక్రవర్తి యిదివఱ కుండిన యాటోమన్ రాష్ట్రము నంతటి నాక్రమించుకొనఁగలిగెను. తొమ్మిదవ శతాబ్దము చివర భాగములో నీ రెండు దేశములకు తఱచుగ పోరు సంభవించుచుండెను. ఒక్కొకసారొక్కొకరు రెండవవారిని జయించుచుండిరి. ఈ రీతి నుభయులును దుర్బలు లగుటచే తురుష్కులు వీరిని లోఁబఱచుకొనుట తటస్థించెను

సిమియన్ బల్గేరియా రాజుగ నుండినపుడు సర్వియనులకు చాల కష్టములు కలిగెను. సర్వియనులు బల్గేరియావారికి లోఁబడి యుండవలసివచ్చెను. బల్గేరియా రాజ్యముయొక్క ప్రథమదశలో సర్వియా పేరైనను లేకుండెను. పిమ్మట బల్గేరియా రాజు సిమియన్ చనిపోయెను. బల్గేరియాస్థితి తగ్గుచుండెను. సెస్లావు, బల్గేరియాలో ఖయిదీగ నుండిన పాల్ బ్రాంకోవిక్ అను సర్వియా రాజు పుత్రుఁడు. ఈతఁడు ఖయిదునుండి తప్పించుకొని గ్రీకుచక్రవర్తిని సమీపించి, బల్గేరియాపై దండెత్తుటకు తనకు సహాయము చేయ వేఁడెను. మొదటినుండియు బాల్కానురాష్ట్రములలో నొకదానిపై నొకదానిని పురికొల్పి తాను లాభము నొందుట గ్రీసునకు సహజమే కావున తత్క్షణమే చక్రవర్తి యంగీకరించెను. వెంటనే, సెస్లావు సర్వియా ప్రవేశించి చెదరియున్న సర్బుల నందఱను సమకూర్చుకొని గ్రీకుచక్రవర్తి సాయముతో సర్వియాలో నుండిన బల్గేరియనులను పాఱఁదోలెను. క్రీ.శ. 905-వ సం. మొదలు 11-వ శతాబ్దము ప్రారంభమువఱకు సర్వియా స్వేచ్ఛగ నుండి తిరిగి 1015-వ సం. లో బల్గేరియాకు లోఁబడిపోయెను. మరల 1040-వ సం. లో స్వాతంత్ర్యము పొంది స్టైఫెన్ నిమాన్జా రాజు కాలమున, అనఁగా 1143-1149 సం. లలో సర్వియా యభివృద్ధి చెంద మొదలిడెను. ఈయన 1169-వ సం. లో బాస్నియాను గూడ సర్వియాకు చేర్చెను; సామంత రాజులను వశపఱచుకొనెను. కాని నామమాత్రమునకైనను తనపై నున్న గ్రీకుచక్రవర్తి యధికారమును తప్పించుకొనలేక పోయెను.

పిమ్మట కాన్స్టాంటినోపిలులో మాన్యుయల్ కోమ్నెనస్ అను రాజును దర్శించి తన విధేయతను చూపి, వెనీషియనులపై తాను సహాయము చేసినందులకై, సర్వియాకును మాంటినీగ్రోకును

నడుమ నున్న, యిప్పుడు నోవాబజా రని పిలువఁబడు, రాస్కియా జిల్లాను ప్రతిఫలముగ సంపాదించెను. 1180-వ సం. లో మాన్యుయల్ రాజు చనిపోయి కాన్‌స్టాంటినోపిలు బలహీనముగ నుండినపుడు నిమాన్జా తన రాజ్యమును వృద్ధిపఱచుకొనుటకు మంచి సమయ మనుకొని నిశ్చని తన రాజ్యమునకు చేర్చుకొని ప్రెష్టినాను తనకు ముఖ్య పట్టణముగ చేసికొనెను. ఇప్పు డితని రాజ్యము మునుపటికి రెండింత లాయెను. ఇంతటితో తృప్తి నొందక 1185-వ సం. లో గ్రీకు రాజునకు కప్పము కట్టుటను నిరాకరించి నిమాన్జా తన స్వాతంత్ర్యమును ప్రకటించెను. ఈతని ప్రభను తగ్గించుటకై గ్రీకు రాజు చేసిన ప్రయత్నములు విఫలము లగుటచే, అతఁ డతనితో సంధి చేసికొనవలసినవాఁ డాయెను. నిమాన్జా గ్రీకు చక్రవర్తికి సమానునిఁగ మారెను. అతని కుమారునకు చక్రవర్తి కూఁతు నిచ్చి వివాహము చేయుటచే సర్వియా స్వాతంత్ర్య మంగీకరించిన ట్లాయెను. నిమాన్జా యింతటితో కూడ తృప్తి నొందక అప్పటి జర్మను చక్రవర్తిగ నుండిన ఫ్రెడరిక్ బార్బరోజాతో స్నేహము చేయఁదలపెట్టెను. ఆయన క్రూసేడుయుద్ధము నిమిత్తము చేయనుండిన ప్రయాణములో తన దేశముగుండ మార్గమును ఆ సమయమున విశ్రమించుటకు మంచి పట్టణమును నొసంగెద నని రాయబారి నంపెను. సర్వియా యెక్కడ నుండినదియు తెలియని యక్కాలమున నీ వార్త వచ్చుట జర్మనీలో మిక్కిలి యద్భుతముగ నుండెను. నిమాన్జా పిలుపు ప్రకారము బార్బరోజా సర్వియాకు ముఖ్యపట్టణ మగు బెల్గ్రేడులో వచ్చి దిగెను. ఇరువురు రాజులును స్నేహభావమును వెలిపుచ్చుకొనిరి. పిమ్మట నిమాన్జా ప్రపంచవిషయములకు విముఖుఁడై 1195-వ సం. లో తన కుమారునకు సింహాసనము వదలి అతాస్ పర్వతమునీఁద మఠము నొకదాని నేర్పఱచుకొని యయిదు సంవత్సరములకు పిమ్మట సమియన్ అను పేరుతో మరణించెను—మతగురు వాయెను.

అతని చిన్న కుమారుఁడు సావా ఆ పర్వతము మీఁదనే పవిత్రత నొంది మతగురు వాయెను. పిమ్మట తన యన్నయగు స్టెఫెన్ యొక్క సింహాసనాధిష్ఠాన కాలమునందు తన చేతితో నతని శిరముపై కిరీటము పెట్టెను. అప్పటినుండి తూర్పు రాష్ట్రములలో సర్వియా యొక్క మతాధిక్యత హెచ్చెను. మొత్తముమీఁద స్టెఫెన్ తాను రాజ్యము చేసిన 25 సం.ల కాలములో నొకసారియైన యుద్ధమునకు దిగక శాంతిని స్థాపించి దేశమం దంతటను విద్యాలయములను దేవాలయములను నెలకొల్పెను. మొట్టమొదట నాణెములీతని కాలములోనే ముద్రింపఁబడెను. బల్గేరియాతోడను గ్రీకు చక్రవర్తితోడను సఖ్యము చేసికొని సర్వియా గౌరవమును హెచ్చించెను. గ్రీకుచక్రవర్తి కాన్‌స్టాంటినోపిలు సింహాసనమునకు వచ్చినపుడు, సర్వియా డాల్మటియా బాస్నియాలకును సమీపపు జిల్లాలకును స్టెఫెన్ రాజని యతఁ డొప్పుకొనెను. కాని దేశమునం దెంత శాంతి యున్నను డాల్మటియా బాస్నియాలను చేర్చుకొనుట హంగేరియా రాజగు రెండవ ఆండ్రూ యొక్క విరోధమునకు కారణ మయ్యెను. నడుమ నెన్ని యంతరాయములు కలిగినను, ఆరవ స్టెఫెన్ కాలములో సర్వియా ప్రభ హెచ్చియే యుండెను.

పదునాల్గవ శతాబ్దము నడుమ తురుష్కులు ప్రబలియుండుటచే గ్రీకురాష్ట్రవ్యాపకమున కాటంకము కలిగెను. అందుచే గ్రీకు రాజు స్టెఫెన్‌కు సైమొనిస్ అను తన కూఁతు నిచ్చి వివాహము చేసి యాతని మిత్రునిఁగ చేసికొనెను. ఇందువలన 1303-వ సం. లో సర్వియారాజు తన మామ పక్షమున తురుష్కులపైకి దండు వెడలి వారిని యోడించెను. పదునెండవేల్లకు పిమ్మట తిరిగి సర్వియనులు థ్రేసులో ప్రవేశించి తురుష్కులను సముద్రము పర్యంతము లేకుండఁ జేసిరి. ఈ సందర్భమున బల్గేరియనులు సర్వియాపైకి వచ్చి యోడిపోయి సర్వియా ప్రభను మఱింత హెచ్చించిరి. పిమ్మట 1330-వ సం. లో బల్గేరియాశక్తి తగ్గిపోయి యొక భాగమువఱకును సర్వియా యధికారము క్రిందికి వచ్చెను. పది పదునొకండవ శతాబ్దములలో బల్గేరియనులు సర్వియాపై కలిగియుండిన యధికారము తిరిగి యిపుడు పదునాల్గవ శతాబ్దములో సర్వియాకు బల్గేరియాపైఁ గలిగెను.

సర్వియా స్టెఫెన్ డ్యూసన్ కాలమున నత్యున్నతదశయం దుండెను. డ్యూసన్ పేరు తరతరములవఱకును పేర్కొనఁబడుచుండెను. 1885 వ సం. లో కింగ్ మైకేల్ అను సర్వియా రాజు బల్గేరియాపై దండెత్తినపుడు గూడ సర్వియా సైనికులు డ్యూసన్ డ్యూసన్ అను సంతోషధ్వానములతో బెల్గ్రేడునుండి వెడలిరి. డ్యూసన్ రాజ్యమునకు వచ్చునప్పటికి పదునారేండ్లవాఁడే యయినను అప్పటి బల్గేరియాపై యుద్ధములో తాను స్వయముగ నొక సేనను నడపి బల్గేరియా రాజ్యమును ధ్వంసము చేసెను. బల్గేరియా రాజును స్వహస్తముతో చంపెను. డ్యూసనుతో పోల్చుటకు శక్తిసామర్థ్యములం దొక నెపోలియను మాత్రము సరిపోవును. సర్వియా రాజ్యమునకు యేజియన్ సముద్రములోనికి దారి యుండుట డ్యూసనున కవసరముగ తోఁచెను. పిమ్మట టర్కీవారికిని గ్రీకువారికిని కలిగిన కలహములో దీని నితఁడు సాధించెను. ఈ కలహములో నితనికి చాల దేశములు చేకూరుటయే గాక బల్గేరియా సయితము మితని యధికారముక్రిందికి వచ్చెను. వేయేల, యించుమించు బాల్కను రాష్ట్ర మంతయు నితని క్రిందనే యుండెను.

దేశమునందు శాంతి స్థాపించినతోడనే డ్యూసన్ చట్టములు వ్రాయుటకు మొదలుపెట్టెను; వర్తకము ప్రబలుటకై యనుకూలమయిన చట్టములను కల్పించెను. ఏ వర్తకుఁడైనను ప్రొద్దు గ్రుంకిన యొక యూరి చెరవపు దరిని కాపాడ సౌకర్యము మున్నగు వసతులు కలుగఁజేయుట గ్రామాధికారికి విధిగ చేసెను.

ఇది యిట్లుండ తురుష్కులు యూరపులో ప్రవేశించిరి. వారిని వెనుకకు త్రోలుటకై 80,000 సైనికులతో డ్యూసన్ బయలుదేఱి కాన్‌స్టాంటినోపిలు ప్రవేశించి విజయము సిద్ధముగ నుండఁగ, జ్వరము వచ్చి 1386-వ సం. డిసెంబరు 18-వ తేదిని చనిపోయెను.

ఇతనితో నితని రాజ్యము కూడ క్షీణదశకు దిగఁ

జొచ్చెను. డ్యూసను ఒక్కొకటిగ జయించిన దేశముల నన్నిటి నొక్కసారిగ నెవరును వాని తీసికొనిరి. తురుష్కరాజు అమురాత్ అనువాఁడు 1360-వ సం. ఏడ్రియనోపిలును వశపఱచుకొని తన ముఖ్యస్థానముగ చేసికొనెను. సర్వియా రాష్ట్రాధికారులు తమ రాజు యొక్క యాశక్తతను చూచి తమ తమ యధికారములను మాత్రము బలపఱచుకొన మొదలుపెట్టిరి. అందఱును సామంతరాజు లైరి. డ్యూసన్ చనిపోయిన పది సంవత్సరములలోనే యతని రాజ్య మంతయు ఛిన్నాభిన్న మయిపోయెను.

తురుష్కులు క్రమక్రమముగ సర్వియాపైకి వచ్చిరి. సర్వియా రాజ్యమున నైకమత్యము లేకుండుటచే వారి నెదిరింపలేక, కొందఱు మాంటినీగ్రోకును, కొందఱు హంగేరీకిని పారిరి. మఱికొందఱు అప్పటికింకను తురుష్కులచే నాక్రమింపఁబడని బాస్నియాకు చేరిరి. కొసోవా యుద్ధములో జయము నొందినను తురుష్కులకు కూడ చాల నష్టము సంభవించియుండుటచే వారింతట నుండి యాత్రలు మాని సర్వియా రాజు తమకు లొంగినవాఁడని యెంచుకొని యూరకుండిరి.


ఆస్ట్రియనులును సర్వియనులును పాబ్లా యుద్ధములో పోరిన విధము

పిమ్మట 1413-వ సం. లో మూసా యను తురుష్కరాజు సర్వియాపై దండెత్తి సర్బుకాబయలులయందు సర్వియనుల నోడించి మఱికొంత దేశము నాక్రమించుకొనెను. 1440-వ సం. లో సర్వియా యంతయు తురుష్కుల స్వాధీనమయి వారి ప్రతినిధి పరిపాలనము క్రింద నుండెను. పిమ్మట బాస్నియా రాజు చనిపోవుటచే నదియు గూడ తురుష్క సామ్రాజ్యములో చేర్చుకొనఁబడెను. మాంటినీగ్రోలో నుండువారును హంగేరీకి పారిపోయినవారును తప్ప, తక్కిన సర్బులందఱును తురుష్కులకు తలయొగ్గినవారయిరి.

ఈ విధముగ మహోన్నతదశ నొందిన సర్వియా ధ్వంసమయి పోయెను; రాజకార్యములందే కాక మతవిషయములందుఁ గూడ కలిగిన యభిప్రాయభేదములచే, నైకమత్యము చెడి యధోగతిపాలయ్యెను. సర్బులు గ్రీకుచర్చిమతస్థులు, హంగేరిలోనివారు కాథొలిక్కులు. ఉభయులకును గల మతభేదము వీరి నింతవఱకు తెచ్చెను.

తురుష్కుల పరిపాలనము

1459-వ సం. లో సర్వియా తురుష్కుల స్వాధీనమై తురుష్కుల నిరంకుశాధికారములో నుండెను. పారంపర్యముగ వచ్చుచున్న సర్బియన్ ప్రముఖుల భూములు తీసికొనఁబడి, విచ్చలవిడిగ పంచిపెట్టఁబడెను. ఏ సర్బుజాతిమానవుఁడును ఆయుధము ధరింపరాదు. ఎల్లపుడు నాయుధపాణులై యుండెడివారికి దెంత కష్టముగ నుండును! వివాహితులైన దంపతులు పన్ను సంగవలయును. ఇది యిట్లుండ, కొన్ని గ్రామములు స్వయముగ సుల్తాను గారి యాస్తిగ పరిగణింపఁబడెను. కూలి లేమియు నీయకయె ఆ గ్రామస్థులచే కొన్ని దినములు పని చేయించుకొను హక్కు సుల్తానున కుండెను. సర్బులీబాధల నోర్చుకొనుచు నాలుగు శతాబ్దముల వఱకు తురుష్కుల యాధీనములో నుండిరి. ఎన్ని దినము లుండినను స్వాతంత్ర్యము లభించు ననెడి యాశ లేక 37,000 కుటుంబములవారు ఆస్ట్రియా దేశమునకు పోయి యక్కడ నివాస మేర్పఱచుకొనిరి. 1740-వ సం. లో 100,000 మంది మప్యారు వెళ్లి టీసక్ నది ప్రాంతముల నుండిరి. వారు స్వదేశమునందుఁ గల యభిమానముచే తమ పట్టణముల పేర్లనే తా ముండు గ్రామములకు పెట్టుకొనిరి.

బ్రాడొవిక్ అను సర్వియా మహాకవి ఆస్ట్రియా రాజగు రెండవ జోసెఫ్‌ను సర్వియను ప్రజల గౌరవమును నిలిపి, సర్వియా సర్వియనులకు వచ్చునట్లు సహాయముచేయవలయు నని యనేకవిధముల స్తోత్రము చేసెను. ఆస్ట్రియా చక్రవర్తి యాయనపై నభిమానము గలిగి తురుష్కులను బాల్కనురాష్ట్రములలోనుండి తఱిమి

వేయవలయు నని రష్యాచక్రవర్తి యగు కాతొరైన్‌తో సంధి చేసికొని 1788 వ సం.లో తురుష్కులపై యుద్ధము ప్రకటించెను. మూలమూలల నుండిన సర్వియను లందఱును సహకరించిరి. 1789వ సం. లో బెల్‌గ్రేడును పట్టుకొనిరి. బాస్నియా ఆస్ట్రియావారి యధీనమాయెను. ఆల్బేనియా మాసిడోనియాలు గూడ సంసిద్ధముగ నుండెను. పిమ్మట సర్వియాకు వచ్చిరి. తురుష్కులు పలాయనమైరి. సర్వియా దశ బైలుపడినట్లే యుండెను. కాని యింతలో ఆస్ట్రియారాజు మరణించెను. కావున సర్వియా మరల తురుష్కుల యధీనమాయెను.

పిమ్మట కరాజార్జి యను సర్వియా యోధుఁడు 1806వ సం. ఆగస్టు 4వ తేదిని తురుష్కుల నోడించి స్వాతంత్ర్యమును పొందెను. తురుష్కులు సంధి చేసికొనిరి. సర్వియా స్వాతంత్ర్యము నొప్పుకొనిరి. ఇంతటితో తృప్తి నొంది యూరకుండక కరాజార్జి తన రాజ్యవ్యవహారములను చక్కపఱుప మొదలుపెట్టెను. దేశమునందంతటను పాఠశాలలను స్థాపించెను. సర్వియాకు బాహ్యకలహము లంతరించెను. అంతఃకలహములు ప్రబలెను. దేశమునందు రెండు తెగలవా రుండిరి. ఒకతెగవారు రష్యను పక్షపాతులు, మరియొక తెగవారు ఆస్ట్రియను పక్షపాతులు. వీరి నణఁచుటకై కరాజార్జి ప్రజలతో యుద్ధము చేయ మొదలిడెను. ఈ సంక్షోభమును చూచుకొని తురుష్కులు తిరిగి దండెత్తిరి. కరాజార్జి తన స్థానమును పాతిపెట్టి, యాస్ట్రియాకు పోయెను. చాలమంది యోధులు లితనితోడనె యుండిరి. కాని యితనికి వైరియగు మిలోష్ ఒబ్రెనావిక్ అనునతఁడు మాత్రము సర్వియాలోనే పర్వత ప్రాంతములలో దాఁగియుండెను. ఇతఁడు తురుష్కులను ముఖాముఖి నెదిరించుటవలన వారికి కోపము పెరుఁగు ననియు ఇచ్ఛకములవలన ప్రయోజనము కలదని గ్రహించి ఆమార్గము నవలంబించెను. వెంటనే తురుష్కులతో సంధి చేసికొనెను; తురుష్క పక్షపాతివలె నటించెను. హాడ్జిప్రోడాన్ అను సర్వియా యోధుఁడు 1814వ సం.లో తుర్కీవారిపై నెదురుతిరిగినప్పుడతని నణఁచెను. కాని తురుష్కులవలన అపాయము గలుగుట మాత్రము చేసెను. క్రూరుఁడైన తుర్కీ సుల్తాను క్రింద నున్న కొంతమాత్రమును తేనము లేదని తెలిసికొని తా నున్న జల్లెడను వదలి తిరిగి యరణ్యము చొచ్చి కొంత సైన్యము ప్రోగుచేసెను. 1815వ సం. న నెపోలియను యుద్ధములలో రష్యా సర్వియాలు కూడ ఐక్యము కలిగించుకొను నను భయముతో టర్కీ సుల్తాను సర్వియనులతో సంధి చేసికొనెను. కాని మిలోష్ కాలమున తిరిగి సర్వియను లాయుధములు ధరించు హక్కును పొందిరి. పిమ్మట తురుష్కులకు కలిగిన యపజయము లాస్ట్రియాలోనికి వెళ్లిపోయిన కరాజార్జికి తెలిసి యతని కాశ కలిగెను. అతఁడు 1817వ సం. లో తన తావు విడిచి సర్వియాకు చేరెను. కాని సర్వియాలో నిద్దఱు నాయకు లిముడుట కష్టము కావున మిలోష్ ఎటులైనను జార్జిని వధించుటకయి యోచించి, జార్జి తిరిగి సర్వియాకు చేర ననియు అతఁడు తుర్కీ ప్రభుత్వముపై కుట్రలు చేయుచున్నాఁ డనియు టర్కీ సుల్తానుతో చెప్పెను. సుల్తాను జార్జి నెటులయిన చంపింపుఁ డని యాజ్ఞాపించెను. మిలోషు అటులే జార్జిని నిద్రించుచుండఁగ చంపించెను. 1830వ సం. లో మిలోషు సర్వియారాజుగ సుల్తానుచే నొప్పుకొనఁబడెను. కాని యితఁడు కూడ ప్రజలను తురుష్కులకంటె నెక్కుడు క్రూరముగ చూచుటచే ప్రజల కయిష్టుఁ డయ్యెను. ఇతని కుమారుని మరణమునకై ప్రజలు కుట్ర చేసిరి. అందువలన మిలోషు ప్రజానుకూల్యమునకై ప్రజాస్వాతంత్ర్యప్రభుత్వము నొసంగెను. కాని ప్రజలు దీనిని నిర్వహించుకొనునంతటి శక్తి గలవారు కాకుండుటచేతను మిలోషు తన నిరంకుశాధికారము నొక్కసారిగ విడువలేకపోవుటచేతను పరిపాలన కట్టుదిట్టముగ లేకుండెను.

ఈ దశను చూచి యితనిపై సుల్తానునకును నితనికి మిత్రుఁడుగ నుండిన జారునకును ద్వేషము పుట్టెను. జారు సర్వియా తురుష్కులకు లోఁబడకుండునట్లును తన సహాయము లేకుండ నిర్వహించుకొనుట కసాధ్యమయినట్టియు స్వాతంత్ర్యము సర్వియాలోని యంతశ్శాఖలవారికి కలుగునట్లును చేసెను.

మిలోషునకు తర్వాత నతని పుత్రుఁడు నూఁడవ మికెయిల్ అబ్రొనావిక్ రాజ్యమునకు వచ్చెను. ఈతఁడు పాశ్చాత్యదేశముల పట్టణములలో విస్తారముగ నుండియుండుటచే విశాలమైన స్వేచ్ఛాభిప్రాయములు గలిగి ప్రజాధికారమును గౌరవింపసాగెను. బ్రిటీషు పరిపాలనావిధానము శ్లాఘనీయమయినదనియు దానిని సర్వియాప్రజలను భరించుటకు తగిన స్థితికి రాలేదనియు నితని యభిప్రాయము. ఇదివఱకుండిన పదునేడుగురు సభికులు గల సనేటును సవరించుటకు సుల్తాను నుత్తరువు కావలసియుండుటచే దానితోలికి పోక, సుల్తానుతో ప్రసక్తిలేని లాకోర్టుల తీర్పునకు సెనేటు లోఁబడునట్లు చేసెను. ఇరుగుపొరుగుముల నుండి నొప్పవారిని కిందివారిని నెకరీతిగ బాధించుచున్న వెలపన్నును, ఆదాయమును బట్టి యిచ్చెడి యాదాయపు పన్నుగ మార్చెను. సుల్తాను వల దనుచున్నను మారుమోపాయము చేసి, అప్పటి దినములలో ప్రశస్తమయిన 2 లక్షల తుపాకులను దేశములోనికి తెప్పించి స్వల్పక్రయమునకు ప్రజల కిచ్చివేసెను. ఈ విధముగ స్వల్పకాలములోనె తన దేశములో శిక్షితులైన సైనికుల ననేకుల నేర్పఱుపఁగలిగెను. తన ప్రజల కక్కడ స్వాతంత్ర్యము కావలె నని సుల్తాను నీతఁ డెదిరించినపుడు, ఈ సైనికులవలని ప్రయోజనము స్పష్టమాయెను. ఇతని కాలములో సర్వియా దేశములోని కోటలలో నొక తురుష్కుఁ డైనను లేకుండునట్లు చేయఁగలిగెను. సర్వియా సర్వియనులవలననే సంరక్షింపఁబడుచుండెను. ఈతని దశ వెలుఁగుచుండెను. ఈతఁడు బాస్నియాను చేర్చుకొనినచో, ఫ్రాన్సు ఆస్ట్రియా లీతనికి సహాయము చేయుటకు సిద్ధముగనుండెను. కాని కాలవశమున 1868వ సం.లో నితఁడు చంపఁబడెను. ఇతనికి పిమ్మట నితని పుత్రుఁడు 14 సం. ల వయసున, ముగ్గురు రీజెంట్ల సహాయముతో ప్రభుత్వమునకు వచ్చెను. సహాయకులు కొంచెము మార్పుతో వెనుకటి పద్ధతినే ప్రభుత్వము

చేసిరి. 1869-వ సం. లో నేర్పడిన పరిపాలనాపద్ధతి ప్రకారము అధికారవంతయు నితనికిని 120 మంది సభ్యులు గల దేశీయమహాసభకును నుండెను. సభ్యులలో 90 మంది ప్రజలవలనను 30 మంది రాజువలనను నెన్నుకొనఁబడిరి. ఇంకను ప్రజల సంతుష్టిపఱుచుటకై యసాధారణ సమయములలో 480 మంది ప్రజాప్రతినిధులు చేరిన మహాసభవలన చేయఁబడిన తీర్మానము, అదివఱకుండిన యే శాసనమునైనను మార్చునట్లు నిర్ణయింపఁబడెను. ఈ యన్నిక సాధారణముగ మంత్రులచేతిలో నుండుటచే, 1888-వ సం.పు రేడికల్ రిఫారము ఆక్టు, అప్పటి రాజగు అలెగ్జాండరుచే రద్దుచేయఁబడినపుడు అమలులోనికి తేఁబడి నేఁటివఱకు జరుగుచున్నది.

మిలన్ యువరాజు 1872-వ సం. లో యుక్తవయసు వచ్చి రాజ్యభారమును వహించెను. రిజెంట్ల పరిపాలనలో సర్బుజాతివారందఱు నొక ప్రభుత్వముక్రింద నుండవలెననెడి యభిప్రాయము ప్రజలకు బాగుగ కలిగెను. సర్వియా తిరిగి తుర్కీపై యుద్ధము ప్రకటించెను. 1,48,000 సర్వియను సైనికులు తుర్కీపైకి వెళ్లిరి. కాని సర్వులు తుర్కీసైనికులకంటె తక్కువ చాకచక్యము గలవారగుటచే తురుష్కులు సర్బులను వెనుకకు తఱిమి సర్వియాలో ప్రవేశించిరి. 1877-వ సం. లో సర్వియా టర్కీతో సంధి చేసికొనెను. కాని మాంటినీగ్రో టర్కీతో పోట్లాడుచునే యుండెను. ఇంతలో రష్యా కూడ టర్కీపై యుద్ధము ప్రకటించెను. రొమేనియా కూడ చేరెను. అయినను సర్వియా మాత్రము కొంత కాలమువఱకు తటస్థముగ నూరకుండి తుదకు కలహములోనికి దిగెను. ఈమారు సర్వియా ప్రభావము కొంచెము హెచ్చుగనే యుండెను. విశేషనష్టము గలిగినను సర్వియను సేనలో నొక భాగమునకు పైరట్ వద్ద మంచి జయము కలిగెను. రెండవ భాగము సర్వియాకు రాజగు మిలన్ చే నడుపఁబడి యప్పటికి 500 సం. నుండి యేకదీటుగ తురుష్కుల చేతిలో నుండిన నిశ్చియను పురాతనపు సర్వియను పట్టణమును పట్టుకొనెను.

తొమ్మిది దినములకు పిమ్మట వ్రాంజాయొద్ద కలిగిన మూడవ జయము సర్వియను ప్రజల కెంతయు నుత్సాహము కలిగించినది. సాన్ స్టిఫానోయొద్ద జరిగిన సంధి కనుబంధముగ 1878-వ సం. లో జరగిన బర్లిన్ సంధివలన సర్వియా పిరోటు జిల్లాను వ్రాంజాను నిశ్చిని చేర్చుకొనఁగలిగెను. సర్వియా రాజ్యము మునుపటికంటె నొకపాలధిక మాయెను. ఇదివఱకు సాన్ స్టిఫానోయొద్ద తుర్కీచే నంగీకరింపఁబడిన సర్వియా స్వాతంత్ర్య మిపుడు యూరోపియన్ రాజులచేఁ గూడ నొప్పుకొనఁబడెను. 1882 వ సం. లో యువరాజు ఒకటవ మిలన్ అను పేరున సింహాసనము నెక్కెను. సర్వియా కూడ స్వతంత్రరాజ్య మయ్యెను.

అభినవసర్వియా


శాశ్వతమైన శాంతిని నెలకొల్పుటకై యేర్పడిన బర్లిన్ సంధి సర్వియాకును బల్గేరియాకును అసంతుష్టిగనే యుండెను. ఒకరపేక్షించిన దేశమునకు మరియొకరాశపడఁజొచ్చిరి. ఈ రెండు దేశములకును సరిహద్దుగ నున్న టిమక్ నదికి బల్గేరియావైపున కొంత బేచిరాకుభూమి యుండెను. దాని మాటేమియు బర్లిన్ సంధిలో నెత్తుకొనఁబడలేదు. సర్వియనులు నదిని దాఁటి వచ్చి దానిని సేద్యము చేయ మొదలిడిరి. 1884-వ సం. లో బల్గేరియా పటాలము వీరిని తఱిమివేసెను. ఆ భూమికి బల్గేరియనులు విశేషముగ పన్ను విధించిరి.

ఇది సర్వియనులకు కష్టముగ నుండి వారు యుద్ధమునకు దిగిరి. ఈసారి కూడ బల్గేరియనులచే తఱుమఁబడిరి. కాని యీదేశము బల్గేరియావారాక్రమించుకొనుట యాస్ట్రియావారి కిష్టము లేక, వారడ్డుపడి సర్వియాను రక్షించిరి; సర్వియాకు దేశనష్టము గాని యుద్ధపు కర్చుల నష్టము గాని లేకుండునట్లు చేసిరి. ఈ యపజయము ప్రజల యసంతుష్టికి కారణమై దేశములో కక్షలేర్పడినవి. అంతఃకలహములు ప్రబలినవి. గృహకల్లోలము కూడ దీనికి తోడై, మిలన్ వైరాగ్యముతో 1889 వ సం. న రాజ్యమును తన కుమారుఁడగు అలెగ్జాండరున కిచ్చి ముగ్గురు సహాయకుల నేర్పఱచెను. ఇతఁడు కడు సమర్థుఁడు. ఇతని కాలములో దుషాన్ ప్రభుత్వమునందుఁబోలె సర్వియను లందఱు నేకప్రభుత్వము క్రింద నుండవలెనని యభిప్రాయముండెను.

మూఁడేండ్లక్రిందట జరిగిన బాల్కను యుద్ధమునందు సర్వియాకు గొప్పభూమి తురుష్కసామ్రాజ్యములోనిది సంక్రమించెను. సర్వియనుల విజృంభణము నణచుటకై ఆస్ట్రియా నిరంతరము ప్రయత్నములను చేయుచుండెను. బాల్కను యుద్ధమునందు సర్వియాకు సంపూర్ణ విజయము కలిగినను ఆస్ట్రియా కుట్రవలన తగిన ప్రతిఫలము దక్కకుండెను. మీఁదు మిక్కిలి బోస్నియా హర్జగోవినియాలను ఆస్ట్రియా తన రాజ్యమునందు చేర్చెను. ఆస్ట్రియా బలవంతమైన రాజ్యము. సర్వియా స్వల్పరాజ్యము. ఆస్ట్రియా సర్వియా వ్యాపకమున కన్ని దిశలందును నాటంకములను గల్పించుచు స్లావుజాతియొక్క వైరమును బలపఱచెను. సర్వియనులు స్వాతంత్ర్యప్రియులు, శూరులు, దేశాభిమానులు. సర్వియనులను వర్తమాన సంగ్రామమునకు వారిగాఢమైన దేశభక్తి పురికొల్పినది. దేశవిస్తీర్ణము 34,000 చదరపుమైళ్లు, జనసంఖ్య 50,00,000, ఆదాయము సవరనులు 48,03,262, వ్యయము సవరనులు 52,30,588, సైన్యబలము 250,000. పాలనము నియమిత పాలనము.

ఉ. ఎవ్వఁడనంతలోకము సృజించుచు బెంచుచుఁ సంహరించునో
ఆ విభుఁడీశ్వరుండగు జనార్దన దేవుడు జార్జినిన్ సదా
ఇవ్వసుధాతలంబునను హిందుజనాళికి సార్వభౌముఁగా
చివ్వ నరాతివర్గజయశీలునిఁగా దయఁ బ్రోచుఁగావుతన్.

SIR EDWARD GREY



సర్ ఎడ్వర్డుగ్రే: విదేశాంగమంత్రి

MR. BONAR LAW




బోనర్ లా : అధినివేశాంగమంత్రి

MR. WINSTON CHURCHILL



విన్స్టన్ చర్చిలు: లంకాస్టరు ప్రదేశమంత్రి

MR. LLYOD GEORGE



లాయిడ్ జార్జి: యుద్ధసామగ్రి (మందుగుండు) మంత్రి

FIELD MARSHAL EARL ROBERTS



కీర్తిశేషులయిన రాబర్ట్సు ప్రభువు

PRINCE MAURICE OF BATTENBURG



బాటెన్ బర్గు రాకొమరుడు మారిస్ (యుద్ధములో మృతినొందెను).

FIELD MARSHAL SIR EVELYN WOOD



ఫీల్డుమార్షలయిన సర్ ఎవిలిన్ ఉడ్ [illegible]

MAJOR GENERAL PULTENY



మేజరు జనరలు పుల్టెని

ఐరోపా మహాసంగ్రామ చరిత్ర

ఎస్. వెంకటరంగయ్య, ఎమ్. ఏ., గారు

1-వ ప్రకరణము

యుద్ధ మేలాగు వచ్చినది?

అనేకసంవత్సరములనుండి ఆస్ట్రియాకును సర్వియాకును పరస్పర వైరము కలదు. సర్వియాను ఎట్లయిన కబళించు కొనవలె నని ఆస్ట్రియావారును, ఆస్ట్రియాసామ్రాజ్యమును చీలగొట్టవలయు నని సర్వియావారును ప్రయత్నములు చేయుచున్నారు. ఈ రెండు దేశములకును గల సంబంధ మిట్టిదై యుండ, ఏదో యొక మిష దొరకవలసినదే కాని, యుద్ధము సంభవించుటలో ఆశ్చర్య మేమియు లేదు. ఇట్టి మిష ఆస్ట్రియావారికి 1914-వ సంవత్సరము జూన్ నెలలో దొరకినది. అందు మీదట ఈ రెండు దేశములకును యుద్ధము ప్రారంభమై, క్రమక్రమముగ ఐరోపాఖండ మంతటికిని, ఆసియా ఆఫ్రికా ఖండములలోని కొన్ని దేశములకును పూర్ణముగ వ్యాపించినది.



ఆస్ట్రియా దేశమందు బోస్నియా యను జిల్లా యొకటి కలదు. దీనిలోని ప్రజలు చాలవరకు సర్వియన్ జాతివారు గనుక, వీరికిని సర్వియారాజ్యములోని ప్రజలకును విశేషసంబంధము కలదు. ఈ జిల్లాకు సరజవో యనునది ముఖ్య పట్టణము. ఈపట్టణమునకు 1914-వ సంవత్సరము జూన్ నెల 29-వ తేదిని ఆస్ట్రియాదేశపు యువరాజును ఆయన భార్యయు వెళ్లి రాజమార్గమున పోవుచుండగా, దుర్మార్గులగు రాజద్రోహు లెవరో యిద్దఱు వారిని తుపాకితో కాల్చి చంపిరి. ఈ శోకవార్తను విన్నతోడనే దేశములోని ప్రజలకును చక్రవర్తికిని అపారమైన విచారమును కోపమును కలిగెను. క్రోధపరవశులైన ఆస్ట్రియాచక్రవర్తియు మంత్రులును దుర్మార్గులను శిక్షించుటకై కావలసిన విచారణలు చేయుచు, సర్వియాప్రభుత్వమువారే ఈఘోరకృత్యమునకు కారకు లనియు, వారి ప్రోత్సాహసహాయములు లేకుండ ఇది జరిగియుండ దనియు తుదకు తీర్మానించిరి. ఈ తీర్మానము సహేతుకముగ నుండకపోయినను ప్రజలందఱు దీనిని నమ్మి, హంతకుల నిద్దఱును శిక్షించుటకంటె సర్వియాప్రభుత్వమువారిని శిక్షించుటయే అవశ్య మనియు యుక్త మనియు అభిప్రాయపడిరి.

ఈ యభిప్రాయము ననుసరించి ఆస్ట్రియాప్రభుత్వమువారు జూలై నెల 23-వ తేదిని సర్వియాప్రభుత్వమువారి కొక యుత్తరమును పంపిరి. ఇందులో * పది షరతులు వ్రాయబడియున్నవి. వానిసందిగ్ధమునందు సర్వియావారు ఏమి సలహాల ననుసరించి నడచుకొన వలసిన దనియు, అట్లు నడచుకొనుట కంగీకరించుచు ఆ యంగీకారమును 48 గంటలలోపల తెలుపవలసిన దనియు, అట్లు చేయని పక్షమున యుద్ధము సంభవించు ననియు ఆస్ట్రియావా రా యుత్తరము ద్వారా తెలియజేసిరి. పాపము! ఆస్ట్రియాయువ రాజుయొక్క హత్యనుగుఱించి సర్వియావారి కేమియు తెలియనే తెలియదు. నిజముగ దానియందు వారు యెట్టి జోక్యమును కలుగజేసికొనలేదు. ఇది గాక, వారి రాజ్యము మిక్కిలి చిన్నది; రెండు సంవత్సరములుగ శత్రువులగు తురకలతో పోరి పోరి వారు మిక్కిలి యలసియుండిరి. ఇట్టిస్థితిలో బలవంతులగు ఆస్ట్రియనులతో యుద్ధమునకు దిగుట యుక్తము కాదని జూలై నెల 25-వ తేదిని 48 గంటలలోపలనే వారు ఆస్ట్రియావారికి ప్రత్యుత్తరము పంపిరి. ఆస్ట్రియావారి పది షరతులలో ఎనిమిదింటి నంగీకరించుచు, మిగిలిన

---

* ప్రధానమైన షరతులు: (1) ఈ కుట్ర సర్వియాకు ముఖ్యపట్టణమగు బెల్గ్రేడులో పన్నబడినది. (2) హంతకుల కాయుధములను నారోడ్నా ఒడ్బ్రానా సమాజమునకు చెందిన సర్వియాసైనికోద్యోగులు క్రాగుజివాక్ ఆయుధాగారమునుండి తీసి యిచ్చిరి. (3) సర్వియా సరిహద్దులలోని యుద్యోగులు కుమ్మక్కుచేసి హంతకులు, ఆయుధములతో బోస్నియాకు పంపబడుచున్నారు. (4) సర్వియా పోలీసువా డగు మిలాన్ సిగోన్విక్ అనువాడు హంతకులకు బాంబు వేయుటను, పిస్తోలు కాల్చుటను నేర్పెను. (5) అనేక రహస్యపు సమాజములను బోస్నియా హెర్జిగోవినాలలో నేర్పఱచి, ప్రజలలోని ప్రభుభక్తిని సర్వియా ధ్వంసము చేయుచున్నది. (6) నిత్యమును ఆస్ట్రియా సామ్రాజ్యముపై ద్వేషమును రవులుకొలుపు వ్యాసములను వ్రాయుచు, సర్వియా పత్రికలు అరాజకమును వృద్ధిచేయుచున్నవి. ఈ దుర్మార్గము నంతయు సర్వియా ఆపివేయవలయును. ఆపుటయందు ఆస్ట్రియా హంగరీ ప్రతినిధుల సహాయమును తీసికొనవలయును. హంతకులను ప్రోత్సాహపఱచిన యపరాధులను, సర్వియాలో నున్నవారిని, విచారించునప్పుడు ఆస్ట్రియాప్రతినిధు లుండవలయును.

కంటెవిషయమై కొన్ని సంశయము లుండుటవలన తత్క్షణమే 48 గంటలలో వాని నంగీకరించుటకు వీలుపడదనియు, ఆవివాదాంశములుగను సర్వియా రాజ్య స్వాతంత్ర్యమునకు హానికరములుగను నుండుటచే, నిష్పక్షపాతముగ తీర్పుచేయగల మధ్యస్థుల యెదుట వాని నుంచి వారి తీర్పుప్రకారము నడచుకొనుటకు సిద్ధపడి యున్నామనియు, ఆప్రత్యుత్తరమునందు వ్రాసిరి. ఆలోచించి చూడ, ఇంతకంటె స్పష్టికరముగను న్యాయముగను నెవ్వరును జవాబియ్యఁజాలరు; ఇంతదూరము సర్వియావా రంగీకరింతురని యొక్కరు కూడ అనుకొనలేదు. అయినను ఆస్ట్రియావారు యుద్ధమునందే అభిలాష గలిగియుండిరి గనుక ఆ జవాబునకు సమ్మతింపక, తత్క్షణమే యుద్ధ సన్నాహము చేయుటకు ప్రారంభించిరి.

సర్వియావారును రషియావారును 'స్లావు' అనెడి యొక జాతిలోనివారు. ఇదియే గాక, మున్ను పలుమారు సర్వియా కష్టకాలములందు స్వాతంత్ర్యముకొఱకు తురుష్కులతో యుద్ధము చేయవలసివచ్చినప్పు డెల్లను రషియావారు వీరి కెంతో సహాయము చేసియుండిరి. ఇప్పుడు గూడ అట్టి సహాయమును చేయుదురను నాశతో, ఆస్ట్రియావారి యుద్ధసూచన 23-వ తేదిని ఉత్తరము గాగానే, సర్వియా ప్రభుత్వమువారు తమకు సహాయమై రషియా ప్రభుత్వమువారిని వేడుకొనిరి. రషియావారును, ఎప్పటివలెనే యిప్పుడు గూడ సర్వియావారికి సహాయము చేయ నిశ్చయించి, 24-వ తేదిని యుద్ధసన్నాహము నుండిరని తెలియునట్లు ప్రకటించిరి. రషియావా రిట్లు యుద్ధరంగము ప్రవేశించిన యెడల వారికి సహాయముగ వారితో కలసి యుద్ధము చేసెదమని ఫ్రెంచివారు కొన్ని సంవత్సరముల క్రిందటనే ఒప్పుకొనియుండిరి గాన, వారును గూడ వెంటనే యుద్ధమునకు సిద్ధులైరి. మిత్ర సహాయమువలన నత్యంత బలము సంపాదించినవారైనను, రషియావారు తత్క్షణమే యుద్ధమునకు ఉద్యములు చేయలేదు. యుద్ధమువలన ఉభయపార్శ్వములవారికిని వ్యర్థముగ నిశేషనష్టము కలుగునని యెంచి, ఆస్ట్రియావారికిని సర్వియావారికిని గల వివాదమును తీర్చి ఆ యుభయపక్షములవారిని సమాధానపడునట్లు చేయుటకై రషియావారు మూడు దినములు ప్రయత్నించిరి. కాని, వీరిమాట వినక ఆస్ట్రియావారు 28-వ తేదిని సర్వియావారితో యుద్ధమునకు పూనిరి. వెంటనే రషియావారు కూడ కొన్ని సైన్యములను సిద్ధపఱచుకొనిరి గాని, 30-31-వ తేదులలో యుద్ధ మాపుటకు నింక కొన్ని ప్రయత్నములు గావించిరి. తుదకు ఈ ప్రయత్నములలో కొన్ని సఫలములై, ఆస్ట్రియావారికి యుద్ధమందున్న యాతురత కొంచెము తగ్గించి వారిని కొంతవఱకు సమాధానపఱుపఁ గలిగెను.


ఆస్ట్రియా చక్రవర్తి ఫ్రాన్సిస్ జోసెఫ్

ప్రజ లందఱు యుద్ధ మాగిపోవు నని కుతూహలపడు చుండిరి. అయినను ముందునిమిషమున కేమి రాగలదో మనకు తెలియదుగదా? ఇంతవఱకు యుద్ధమందు దృష్టము లేనట్లు నటించుచున్న జర్మనీవారు 31-వ తేదిని ఈ వివాదమున ప్రవేశించిరి. ఆదినమందె వీరు రషియావారిని బెదరించుచు వారి కొకయుత్తరము వ్రాసిరి. రషియావా రదివఱకు గావించుచున్న యుద్ధసన్నాహమును నిలుపుట కంగీకరించి ఆ యంగీకారమును 12 గంటల లోపల తెలుపవలసిన దనియు, అట్లు తెలుపనియెడల తాము ఆస్ట్రియావారితో కలసి ఆస్ట్రియావారికి శత్రువులైన రషియా ఫ్రాన్సు మొదలగు దేశములవారితో యుద్ధమునకు పూనెద మనియు జర్మనీవా రా యుత్తరములో తెలిపిరి. రషియావా రట్టి బెదరింపులకు భయపడువారు కారు; గనుక యుద్ధసన్నాహమును మానక నింక కష్టముగ నిచ్చినట్లు ప్రవర్తించుచుండిరి. 12 గంటలు గడచిపోయినవి. ప్రత్యుత్తర మేమియు రాలేదు. కనుక ఆగస్టునెల 1-వ తేదిని జర్మనీవారు రషియావారితోను వారిమిత్రులగు ఫ్రెంచివారితోను యుద్ధము ప్రారంభించిరి.

ఆస్ట్రియాదేశపు యువరాజుయొక్క మరణమునకై ఇంతి మహాభయంకరమైన యుద్ధము సంభవించునని మన చక్రవర్తిగారు కాని వారి మంత్రులు కాని కలలోఁ గూడ అనుకొనలేదు. ఈ హత్యను గురించి ఆస్ట్రియావారు చేయుచుండిన విచారణలను ఆలోచనలను రహస్యముగ నుంచుటవలన ఏమి యూహించుటకును ఇతరుల కవకాశము లేకపోయెను. అయినను 23-వ తేదిని ఆస్ట్రియావారు సర్వియావారికి ఉత్తరము పంపిరని తెలిసిన క్షణమునందెయు మన చక్రవర్తిగారి మంత్రులలో నొకరగు గ్రేప్రభువుగారు ఆయుత్తరమువలన చిక్కులనేకములు బయలుదేఱు ననియు యుద్ధము రాకుండ ఆపుటయు అందఱికి క్షేమకర మనియు ఊహించి, అందుకొఱకై ఆగస్టునెల 4-వ తేదివఱకు ఎన్నియో ప్రయత్నములు గావించిరి. జర్మనీవారుకూడ వీరితో ఏకీభవించి పనిచేసియుండినయెడల వీరి ప్రయత్నము లన్నియు కొనసాగియే యుండును; కాని మొదటినుండియు జర్మనీవా రట్లు చేయుట కిష్టపడకపోయిరి. గ్రేప్రభువుగారు మాత్రము ఊరకుండలేదు. ప్రప్రథమమున ఉత్తరములోని యంశముల నన్నిటిని ఆలోచించి ప్రత్యుత్తర మిచ్చుటకు 48 గంటల యవకాశము చాలదు గనుక మరికొంత యవకాశము సర్వియావారి కియ్యవలసిన దని గ్రేప్రభువుగారు ఆస్ట్రియావారికి వ్రాయుచు, ఉత్తరములోని పది సలహాలకు సాధ్యమైనంతవఱకు సమ్మతింపవలసిన దని సర్వియావారికి తెలియఁజేసిరి; తా మొక్కరే ప్రయత్నము చేసినయెడల కార్యము సఫలమగునో కాదో యని సందేహపడి, ఇంగ్లీషు జర్మనీ ఇటలీ

ఫ్రెంచి ప్రభుత్వములవా రందఱు కలసి, వివాదపడుచుండు దేశములను సమాధానపెట్టినయెడల బాగుగ నుండు నని ఆప్రభుత్వముల వారికి బోధించిరి. దీనికి అందఱును అంగీకరించిరి గాని జర్మనీవారు మాత్ర మిష్టపడలేదు. ఈ విఫలప్రయత్నములతో రెండు దినములు గడచిపోయెను.

25-వ తేదిని సర్వియావారి ప్రత్యుత్తరము వచ్చినదియు దానితో తృప్తి పొందక ఆస్ట్రియావారు యుద్ధసన్నాహము చేయుచున్నా రనియు గ్రే ప్రభువుగారికి తెలిసెను. జర్మనీవారి సహాయము లేకుండ ఏకకాలమందు ఒంటిగా ఆస్ట్రియావారు సర్వియా రషియా ఫ్రాన్సు దేశములవారితో యుద్ధము చేయజాలరనియు, జర్మనివారికి యుద్ధమం దపేక్ష లేనియెడల ఆస్ట్రియావారు కూడ యుద్ధమును మానుదు రనియు, నిర్ధారించి, 26-వ తేది మొదలు 28-వ తేదివఱకు జర్మనీవారిని ప్రోత్సాహపఱచుటకు ప్రయత్నములు చేసిరి. లండనునందలి జర్మని, ఇటలీ ఫ్రెంచి రాయబారులను తాము కలసి సభ చేసి, అందఱికి సమ్మతి యగు తీర్మానము నొకదానిని గావింపవలయు నని వీరు రాయబారులను కోరిరి. దీనికి జర్మనీ రాయబారి తప్ప మిగిలిన వారందఱు నొప్పుకొనిరి. ఇట్టి సభ చేయుట యిష్టము కానియెడల మఱియేదైన మార్గమును సూచించి యుద్ధము రాకుండుటకు ప్రయత్నింపవలయు నని వీరు జర్మనీ రాయబారిని కోరిరి, గాని దీనికి ప్రత్యుత్తరము కూడ రాలేదు.

యుద్ధము రాకుండుటకై గ్రే ప్రభువుగా రిట్లు వారము దినములుగ ఎన్నియో ప్రయత్నములు చేయుచుండ, జర్మని ప్రభుత్వము వారు వీరితో ఏకీభవింపక పోవుటయే గాక 29-వ తేది రాత్రి "మేము ఫ్రెంచివారితో యుద్ధమునకు దిగి, వారి నోడించి వారి రాష్ట్రములను కొన్నిటిని స్వాధీనము చేసికొన్నయెడల, మీరు ఆ యుద్ధములో వారికి సహాయము చేయక తటస్థులుగ నుండుట కిష్టపడెదరా? దీనికి మీ రంగీకరించినయెడల యుద్ధము ముగిసిన పిమ్మట మేము మీతో కలసి మీకు మిత్రులమై ప్రవర్తించెదము. ఇది యంగీకరించుట మీకు సమ్మతియేనా?" అని వీరి కొక వింత సందేశమును పంపిరి. దీనిని వినగనే గ్రే ప్రభువుగారు మిక్కిలి కోపించిరి. యుద్ధ మాపుటకు వారలు మిత్రులతోగూడ జర్మనీలు ప్రయత్నము చేయుచున్నారని యిప్పటికి స్పష్టమాయెను. ఇట్టి కృత్రిమబుద్ధితో వారు పంపిన సందేశమున కంగీకరించుటకన్న నీచమైన పని మఱియొకటి యుండదని భావించి జర్మనీవారు ఫ్రెంచివారిపై యుద్ధమునకు పూనినయెడల ఇంగ్లీషువారు తటస్థులుగ నుండజాల రని గ్రే ప్రభువుగారు ఖండితముగా జవాబును పంపిరి. దుర్మార్గుడొకడు దొంగిలించుకొనిపోవుటకు నిశ్చయించి యభిప్రాయమును గు



ఆస్ట్రియా యువరాజు



ఆస్ట్రియా యువరాజ్ఞి

ర్తెఱింగిన యంతసంతుష్టుడగు నొకయోగ్యునియొద్దకు వెళ్లి "నేను దొంగిలించుకొని పోయెదను. నీవు మాట్లాడక యూరకుండెదవా? కావలసినయెడల నీకు కూడ కొంచెము యిచ్చెదను" అని చెప్పినప్పుడు బలవంతుడగువాడు దీని కంగీకరించినయెడల ఎంత గౌరవహానియో ఎంత అపకీర్తియో, జర్మనీవారి సలహాల కంగీకరించినయెడల అంత గౌరవహానియు అంత యధర్మమును అని ఇంగ్లీషువారందఱు నేకగ్రీవముగ చెప్పదొడంగిరి. కావుననే యేపాపము నెఱుంగని ఫ్రెంచివారితో జర్మనీవారు యుద్ధమునకు పూనినయెడల తాము ఫ్రెంచివారికి సహాయము చేయుట విధి యని యింగ్లీషువారు నిశ్చయించిరి.

జర్మనీకిని ఫ్రాన్సునకును యుద్ధము సంభవించినయెడల ఫ్రెంచివారి ప్రధానపట్టణ మగు ప్యారిసును స్వాధీనము చేసికొను

టకు జర్మనులు మొట్టమొదట ప్రయత్నము చేయుదురనియు, ఈ పని యంతయు లోపలలో జరిగిన జర్మనీవారికి కంత లాభము కలుగునని యు గ్రే ప్రభువుగారు గ్రహించిరి. జర్మనులు స్యాడెన్ పట్టణము నకు పోవుటకు మార్గాంతరము లనేకము లుండినను వారు బెల్జియము మార్గముననే పోయుదురని యనుకొనుటకు కారణము లనేకము లుండెను. పరరాజుల సైన్యము లేవియైనను బెల్జియములో ప్రవేశించి యా దేశమును స్వాధీనపఱచుకొనుటకు పూనినయెడల, తామా సైన్యముల నోడించి యాదేశమును సంరక్షించెదమని యనుబది సంవత్సరములనాడే ఇంగ్లీషువారు వాగ్దానము చేసియుండిరి. ఆ వాగ్దానము ప్రకారము ఈ 80 సంవత్సరములును ఇంగ్లీషువారు నడచుకొనుచునే యుండిరి. బెల్జియము మిక్కిలి చిన్న రాజ్యము. దానికి విశేషించి సైన్యము గాని నౌకాబలము గాని లేదు. దానికి ఇరుగుపొరుగున నుండువారు మిక్కిలి బలవంతులు. వారెల్లప్పుడు దీనిని స్వాధీనము చేసికొనుటకై ప్రయత్నము చేయుచునే యుందురు. ఇందువలన ఎన్నోసారు యుద్ధములు సంభవించుచునుండెను. ఇట్టి యుద్ధములు రాకుండుటకై 1839-వ సంవత్సరములో ఇంగ్లీషువారును ఫ్రెంచివారును జర్మనీవారును బెల్జియమువారును ఒక యొడంబడిక చేసికొనిరి: (1) బెల్జియము నొక స్వరాష్ట్రముగా నుంచుటకై యుద్ధ మెన్నటికిని చేయగూడదు; స్వరాష్ట్రమును శత్రువులెవ్వరైన జయించునెడల ... ఎప్పుడైన నొక యుద్ధము కలిగినను; పరదేశపు సైన్యము లెన్నటికి స్వరాష్ట్రములోనికి రానీయగూడదు. (2) ఈ యొడంబడికలో చేరిన యింగ్లీషువారును జర్మనులును ఫ్రెంచివారును బెల్జియమును స్వాధీనపఱచుకొనుటకై ప్రయత్నము చేయగూడదు. ఇతరు లెవ్వరైన అట్టి ప్రయత్నము చేసినయెడల, ఒడంబడికదారులందఱు నొక్కటిగ చేరి శత్రువు నోడించి బెల్జియము దేశమును రక్షింపవలెను.—ఈ రెండు షరతులును అన్నిటి యొడంబడికలోని ప్రధానాంశములు. ఆది మొదలు వీరందఱు దానిప్రకారమే నడచుకొనుచుండిరి.

జర్మని సైన్యములు బెల్జియమును స్వాధీనపఱచుకొనుటకు ప్రయత్నించినయెడల, అట్టి ప్రయత్నమును నిరోధము గావించి బెల్జియమును కాపాడుట యింగ్లీషువారికి విధ యాగుటవలన గ్రే ప్రభువు 31-వ తేదిని "ఇప్పుడొకవేళ యుద్ధము సంభవించిన యెడల, 80 సంవత్సరములనాడు మన మందఱము చేసి బెల్జియమును గుఱించి చేసికొనిన తీర్మానము ప్రకారము మీరందఱు నడచుకొనుటకు సమ్మతించెదరా? ఇంగ్లీషు ప్రభుత్వమువారు ఆ తీర్మానము ననుసరించి ప్రవర్తించుటకు సిద్ధపడియున్నారు." అని బెల్జియము ఫ్రాన్సు జర్మనీ ప్రభుత్వములవారికి యొక యుత్తరము వ్రాసెను. ఫ్రాన్సువారు అట్లే నడచుకొనెద మని యాదినమే ప్రత్యుత్తర మంపిరి; బెల్జియమువారు గట్లే యని మఱునాడు జవా బిచ్చిరి; జర్మనీ వారు మాత్రము జవాబు ఈయనే నియ్యక, ఆగస్టు నెల 2-వ తేదని "మా సైన్యములు మీ దేశముగుండ పోవలసిన యావసరము మాకు కలిగినది. ఇట్లు పోవుట 80 సంవత్సరములనాటి తీర్మానమునకు విరుద్ధ మని మాకు తెలియును. కాని యాతీర్మానమునకు విరుద్ధముగ నడచుకొనవలసిన సమయ మిప్పుడు తటస్థించినది. మాసైన్యములు మీదేశముగుండ పోవుటకు మీ రంగీకరింపవలెను. అట్లు చేసినయెడల యుద్ధము ముగిసినతర్వాత మీదేశమున కేమియు లోపము కలుగం జేయక దానిని తిరిగి మీ కిచ్చివేసెదము. అట్లంగీకరింపనియెడల మిమ్ము శత్రువులుగ భావించి మీదేశమును బలవంతముగ స్వాధీన పఱచుకొనెదము" అని బెల్జియము ప్రభుత్వమువారికి తెలియంజేసిరి. తన రాజ్యమును శత్రుబాధనుండి రక్షించెద నని ప్రతిజ్ఞ చేసిన జర్మనీయే యా ప్రతిజ్ఞను భంగపఱచుచు అప్పుడు తనకే శత్రువుౖౖౖలై ప్రవర్తించుచుండుట కాశ్చర్యపడి, "మేము కష్టదశలో నున్నాము. మమ్ము రక్షించెద నని ప్రతిజ్ఞ చేసినవారిలో మీరొకరుగ నున్నారు. కనుక జర్మనులవలన మాకు కలుగుచుండు బాధనుండి మీరు మమ్ము రక్షింపవలయును." అని బెల్జియమురాజు జార్జిచక్రవర్తికి వ్రాసెను.

ఇట్టి సమయమున ఇంగ్లీషువారు ఉదాసీనులై యుండినయెడల, ప్రపంచమునందు వారికిం గల ప్రతిష్ఠయు సంపాదించిన యొక్కక్షణ మైన నిలిచియుండునా? ఏమి కొన్ని కష్టనష్టములు వచ్చినను వాగ్దాన ప్రకారము నడచుకొనుటకంటె ధర్మమును న్యాయమును ఏమి యున్నది? కనుక తత్క్షణమే "బెల్జియములోనికి మీ సైన్యములు రాంగూడదు. ఆ దేశమునైన మీ సైన్యము లెంతవరకు ... ఏమియుఁ బోనీయకుండుట ... యుద్ధసన్నద్ధులమై బెల్జియమువారికి సహాయము చేసి మీ సైన్యముల నోడించి బెల్జియము రాజ్యమును కాపాడుటకు సన్నద్ధులమైయున్నాము" అని యింగ్లీషువారు జర్మనీవారికి తెలిపిరి. దీనికి జర్మని వారు ప్రత్యుత్తర మీయక 4-వ తేదిని జర్మనుసైన్యములతో బెల్జియమున ప్రవేశించిరి. ఆనాడే యింగ్లీషువారు యుద్ధమునకు ముందుకేగిరి.

ఇంగ్లీషువారు యుద్ధము ప్రారంభించిన యునంతర కాలమున జపానువారు వీరితో కలసి జర్మనీపై యుద్ధమునకు పూనిరి. తూర్పు దేశములలో నెల్ల జపానుకు ప్రత్యర్థులు గాంచిన దేశము మఱియొకటి లేదు. జపానువారును ఇంగ్లీషువారును యుద్ధకాలమున నొకరికొకరు తోడ్పడవలయు నని పదునాలుగు సంవత్సరములనాడే యొడంబడిక చేసికొని యుండిరి. కనుక ఇంగ్లీషువారికి సహాయముగ వా రిప్పుడు యుద్ధము ప్రారంభించి చైనాదేశములో జర్మనుల యధీనమం దున్న కైచో యను రాష్ట్రమును ముట్టడించి స్వాధీనపఱచుకొనిరి.

యుద్ధము ప్రారంభమై 11 నెలలాయెను. మొదటి మూడు నెలలలో టర్కీప్రభుత్వమువారు రహస్యముగ జర్మనులకు సహాయము చేయుచుండిరి. జర్మనుల యుద్ధనౌకలు రెండు యొకవిధముగ తప్పించుకొని టర్కీరాజ్యమును జేరంగా, ఆ రెంటిని టర్కీవారు రక్షించుచుండిరి. టర్కీరాజ్యముతో వ్యాపారము గావించుచున్న యాలాగది డబ్బది ఇంగ్లీషు నౌకలకు వీరు విశేషనష్టమును కలిగించిరి. ఇది గాక, బాగ్దాద్ మొదలగు తురక రాష్ట్రములయం దున్న యింగ్లీషువారికి నానాబాధలు పెట్టుచుం


డిరి; ఈజిప్టు మొదలగు యింగ్లీషు రాష్ట్రములలోని తురకలను ఇంగ్లీషువారితో కలహింపవలసిన దని ప్రేరేపింప మొదలిడిరి. దీని నంతయును సహించి మూడు నెలలు ఇంగ్లీషువా రూరక యుండిరి. కాని అక్టోబరు నెల 29-వ తేదీని తురకల యోడలు రష్యావారి రేవులలోనికి వెళ్లి యకస్మాత్తుగ కొన్ని రష్యను నౌకలను ముంచి, ఒక ఫ్రెంచి యోడకు చాల నష్టము కలిగించెను. ఇన్ని ద్రోహములు సలుపుచు టర్కీవారు తటస్థతను గాపాడుచుండుటవలన, నవంబరు నెల 1-వ తేదీని ఇంగ్లీషువారు తురకలతో కూడ యుద్ధమునకు బయలుదేరినారు.

II-వ ప్రకరణము

యుద్ధ మెందుకు వచ్చినది?

కొన్ని పరిప్రశ్నములు

జూలై నెల 23-వ తేది మొదలు ఆగస్టు నెల 4-వ తేదివరకును జరిగిన దినచర్యను బట్టి యుద్ధ మేలాగు వచ్చినదియు, దానియొక్క కొన్ని దేశములవా రేలాగు చేరినదియు మనకు తెలియును. కాని 1, ఆస్ట్రియావారును సర్వియావారును ఒకరినొకరు ద్వేషము చేసికొనుచున్నారు? 2, రష్యావారును జర్మనీవారును ఒకరి కొకరేల ద్వేషించుకొనుచున్నారు? 3 జూలై నెల 30, 31 తేదీలలో ఆస్ట్రియావారు యుద్ధమునాపుటకు కొంచెము సమ్మతించినను, జర్మనీవారు, ఉన్నట్లుండి యేదో మునిగిపోయినట్టు, రష్యావారిని ఫ్రెంచివారిని యుద్ధమున కేల పిలిచికొల్పిరి? (4) రష్యావారే నిమిషమున యుద్ధము ప్రారంభించినను తాము వారికి సహాయముగ యుద్ధమునకు వచ్చెదమని ఫ్రెంచివారు గన్న యెరో సంవత్సరములకు పూర్వమే యందుకు కొప్పుకొనిరి? (5) ఇంగ్లీషువారు, ఉదాసీనులుగ నుండక, ఇటీవలివరకు తమకు శత్రువులుగ నున్న ఫ్రెంచివారితోను రష్యావారితోను కలిసి, ఇప్పు డేల యుద్ధము చేయుచున్నారు? (6) బెల్జియము వంటి రాజ్యము లెన్నియో ప్రపంచమం దుండ, ఇంగ్లీషువారు బెల్జియమును మాత్రము రక్షించెదమని యేల వాగ్దానము చేసిరి?—అను ప్రశ్నలకు సరియైన జవాబు మనకు తెలిసినంత గాని యుద్ధము యొక్క నిజస్వభావమును, ఉభయ పక్షముల ప్రధానోద్దేశములును, యుద్ధము ముగిసినతర్వాత కలుగబోవు మార్పులును మనకు బోధపడజాలవు. కనుక రెండు పక్షములవారి పూర్వచరిత్రల సహాయముచేత ఈప్రశ్నలకు సమాధానము లేమో తెలిసికొందము.



ఆస్ట్రియా యువరాజు సరజీవో పట్టణమునందు మోటారుబండిలో పోవుట

1. ఆస్ట్రియా, సర్వియాలు, సర్వియాను

ఆస్ట్రియాహంగేరి రాజ్యములోని ప్రజ లందరి లో చాలభాగము స్లావుజాతివారు ... సర్వియావారును స్లావుజాతివారే. ... వైషమ్యము, అనాదిగ నున్నది గాని నిన్నను మొన్నను కలిగినది కాదు. ఒకజాతివారు పరరాజ్యజాతి వారిని జయించి పరిపాలింపవలయునను దురాశయే యీ వైషమ్యమునకు ముఖ్యకారణము.

అనాదిగ ఈదురాశ ఆస్ట్రియావారిని మిక్కిలి యపరిమితముగ పట్టి పీడించుచున్నది. ఆస్ట్రియావారు జర్మను జాతిలో చేరినవారైనను వారియధీనములో రెండు కోట్ల స్లావులును, లక్షలకొలది లాటిన్లును సర్వియన్లును ఉన్నారు. పరిపాలకులగు జర్మనుల సంఖ్య మిక్కిలి స్వల్పము. వారి యధికారమునకు లోబడి ఆస్ట్రియారాజ్యములో నివసించుచుండు ఇతరజాతులవారి సంఖ్య చాలగొప్పది. కాబట్టి యీరాజ్యమందు ప్రజలకును ప్రభువు

లకును అన్యోన్యానురాగము కొంచెము కూడ లేదు. ఈ ప్రజలలో ఒక్కొక్కరును ఆస్ట్రియావారి దాస్యమును ఎప్పుడెప్పుడు వదల్చుకొని స్వాతంత్ర్యమును సంపాదింపవచ్చునా యని యెదురుచూచుచున్నారు. ప్రజలకును ప్రభువులకును ఇట్టి సంబంధ ముండుటవలననే ఇరుగుపొరుగుల నుండు దేశములవారితో ఆస్ట్రియావారికి విరోధము కలుగుచున్నది.

1815-వ సంవత్సరము మొదలు లాటిన్‌జాతిలో చేరిన యిటాలియనులు చాల కాలమువరకు ఆస్ట్రియావారి పరిపాలనలో నుండి, వారు పెట్టుచుండిన బాధల నెంతమాత్రము సహింపలేక అనేక పర్యాయములు వారితో కలహించి, తుదకు సోదరులైన ఫ్రెంచివారి సహాయమును పొంది 1870-వ సంవత్సరమునాటికి ఆస్ట్రియనులను పరిపూర్ణముగ నోడించి, స్వాతంత్ర్యమును సంపాదించి యిటలీరాజ్యమును స్థాపించుకొనఁ గలిగిరి. కాని యిప్పటికిని [illegible] ఆస్ట్రియావారి పాలనము నందే యున్నారు. [illegible] ఆస్ట్రియా రాజ్యములోని యిటాలియనులు [illegible] ఆస్ట్రియావారును ఇటలీదేశము [illegible] మాత్రము [illegible] పరస్పరవిరోధ మున్నది.



ఆస్ట్రియా యువరాజును చంపిన సర్వియా యువకుని అధికారులు పట్టుకొనుట

ఇప్పుడు జరుగుచుండు యుద్ధములో ఇటలీవారు కొంతవేళ చేరనెడల వారు ఇంగ్లీషువారిప్రక్క చేరుదురే కాని ఆస్ట్రియావారిప్రక్క చేరరని యూహింపఁబడిన యూహ కడచిన మేనెల 23-వ తేదిని వాస్తవముగ పరిణమించెను.

అయిదారు వందల సంవత్సరముల నుండి నేటివఱకు ఆస్ట్రియారాజ్యమం దెందఱో స్లావులున్నారు. వీరు సౌఖ్యముకొఱకై జర్మన్‌జాతిలో చేరి పరిపాలకులుగ నుండు ఆస్ట్రియనులు కొంచెము కూడ శ్రద్ధతో పనిచేయుట లేదు. విద్యయందును ఐశ్వర్యమందును అధికారమందును వీరు మిక్కిలి హీనస్థితియందున్నారు; కనుక వీరు కూడ ఇటాలియనులు త్రొక్కిన త్రోవనే త్రొక్క సమయము దొరకినయెడల ఆస్ట్రియనులపై కలహించి స్వతంత్రరాజ్యములను స్థాపించుకొనవలయు ననెడి యుద్దేశమును కలిగియున్నారు. అయినను, ఇతరుల సహాయము లేకుండ తమంతటతామే యీయుద్దేశమును నెఱవేర్చుకొనుటకు వీలుండదని తలంచి, ఫ్రెంచివారి సహాయమున ఇటలీవారెట్లుగు స్వతంత్రులైరో అట్లే యితరస్లావుల సహాయమున తాముసు స్వాతంత్ర్యము సంపాదింపవలెనని వీరందఱు కోరుచున్నారు.

స్వాతంత్ర్యము గలిగియుండు స్లావు రాజ్యములలో నెల్ల ఉత్కృష్టమైనది రషియా రాజ్యము, దానియందలి ప్రజలందఱు స్లావులే. వీరు ఆస్ట్రియాలోని స్లావులకు సహాయము చేసి వారికి స్వాతంత్ర్యమును కలిగించి వారిని మంచి స్థితికి తేవలయు నని నిశ్చయించుకొని యున్నారు. పరరాజ్యములో చిక్కుకొనబడియుండు స్లావులను పర పరిపాలనలోనుండి వేఱుపఱుచుటకు రషియావారు కోరుచున్నారు గదా యని ఆస్ట్రియావారు కక్షగట్టి రషియావారియెడల విరోధము వహించి యున్నారు. రషియావారు తమ సోదరులైన ఆస్ట్రియాలోని స్లావుల బాగుకొఱకై ప్రయత్నించుట ధర్మమే కదా!

రషియావారికిని ఆస్ట్రియావారికిని గల విరోధమునకు టర్కీ రాజ్యము మరియొక కారణమై యున్నది. ఆస్ట్రియాకు దక్షిణమున ఇటలీ [illegible] టర్కీ యను గొప్ప రాజ్యమొకటి యుండెను. టర్కీ యనఁగా తురకల దేశమని యర్థము. ఇప్పుడీ రాజ్యము మిక్కిలి చిన్నదిగ నామమాత్రావశిష్టమై ఆస్ట్రియాకు చాల దూరముం దున్నది. ఇది గొప్పదై ఆస్ట్రియాకు పొరుగున నుండినంతవఱకు ఆస్ట్రియావారికి చాల లాభకరముగ నుండెను. ఇప్పుడా లాభమంతయు తగ్గిపోయినది. టర్కీ రాజ్యము ఇంత హీనస్థితికి వచ్చుటకును ఆస్ట్రియావారు నష్టము పొందుటకును రషియావారే ప్రధానకారణము. కనుకనే టర్కీనిమిత్తమై కూడ ఆస్ట్రియాకును రషియాకును విరోధము సంభవించినది.

టర్కీ గొప్ప రాజ్యముగ నుండినకాలములో దానిలోని ప్రజలలో విశేషభాగము క్రైస్తవులుగ నుండిరి, ప్రభువులు మాత్రమే తురకలు. ఇట్టి సందర్భమున క్రైస్తవులగు ప్రజలపై అపరిమితమైన పన్నులు విధించుచు వారి పల్లెలను ఇండ్లను ఇష్టానుసారముగ దోచు

కొనుచు, వారి చట్టములకు విరుద్ధముగ వారికి శిక్ష విధించుచు, ప్రభువులగు తురకలు కాలము గడపుచుండిరి. ఈ బాధలు సహింపలేక క్రైస్తవప్రజ లప్పుడప్పుడు కలహించుచుండిన కారణముచే టర్కీరాజ్యము క్రమక్రమముగ కృశించుచు వచ్చెను. టర్కీకి ఇరుగుపొరుగులం దున్న ఆస్ట్రియావారును రష్యావారును ఈ క్షీణతను చూచి తమ రాజ్యములను విస్తరింపజేసికొనుట కవకాశము కలిగినది గదా యని కుతూహలపడుచుండిరి. టర్కీరాజులతో యుద్ధముచేసి వారి నోడించి వారి రాజ్యము నపహరింపవలయు నని రష్యావారు తీర్మానించుకొనియుండ, ఆస్ట్రియావారు టర్కీసుల్తానును ముఖస్తుతి చేసి వానికి మిత్రులవలె నటించి, మెల్లగ వానిని రాజ్యమునుంచి నిజముగ తమ యధికారమునే ఆరాజ్యమం దంతటను వ్యాపింపజేయవలయు నని నిశ్చయించుకొనిరి. తమ తీర్మానమును నెఱవేర్చుకొనవలయు నని రష్యావారును, తమ యుద్దేశమును కొనసాగించుకొనవలయు నని ఆస్ట్రియావారును ప్రయత్నము చేయుచుండుట వలన వీరికిం గల పరస్పరవిరోధము మరింత ముదురజొచ్చెను.

టర్కీలో నున్న క్రైస్తవు లందఱు స్లావుజాతివారు. వీరిలో చాలమందికి రష్యాచక్రవర్తి సహాయుడుగనుండెను. కనుక వీరు టర్కీసుల్తానుపై కలహించినప్పు డెల్ల రష్యాచక్రవర్తి వీరికి సహాయము చేయుచువచ్చెను. తుదకీ రష్యాచక్రవర్తి టర్కీరాజ్యము నంతటిని స్వాధీనపఱచుకొనలేకపోయినను, స్వజాతివారును స్వమతస్థులును అగు టర్కీలోని క్రైస్తవులకు స్వాతంత్ర్యమును సంపాదింపగలిగెను. ఇందువలన టర్కీరాజ్యమునకు నష్టములు. ఇప్పు డాదేశము నందు (1) సర్వియా (2) మాంటినిగ్రో (3) గ్రీసు (4) బల్గేరియా (5) రోమేనియా—అను క్రైస్తవరాజ్యము లున్నవి.

కడచిన నూరుసంవత్సరములనుండియు ఆస్ట్రియావారి కక్కడ మారుచిన నష్టమే కలుగుచున్నది. ఆస్ట్రియాసామ్రాజ్యమునకు లోబడియుండిన ఇటలీదేశమును జర్మనీలోని నాలుగు భాగములును స్వాతంత్ర్యమును పొందినవి. టర్కీరాజ్యమునం దధికారము సంపాదింపవలె నని చేసిన ప్రయత్నము లన్నియు నిష్ఫలములాయెను. సర్వియా మొదలగు స్వతంత్రరాజ్యములు స్థాపింపబడినది మొదలు ఆస్ట్రియావారికి మరింత భయము కలుగుట ప్రారంభించెను. టర్కీలోని స్లావు లందఱు తురకల నోడించి స్వతంత్రరాజ్యములను స్థాపించుకొన్నట్లు తమ రాజ్యములోని స్లావులు కూడ తమపై కలహింతు రనెడి సంశయము. ఆస్ట్రియాప్రభుత్వమువారికి పుట్టెను. కనుకనే యది మొదలు సర్వియా మొదలగు స్వతంత్రరాజ్యములను కూడ వశపఱచుకొనిన యెడల పరరాష్ట్రములవలని బాధ తగ్గు నని యెంచి, ఆస్ట్రియావారు దీనికై యెన్నియో పన్నుగడల పన్నుచున్నారు. ఇందువలననే వీరికిని సర్వియావారికిని విరోధము పుట్టెను.

ఇది గాక, టర్కీ క్షీణించుచున్న దశలో ఆస్ట్రియావా రేదో విధముగ తురకలయొద్దనుండి బాస్నియా హర్జగవీనా యను రాష్ట్రములను రెంటిని సంపాదించిరి. ఈ రాష్ట్రములలోని ప్రజలు మాత్రము సర్వియాజాతిలో చేరినవారు. కనుక వారు నూతనముగ స్థాపింపబడిన సర్వియారాజ్యములో ప్రవేశింపవలయు నని పట్టుపట్టియున్నారు. ఇది యాస్ట్రియావారి కించుకమాత్రము నిష్టములేదు. కాని సర్వియారాజ్యములోనివారు గూడ తమ సోదరులగు ఆస్ట్రియాలోని యీ రెండు పరగణాలయందును కాపురముండు సర్వియనులను ఆస్ట్రియావారి ప్రభుత్వమునుండి వేఱుపఱచి తమలో చేర్చుకొనవలయు ననెడి యపేక్ష కలిగియున్నారు. అందుచేత కూడ ఆస్ట్రియా సర్వియాలకుం గల పరస్పరవిరోధము మరింత ప్రబలమాయెను.

ఈ యంశములవలన ఆస్ట్రియావారును టర్కీవారును ఒక పక్షమం దెందుకు చేరియుండవలసినదియు స్పష్టమగుచున్నది. రష్యావారి సహాయమువలననే సర్వియనులు మొదలుగాంగల క్రైస్తవు లందఱు తురకరాజ్యమునుండి వేఱై తిరుగబడి కలహించి స్వాతంత్ర్యమును సంపాదించి రని టర్కీవారు రష్యావారిపై విరోధము పూని యున్నారు. ఆస్ట్రియావారి సహాయమున తా మిదివఱకు కోలుపోయిన సర్వియా మొదలగు రాష్ట్రములలో కొన్నిటినైన తిరిగి సంపాదింపవచ్చు ననెడి యాశతో టర్కీవారీ యుద్ధమున చేరిరి.

జర్మని ఫ్రాన్సు

జర్మనిదేశమునకు తూర్పువైపున రష్యాదేశమును పడమటివైపున ఫ్రాన్సుదేశమును ఉన్నవి. ఈ దేశములలో ఒక్కొకదానియందు ఒక్కొకజాతి ప్రజ లుండుటవలన వీనికి పరస్పరవైరము ఉండక తప్పదు.


1871-వ సంవత్సరమునకు పూర్వము జర్మనులు మిక్కిలి బలహీనులై యుండిరి. ప్రజలయం దైకమత్యము లేకపోవుటయే గాక, దేశ మంతయు ఒక చక్రవర్తి పరిపాలనకు లోబడక అనేకములగు చిన్నచిన్న రాజ్యములుగ విభక్తమై యుండెను. ఈ రాజు లందఱు ఎల్లప్పుడు ఒకరితో నొకరు కలహించుచు, ఒకరి ప్రజలను మఱియొకరు దోచుకొనుచు, పరదేశస్థులు తమ దేశముపై దండెత్తివచ్చినప్పుడు కూడ ఈ కలహములను మానక కాలక్షేపము చేయుచుండిరి. జర్మనీదేశ మిట్టి దుస్స్థితియం దుండ, దానికి పడమటివైపునం దున్న ఫ్రాన్సుదేశము ఐకమత్యము కలిగి శక్తిసామర్థ్యములు గల రాజుల పరిపాలనలో నుండెను. ఈ ఫ్రెంచిరాజులు జర్మనుల బలహీనతను చూచి, వారిని జయించుట సులభ మని దానికై యన్నియో యుద్ధములను చేసిరి. తుదకు ఫ్రెంచి చక్రవర్తి యగు నెపోలియన్ కాలమున జర్మనీ దేశ మంతయు ఫ్రెంచివారి యధీన మాయెను. ఇందుమీఁద జాతిభేదముచే జర్మనులకును ఫ్రెంచివారికిని కలిగిన వైరము ఫ్రెంచి రాజుల దురాశచే అభివృద్ధి గాంచెను.

1815-వ సంవత్సరములో ఇంగ్లీషువారును జర్మనీవారును కలసి ఫ్రెంచి చక్రవర్తి యైన నెపోలియను నోడింపగలిగిరి. అది మొదలు జర్మనులు తమ దుస్స్థితిని చూచి విచారపడి, తమ లోపములవలనే ఫ్రెంచివా రింతకాలము తమ దేశముపై అధికారము స్థాపింపగలిగి రని గ్రహించి, ఆలోపములను పోగొట్టుకొనుటకు కావలసిన ప్రయత్నములను చేయుటకు మొదలుపెట్టిరి. ప్రజల యుత్సాహమును ఉద్దేశమును ఇట్లుండు కాలమున, వారి యదృష్టవశముచే అసమానప్రజ్ఞ గల

బిస్మార్కను మహానీయుఁ డొకఁడు జర్మనీదేశమందు జన్మించెను. ఈ మహాపురుషుఁడు తన బుద్ధికుశలతచే ప్రజల యుద్దేశ మిట్టిదని తెలిసికొని, తన ధైర్యసాహసములకలనను నిరుపమానమైన నేర్పు కలనను జర్మనీ [illegible] ప్రజలయందు దేశభక్తిని [illegible] అభివృద్ధిపఱచెను. [illegible] రాజనీతియందు [illegible] గల నేర్పుచేత జర్మని [illegible] గర్భశత్రువులుగ నున్న ఆస్ట్రియావారికిని ఫ్రెంచివారికిని భేదము కల్పించి, వారిలో నొక్కొక్కరి నొక్కొక్కప్పుడు వేఱువేఱుగ యుద్ధమునకు పురికొల్పి. 1866-వ సంవత్సరమున ఆస్ట్రియావారిని, 1871-వ సంవత్సరమున ఫ్రెంచివారిని సంపూర్ణముగ నోడించి వారి [illegible]ము నెల్ల క్షీణింపఁ జేసెను. ఇట్లు క్రమక్రమముగ అంతఃకలహములను శత్రుబాధలను పోఁగొట్టి తుదకు 1871-వ సంవత్సరములో జర్మనీదేశము [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

[illegible] జర్మను [illegible] [illegible] [illegible] మిక్కిలి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] దేశము [illegible] అభివృద్ధిచేయుటకు [illegible] [illegible] [illegible] అభివృద్ధి [illegible] దేశాంతరములలో [illegible] వ్యాపారములను చేసి ధన [illegible] మిక్కిలి శ్రద్ధ వహించి [illegible] [illegible]డిరి. ఇతరులవలె ఇల్లు విడిచి [illegible] ఇతరదేశములకు వెళ్లుట యనిన [illegible] వీరు దేశదేశములకును వెళ్లి యంత్రశాలలను [illegible] నిర్మించి మిక్కిలి సాహసమును ప్రఖ్యాతిని గాంచిరి. జర్మనీదేశములోని జనసంఖ్యయు ధనమును జర్మనుల యైశ్వర్యమును బహుశీఘ్రముగ ఎన్నియో రెట్లు అధిక మాయెను. ఈ నలుబది సంవత్సరములలో వీరివలె సమానముగ అనేకవిషయములయం దభివృద్ధిగాంచినవారు ప్రపంచమందు మఱియొకరు లేరు.

[illegible] విషయములయందును వీ రింత ప్రజ్ఞను చూపుచుండినను, వీరియందు సుగుణసంపత్తి మాత్రము కానరాదాయెను. వీరి యుద్దేశములు చెడ్డవై పరులకు భీతిని కలిగించునవిగ నుండఁజొచ్చెను. మతమందు కూడ వీరికి [illegible] నున్నట్టి శ్రద్ధయు భక్తియు క్షీణించెను.



బిస్మార్కు

ధనమే వీరికి దైవ మాయెను. దేశాంతరములకు వెళ్లి వానిలోని ధనధాన్యసమృద్ధిని చూడఁగనే వాని నన్నిటిని జయించి తమ రాజ్యములో కలుపుకొనవలయు ననెడి దురాశ వీరికి పుట్టెను. తమతోడివారగు ఫ్రెంచివారును రషియావారును ఇంగ్లీషువారును గొప్ప గొప్ప సామ్రాజ్యములను స్థాపించి వివిధదేశములను పరిపాలించుట యేమి? తాము పరిపాలింపకపోవుట యేమి? అనెడి యసూయ వీరియందు కలుగుట కారంభించెను. ఏవిధముగనైన పరదేశములను జయించి తమ యాధిపత్యమును ప్రపంచమందు నలుమూలల వ్యాపింపఁజేయవలయు నను తీర్మానమును వీరు చేసికొనిరి.

ఆలోచించి యాలోచించి తుదకు ఫ్రెంచివారి రాష్ట్రములను జయించుట మిక్కిలి సులభసాధ్యమనియు యుక్తమనియు వీరు [illegible]. తాము బలహీనులమై యున్నప్పుడు తమ దేశమును జయించి [illegible] కపటారము చేయుటకు ఫ్రెంచివారు తలంచియుండిరి. కనుక [illegible] ఫ్రెంచివారి [illegible] చేయుటయందు [illegible] మేమియు లేదని భావించిరి. ఇదిగాక, ఫ్రెంచివారి [illegible] క్షీణించుచున్నదనియు, [illegible] వారు యుద్ధము చేయలేరనియు, కాఁబట్టి యితర దేశములను జయించుటకంటె వారి దేశములను జయించుట సులభమనియు గ్రహించిరి, దీనికి [illegible] [illegible] [illegible] మిక్కిలి శ్రద్ధతో చేయుటకు మొదలుపెట్టిరి. దేశములోని పురుషులందఱు యుద్ధము చేయుటను నేర్చుకొని ప్రభుత్వమువారు [illegible] సమయమున కోరిన ఆనిముషముననే యుద్ధము చేయుటకు సిద్ధపడి రణరంగమునకు రావలసిన విధి యేర్పాటు చేసి, లక్షలకొలఁది సైన్యములను వీరు తయారుచేసిరి. ఇదిగాక, శత్రువులు భేదించుటకు వీలుపడని కోటలను దుర్గములను తమ దేశమునందంతటను కట్టిరి. ఫ్రెంచివారి కోటలను సులభముగ శిథిలము చేయఁగల ఫిరంగులను ఇతరపరికరములను అపరిమితముగ కూడఁబెట్టిరి. ఏటేటను కోట్లకొలఁది రూపాయలు కర్చుపెట్టి యుద్ధనౌకల ననేకములను తయారుచేయ మొదలిడిరి. న్యాయముగనో అన్యాయముగనో పరదేశములను జయించి స్వరాజ్యమును వృద్ధిపఱచుకొనుటకంటె ఉత్కృష్టమైన కార్యము వేఱొకటి లేదని దృఢముగ నమ్మి, దానికొఱకై యన్ని యేర్పాటులు చేయవలయునో వాని నన్నిటిని చేసి, ఫ్రెంచివారి నోడించి వారి దేశములను



యుద్ధకార్యాలయమునందు కిచెనరుప్రభువు రాబర్ట్సుప్రభువుతో సంప్రతించుట.

ఆయన యుద్ధారంభమునందు యుద్ధమంత్రిగ నియమింప బడినపుడు "నేను యోధుడను, నాకు రాజ్యతంత్రములతో ప్రమేయము లేదు." అని నుడివెను. కిచినెరు ప్రభువు సామర్థ్యమునందు సైనిక నివహంబులు, ప్రజలు, మంత్రులు సంపూర్ణ విశ్వాసముగలిగియున్నారు.



యుద్ధారంభమునందు మాన్సు సమీపమున జర్మను సైనికులకును బ్రిటీషు యోధులకును బాహాబాహి యుద్ధము జరిగినది. జర్మనులు మైలుదూరమునందున్న ఫిరంగులతో బ్రిటీషుసైన్యమును సంహారము చేయుచుండిరి. బ్రిటీషు సేనానాయకుడు జర్మనుల ఫిరంగులను వశపరచుకొనమని సైనికులకుత్తరువుచేసెను. తొమ్మిదవ లేన్సరుల పటాలము, గుండ్లవాన కురియుచున్నను, పోయి ఫిరంగులను గాల్చువారిని జంపి ఫిరంగులను పాడుచేసి మరల వచ్చిరి; తిరిగి వచ్చునపుడును గుండ్లవానను జర్మనులు కురిపించిరి. ఆ యోధాగ్రేసరుల శౌర్యమును గొనియాడుచు విలియం వాట్సనుకవి గీతములను విరచించెను. ఈ పటము ఆ రంగమును దెలుపుచున్నది.

స్వాధీనపఱచుకొనుటకు సమయ మెప్పుడెప్పుడు దొరకునా, ఎప్పు డెప్పుడు తమకోరిక లీడేఱునా యని కాలమును నిరీక్షించుచు, కడ చిన నలువది సంవత్సరములనుండియు జర్మనీవారు కాచియుండిరి. పగనియింటిని దోఁచుకొనుటకు ఇన్ని ప్రయత్నములను, ఇంత యేక దీక్షతో చేసినవారు మఱియొకరు లేరు.

1871-వ సంవత్సరము మొదలు ఫ్రెంచివారు కూడ ఊరక యుండలేదు. అయినను, వీరి యుద్దేశము ఇతరదేశములను జయిం చుట కాదు. తమ కున్నదానితో తృప్తి పొంది, తమ రాజ్యమును శత్రుబాధలనుండి కాపాడుకొనుటయే వీరి ప్రధానోద్దేశమై యుం డెను. 1870,1871-సంవత్సరములలో వీరికిని జర్మనులకును జరిగిన యుద్ధమందు వీరపరిమితనష్టమును పొందిరి. యుద్ధము ముగిసిన తర్వాత కఠినహృదయులగు జర్మనులు వీరియొద్దనుండి మున్నూఱు వందల కోట్ల (300,00,00,000) రూపాయలను ఆల్సేసు లోరైన్ అను రెండు రాష్ట్రములను తీసికొనిరి. ఏకకాలమున ఇంత గొప్ప నష్టమును భరింపవలసినవారై ఆ తఱుణమందు దీని నెట్లో ఫ్రెంచి వారు సహించిరి గాని, అది మొదలు జర్మనీవారిపై పగతీర్చుకొని ఈ రాష్ట్రములను జయించి తిరిగి తమ రాజ్యములో కలుపుకొను టకు సమయ మెప్పుడెప్పుడు వచ్చునా యని నిరీక్షించుచునే యుండిరి. ఇది గాక, జర్మనీవారు చేయుచున్న యుద్ధసన్నాహ మును చూచి వీరు మరింత భయపడి, ఈ సన్నాహ మంతయు తమ్ము దండించుటకే యని తెలిసికొని, వీరు కూడ తగిన యుద్ధ సన్నాహము గావింపఁజొచ్చిరి. జర్మనీవారివలెనే వీరు కూడ తమ దేశమం దున్న పురుషు లందఱిచేత యుద్ధమును నేర్పి గొప్ప సైన్య మును తయారుచేసిరి. జర్మనులు తమదేశములోనికి వచ్చుటకు వీలు లేకుండునట్లు తూర్పుభాగమం దంతటను పెక్కు కోటలను కట్టి వానియందు ఫిరంగులు మొదలగు అనేకయుద్ధసాధనములను సిద్ధ పఱచి యుంచిరి; వీరును విశేషధనము వ్యయపెట్టి యుద్ధనౌక లను కట్టిరి.

ఇట్లు ఫ్రెంచివారును జర్మనులును నలుపది సంవత్సరముల నుండి ఒకరితో నొకరు పందెము వేసికొనినట్లు యుద్ధసన్నాహము నందు ఒకరిని మించి మఱియొకరు పనిచేయుచుండినను, ఫ్రెంచివారు తుదకు జర్మనులతో తులతూఁగలేకపోయిరి. జర్మనీ దేశములోని జన సంఖ్యయు పురుషుల సంఖ్యయు మిక్కిలి యధికముగ వృద్ధియగుచుం డుటవలనను ఫ్రెంచివారి సంఖ్య యట్లు వృద్ధి గాక యథాప్రకారముగ నుండుటవలనను జర్మనుల సైన్యములు ఫ్రెంచిసైన్యములకంటె అతిశ యించియుండెను. ఏటేటను ఫ్రెంచివారికంటె ఎక్కువ సొమ్మును నావలపై కర్చుపెట్టుచుండుటవలన జర్మనీవారి యుద్ధనౌకల సంఖ్య కూడ ఫ్రెంచివారి యుద్ధనౌకల సంఖ్యను మించియుండెను. కాఁబట్టి యిట్టి సందర్భమున జర్మనులతో తమకు యుద్ధము సంభవించినయెడల 1871-వ సంవత్సరపు యుద్ధమందువలె మరల తమకపజయము కలుగు నేమో యని ఫ్రెంచివారు భయపడసాగిరి. ఇట్లుండ, కొన్ని కారణ ములవలనను, ఫ్రెంచివారి యదృష్టవశమునను, 1891-వ సంవత్సరము మొదలు రషియావారును, 1905-వ సంవత్సరము మొదలు ఇంగ్లీషు వారును వీరికి స్నేహితులై సహాయము చేయుట కంగీకరించిరి. ఇట్టి సహాయము లేక వీ రొంటరిగా నున్నప్పుడే వీరిని జయింపవలయు నని జర్మను లెన్నిసార్లో ప్రయత్నము చేసిరి గాని, వారి ప్రయత్న ములు సఫలములు కాకపోయినవి.

3 జర్మనీ, రషియా, ఫ్రాన్సు

జర్మనీవారు ఐకమత్యము లేక మిక్కిలి బలహీనులుగ నుండి నంతవఱకును వారికి రషియావారి వలన భయమును లేకయుం డెను. కాని 1871-వ సంవత్సరములో జర్మని సామ్రాజ్య మొక చక్రవర్తి యాధిపత్యముక్రింద స్థాపింపబడిన దినమునుండి జర్మనీ వారు క్రమక్రమముగ బలవంతులు కాఁజొచ్చిరి. ఇది గాక, యెల్లప్పుడు వీరు యుద్ధసన్నాహమందే కాలము గడుపుచుండిరి. దీని నంతను చూచి రషియాను జయించుటకొఱకే యీ సన్నాహ మంతయు జర్మనులు చేయుచున్నారని రషియావా రనుమానపడు టకు మొదలిడిరి. క్రమక్రమముగ వారి కొదవిన యీ యనుమా నము వృద్ధియై విరోధభావముగ పరిణమించెను.

1875-వ సంవత్సరములో జర్మనీవారు ఫ్రెంచివారితో యుద్ధ మును తలపెట్టఁగా, రషియా చక్రవర్తి తాను ఫ్రెంచివారికి సహాయము చేసెదనని చెప్పినందున జర్మనుల ప్రయత్నములు విఫలము గాంచె ను. 1880-వ సంవత్సరములో టర్కీ విషయమై యొక పెద్ద సభ జరిగెను; ఆ సభకు ఇంగ్లండు రషియా మొదలగు ఐరోపాదేశముల యొక్క రాయబారులు వచ్చి, బిస్మార్కును సభాధ్యక్షు నిగ నియమించుకొని సభ చేసిరి. ఆ సభలో బిస్మార్కు రషియాకు విరుద్ధముగ నడచి, రషియాకు చెందవలసిన లాభములను కొన్నిటిని పొందనీయక, టర్కీలోని [illegible] హక్కును కలిగియుండునని యాస్ట్రి యావారికి [illegible] ఇప్పిం చెను. ఈ సభ ముగిసిన తర్వాత రషియావారికి జర్మనులపైఁద కలి గిన క్రోధము మరింత యభివృద్ధి గాంచెను. దీనివలన ఈ రెండు దేశ ములవారికి యుద్ధము సంభవించునట్లుండెను. దీనిని చూచి రాజ నీతియందు మిక్కిలి నేర్పు గల బిస్మార్కు ఇతరదేశముల సహాయ మును సంపాదించుట యావశ్యకమనియు, అట్లు చేసినయెడల రషియా నోడించుట సులభమనియు, గ్రహించి తత్క్షణమే యాస్ట్రియా చక్ర వర్తిని కలసికొని వారితో నొక యేర్పాటు చేసికొనెను. అది మొదలు రషియాతో యుద్ధము సంభవించినయెడల జర్మనీవారును ఆస్ట్రియావారును కలసి యుద్ధము చేయవలయు నని ఆస్ట్రియా చక్రవర్తియు జర్మను చక్రవర్తియు అంగీకరించిరి. ఆస్ట్రియావారు జర్మనులనియు వీరికిని స్లావులగు రషియావారికిని బద్ధవైర మున్న దనియు ఇదివఱకే మనకు తెలియును. తమకు విరోధు లయిన యాస్ట్రి యావారితో జర్మను చక్రవర్తి యొడంబడిక చేసికొన్నాఁడని వినఁ గనే రషియావారి కోపమునకు మితి లేకపోయెను. కాని బిస్మార్కు జర్మనీకి మంత్రిగ నుండినంతవఱకు రషియాచక్రవర్తిని ముఖస్తుతి చేసియు ఆయనకును ఆయన మిత్రులకును భేదము కల్పించియు

ఆయన లాభముకొఱకు పాటుపడునట్లు నటించియు యుద్ధము రాకుండఁ జేయఁగలిగెను. 1888-వ సంవత్సరములో ఇప్పటి జర్మన్ చక్రవర్తి యగు రెండవ విలియము రాజ్యాధిపత్యమును వహించి బిస్మార్కుతో కలహించి అతనిని మంత్రిపదవినుండి తొలఁగించి, అది మొదలు రషియా చక్రవర్తిని మిక్కిలి చులకనగా చూచుటకు మొదలిడెను. అందువలన జర్మనీకిని రషియాకును ఇదివఱకే కలిగిన వైరము పెరుగుచు వచ్చెను.

క్రమక్రమముగ టర్కీనిమిత్తమై వీరివురకు విరోధ మభివృద్ధి కాఁజొచ్చెను. పరదేశములను క్రమముగనో యక్రమముగనో జయించి తమ రాజ్యమును వృద్ధిపఱచుకొనవలయు ననెడి దురాశ 1871-వ సంవత్సరము మొదలు జర్మనులయం దుత్పత్తియైన దని యిదివఱకే మనకు తెలిసియున్నది. ప్రపంచమునందు జయించి వశపఱచుకొనఁదగిన దేశములు మూఁడు విధములుగ నున్నవి:—(1) నీగ్రోలు మొదలగు నల్లజాతి మనుష్యులు కాపురముండు ఆఫ్రికాఖండములోని దేశములు మొదటిరకములో చేరును. ఈ మనుష్యులకు నేర్పుగల నాగరికు లగు తెల్లవారితో యుద్ధము చేయుటకు తెలియదు. తుపాకి శబ్దము విననంతనే భయపడి శరణుజొచ్చునట్టి స్థితిలో నీ మనుష్యులున్నారు. కనుక ఈ దేశములను యుద్ధము లేమియు చేయక యే సంపాదించవచ్చును. తూర్పు ఆఫ్రికా, పశ్చిమాఫ్రికా దేశములను జర్మను లిట్లాగే స్వాధీనపఱచుకొనిరి. (2) ఎక్కువ నాగరికము గాంచి మిక్కిలి యభివృద్ధి పొందిన తెల్లవారి యధీనమం దున్న ఆఫ్రికా ఆసియా ఖండములం దుండు దేశములు రెండవ రకములో చేరును. వీనిని జయించుటకు బహు కష్టము. తమతో సమాన బలసంపత్తియు తమకంటె నధికబలమును నున్నట్టియు ఫ్రెంచివారియొక్కయు ఇంగ్లీషువారియొక్కయు అధీనమం దుండుటవలన వీరి సైన్యముల నోడించి యాదేశములను వశపఱచుకొనుట జర్మనులకు సాధ్యమైన పని కాదు. (3) మూఁడవ రకములో చేరిన దేశములలోని ప్రజలు నాగరికులే కాని రాజకీయ విషయములందు మాత్రము వీరి కెట్టి జ్ఞానమును లేదు. టర్కీ పర్షియా చైనా మొదలగునవి యిట్టి దేశములు.

అంతఃకలహములవలన క్షీణించుచున్న టర్కీ రాజ్యమును చూచి, ఇది స్లావులగు రషియావారి యాధీనము కాకుండ తమ యాధీనమం దుంచుకొనవలయు నని జర్మనులు ప్రయత్నము చేయఁదొడఁగిరి. ఇందునిమిత్తమై యుద్ధము చేయుటకన్న సంధిమాటలు చెప్పుట యుక్తమని యెంచి 1871 వ సంవత్సరము మొదలు జర్మనీవారు తురకల స్నేహమును సంపాదింపఁగలిగిరి. తురకల సైన్యము క్రొత్త పద్ధతుల ప్రకారము శిక్షితము కావలసియున్న దనియు, అట్లు తాము చేయించెద మనియు టర్కీసుల్తానునకు బోధించి, సైన్యమందు జర్మను లనేకు లుద్యోగములను సంపాదించిరి. టర్కీరాజ్యమందు వ్యవసాయమును వ్యాపారమును నూతనమార్గముల ననుసరించి యభివృద్ధి చేసెద మని యా రాజ్యమందు రైళ్లు వేయుటకును వర్తకశాలలు కట్టుటకును హక్కులు సంపాదించిరి. ఇట్లు క్రమక్రమముగ సుల్తానుయొక్క దయకు పాత్రులై పరిపాలనావిషయమందు కూడ ఆయనకు మంత్రాలోచన చెప్పుటకు మొదలిడిరి. సైన్యములు జర్మనుద్యోగస్థుల యధీనమైపోయినవి; రైళ్లు మొదలగునవి వీరి వశమందు నిలిచినవి; ఇట్టి స్థితిలో పేరునకు సుల్తా నొకఁ డుండెను, అధికారమంతయు జర్మను లనుభవించుచు సుల్తానును తమచేతిలోని బొమ్మవలె ఆడింపఁగలిగిరి. సుల్తాను ఈ మోసమును గ్రహింపలేక, స్లావులతో తనకు యుద్ధము సంభవించినపుడు, జర్మనులు తనకు సహాయము చేయుదు రని ధైర్యపడియుండెను. తురకలీయుద్ధమందు జర్మనులతో చేరి ఇంగ్లీషు ఫ్రెంచి రషియావారలపై యుద్ధము చేయుచుండుట కిదియే కారణము.

జర్మనీవారి సైన్యములు లెక్కకు మించియుండెను; ఆస్ట్రియావారితో కలసి వీరు రషియావారితో యుద్ధము చేయుటకై సిద్ధపడియుండిరి; ఇప్పుడు టర్కీరాజ్యమును కూడ స్వాధీనపఱచుకొనఁగలిగిరి. ఇట్టి స్థితిలో తా మొంటరియై యుండినయెడల తమ కపాయము సంభవించు నని రషియావారు స్నేహితులను సంపాదించుకొనుటకు మొదలిడిరి. జర్మనులతో విరోధము పూని వారితో సమానముగ యుద్ధసన్నాహము చేయుచు తమకు వారితో తులతూఁగలేక స్నేహితులను వెదకుచు ఫ్రెంచివా రుండిరిగదా? ఈ ఫ్రెంచివారితో స్నేహము చేసికొనిన బాగుండు నని రషియావా రనుకొనుటకు మొదలిడిరి. 1891-వ సంవత్సరము మొదలు రషియావారికిని ఫ్రెంచివారికిని మైత్రి వృద్ధికాఁజొచ్చెను. ఇది గాక, రషియాదేశస్థులు మిక్కిలి ధనవంతులు కారు. జర్మనీతో యుద్ధము సంభవించినయెడల దానిలో జయము సంపాదించుటకు సైన్యములు, ఫిరంగులు, యుద్ధనౌకలు విశేషముగ కావలసియుండును. ధనము లేకుండ వీనిని సంపాదించుట యసాధ్యము కదా? కనుక రషియావారు పరదేశస్థుల యొద్దనైన అప్పు చేసి ఈ యుద్ధసాధనములను కూర్చుకొనుటయందు ఖర్చు పెట్టవలెనని తీర్మానించుకొనిరి. ఫ్రాన్సుదేశమందు విశేషధన ముండెను. ఫ్రెంచివారు దీనిని తగిన వడ్డికి అప్పిచ్చుటకు సిద్ధపడియుండిరి. వెదుకఁబోయిన తీఁగ కాలికి చుట్టుకొన్నట్లు అప్పిచ్చువారికొఱకు విచారించుచున్న రషియావారికి ఫ్రెంచివా రెంత సైకము కావలసినను ఇచ్చుటకు నిశ్చయించుకొనిరి. ఇట్లు కాలక్రమమున రషియావారికిని ఫ్రెంచివారికిని అన్యోన్యస్నేహ మభివృద్ధి కాఁదొడఁగెను. తుదకు, జర్మనీవారితో యుద్ధము సంభవించినయెడల ఈ రెండు దేశములవారును కలసియే యుద్ధము చేయవలెనని వారొక యొడంబడిక చేసికొనిరి. ఇందువలననే రషియావారును ఫ్రెంచివారును కలసి జర్మనులతో ఇప్పుడు యుద్ధము చేయుచున్నారు.

4 ఇంగ్లాండు, జర్మని, ఫ్రాన్సు

కడచిన నాలుగు వందల సంవత్సరములనుండి ఇంగ్లీషువారు ఐరోపాఖండమం దెన్నియో యుద్ధములు చేసియున్నారు. కాని యొక యుద్ధములో కూడ ఆ ఖండమం దుండెడి తెల్లవారి దేశములను జయించి తమ రాజ్యములో చేర్చుకొనవలయు నను దురాశ వీరిని పట్టుకొన్నది కాదు. ఇదియే వీరు గావించిన యుద్ధ

ములకును తెల్లవారితో మిగిలినవారు చేసిన యుద్ధములకును గల భేదము. ఐరోపాఖండమందలి దేశములను జయింపవలయు నను దురాశ లేనియెడల, ఇంగ్లీషువారిన్ని యుద్ధముల నెందుకు చేయవలె నని చదువరు లడుగవచ్చును. దీనికి రెండు జవాబు లున్నవి:—(1) తమ దేశమును శత్రువులనుండి కాపాడుకొనుటకొఱకే వీ రిన్ని యుద్ధములు చేసిరి. ఇదియే వీరి ప్రధానోద్దేశము. 1550-వ సంవత్సరము మొదలు 1600-ల సంవత్సరమువఱకు ఐరోపాఖండమం దగ్రగణ్యతను పొంది ఖండాంతరములం దనేక దేశములను స్వాధీనపఱచుకొన్న స్పెయిను దేశపురాజులు ఇంగ్లండును జయింప నెంచఁగా, వారితో ఇంగ్లీషువారు ఘోరయుద్ధమును చేయవలసినవారైరి. తర్వాత 1796-వ సంవత్సరము మొదలు 1815-వ సంవత్సరమువఱకు ఐరోపా నెల్ల స్వాధీనపఱచుకొని, అసమానబలపరాక్రమములు కలవాఁడై ఫ్రెంచి చక్రవర్తి యగు నెపోలియను ఇట్టి యూహనే కలిగియుండఁగా, స్వదేశమును కాపాడుకొనుటకై ఇంగ్లీషువారు వానితో ఇరువది సంవత్సరములు పట్టుదలతో ఎడతెగక యుద్ధము చేసిరి. (2) ఐరోపాఖండములో బలవంతు లగు రాజు లెవరైనను దురాశాపరులై బలహీను లగు వారిని జయించుటకొఱకు ప్రయత్నము చేసినయెడల సాధ్యమైనంత వఱకు అట్టి ప్రయత్నములకు విఘ్నము కలిగించి బలహీనులను దీనులను రక్షించుటయే ఇంగ్లీషువారి రెండవ యుద్దేశము. 1550-వ సంవత్సరము మొదలు స్వాతంత్ర్యము నిమిత్తమై స్పెయినురాజులతో హోలెండువారు యుద్ధము గావించుచుండ, వారికి స్వాతంత్ర్యమును సంపాదించుటకై ఇంగ్లీషువారు స్పెయినురాజులతో యుద్ధము చేసిరి. ఇందువలననే హోలెండువారికి స్వాతంత్ర్యము దొరకెను. అటుతర్వాత 1700 సంవత్సరము ప్రాంతమునను 1790-వ సంవత్సరము తర్వాతను ఫ్రెంచిరాజులు హోలండు బెల్జియము మొదలగు చిన్నచిన్న దేశములను జయించి స్వాధీనపఱచుకొనుటకు ప్రయత్నము చేయఁగా, ఇంగ్లీషువా రాప్రయత్నములకు విఘ్నము గావించి యీ చిన్నదేశములను కాపాడిరి. పరరాజుల బాధ నోర్వలేక స్వసౌఖ్యముకొఱకు పాటుపడుచుండిన ఐరోపాలోని దేశములలో ఇంగ్లీషువారి సహాయమును పొందని దేశ మొక్కటి కూడ లేదు. 1756-వ సంవత్సరము మొదలు 1760-వ సంవత్సరమువఱకును, తర్వాత 1815-వ సంవత్సరములోను జర్మనులు కూడ ఇట్టి సహాయమును పొందిరి. ఇంగ్లీషువారు చేసిన యుద్ధముల కన్నిటికిని ఇవియే ప్రధానకారణములు.

బెల్జియము హోలెండుల స్థితి

ఐరోపాఖండమందు బలవంతులుగ నుండువా రెవరును హోలెండు బెల్జియము దేశములను జయించి స్వాధీనపఱచుకొనుట ఇంగ్లీషువారి కిష్టము లేదు. ఈ రెండు దేశములును ఇంగ్లండునకు మిక్కిలి సమీపమందున్నవి. వీని సముద్రతీరమున విశాలమైనట్టియు అనేకయుద్ధనౌకలు నిలుచుటకు వీలైనట్టియు రేవులుగల పట్టణము లనేకము లున్నవి. ఈ పట్టణములలో యుద్ధనౌకలను చేర్చి వానితో ఇంగ్లండుపైకి దండెత్తివచ్చుట మిక్కిలి సులభమైన పని. వేఱొక ప్రదేశమున సైన్యములను యుద్ధనౌకలను సమకూర్చుకొని సముద్రము దాఁటి యింగ్లండుపైకి వచ్చుట సాధ్యమైన పని కాదు. ఫ్రాన్సు దేశము ఇంగ్లండునకు మిక్కిలి సమీపమందున్నను, దాని యుత్తర తీరమందు విశాలమైన రేవుపట్టణ మొకటి కూడ లేకపోవుటవలన, ఫ్రెంచివా రిదివఱలో ఇంగ్లండుపై దాడి వెడలుటకు చేసిన ప్రయత్నము లన్నియు విఫలము లయినవి. స్పెయిను దేశము ఇంగ్లండునకు చాల దూరమం దుండుటవలన ఇంగ్లండును జయించు నిమిత్తమై స్పెయిను రాజులు చేసిన ప్రయత్నములు కూడ వ్యర్థము లయినవి. హోలెండు బెల్జియము దేశములను స్వాధీనపఱచుకొనినఁ గాని యెవరికిని ఇంగ్లండుపైకి వచ్చుటకు వీలుండదు. కనుకనే వీనిని స్వాధీనపఱచుకొనుట కెవరు ప్రయత్నము చేసినను, ఆప్రయత్నమునకు విఘ్నము కలిగించుట ఇంగ్లీషువారి కవశ్యమై యున్నది. ఇందువలననే ఇంగ్లీషువా రిదివఱలో అనేకపర్యాయము లీ రెండు దేశములను సంరక్షించు నిమిత్తము ఫ్రెంచివారితోను స్పెయినువారితోను యుద్ధము గావింపవలసివచ్చెను. ఇందునిమిత్తముగనే 80 సంవత్సరములనాఁడు బెల్జియమును సర్వకాలసర్వావస్థలయందును రక్షించెద మని ఇంగ్లీషువారు కంకణము కట్టుకొనిరి. జర్మనీవారిప్పుడు బెల్జియమును స్వాధీనపఱచుకొన్నది సులభముగ ఇంగ్లండుపైకి తమ సైన్యములను పంపుటకే. తమ దేశమును రక్షించుకొనుటకు పూర్వము హోలెండు బెల్జియము దేశములను రక్షించుట ఇంగ్లీషువారికి విధియై యున్నది.

జర్మనులయెడల ఇంగ్లీషువా రిదివఱ కెట్టి శత్రుత్వమును వహించియుండలేదు. జర్మనులు కష్టదశలో నున్నప్పుడు, ఇంగ్లీషువారు వారి కెన్నిమార్లో సహాయము చేసిరి. ఫ్రెంచి చక్రవర్తి యగు నెపోలియనును జర్మనీ దేశమునుండి వెడలఁగొట్టుటలో జర్మనులకు ఇంగ్లీషువారు గావించిన సహాయము ఇంతింత కాదు. ఇంగ్లీషువారి సహాయము లేనియెడల జర్మనులకు ఇంత శీఘ్రములో స్వాతంత్ర్యము లభించియుండఁజాలదు. 1871-వ సంవత్సరపు యుద్ధములో శత్రువుల నోడించి, అంతఃకలహములను పోఁగొట్టుకొని, జర్మనులు తమ దేశము నంతటి నొక చక్రవర్తి పరిపాలనలోనికి తీసికొనిరాఁగలిగిరని విన్నతోడనే, ఇంగ్లీషువారు పొందిన యానందమునకు మితి లేకయుండెను. 1871-వ సంవత్సరము తర్వాత అనేకసంవత్సరముల వఱకు, జర్మనులకు శత్రువు లయిన రష్యావారితోఁ గాని ఫ్రెంచివారితోఁ గాని ఇంగ్లీషువారు స్నేహము చేసియుండలేదు. జర్మనీవారికిని ఇతరులకును వివాదములు కలిగినప్పు డనేకపర్యాయము లింగ్లీషువారు జర్మనుల పక్షమందే యుండిరి. ఆఫ్రికా మొదలగు ఖండాంతరములయందు దేశములను సంపాదించుటకై జర్మనులు ప్రయత్నములు చేయుచుండ, ఇంగ్లీషువారు వీరి కంత మాత్రమును అడ్డుపడక ఎంతయో సహాయము కూడ చేసిరి. ఇంగ్లీషువారే యడ్డుపడియుండినయెడల, జర్మనీవారి కితరదేశములయం దింత రాజ్యము లభించియే యుండఁజాలదు. జర్మనులు సరసు లనియు, తాము వారును కలసి మెలసి యైకమత్యముతో నుండినయెడల అందఱికిని క్షేమకరముగ నుండు ననియు ఇంగ్లీషువారు నమ్మి వారితో స్నేహము

సంపాదించుటకై యెన్నియో ప్రయత్నములు చేయుచుండిరి.

ఓస్మానుస్య సంత్రిపదము మనకు గుండ సంబంధము కలుగుటకును జర్మనులు కూడ ఇంగ్లీషువారియెడల స్నేహభావము కలిగియే ప్రవర్తించుచుండిరి. అటుతర్వాత ఇప్పటి చక్రవర్తి యగు రెండవ విలియము సర్వాధికారము వహింపగనే ఆ యభిప్రాయము మారిపోయెను. ఇంగ్లండు జర్మనీకంటె చాల చిన్న దేశమైనప్పటికిని, జర్మనుల సంఖ్యకంటె ఇంగ్లీషువారి సంఖ్య చాల తక్కువ యయినప్పటికిని, ఇంగ్లీషువారు ప్రపంచములో నాలుగవ భాగమునకు ప్రభువులై యుండుటయు, ౩౫ కోట్ల నల్లవారు వీరి పరిపాలనలో నుండుటయు చూచి, జర్మనీవారు అసూయపడసాగిరి. ఈ యసూయయే క్రమక్రమముగ విరోధముగ మారి యిప్పటి మహాయుద్ధమునకు ప్రధానకారణమైనది. ఈ యసూయ పుట్టినది మొదలు ఇంగ్లీషువారి నోడించి దేశాంతరములలో వారి పరిపాలనక్రిందనున్న రాష్ట్రములను స్వాధీనము చేసికొనుటకై జర్మనులు ప్రయత్నములు చేయసాగిరి. ఎంతయో సొమ్ము కర్చుపెట్టి సైన్యములను వృద్ధిచేయుచుండినను, ఇంగ్లండు సముద్ర మధ్యమందొక ద్వీపమగుటవలనను, ఇంగ్లీషు పరిపాలనక్రింబడిన దేశములు సముద్రమునకు నావల నుండుటవలనను, నౌకాబలము లేకుండ వీనిని జయించుట యసాధ్యమని జర్మనులు గ్రహించిరి. అది మొదలే కోటను కోట్లకొలది రూపాయలు వ్యయము చేసి యుద్ధనౌకలను కట్టుటకు మొదలిడిరి. కడచిన పదిపండ్రెండు సంవత్సరములనుండియు జర్మనులు యుద్ధనౌకలకుగాను 450 కోట్ల రూపాయలు కర్చుపెట్టిరి.

ఆంగ్లేయులు జర్మనులను శంకించుట

ఇంగ్లీషువారు జర్మనుల నౌకాబల వృద్ధి యగుచుండుటను జూచి "జర్మనీవారి కింత నౌకాబల మెందుకు? జర్మనీకి శత్రువు లయిన రష్యావారును ఫ్రెంచివారును సైన్యములతో భూమిమీద యుద్ధము చేయువారే గాని సముద్రముమీద యుద్ధము చేయువారు కారు. వారిని జయించుట కింత నౌకాబల మవశ్యకము కాదు గదా! ఏ యుద్దేశముతో జర్మనులు యుద్ధనౌకల నిమిత్తమై యింత ద్రవ్యము కర్చుపెట్టుచున్నారు?" అని యాలోచించుటకు పూనిరి. జర్మనులయెడ ఇంగ్లీషువారు స్నేహభావమును గౌరవమును కలిగియుండువారు గనుక జర్మనులకు ఇంగ్లీషు దేశముల నపహరింపవలెనను దురుద్దేశ మున్నదని వారు మొట్టమొదట నమ్మకొనలేదు. కాని క్రమక్రమముగ రహస్యము బయలుపడజొచ్చెను. జర్మను చక్రవర్తియొక్క మాటలవలనను పనులవలనను ఆతని యుద్దేశ మేదియో స్పష్టమాయెను. దక్షిణాఫ్రికాలో ఇంగ్లీషువారికిని బోయర్లకును యుద్ధము సంభవించినప్పుడు, జర్మను లింగ్లీషువారికి మిత్రులవలె నుండినను, బోయర్ల జయమునే కోరుచు దానికొరకై యెంతయో పాటుపడిరి; ఇంగ్లీషువారి సైన్యము లాయుద్ధములో అక్కడక్కడ కొన్ని యపజయములు పొందగా, ఆ సైన్యము నెగతాళిచేయ మొదలిడిరి. ఇట్టి సందర్భమున జర్మనులను గురించి ఇంగ్లీషువారి కనుమానము కలిగెను. ఈ యనుమానమే క్రమక్రమమున విరోధ మాయెను. ప్రెసిడెంటు క్రూగరు నభినందించుచు దక్షిణాఫ్రికాయుద్ధము జరగుచున్నప్పుడు కెయిజరుగా రొక తంత్రీవార్త నంపి ఇంగ్లీషువారికి మిక్కిలి యాగ్రహము కలిగించిరి.

జర్మనుల యుద్దేశము లిట్టివని తెలిసికొనినప్పటినుండి ఇంగ్లీషువారు తమ నౌకాబలమును వృద్ధిపఱచుకొనుటయే గాక, ఇతర దేశములతో తమ కదివరకు గల వైరమును మాని వానితో స్నేహము సంపాదింపసాగిరి. రెండు వందల సంవత్సరములుగ ఫ్రెంచివారితోను, వంద సంవత్సరములనుండి రష్యావారితోను ఇంగ్లీషువారికి విరోధ ముండినది. రష్యావారు టర్కీ పర్షియా ఆఫ్గనిస్థానము మొదలగు దేశములను జయించి తుదకు ఇండియామీదికి వచ్చి, ఈ దేశమునుండి ఇంగ్లీషువారిని వెడలిమివేయ నుద్దేశించియున్నారని ఇంగ్లీషువా రీ వంద సంవత్సరములనుండియు అభిప్రాయపడి, రష్యావారితో రెండు మూడు మార్లు యుద్ధము కూడ చేసియుండిరి. 1700 సంవత్సరము మొదలు 120 సంవత్సరములవఱకు ఇంగ్లీషువారు ఫ్రెంచివారితో యుద్ధము చేసి వారియొద్దనుండి కనడా మొదలగు దేశములను సంపాదించి, 1750-వ సంవత్సరము ప్రాంతమున వారిని మన దేశమునుండి వెడలిమివేసి వారి చక్రవర్తి యగు నెపోలియనుయొక్క గర్వము కన్నిటికి 1815-వ సంవత్సరమునాటికి భంగము కావించిరి. 1880-వ సంవత్సరము మొదలు ఈజిప్టు విషయమై కూడ ఇంగ్లీషువారికిని ఫ్రెంచివారికిని వివాదములు జరగుచుండెను. తమ యధీనములో ఈజిప్టు నుంచుకొనవలయునని ఇంగ్లీషువారును, తమ యధీనములో నుంచుకొనవలయునని ఫ్రెంచివారును వివాదపడుచు, ఇంగ్లీషువా రా దేశమును వశపఱచుకొనిన తర్వాత కొన్ని సంవత్సరములకు వారితో ఫ్రెంచివారు (1898-వ సంవత్సరములో) యుద్ధము కూడ తలపెట్టిరి. 1899-వ సంవత్సరము మొదలు 1902-వ సంవత్సరమువఱకు ఇంగ్లీషువారు బోయర్లతో యుద్ధము చేయుచున్నప్పుడు, వారి కపజయము రావలెనని కోరినట్టి విరోధులే కాని జయము కలుగవలెనని కోరిన మిత్రులు యైరోపాఖండమందలి బలవంతులలో నొకరు కూడ లేకయుండిరి. ఇంగ్లీషువా రా యుద్ధమం దపజయము పొందినయెడల, ఇండియామీదికి దండెత్తివచ్చుట సులభమగునని రష్యావారును, ఈజిప్టును స్వాధీనపఱచుకొనుట సులభమగునని ఫ్రెంచివారును, ఆలోచించుచుండిరి. కాని, యా యుద్ధము ముగిసిన తర్వాత, ఫ్రెంచివారితోను రష్యావారితోను విరోధము వహించి యుండుటవలన లాభము లేదనియు, జర్మనీవా రందఱికిని విరోధులుగ నుండుటవలన వారినుండి యేలాటి భయమును లేకుండుటకై మిగిలినవా రందఱు నొకరితో నొకరు కలసియుండుట యుక్తమనియు, ఇంగ్లీషువారు నిశ్చయించుకొనిరి. ఈ నిశ్చయము ననుసరించి 1904-వ సంవత్సరములో ఇంగ్లీషువారును ఫ్రెంచివారును అప్పటివఱకు తమ కుండిన పరస్పరవివాదముల నన్నిటిని పరిష్కరించుకొని జర్మనీతో యుద్ధము సంభవించినయెడల పరస్పరము సహాయము చేసికొనవలయునని యొడంబడిక గావించుకొనిరి. ఇట్లే 1907-వ సంవత్సరములో రష్యావారికిని తమకును గల వివాదముల నన్నిటిని

ఇంగ్లీషువారు పరిష్కరించుకొనిరి; జర్మనీతో తమకు యుద్ధము సంభవించినపుడు తూర్పుదేశములయందు దళ్లకులు లేకుండుటకై 1905-వ సంవత్సరములో జపానువారితో కూడ నొక సమాధానము చేసికొనిరి. కనుక 1902-వ సంవత్సరములో స్నేహితుల నే కలిగియుండని ఇంగ్లీషువారు 1907-వ సంవత్సరమునాఁటికి రషియా, ఫ్రాన్సు, జపాను దేశములవారి స్నేహమును సంపాదింపఁగలిగిరి. ఆ కాలమునం దాంగ్ల మంత్రులలో నొకరైన చేంబర్లేనుగారు ఆంగ్లసామ్రాజ్యస్థితిని గుఱించి ముచ్చటించుచు 'మిత్రహీనమైన సుఖస్థితియందు సామ్రాజ్యమున్న' దని గర్వముతో పలికెను. శ్రీ యేడవ ఎడ్వర్డు సార్వభౌముని రాజనీతివలన నాంగ్లసామ్రాజ్యమునకు మిత్రవర్గ మేర్పడి బలవత్తరమయ్యెను.

III-వ ప్రకరణము

ఇరుపక్షములవారి బలాబలములు

ఇంగ్లండు ఫ్రాన్సు సర్వియా రషియా మాంటినిగ్రో బెల్జియము జపాను ఇటలీ దేశములవా రొక పక్షమునను; జర్మనీ ఆస్ట్రియా టర్కీ దేశములవారు నొక పక్షమునను చేరి, యెందుకొఱకుగాను ఇప్పటి యుద్ధమునకు పూనిరో మొదటి రెండు ప్రకరణములో వివరింపఁబడిన విషయములనుండి మనకు తెలియుచున్నది.



సమస్త దేశములయందును సమస్త కాలములయందును ఇదివఱ కన్నియో యుద్ధములు జరిగినవి కాని, వానిలో ఒక్కటియైనను ఇప్పటి యుద్ధముతో సమానమైనది కాదని నిస్సంశయముగ చెప్పవచ్చును. బలవంతులని ప్రసిద్ధిగాంచినట్టి ఇన్ని దేశములవారు ఇదివఱకే కాలమందు యుద్ధమున ప్రవేశించినది లేదు. ఇదివఱకే చెప్పినట్లుగాని ఇప్పటివలె లక్షలకొలఁది మనుష్యులను వందలకొలఁది యుద్ధనౌకలను రణరంగమునకు తీసికొని వచ్చినవా రెవరును లేరు. ఇదివఱకే యుద్ధమందుఁ గాని ఇంత చిత్రవిచిత్రము లయినట్టియు ఇంత ప్రాణోపద్రవకరము లయినట్టియు, ఇంత దూరము తమ శక్తిని వ్యాపింపఁజేయునట్టియు విమానములను, జలయంత్రములను, ఫిరంగులను శత్రునాశనముకొఱ కెవరును ఉపయోగపఱిచినది లేదు. ఏ యుద్ధఫలమును మానవకోటి యంతయు ఇంత యాతురతతో నిరీక్షించినది లేదు. ఇప్పటి యుద్ధమువలన లాభమో నష్టమో పొందని దేశము ప్రపంచమం దొక్కటి కూడ నుండదు. యుద్ధము ముఖ్యముగా నొక యైరోపాఖండమందు మాత్రమే జరగుచున్నను దాని శక్తి మాత్రము సర్వదేశములయందును వ్యాపించి సమస్తప్రాణులను ఆకర్షించుచున్నది. "ఈ యుద్ధమం దెవరు గెలిచిన నా కేమి? ఎవరు ఓడిన నా కేమి?" అని యలక్ష్యభావముతో నుండు మనుష్యుఁ డొకఁడు కూడ లేఁడుగదా! ఆలోచించి చూచినయెడల, ఈ యుద్ధము పురాణములలో మనము చదువు దేవాసుర యుద్ధములతోను, రామరావణ కురుపాండవ యుద్ధములతోను సరిపోల్చుటకు తగియున్నదే కాని మఱియొకటి కాదు. ధర్మముకొఱకును సత్యముకొఱకును ఒకపక్షమువారు పోరుచుండుటయు, వానిని నాశనము గావించి వాని స్థానమున అసత్యమును అధర్మమును నాటుటకు మఱియొక పక్షమువారు ప్రయత్నించుచుండుటయు చూడ, ఇది పురాణయుద్ధములవంటిదే యని తోఁచుచున్నది. ఆ యుద్ధములవలె ఇదియు సంవత్సరముల పర్యంతము జరగినను జరగవచ్చును కాని తుదకు సత్యముకొఱకై పోరాడుచున్న ఇంగ్లీషువారును వారిమిత్రులును జయమును సంపాదింతు రనుట నిస్సంశయము. "ధర్మమే జయము" మనుదానిలో అసత్యమే మున్నది!

యుద్ధమం దెంత ఘోరమును ఎంత క్రౌర్యమును ఉన్నవి? ధర్మయుద్ధమం దైనను అధర్మయుద్ధమం దైనను జీవహింస తప్పదు గదా! శత్రువులు యుద్ధరంగమునకు తీసికొనివచ్చు సైన్యముల నెల్ల "అయ్యో! పాపము!!" అనక నాశనము చేయుటయే కదా ఇరుపక్షములవారి విధి! యుద్ధమువలన ఎంత ప్రాణనష్టము కలుగుచున్నదో మన మొక నిమిష మాలోచించి చూచినయెడల యుద్ధము చేయుటకంటె పాపకృత్యము ప్రపంచమందు మఱియొకటి లేదని తోఁచును. కాని రెండు దేశములకు సంభవించిన పరస్పరవివాదములను మంచిమాటలు తీర్పలేకపోయినప్పుడు యుద్ధము తప్పదుగదా! ధర్మమును నెలకొల్పుటకును దుష్టులను శిక్షించుటకును అనాదిగ యుద్ధమే ప్రధానమార్గమై యున్నది.

ఇప్పటి ఘోరయుద్ధమునకు జర్మనీవారే ప్రధానకారకు లని మన కిదివఱకే తెలిసియున్నది. బలహీను లగువారిని జయించి వారి దేశములను స్వాధీనము చేసికొనవలయు ననెడి దురాశ వీరి నేక్షణమందు పట్టి పీడింపసాగినదో ఆక్షణమునుండియే ఈ యుద్ధము ప్రారంభమైనది గాని, ఇది ఆగస్టునెల 4-వ తేదిని ప్రారంభమైనది కాదు. ఆక్షణమునుండియే వీరి యసూయకు పాత్రులైన యింగ్లీషువారును ఫ్రెంచివారును రషియావారును యుద్ధసన్నాహము చేయవలసినవారైరి. కడచిన పది పదునైదు సంవత్సరములనుండియు రెండు పక్షములవారికిని ప్రబలుచుండిన పరస్పరవిరోధము పదునొకండు మాసములనాఁ డీ యుద్ధరూపమున పరిణమించినది. ఈ యుద్ధము అకస్మాత్తుగ వచ్చినది కాదు. అనేకసంవత్సరములనుండి ఇరుపక్షముల

వారును ఇట్టియుద్ధము వచ్చు ననియే తీర్మానించుకొని సమయము కొఱకు మాత్రమే నిరీక్షించుచుండిరి. ఇదివఱకు వీరు యుద్ధసన్నాహము నిమిత్తమై చేయుచుండిన ప్రయత్నములును ధనవ్యయమును వీరు యుద్ధము నపేక్షించుచుండి రనియె తెలుపుచున్నవి. 1900-వ సంవత్సరము మొదలు వీరు సైన్యములకొఱకును యుద్ధనౌకలకొఱకును కర్చుపెట్టుచుండిన సొమ్ము ఇంతంత కాదు.

సంవత్సరము	కోట్ల రూపాయల వ్యయము						
	జర్మని	ఆస్ట్రియా	ఫ్రాన్సు	రష్యా	ఇంగ్లండు	జపాను	మొత్తము
1900	60	28	63	67	195	21	434
1901	65	30	64	69	225	16	469
1902	65	30	62	70	150	13	390
1903	65	31	60	75	108	12	351
1904	64	32	57	78	99	5	335
1905	69	39	64	79	93	6	350
1906	74	33	70	76	88	21	362
1907	82	33	68	79	87	31	380
1908	87	40	70	82	88	33	400
1909	96	39	72	93	94	25	419
1910	96	33	75	96	102	25	427
1911	95	41	78	96	105	28	443
1912	112	42	80	106	108	28	476
మొత్తము	1,030	451	883	1,066	1,542	264	5,236

బెల్జియము సర్వియా మొదలగు చిన్నచిన్న రాజ్యములు సైన్యముల నిమిత్తమై కర్చుపెట్టుచున్న సొమ్మును ఈ 5,236 కోట్ల రూపాయలతో చేర్చినయెడల, 13 సంవత్సరములలో సుమారు ఆఱువేల కోట్ల రూపాయలను వీరు యుద్ధసాధనములకై కర్చుపెట్టి రని మనకు స్పష్టమగుచున్నది.

యుద్ధసాధనములకై కర్చుపెట్టుటకు బదులు గోష్ఠులు ఆస్పత్రులు రైళ్లు కాలువలు పాఠశాలలు మొదలగువానికొఱకై ఇంత సొమ్ము నాదేశములవారు కర్చుపెట్టియుండినయెడల వారి కెంత లాభమును క్షేమమును కలిగియుండునో యాలోచించి చూడుఁడు! ఇన్ని కోట్ల రూపాయల పన్నులను దొరతనమువారికి చెల్లించుటలో ఆ దేశములలోని ప్రజ లెన్ని కష్టనష్టములను పొందిరో? మన మేఁటేట నెన్నికోట్ల పన్నులు చెల్లించుచున్నను మన దొరతనమువారికి నూటముప్పది కోట్లకంటె ఎక్కువ యాదాయము వచ్చుట లేదు. ఆ దేశములు మన దేశముకంటె నెంతయో చిన్నవి; వానిలోని జనసంఖ్య కూడ మన దేశములోనిదానికంటె చాల తక్కువ; అయినప్పటికిని వారు మనకంటె నెన్నిరెట్లు అధికముగ పన్నులు చెల్లింపవలసియున్నారో కదా? ప్రజలను నిర్బంధపఱచి ఇంత ద్రవ్యమును వసూలుచేసి ఆయాదేశముల దొరతనములవారు ఆద్రవ్యమును ఏవిధముగా కర్చుపెట్టిరి? శత్రువులు రణరంగమునకు తీసికొనివచ్చు మనుష్యులను కఠినహృదయముతో కసాయివాండ్రవలె చంపుటకు తగిన మార్గములను కనిపెట్టి దానికి తగిన యేర్పాటులను చేయుటయందును, సైన్యములను తయారు చేయుటయందును కదా ఇంత ద్రవ్యమును వారు కర్చుపెట్టిరి! సైన్య మనఁగా నేమి? మనవలె సామాన్యవిద్యను నేర్చుకొని జీవించు మనుష్యులతో కూడినట్టిది కాదు. సైన్యములోనివారు నేర్చుకొను విద్యలు రెండు విధములుగ నున్నవి. మొదటిది యొకరిని చంపుట; రెండవది తాము చచ్చుట. దీనిని నేర్పుటకై వీరి కన్నవస్త్రములు నిచ్చి పోషించుటయందే ఈ యాఱు వేల కోట్ల రూపాయలలో చాల భాగము కర్చగుచున్నది. గ్రామదేవతలకును కాళికాదేవికిని బలియిచ్చుటకై నెలల పర్యంత మొక మృగమును పోషించునట్లె సంవత్సరముల పర్యంతము సైన్యములోనివారిని పోషించి తుదకు రణరంగ మను బలిభూమికి వారిని తీసికొనిపోయి "శత్రువులను చంపుఁడు; లేదా, మీరైన చావుఁడు" అని వారి కాజ్ఞాపించుట యనాదినుండి ప్రపంచమం దాచారముగ నున్నది. ఈ యాచారము ననుసరించియే వీ రింత ద్రవ్యమును వ్యయము చేసిరి. దీనినిబట్టి యిది యంతయు దుర్వ్యయ మని చెప్పుటకు వీలు లేదు. యుద్ధసన్నాహముయొక్క యుద్దేశములు రెండు విధములుగ నున్నవి: (1) అన్యాయముగ నితరదేశములపైకి వెళ్ళి వానిని జయించి స్వాధీనపఱచుకొనఁ గోరుట మొదటి యుద్దేశము. ఇది మిక్కిలి నింద్యమైనది. దీనిని నెఱవేర్చుకొనుటకై ప్రయత్నము చేయువా రందఱును దోపిడికాండ్రు. ఈ ప్రయత్నములో వ్యయమగు సొమ్మంతయు దుర్వ్యయము. (2) ఇట్టి దురుద్దేశముతో ప్రవర్తించుచుండు

శత్రువుల బాధనుండి స్వదేశమును రక్షించుకొనఁ గోరుట యుద్ధసన్నాహముయొక్క రెండవ యుద్దేశము. ఇది స్తవనీయ మైనది. దీనికై వ్యయమగు ధనమంతయు సద్వ్యయము. ఇందుకై సైన్యములో చేరి తన క్షేమమునకైనఁ బాటుపడు మనుష్యునికంటె నుత్తముఁడు మరియొకఁడు లేఁడు. ఇట్టి శూరులును దేశాభిమానులును ఏదేశమం దుందురో ఆదేశము తప్పక కీర్తిగాంచును.

జయాపజయములు

బలాబలములు

ఇట్టి మహాయుద్ధములో జయ మెవరికి కలుగును? అపజయ మెవరికి కలుగును? — అను విషయమై మన మిప్పుడు కొంచె మాలోచింపవలసి యున్నది. ఏపక్షము వారి బల మెక్కువో వారికి జయము లభించుటయు, ఎవరి బలము తక్కువో వారి కపజయము లభించుటయు, సహజమై యున్నది కదా! యుద్ధసాధనములను సమృద్ధిగ కలిగియుండుటయే బలము. ఈ యుద్ధసాధనములలో ప్రధానము లయినవి (1) సైన్యములు (2) ఆయుధములు (3) విమానములు, మోటారుబండ్లు, రైళ్ళు, గుఱ్ఱములు మొదలగు నుపకరణములు (4) సైన్యముల పోషణకొఱకు కావలసిన యాహారము, దుస్తులు మొదలగునవి (5) ధనము (6) యుద్ధము చేయుచుండు ప్రభుత్వముల మొదల వారి ప్రజలు కనబఱచెడి యనురాగము, భక్తి నమ్మకము మొదలయినవి. ఈ యా అంగములను ఏపక్షము వారు సమృద్ధిగ సంపాదింపఁగలరో వారికి జయము కలుగు ననుటలో సందేహ మేమియు లేదు.

1. సైన్యములు

రెండు పక్షములవారును ఇదివఱ కన్ని నూరు సంవత్సరములనుండి యుద్ధసన్నాహము చేయుచుండిరని మన మిదివఱకే తెలిసియున్నది. శత్రుసైన్యములకంటె తమ సైన్యములు గొప్పవిగ నుండవలయునను తీర్మానముతో, ఒక ఇంగ్లీషువారు తప్ప మిగిలినవా రందఱు మిక్కిలి శ్రద్ధతో పనిచేయుచుండిరి. ఇంగ్లీషువారు మాత్రము వారి సైన్యముల నెందుకు వృద్ధిపఱుపలేదో క్రమక్రమముగ మనకు తెలియఁగలదు. రషియా ఫ్రాన్సు జర్మనీ మొదలగు దేశముల ప్రభుత్వములవారు ఇందునిమిత్తమై "ప్రతిమనుష్యుఁడును ఇరువది సంవత్సరముల వయస్సు రాఁగానే సైన్యములో చేరి, యుద్ధము చేయు విధమును నేర్చుకొనవలసిన" దనియు "అట్లు కొన్ని సంవత్సరములు నేర్చుకొనినతరువాత ప్రభుత్వమువా రెప్పుడు కోరిన నప్పుడు యుద్ధమునకు వెళ్లుటకు తయారై యుండవలసిన" దనియు చట్టములు చేసిరి. ఈ చట్టములులోనికి వచ్చినది మొదలు ఫ్రాన్సు జర్మని మొదలగు దేశములలోని మగవా రందఱు యుద్ధము చేయుటను నేర్చుకొనిరి. కనుకనే యా దేశములలో యుద్ధము చేయు నేర్పు లేనివారి సంఖ్య చాల తక్కువ. ఇట్టి శిక్షను పొంది రణభూమికి వెళ్లుటకు సిద్ధపడిన మనుష్యు లీ దేశములలో లక్షలకొలఁది యున్నారు. ఇంగ్లీషువారు మాత్ర మిట్టి నిర్బంధమును పెట్టక యిష్టమువచ్చినవాఁడు సైన్యములో చేరవచ్చు ననియు ఇష్టములేనియెడల ఊరకయుండవచ్చు ననియు నిర్ణయించుకొనిరి. ఇందువలననే యుద్ధము ప్రారంభమైనప్పుడు ఇంగ్లీషువారి సైన్యములకంటె జర్మనుల సైన్యము లధికముగ నుండినవి. కాని యింగ్లీషువారితో ఫ్రెంచి రషియా సైన్యము లేకీభవించి యుండుటవలన వీరి సైన్యము లన్నియు చేరి జర్మనీవారి సైన్యములకంటె నెంతెంతో యధికముగ నున్నవి.

ఇంగ్లీషువారి పక్షము

1. ఇంగ్లీషు సైన్యములు	632,889
2. ఫ్రెంచి సైన్యములు	3,878,000
3. రషియా సైన్యములు	5,962,000
4. సర్వియా సైన్యములు	250,000
5. బెల్జియము సైన్యములు	150,000
6. ఇటలీ సైన్యములు	7,50,000
మొత్తము. (116 లక్షలు.)	11,622,889


జర్మనీవారిపక్షము

1. జర్మను సైన్యములు	4,000,000
2. ఆస్ట్రియావారి సైన్యములు	1,820, 000
3. టర్కీవారి సైన్యములు	500,000
మొత్తము. (63 లక్షలు.)	6,320,000

దీనినిబట్టి యింగ్లీషువారి పక్షమున జర్మనీవారి పక్షములోనివారికంటె యుద్ధము చేయఁదగినవారు 45 లక్షలమంది యెక్కువగ నున్నారని తేలుచున్నది.


ఇదిగాక, యుద్ధము ప్రారంభమైన తర్వాత రెండు పక్షములవారును మరికొన్ని సైన్యములను సిద్ధపఱచుటకు మొదలిడిరి. పది నాలుగు నెలలుగ యుద్ధము జరుగుచున్నది; మరికొన్ని నెలలో జరుగఁగలదు. దీనిలో మృతి పొందువారును, ఖైదీ లగువారును, గాయపడినవారును ఎందరో యుందురు. ఇట్లు సేకులు నష్టమైనప్పుడు వీరి స్థానము క్రొత్తవారిని తయారు చేసి యుంచుట రెండు పక్షములవారికిని సిద్ధమై యున్నది. కనుక వీరసేకులకు యుద్ధము చేయుటను నేర్పుచున్నారు. కాని యింగ్లీషుపక్షమువారు తయారు చేయఁగలిగినంత మందిని జర్మనీపక్షమువారు తమ్మటికిని తయారు చేయలేరు. సాధారణముగ 18 సంవత్సరముల వయస్సునకు లోఁబడినవారును 45 సంవత్సరముల వయస్సునకు మించినవారును యుద్ధము చేయుటకు కావలసినంత బలమును కలిగియుండరు. కనుక వీరికి యుద్ధము నేర్పుటవలన విశేషలాభ ముండదు. 18 సంవత్సరములకు పైఁబడినట్టియు, 45 సంవత్సరములకు లోఁబడినట్టియు మంచి వయస్సులో నుండు పురుషులు

జర్మనీయందు	3,000,000		మందియు
ఆస్ట్రియాయందు	2,700,000		,,
మొత్తము.		5,700,000	,,
ఇంగ్లండునందు	3,500,000		,,
ఫ్రాన్సునందు	1,622,000		,,
రషియాలో	5,500,000		,,
ఇటలీలో	3,000,000		,,
మొత్తము.		13,622,000	,,



బాల్టిక్ సముద్రము
ఇటలీ
2.000.000
4.000.000
5.500.000
2.300.000.
4.500.000.
1.200.000
2.500.000.
550.000
350.000.
600.000
300.000
700.000
800.000
110
68
48
30
20
18.
500

THE FRENCH ARMY IN BELGIUM



(ఫ్రెంచి సైన్యము బెల్జియములో తిరుగుట)

TAKING THE ENEMIES_GUNS



మిత్రమండలి గుఱ్ఱపుదళము జర్మనుఫిరంగులనుబట్టుట

కలరు. కనుక జర్మనీవారు సాధ్యమైనయెడల 57 లక్షల నుండిని, ఇంగ్లీషుపక్షమువారు 106 లక్షలనుండిని, ఇకమీదట తయారుచేసి యుద్ధభూమికి పంపఁగలరు. 57 లక్షలకు మించి జర్మనీవా రెన్నటికిని తయారు చేయలేరు. ఇంగ్లీషుపక్షమువారు మాత్రము అవసర ముండినయెడల 106 లక్షలే గాక దానికంటె గూడ మూఁడు రెట్లధికమైన సైన్యములను కూడ సిద్ధపఱుపఁగలరు. ఏలనఁగా, ఇంగ్లీషువారు ప్రపంచమం దెన్నిగా దేశములను పరిపాలించుచున్నారు. మంచి నడివయస్సులో నున్నట్టియు, యుద్ధము చేయుటకు తగినట్టియు, పురుషు లీ దేశములం దెందరో యున్నారు. 32 కోట్ల జనసంఖ్య గల మన దేశమం దట్టివారు కొదువలేదు! ఇట్లే యింగ్లీషువారి యధీనమం దుండు కనడా, ఆస్ట్రేలియా, న్యూజీలండు, దక్షిణాఫ్రికా మొదలగు దేశములయం దట్టివారు లక్షల కొలంది యున్నారు. వీరు కాక, యొక్క యింగ్లండులో నుండు వారు మాత్రమే 3,500,000 మంది కలరు. ఇట్లే రష్యావారును ఫ్రెంచివారును దేశాంతరము లనేకములపై రాజ్యాధిపత్యము చేయుచున్నారు. కావలసిన యెడల ఆదేశములలోనుండి కూడ ననేకులను నియమ సిద్ధపఱచి యుద్ధభూమికి తీసికొని రాఁగలరు. జర్మనీవారి కట్టి దేశములు లేవు. కనుక 57 లక్షలకంటె నెక్కువమంది కిక నెన్నటికిని లభింపఁగాలరు.

సైన్యములు విశేషముగ నున్నంతమాత్రముననే యొక్కొక్కప్పుడు జయము రాకపోవచ్చును. శిక్షయును నేర్పును లేని సైన్యము లెన్ని యున్నను లాభము లేదు. కొన్ని విషయములలో రెండు పక్షములవారి సైన్యములును సమానశక్తి కలిగినవైనప్పటికిని మరికొన్ని విషయములలో ఇంగ్లీషువారి సైన్యములు జర్మన్ సైన్యముల నతిశయించియున్నవి: (1) శిక్ష.—— ఫ్రెంచి జర్మనీ సైన్యములలోనివారు ఇంగ్లీషుసైన్యములలోనివా రంతటి శిక్షను పొందుట లేదు. ప్రతి యింగ్లీషుసైనికుఁడును తదేకదీక్షతో నేడు సంవత్సరముల కాలము యుద్ధము చేయుటకు నేర్చుకొనుచున్నాఁడు. జర్మనులు దీనికై మూఁడు సంవత్సరములు మాత్రమే వినియోగించుచున్నారు. (2) ఉత్సాహము.—జర్మన్ సైన్యములకును ఇంగ్లీషు సైన్యములకును ఈ విషయమం దెక్కువ భేద మున్నది. ప్రతి పురుషుఁడును సైన్యములో చేరి యుద్ధము నేర్చుకొనవలయు నను చట్టము జర్మనీలో నుండుటవలన జర్మన్ సైన్యములలోనివా రనేకులు నిర్బంధమువలన దానిలో చేరియున్నారు. ఇట్టి చట్టమును నిర్బంధమును ఇంగ్లీషువారిలో లేనికారణమున యుద్ధము చేయుటయం దెవరికి ఇష్టమును ఉత్సాహమును నుండునో యట్టివారే యింగ్లీషు సైన్యములం దున్నారు. ఇట్టి యుత్సాహము లేక, "ఇది నా కర్మము. నన్ను యుద్ధము చేయుమని బలవంతపెట్టుచున్నారు. నా కిష్టమైనట్టి సేద్యము, వ్యాపారము మొదలగువానిని వదలుకొని దీనిలోనికి రావలసివచ్చినది. ఏమి నా తలవ్రాఁత!" అని విసుగుకొనువారు జర్మన్ సైన్యములలో ననేకులు గలరు. ఇంగ్లీషు సైన్యములలో ఇట్టి నిరుత్సాహముతో పనిచేయువా రొకరు కూడ లేరు.

(3) ధైర్యము.—— ఎన్ని కష్టములు వచ్చినను జంకక తలపెట్టిన పనిని చేయుటయే ధైర్యము. దీనినే మనోబల మని చెప్పుదుము. శరీరబలము లేకపోయినను మనోబల ముండినయెడల మన మనుకొనిన కార్యము లన్నియు సమము చేయఁగలిగి యుందుము. ఈ మనోబలము మన కన్ని సమయములయందు నుండవలెను. మనము చేయఁబూనిన పని యందు ఏవి సంకటములు వచ్చినపుడే మన కీ బల ముండును. అప్పుడే మన కెన్ని యడ్డములు కలిగినను వానిని లెక్కసేయక మనము పనిచేయఁబూనెదము. జర్మన్సామ్రాజ్యము చేయుచున్న ఘోర పనులు నిందింపదగిన వను నొక ప్రక్కను, సామ్రాజ్యము చేయుచున్నాము గదా యను గర్వ మొక ప్రక్కను జర్మనులను బట్టి బాధించుచునే యుండుటవలన మనస్సు నందును మనము చేయఁదలఁచిన పనియందు నిలుకడ దుస్సాధ్యముగ నుండును. మేము చేయునది పాపకార్య మని జర్మనులకు తెలియును. సామ్రాజ్యము చేయు వారి కెంత మనోబలము వారియం దెట్లుండును? మేము చేయునది ధర్మకార్య మనియు, దీనులగు బెల్జియమువారిని రక్షించుట యనియు, సత్యవాక్యమును పరిపాలించుట యనియు తలఁచి, యింగ్లీషువారు యుద్ధము చేయుచున్నారు. రాక్షసులవలె తమ దేశమును దోఁచుకొని తమ స్వాతంత్ర్యమును నాశనము చేసి, తమ మానమునకు భంగము కలిగించుటకై జర్మనులు వచ్చి రనియు; ఎప్పటికో యొకప్పుడు చావవలసినదే గనుక దేశసంరక్షణార్థమై యుద్ధము చేసి వీరస్వర్గమును పొందుటయే యుక్తమనియు; జర్మనులకు సేవకులై యుండుటకన్న చచ్చుటయే మే లనియు; ఎంచి ఫ్రెంచివారును బెల్జియమువారును పట్టుదలతో యుద్ధము చేయుచున్నారు. ఇట్టి సందర్భమున వీరి కున్నంత మనోబలము జర్మనుల కెట్లుండఁగలదు? లీజ్, ఆంట్వెర్పు, కోటలలో యుద్ధము చేసిన బెల్జియము మహాశూరులను పూజింపనివాఁ డొకఁడైన కలఁడా?

(4) స్థైర్యము:—శత్రువులగ్ని వర్షమును కురిపించుచుండినను వానిని లక్ష్యము చేయక యున్నచోటును వదలి పాఱిపోక యుండుటయే స్థైర్యము. ఈ గుణ మింగ్లీషువారిలో నున్నట్లు మరియెవరియందును లేదు. ఈ యుద్ధమందే కాదు; ఇదివఱకై రోపాఖండమం దింగ్లీషువారు చేసిన యుద్ధము లన్నిటిలోను, ఇందుకే వారు ప్రఖ్యాతి గాంచి యున్నారు. 1815-వ సంవత్సరములో వాటర్లూ యుద్ధమందు నెపోలియనువంటి మహాశూరుని వశపఱచుకొనఁ గలిగినది యీ స్థైర్యమే. ఇందువలననే యిప్పటి యుద్ధమందు కూడ శత్రుసైన్యములకంటె మన సైన్యము చాల చిన్నదైనను భయ మన్నది లేక శత్రువుల నతిశయించి యింగ్లీషువారు యుద్ధము చేయఁగలిగి యున్నారు.

(5) అనుభవము:——1871-వ సంవత్సరము తర్వాత జర్మన్ సైన్యములు యుద్ధము చేసినది లేదు. అంతే గాక, ఇంగ్లీషువారును రషియనులును ఇటీవల నెన్నిగా యుద్ధములు చేసిరి. 1877, 1898 సంవత్సరములలో తురకలతోను, 1904 మొదలు 1906-వ సం. వఱకు

జపానువారితోను రష్యనులవారు యుద్ధము చేసియున్నారు. ఇంగ్లీషువారికూడను దక్షిణాఫ్రికాయందు బోయర్లతో యుద్ధము చేసిరి. కనుక వీరి సైన్యములును సేనాధిపతులును యుద్ధములయందు మిక్కిలి యనుభవము కలిగి బాగుగ ఆరితేరియున్నారు. జర్మను సైన్యముల కిట్టి యనుభవము గాని జర్మను సేనాధిపతుల కింత నేర్పు గాని లేదు. (6) సైనికులకును సేనాధిపతులకును ఫ్రెంచి యింగ్లీషు సేనలలో నున్నంత పరస్పరానురాగము జర్మను సైన్యములలో లేదు. జర్మను దేశమం దింకను కొన్ని జాతిభేదము లున్నవి. అన్ని జాతులవారికిని సైన్యమం దుద్యోగములు దొరకుట లేదు. ఈ గొప్ప యుద్యోగము లన్నియు నొక జాతిలోనివారికే లభించుచున్నవి. మిగిలిన జాతులలోనివారు సామాన్యసైనికులుగ నుండవలసినదే. ఫ్రెంచిసేనలలో నిట్టి భేదములు లేవు. ఎంత హీనకులమందు పుట్టినవాడైనను శక్తిసామర్థ్యములను చూపినయెడల సేనాధిపతి యగుటకు నవకాశమున్నది. (7) సమయస్ఫూర్తి:-యుద్ధము ప్రారంభము కాకపూర్వమే శత్రువుపై కేమార్గమున వెళ్లవలసిన దనియు, ఓడిపోయినయెడల ఏ మార్గముగుండ తప్పించుకొని పోవలసిన దనియు, ఏపద్ధతి ననుసరించి శత్రుబలములను సంహరింపవలసిన దనియు ఇరుపక్షములవారును ఒకరికి తెలియకుండునట్లు నొకరు నిర్ణయించుకొనెదరు. ఈ యేర్పాటుల ననుసరించి వెళ్లుటకు వీలు లేనప్పుడైనను, ఆకస్మికముగా ఇదివఱ కనుకొనని యాపద యేదైన తటస్థించినప్పుడైనను, సందర్భానుసారముగ మఱియొక మార్గము నవలంబించి, ఆయాపదలను తప్పించుకొని జయమును సంపాదించుటయే సమయస్ఫూర్తి కలిగియుండుట. సమయమునకు తగినట్లు ప్రవర్తించు శక్తి ప్రపంచానుభవమును విశేషముగ కలిగియున్న యింగ్లీషువారి కున్నట్లు జర్మనులకు లేదు.

పైచెప్పిన గుణములు జర్మను సైన్యములయందు లేనికారణముచే కొన్ని విషయములలో వా రింగ్లీషువారికి వెనుక చిక్కియున్నారు. దీనినిబట్టి జర్మనులు మూఢు లనియు, శౌర్యహీనులనియు, మన మనుకొనఁగూడదు. నలువది సంవత్సరములనుండి యేకదీక్షతో జర్మనీ ప్రభుత్వమువారీ సైన్యములను తర్ఫీతు చేసియున్నారు. ఒక ప్రదేశమునుండి మఱియొక ప్రదేశమునకు వీ రతిశీఘ్రముగ ప్రయాణము చేయఁగలరు. సేనాధిపతుల యాజ్ఞ ననుసరించి నడచుటలో వీరికి సమానులు మఱియొకరు లేరు. ప్రాణనష్టము కలుగు నను భయము లేక ఎంతటి స్వల్పకార్యమును వేలకొలఁది సైనికులు చేరి చేయుటకు ప్రయత్నించెదరు. శక్తిసామర్థ్యములయందు తమ్ము మించినవారొకరు లేరనియు, తమకు జయము తప్పక లభించుననియు, శత్రువుల నోడించుట యొక కష్టమైన పని కాదనియు వీరికి మూఢవిశ్వాసము కలదు. కనుక, తుదకు వీ రోడిపోవువారైనను, గట్టిగ యుద్ధము చేసి, తమ చేతనైన ప్రయత్నములను గావించియే, వీరు రణరంగమును వదలుదురు. ఇందువలననే యుద్ధము నడపించుటకై మన చక్రవర్తిగారు నియమించిన కిచనర్ ప్రభువుగారు జర్మనుల పరిపూర్ణముగ నోడించుటకు మూడు సంవత్సరముల కాలము పట్టు నని యిదివఱకే చెప్పిరి.

II. ఆయుధములు

శత్రుబలమును హరించుటయే యుద్ధముయొక్క ప్రధానోద్దేశము. శత్రుసేనలలోని మనుష్యులను చంపుట, వారికి గాయములు కలిగించుట, వారిని ఖైదీలుగ పట్టుకొనుట, శత్రువుల కోటలను వశపఱచుకొనుట మొదలగునవి యిందుకై చేయవలసిన పనులలో ముఖ్యము లయినవి. ఈ పనులను మన చేతులతో చేయుటకు వీలు లేదు. వీని కన్నిటికిని వివిధములైన యాయుధము లెన్నో కావలసియున్నవి. పూర్వకాలమందు శత్రుసంహారము చేయఁగోరిన మన ఋషులకు మంత్రజలములును శాపవాక్యములును ఆయుధములుగ నుండినవి. రాక్షసులు యుద్ధము చేయునప్పుడు బండలను చెట్లను రాళ్లను ఆయుధములుగ నుపయోగించుచుండిరి. క్షత్రియశూరులు ధనస్సును బాణమును ప్రధానాయుధములుగను, కత్తి గొడ్డలి బల్లెము మొదలగువానిని తఱచుగను, వాడుచుండిరి. కొన్ని యస్త్రము లేకకాలమందు నూఱ్లకొలఁది జనులను సంహరించు శక్తి కలిగియుండిన వనియు, మఱికొన్ని ప్రపంచ మంతటను వ్యాపించునట్టి ప్రభావము కలిగియుండిన వనియు, బ్రహ్మాస్త్రము పాశుపతము చక్రము మొదలగువాని నడ్డగించెడి యాయుధము లెక్కడను లే వనియు, మనము పురాణములలో చదువుచున్నాము. ఇట్టి యస్త్రములను సంపాదించుటకొఱకే క్షత్రియవీరులు తమ జన్మమును గడపుచుండిరి. వారి పరిశ్రమయొక్కయు తపస్సులయొక్కయు ఉద్దేశము లివియే. వీని నుపయోగించు క్రమమును నేర్చుకొనుటయే క్షత్రియుల విద్య. దూరమం దుండునట్టియు, స్థిరముగ నొకచోట నుండక కదలుచుండునట్టియు, పదార్థములమీఁద నూటిగ బాణము వేయుటయందు నేర్పును సంపాదించి వీరు మిక్కిలి ప్రఖ్యాతి గాంచుచుండిరి. శత్రుప్రాణముల కే యాయుధమువలన నెక్కువ నష్టము కలుగుచుండెనో ఆ యాయుధమునే ప్రశస్తమైనదానినిగ వారు గణించుచుండిరి.

ఇప్పటి యుద్ధమందు ధనుస్సును బాణమును నుపయోగించువా రెవరును లేరు. వీనికంటె నెక్కువగ ప్రాణనష్టమును కలిగించెడి యాయుధము లిరుపక్షములవారి యొద్దను నున్నవి. ఇవియే ఫిరంగులు తుపాకులు మొదలయినవి. ఒక ఫిరంగి దెబ్బతో వేలకొలఁది మనుష్యుల నేకకాలమందు చంపవచ్చును. ఎంత గట్టికోటయు నీఫిరంగిదెబ్బతో ముక్కలు ముక్కలుగ పడిపోవును. కొన్ని ఫిరంగులు 13,14,15,23, మైళ్ల దూరములో నుండు శత్రువులను కూడ చంపగలవు. సైన్యములో నుండు ప్రతిమనుష్యుని యొద్దను ఒక తుపాకి యుండును. దీనిని కాల్చియే వీరు శత్రుసంహారము చేయుదురు. దీని దెబ్బ 1, $1\frac{1}{2}$ మైలు దూరము పోవును. ప్రతి సైనికుని యొద్దను ఒక పెద్ద కత్తి కూడ నుండును. శత్రువునకు చాల దూరమం దున్నప్పుడు తుపాకిని, శత్రువును కలసికొన్నప్పుడు కత్తిని వీ రుపయోగించెదరు.

ఫిరంగులు బాగుగా పనిచేయుటకై వానియందు రెండు లక్షణము లుండవలయును. వాని ముఖమందుండి బయలుదేఱు గుండ్లు చాల దూరము వెళ్లఁగలిగియుండుట మొదటి లక్షణము. ఈ శక్తి యుండినయెడల చాల దూరమున నుండి శత్రుసేనలను ధ్వంసము చేయవచ్చును. ఫిరంగులు తేలికగా నుండుటయే రెండవ లక్షణము. ఇవి తేలికగ నున్నయెడల ఒక ప్రదేశమునుండి మఱియొక ప్రదేశమునకు వీనిని తీసికొనిపోవుట సులభము. ఈ రెండు లక్షణములును గల ఫిరంగులే పక్షమున నెక్కువగ నుండిన, ఆపక్షమువారి కెక్కువ లాభము కలుగును. యుద్ధము ప్రారంభ మైనప్పుడు

జర్మనులయొద్ద
9000 ఫిరంగులు } 12000
ఆస్ట్రియావారియొద్ద
3000 ఫిరంగులు

ఫ్రెంచివారియొద్ద
4000 ఫిరంగులు
రష్యావారియొద్ద
6000 ఫిరంగులు } 10750
ఇంగ్లీషువారియొద్ద
750 ఫిరంగులు

ఉండెను. ఈ పదునొకండు నెలలనుండియు ఇంగ్లీషు పక్షము వారు జర్మనుల ఫిరంగులతో సమానము లయినట్టియు కొన్ని విషయములలో వాని నతిశయించినట్టియు ఫిరంగులను తయారు చేయుచున్నారు. కనుక సంఖ్యయందు కూడ ఇప్పటికి మనవారి ఫిరంగులే యెక్కువగ నున్న వని చెప్పవచ్చును. ఆయుధములను గుఱిపెట్టి సూటిగ కాల్చు నేర్పు సైనికులయందుండిననే కాని, వీని వలన ప్రయోజనము కలుగదు. ఇంగ్లీషు సైనికు లెక్కువ తర్ఫీదును పొంది యెక్కువ యనుభవము కలిగియున్నవారు గనుక వీరి దెబ్బ లెప్పుడును గుఱి తప్పి యిటునటు పోవుట లేదు. ఈ యంశములో జర్మనుల కింత నేర్పు లేనట్లు తెలియుచున్నది.



స్టాండరు పైని డోరమాక్సిం ఫిరంగిని అన్నుమీద ప్రయోగించుట

ఇది గాక, ఫిరంగులను తుపాకులను నుపయోగించుటకు తుపాకిమందు తోటాలు మొదలగు వస్తుసామగ్రి విశేషముగ కావలసియున్నది. ఈ వస్తుసామగ్రిలో ననేకములు జర్మనీయందుత్పత్తి యగునవి కావు. కాఁబట్టి యితర దేశములనుండియే జర్మనులు వీనిని సంపాదించుకొనవలయును. యుద్ధమునకు పూర్వ మితర దేశములలో వీనిని కొని తమ దేశమునకు తెచ్చుకొని జర్మనులు యుద్ధసామగ్రిని తయారు చేసికొనుచుండిరి. యుద్ధము ప్రారంభము కాఁగానే యింగ్లీషువారి నౌకాప్రభావమువలన జర్మనుల వ్యాపార మంతయు నిలిచిపోయినది. కనుక వీరి కిప్పుడీ సామానులు దొరకుట దుస్సాధ్యము. వీ రెంత ధనము నిచ్చినను వీరి కివి లభింపఁజాలవు. ఒక సంవత్సరమునకు కావలసిన మందు తోటాలు మొదలగువానిని వీరు యుద్ధమునకు ముందు కూడఁబెట్టియుండిరి. ఇవి యింకను కొలఁది కాలములోనే వినియోగపడిపోవును. అటుతర్వాత జర్మనీవారి ఫిరంగులు నిరుపయోగములై పోవునని కూడ సూచింపఁబడుచున్నది. ఇంగ్లీషువారికిం గాని వారి మిత్రులకుం గాని యిట్టి కష్టము లేవియు లేవు. యుద్ధకాలమందు కూడ వీరి వ్యాపారము యథాప్రకారము గానే జరుగుచున్నది. దేశాంతరములనుండి వారికి పదార్థము కావలసియున్నను అతి సులభముగ దొరకుచున్నది. వారి ఫిరంగులు నిరర్థకములగునను భయము కొంచెము కూడ లేదు.

3. విమానములు మొదలగునవి

యుద్ధము చేయుటకు సైన్యములకు ఆయుధములే కాక మఱికొన్ని సాధనములు కూడ కావలసియున్నవి. వీనిలో ప్రధానము లయినవి: (1) గుఱ్ఱపుదళములు (2) విమానములు (3) మోటారుబండ్లు. ప్రతిసేనయందును గుఱ్ఱపుదళము లనేకము లుండును. మన పూర్వులు వీనిని చతురంగబలములతో చేర్చియుండిరి. ఇవి చేయవలసిన పను లనేకము లున్నవి. 1. ఏదైన నొక ప్రదేశమందు యుద్ధము చేయఁబూనుటకు పూర్వము శత్రువుల స్థితిగతు లెట్లున్నవో, వారి బల మెంతో, వారి యేర్పాటు లెట్టివో, అప్పుడు వారితో యుద్ధము చేయుటవలన జయము కలుగునో యపజయము కలుగునో మొదలగు విషయములను తెలిసికొనుట యత్యావశ్యకము. వీనిని తెలిసికొనక యుద్ధము ప్రారంభించుటవలన నెక్కువ ప్రమాదము కలుగవచ్చును. కనుక ప్రతి సైన్యాధిపతియు సైన్యము వెళ్ల దూరమున నుంచి గుఱ్ఱపుదళములను మాత్రము శత్రుసైన్యముల సమీపమునకు ముట్టమొదట పంపును. గుఱ్ఱము లతివేగముగ పరుగెత్తఁగలవి గనుక, గుఱ్ఱపురౌతులీ శత్రుసైన్యములను సమీపించి, వానిని పరీక్షించి కావల

సిన సమాచారమునంతయు సేనాధిపతికి తీసికొనివచ్చి చెప్పెదరు. అటుతర్వాత యుద్ధము చేయుట లాభకరమని తోఁచినయెడల, యుద్ధమునకు పూనుటయు లేనియెడల మానుటయు సంభవించును. శత్రువుల బలము తన బలముకంటె హెచ్చుగ నున్నట్లు తెలిసినయెడల సేనాపతి యాప్రదేశమును విడచి పాఱిపోవుటకు ప్రయత్నించును. సేనాధిపతియొక్క యాజ్ఞానుసారము పోరాటి, స్వపక్ష సైన్యమును రక్షించుటయే గుఱ్ఱపు దళముల ముఖ్యపని. 2. ఇట్లే యొక ప్రదేశమందు రెండు సైన్యములును పోరు యుద్ధము చేయుచున్నప్పుడు శత్రువుల బలము హెచ్చుచున్నదో తగ్గుచున్నదో వారు సైన్యముతో యుద్ధము చేయుచున్నారో లేక యుద్ధము మాని పాఱిపోవుటకు ప్రయత్నము చేయుచున్నారో మొదలగు విషయములను



మాన్సుకు ఉత్తరభాగమున ప్రవేశించు ఫ్రెంచి, జర్మను అశ్వసేన కెదురొడ్డుట

తెలిసికొని గుఱ్ఱపు రౌతు లప్పుడప్పుడు సేనాధిపతికి వర్తమానము తీసికొని వచ్చుచుందురు. 3. ఇది గాక, యుద్ధమధ్యమందు శత్రుసైన్యములను బడి వారిలో కలవరము కలిగించి వారి క్షేమము చేయుటకును తోఁచకుండునట్లు గావించుటయందు కూడ ఈ గుఱ్ఱపు దళము లుపయోగించును. 4. యుద్ధము ముగిసిన తర్వాత, ఓడిపోయిన పక్షములోనివారు శత్రుబాధను తప్పించుకొనుటకై మఱియొక దూరప్రదేశమునకుఁ గాని, ఒక కోటలోనికిఁ గాని, సురక్షితముగ నుండు మఱియొక స్థలమునకుఁ గాని, అతిత్వరితముగ పాఱిపోవుట కారంభింతురు. ఇట్లు వీరు పరుగెత్తి యొక కోటలో ప్రవేశించినయెడల, యుద్ధములో జయము సంపాదించినందునకు తగిన ఫలమేమియు నుండదు. జయము పొందినవారు తిరిగి యీకోటను ముట్టడించి పట్టుకొనవలసియుండును. అనఁగా వారు చేసిన పనినే తిరిగి చేయవలసిన ట్లుండును. ఇట్టి సందర్భములో పాఱిపోవుచుండు శత్రు సైన్యములను పాఱిపోకుండ చేయుట మిక్కిలి యావశ్యకము. అతివేగముగ పరుగెత్తఁజాలినవి గనుక, శత్రువులు పాఱిపోవుచున్నారని తెలియఁగనే వారి నడ్డగించుటకై సైన్యాధిపతి తన గుఱ్ఱపుదళము లంపును. గుఱ్ఱపు రౌతులు వెళ్ళి శత్రువులను తఱిమి తఱిమి తుదకు వారిని చెల్లాచెదరుగ చేసియో లేక వారి మధ్యమున ప్రవేశించి వారి బలమును సంపూర్ణముగ నాశనము చేసియో వెనుకకు మరలెదరు.

కనుక శత్రువుల స్థితిగతులను గుఱించి సమాచారము తెలిసికొనుటకును, శత్రునాశనము చేయుటకును మనుజులు అతివేగముగ పోవలసియున్నందున, గుఱ్ఱపు దళములకంటె యుపయోగము గల



స్కాట్లండుకు జయమగునుగాక యని యఱచుచు బ్లాకువాచి సైనికులు జర్మను సైనికులను మాన్సుకడ్డ పాఱదోలుట

సాధనములు మఱివేఱు లేవు. ఇట్టిపనులను ఇంత వేగముగను ఇంత జయప్రదముగను కాల్బలము లెన్నటికిని చేయఁజాలవు. యుద్ధము ప్రారంభమైనప్పుడు

ఇంగ్లీషువారియొద్ద	50,000	గుఱ్ఱపు రౌతులు.	
ఫ్రెంచి ,,	50, 000	,,	200,000
రషియా ,,	100, 000	,,	
జర్మనీ ,,	70,000	,,	
ఆస్ట్రియా ,,	50,000	,,	120,000

ఉండెను.

విమానములు.——పదిసంవత్సరములకు పూర్వము విమానములను చేయువిధము ఐరోపావారికి తెలియనే తెలియదు. తర్వాత వారు దానిని తెలిసికొని యది మొదలు వానిని చేయుటకు మొదలు పెట్టిరి. ఇప్పుడు రెండు పక్షములవారి యొద్దను విమానము లెన్నియో యున్నవి. ఇవి యన్నియు నొక రకములోని చేరినవి కావు. కొన్ని చాల తేలికగను మరికొన్ని మిక్కిలి బరువుగను నున్నవి; కొన్ని యొక రిద్దఱు మనుష్యులు కూర్చుండుటకును మరికొన్ని నూరుమంది మనుష్యులు కూర్చుండుటకును వీలు కలిగియున్నవి. వీనిలో కూర్చుండు మనుష్యులు తమతో కూడ తుపాకులను మందును తోటాలను గూడ నుంచుకొందురు. తమ సైనికులతో మాట్లాడుటకు వీలు కలుగఁజేయు టెలిగ్రాఫు యంత్రములను తీసికొనిపోవుదురు. ఇవి యాకాశమం దైదు మైళ్ల యెత్తువఱకు నెగిరి గంటకు 40 మొదలు 100 మైళ్ల వేగముగ ప్రయాణము చేయఁగలవు. ఎంత యెత్తున ప్రయాణము చేయుచున్నను, భూమిమీది మనుష్యులను [illegible] లను చూచుటకు శక్తి కలుగఁజేయు [illegible] ములు వీనియందుంచబడును. [illegible] భూమిమీఁద నేమి జరుగుచున్నదియు వీరు తెలిసికొనుచున్నారు. ఇట్టి విమానములు


ఇంగ్లీషువారియొద్ద............250 ను

ఫ్రెంచి......................500 ను

జర్మని......................600 ను


యుద్ధము ప్రారంభమైనప్పుడుండెను.

ఈ విమానములవలన అనేకలాభములు కలుగుచున్నట్లు ఈ పదునొకండు నెలలనుండి జరుగుచున్న యుద్ధమునుండియే తెలియుచున్నది. (1) శత్రువుల స్థితిగతులను గురించి యిదివఱలో గుఱ్ఱపు దళములు తెలియఁజేయుచున్న సమాచారములనే ఇప్పుడీ విమానములును తెలియఁజేయుచున్నవి. ఈ పనిని చేయుటలో గుఱ్ఱపు దళములకంటె విమానముల కెక్కువ యవకాశమును సామర్థ్యమును గలవు. గుఱ్ఱములకంటె నివి యెక్కువ వేగముగ ప్రయాణము చేయఁగలవి గనుక గుఱ్ఱపు దళము లొకదినములో చేయు పని నివి రెండు మూడు గంటలలో చేయఁగలిగియున్నవి. శత్రువులయొక్క ఏర్పాటులును ఉద్దేశములును వీనికి తెలిసినట్లు గుఱ్ఱపు దళములకు తెలియఁజాలవు. విమానములు శత్రుసైన్యములకు పైభాగమున నిలుచుండి యన్నిదిక్కులలో జరుగుచుండు [illegible] బాగుగ చూడఁగలవు. శత్రుసైన్యము లెచట [illegible] యున్నారో, వారెటువైపు వెళ్లుటకై ప్రయత్నము చేయుచున్నారో, మొదలగు విషయములు విమానములు [illegible] గూడ పొరపాటు లేక బాగుగ కనుగొనును. దీనిని కనుగొని తమ సేనాధిపతికి వచ్చి చెప్పుటయే విమానములలోని [illegible] ప్రధానమైన పని. (2) ఈ విమానములు రాక పూర్వము గుఱ్ఱపు దళము [illegible] ఒకపక్షము వారు [illegible] మరి యొక పక్షము వారికి తెలియుట లేదు. [illegible] వెనుకనో [illegible] సైన్యములను [illegible] వారికి నష్టము [illegible]. ఇది గాక, [illegible] ప్రయాణ [illegible] వచ్చి [illegible] పనులను [illegible]. ఇప్పుడు రహస్యముగ [illegible] వీలు లేదు. ఎక్కడ [illegible] శత్రువుల విమానములు తిరుగుచునే యుండును. రహస్యముగ నేమి చేయుటకు ప్రయత్నించినను, దానిని విమానములలోనివారు తెలిసికొని స్వపక్షమువారికి తీసికొనిపోయి చెప్పెదరు. ఏది చేసినను ఇప్పుడు శత్రువులకు ప్రత్యక్షముగను బహిరంగముగను చేయవలసినదే గాని రహస్యముగ చేయుటకు వీలు లేదు. [illegible] శత్రుపక్షము వారు మోసపుచ్చి [illegible] కొంచెము కూడ లేదు. ఇప్పటి యుద్ధములో విమానములవలన కలిగిన రెండవ లాభ మిదియే.



[illegible] విమానముల ఆకాశయుద్ధము

మోటారుబండ్లు.— వీని యుపయోగమును గుఱించి విశేషముగ చెప్పవలసినది లేదు. సైన్యములను గాని సైన్యోపకరణములను గాని యొక ప్రదేశమునుండి మఱియొక ప్రదేశమునకు మిక్కిలి వేగముగ తీసికొనిపోవలసినప్పుడు ఈ బండ్లు చాల సహాయము చేయును. రైలుమార్గముండని యెడల ఈపని యింతకంటె సులభముగ జరుగును కాని, ప్రతి గ్రామమునందును ప్రతిపల్లె యందును కావలసినప్పుడు రైళ్లు వేయుట మిక్కిలి కష్టమగుటయే గాక యెక్కువ ధనవ్యయమును కలిగించును. కనుక సైన్యము లొకచోటువదలి మఱియొకచోటికి వెళ్లవలసినప్పుడు, ఈ యుద్ధములో మోటారుబండ్ల నుపయోగించుచున్నారు. జర్మనీవారు వీని నెక్కువగ నుపయోగించుచున్నట్లు తెలియుచున్నది.


మోటారు సైకిలు నెక్కి ఫ్రెంచి యుద్ధభటులు పోవుచున్నారు.

IV-వ ప్రకరణము

నౌకాబలము

ఇప్పుడు మన స్వాధీనమునందున్న ప్రధానాస్త్రము శత్రువులెల్లప్పుడు సముద్రమును దాటవలెను. ఇదియే యున్న మార్గము వారికున్నది. సేతువును కట్టి సముద్రమును దాటి ఇంగ్లాండుపై దండెత్తినప్పటికి మనుష్యమాత్రులకు గాని సాధ్యమగు పని కాదు. ఇప్పటి కాలపు సైన్యములను విమానములు లోనగువాని ద్వారా నాకాశమార్గమున ప్రయాణము చేసి యింగ్లాండునకు వచ్చుటకు సామర్థ్యము విడవలెను కలిగిన లేదు. ఇంత గొప్ప విమానములు నెవరు నిర్మింపఁగలరు? కాబట్టి యపరిమితమైన నౌకాబలము గలవారే యింగ్లాండు నోడింపఁగలిగెదరు కాని, అట్టి బలము లేనివారు మిగిలిన విషయములయందెంత యాధిక్యము కలియున్నను, ఇంగ్లీషువారిని వశపఱచుకొనఁజాలరు. ఇంగ్లీషువారిని రక్షించుచుండు కులదేవత సముద్రుఁడు. ఇట్టి సముద్రుని స్వాధీనపఱచుకొన దగినది నౌకాబలము గాక మరియేమున్నది?



రోగము వచ్చినతర్వాత మందు పుచ్చుకొనుటకన్న రోగము రాకుండ దేహమును కాపాడుకొనుట మంచి పద్ధతి కదా? అట్లే శత్రువులు సముద్రమును దాటి యింగ్లండులో నడుగు పెట్టిన తర్వాత వారిని తమ సైన్యములచే నోడించి రక్షణ చేయుటకు బదులు శత్రువులను సముద్రము దాటనీయకుండుటయు, దాటుటకు ప్రయత్నించునపుడు శత్రుసైన్యములను నాశనము చేసి సముద్రుని పాలు కావించుటయు సులభమార్గమని యనాదిగ గ్రహించి, ఇట్టి పనిని కొనసాగించుకొనుటకు యుద్ధనౌకలు తప్ప వేరే యుపకరణములు లేవని తమ నౌకాబలమును పుట్టినదిమొదలు నుండి యింగ్లీషువారు వృద్ధిపఱచుకొనుచునే యున్నారు. రెండు మూడు దేశములవారొకటిగ చేరి తమపైకి యుద్ధము చేయవచ్చినను వారందఱి యుద్ధనౌకలకంటె నెక్కువ యుద్ధనౌకల నింగ్లీషువారెల్లప్పుడు సిద్ధము చేసికొని యుందురు. శత్రువులు తమ దేశముపై కేదిక్కునుండియైన రాఁగలరని ఇంగ్లీషువారు తమ యుద్ధనౌకలను నాలుగు వైపుల సముద్రములయందు నుంచియుందురు. కాబట్టి యింగ్లీషువారికంటె నెక్కువ యుద్ధనౌకలు కలిగియుండువారే యింగ్లీషువారి నోడింపఁగలరు గాని, ఈ సాధనము లేనివా రట్టి యపాయమును కలుగఁజేయలేరు. శత్రువు లెందఱో యెన్నిమార్లో ఫ్రాన్సు, జర్మని రష్యా మొదలగు సమస్తదేశముల మీఁదికిని దండెత్తి ఆదేశములలోని భాగములను వశపఱచుకొనఁగలిగిరి కాని తొమ్మిదివందల సంవత్సరములనుండి యింగ్లండుపై దండెత్తఁగలిగిన శత్రు వొకఁడు కూడ లేఁడు. దీని కంతకును ఇంగ్లీషువారి నౌకాబలమును శత్రువుల నౌకాబలహీనతయు మాత్రమే కారణములు. ఫ్రెంచి చక్రవర్తి యగు నెపోలియను యిరోపాలోని సమస్తదేశములను జయించి సమస్తప్రజలను లోఁబఱచుకొనెను గాని ఈ నౌకాబలలోపమువలననే యెన్నియో ప్రయత్నములు చేసియు ఎన్నిమార్లో బెదరించియు ఇంగ్లండుపై దండెత్తి యింగ్లీషువారిని మాత్రము స్వాధీనము చేసికొనలేకపోయెను.

ఇంగ్లండు గాక యింగ్లీషువారి పరిపాలనకు లోఁబడిన దేశములు ప్రపంచమం దనేకము లున్నవి. వానిలో (1) మన హిందూదేశము (2) కనడా (3) ఆస్ట్రేలియా (4) న్యూజీలండు (5) దక్షిణాఫ్రికా (6) ఈజిప్టు ముఖ్యములైనవి. ఇవి యన్నియు సముద్రమునకావల ఐరోపాకును ఇంగ్లండునకును చాల దూరమం దున్నవి. ఐరోపాలోని శత్రువు లెవరైన ఈ దేశముల కుపద్రవము కలుగఁజేయుటకు గాని వానిని జయించుటకుఁ గాని ప్రయత్నింతురేని, అనేక సముద్రములను వారు దాఁటి రావలసియుందురు. యుద్ధనౌక లనేకము లున్నఁ గాని యిది సాధ్యమగు పని కాదు. ఈ దేశములు శత్రువులపాలు గాకుండ, కాపాడుకొనుటకు కూడ ఇంగ్లీషువారి కెంతయో నౌకాబల ముండవలయును. శత్రునౌకలకన్న ఇంగ్లీషువారినావ లధికముగ నుండువఱకును శత్రువులు సముద్రమును దాఁటి యీ దేశములపైకి వచ్చుటకు సాహసింపఁజాలరు. సైన్యము లున్నను లేకపోయినను నౌకాబలము లేకుండ ఇంగ్లీషువారి దేశములను జయించుట యసాధ్య మనియు, శత్రువుల నౌకాబలముకన్న అధికబల మింగ్లీషువారియొద్ద యుండినయెడలనే ఇంగ్లండునకును ఇంగ్లీషువారి యితర రాష్ట్రములకును శత్రుబాధ తప్పు ననియు, ఇందువలన స్పష్టమగుచున్నది. ఈ కారణమువలననే, ఇతర దేశములవారు ప్రతిపురుషుఁడును యుద్ధముచేయుటకు నేర్చుకొనవలయు నని యేర్పాటు చేసికొని తమతమ సైన్యములను వృద్ధిపఱచుకొనుచున్నను, ఇంగ్లీషువా రట్టి యేర్పాటు చేసికొనక స్వల్ప సైన్యములతోనే తృప్తిపొంది, తమ యుద్ధనౌకలను మాత్ర మధికము చేసికొనుచున్నారు. ఇంగ్లీషువారిని కాపాడుచుండునది వారి నౌకాబలమే; కాని వారి సైన్యములు కావు.


జర్మనీవారు దీని నెఱిఁగియే, కడచిన పదిపదునైదు సంవత్సరములనుండియు ఇంగ్లీషువారి నౌకాబలముతో సమానమైన నౌకాబలమును తాము గూడ సంపాదింపఁగోరి యేటేటను పెక్కు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి యుద్ధనౌకలను కట్టుటకు మొదలిడిరి. ఈ పదునైదు సంవత్సరములుగ ఇంగ్లీషువా రూరకయుండియుండిన యెడల, ఇప్పటికి జర్మనీవా రింగ్లీషువారితో సమానమైన బలమును సంపాదించియే యుందురు. అట్లు గాక, ఇంగ్లీషువారునుకూడ జర్మనులకంటె నెక్కువ శ్రద్ధతో తమ నౌకలను వృద్ధిపఱచుకొనుచుండి నందువలన యుద్ధము ప్రారంభమగునప్పటి కింగ్లీషువారియొద్ద జర్మనులయొద్ద కంటె రెండింతల నౌక లుండినవి.


యుద్ధమం దిరుపక్షములవారును వినియోగించుచున్న నౌకలు అనేక రకములుగ నున్నవి. యుద్ధము ప్రారంభమైనతర్వాత రెండు పక్షములవారును తమతమ నౌకాబలమును వృద్ధిపఱచుకొన సాగినను, ప్రారంభములో వారి నావలసంఖ్య యీక్రింది విధముగ నుండెను:—

వివరము	ఇంగ్లండు		ఫ్రాన్సు		రష్యా		ఇటలీ		జర్మని		ఆస్ట్రియా		టర్కీ	
	కట్టినవి	కట్టబడుచున్నవి	కట్టినవి	కట్టబడుచున్నవి	కట్టినవి	కట్టబడుచున్నవి	కట్టినవి	కట్టబడుచున్నవి	కట్టినవి	కట్టబడుచున్నవి	కట్టినవి	కట్టబడుచున్నవి	కట్టినవి	కట్టబడుచున్నవి
యుద్ధనావలు	58	14	21	10	8	7	9	5	35	6	14	2		
బ్యాటిల్ క్రూయిసర్లు	9	1				4			4	3			3	
క్రూయిసర్లు	47		24		12		9		9		2		4	
లైట్ క్రూయిసర్లు	65	20	8		2	8	14	4	43	6	9	3		
టార్పిడో వెసల్సు	25	1	3				3				11			
టార్పిడోబోటు డెస్ట్రాయర్లు	201	36	80	7	95	45	30	16	133	12	15	3	8	
టార్పిడోబోట్లు	106		153		25		94	1	80		58	27	3	
సబ్ మెరైనులు	69	27	50	26	25	18	18	2	24	14	6	5		

దీనినిబట్టి ఇంగ్లీషుపక్షమువారియొద్ద జర్మనీపక్షము వారియొద్ద కంటె రెండు మూడు రెట్లధికముగ యుద్ధనౌక లున్న వని స్పష్టమగుచున్నది.

ఇరుపక్షములవారి నౌకాబలముల తారతమ్యమును మఱియొక విధముగ మనము కనిపెట్టవచ్చును. అన్ని నావలు నొకే వైశాల్యము కలిగియుండవు. కొన్ని పెద్దవిగను మఱికొన్ని చిన్నవిగను నుండును. ఎక్కువ వైశాల్యము గల యోడ యొక్కటి తక్కువ వైశాల్యము గల రెండు మూడోడలకంటె పెద్దదిగ నుండవచ్చును. ఓడ పెద్దది యయినయెడల, దానియం దెక్కువ మంది యుద్ధభటు లుండెదరు; ఎక్కువ ఫిరంగు లుండును. కనుక పైచెప్పఁబడిన సర్వవిధములయిన


ఉత్తర సముద్రము
స్కాట్లండ్
ఇంగ్లండు
జర్మని
యుద్ధనావ
క్రూయిజర్
డెస్ట్రాయర్
యుద్ధనావ లుండురేవులు



BATTLESHIPS


యుద్ధనౌకలు

THE 13-5 INCH GUNS OF THE FORE TURRET OF H. M. S. AJAX




అజాక్సుయుద్ధనావలోని 13.5 ఇంచి ఫిరంగులు


THE GREAT GUNS IN THE BOWS OF H. M. S. NEPTUNE




నెప్ట్యూను యుద్ధనావలోని శతఘ్నులు

A MODERN BATTLESHIP





డ్రెడ్నాటు యుద్ధనావ. అందలి టార్పెడో గొట్టములనుండి ప్రయోగింపబడు టార్పెడో.



NAVAL GUNS

యుద్ధపటోడలలో సమర్చబడు పెద్దఫిరంగులను, వాటి వేగమును, గుండ్లను, దిగెడిలోతును దెలుపు పటము

(క) 12 అంగుళములు, తీగెచుట్టగల ఆంగ్లఫిరంగి (కా) గుండుయొక్క బరువు 850 రతులు (కి) 47,000 అడుగులటన్నుల బలము (కీ) 3000 గజముల దూరముపోయి 11½ అంగుళముల రంధ్రమును ఉక్కు రేకునందు చేయును.

(చ) 12 అంగుళములు, తీగెచుట్టగల ఆంగ్లఫిరంగి (చా) గుండుబరువు 650 రతులు (చి) 52,000 అడుగుల టన్నులబలము (చీ) 10,000 గజముల దూరముపోయి 9 అంగుళములు ఉక్కు రేకునందు చేయును.

(ట) 13½ అంగుళములు, తీగెచుట్టగల ఆంగ్లఫిరంగి (టా) గుండుబరువు 1250 రతులు, (టి) 57,000 అడుగుల టన్ను బరువు (టీ) 3000 గజములదూరముపోయి 11 అంగుళముల లోతు ఉక్కు రేకునందు దిగును.

(త) 11 అంగుళముల జర్మను ఫిరంగి. (తా) గుండుబరువు 760 రతులు (తి) 42,500 అడుగుల టన్ను బరువు (తీ) 10,000 గజములుపోయి 8½ అంగుళములు లోతు ఉక్కు రేకునందు దిగును.

(ప) 12 అంగుళములు జర్మను ఫిరంగి (పా) గుండుబరువు 980 (పి) 55,000 అడుగుల టన్నుల బరువు(పీ)పని సరిగా తెలియదు.

(గ) 14 అంగుళముల జర్మనుఫిరంగి. మిగిలిన సంగతులేమియును తెలియవు.

(జ) 12 అంగుళములు అమెరికాసంయుక్తరాష్ట్రములు (జా) గుండుబరువు 850 (జి) 52,000 అడుగుల టన్నుల బరువు (జీ) 9000 గజముల దూరముపోయి 11 అంగుళములలోతు ఉక్కు రేకునందు దిగును.


(డ) 14 అంగుళములఫిరంగి (డా) గుండుబరువు 1400 రతులు (డి) 65,600 అడుగుల టన్నుల బరువు (డీ) తెలియదు.

యుద్ధనౌకల వైశాల్య మీ క్రిందివిధమున నున్నదని తెలిసికొనుట యుపయోగకరము.

	ఇంగ్లీషు పక్షము	జర్మనీపక్షము
డ్రెడ్‌నాట్ల వైశాల్యము	1,704,828 టన్నులు	728,962 టన్నులు
క్రూయిసర్లు ,,	1,153,779 ,,	272,287 ,,
డిస్ట్రాయర్లు ,,	290,274 ,,	99,222 ,,
మొత్తము	3.148,681	1,100.471
	(సుమారు 32 లక్షల టన్నులు)	11 లక్షల టన్నులు

ఇంగ్లీషు పక్షమున జర్మనుల పక్షముకంటె మూడింతల యధిక వైశాల్యము గల నావ లున్నవి.

ఈ యుద్ధనౌకలలో ఒక్కొక్కదాని వలన నొక్కొక్క విధమైన యుపయోగము కలుగుచున్నది. వీని యన్నిటిలో "డ్రెడ్‌నాట్లు" మిక్కిలి గొప్పవి. వీని పొడుగు 390 అడుగులు మొదలు 580 అడుగులవఱకు నుండును. వీని వైశాల్యము 15,000 టన్నులు మొదలు 27,500 టన్నులవఱకు నుండును. వీనిలో నొక్కొక్క దానిని కట్టుటకును 150 లక్షల రూపాయలు మొదలు 350 లక్షల రూపాయలవఱకు పట్టును. ప్రతి "డ్రెడ్‌నాటు" నందును 10 మొదలు 25 మైళ్ల దూరమువఱకు గుండును పంపెడి ఫిరంగు లనేకము లుండును. ఈనౌకలు గంటకు 20 మొదలు 28 మైళ్లవఱకు ప్రయాణము చేయఁగలవు. వీనిలోనొక్కొక్కదానియందు 750 మొదలు 1000 మంది మనుష్యు లుందురు. శత్రువులయొక్క డ్రెడ్‌నాట్లను వెదకి వానిని నాశనము చేయుటయే వీనియొక్క ప్రధానమైన పని. సముద్రయుద్ధమందు జయాపజయములను నిర్ణయించు యుద్ధనౌక లివియే.



న్యూ జీలాండు క్రూయిజర్

హెలిగోలాండ్ యుద్ధములో ఆగస్టు 28-వ తేదిన అయిదు జర్మను యుద్ధనావలను ముంచిన బ్రిటిషు క్రూయిజరులలో నొకటి.

"క్రూయిసర్లు" ఇవి రెండవ తరగతి యుద్ధనౌకలు. యుద్ధకాలములో ఇవి చేయుపని సైన్యములలోని గుఱ్ఱపు దళముల పని వలెనె యుండును. ఇవి డ్రెడ్‌నాట్లకంటె చిన్నవిగను తేలికగను నుండుటయే గాక, వానికంటె నెక్కువ వేగముగ ప్రయాణము కూడ చేయఁగలవు గనుక, శత్రువుల యుద్ధనౌక లెక్కడ నున్నవో, వాని బల మెంతమాత్రమో శత్రునౌకాధిపతుల యుద్దేశము లెట్టివో ఈ మొదలగు శత్రువుల స్థితిగతులను తెలిసికొనుట యందివి ముఖ్యముగా నుపయోగింపఁబడుచున్నవి. ఇవి యతివేగముగ ప్రయాణము చేయఁగలిగినవి కావున, నౌకాధిపతి కేదైన సమాచారము శీఘ్రముగ తెలియవలసియుండు నెడల ఒక క్రూయిసరును పంపి కావలసిన సమాచారము మాత్రము తెలిసికొనును. ఇది యీ యుద్ధనౌకలు చేయు ముఖ్యమైన పని. వీని పొడుగు 400 మొదలు 500 అడుగులవఱకును, వైశాల్యము 2000 టన్నులు మొదలు 15000 టన్నులవఱకును నుండును. ఇవి గంటకు 25 మొదలు 36 మైళ్లవఱకు ప్రయాణము చేయఁగలవు. సమాచారములను తీసికొని వచ్చుటయే గాక, ఇవి మఱికొన్ని పనులను కూడ చేయుచుండును. శత్రువుల క్రూయిసర్లు ఎక్కడనైన కనబడినయెడల, వానితో నిక్షణమే యుద్ధముచేసి వానిని నాశనము గావించుటయు, వ్యాపారము చేయుచుండు శత్రువుల నావను పట్టుకొని తమదేశమునకు తీసికొనివచ్చుటయు ఇవి చేయునట్టి ఇతర కార్యములు. ఇవి డ్రెడ్‌నాట్లతో యుద్ధమున కెప్పుడును సాహసింపవు. వీనిలోని ఫిరంగులంత గొప్పవి కావు. డ్రెడ్‌నాటుకంటెను నెక్కువ వేగము కలిగి యున్నవి గనుకనే ఆ యుద్ధనౌక యొకటి కనుపింపఁగనే ఇవి పరుగెత్తిపోవును.

"డిస్ట్రాయర్లు":—ఇవి మూడవ తరగతి యుద్ధనౌకలు. "డిస్ట్రాయ" నఁగా నాశనము గావించునవి యని యర్థము. వీనిలో వివిధము లైనవి యున్నవి. కొన్ని జలముపై నుండియే శత్రునౌకలను నాశనము చేయును; మఱికొన్ని జలములోపల దాఁగియుండి సమయము వచ్చినప్పుడు పైకి వచ్చుచు శత్రునౌకలకు నష్టము కలిగించును. ఇవి యన్నియు చిన్న నావలు. వీనిలో నొక్కొక్కదానియందును కొన్ని విడిగొట్టము లుండును. ఇవియే టార్పెడోలనఁబడును. ఈ గొట్టములలో మందు తోటాలు మొదలగువాని నుంచి శత్రునౌక కనఁబడినప్పుడు రహస్యముగ యంత్రసహాయమున ఆ గొట్టములను దానిపైకి పంపుదురు. శత్రునౌకను తాఁకఁగనే యీ గొట్టమునందున్న మందు రగులుకొని గుండును

నావపైకి పంపును. ఈ గుండు తగులఁగనే శత్రునౌక పగులుటయో మునుగుటయో లేక మరియేవిధమైన నష్టము నొందుటయో సంభవించును. ఇట్టి డిస్ట్రాయర్లు రెండు పక్షములవారికియుద్ధమున అనేకము లున్నవి.

దీనికి, శత్రునౌకలను నాశనము చేయుశక్తి యున్నను, ఈ యుద్ధమందు దీనివలన విశేషలాభమేమియు కలుగలేదు. దీనికి మూఁడు కారణము లున్నవి. ఇవి మిక్కిలి నెమ్మదిగా ప్రయాణము చేయును. కనుక వేగముగ నడచు డ్రెడ్ నాట్లను గాని క్రూయిసర్లను గాని వెంబడించి పోవుటకు దీనికి శక్తి లేదు. జలాంతర్గాములు నీళ్ళలోపలనుండ వలసి వచ్చును. డిస్ట్రాయర్లు ఎల్లప్పుడు జలములోపల నుండలేవు. అప్పుడప్పుడు గాలి పీల్చుకొనుటకు పైకిరావలసి యుండును. ఇవి పైకివచ్చినప్పుడు శత్రునౌకలు చూచిన యెడల తక్షణమే అవి కాచియుండి వీనిని నాశనము చేయఁగలిగియుండును. పౌరుషముతో బహిరంగముగ, యుద్ధము చేయుటవలన కలుగు కీర్తిలాభము ఇట్టి రహస్యపు పనులవలన ఎన్నటికిని కలుగఁజాలదు. ఇదిగాక, ఈ డిస్ట్రాయర్లలోని గొట్టములు చాల స్వల్పపు వైనవి. ఎంతమాత్ర మపాయము కలిగినను, ఇవి నిరుపయోగము లైపోవును. ఈ స్వల్పత్వమువలన ఇవి సాధారణమైన చిన్నచిన్న యోడలను నాశనము చేయఁగలిగియుండును. కాని గొప్పగొప్ప యుద్ధనౌకల నెన్నటికిని ముట్టుకొనలేవు. కనుకనే యిదివఱకు వీని వలన పెద్దనావల కేలాటియపాయమును కలుగలేదు.

ఈ పైవిషయములనుండే సముద్రము మీఁద సంచరించుచుండు శత్రువుల యుద్ధనౌకలను నాశనము చేయుటకై ఇరుపక్షముల వారికిని ఎన్నియో సాధనము లున్నవని స్పష్టమగుచున్నది. డ్రెడ్ నాట్లు డ్రెడ్ నాట్లను, క్రూయిసర్లు క్రూయిసర్లను, డిస్ట్రాయర్లు అన్నిరకముల నావలను, నాశనము చేయుటకై యుపయోగింపఁబడుచున్నవి.

సముద్రయుద్ధములో జయాపజయములను నిర్ణయించుటయందు యుద్ధనౌకల కంటెను ఎక్కువ ప్రధానమైన హేతువు మరియొకటి యున్నది. నావికులయొక్క నేర్పే యీ హేతువు. సముద్రముమీఁద యుద్ధము చేయు నేర్పు సులభముగ లభించునట్టిది కాదు. ఇది యనుభవమువలన కలుగునదే గాని దీనిని సంపాదించుటకు వేఱు మార్గము లేదు. ఇట్టి యనుభవమునకు ఇంగ్లీషువారి

జలాంతర్గామి శిఖరము

కున్నంత యవకాశము విరోధములోని మరియే దేశస్థులకును లేదు. ఇంగ్లండు ద్వీప మగుటచేతన దానిలోని ప్రజ లందరును సముద్రము యొక్క మంచిచెడ్డలు బాగుగ గుర్తెరిగి యున్నారు. అనాదినుండి సముద్రముమీఁద ప్రయాణము చేయుట వీరికి సహజమై యున్నది. ఈ దేశమునం దోడరేవు లనేకము లుండుటచేతన ఇది వ్యాపారమున కత్యంత మనుకూలముగ నున్నది; అందుచేత ఇంగ్లీషువారు చాల కాలమునుండి దేశదేశములలో వ్యాపారము చేసి నావికులలో నెల్ల నగ్రగణ్యు లని ప్రసిద్ధి గాంచియున్నారు. సముద్రముమీఁద యుద్ధము చేయుటను వీరు నిన్న నేఁడు నేర్చుకొన్నవారు కారు. వీరు పుట్టినది మొదలు వీర కిదియే వృత్తియై యున్నది. ఇట్టి యనుభవము మరి యెవరికిని లేదు. జర్మనుల కిటీవలిదాఁక యుద్ధనౌకలే లేవు. వీరి దేశముయొక్క సముద్రతీరము చాల చిన్నది. భూయుద్ధమం దున్నంత నేర్పు వీరికి సముద్రయుద్ధమందు లేదు. ఇది గాక, విశాలమైన నౌకారేవులు వీరి దేశమందు లేవు. ఈకారణముచే సముద్రము మీఁద ప్రయాణము చేయుటకు కూడ జర్మనుల కెక్కువ యవకాశము లేదు. నలుబదులకొలఁది సంవత్సరములనుండి సముద్రయుద్ధములో ఆరితేరిన యింగ్లీషువారికిని పది పదునైదు సంవత్సరములనుండి నేర్చుకొనుటకు ప్రయత్నము చేయుచున్న జర్మనులకును ఎట్టి మాత్రము సాటి లేదు. జర్మనులు బెల్జియమును జయించి స్వాధీనపఱచుకొనుటకు ప్రయత్నించుటలో ఈ విషయమై తమ స్థితిని బాగుపఱచుకొనుటయే వారి ప్రధానోద్దేశము. బెల్జియము దేశములోనివారు మిక్కిలి నేర్పు గల నావికులు. ఈ దేశపు సముద్రతీరమున ఆంట్వెర్ప్ మొదలగు విశాలమైన నౌకారేవు లనేకము లున్నవి. కనుక బెల్జియము స్వాధీనమైన యెడల, ఈదేశపు ప్రజలను నావికులుగ నుపయోగించుటకును, ఈ నౌకారేవులలో గొప్ప యుద్ధనౌకలను తయారు చేయుటకును ఎక్కువ యవకాశము కలుగును. ఇదిగాక, హాలెండుపై కూడ జర్మనీవారు చాల కాలమునుండి కన్ను వేసియుండుటకు కూడ, ఇదియే కారణమై యున్నది. ఈ విషయములను బట్టి ప్రస్తుతకాలమందు ఇంగ్లీషువారి కున్నంత నేర్పు సముద్రయుద్ధమందు జర్మనులకు లేదని స్పష్టపడుచున్నది.

యుద్ధ మెంతకాలము జరుగునో యంతకాలమును యుద్ధము చేయుచుండు సైనికులకును నావికులకును సమృద్ధిగ అన్నపానములు దుస్తులు మొదలగు పోషణసామగ్రి యుండవలయును. కడుపు నిండ తినుట కాహారమును, ఎండ గాలి వర్షము శత్రువుల యాయుధములు మొదలగువానివలన కలుగు బాధలనుండి తప్పించుకొనుటకు కావలసిన బట్టలును లేనియెడల, సైనికులు బలహీనులై యుద్ధము చేయలేక శత్రువుల వశము కావలసినవా రగుదురు. యుద్ధరంగమం దిప్పుడు సుమారు రెండు కోట్ల జను లున్నారు. వీరి కందఱికి కావలసినంత యాహారసామగ్రిని రెండు పక్షములవారును సిద్ధముగ నుంచుకొని యుండవలయును. ఇది గాక యుద్ధము సాగుటకు మరికొన్ని పదార్థములు కూడ కావలసియున్నవి. వీనిలో ముఖ్యము లైనవి 1. తుపాకి మందు; తోటాలు (2. పెట్రోలు నూనె (3. రబ్బరు; 4. గుఱ్ఱములు. వీనియొక్క సప్లయి యెప్పు డేపక్షమువారికి తగ్గిపోవునో అప్పుడే యా పక్షమువారు యుద్ధమును మానవలసియుందురు.

ఆహారము:—యుద్ధము లేనప్పుడు మామూలుగ ఈ రెండు పక్షముల దేశములలోనివారును తినుటకు కావలసిన యాహారపదార్థములను ఏవిధముగ సంపాదించుచున్నారో మనము తెలిసికొనవలయును. వీరిలో రష్యావారు మాత్రము వ్యవసాయము ప్రధానవృత్తిగాఁ గలవారై తమకు కావలసిన గోధుమలు మొదలగువానిని తమ దేశమునందే యుత్పత్తిచేసి తమకు కావలసినంతవఱకు దేశమం దుంచుకొని మిగిలిన ధాన్యమును ఇతర దేశములకంపి లాభము పొందుచున్నారు. కనుక వీరికి కావలసిన ధాన్యసమృద్ధియు వీరి దేశములోనే యున్నది. జర్మనీవారి కిట్టి సదుపాయము విశేషముగ లేదు. వీరు కూడ వ్యవసాయము చేయుచున్నారు. కాని వీరి భూములలో పండు ధాన్యము ప్రజలందఱికి చాలదు. ప్రజలకు కావలసిన ధాన్యములో మూడువంతులు మాత్రమే జర్మనీయందు ఉత్పత్తి యగుచున్నది. మిగిలిన యొకవంతును వీరు ఇతర దేశములనుండి వ్యాపారమూలమున తెప్పించుకొనుచున్నారు. ఇంగ్లీషువారి కంతటి యవకాశము కూడ లేదు. వీరికి సేద్యము ప్రధానవృత్తి కానే కాదు. వీరిలో ముప్పాతిక భాగము బట్టలు నేయుట గనులనుండి లోహములను తీయుట, ఇనుము మొదలగువానితో సామానులను యంత్రములను చేయుట, దేశాంతరములతో వ్యాపారము చేయుట, మొదలగు పనులవలన ధనము సంపాదించుకొనెదరు. వీరికి కావలసిన యాహారపదార్థములలో సగమునకు సరిపడునంత వీరి దేశమున పండుట లేదు. ఇతర దేశములతో వ్యాపారము చేసి, ధాన్యము విస్తారముగ పండెడి యమెరికా, కనడా, మొదలగు దేశములనుండి, వీరు తమకు కావలసిన యాహారపదార్థములను తెచ్చుకొనుచున్నారు. ఈ దేశములయం దొకవేళ క్షామము సంభవించినయెడల, ఇంగ్లండులో క్షామము సంభవించినట్లే. ఫ్రాన్సు, ఆస్ట్రియా దేశములలోనివారు కూడ తమకు కావలసిన యాహారపదార్థములలో కొన్నిటిని తమ భూములయందే పండించుకొనుచున్నను మరికొన్నిటి నితరదేశములనుండి కొని తెప్పించుకొనెదరు. కనుక దీనినిబట్టి యొక్క రష్యావారు తప్ప మిగిలిన వారికందరికి కావలసిన యాహారపదార్థము లితర దేశములనుండి రావలసియున్నవని స్పష్టపడుచున్నది.

యుద్ధము లేనప్పుడే వీరి స్థితి యిటు లున్నది. యుద్ధము సంభవించినచో వీరి కీవిషయమై యెంతో కష్టము కలుగును. వ్యవసాయము చేసి గదా భూమినుండి ధాన్యము నుత్పత్తి చేయుట. యుద్ధము లేనప్పుడు కష్టపడి పనిచేయఁగలిగినట్టియు మంచి యౌవనమునం దున్నట్టియు రైతులు కూలివాండ్రు అనేకులు సేద్యము చేయుచుందురు. యుద్ధము ప్రారంభించిన దనగనే ఇట్టి మగవా

గందఱు తమ పొలములను విడిచి సేద్యమును మాని సైన్యములో చేరి యుద్ధరంగమునకు వెళ్ళవలసి యుండును. ఇందువలన యుద్ధమునం దుపయోగపడని యాడువాండ్రు ముసలివాండ్రు పిల్లవాండ్రు మాత్రము సేద్యము చేసి ధాన్యము నుత్పత్తి చేయుచుందురు. సాధారణముగ ప్రజలకు కావలసిన ధాన్యములో మూడు భాగములు జర్మని యందే యుత్పత్తి యగుచున్నను, యుద్ధసమయములో నది సాధ్యము కాదు. పని చేయలేని యాడువాండ్రు మొదలయినవారు సేద్యము చేయుటవలన భూములలో మామూలుగ పండుచున్నంత పంట పండదు కదా? కనుక వ్యవసాయము చేసి తమ దేశములోనే ధాన్యమును కొంతవఱకు పండించుకొనుచున్న జర్మనులు ఫ్రెంచివారును యుద్ధకాలమం దట్లు చేయలేక, ఇతర దేశములనుండి మామూలుకంటె నెక్కువ యాహారపదార్థములను తెచ్చుకొనవలయును. ఇదివఱకు తమ దేశమందు మూడు కోట్ల పుట్లు పండుచున్న గోధుమల, సేద్యము సక్రమముగ చేయుటకు వీలులేని యుద్ధకాలమందు జర్మనులు రెండు కోట్ల పుట్లనే పండింపగలరు. కనుక నెప్పటికన్న నిప్పుడొక కోటి పుట్ల ధాన్యము నెక్కువగ నితర దేశములనుండి కొని తీసికొని రావలయును. ఇతర దేశముల స్థితి కూడ నిట్టిదే. యుద్ధము లేనప్పుడును యుద్ధము సంభవించినప్పుడును ఆహార పదార్థముల విషయమై యొకటే స్థితియందుండు దేశ మొక ఇంగ్లండు మాత్రమే. యుద్ధము లేనప్పుడు కూడ వీరితర దేశములనుండియే తమకు కావలసిన ధాన్యములను తెచ్చుకొనెదరు. యుద్ధకాలమందు కూడ వీరట్లే చేయుదురు.

ఆహారపదార్థములను గురించి మఱియొక విషయమును మనము తెలిసికొనవలయును: (1) ఇంగ్లీషువారు, జర్మనులు, ఫ్రెంచివారు తమకు కావలసిన ధాన్యము నితర దేశములనుండి యేలాగు సంపాదించుచున్నారు? మామూలుగ వీరు చేయు పని యీక్రిందివిధముగ నుండును. ఇతరదేశస్థులకు కొన్ని రకముల సరుకులు కావలసియున్నవి. బట్టలు లోహపు సామానులు, యంత్రములు మొదలగువాని నితర దేశస్థులు వీరివలె నంత నేర్పుతోను చౌకగాను చేయలేరు. మన దేశములో ప్రత్తి పండుచున్నను మనము వీరినుండి విస్తారముగ బట్టలను తెప్పించుచున్నాము. అట్లే యితర దేశములవారు కూడ చేయుదురు. కనుక ఇతరదేశస్థులకు కావలసిన నానావిధమైన సరుకుల నింగ్లీషువారు చేసి వాని నితరదేశములకు పంపి దానికి బదులాహారపదార్థములను తీసికొనెదరు. వీ రెక్కువ బట్టల నిచ్చిన, ఇతరదేశస్థు లెక్కువ యాహారపదార్థముల నిచ్చెదరు. వీరు తక్కువ యిచ్చిన ఇతరులు కూడ నట్లే చేయుదురు.

యుద్ధము సంభవించిన తర్వాత వీరి కాహారపదార్థములు పూర్వముకంటె నెక్కువగ నితరదేశములనుండి రావలసియున్న దని యిదివఱకే మనము తెలిసికొనియుంటిమి. దీనికిగాను వీరు మామూలుకన్న నెక్కువగా బట్టలు మొదలగు సరుకులను చేసి ధాన్యము నుత్పత్తి యగు దేశముల కంపవలయును. ఇట్లు పంపినం గాని వీరికి కావలసినన్ని యాహారపదార్థములు దొరకజాలవు. యుద్ధకాలమందు బట్టలు మొదలగువానిని మామూలుకంటె నెక్కువగ చేయుట కష్టమైన పని. మామూలుగ చేయుచున్న సరకులను చేయుట కూడ దుస్సాధ్యము. ఏలనగా, నేత, గనులు త్రవ్వుట యంత్రములు చేయుట, మొదలగు పనులను చేయుచున్న మగవారందఱు యుద్ధము ప్రారంభము కాగానే, ఈపనులను విడిచి సైన్యములో చేరుదురు. కనుక పిల్లవాండ్రు ముసలివాండ్రు మాత్రమే యీపనులను చేయుచుందురు. దీనివలన మామూలుకంటె తక్కువ సరుకులు జర్మనీ మొదలగు దేశములయం దుత్పత్తి యగును కాని యెక్కువ సరుకు లుత్పత్తి కాజాలవు. ఇతరదేశములనుండి యెక్కువ యాహారపదార్థము లిప్పుడు వీరికి కావలసియున్నను వీనిని సంపాదించుటకు వీలైన బట్టలు మొదలగువానిని వీ రెప్పటి కంటె నెక్కువగ చేయలేరని మనకు విశదమగుచున్నది.

(2) ఇట్టి స్థితిలో రెండు పక్షములవారును ఆహారసామగ్రిని సంపాదించుటకై యేమి చేయవలయును? దీనికి బదులుగ ఇతర పదార్థములను విశేషముగ నియ్యలేనప్పుడు, వీరు ధనము నిచ్చి దీనిని కొనవలసియున్నది. ఇదివఱకు బట్టలు అద్దపుసామానులు ఔషధములు మొదలగువాని నిచ్చి జర్మనులు మనయొద్దనుండి గోధుమ మొదలగువానిని తీసికొనుచుండిరి. ఇప్పుడు వాని నెక్కువగ చేసి పంపుటకు వీలు లేదు. కావున వీరు రూపాయల నిచ్చి యీ యాహార పదార్థముల నితర దేశములనుండి కొనవలసియున్నారు. ఇట్టి స్థితిలో వీరియొద్ద విస్తారము ధన ముండవలయును. యుద్ధకాలమందు ధనము లేకుండ నే పదార్థమును దొరకదు. కనుక నేపక్షమువా రెక్కువ ధనవంతులో వారికే జయము లభించును; ధనము లేనిపక్షమున కపజయము లభించును. మామూలుగ యుద్ధములు లేనప్పుడు ఇంగ్లీషువారును ఫ్రెంచివారును విశేషధనము కూడబెట్టి కావలసినవారికి కప్పిచ్చుచు వడ్డీ సంపాదించుచుండువారు. వీరి వ్యాపార మపరిమితమై యుండుటవలన వీ రెక్కువ ధనమును గడింపగలిగిరి. ఎట్టి కష్టమును లేక వీరి కెంత ధనము కావలసియున్నను దొరకును. జర్మనీవా రట్టి స్థితిలో లేరు. సాధారణముగ వీ రప్పు తీయువారే కాని యితరుల కప్పిచ్చునంత మంచిదశలో లేరు. కనుక తమకు కావలసిన పదార్థములను కొనుటకు విస్తారమైన ద్రవ్యము వీరియొద్ద లేదు. ఎంతయో కష్టమువిూఁద గాని వీరి కిప్పుడు అప్పు దొరకదు. యుద్ధమునకు ముందు కూడబెట్టిన ధనముండువఱకును కావలసిన పదార్థములను కొనుచుందురు; కాని యిది వ్యయమైపోవఁగనే వీరు యుద్ధమును నిలుపవలసియుండును.

మందు, తోటాలు.—ఇవి యుండినఁ గాని ఫిరంగులను తుపాకులను యుద్ధమం దుపయోగించుటకు వీలులేదు. వీనిని చేయుటకు రాగి యిత్తడి మొదలగు పదార్థము లనేకములు కావలయును. ఈ పదార్థములు జర్మనియందు విశేషముగ దొరకవు. ఇతరదేశములనుండియే జర్మనులు ఇంగ్లీషువారును వీనిని కొనవలసి యున్నారు.

పెట్రోలు:—కిరసనాయిల్ గనులనుండి తీయఁబడెడి యొకవిధమైన చమురు. దీనిని విస్తారముగ విమానములకొఱకును మోటారుబండ్లకొఱకును వాడుదురు. ఒక ప్రదేశమునుండి మఱియొక ప్రదేశమునకు సైన్యములను మిక్కిలి వేగముగ పంపవలసినప్పుడు మోటారు బండ్ల నుపయోగింతురు. పెట్రోలు చమురు లేకుండ విమానములు గాని మోటారుబండ్లు గాని ప్రయాణము చేయలేవు. రబ్బరు కూడ వీనికొఱకే విస్తారముగ నుపయోగింపఁబడుచున్నది. ఈ రెండు పదార్థములును జర్మనీయందు దొరకుట కష్టము.

గుఱ్ఱములు:—గుఱ్ఱపు దళములు యుద్ధమునందు చేయవలసిన పనులు చక్కఁగ జరుగుటకు గుఱ్ఱములు కావలసియున్నవి. వీనిని గూడ నితరదేశములనుండియే యితరపక్షములవారును తెచ్చుకొనవలయును.

యుద్ధనౌకలు చేయు పని

ఇంగ్లీషువారు జర్మనులకంటె నెక్కువ యుద్ధనౌకలు కలిగియున్నారని మన కిదివఱకే తెలిసియున్నది. ఈ యుద్ధనౌకల నింగ్లీషువా రేవిధముగ నుపయోగించెదరో యవి చేయు పను లెవియో మన మిప్పుడు తెలిసికొనవలయును. యుద్ధనౌకలు చేయవలసిన పనులు నాలుగున్నవి. (1) శత్రువుల యుద్ధనౌకలను యుద్ధమునకు పురికొల్పి వానిని నాశము చేయుట మొదటి పని. (2) శత్రువుల వ్యాపారమును నిలిపివేయుట రెండవ పని. (3) శత్రువులవలన తమ దేశస్థుల వ్యాపారమున కేలాటి భంగమును కలుగకుండునట్లు చేయుట మూఁడవ పని. (4) తమ దేశమునకును తమ ప్రభుత్వమునకు లోఁబడియుండు నితరదేశములకును గల సంబంధము తెగిపోకయుండునట్లు కాపాడుట నాలుగవ పని. ఈ పనుల నేవిధముగ రెండు పక్షములవారలును చేయఁగలరో మనము విచారింతము.

మొదటిపని

శత్రువుల యుద్ధనౌకలను యుద్ధమునకు పురికొల్పి వానితో యుద్ధము చేసి వానిని నాశనము చేయుటయే సముద్రయుద్ధము యొక్క ప్రధానోద్దేశము. యుద్ధము ప్రారంభమైనప్పుడు ఇంగ్లీషువారి పక్షమున జర్మన్ పక్షమునకంటె నెక్కువ నౌకాబల ముండినది కదా? ఇట్టి సందర్భములో జర్మనుల నావలు సాహసించి సముద్రమధ్యమునకు వచ్చినయెడల వానిని నోడించుట యింగ్లీషువారి కంత కష్టమైన పని కాదు. జర్మనుల కింత సాహసము చేయుట కిష్టము లేకపోయెను. అందువలననే వారి నావలన్నియు సముద్రములోనికి రాక యోడరేవులయందే యింతవఱకు దాఁగియున్నవి. దాఁగుకొనియుండు యుద్ధనౌకలతో యుద్ధము చేయుట యెట్లు సంభవించును? ఏ విధముగనైన వీని నోడరేవుల నుండి బయటికి వచ్చునట్లు చేయవలయు ననియు, అట్లు వచ్చినప్పుడు సమయము చూచి వానిని హరింపవలె ననియు, ఇంగ్లీషు యుద్ధనౌక లన్నియు జర్మనీకిని ఇంగ్లండునకును నడుమ నున్న యుత్తరసముద్రమునందు దళిజాగరూకతతో సంచరించుచున్నవి. జర్మనుల నావలతో యుద్ధము సంభవింపవలసినదే కాని యట్టియుద్ధములో తమకు తప్పక జయముకలుగు నని యింగ్లీషువారు దృఢముగ నమ్మియున్నారు. జర్మనులవలె వీరు భయపడి రేవులలో దాఁగికొనక విచ్చలవిడిగా తిరుగుచు నెప్పు డెప్పుడు యుద్ధము వచ్చునా యని కుతూహలపడుచున్నారు.

జర్మనుల యోడరేవులలోనికి వెళ్లి వారి నావల నేల నాశనము చేయఁగూడ దను సందేహము కొందఱికి కలుగవచ్చును. ఇట్లు చేయుట మిక్కిలి యపాయకరము. ఇది పులినోట చేయి పెట్టుటయే గాని మరియొకటి కాదు. జర్మనుల రేవుల చుట్టును బలిష్ఠములగు కోట లనేకము లున్నవి, వీనిలో గొప్పగొప్ప ఫిరంగు లుంచఁబడియున్నవి. వీనిని తప్పించుకొని రేవులలోనికి ప్రవేశించుట సులభమైన పని కాదు. ఇది గాక రేవుల దగ్గఱ సముద్రమందంతటను పెక్కు "డిస్ట్రాయర్లు" దాఁగియున్నవి. మార్గములో నీటియందు యంత్రసహాయమున పేలు సురంగములను జర్మనులు వేసియున్నారు. ఈ డిస్ట్రాయర్లు ఈ సురంగములు ఎక్కడ నున్నవో సరిగా తెలిసికొనుటకు సాధ్యము కాదు. రేవులలోపల ప్రవేశించుటకు ప్రయత్నము చేసెడి యింగ్లీషు యుద్ధనౌకలు అనేక వేళ ఈ డిస్ట్రాయర్లకు లొంగి మునిఁగిపోవచ్చును. కనుక రేవులలో నుండు జర్మనీ నావలతో యుద్ధము చేయుట తగని కార్యము. దీనివలన నపాయము కలుగుట నిశ్చయము. కనుకనే యింగ్లీషునావలు రేవులలోనికి వెళ్లక బయటనే తిరుగుచు జర్మనీనావలు రేవులను వదలి సముద్రములోనికి యెప్పుడు వచ్చునా యని వేచియున్నవి.

అనేకసంవత్సరములనుండి కోట్లకొలఁది ద్రవ్యమును ఖర్చుచేసి యింగ్లీషువారి నోడించు నుద్దేశముతో నెన్నియో యుద్ధనౌకలను జర్మనులు కట్టిరి, ఇప్పు డేల యుద్ధము చేయుటకు భయపడుచున్నారు? ఇంత భయపడువా రింత ద్రవ్యము నేల వృథ ఖర్చు చేయవలెను? ఎప్పటికైన నింగ్లీషు నావలతో యుద్ధము చేయవచ్చు ననెడి యాశ వీరి కేమైన నున్నదా? దాఁగుకొనియుండుటలో జర్మనీవారి యభిప్రాయ మేమిటో తెలియకున్నది. ఇంగ్లీషువారి యుద్ధనౌకలు జర్మనుల నావలకంటె నధికముగ నుండుటచే వానితో యుద్ధము చేయుటవలన నపజయము కలుగు నను భయము జర్మనుల కున్నది. కనుక ఏదో యొక విధమున కొన్ని యింగ్లీషు నావలను నాశనము గావించి, తర్వాత మిగిలిన వానితో యుద్ధము చేయవలయు ననియే వీరి యభిప్రాయము. దీనికొఱకై జర్మను లింగ్లండు చుట్టుప్రక్కల నుండు సముద్రము లన్నిటిలోను డిస్ట్రాయర్లనుంచియున్నారు; అన్ని భాగములయందును సురంగములను వేసియున్నారు. దురదృష్టవశమున ఇంగ్లీషుయుద్ధనౌక లీ సురంగములు మొదలగు వానిని తాఁకి సముద్రమందు మునిఁగిపోయినయెడల వీరి నౌకాబలము తగ్గిపోవు ననియు అటుతర్వాత వీరిని జయించుట సులభ మనియు వా రూహించుచున్నారు. ఇట్టి సురంగములను తాఁకుటవలన ఇంగ్లీషునావ లిదివఱకే కొన్ని మునిఁగిపోయినవి. కాని ఇంగ్లీషువారు కూడ ఇట్టి

గనులను చెదరఁజల్లియుండుటవలన జర్మనీ నావలు గూడ కొన్ని మునిఁగి పోయినవి. కనుక నీ పద్ధతివలన ఇంగ్లీషువారి నౌకాబలమును జర్మనీ బలముతో నెప్పుడు పోల్చినను క్షీణించు నదిగా నుండదనుట నిజము.

దీనినిబట్టి యింగ్లీషువారికిని జర్మనులకును సముద్రముమీఁద త్వరలో యుద్ధము జరుగునని చెప్పుటకు వీలు లేకయున్నది. దీని వలన ఇంగ్లీషువారికి నష్టమేమియును లేదు. జర్మన్ నావలు సముద్రములలో సంచరించుచు ఇంగ్లీషువారి వ్యాపారమునకుఁ గాని రాజ్యమునకుఁ గాని యేదైన నుపద్రవము కలుగఁజేసినయెడల నష్టము కలుగును కాని అవి రేవులలో దాఁగియుండునంతవఱకు ఎట్టినష్టమును ఇంగ్లీషువారు పొందఁజాలరు. సముద్రముమీఁద యుద్ధము జరుగకపోయినను, జర్మన్ నావలు సురక్షితముగ నున్నను, యుద్ధమువలన ఇంగ్లీషువారి కట్టి లాభము కలుగునో అది యిదివఱకె కలిగినది. యుద్ధము జరిగియుండినయెడల జర్మన్ నావలు నాశనము పొందియుండును. యుద్ధము జరుగకపోయినను జర్మన్ నావలు దాఁగియుండుట వలన అవి జీవచ్ఛవములై యున్నవి. జీవచ్ఛవములై యుండు యుద్ధ నౌకలు నశించిన నేమి, సురక్షితముగ దాఁగియుండిన నేమి? వాని వలన ఇంగ్లీషువారి కేలాటి హానియు కలుగఁజాలదు.

రెండవ పని

శత్రువుల వ్యాపారము నిలిచిపోవునట్లు చేయుటయే యుద్ధ నౌకల రెండవ పనియై యున్నది. ఈ కాలమున ఇంగ్లండు జర్మని మొదలగు పశ్చిమదేశముల యైశ్వర్యమున కంతటికిని వ్యాపారమే మూలకారణమై యున్నది. వ్యాపారము నెప్పుడు నిలిచిపోవునో ఆ క్షణమందే ఈ దేశముల సంపద క్షీణించుటకు మొదలిడును. తాము చేసిన పదార్థములను విక్రయించుటయు, తమకు కావలసిన పదార్థములను కొనుటయు నే కదా వ్యాపారము. ఇదియే యీ దేశములలోని వారికి జీవనాధారమై యున్నది. ఇది సక్రమముగ జరుగుచుండువఱకును ఆ దేశములలోని ప్రజలు శ్రీమంతులై యుండెదరు. ప్రజలు మంచి స్థితిలో నుండువఱకును ప్రభుత్వమువారు పన్నులనేకము వసూలు చేసి సైన్యములను నావలను వృద్ధిపఱుచఁగలిగియుందురు. ఇది వృద్ధియగుచుండువఱకును వారు ఇష్టము వచ్చినన్ని యుద్ధములు చేయుచుండవచ్చును. అట్లు గాక, వ్యాపారము నశించి, ప్రజలు నిరుపేదలై కష్టము ననుభవించుచున్నప్పుడు ప్రభుత్వమువారికి పన్నులు దొరకుట గాని, సైన్యములు వృద్ధియగుట గాని, యుద్ధము చేయుట గాని, సంభవింపదు.

ఇది గాక, ఆహారము మొదలగువానిని గుఱించి మనము విచారించినప్పుడు యుద్ధకాలమందు కావలసిన ధాన్యము, లోహములు, పెట్రోల్ మొదలగు పదార్థములు యుద్ధము చేయుచుండు దేశములలో విశేషముగ నుత్పత్తి యగుట లేదనియు, వ్యాపారమూలమున ఇతరదేశములనుండియే వీనిని ఇరుపక్షములవారును సంపాదింపవలెననియు తెలిసికొనియుంటిమి. ఏవైన కొన్ని కారణములచేత వ్యాపారము నిల్చిపోయినయెడల ఈ పదార్థములు వీరికి దొరకఁ జాలవు. అందువలన వీరు యుద్ధమును మానివేయవలసియుందురు. కనుకనే, ఇంగ్లండు ఫ్రాన్సు మొదలగు దేశములలోనికి వస్తువులు రానీకుండుటకై జర్మనీవారును, జర్మనీలోనికి అవి రాకుండునట్లు చేయుటకై ఇంగ్లీషువారును, మొదటినుండియు ప్రయత్నము చేయుచున్నారు. వీరిలో ఎవరి ప్రయత్నము సఫలమగునో వారికి తుదకు జయమును ఎవరిది విఫలమగునో వారికి పరాజయమును సంభవింపఁ గలదు. వ్యాపారము నిలిచిపోవుటవలన కలుగు నష్టమిట్టిది. యుద్ధము చేయుటకు కావలసిన సామానులు తమయొద్ద లేనప్పుడు యుద్ధము చేయుట దుస్సాధ్యమైపోవును గదా?

జర్మని దేశస్థులు ప్రతిసంవత్సరమును ఎంతెంతో విలువగల సరుకుల నితర దేశములకు పంపుచున్నారు; ఇట్లే యెంతెంతో విలువ గల సరుకుల నితర దేశములనుండి కొని తమ దేశమునకు తెచ్చుకొనుచున్నారు. జర్మనీలో బట్టలు నేయుట, యంత్రములను చేయుట మొదలగునవి యనేకులకు జీవనోపాయములై యున్నవి; అనఁగా ఈ పనులలో కూలి చేసి యనేకులు తమ సంసారములను పోషించుకొనుచున్నారు. ఈ పనులెప్పుడు నిలిచిపోవునో అప్పుడే వీరికి కూలి కుండ దొరకఁజాలదు. వీరును వీరి సంసారములును పస్తుండవలసినవారగుదురు. మన దేశములో వర్షములు లేక క్షామము సంభవించినప్పుడు ప్రజలస్థితి యెట్లుండునో కొంచెము యోచించి చూడుఁడు. పొలములనిండ పైరులున్నప్పుడే కూలివాండ్రకు వరికోయుట కుప్పలు నూర్చుట మొదలగు పనులయందు కూలి దొరకుటయు వీరు మంచి స్థితిలో నుండుటయు కలుగుచున్నది; క్షామము సంభవించినప్పుడు పైరంతయు ఎండిపోవుటవలన కూలివాండ్రను పనికి పిలుచువారే యుండరు. అట్లే జర్మనీదేశమం దిప్పుడు ప్రజలు మిక్కిలి దుస్థితియందున్నారు. ఇతరదేశములనుండి యెన్నియో సరుకులు వచ్చినఁ గాని జర్మనీవారు బట్టలు నేయుట మొదలగు పనులు చేయఁజాలరు. సేద్యము చేయుటకు వర్షమెట్లవశ్యమో ఈ పనులు చేయుటకీ సరుకు లంతే యావశ్యకము. వర్షము లేనప్పుడు సేద్యము నిలిచిపోవుటయు, కూలివాండ్రకు పని లేకుండుటయు, ప్రజలు కష్టపడుటయు ఎట్లు కలుగునో, ఈ సరుకులు లేనప్పుడు నేత మొదలగు పనులు నిలిచిపోవుటయు, కూలివాండ్రు కష్టపడుటయు కలుగును. బట్టలు నేయుటకు ప్రతిసంవత్సరమును జర్మనీవారు

45 కోట్ల రూపాయల విలువ గల ప్రత్తిని
8 ,, ,, ,, జనుమును
12 ,, ,, ,, గొఱ్ఱెబొచ్చును

కొని తెచ్చుకొనుచున్నారు. యుద్ధమువలన వ్యాపారము నిలిచిపోయినయెడల, ఇవి జర్మనీదేశమునకు రాఁజాలవు. ఇవి రానియెడల జర్మనీయందుండెడి నేత ఫ్యాక్టరీ లన్నియు పనులు చాలించును; ఈ ఫ్యాక్టరీలలో పని చేయుచుండు వారందఱు జీవనాధారము లేకుండ నుండవలసినవారగుదురు. ఇట్లే ప్రతిసంవత్సరము జర్మనీవారు 22 కోట్ల రూపాయల విలువ గల రాగిని

10 కోట్ల రూపాయల విలువగల తోళ్ళను
10 ,, ,, ,, పెట్లుప్పును
60 ,, ,, ,, ఆహారపదార్థములను,

తెప్పించుకొనుచున్నారు. ఇంగ్లీషువారి ప్రయత్నములు కొనసాగిన యెడల, ఈ సామానులు వచ్చుట కూడ నిలిచిపోవును. ఇందువలన మరికొందఱు ప్రజ లపరిమితనష్టమును పొందెదరు. వ్యాపారము నిలిచిపోవుటవలన ప్రజల కెంత కష్టమును నష్టమును కలుగునో, జీవనోపాయము కూడ లేక యెట్లు దారిద్ర్యము ననుభవింపవలసి యుండునో స్పష్టమగుచున్నది.

ఈ వ్యాపారమును నిలిపివేయుటలో, ఇంగ్లీషు యుద్ధనౌకల ప్రయత్నము సఫలమయినదో జర్మను యుద్ధనౌకల ప్రయత్నము సఫలమైనదో చూడుడు.

ఈ రెండు దేశముల వ్యాపారమంతయు సముద్రమార్గమున జరుగుచున్నదే కాని భూమార్గమున కాదు. అనేక సముద్రములను దాటి ఇండియా, అమెరికా మొదలగు దేశములనుండి వర్తకనౌకలే సరుకులను తీసికొని వచ్చుచుండెను. యుద్ధారంభమున జర్మనీవారి యుద్ధనౌక లేడెనిమిది తప్ప మిగిలిన వన్నియు రేవులలో దాగవలసి వచ్చెను. ఇంగ్లీషునావ లట్లుకాక, అన్ని సముద్రములలో నెప్పుడును సంచరించుచునే యున్నవి. వర్తక నౌకకును యుద్ధ నౌకకును గల భేద మందఱు నెఱిగినదే. యుద్ధనౌకలయందు ఫిరంగులు మొదలగు యుద్ధసాధనము లుండును. వర్తక నౌకలయం దిట్టివి యుండవు. శత్రువుల వర్తకనౌక యుద్ధనౌకకు కనబడిన యెడల యుద్ధనౌక తక్షణమే దానిని పట్టుకొని సాధ్యమైన యెడల తన దేశమునకు తీసికొనివచ్చి దానిలోని సరుకుల నపహరింపగలదు. ఇట్లు తీసికొనిపోవుట సాధ్యము కానియెడల ఫిరంగులను కాల్చి వర్తకనౌకను ముంచివేయును. జర్మన్ యుద్ధనౌకలలో నొకటి యగు "ఎమ్డెన్" చేయుచుండిన పని యిట్టిదే. తప్పించుకొని సముద్రములో తిరుగుచుండిన యేడెనిమిది జర్మన్ నావలు నుండినంతకాలమును ఇంగ్లీషువారి వర్తకమునకు కొంచెము నష్టము కలుగుచుండినది కాని, ఇప్పుడా నావల నన్నిటిని ముంచివేసినారు గనుక ఇంగ్లీషువారి వర్తకమున కేలాటి యాటంకములును లేవు. యుద్ధారంభ మైనది మొదలు జర్మనుల వర్తకనౌకలను నూర్ల పర్యంతము ఇంగ్లీషువారు పట్టుకొనిరి. ఇప్పుడు జర్మన్ వర్తకనౌక యొక్కటి కూడ సముద్రమందు తిరుగుట లేదు. ఇంగ్లీషు యుద్ధనౌకల మహిమవలన జర్మనులు జర్మన్ నావల గుండ చేయుచుండిన వ్యాపారమంతయు నిలిచిపోయినది.

జర్మనీవారి వర్తకనౌక లేవియు వారికి కావలసిన సామానులను తీసికొనిపోవునట్టి స్థితిలో లేవు. ఇది గాక, ఇతరుల నావలు జర్మనీవారికి కావలసిన వస్తువులను తీసికొనిపోవుచున్న యెడల వానికి కూడ నిర్బంధము కలుగజేయుటకు తగిన యవకాశ మింగ్లీషువారి కున్నది. ఇంగ్లండునకును ఫ్రాన్సునకును నడుమ నింగ్లీషు చానల్ అనెడి యిరుకైన సముద్రము కలదు. దీనియం దెల్లప్పుడు నింగ్లీషు నావ లనేకము లుండును. ప్రపంచమందే దేశమునుండి యైనను జర్మనీకి సరుకులు వెళ్ళవలసియుండిన యెడల, ఈచానల్ సముద్రమును దాటియే వెళ్ళవలెను. సుఖమైన మార్గము మరియొకటి లేదు. కనుక ఇతరు లెవరైన యుద్ధమం దుపయోగకరమైన సరుకులను జర్మనీవారికి తీసికొనిపోవుచున్న యెడల, ఆ సరుకులను పట్టుకొనుటకు ఇంగ్లీషు వారి కవకాశ మున్నది. ఇట్టి స్థితిలో క్రమక్రమముగ జర్మనీవారి వ్యాపారమంతయు నిలిచిపోవు ననియు, వారికి కావలసిన పదార్థములు దొరకజాల వనియు వేఱుగ జెప్ప నక్కఱ లేదు.

నేలమీద జరుగు యుద్ధము లెట్లు ముగిసినను, ఇంగ్లీషువారి నౌకాబలమువలన జర్మనీవారి వ్యాపారమంతయు నిలిచిపోవు ననుట నిస్సంశయము. దేశములోని ప్రజ లందఱు జీవనాధారములు లేక ఘోషపెడుతులై సర్వకష్టముల ననుభవించు స్థితిలోనికి వచ్చెదరు. ఇట్టి స్థితి కలుగుటకు కొంత కాలము పట్టిన పట్టవచ్చును, కాని తుదకు యుద్ధమువలన జర్మనీవారు పడుదురన్న యిక్కట్లు మిందు నని మన మూహించుటలో నతిశయోక్తి యేమియును లేదు. యుద్ధమువలన మన కిట్టి కష్టములు సంభవించినవి గదా యని ప్రజలు విచారపడుచుండ, జర్మన్ చక్రవర్తి యుద్ధము నేలాగు చేయగలడు? ఇట్టి సందర్భమందు కూడ యుద్ధమును మాననియెడల జర్మనులు తమ చక్రవర్తితో కలహించి, యుద్ధమును నిలుపుమని ప్రార్థింపవలసి వచ్చుననుట నిస్సంశయము. కనుక ఇంగ్లీషు యుద్ధనౌకలకును జర్మన్ యుద్ధనౌకలకును సముద్రముమీద యుద్ధము జరుగకపోయినను, ఇంగ్లీషు యుద్ధనౌకలు జర్మనుల వర్తకము నంతయు నాశనము చేసి, జర్మనీయందు ఘోరబాధను కలిగించి, జర్మన్ సైన్యములను తుది కోడింపగల వని వాదము నిస్సంశయముగ చెప్పవచ్చును. జర్మనీవారి గర్వమును అధఃకారమును అణచునది ఇంగ్లీషువారి నౌకాబలము కాని మరియొకటి కాదు.

మూడవ పని

శత్రువుల యుద్ధనౌకలవలన తమ దేశస్థుల వ్యాపారమున కేలాటి భంగమును కలుగకుండునట్లు చేయుట యుద్ధనౌకల మూడవ పనిగా నున్నది. ఈ పని యెంత యావశ్యకమో యిప్పుడు విస్తారముగ వివరించి చెప్పవలసినది లేదు. సమస్త దేశముల సౌఖ్యమును వ్యాపారము మూలముగ నిలిచియున్న దని యిదివఱకే చెప్పియుంటిమి. ఈ వ్యాపారము నిలిచిపోవుటవలన ఇరుపక్షములవారికి నెంత నష్టము కలుగునో, యుద్ధము చేయుట కూడ ఎట్లు దుస్సాధ్య మగునో తెలిపి యుంటిమి. ఎవరివారి వ్యాపారమును వారివారి యుద్ధనౌకలు కాపాడుకొనుట కర్తవ్యమై యున్నది. ఇట్లు చేయనియెడల దేశములోనికి రావలసిన సరుకులు వచ్చుటయు, దేశమునుండి పోవలసినవి పోవుటయు సంభవింపదు. ఇంగ్లండు దేశమందు ఆహారపదార్థము లేవియు నుత్పత్తి యగుట లేదు గనుక, ఇంగ్లీషు వర్తకనౌకలు ఇతర దేశములకు వెళ్ళి ప్రజలకు కావలసిన ధాన్యమును తీసికొని రావలయును. ఇట్లు చేయని యెడల ఇంగ్లీషువారందఱు ఘోరబాధచే పీడితులై శత్రువులను

శరణు పొందవలసినవా రగుదురు. ఇట్టి దుస్థితి రాకుండుటకై ఇంగ్లీషు యుద్ధనౌకలు సముద్రములలో తిరుగుచు పోలీసువారు దొంగలను వెతకునట్లు జర్మనీయుద్ధనౌకలను వెతకి పట్టుకొను చుందురు. శత్రువుల యుద్ధనౌక లన్నియు ఇట్లు పట్టుపడినప్పుడు నిర్భయముగ ఇంగ్లీషు వర్తకనౌకలు దేశదేశములకు వెళ్లి ప్రజలకును సైన్యములకును కావలసిన వస్తుసామగ్రిని తేగలిగియుందురు. జర్మన్ యుద్ధనౌకలకంటె ఇంగ్లీషువారి యుద్ధనౌక లెక్కువగ నుండుట వల్లను జర్మనుల యుద్ధనౌకలు దాగియుండుటవల్లను, ఇంగ్లీషువారి వర్తకనావలు యథాప్రకారము దేశదేశములకు వెళ్లి వ్యాపారము చేయుచున్నవి.

నాలుగవ పని

యుద్ధము ప్రారంభమైనప్పుడు ఇంగ్లీషువారి సైన్యములు జర్మనీవారి సైన్యములకంటె చాల చిన్నవిగా నుండినను క్రమక్రమముగ కొలది కాలములో పెద్దవి కాగల వనియు, ఇండియా కనడా ఆస్ట్రేలియా మొదలగు దేశములు ఇంగ్లీషువారి ప్రభుత్వమునకు లోబడియుండి యుండుటయు, వీనిలోని పురుషు లందఱు ఇంగ్లీషు సైన్యములలో చేరి యుద్ధము చేసి తమ రాజభక్తిని చూపుటకు కోరుచుండుటయు ఈ సైన్యాభివృద్ధికి ప్రధానకారణ మనియు, మూడవ ప్రకరణములో తెలిపియుంటిని. ఇండియాలో లక్షల కొలది సైన్యము లిదివఱకే తయారై యున్నవి; మరి యెన్ని లక్షలు కావలసియున్నను తయారు చేయవచ్చును. ఇట్లే కనడా మొదలగు రాష్ట్రములయందును ఎన్నియో సైన్యము లున్నవి. అయినను యుద్ధరంగము ఈ దేశములలో లేదు; యుద్ధ మంతయు ఈ దేశములకు వేలకొలది మైళ్ల దూరమందు సముద్రముల కావల ఐరోపాఖండములో జరుగుచున్నది. ఈ రాష్ట్రములయందుండెడు సైన్యములు ఐరోపాలోని యుద్ధభూమికి వెళ్లగలిగినయెడల కదా, ఇంగ్లీషువారికి లాభము కలుగుటయు వారి సైన్యములు వృద్ధి యగుటయు తుదకు వారికి జయము కలుగుటయు సంభవించును! ఇండియా మొదలగు దేశములను వదలి ఈ సైన్యము లంత దూరము ప్రయాణము చేయలేనియెడల వీనివలన ఇంగ్లీషువారి కెంతమాత్రపు టుపయోగ




మును కలుగజాలదు. కనుక ఈ సైన్యముల నన్నిటిని దూర రాష్ట్రములందుండి యుద్ధరంగమునకు తీసికొనిపోవుట కేదైన సాధన మొకటి యుండవలయును. ఇంగ్లీషువారి యుద్ధనౌకలే ఇట్టి సాధనముగ నున్నవి.

ఇదివఱకే మన దేశమునుండి గొప్ప సైన్య మొకటి ఐరోపాకు వెళ్ళి జర్మనులతో యుద్ధము చేయుచున్నది. ఇట్లే ఆస్ట్రేలియా కనడా మొదలగు దేశములనుండి పెక్కువేల సైన్యము తయారై యుద్ధరంగమం దున్నది. ఇంత దూర దేశములనుండి సముద్రముమీఁద ప్రయాణము చేయుచున్నప్పుడు జర్మనుల యుద్ధనౌక లీ సైన్యముల నెదుర్కొని యుండిన, వీని గతి యేమై యుండును? యుద్ధనౌకల ఫిరంగుల దెబ్బలవల్ల ఈ సైన్యము లన్నియు సముద్రమున కాహారము కావలసినవే కదా! జర్మన్ యుద్ధనౌకల నీ సైన్యముల కడ్డుపడ నీయక, వీనిని ఐరోపాకు సురక్షితముగ చేర్చినది ఇంగ్లీషువారి నౌకాబలమే. ఇంగ్లీషువారి యుద్ధనౌక లనేకములు సముద్రములలో తిరుగుచుండుటచేతనే జర్మనుల నావలు రేవులలో నుండి బయటికి వచ్చి ప్రయాణము చేయుచుండు సైన్యములను సముద్రునిపాలు చేయుట కెట్లు సాహసింపగలవు! ఇంత గొప్ప యుద్ధము జరుగుచున్నను ఇంగ్లండులోనివారు తమ ప్రభుత్వములో నున్న యిండియా, మొదలగు దేశములకును, ఈ దేశములలోనివారు ఇంగ్లండునకును, మామూలుగ యుద్ధము లేనప్పు డెట్లు రాకపోకలు చేయుచుండిరో అట్లే యిప్పుడు కూడ చేయుచున్నారు. జర్మనుల యుద్ధనౌకలు చూచుచుండగనే ఇంగ్లీషువారి సైన్యములును మన సైన్యములును ఫ్రాన్సు దేశమును ప్రవేశించి ఫ్రెంచివారికి సహాయముగ యుద్ధము చేయుచున్నవి. దీని నంతను చూచుచు జర్మనుల నావ లూరకుండవలసియుండెను. ఇది యంతయు ఇంగ్లీషువారి నౌకాబలము యొక్క మహిమయే.


జర్మనీవారి కంత నౌకాబలము లేని కారణముననే, ఆఫ్రికా ఏషియా మొదలగు దేశములలో తమ ప్రభుత్వమునకు లోబడి యుండు దేశములకు తమసైన్యములను పంపి వానిని రక్షించుకొనలే నంతటి దుస్థితిలో నున్నారు. ఇందువలననే యాదేశము లన్నియు నొకటి వెంబడి యొకటి యింగ్లీషువారియొక్కయు వారి మిత్రుల యొక్కయు పరిపాలనలోనికి వచ్చుచున్నవి.

THE SUBMARINE




నీళ్లలో మునిగియున్న జలాంతర్గామి

THE STEEL HATCH




జలాంతర్గామిలో ఫిరంగు లుంచబడిన పెట్టె

GUN SWINGING UPWARDS




పైకి ఫిరంగిని త్రిప్పుట



LOADING THE SUBMARINE GUN

ఫిరంగిని నింపుట



IN POSITION FOR FIRING

కాల్చుటకు సిద్ధపడుట

జలాంతర్గాములు:—వర్తమాన సంగ్రామమున నీటిలోనికి మునిగిపోవు యుద్ధనౌకలకు ప్రాముఖ్యత గలిగినది. వాటియందు శత్రువుల నౌకలను పాడుచేయుటకు టార్పిడోలు గొట్టములుండెను, శత్రువులవిమానములను నాశనము జేయుటకై ఫిరంగులమర్చబడియున్నవి. ఈపటము జలాంతర్గామిపై నమర్చబడిన 14 పౌండులను దెలుపుచున్నది. ఇది మొదటను పడవనెత్తిమీద నమర్చబడియుండి త్వరలో లోపల నమర్చుటకు వీలుండును. సంకీర్ణంకలకు సులోచనము లమర్చబడియుండుటచే ఫిరంగులను గాల్చువారు సులభముగ గురిపెట్టుటకు వీలుండును. దానికై నియమించిన ముగ్గురిలో నొకడు మందునిచ్చును, రెండవవాడు నింపును, మూడవవాడు కాల్చును. ఫిరంగిని నన్నివైపులకును, నడినెత్తికిని, త్రిప్పుటకు తగినటు లమర్చబడినది. మొదటిపటమునందు సమముగనున్నటులును రెండవదానియందు నడినెత్తికి గురిపెట్టినటులును జూపబడినది.

ఆకాశయానములు

పాలవర్తి రామమూర్తిగారు

సృష్టియందలి సకలజీవరాశిలో మానవుఁడే శ్రేష్ఠుఁడని చెప్పనొప్పును. మానవునందలి విజ్ఞానమే యీ శ్రేష్ఠత్వమునకు ముఖ్యకారణము. ఈ జ్ఞానమువలన మానవుఁడు పంచభూతములను పరిశోధించి వాని ధర్మములను గ్రహించి యవి మానవుని సౌఖ్యమునకును అక్కఱకును నుపయోగపడఁగలవని గ్రహించెను.

జ్ఞానవర్ధకమైన కొలఁది సృష్టియందలి నూతన శక్తులను గ్రహించి మానవుఁడు దినదినాభివృద్ధి గాంచుచున్నాఁడు. ప్రథమమున పాదచారి యగు మానవుఁడు చిన్న శకటము నేర్పాటు చేసి తిరుగుచుండెను. దానికన్న వేగముగ పోవలెనని యుద్దేశించి సైకిళ్లను మోటారు బండ్లను, ధూమశకటములను నిర్మించి ప్రయాణము సలుప మొదలిడెను.

అటులే జలమును దాఁట యత్నించి చేఁపలు నీటిలో నీఁదుటను చూచి మానవుఁడు హస్తముల సాహాయ్యమున నీటిలో నీఁద మొదలిడెను. తరువాత మహానదులను హస్తసాహాయ్యమున నీఁదుట దుష్కరమని యెంచి తరువులు నీట తేలుట గని కొన్ని కొయ్యలను చేర్చి తెప్పగా నిర్మించి నదులను దాఁటఁగలిగెను. రాను రాను చిన్న పడవలను నిర్మించెను. తరువాత మహాసముద్రములను సయితము దాట నుద్దేశించి యోడలను ధూమనౌకలను గనిపెట్టి స్వేచ్ఛగా జలరాశిని దాఁటఁగలుగుచున్నాఁడు.

చేఁపలు నీటిలో నీఁదుటను చూచి మానవుఁడు నీటిని దాఁటఁగలిగినటులే పక్షులాకసమున నెగురుటను గని మానవుఁడంతరిక్షమున కెగురవలెనని ప్రయత్నములు సలుప మొదలిడెను. ఈ ప్రయత్నములయొక్క ఫలితముగా నాకాశయానము చేయుటకు విమానములు కనిపెట్టఁబడినవి.



విమానములు మార్గాన్వేషణము జేయుట

విమానములు--పురాణ నిదర్శనము

మన ప్రాచీనగ్రంథములలో నక్కడక్కడ విమానము లుండినట్లును పురాణవీరులు వానిపై నెక్కి తమ యిచ్ఛ వచ్చిన చోటులకెల్ల ప్రయాణము చేయుచుండినట్లును చెప్పఁబడి యున్నది.

పురాణములను చదివినవారలకు పుష్పక సౌభికాది విమానముల పేళ్లు విదితములు. అంతేకాక, యించుమించు 2,500 సంవత్సరములకు పూర్వము ఘోర్గారాజు బారినుండి తప్పించుకొనుటకై యాత్రని శిల్పి దారువిమానమును నిర్మించి కుటుంబ సమేతము దానిపై నెక్కి యెగిరిపోయెనని యొక కథ కూడ కలదు. మనవలెనే గ్రీకులు కూడ తమ పూర్వులు ఆకాశయానము చేసినట్లు చెప్పుచున్నారు.

పదునాఱవ శతాబ్దమున ఇటాలీ దేశస్థుఁ డొకఁడు వివిధ జాతుల పక్షుల ఱెక్కలను చేర్చి తన బాహువులకుఁ గట్టుకొని యొక కోట గోడపైనుండి పైకెగురుటకు యత్నించెను. కాని యతఁడు భూమిపైఁబడి కాలు విఱుగఁగొట్టుకొనెను. పూర్వ మిట్టి పిచ్చిప్రయత్నము లెన్నియో జరుగుచుండెను. ప్రథమమున నాకాశయానమునకు త్రోవఁ జూపినవాఁడు జెసుయిటు ఫాదరు గయిన "లానా" యని చెప్పవచ్చును. ఈయన 1670 వ సం. న వ్రాసిన గ్రంథమందు ఆకాశయానమున కనుకూలించు కొన్ని యూహలను వ్యక్తీకరించియుండెను.

అంగుళములో 235-వ వంతు మందము గల రాగిరేకుతో 25 అడుగుల వ్యాసపు కొలత గల గుండ్రని నాలుగు గోళములను నిర్మించి యందలి వాయువును దీసివేసి మూతులను బిగియించి యీ నాలుగు గోళముల కొక చిన్న పడవ కంటఁగట్టినచో, నది యాకసమున తేలఁగలదని "లానా" తన పొత్తమునందు లిఖియిం

చెను. పలుచని గోళములను నిర్మించుట దుస్సాధ్యమైనను, ఈయన యూహలవలన వాతావరణములోని వాయువుకన్న లఘువగు పదార్థముయొక్క సాహాయ్యమున నాకాశయానము సాధ్యమగు నని స్పష్టపడెను. పురాణ చరిత్ర, ప్రాచీనగాథల నటుంచి ప్రస్తుత విమానముల విషయమై యాలోచింతము.

ఆకాశయానము - ప్రథమప్రయత్నము

ఫ్రాన్సుదేశములో "లయన్సు" పట్టణము దగ్గఱ "అనోన్నే" అను చిన్న ఘరము గలదు. అందు "మాంటుగాల్ఫయిరు" అను ధనాఢ్యుఁడైన వర్తకుఁడు గలఁడు. అతనికి జోసెఫ్, స్టీఫెన్ అని యిద్దఱు పుత్రులు గలరు.

ఈ సోదరు లొకనాఁడు ఆకసమున తేలుచున్న మేఘములను జూచి తేలికయగు వాయువుచే నింపఁబడిన తిత్తులు సయితము మేఘములవలె నాకసమున తేలఁగల వని యూహించి కొన్ని శోధనలను చేసిరి.

గాలికన్న పొగ తేలికయగు పదార్థ మని కాగితపు గుమ్మటములలో పొగను నింపి వానిని పైకెగుర వేసిరి. అవి పైకెగురక నేలమీఁదనే పొరలుచుండెను. ఈ శోధనలను జూచుచున్న యొక ముసలిస్త్రీ గుమ్మటమున కొక చిన్న బుట్టను కట్టినచో అవి పైకెగురు నని యుపాయము చెప్పెను.

మాంటుగాల్ఫయిరు సోదరులు తాము చేయుచున్న శోధనలను శీఘ్రముగ ముగించుటకు నిశ్చయించుకొని 1783-వ సం. జూను నెల 5-వ తేదీని గడ్డికట్టలను తగులఁబెట్టి దానివలన వచ్చు పొగతో 105 అడుగుల చుట్టుకొలత గల గుమ్మటము నిండ నింపి దాని నాకసమున విడచిరి. అంతట నా గుమ్మటము రివ్వున నింగి కెగిరి పది నిమిషములలో మైలున్నఱ దవ్వున నేలఁబడెను. ఇంత స్వల్పకాలములో గుమ్మటము నేలఁగూలుటకుఁ గారణము గుమ్మటములోని యుష్ణవాయువు చల్లబడుటయే యని గ్రహించిరి.

మాంటుగాల్ఫయిరు సోదరులు చేయుచున్న శోధనలు ఫ్రాన్సుదేశమం దంతటను వ్యాపించెను. ప్యారిసునగరమున చార్లెసు రాబర్టు అను ప్రకృతిశాస్త్రకోవిదులు మాంటుగాల్ఫయిరు గుమ్మటము మాదిరి గుమ్మటమును కొన్ని మార్పులతో నిర్మించిరి. అందుష్ణవాయువునకు మాఱుగా ఇనుపతాఁపై పొడిపై గంధకద్రావకమును బోసి దానివలన జనించెడి యుదజనివాయువును తిత్తిలో నింపిరి. కాగితపు గుమ్మటమునకు మాఱుగా రబ్బరుపూఁత పూయఁబడిన పట్టుగుడ్డ నుపయోగించిరి.

☞ వీని యాకృతులను చిత్రపటముల ఎల్ పుటలో జూడనగును.

ఈ గుమ్మటము నొక మైదానమునకుఁ గొనిపోయి యాకసమునకు విడిచిరి. అంత గుమ్మటము అమిత వేగములో 3000 అడుగుల యెత్తున కెగసెను. అది 45 నిమిషము లాకసమున నుండి, విడిచిన ప్రదేశమునకు 15 మైళ్లు దవ్వున నేలఁ గూలెను. అక్కడి కాఁపులది యేదో యొక భూత మని భ్రమచెంది కఱ్ఱలతో దానిని కొట్టి తునాతునకలు గావించిరి.

తరువాత కొన్ని శోధనలు చేసి గుమ్మటము నేలమీఁద నెమ్మదిగా దిగుటకును, సూర్యరశ్మిచే గుమ్మట ముబికినప్పుడు, అది బ్రద్దలు కాకుండ దానిలోని యుదజనివాయువును వెలుపలికి పోనిచ్చుటకును గుమ్మటముయొక్క యుపరిభాగమున నొక కవాట (Valve) మేర్పాటు చేయఁబడెను.

ప్రథమమున నీ గుమ్మటముయొక్క క్రింది భాగమున వ్రేలాడఁగట్టఁబడిన తొట్టిలో నొక మేఁకను, కోడిని, బాతును నుంచి యాకసమునకు విడిచిరి. గుమ్మటము భూమికి దిగినప్పుడు, అందుంచఁబడిన జంతువుల కేవిధమైన యపాయమును, మార్పును లేమిం జేసి భూచరములయిన జంతువులు సయితే మాకసమున సంచారము చేయవచ్చు నను విషయము నిర్ధారణచేయఁబడెను.

1783-వ సం. న పిలాతురు డి. రోజీరు, మార్క్విస్ డెరల్ డేను, మిసెస్ సేజియనెడి యాంగ్లేయనారీమణి - ఈ ముగ్వురు గుమ్మటములో నెక్కి యమితసాహసముతో ప్రథమమున నాకాశయానము సల్పిరి. ఒకనాఁడు రోజీరు గుమ్మటములో నెక్కి యింగ్లీషు చానలు దాఁటుచుండఁగా గుమ్మటము కాలి బ్రద్దలై సముద్రములో బడి యాతఁడు మృతినొందెను. 1785-వ సం. న బ్లాంచెర్డు అను వైమానికుఁడు గుమ్మటములో నెక్కి యింగ్లీషు చానలును నిరపాయముగ దాఁటెను.

తొలుదొల్త గుమ్మటములను గనిపెట్టి యాకాశయానమునకు దారిఁ జూపినది ఫ్రాన్సుదేశీయులే. అవి సంగ్రామసమయములందును నుపయుక్తము లని గనిపెట్టినది కూడ ఫ్రాన్సుదేశీయులే. 1794-వ సం. న జర్మనీవారికిని ఫ్రాన్సువారికిని జరిగిన యుద్ధములో నీ గుమ్మటముల సాహాయ్యమున ఫ్రాన్సువారు శత్రువుల గుట్టుమట్టులను గనుఁగొనుట, ఉత్తరముల ప్రచారమును గూడఁ జేసిరి; మరియు గుమ్మటములలో పావురములను గొనిపోయి తిరిగి వానిద్వారా లేఖలను బంపుచుండిరి. అప్పటి ఫ్రాన్సువారి జయమునకు ఈ గుమ్మటములు సయితము కారణము లని తెలుపఁబడినది.


గుమ్మటములలో నెక్కి యాకసమున సంచరించుచున్నప్పుడు భూమిశకటముల మోఁతలు కుక్కలయఱపులు మాత్రము కొద్దిగా వినఁబడు ననియు మనుష్యుల ధ్వనులు వినఁబడ వనియు, మనుష్యులు చిన్న చీమలవలెను, రాజవీథులు సన్నని తెల్లగీతలుగను, గనపడు ననియు కొందఱు వైమానికులు నుడివియున్నారు.

1836-వ సం. వఱకు గుమ్మటముల విషయమై యెవరును తలఁచియుండలేదు. తరువాత బుద్ధిమంతులు కొందఱు కొన్ని నూతనములైన యేర్పాట్లు చేసి గుమ్మటములమీఁద నెక్కి యాకసమున కెగురుటతోఁ దనివిచెందక, వాని నిచ్చవచ్చినట్లు దిక్కులకు నడపించు ప్రయత్నములను గూడ చేయ మొదలిడిరి.

గాలియోడలు

ఇచ్చవచ్చిన దిక్కునకుఁ ద్రిప్పుటకు వీలగునట్టి యోడలకు

డిరిజబిల్సు అని పేరు. వీనినే గాలిమోడ లని పిలుతురు. 1852వ సం. న, గిఫార్డువారగారు నడుపుటకు వీలగునట్టి విమానమును నిర్మించిరి. ఈ విమానము 114 అడుగుల పొడవును, 39 అడుగుల వ్యాసపు కొలతయు గలిగి పొగచుట్ట యాకారమున నుండెను. గుండ్రముగా నుండక పొగచుట్ట రూపమున నుండుటచే గుమ్మటము తలక్రిందగుట కవకాశ ముండదు. కాని మరికొన్ని యిక్కట్టులు సంభవించుచుండెను. గాలిమోడకు సూర్యరశ్మి సోకినప్పుడు దాని వాయుకోశము యొక్క మధ్యభాగ మధికి పెద్దదగుటయు, శీతలవాయువు సోకినప్పుడును, మేఘముల చాటునకు వచ్చినప్పుడును కోశములోని యుదజనివాయువు తగ్గిపోయి గుమ్మటము ముకుళించుకొని యాకారమునందు మార్పు చెందుచుండెను ఈ మార్పును నివారించుటకై వాయుకోశముయొక్క మధ్యభాగమునం దొక తిత్తి నేర్పఱచిరి. గుమ్మటము ముకుళించుకొని పోయినప్పుడు ఈ తిత్తిలోనికి వాయువును జొప్పించి వాయుకోశముయొక్క పరిమాణము యథాప్రకారము నుండునట్లు చేయఁబడును. వాయుకోశ మధికినప్పుడు కోశము పగిలిపోకుండ దానిలోని కొంత వాయువు కవాటముద్వారా వెలుపలికి పంపఁబడుచుండును. ఈ తిత్తి పాలు గాటలాడు కాలిబంతిలోని గబ్బుకతిత్తివలె నుండు నని గ్రహింపవచ్చును. పై నుదహరించిన యేర్పాటులకుఁ దోడు మూఁడు గుఱ్ఱముల శక్తిగల యావిరియంత్ర మీ గాలిమోడ క్రిందిభాగమున కమర్పఁబడెను. ఈ యంత్రము నూరుపౌనుల బరువుండెను. ఈ యంత్రసాహాయ్యమున గాలిమోడ గంటకు 6 మైళ్లవంతున నడువఁగలిగియుండును.



తరువాత కొందఱు హస్తములతోను విద్యుచ్ఛక్తితోను నడపు గుమ్మటములను కొన్నిటిని గనిపెట్టిరి. ఇప్పుడు పెట్రోలు (కిరోసిన్ నూనె)తో విమానములను నడపు నేర్పాటు గావింపఁబడినది. ఈ పెట్రోలు ఇంజను గనిపెట్టఁబడిన తరువాత, వాయువును స్వాధీనపఱచుకొనుట సాధ్య మయ్యెనని నిర్ధారణచేయఁబడెను.

తరువాత గిఫార్డుగారు నిర్మించిన గుమ్మటముకన్న కొన్ని నూతనములైన యేర్పాటులతో క్రెబ్బుగా రొకదానిని నిర్మించిరి. ఈ గుమ్మటమునకు వార్నిసుపూసిన చీనాపట్టుగుడ్డతో నిర్మింపఁబడిన వాయుకోశమును, ప్రయాణికులు కూర్చుండుటకు వెదురుకఱ్ఱలతోఁ గట్టిన యొకతొట్టెను నతఁ డేర్పాటుచేసెను; ఈ తొట్టెకు వెనుక భాగమున నొక నిలువుచుక్కానిని, దానికి వెనుక పైకి లేచుటకును, క్రిందికి దిగుటకును వీలగు మరొక యడ్డచుక్కానిని నమర్చెను. ఆ గుమ్మటమునకు 9 గుఱ్ఱముల శక్తిగల విద్యుచ్ఛక్తి మోటారు ఇంజను నుంచెను. దీని సాహాయ్యమున గుమ్మటము గంటకు 14 మైళ్ల వేగమున నడువఁగలిగియుండెను.


ఈ గుమ్మటముల ద్వారా కొంతమంది యింజనీర్లు తమ నైపుణ్యమును జూపుటకుఁ గొన్ని ప్రదర్శనములను జేయుచుండిరి. ఫ్రాన్సులోని ఎపియల్ గోపురమును జుట్టి వచ్చుటకు పందెమువేసికొని డ్యూమాంటుగా రొక చోటునుండి పయనమై తిరిగి బయలుదేఱిన స్థానమునకు అఱగంటలోపు కాలములో వచ్చి చేరెను. చుట్టివచ్చిన దూరము 7 మైళ్లుండును. ఈ పందెమును గెలిచినందులకు డ్యూమాంటుగారికి 60 వేల రూప్యముల బహుమానము వచ్చెను.

నీటిమీఁద నోడ యేవిధముగా నడచునో యావిధముగా గుమ్మటములు వాయువులో నడచును. అందుచేత వీనికి గాలిమోడ లని పేరు వచ్చెను. ఇవి నాన్-రిజిడ్డు, సెమి-రిజిడ్డు, రిజిడ్డు అని మూఁడు విధములు.

నాన్‌రిజిడ్డు గాలిమోడలు:—ఇవి ముఖ్యముగా లోపలి కోశములోని వాయువుపై నాధారపడియుండును. కోశములో వాయువు సంపూర్ణముగా నుండిన, కోశము బిగువుగా నుండి యాకసమున నే విధమగు నభ్యంతరము లేక సంచరింపఁగలవు. ఈ వాయుకోశము పొగచుట్ట యాకారమున నుండును. అట్లుండుటచే గుమ్మటము గాలిని స్వేచ్ఛగా నెట్టుకొని పోఁగలుగును. పైకి పోయినకొలఁది కోశములోని వాయువు కొంచెము తగ్గుచుండును. అప్పుడు గుమ్మటము భూమికి దిగ నారంభించును. అట్టి యిబ్బందిని నివారించుటకై కోశము యొక్క మధ్యభాగమునందు కాలిబంతిలోని రబ్బరుతిత్తివంటి యొక తిత్తి యమర్పఁబడెను. పెద్ద కోశములోని వాయువు తగ్గి కోశము మెత్తనయినప్పుడీ చిన్నికోశమును వాయువుతో నింపుటవలన పెద్దకోశము గట్టిగాను, బిగువుగాను నుండునట్లు చేయుదురు. ఈ రకపు గాలిమోడ లొక గంటకాలములో మడిచి సులువుగాఁ గొని పోవుటకు వీలుండును. ప్రథమమున నిర్మింపఁబడినవి గంటకు 25 మొదలు 32 మైళ్లవఱకు పోఁగలిగియుండెను. ఇప్పుడు నిర్మింపఁబడునవి గంటకు 40-50 మైళ్ల వేగమున పోఁగలిగియున్నవి.

సెమిరిజిడ్డు గాలిమోడలు:—వీని కోశము గట్టిదైన తేలిక యగు లోహపు పలకపై నుంచఁబడును. ఈ పలక నాధారముచేసి కొని ఇంజనును, ప్రయాణికులబండియు క్రిందిభాగమున వ్రేలాడఁ గట్టఁబడియుండును. ఈ యేర్పాటువలన గాలిమోడ యటునిటు నొరఁగక సమభాగమున నుండును.

1902-వ సం.న నొక యింజినీరు 200 అడుగుల పొడవును 7 గుఱ్ఱముల శక్తియుఁ గల యింజను గలిగిన యొక సెమిరిజిడ్డు గాలిమోడను నిర్మించెను. ఇది గంటకు 25 మైళ్ల వంతున నడువఁగలిగి యుండెను. కాని 1906-వ సం.న నీ గాలిమోడ యొకచోట లంగరు వేయఁబడియుండఁగా, పెద్దగాలి వీచుటచే, నది బ్రద్దలయ్యెను. పిమ్మట 1909-వ సం.న, "లా-రిపబ్లిక్కు" అను పేరుతో నొక గాలిమోడ నిర్మింపఁబడెను. ఇది పరాసువారి యుద్ధభూమినుండి



జఫిలిను నిర్మాణమును జూపు పటము

స్వస్థానమగు మ్యూడన్ పట్టణమునకు వచ్చుచుండఁగా ప్రొపెల్లరు (ముందునకు త్రోయు యంత్రము) యొక్క పలకలలో నొకటి విఱుగుటచేతను, వాయుకోశము చినిగిపోవుటచేతను 700 అడుగుల యెత్తునుండి క్రింద పడియెను. దానిమీఁద నున్న నలుగురు వైమానికులు తత్క్షణమే మృతినొందిరి.

నాన్-రిజిడ్డు గాలిమోడలకంటె సెమి-రిజిడ్డు గాలిమోడలు అవసరమగు స్థలములకుఁ గొనిపోవుటకు, వ్యోమలో ముడుచుటకు మిగుల ననుకూలముగ నుండును. ముఖ్యముగ సంగ్రామములం దివి పనికివచ్చును.

రిజిడ్డు గాలిమోడలు:—ఈ మాదిరి గాలిమోడలు జర్మనీ దేశీయుఁడైన కౌంటు జెప్లిన్ గారిచే నిర్మింపఁబడినవి.


అవి తుఫాను కొట్టుటచేతను, వాయుకోశము పగిలిపోవుటచేతను చెడిపోయెను. కాని యవి చెడిపోవుటకు కారణము లారసి వాని లోపములను సవరించి యతఁడు కొన్ని మార్పులతో క్రొత్త గాలిమోడలను నిర్మించెను. ఇవి నిర్మించుటకు లేకు కాన్‌స్టెన్సునొద్ద పెద్దపెద్ద రక్షణశాలలు నిర్మింపఁబడెను. ఇవి రైల్వేయింజను లుండు శాలలవలె నుండును. గాలిమోడలు తేలిక లోహమగు అల్యూమినపు మూలములతో చట్రముగా నిర్మింపఁబడి రబ్బరుపూఁత పూయఁబడిన నారగుడ్డతో పైన మూయఁబడియుండును. జెప్లిన్ నిర్మించిన కడపటి గాలిమోడ దానికి సంబంధించిన వైమానికులు గాక 30 మంది ప్రయాణికులను సయితము తీసికొనిపోవుటకు వీలుగ నుండును. దీని పొడవు 410 అడుగులు. అడ్డకొలత 40 అడుగులు. ఇది 32 పలకలు గలిగి గుండ్రముగ నుండును. దీనిని నడుపుటకు 110 గుఱ్ఱముల శక్తి గల రెండు ఇంజనులు ముందును వెనుకను నమర్పఁబడియుండును. ఈ గాలిమోడ నొక పెద్ద తుపానువల్ల కొట్టుకొనిపోయి కొండల మీఁద నున్న చెట్లకుఁ గొట్టుకొని పూర్తిగ పగిలిపోయెను. దాని మీఁద నున్న ప్రయాణికు లేదో యొకవిధముగా చావు తప్పించుకొనిరి. ఎన్ని యాపత్తులు సంభవించినను జెప్లిన్ తన పట్టును విడువక లోపములను దిద్దుకొనుచు నూతనపద్ధతులతో గాలిమోడలను నిర్మించుచుండెను.

జెప్లిన్ నిర్మించిన యాధునికపు గాలిమోడలయొక్క వాయుకోశము 17 గదులుగ విభజింపఁబడి యొక్కొక్క గదియం దొక్కొక్క గాలితిత్తి యమర్పఁబడియుండును. వీనిలో 5-6 తిత్తుల వాయువు పూర్తిగా పోయినను గాలిమోడ కేవిధమైన యపా

యము లేక యది యాకసమున నుండఁగలదు. వాయుకోశమున నమర్పఁబడియుండును.

కేవిధమైన యపాయము కలుగకుండ దాని యుపరిభాగ ముక్కు తీఁగలతో సంధింపఁబడిన యల్యూమినపు రేకులతో మూయఁబడి యుండును. సూర్యరశ్మికిని, వర్షమునకును, మంచునకును కోశములోని వాయువు మార్పు చెందకుండ కోశము మైనపు గుడ్డతో మూయఁబడియుండును. ఈ గాలిఓడ 450 అడుగుల యడ్డకొలత గలిగి, 450 అడుగుల పొడవు గలిగియుండును.

గాలి యోడ తల క్రిందు కాకుండ నుండుటకు చేఁపల కుండు రెక్కలవలె దీని కిరుప్రక్కలను పొడవగు పలకలు గలవు. రెండు నిలువు పలకలు క్రింది యడ్డపలకమీఁద నున్న యుక్తికలలో నుంచఁబడి కిటికీ రెక్కల వలె నాడుచుండును. మరియు క్రింది పలక యొక్క మధ్య భాగమందొక పెద్దచుక్కాని యుండును. ఈ చుక్కాని వల్లను రెండు నిలువు పలకల వల్లను గాలియోడ యడ్డముగా నడువఁ గలిగియుండును. గాలియోడ నిలువుగా పైకి పోవుటకుముందును వెన్నుకను నాలుగేసి పలకలవంతున 8 పలక లొకప్రక్కను, 8 పలకలు రెండవప్రక్కను సయితము



విమానములు- గాలియోడ

జెప్లిన్ నిర్మించిన యుద్ధపు గాలిఓడలు మిగుల బలిష్ఠములయి యుద్ధమున కవసరమగు మందు, గుండు సామానులును, మూఁడు ఫిరంగులను మోసికొని గంటకు 60-70 మైళ్ల వేగమున పోఁగలిగియుండును. ఇవి 10 వేలు మొదలుకొని 11 వేల యడుగుల యెత్తున నెగురఁగలవు. ఈ గాలిఓడలు 125 మొదలు 150 గుఱ్ఱముల శక్తిగల నాలుగు యంత్రములచే నడుపఁబడును.

మరియు యుద్ధపు గాలి యోడ మీఁద రెండు, మూఁడు ఫిరంగులును, బాంబులును క్రిందికి విడుచుటకు తగు యంత్ర సామగ్రియు, 135 పౌనుల తుపాకి మందును, చుట్టు రెండు వందల మైళ్లలో నుండి వార్తలను గొనుటకు వీలగునట్టి తీఁగలేని వార్తా యంత్ర సామగ్రియు నుండును. గాలి యోడ క్రింద నున్న తొట్టిలో నుండి ఫోటోగ్రాఫులను దీయుటకును చుట్టుప్రక్కల నున్న శత్రుసేనల గుట్టుమట్టులను గనుఁగొనుటకును గొందఱు ఉద్యోగస్థులు కూడ నీగాలియోడమీఁద నుందురు. వీనిలోఁ గొన్ని నీటిమీఁద దిగుటకు వీలగునట్లు నిర్మింపఁబడినవి. ఇట్టి గాలి యోడ

లను ఇంగ్లండులోని విక్కరు కంపెనీవారు నిర్మించి బ్రిటీషు నౌకాశాఖవారి కొసంగిరట.

కెప్లిక్ బిర్డ్సు గాలిగోడ ఏరోప్లేనుకన్న మిగుల శ్రేష్ఠమైనదని పలువుర యభిప్రాయము. కాని యిది మిగుల భారవంతమైన దగుటచేత ఆకాశమున విశేష కాలము నుండుటకును మిగుల ఎత్తునకు పోవుటకును మిక్కిలి బలమగు నింజనులు గావలసియున్నవి. మఱియు నీ కెప్లిక్ గాలిగోడలు పెనుభూతములవలె నున్నందున శత్రువులు గురిచూచి కొట్టుటకు వీలుగా నుండును. అందువల్ల సందటి దృష్టియు ఏరోప్లేనులవంకకు పోవుచున్నది.

పైవివరించిన గాలిగోడ లెట్లు నడచునో, కుడి యెడమల కెట్లు తిరుగునో, పైకి, క్రింది కెట్లు పోవునో మున్నగు విషయములను గొంత తెలిసికొందము.


నీటిగోండి నౌకా చుక్కాని సాహాయ్యమున కుడి యెడమలకు దిరుగునట్లు గాలిగోడలు నయితము చుక్కాని సాహాయ్యమున త్రిప్పబడును. కాని గాలిగోడ యొక్క చుక్కాని నీటిగోడ చుక్కానికన్న చాల పెద్దది. ఇది నౌకాచుక్కానివలె పూర్తిగా కొయ్యతో చేయబడక చుట్టు నొక కట్టె పేర్చి యాకట్టను పైనాగుడను పలుచి బిగువుగా బంధించెదరు. ఇది గాలిగోడ వెనుకభాగమున నిలువుగా నమర్పబడియుండును. గాలిగోడ కుడిప్రక్కకు దిరుగవలెనన్న చుక్కానియు కుడిప్రక్కకు త్రిప్పవలెను. అట్లు త్రిప్పుటవలన గాలిగోడప్రక్క నుండి వచ్చు బలమైన తాకుడుచేత గాలిగోడ తిరుగును. నీటిగోడ చుక్కానియు, గాలిగోడ చుక్కానియు నిక్కలకు త్రిప్పుటకే యుపయోగపడును. కాని యొక భేదము మాత్రము కలదు. నీటిగోడ యొక్క చుక్కాని పిడి కుడిప్రక్కకు త్రిప్పిన, ఓడ యెడమ ప్రక్కకు నడచును. గాలిగోడ యటుగాక, అది కుడిప్రక్కకు దిరుగవలసినచో దాని చుక్కాని కూడ కుడి ప్రక్కకే త్రిప్పవలెను.

ఇక పైకెగురుట క్రిందికి దిగుట విషయమై కనుగొందము. ఈ పని రెండు విధములుగా జరుపబడును. మొదటి విధము, ప్రోపెల్లరు (ముందునకు త్రోయు యంత్రము) నొకమూలకు త్రిప్పుటచేతను, రెండవ విధము, అడ్డముగా నున్న చుక్కానికల్లను జరుపబడును.

ఈ ప్రోపెల్లరులు గొప్ప యుద్యోగస్థుల బల్లలమీద నుండు విద్యుచ్ఛక్తి విసనకఱ్ఱలవలె నుండును. ప్రోపెల్లరు యొక్క పలకలు లేక యాకులు మిగుల బలిష్ఠము లయి పొడవుగా నుండును.

గాలిగోడ నూటిగా ముందుకు పోవలసినచో నిలువుపలకమీదనున్న ప్రోపెల్లరుయంత్రము గాలిగోడ నడచు దిక్కునకు లంబముగా (పెర్పెండిక్యులరుగా) నుంచబడును. గాలిగోడ పైకిగాని క్రిందికిగాని పోవలసినప్పుడు ప్రోపెల్లరుయంత్ర మొక మూలకు త్రిప్పబడును.

రెండవ విధమైన చలనము అడ్డచుక్కానివలన గలుగును. అది గాలిగోడయొక్క ముందుభాగమునందుగాని, వెనుకభాగమునందుగాని యుంచబడును. ఈ యడ్డచుక్కానిని కొన్ని రకముల విమానములలో మీట యని పిలుతురు. ఈ యడ్డచుక్కానిని క్రిందికి వంచిన, గాలిగోడ యొక్క ముందుభాగము (ముఖము) క్రిందికి వంగును; పైకెత్తిన ముఖము పైకి లేచును. ప్రోపెల్లరు యంత్ర సాహాయ్యమునను అడ్డచుక్కాని సాహాయ్యమునను గాలిగోడ కుడియెడమలకు నడచుననియు, అడ్డచుక్కానివలన పైకి, క్రిందికి పోవుననియు గ్రహింపవలెను. ఈ యంత్రము లన్నియు పెట్రోలు (కిరోసిన్‌నూనె) ఇంజనుతో నడుపబడును. స్యందనములోని వైమానికుల కపాయము గలుగకుండ పెట్రోలు నిలువయుండు తొట్టి స్యందనమునకు దూరముగ నుంచబడును. గాలిగోడ యందలి మరలన్నియు గాలిగోడను నడుపు వైమానికుని స్వాధీనములో నుండును.



బ్రిటిషు వైమానికుల సాహసము

ఏరోప్లేనులు

ఈ యేరోప్లేనులకు గుమ్మటములు గాలిగోడలకువలె వాయుకోశముయొక్క సాహాయ్య మవసరము లేదు. వీని యంత్రములు, పలకలు మున్నగు సమస్తసామగ్రియు గాలికన్న బరువైనవగుటచే నీ యేరోప్లేనులకు గాలికన్న బరువైన యంత్రము లని పేరు వచ్చినది. గుమ్మటములు గాలిగోడలు గాలికన్న తేలికయైన యుదజని వాయువుతో నింపబడిన తిత్తి సాహాయ్యమున నాకసమున నెగురును గనుక వీనికి గాలికన్న తేలికయైన యంత్రము లని పేరు.

ఏరోప్లేను ఆకసమున నెగురునప్పుడు దాని కమర్పబడిన పలకలమీద తీవ్రముగా వీచెడి గాలి తాకుడుచే గలిగెడి కదలిక వలన నది యాకసమున నిలువగలిగియుండును. గాలిగోడ కగు వ్యయముకన్న ఏరోప్లేనున కగు వ్యయము మిగుల తక్కువదైనను, గాలిగోడ కుండెడి సదుపాయములు, ఉపయోగములు ఏరోప్లేను

నందు లేవు. మరియు విమానము భూమినుండి పైకి లేచునప్పుడు కొంత దూరము నేలబారుననే పోయి యక్కడనుండి పైకి లేచును. దీనికి దృష్టాంతముగ పెద్ద పక్షులు సయితము భూమినుండి పైకి లేచునప్పుడు కొంత దూరము నేలబారుననె పోయి యక్కడనుండి పైకి క్రమముగా పోవును.

ఈ విమానములలోఁ గొన్నింటికి పెద్దపక్షుల కుండు ఱెక్కలవలె గాలిలో నాడించుటకు పెద్ద ఱెక్క లుండును. మరికొన్నిగకములలోఁ బైకి లేచు శక్తి దానిలోనున్న నిలువు టెరుసు చుట్టును తిరుగు మరల సాహాయ్యమునఁ గలుగుచున్నది. పై నుడివిన పద్ధతులను మిళితము చేసి యిప్పటి యేరోప్లేనులు నిర్మాణము కాఁబడినవి.

ముఖ్యముగా ఏరోప్లేనుల నిర్మాణమునకు బాలుర గాలిపటమే యాధార మని చెప్పవచ్చును. 1891వ సం.న జర్మనీ దేశీయుఁడైన లీలియంథాలు, అమెరికా దేశీయుఁడైన రైటుసోదరులు గాలిపటముయొక్క యాకారమును పెట్టెమాదిరిగ మార్చి కొన్ని ప్రయోగములను జేసిరి. ఈ పెట్టె యాకారము గల విమానమును పైకెక్కించుటలోను క్రిందికి నెమ్మదిగా జారుచుటలోను లీలియంథాలు మార్గదర్శకుఁడని చెప్పవచ్చును. ఈయన తాను నిర్మించిన విమానమునకు పెద్ద ఱెక్కలేర్పఱచి వానిని తన చుట్టు నుండున ట్లేర్పాటు చేసి యొక యెత్తగు గుట్టమీఁదికిఁ గొనిపోయి యక్కడనుండి పైకిఁ బోవ యత్నములు సలిపెను. విమానమును సమ భారములో నుంచుటకు తన నడుము మొదలు క్రిందిభాగ మంతయు క్రిందికి వ్రేలాడునట్లు కూర్చుండి కాళ్లను ముందుకు వెనుకకుఁ జూపుచు విమానము తలక్రిందు కాకుండ నెగురుటలో జయమును గాంచెను. తరువాత కొన్ని శోధనలు చేసి ఱెక్కలకుమాఱుగ కొన్ని పలకలను నేర్పఱిచి జయప్రదములైన ప్రయోగములను జేసెను. ఈ ప్రయోగములలో నొకతూరి విమానము క్రిందపడి లీలియంథాలు మరణించెను.

తరువాత కొందఱు విమానమునకు కొన్ని మార్పులుచేసి దానిని నావిరియంత్రపు సాహాయ్యమున నడుపుచుండిరి. పిదప దానికి చక్రము లేర్పాటు చేసి పెట్రోలింజనుతో నడుప మొదలిడిరి.


నిర్మాణవిధానము

ఈ విమానమునకు క్రింద నొకపలకయు, పయి నొకపలకయు నుండును. ఈ రెండు పలకలకు నిలువుపాటి తేలికయగు కఱ్ఱలతోఁగాని, అల్యూమినపు కమ్ములతోఁ గాని పులిబోనువలె నడుమనడుమ సందు లుండునట్లు నిర్మింపఁబడును. పులిబోను కున్నట్లు కమ్ములు దగ్గఱదగ్గఱగా నుండక చాల నెడమెడముగా నుండును. ఇట్లుండుటచే రెండు పలకలనడుమను వాయువు స్వేచ్ఛగా సంచారము చేయుటకు వీలగును. క్రిందిపలకయొక్క మధ్యభాగమునందు విమానము క్రిందికి దిగుట కుపయోగించు యంత్ర ముండును. ఈ విమానమొక యెత్తగు గుట్టమీఁదికిఁ గొనిపోఁబడి అచ్చటనుండి యంత్ర సాహాయ్యమున వాతావరణములోనికి ముందుకు త్రోసికొనిపోఁబడును క్రిందికి దిగునప్పుడు విమానముయొక్క రెండు పలకల నడుమనున్న గాలియొత్తిడివలన విమానము తాయివలె నూటిగాఁ గ్రిందఁబడక వాటముగా నెమ్మదిగాఁ గ్రిందికి జారును. గాలిపటముయొక్క దారము తెగినప్పుడు గాలిపట మేవిధముగా నేలకు జారునో గమనించినవారి కిది సులభముగా దెలియగలదు. దీని ననుసరించియే యిప్పటి యేరోప్లేనులు నిర్మింపఁబడినవి.

ఈ యేరోప్లేను లెటు లాకసమున విహరించునో విచారింతము. గాలిపటము పైకి పోవుటకు దార మెట్లు సహకారియో అటులే యీ విమానములకు పెట్రోలింజ నంత సహకారి. ఏరోప్లేనులలో మానోప్లేను, బైప్లేను, ట్రైప్లేనులని త్రివిధము. ఇందు కడపటిది యుపయోగములో లేదు.

వీని పటములను చిత్రపటముల ఎల్ పుటయందు జూడనగును.

బైప్లేను నిజముగా గ్లైడరు (నెమ్మదిగా జారునది) విమానము ననుసరించి కొన్ని మార్పులతో నిర్మింపఁబడినది. ఈ బైప్లేనుకు రెండు పలకలుండును. అవి యొకదానిపై నొకటిగా నేర్పాటుచేయఁబడును. ఒక్కొక్కపలక సుమారు 60 అడుగుల పొడవుగలదై వెడల్పము గలిగియుండును. విమానమునకు ముందు భాగమున క్రిందికి మీఁదికి లేచుటకు మీటగా నుపయోగపడు మరొక పలక యుండును. వెనుకభాగమున నొకచుక్కాని యుండును. ఇవిగాక, విమానమును నడుపు ఇంజను, ప్రొపెల్లరు యంత్రము, దీనికి సంబంధించిన తక్కిన సామగ్రి యుండును. మరియు బైప్లేనుయొక్క క్రిందిపలక మీఁద విమానము నడుపుయంత్రము, వైమానికుని పీఠము, తక్కిన యన్ని పరికరములు నుండును. రైటుసోదరులు తమ బైప్లేనును తేలికయైన కఱ్ఱలతో నిర్మించిరి. విమానముయొక్క పలకలు ప్రథమమున వెదురుబొంగులతో గదులుగదులుగా పాలకల్లివలె కట్టఁబడియుండెను. ఈ చట్రము ఆయతాకారమున (రెక్టాంగ్యులరు) చిన్న చిన్న గదులుగ నిర్మింపఁబడి దానిపై నారగుడ్డ బంధింపఁబడియుండును.



క్రిందనుండి వైమానికులు విమానములనుండి బాణములను వదలుట

ఎలివేటరు (మీట):—విమానము పైకి క్రిందికిఁ బోవుట కుపయోగపడు మీట యొకటి బైప్లేనుయొక్క రెండుపలకలకు ముందు భాగమున నుండును. ఈ మీట క్రిందిపలక మధ్యభాగమునుండి యిటునటు పడకుండ పట్టియుండెడి కమ్ముల యాధారమున నిల్చియుండును. ఈ మీటను క్రిందికి మీఁదికి త్రిప్పుటకు వీలగునట్టి యొకవిధ

యుండును. ముందున్న మీటపలకలును, వెనుక నున్న చుక్కాని పలకలును విమానమున కంతకు నాధారముగా నున్నవి. ఈ మర లన్నియు వైమానికుని స్వాధీనములో నుండును.

మానోప్లేను

మానోప్లేను నిర్మాణమునకును, బైప్లేను నిర్మాణమునకును వ్యత్యాస మధికము. బైప్లేను క్రిందిపలకయొక్క వెనుకభాగము నిలువుచుక్కాని నుంచుటకు మాత్రమే యాధారముగా నుండును. మానోప్లేను క్రిందిపలకయొక్క వెనుకభాగమును ఫ్యూజిలేజి యందురు. అనఁగా పిట్టయొక్క పొట్ట యేవిధముగా దానితలకు, రెక్కలకు, తోఁకకు నాధారమో అటులే మానోప్లేనుయొక్క వెనుకభాగము విమానమున కంతకు నాధారమై యుండును. మానోప్లేనుయొక్క ఫ్యూసిలేజి (పొట్టము) పిట్టయొక్క యాకారమును బోలి యుండును. ఇది పూర్తిగా మూయఁబడియుండును. ఇది నిర్మాణమందు వంపుగా నుండుటచేగాక సులభముగా దూసుకొనుటకు వీలుండును. దీనియొక్క స్వరూపము చేఁపవలె ముందుభాగము లావుగా నుండి వెనుకవైపు పోనపోను సన్నమై కూఁచిగా నుండును.

పిట్టయొక్క ముక్కున్న దాని శిరస్సుయొక్క ముందుభాగము నుండునట్లు మానోప్లేను విమానముయొక్క ముందుభాగమునందు ప్రొపెల్లరుయంత్రము నుండును. ఈ ప్రొపెల్లరు వెనుకనే యింజను నుండును. దీని యిరుసునకు ముందున్న ప్రొపెల్లరు సంధింపఁబడి యుండును. ఇంజనువెనుక వైమానికుని స్థానముండును. బైప్లేనునందువలె దీనికి వెనుకభాగమున తోఁకవలె నొకపలక యుండును. దీనినే టెయిల్ ప్లేను అని పిలుతురు. ఇది యంత్రమునకు నాధారభూతమై యుండును.

మానోప్లేను యొక్క రెక్కలు క్రిందికి మీఁదికి నాడించుట చేతనే విమానము ఆకసమున నిలువఁగలుగుచున్నది. ఈ కదలిక వైమానికునియొద్ద నున్న తీఁగెల వ్యాపారముగా గలుగుచుండును. మానోప్లేనుయొక్క రెక్కలును బైప్లేనుయొక్క పలకలును పొడవగు తేలికయైన కఱ్ఱలతో గదులుగదులుగ నొక చట్టముగ నిర్మింపఁబడి వానిపై నాఁగుడ్డ బిగువుగ బంధింపఁబడియుండును.

పైకి క్రిందికి పోవువిధము

విమానము ప్రథమమున ముందుకు జరుపఁబడి ఎలివేటరు (మీట) సాహాయ్యమున క్రిందికి దిగుచుండును. ఇట్టి యెలివేటరు బైప్లేనులో ముందుభాగమున నుండును. మానోప్లేనులో వెనుక నుండును. బైప్లేనులో నెలివేటరుయొక్క లోపలికొన లుపరితలములో నుంచఁబడును. వెలుపలి కొనలు పైకి క్రిందికి లేపుటకు వీలగును. మానోప్లేనులో మధ్యభాగమునందు బండులతో సంధింపఁబడిన తీఁగలవల్ల క్రిందికి మీఁదికి లేపఁబడును.

కుడి యెడమలకు నడచువిధము

నిలువుచుక్కానివల్ల విమానము కుడియెడమలకు త్రిప్పఁబడును. ఈ చుక్కాని యన్నిరకముల విమానములలోను వెనుక భాగముననే యుండును. కొన్ని విమానములలో నొక్క చుక్కానియు మరికొన్నిటికి రెండు చుక్కానులును నుండును. ఈ రెండు చుక్కానులు నొకదానిప్రక్క నొకటిగాఁ గాని, యొకదానిపై నొకటిగాఁ గాని యుండును. నిలువుచుక్కాని కుడిప్రక్కకు త్రిప్పిన విమానము కుడిప్రక్కకు తిరుగును. ఎడమప్రక్కకు త్రిప్పిన ఎడమ ప్రక్కకు తిరుగును. ఈ నిలువుచుక్కానికి తగిలెడి గాలి తాఁకుడువలన విమానముయొక్క ముందుభాగము (ముఖము) దిక్కులకు తిరుగుచుండును.

సంచరించు విధము

బైప్లేను గాని మానోప్లేను గాని యొకటి రెండు ప్రొపెల్లరుల వల్ల నడుపఁబడును. ఇది విమానముయొక్క ముందు భాగమున నుండును. ఈ ప్రొపెల్లరులకు విద్యుచ్ఛక్తి పనికఱ్ఱల కుండెడి యాకులవలె రెండు గాని మూఁడు గాని యాకు లుండును. ఈ యాకులు నిమిషమునకు వేయిసార్ల వంతున ఇంజను సాహాయ్యమున తిరుగుచుండును. ఇట్లు తిరుగుటచేతనే విమానమునకు ముందుకు జరుగు శక్తి కలుగుచున్నది. మరమేకు తలయొద్ద నులితో త్రిప్పుటవలన మేకు యేవిధముగా కొయ్యలోనికి చొచ్చుకొనిపోవునో యారీతిగా ప్రొపెల్లరు యంత్రపు సాహాయ్యమున విమానము గాలిలో మార్గము చేసికొని ముందునకు నెట్టుకొనిపోవును.

నీటిమీఁద నడచు విమానములు

కొన్ని విమానములు నీటిమీఁద దిగినప్పుడు మునిఁగిపోకుండ విమానముయొక్క యడుగుభాగము దోనెవలె వంపుగా చేయఁబడి యుండును. ఈ వంపువలన అంగుళముల కెరటము వచ్చినను నపాయ ముండదు. పెద్ద పెద్ద యలలున్నప్పుడు గాని తుఫాను కొట్టుచున్నప్పుడు గాని విమానము నీటిమీఁద దిగఁజాలదు. విమానముయొక్క భాగమునకుఁ దగినట్లు క్రిందిభాగము వంపుచేయఁబడును. ఇట్టి విమానములు యుద్ధ సమయములలో శత్రువులయొక్క గుట్టుమట్టులను కనుగొనుటకు ప్రతి యుద్ధనౌకమీఁదను నుండును.

విమానములనుగూర్చి శాస్త్రజ్ఞులు శోధనలు చేసి దినదినాభివృద్ధి గాంచుచున్నారు. అందువల్ల నీ విషయమై యింతటితో ముగించుటకు వీలుండదు. ప్రథమమున గుమ్మటములు కనిపెట్టఁబడెను. తరువాత బుద్ధివికాసము నెంపొందినకొలఁది శోధనలు చేసినకొలఁది గుమ్మటములలో నెన్నియో మార్పులు చేయఁబడి గాలిగోడలు, విమానములు, నీటిమీఁద దిగు విమానములు, యుద్ధమున నుపయోగపడు విమానములు మొదలగునవి కనిపెట్టఁబడెను. ఒక్కమనుష్యుని కన్న నెక్కువమందిని తీసికొనిపోవుటకు వీలులేని విమానము లిప్పుడు పలువు రెక్కిపోవుటకు తగినట్లు చేయఁబడెను. అంతియేగాక వేలకొలఁది పౌనుల బరువు గల ఫిరంగులను, సామగ్రులను తీసికొనిపోఁగల శక్తియు గలిగింపఁబడెను. ఇంక నెన్ని యాశ్చర్యకరములైన క్రొత్త యేర్పాట్లు గావింపఁబడనున్నవో యోచించుట దుస్తరము. సర్వేశ్వరునిచే సృజియింపఁబడిన మనుష్య మాత్రుఁడే ఇట్టి మహాద్భుత కార్యములను చేయుచుండ, నిఁక సృష్టికర్తయైన యా పరాత్పరుని మహిమలు అగమ్యగోచరములయి వర్ణనాతీతములుగ నుండును గదా!

యుద్ధ సమాచారములు

ఆస్ట్రియా సర్వియాల యుద్ధము

రెండులక్షల నలుబదియొక్కవేల చదరపు మైళ్ల దేశమును 490 లక్షల జనసంఖ్యయుగల మహాసామ్రాజ్యమగు ఆస్ట్రియా 33,000 చదరపు మైళ్ల భూమియు, 50 లక్షల జనసంఖ్యయు మాత్రమే గలిగి, బలహీనమయినదియు, దిక్కుమాలినదియు, నగు సర్వియాను అణగద్రొక్కి, తన సామంత రాజ్యముగా చేయ ప్రయత్నించుటయే ఈ యుద్ధమునకు కారణమని వ్రాయ నక్కరలేదు గదా? ఆస్ట్రియా సామ్రాజ్యసందేశములోని [illegible] సర్వియా [illegible] చో సర్వియా ప్రజలే [illegible] నున్నారు. అందుచే సర్వియాను [illegible] స్వాతంత్ర్య [illegible] గావింపవలసి వచ్చెను. [illegible] సర్వియా కిప్పుడు యుద్ధమునకు [illegible] దురదృష్ట [illegible] పోయెను. సర్వసేనాని యగు [illegible] దేహచికిత్సార్థమై ఆస్ట్రియాకు వెళ్ళియుండగా బుడాపెస్టు నగరమున ఆస్ట్రియనులు పట్టుకొనబడెను. టర్కీని రూపుమాపి, బల్గేరియాను పరాభవించి సర్వియా సైన్యమునకు లోకవిఖ్యాతిని గడించిన యతిరథుఁడీయన.



సర్వియారాజు

యుద్ధమంతకుమును ప్రకటింపబడకుండుటచే నాతడు సర్వియాకు యుద్ధమునకు దిగగలుగునాయను సైన్యము చేసిన ఆస్ట్రియనులకు పంపబడిన విన్నపము లాలకింపబడి ఈ మహాయోధుడు వదలిపెట్టబడెను. ఈతఁడు స్వదేశపు సరిహద్దులలో ప్రవేశించిన [illegible] యుద్ధము ఆస్ట్రియాచే ప్రకటింపబడెను. [illegible] ఆస్ట్రియా కను బరితపించెనట.

యుద్ధప్రకటనము

లోకమునంతయు దగ్ధము చేయుచున్న ఈ మహాసంగ్రామములో మొదటి తుపాకి 29వ జూలయి రాత్రి కాల్పబడెను. దృఢముగా కట్టబడిన తమ కోటయగు సెమిలునుండియు, డాన్యూబునదిలో నున్న [illegible] చిన్ని యుద్ధనావల (గన్ బోటుల) నుండియు సర్వియా ముఖ్యపట్టణమగు బెల్గ్రేడుమీఁద [illegible] కురిపించి దానిని కాల్చివేయవలయునని ఆస్ట్రియావారి యుద్దేశము. బెల్గ్రేడు కోటలసంరక్షణము లేని నగరము [illegible] నాగరిక [illegible] నీతి ప్రకారము [illegible] గాల్పగూడదు. [illegible] సర్వియనులు రాజధానిని [illegible] క్రగుయవాచ్, [illegible] నున్న [illegible] కోటలను బలపరచి సైన్యములందు చేర్చిరి. కాని బెల్గ్రేడు పూర్తిగా [illegible] నాగరిక [illegible] బెల్గ్రేడు మీఁద [illegible] సర్వియావారు [illegible] లేని పట్టణమును, 90,000 జనులు [illegible] అనేక [illegible] దని తెలియ బఱచిరి. [illegible] సర్వ [illegible] ఆస్ట్రియా [illegible] సర్వ [illegible] బెల్గ్రేడు [illegible] నదిపయిని [illegible] కాని [illegible] లేకపోయెను. బెల్గ్రేడు నగరము దినదినము ఆస్ట్రియను శతఘ్నులచే కాహుతి యగుచుండెను.



సర్వియా యువరాజు

సర్వియాపై వెడలుటకయి ఆస్ట్రియా 21 సైన్యపు కోరులను సిద్ధము చేసెను. సర్వియా తన రాష్ట్రములో తుపాకి పట్టగల ప్రతిమనుజుని రణరంగమున కాజ్ఞాపించెను.

ఆస్ట్రియావారు సర్వియాపయి మూడు దిక్కులనుండి సైన్యమును గురిపంప నిశ్చయించిరి. మొదటి సైన్యము సెమండ్రియా మార్గమును బట్టి విశాలమయిన మొరావా ప్రాంతముగుండ నడచుటకు, రెండవది నోవిబజారు గుండ పోయి ఎదురుప్రక్కనున్న సర్వియను సైన్యము నోడించుటకు, మూడవది నైరృతిమూలను వెళ్లి సర్వియా ముట్టడిని అన్ని వైపులనుండియు బూర్తిచేయుట కుద్దేశింపబడినవి. నోవిబజారుగుండ వీరిని పోనిచ్చి స్లేవ్‌జే కొండలనుండి నలువది,

దోంబడిజేల సైన్యములో దుమికి, వారి వెనుక భాగమును చుట్టుముట్టించి, తన రెండవ సైన్యమును మాంటినీగ్రో రాజు ధ్వంసము చేయునేమో [illegible] ఆస్ట్రియనులు [illegible] సముద్రములో [illegible] జూలై 29వ తేదీ [illegible] ఖయిదీగా పట్టుకొనుటకు ఆస్ట్రియనులు [illegible] చిక్కుకుంపటి [illegible] ప్రదేశము [illegible] గా ఆస్ట్రియావారి యుద్ధము [illegible] సిద్ధముగా యుండిరి. [illegible]

[illegible] ఆస్ట్రియా [illegible] ఆస్ట్రియనులు [illegible] ఆస్ట్రియనులు [illegible] శ్రీనా, సేవ్, [illegible] నదులను దాటుటకై ఆస్ట్రియనులు చేసిన ప్రయత్నములు [illegible] విశేషభాగము భంగమైనను ఆస్ట్రియావారు శ్రీనానదిని దాటగలిగిరి. దానిగ్యానదిని దాటుటకై [illegible] మూడు పటాలములను సర్వియనుల [illegible] నాశనమాయెను. ఒక్కసైనికుడైనను ఆస్ట్రియను [illegible] తిరిగి పోలేదు. మూడుపటాలములలో మిగిలినవారు 25 మంది మాత్రము. వీరును ఖయిదీలుగా పట్టుకొనబడిరి.

ఒక సర్వియా సైనికుడు [illegible]

ఆస్ట్రియా సైన్యముల [illegible]

మాంటినీగ్రో ప్రవేశము

ఇంతలో మాంటినీగ్రో [illegible] సైన్యములను సిద్ధముచేసెను. కొంత సర్వియానుండి పంపబడిన సైన్యముతో వారు ఆస్ట్రియావారి జిల్లాలగు బోస్నియా, హెర్జిగోవినాలపై దాడివెడలి, అచ్చట ముస లాన్లను ప్రజలను, సర్వియను ప్రజలను వశముచేసికొని ఆస్ట్రియావారికి చాల తొందరలు కలిగించుచుండిరి.

ఇప్పటికి యుద్ధమునకు దిగి పదియు దినములయినను ఆస్ట్రియా [illegible] లేదు. [illegible] సర్వియా [illegible] రష్యా, ఫ్రాన్సు, ఇంగ్లండులు [illegible] రష్యా [illegible] ఆస్ట్రియా [illegible] ప్రయత్నములను చేయవలసి వచ్చెను. అందుచే ముందుగా సర్వియాను [illegible] ప్రయత్నములు చేయుట కొరకు [illegible] శ్రీనా, సేవ్ నదులను దాటిన ఆస్ట్రియాసేన ఆ రెండు నదులకును [illegible] యుద్ధమునకు ప్రారంభించెను. వారికి కావలసిన సామానులన్నియు [illegible] సౌకర్యములును [illegible] లేవు. [illegible] లేవు. వారెట్లు [illegible] వారి సైన్య [illegible] 250 మైళ్ల దూరమును [illegible] నడచి ఒక్క [illegible] సైన్య [illegible] నష్టోపించుచున్నది.

షాబట్సు, లోజ్నిట్సా యుద్ధములు

ఆస్ట్రియావారి రెండు లక్షలసేన [illegible] కొండలలో సర్వియను లుండే వారి యిష్టప్రకారము [illegible] ఆస్ట్రియనుల [illegible] వారి కెంతో నష్టమును కలిగించుచున్నను [illegible] షాబట్సా జిల్లాలో ఆస్ట్రియనుల యెడమ [illegible] సైన్యము సర్వియనుల దెబ్బలను కాచుకొనలేక [illegible] ముసు [illegible] పై పు పరు [illegible] పోయెను. ఈ పరుగెత్తుట [illegible] ఇట్లు పరుగెత్తిన సైన్యములో నొక పటాలము సర్వియా వారిచేత తుత్తునియలుగా నరికి వేయబడెను. రెండు పటాలములు రూపులేకుండ చేయబడెను. సర్వియను అశ్వసేనయు ఈ మూడుదినముల యుద్ధమునందు శాశ్వత కీర్తి నార్జించెను. షాబట్సు యుద్ధములో నాస్ట్రియను లెంతమంది చచ్చినదియు లెక్కవేయుటకు వీలుపడదు. ఒక సర్వియాయధికార

ప్రకటన మిటు సంక్షేపముగా నుడివెను. "శత్రువులు మన సైన్యము పయి వారి యంత్రఫిరంగులను ప్రయోగించుటకు ప్రారంభించిరి. సేవ నది శత్రుసేనయొక్క శవములతో పూర్తిగా నిండియుండినది." పాబట్జాలో చావగా మిగిలిన సేన లోస్నిట్జాకు చేరుటయు, అచ్చట ఆస్ట్రియనులకు నూతన సేన సహాయము వచ్చుటయు [illegible] లోస్నిట్జ యుద్ధము రెండు దినములు జరిగెను. [illegible] సైనికులను కోలుపోయినను సర్వియనులకు తిరిగి క్రొత్తసేన వచ్చుటచే వారును కార్యమున కుత్సాహముతో గడంగిరి. అన్ని చోటులలోను ఆస్ట్రియనులు తుడిచివేయబడిరి. ఆస్ట్రియా నివాసులయినను, సర్వియనుల యందు సానుభూతిగల స్లావుపటాలములను ఆస్ట్రియా సేనాధిపతి [illegible] సైన్యమునకు ముందుభాగమున నుంచి [illegible] పేలకోలని [illegible] యుద్దమున జేసిన గొప్ప [illegible].

ఆస్ట్రియాదాడి అంతమొందుట

పాబట్జాలో ప్రారంభమై లోస్నిట్జాలో [illegible] దినముల యుద్ధములో ఆస్ట్రియనులు పరాజితులయిరి. సర్వియను భూమి [illegible] యుద్ధము [illegible]. ఆస్ట్రియనులు డ్రీనానదిలో [illegible] పడ వచ్చిరి. సర్వియనుల [illegible] [illegible] నదిలోనికి [illegible] ఫిరంగులకు వేలకువేలు గుఱ్ఱములు [illegible] ఆస్ట్రియాదేశములోనికి [illegible] ముందుగా బోస్నియా ప్రజలు చేతికి చిక్కకుండ [illegible]

ప్రాంతికసిని దీర్చికొని కృతకృత్యు లయిరి. సర్వియనులకు ఖయిదీ లయిన శత్రుసేన 4500 మంది. 53 ఫిరంగులు, 8 హావిట్జరులు, 114 కాయిసను [illegible], ఒక్క వైద్యుల సమూహము, వైద్య పరికరములు, 14 యుద్ధభూమి [illegible] సామానులు, 6 భోజనసామానుల [illegible], 4 గుఱ్ఱలబండ్లు, 5 [illegible] వేగనులు, అనేకములగు [illegible], [illegible], టెలిగ్రాఫ తీగెలు, ఇంజనీయరుల పరికరములు సర్వియనులకు [illegible]. [illegible] సర్వియా [illegible] ప్రకటనము [illegible] 20,000 మంది, ఖయిదీలు 10,000 మంది [illegible]. [illegible] ఫిరంగులు 70.

ఈ రెండు ముఖ్య యుద్ధముల వలన సర్వియాను దిగమింగ దలచిన ఆస్ట్రియా నోరుమూసుకొనిపోవుటయే కాక ఒక అంగుళము సర్వియా భూమిని [illegible] లేదు. ఒక్క ఆస్ట్రియనుడు ఖయిదీగా [illegible] [illegible] యుద్ధము [illegible] ఆస్ట్రియనుల సర్వశక్తియు [illegible] [illegible]



[illegible] ఆస్ట్రో-హంగరిపై దాడి వెడలుటకు ప్రయత్నములను చేయుచుండెను.


జర్మనులు లీజుకోటను ముట్టడించుట

నాలుగువందల మయిళ్ల దూరము పారు మ్యూజునది ఫ్రెంచి, బెల్జియం, డచ్చివారలదిగా పరిగ్రహింపబడుచున్నది. బెల్జియము సరిహద్దులలో ప్రవేశించు నప్పటికీ నది దేశసంరక్షణార్థమై కట్టబడిన కోటల నొడ్డున గలిగి ప్రవహించుచుండును. మ్యూజునదీయందు 1831-వ సం. న బెల్జియమున కిరువది దుర్గము లుండెను. హ్యై, లీజ్, మాస్ట్రిచ్, నామూరు లనువి ముఖ్యములయినవి. వాటర్లూ యుద్ధము జరిగిన పిదప ఫ్రెంచివారిని బెల్జియములో జొరబడకుండ వీలు కలుగజేయకుండుటకు 20 కోట్ల ఫ్రాంకులు కోటలకయి వ్యయము చేయబడెను. కాని 1870-వ సం॥ లో ఇన్ని కోటల వలన ప్రయోజనము లేదనియు, శక్తివంతమగు నొకటి రెండు కోటలలో తీవ్రముగా నుపయోగించిన చాలుననియు మిలిటరీ ఇంజనీయరుల యభిప్రాయమై యుండుటచే లీజ్, నామూరు, హ్యై, దీనాంతములు మాత్రము బలపఱుపబడి నూతన యుద్ధపద్ధతను ప్రకారము కావలసిన పరికరము లన్నియు సమకూర్పబడెను.

లీజునగరము

లీజుపట్టణములో చాలభాగము మ్యూజునదికి ఎడమవైపున నుండును. ఇచ్చట బెల్జియము పరిశ్రమ లధికముగా నుండుటచే నగర మైశ్వర్యవంతమయినది. బెల్జియమునకు షెఫీల్డు నగరము

వంటిదని పిలువబడుచున్నది. ప్రజలు సాహసవంతులు. దేశభక్తులు. స్వాతంత్ర్యప్రియులు. 1468-వ సం.న ఈ పట్టణము ఛార్లెస్ దిబోల్డు ఆఫ్ బర్గండీచేత కొల్లకొట్టబడెను. 1619 లో ఒకటవ మాక్సిమిలన్ వలనను, 1675-1691-వ సం. లకు మధ్య రెండు పర్యాయములు ఫ్రెంచివారివలనను నా పట్టణము ముట్టడింపఁబడెను. 1702-వ సం.లో ఇంగ్లీషు ప్రభువగు మార్ల్‌బరోగారు ఫ్రెంచివారి మీఁద యుద్ధము చేయుటకు దీనిని వశపఱచుకొనెను. 1794 లో ఆస్ట్రియను సేనానాయకుఁడగు క్లెయిర్ ఫెయిట్ ఇచ్చటనే జనరలు జోర్డెయిన్ గారి చేతిలో గట్టిగా దెబ్బలు తినెను. బ్రెయిల్ మాంటను బెల్జియము జనరలు యొక్క బుద్ధికుశలతవలన నీనగరము చుట్టును 12 కోటలు మూఁడు మూఁడు మైళ్లదూరమునను, మధ్యకోట కన్నియు ఆఱుమైళ్ల దూరమునను నుండునట్లును కట్టఁబడెను. 33 మైళ్ల చుట్టుకొలఁత గల యీకోటలు బెల్జియమువారిచే సంకల్పింపఁబడి, ఒక ఫ్రెంచికంపెనీవారిచే కట్టఁబడి, జర్మను 6 ఇంచి హాజలీసు ఫిరంగులను రక్షణార్థమై కలిగియున్నవి. ఒక్కొక్క పెద్ద కోటలో 200 మంది సైనికభటు లుండురు. చిన్న కోటలలో 169 మంది యుండెదరు. కోటలో ననేక యంత్రఫిరంగులు రాత్రిని పగలుగా మార్చివేయగల దేదీప్యమాన మగుదీపములును, ఒక కోట కొక కోటకు కందకములును గలవు. కోటలలో ననేకదినములకు కావలసిన మందుగుండు సామగ్రి భోజన పదార్థములు ఉండునని వ్రాయనక్కఱలేదు. గొప్ప గూఢదర్శనీ మంత్రములను బెట్టుకొని సేనాధిపతి యెల్లప్పుడును మ్యాపులను పరీక్షించుచు తనకు తోచిన ఫిరంగులను కాల్చుటకయి వార్తలను బంపుచుండును. కోటగోడల నానుకొని ఏటవాలుగానుండు బయలువద్ద కొకవేళ శత్రువులు రాఁగలిగినను, లేక భూమిలోపలనున్న మార్గములను వారు కనుగొనినను వారిని చెండాడుటకయి ఫిరంగులు సిద్ధముగా నమర్చబడి యున్నవి. కోటల మధ్యనున్న భాగము లీ దుర్గసమూహమునందు బలహీనమయినవి. అందుచే 25,000 మంది సైనికులు, వానిని బాగుచేయుటకు యుద్ధమునకు ముందు నియోగింపబడిరి.



లీజునగరము, మ్యూసునది


యుద్ధప్రారంభము

ప్యారిసును పట్టుకొనుటకయి జర్మనులు బెల్జియముగుండ వచ్చుచున్నారనిన పిడుగువంటివార్తను వినినప్పుడు బెల్జియము సేనాధిపతులు టెన్నిసు ఆటనాడుటకయి వెళ్లుచుండిరఁట. అంత ఆకస్మికముగా జర్మనీ వచ్చి బెల్జియముమీఁద పడెను. 1914-వ సం॥ ఆగష్టు 2-వ తేది ఆదివారము సాయంకాల మయిదుగంటలకు జర్మను చక్రవర్తి సైన్యమునకు యుద్ధమున కాజ్ఞ నొసంగెను. లీజు నగరవాసులు మరునాఁడు రయిలులు ఆపబడుటవలనను, రాత్రి సమాచారములు జర్మనీనుండి రాకుండుట వలనను తమ దివ్యనగరము జర్మను శత్రువులకు బలిదానముగా సమర్పింపఁబడవలసి యున్నదను దుఃఖవార్తను తెలిసికొనిరి. జర్మనీ సోమవారమునాఁ డుదయమున నేడుగంటలకు బెల్జియమునకు తనసైన్యముల నాటంకపఱుపకుండ ఫ్రాన్సుమీఁదికి వెళ్లుటకయి త్రోవ యొసంగవలసినదనియు, పన్నెండు గంటలలో జవాబు రానియెడల బెల్జియముతో జర్మనీ పోరాడి త్రోవ చేసికొనవలసి వచ్చుననియు తెలిపెను. బెల్జియము తన స్వాతంత్ర్యము ప్రాణముకంటె నధికముగా జూచుకొనుటచేత జర్మనీకి దాసిగా నుండ నొల్లక, స్వాత్మగౌరవమును కాపాడుకొనుటకయి, జర్మనీ షరతుల నంగీకరింపక, జర్మను సైన్యము వచ్చు వారధులను తెగగొట్టి, రయిలులను ఎత్తివేసి యుద్ధమునకు సన్నిద్ధమాయెను. లీజుకోటల నుండి పారు ఫిరంగులకు అడ్డముగా నెత్తుగా నున్న ఇండ్లన్నియు అధికారుల ఆజ్ఞలచే కిరోసినాయిలుతో గాల్చి వేయబడెను. చెట్లు కొట్టివేయఁబడెను. సోమవారము నాఁ డుదయమునకు జర్మను శత్రువులు బెల్జియము నేలమీఁద నడుగుఁ బెట్టిరి. జనరలు వాన్ ఎమ్మిచ్ జర్మను సేనాధ్యక్షుఁడు.

1914-వ స. 5-వ ఆగష్టు నాటి రాత్రి 11½ గంటలకు నిండు వెన్నెల కాయుచుండఁగా లీజునగరపు ముట్టడి ప్రారంభ మయినది. జర్మను షెల్సు అమిత ప్రకాశముతో కోటలపయిని పడ మొదలిడెను. బెల్జియము కోటలు తగిన విధమున సమాధాన మిచ్చుచుండెను. ఉత్తరమున పన్నెండుమైళ్ల దూరమునందున్న వైజు మొదలు లీజుకు దక్షిణభాగమందున్న ప్రదేశమంతయు రణరంగముగా నుండెను. ఉదయము 5 గంట లగునప్పటికి యుద్ధము హోరాహోరిగా జరుగుచుండెను. అప్పటికి ఫ్లెరన్ అను కోటమాత్రము జర్మనుఫిరంగులచే నిశ్శబ్దముగా జేయబడెను. అచ్చటచ్చట కాల్బలము నడుమ జర్మను అశ్వసేనయు కొంత పనిచేయుచుండెను. ఆ భూమియొక్క ప్రకృతిని బట్టి జర్మనులు బాగుగా దాగియుండుట కనుకూలము లనేకము లుండెను. అయినను జర్మనుల యుద్రేక మనేకపర్యాయము లడంపఁబడెను. 9-వ బెల్జియము పటాలమువారు రాక్షసులవలె బోరిరి.

బెల్జియను లీ విధముగా పోరుదురని జర్మను సేనాధిపతి అనుకొనలేదు. 1 లక్ష 20 వేలమంది జర్మను సైనికులను మూడవ బెల్జియము సైన్యము 35,000 మంది యెదుర్కొనిరి. జర్మనులు ప్రవేశించిన ప్రతిస్థలములోను 17,000 మంది జర్మనులను 5000 మంది బెల్జియనులు మట్టుకే తాకి రొమ్మాడించుచుండిరి. పెక్కుమంది జర్మనులు కోటలలోని ఫిరంగులచే, కొడవలితో గడ్డికోసినట్లు, కోసివేయబడుచుండిరి. శత్రువులు సామీప్యమునకు వచ్చినప్పుడు బల్లెపుపోట్లను తినుచుండిరి. అనేకపర్యాయములు బెల్జియను సేనానాయకులు శత్రుసైనికుల యమిత యుద్ధ సంరంభమును గణించి వేయవలసి వచ్చుచుండెను. జర్మనులను కోటలప్రక్క మైదానము వరకు రానిచ్చి అచ్చటఫిరంగులను వర్షపాతము వలె బెల్జియనులు కురిపించి ధ్వంసము చేసిరి. ఒక్క బార్ఛోన్ కోట ప్రక్కన పేరిన జర్మను శవములఎత్తు నాలు గడుగు లయి యుండెనట! ఇచ్చట భంగపాటు నొందిన జర్మను సేనాని ఎట్టి రక్షణమును లేని లీజు పురజనుల గృహముల మీద షెల్లులను విడువ ప్రారంభించెను. శాంతజీవనులగు పురజను లిందుచే చాలమంది చంపబడిరి. కాని పురజనులు భయభ్రాంతులు కాలేదనుటకు నొక్క యుదాహరణము చాలును. బుధవారమునాటిరాత్రి ఫిరంగి ధ్వనులతో నగరమంతయు ప్రతిధ్వనించుచుండగా లీజు విశ్వవిద్యాలయము వారు తమ సాంవత్సరిక పరీక్షలను శాంతముతో జరుపుచుండిరి.

మరునాడు జర్మనుల బలము వృద్ధియయినది. వారు కురిపించిన ఫిరంగిగుండ్లకు మితిమేరలేదు. బెల్జియము సేనాధిపతి జనరలు లీమెన్ నగరము చుట్టునున్న వంతెనల నన్నింటిని తుపాకి మందు పెట్టించి ధ్వంసము చేసెను. తన సైన్యము నంతయు మ్యూజునదికి ఎడమ భాగమునకు తీసికొని వెళ్లెను. ఇంతలో కండ్లకు గంతలు కట్టబడిన యొక జర్మను సేనాధికారి జనరలు లీమెన్ గారివద్దకు జనరలు ఎమ్మకుగారి సందేశమును దీసికొని వచ్చెను. ఆ యుద్యోగి కోటలను జర్మనులవశము చేయవలసినదనియు, అధిక నష్టమును బెల్జియనులు పొందుటవలన లాభమేమియు లేదనియు, అందుకు సేనాని యొప్పుడేని నగరమును కోటలను సయిన్యము ముట్టడించుట ఆరుగంటలకు ప్రారంభమగుననియు చెప్పెను. జనరలు లీమెన్ గారు అతని స్వాతంత్ర్యగౌరవమునకు దగిన జవాబొసంగెను. "కోటల నేనెప్పటికి వశము చేయను. పట్టణము గతియా దాని త్రోవ దానిది." అంతట జర్మను సేనాధికారి వచ్చిన విధమున వెడలిపోయెను.



లీజుకోటలు-ఒక్కకోటనుండి యింకొకకోటకున్న దూరము

అంతట పురవాసులపయి ఫిరంగిధారలు కురిసెను. వారి కష్టములు వర్ణనాతీతము. అనేకములగు నిండ్లు [illegible]. అనేక సంసారములు పిల్లజల్లలతో నశించెను. అనేకులు నగరము వదలి దిక్కులేని వారలై అడవులకు బట్టిరి. నాలుగు దినములక్రిందట సుఖజీవనము గడిపి సకల సంతోషములతో నున్న ప్రజలీదినమున నిరాధారులయిరి. రమణీయంబయి నిలిచియున్న లీజు నగరము దుర్వాసనలతో నిండి శ్మశానవాటికవలె దోచుచుండెను. శుక్రవారమునాడు 11-½ గంటలకు ఎవరి పీనుగలను వారు పాతిపెట్టుటకయి 24 గంటలు యుద్ధమాపవలసినదని ఎమ్మకుగారు కోరిరి. ఇప్పటికి 25,000 మంది జర్మనులు చచ్చిరి. ప్రతి బెల్జియను సైనికునికిని ముగ్గురు జర్మనుసైనికులు చచ్చి పడియుండిరి. ఒక్కరోజు యుద్ధమాపవలసినదని యడుగుటకు నిజమగు కారణము జర్మను సైనికులకాహారము లేక కడుపు మండుచుండుటనట. జర్మనీనుండి భోజనపు వేగనలు సకాలమునకు రాలేదు. కాని చుట్టుప్రక్కలనున్న బెల్జియము గ్రామస్థులు జర్మనులకు అన్నము పెట్టి ఆకలి దీర్చిరి.

జనరలు లీమాన్ గారిని చంపయత్నించుట

ఇద్దరు ప్రచ్ఛన్న ఉద్యోగీయులగు ఆయుధధారులగు జర్మనుసోల్జరులు అతిశీఘ్రముగా కొన్ని మోటారుబండి నెక్కి జనరలు లీమెన్ గారున్న గదియొద్దకు వెళ్ళి వారిని చూడవలయుననిరి. శిరస్సులు ఇంగ్లీషు వారని భ్రాంతిపడి లోపలికి పోనిచ్చిరి గాని మేజరు సుర్వోందు గారు ముందుగా వచ్చి మారువేషముగా జర్మనులుగా నుండిరి. ఆ దాడి చేసెను కాని పిస్తోలుతో చంపబడెను. గదిలోపలనుండి శిరస్సులు చంపబడెను. జనరలు లీమెన్ గారు పిస్తోలు తీసికొని వారి నెదుర్కొనుటకు సాహసించిరి. కాని వారి యుద్యోగస్థులా నిష్ప్రయోజనమగుటచే నివారించి గోడ నెక్కించి క్రిందికి దించి ప్రక్క చోటికి పంపివేసి ఆయనమీద పడిన జర్మనుల నెదుర్కొని అందరిని చంపివేసిరి. బెల్జియము లాగదిలో జర్మనులలో వచ్చి వారిద్దరు మాత్రమే.

ఒక కోటలో కార్పోరలుగా నున్న లూకిన్ అను ఒకడు దెనిమిది జర్మనుల బాలుడను ఒక్కడే తానే మహా స్వస్థలమందుండి ఒక పటాలమును నడిపిన యున్న యుద్యోగిని క్రింద యుద్యోగులు ఫిరంగులను కాల్చుచున్న జర్మనులందరిని తుదముట్టించెను. చిన్న కాలదేశము నుండి పారిపోవుచున్న జర్మనులను కడపటికి తుపాకిని ప్రేల్చగా చావు లూకిన్ గారు ధారాళముగా తీయ నొందెను.

విసేనగరమును ముట్టడించుట


ఆగస్టు 5వ తేదీ జర్మను సేనలో కొంతభాగము సుమారు 150 మోటారు బండ్లలో బండియొకటింటికి సగముగా చొప్పున కూర్చుండి లీజు కి ఉత్తరమున పదిమయిళ్లలోనున్న విసేనగరమును ముట్టడింపబోయిరి. బెల్జియనులు మార్గమందున్న వంతెనను బోగొట్టి శత్రువులనాపిరి. అప్పటు మ్యూస్ నదిమీద వంతెనలు నాశము చేయబడినను జర్మనులు పాంటూనువంతెనలను నిర్మించుటకు కట్టుచుండిరి. ఒకటి రెండు పర్యాయము లీవంతెనలను ఫిరంగులతో నాశనము చేయబడెను. తుట్టతుదకు జర్మను కల్లుపుడికము నీటిలో నదికి ఒడ్డుకు చేరెను. జర్మనులు పాంటూను వంతెనలను తిరిగి కట్టి నదిని దాటిరి. కొందరు పురజనులు జర్మనుల దౌర్జన్యమునకు తాళజాలక యిండ్లెక్కి వారిమీద తుపాకులను గాల్చిరట. ఇది యొకసాకుగా గల్పించుకొని జర్మనులా పట్టణమునంతయు తగుల బెట్టిరి. ఇండ్లను దోచిరి. స్త్రీలను చెరచిరి. దొరకినచోట్ల సారాయిని యిష్టమువచ్చినటు త్రాగిరి. ఇక పురజనుల కష్టము లింతింతయని వ్రాయ నవసరములేదు. ఒకపడుచునద్ద పిస్తోలు



జనరలు లీమెన్

కలదని జర్మనులు లాసెయింటికి నిప్పంటించి ఆమంటలలో నామెను కాల్చి చంపిరి. ఉదయమున పల్లెను నాశముచేయబోయిన యొక కుటుంబి తన యింటికి వచ్చినప్పుడు ఇల్లు ధగధగయని మండుచుండెను. ఆమె సంతానపిల్లలను బ్రతికించవలసినదని జర్మను సైనికులను బ్రతిమాలెను కాని వారు క్రూరాత్ములయి ఆపిల్లలను మంటలలోనే కాల్చివేసిరి. ఆమెభర్తను, 7 సం॥ కుమారుని ఖయిదీలుగా పట్టుకొని యుద్ధక్షేత్రమునకు తీసికొని వెళ్లిరి. ఇటువంటి గుండెలు బ్రద్దలగు విషాదకర వృత్తాంతములు ఎందరెందరివో కలవు. ఈ యుదాహరణములను బట్టి జర్మనులు స్వశత్రువులనెట్లు చూచెదరో తెలిసికొన వచ్చును. కాని యీ జర్మనులే ధూరాభారమున నతికి వ్యాప్రవీణు లెవరనిన తామే యని కీర్తిపొందుదురు. జనరలు లీమెన్ గారు తన సైన్యమును మ్యూజునదికి ఎడమవైపునకు దీసికొని వెళ్లిన తరువాత జర్మనులు సులభముగా లీజునగరమును ప్రవేశించిరి. అప్పటికే చాలమట్టుకు ఇండ్లు కాలిపోయినవి. ఉన్న యిండ్లలో జర్మను సైనికులు ఉద్యోగులు ప్రవేశించి, ఇంటివారిని తోలివేసి హాయిగా నివసింప మొదలిడిరి. రాత్రింబగళ్లును ఇంటి తలుపులు తెరచి యుంచవలసినదని ప్రజల కాజ్ఞనొసంగిరి. కావలసిన వస్తువులను దీసికొని వాని క్రయము నొసంగకుండిరి. జనరలు ఎమ్మిచు సహోద్యోగులతో గుఱ్ఱముల నెక్కి పురమును ప్రవేశించెను. శుక్రవారము నాడు పౌరశిఖామణులు, వారియొద్దకు వెళ్లి పట్టణము వశమగుటచేత దానిమీద కాల్చవలదని వేడిరి. వారికి సరియయిన జవాబొసంగబడలేదు. కొంతకాలము వీరు ఖయిదీలుగా నుంచబడి విడుదల చేయబడిరి. కాని లీజుకోటలలో జర్మనుల వశము గానివి కొన్ని శత్రువులమీద శరపరంపరలను గురిపించుచు సాహసముతో పోరుచునే యుండెను.

కొంతమంది బెల్జియములోనివారలు శత్రు వేదిక్కునుండి వచ్చుచున్నదియు, వాని బలమెట్టిదియు కనుగొనుటకై ముందుగా వేగువారి వలె గాట్యూవ్యూస్ ప్రాంతమున నున్న అడవిలోనికి పంపబడిరి. వారు జర్మను శత్రువుల విషయమయి తెలిసికొనిన సంగతులను గురించి యుత్తరములు వ్రాసి కపోతముల మెడకు కట్టిపంపుటయే కాక వచ్చుచున్న జర్మను సేనలపయి ఎగురుటకును ఆ పావురములను వదలిరి. ఈ పక్షుల మెడలో ఫోటోగ్రాఫులను దీయుయంత్ర మున్నది. ఆ యంత్రము శత్రువులకు సంబంధించిన ఛాయాపటములను పావురము లెగురుచుండగానే తీసివేయును. ఈ విషయ మిక్రింది వివరమును చదివిన బోధపడగలదు.



యుద్ధసమయములందు పెంపుడు పావురములను వార్తల నంపుటకును శత్రువుల గుట్టును కనుఁగొనుటకును బంపువాడుక గలదు. పావురములను వెంటను తీసికొనిపోయి మూఁడు నాలుగు వందల మైళ్ల దూరమున వానిమెడలో చీట్లను కట్టి వదలిన నవి స్వస్థలమును జేరును. ఆయుత్తరమును జదువుటవలన స్వపక్షపు స్థితి తెలియును. శత్రువులగుట్టును గనుఁగొనుటకై పావురంబుల మెడయందు ఫోటోగ్రాఫులను తీయు పెట్టెలను గట్టుదురు. అవి మిక్కిలి చిన్నవిగనుండును. వానికి స్వతస్సిద్ధముగ బొమ్మలను దీయు మర లమర్పబడియుండును. పిట్ట యెగురునప్పుడు రెండుమూఁడునిమిషములకొకసారి ఫోటో పడును. ఆ ఫిలుమునుండి ఫోటోలను తయారు చేయుటకై నం 4. సాధనము చేయబడినది. ఇట్టి సాధనములను జర్మను వేగులవాండ్రు పరదేశములలోని రహస్యములను గనుఁగొనుటకు వాడుచుండిరని ప్రతీతిగలదు. కోటలమీఁద నెగిరెడిపావురము లిపుడు కాల్చి చంపఁబడుచున్నవి. నం 2. కామిరాలో క్రింది వస్తువులు మాత్రము ప్రతిబింబించును. పావురముమెడయం దున్న కామిరాలో క్రింద నెదుట నున్న వస్తువులు ప్రతిబింబించి బొమ్మలేర్పడును.

లీజుకోటలను వదలిపెట్టి ఆప్రాంతములనున్న గ్రామములో జర్మను సైనికు లేమి చేసిరో యిప్పుడు వివరింతము. లీజుకోటల ముట్టడి కవసరము లేని సేనను జర్మను సేనాని రెండు యుద్దేశములతో చుట్టుప్రక్కల గ్రామములపై దాడికి పంపెను. మొదటి యుద్దేశము ప్రజలను నానాబాధలు పెట్టి జర్మనులనిన వారికి కలలలోనయిన భయము కలుగచేయుట. రెండవ యుద్దేశ మిది: గ్రామాదులను సంహరించుట [illegible] లీమెన్ గారు పంపనవసరము లేకుండ [illegible] సేనను ఓడించుట. [illegible] మొదలు బ్రెస్సెల్సు వరకును ఈ జర్మను సేన పాడుచేయని గ్రామము గాని, నిర్బాధితులైన ప్రజలు గాని, సైనికు లయిన నేమి, కాకపోయిన నేమి, శత్రువులతో సహాసీముల వలె పోరాడదని వారు గాని లేరు.

ప్రతిచోటను [illegible] శత్రుసేనను [illegible] బెల్జియము [illegible] పోరాడెను [illegible] ముగా [illegible] గ్రామము [illegible] పోరాటములు జరిగెను. [illegible] కొన్నిచోట్ల జర్మనులు [illegible] కాని [illegible] నష్టము [illegible] ధనము [illegible] పట్టణముల [illegible] ప్రతిష్ఠలనుండదు లేదు.

హాలెన్ పోరు

హాలెన్ పట్టణమునొద్ద సుమారుగా పెద్ద దినపు పోరు జరిగెను. జర్మనులు నదీ వారధిని దాటుచుండగా అడవిలో కప్పబడి పెట్టబడిన తుపాకులందు [illegible] ప్రేలెను. అనేకశత్రువులు నష్టమయిరి. కాని జర్మనులు సాగుచేయక, పడిపోయిన తమ పీనుగులమీదనే గుఱ్ఱములను నడిపించి నదిని దాటిరి. ఒకస్థలమును పట్టవలయునన్న జర్మనులకు ఎంతమంది నృపతినొందవలసినను లెక్క లేదు. పడిపోయిన వారి శవముల మీదనే నడచిపోయెదరు. జననష్టము నెప్పుడూ వారు లెక్కచేయరు. "ఈ బెల్జియనులకు కొద్ది నష్టము కలిగినను చాలును. వారి సైనికుల సంఖ్య అల్పము. మేము జర్మనులము. ఒక్కచోటును పట్టుటకు 10 లక్షల మంది స్వంత సైనికులను నాశనము చేయవలసి వచ్చినను చేసెదము; చేయగలము. మాకు కావలసినంత సైన్యము గలదు. జననష్టమును మేము గణింపము." అని యొక జర్మను సేనాధిపతి నుడివి యుండుటయే వారు సాధారణ సైనికుల ప్రాణముల వారెంత నిర్లక్ష్యభావముతో జూచెదరో తెలుపగలదు. హాలెనువద్ద బెల్జియము సైనికులు 7000 మంది యుండిరి. జర్మను లింతకు మూడు రెట్లయిన నుండవచ్చును. జర్మనులు మహా శౌర్య రోషములతో నిచ్చట పోరాడిరని తెలుప నక్కరలేదు. బెల్జియనులును ఘోరముగా బోరుసలిపిరి. 3000 జర్మనులు, 300 మంది బెల్జియనులు యిచ్చట కీర్తిశేషులయిరట. మధ్యాహ్నము రెండుగంటలకు యుద్ధమతి తీవ్రముగా జరుగుచుండెను. సాయంకాల మారుగంటలకు నిలువలేక జర్మనులు గుఱ్ఱపుసేనను యుద్ధమాపుమని చెప్పి తరలిపోయిరి.




ఉల్లానులను జర్మను అశ్వసైనికులు బెల్జియములో ప్రవేశించుట

డీస్టుగ్రామము వద్దకు జర్మను సేనలోని 17వ మార్లెస్ బర్గ్ డ్రాగూను గుఱ్ఱపు పటాలము రెండు ఫీల్డుఫిరంగులను, రెండు గన్నులను తీసికొనివెళ్లెను. ఈ గుఱ్ఱములు నడచుటకు వీలులేకుండను బండ్లమునింక ననేకమును యున్న [illegible] బెల్జియనులు [illegible]. ఇచ్చట జర్మనుసేనాని బెల్జియము లెఫ్టినెంటు వాన్ మారెన్ చంపె. సేనాని గుఱ్ఱమే యొక్క జర్మను గుఱ్ఱముల [illegible] బెల్జియము సేనలో చేరెను. డీస్టుగ్రామమునకు జర్మనులు మితిలేని హానిని చేసిరి. పరమొక గ్రామమును జర్మనులు ఎదిరింపబడకుండనే ప్రవేశించిరి. అన్నము కావలయునని గృహస్థుల నడుగగా అన్నము సంగబడెను. పిదప వారు కావలసినంత సురను త్రాగిరి. తెగ త్రాగుటచేత ఒళ్లు తెలియక గుఱ్ఱముల నెక్కి వీధులలో స్వారిచేయుచు అటునిటు తుపాకులను ప్రేల్చి నిరపరాధులను, వీరికి కడుపార అన్నము పెట్టిన వారిని నగు కుటుంబీకులను జంపిరి. లోబ్లెక్ అనునతనిచే వ్రాయబడిన కీర్తన నీ అశ్వసైనికులు పాడుచుండిరి.


"ప్రతితుపాకి దెబ్బకును ఒక రష్యావానిని, ప్రతి బల్లెపు పోటుకును ఒక ఫ్రెంచివానిని, కడతేర్పుము." కాని యీ వీధిలో జంపబడుచున్నది పరాక్రమలగు శత్రువులు గారు, నిరాయుధులగు శాంతిపుర వాసులు. "మేమందరము సుఖముగా నున్నా"మని చుట్టుగ్రామముల ప్రజలకు టెలిఫోను ఇండని ప్రజలను నిర్బంధపెట్టగా వారు సరే నని టెలిఫోనులవద్దకు వెళ్ళి జర్మనులకు తెలియని వాలూను పాటోయి భాషలో వీరి క్రూరకృత్యములను గురించి

THE FAMOUS FRENCH 75 MILLIMETRE GUN



ఫ్రెంచివారి సుప్రసిద్ధమైన 75 మిల్లిమీటరు ఫిరంగిలో గుండ్లనుకూర్చి సిద్ధముచేయుట


A GERMAN GUN DESTROYED BY 75 MILLIMETRE



ఏన్ యుద్ధములో యూ[illegible]ంప ఒక జర్మనుఫిరంగిని, అశ్వములను, సైనికులను ధ్వంసముచేయుట

ఈ 75 మిల్లిమీటరు ఫిరంగిని ఫ్రెంచి ఫీల్డుగన్ అని పిలిచెదరు. దీనికంటె త్వరితముగా గుండ్లను పేల్చు ఫిరంగి యీయాదవులో నురెవరికిని లేదు. గుండువిడువబడగానే ఇతరఫిరంగులవలె యిది వెనుకకు ముందుకు కదలదు. ఇతరఫిరంగులలోవలె ప్రతి మూడు లేక నాలుగుగుండ్లనుకాల్చినతరువాత వానిని కూర్చవలసినపనిలేక ఒక్కపర్యాయము మనేకమును కూర్చి ఉంచవచ్చును. ఈగుండ్లు చాల పెద్దవి ఒక్కొటన్ను బరువుండును. 5 అడుగులకు తక్కువగాకుండ పొడవుండును. 8 మైళ్ళదూరము పారగలవు.

THE 42 C. M. KRUPP HOWITZER




42 సెంటిమీటర్ క్రుప్ హావిట్జర్ ఫిరంగిని రైలుమీద పెట్టిపంపుట

IN ACTION



ఈఫిరంగిని సైనికులు ప్రయోగించుట

A SHELL FROM 42 C. M.



పైఫిరంగినుండి ప్రయోగింపబడిన గుండ్లు

జర్మనీ 42 సెంటిమీటరు ఫిరంగినుండి ప్రయోగింపబడిన యీ గాత్రపుగుండు (సాధారణముగా ఒక మనిషియెత్తు) 5 అడుగు లున్నది. 7½ మైళ్ల దూరమునుండి వచ్చి వర్డన్ కోటవద్ద పడినది. కాని బ్రద్దలుకాలేదు. దీని బరవు ఒక్కటన్నుకు 188 రతులు తక్కువగా నున్నది. ఇది ఫ్రెంచివారి వశమునం దిప్పుడున్నది.

చెప్పిరి. కావలసినంతవఱకు దోచుకొని ఆగ్రామమును ఈనవనాగరకులు వదలిపోయిరి. ప్రజలును వీరి బాధలను పడఁజాలక కొద్దిపాటి జర్మను గుఱ్ఱపు దళముగాని సైనికులు గాని చేతిలోఁ చిక్కినప్పుడు బెల్జియనులును వారిని తగినరీతిని పరాభవించు చుండిరి.

డినాంటు, లీజు, లోవేన్ యుద్ధము

లీజుపట్టణము పడినను కోటలన్నియు వశము కానందున జనరలు ఎమ్మిక్ గారు పురబహిర్భాగమున నివసించుచుండిరి. 14-వ ఆగస్టు తేదిన ఫ్రెంచిసైన్యములు బెల్జియనుల సహాయార్థము వచ్చుచున్న వనియు, వారివారి యుద్ధోద్యోగులు యుద్ధక్రమమును గురించి పరిష్కరించుకొనిరనియు తెలిసినది. 13 ఆర్మీకోరులు (కోరు అనగా 40,000 సైనికులు) ఫ్రాంసును వదలి బెల్జియము రక్షణార్థమై వచ్చుచున్నారనియు వదంతులు పుట్టెను.

డినాంటు యుద్ధము

బెల్జియములోని ఈ డినాంటుకును ఫ్రెంచివారి సరిహద్దు గ్రామమగు గివెట్ కును దూరము 14 మయిళ్లు మాత్రమే. ఇది మ్యూజునది కుత్తరమున నున్నది. ఇచ్చటికి కొంత ఫ్రెంచి సేన పంపఁబడెను. ఇంతవఱకు ఇచ్చటనున్న బెల్జియము సేనకు సరియైన తుపాకులుగాని ఫిరంగులుగాని లేవు. జర్మనులు 15-వ ఆగస్టు తేదిన మ్యూజునదికి క్రిందిభాగమున దాటి నామూరుమీదికి వెళ్లఁదలయునని ప్రయత్నించుచుండిరి. ఫ్రెంచివా రాకస్మికముగా నిచ్చట తాకబడినను ధైర్యముతో పోరాడిరి. ఒక ఫ్రెంచిసేన అరగంటలో నాలుగు మయిళ్లు పరుగెత్తుకొని వచ్చెను. ఫ్రెంచివారు జర్మనుల పతాకమును గురిపెట్టి కాల్చి పటాపంచలు చేసిరి. ఇచ్చట ఫ్రెంచివారికి తాళఁజాలక డినాంటు కొకమయిలు పయిగా నదిని దాఁటుటకయి జర్మనులు వెళ్లుచుండిరి. ఇచ్చట తాత్కాలిక వారధి కట్టి దాటుచున్న జర్మనులు ఫ్రెంచివారి ఫిరంగులకు సరియయినగురి యయిరి. వంతెన ముక్కలుముక్కలుగా చేయబడెను. అనేకులు శత్రువులు జలమరణమును బొందిరి. కాని మధ్యాహ్నము రెండుగంటలకు జర్మనులు డినాంటుపట్టణమునే ముట్టడించిరి. వారిని ఆపుట కెవరికిని శక్తి లేకపోయెను. ఇచ్చట ఫ్రెంచివారి అరపటాలము నోడింపఁబడెను. దుర్గముపయిని జర్మనులు తమ పతాకమును పాతిరి. దుర్గమునుండి మెషీను గన్నులను ప్రయోగించి నిరపరాధులగు పురజనుల ననేకులను చంపిరి. ఇంతలో ఫ్రెంచివారికి కావలసిన సేన మోటారుబండ్లలో రాఁగా సాయంకాల మయిదుగంట లగునప్పటికి నది కిరుపార్శ్వములను నతి తీవ్రముగా జర్మనులకును, ఫ్రెంచివారికిని పోరు జరుగుచుండెను. దుర్గముమీఁది జర్మనుపతాకమును రెండుపర్యాయములు గురిపెట్టి కొట్టి ఫ్రెంచివారు ఆకసములో నెగురునట్లు చేసిరి. ఫ్రెంచి 75-వ నెంబరు ఫిరంగులు శత్రువులను భస్మముచేయుచుండెను. జర్మనువారి 7-వ కోరు(40,000 సైన్యము) రెండుగా చీల్చబడి ఒకటి గివెట ప్రక్కకును రెండవది అన్సీప్రక్కకును పరుగెత్తెను. సాయంకాలము 7 గంటలకు డినాంటులో శత్రువులు లేరు. బోవెన్సు సీకేగ్రామములకు మధ్యనున్న నదీతీరమునందు జర్మనుపీనుగులు 8000, లెక్కింపఁబడినవి. సుప్రసిద్ధమైన కెయిజరుగారి ఇంపీరియలుగార్డు ఈయుద్ధములో నామమాత్రావశిష్ట మయ్యెను.

లీజుకోటలు పడకుండుట

ఈకోటలు జర్మనుల వశము కానందున జనరలు వాన్ ఎమ్మిక్ ఆత్మహత్య జేసికొనెనని వదంతులు పుట్టెను. లీజునకు కొంతదూరమందుండి 41,000 జనసంఖ్యగల సెరెంగునద్ద కఠినయుద్ధము జరిగెను. జర్మనులు రూడూనెసర్ స్థలమునుండి తరుమబడిరి. ఇచ్చటనే 71-వ జర్మను కాల్బలమునకు సేనాధిపతియగు ప్రిన్సు విలియం ఆఫ్ లిప్పిగారును, ఆయన పదునాలుగుసంవత్సరముల తనయుండును కీర్తిశేషులయిరి. లీజు సేనాధిపతియగు లీమెన్ గారికి ఒక షెల్లువలన గాయము తగిలినను పడకకుర్చీలో కూర్చుండి యుద్ధవిధానమును నడుపుచుండెను. ఈ పట్టణమున కంతకును ఫ్రెంచి ప్రెసిడెంటుగారగు పోయిన్ కేరుగారు రింత ధైర్యోత్సాహములతో పోరినందుకయి క్రాస్ ఆఫ్ ది లీజియన్ ఆఫ్ ఆనర్ అను గౌరవమును నొసంగి సన్మానించిరి.

యుద్ధస్థితి

డినాంటుయుద్ధమునాటికి బెల్జియములో స్థితి యీవిధముగా నుండెను:— లీజ్ కోటలుకొన్ని శత్రువుల వశమింకను కాలేదు. నామూరుమీఁద జర్మనులు వెడలలేదు. మ్యూజునదీప్రాంతమున ఫ్రెంచివారిప్పుడే చూపిన సాహసమును బట్టి గొప్పగా సహాయులగుదురను నమ్మకము కలిగినది. ఆంట్వెర్పు అభేద్యమయిన దుర్గముగా బరిగ్రహింపఁబడుచుండెను. ఒకవేళ జర్మనులు ఈ కోటను సమీపించినను కాలువలను తెరచి నీళ్లలో ముంచివేయవచ్చు నను ధైర్యము బెల్జియనుల కుండెను. బ్రసెల్సుముఖ్యపట్టణము కోటలను గలదికాకపోయినను, దానికిని శత్రుసేనకును మధ్య, బెల్జియను సేనలో నతిపరాక్రమవంతమయిన పటాలము లున్నవి. ఇంగ్లీషువారును బెల్జియనులకు సహాయము చేయుటకు వచ్చుచున్నారు. కాని తత్కాలము జర్మనుల ఉగ్రము ఆపఁబడినను అనేక లక్షల సైన్యమును దొర్లించఁగల శక్తి వారికి గలదని బెల్జియనులు చక్కఁగా గుర్తించియుండిరి.

జర్మనుల విజృంభణము

మ్యూజునదిని నూతనసేనలతో హ్యూవద్దదాటి లీజు, నామూరులకు మధ్యనున్న బెల్జియను అశ్వసేనను పారదోలి 2 లక్షలమంది జర్మను సైనికులు పశ్చిమమున బ్రుసెల్సు ముఖ్యపట్టణమును పట్టుటకయి చనుచుండిరి. జర్మనుసమూహములముందు నిలువఁజాలక అతిపరాక్రమముతో బోరినను, బెల్జియనులు వెనుకకు తగ్గిపోయిరి. గీటు బెట్టువద్దను, టూడింజక్ వద్దను అశ్వసైనికులకు పోరు జరిగెను. రణరంగము ఆరుమైళ్ల పొడవుండెను. కాని శత్రుసేన అత్యధికమగుటవలన బెల్జియనులు చాల సేపు పోరి, గొప్పనష్టమును గలిగించి మరింత వెనుకకు తగ్గిరి. తరువాత డీస్టు, ఏర్ షాట్, టర్లిమాంట్, లొవేన్




పట్టణముల మీఁదికి ఎడతెగక జర్మను ఫిరంగులు ధారవోసెను. లీగ్ మాంటు ౖబ్రసెల్సునకు 28 మైళ్లు దూరముండేకలదు. ఇచ్చట ఘోరమయిన యుద్ధము జరిగెను. మంగళవారమునాఁటి రాత్రి ఎనిమిది గంటలకు నిప్పంటుకొని తీక్ష్ణముగాఁ బోరాడెను, ఒక్కగంట మాత్రము విశ్రాంతి యుండెను. అనేక గ్రామములు చుట్టు ప్రక్కల తగులఁబడెను. కాని యుద్ధము జరుగుచునే యుండెను. మరునాఁడు బెల్జియనులు లౌవేన్ నగరము కడకును పోయిపోయి అచ్చట యుద్ధమున కుపక్రమించిరి. ఈ యుద్ధములో మూఁడవ బెల్జియము సేన 600 మంది దిగువ తీరుల ఫలితము ప్రఖ్యాతిని గడించిరి. ఈ గుఱ్ఱపుదళము 10000 జర్మను కాల్బలము మీఁద దుమికి సెక్కునంపలను చంపిన తరువాత ఏనుగుల గుప్ప మిగిలిన వారందరును వీరస్వర్గమున కేఁగిరి.

ఆరాత్రి సెక్కునుండి జనులు దిక్కులేక బ్రుసెల్సు నగరము నకుఁ బోవ మొదలిడిరి. బెల్జియము రాజు ఆల్బర్టుగారు ఒక్క అంగరక్షకునితో నొక మోటారుబండి నెక్కి సెక్కుతావుల దిరుగుచు జనులకు ధైర్యమును బురికొల్పుచు, సైన్యము ప్రాణముండుదాఁకను పోరాడునట్లు చేయుచుండిరి. ఒక సైనికుఁడు శ్రీవారిని "మహారాజా" అని సంబోధించగా వాని చేతిని బట్టుకొని చిఱునవ్వు నవ్వుచు నన్నట్లు పిలువకుము. మన మందఱము ఇప్పుడు చెలికాండ్రము. నన్ను "ఆల్బర్టు అని పిలువుము" అని శ్రీవారనిన మాటలు దేశమంతట నెట్లో తెలిసి వారియందు ప్రజలకున్న

ప్రేమ మరింత వృద్ధిఁబొందెను. లెఫ్టినెంటు హెన్నెకార్టు అను నతఁడు ఫిరంగులతో సమర్పఁబడిన తన మోటారుబండిని ప్రతియుదయము నొక్క జర్మను సైనికులను వెంటాడుటకయి బయలుదేరి సుమారు తొంబది మందిని నొక్కఁడే చంపుట సుప్రసిద్ధము.

ఆల్సేస్ లోరైన్

ఫ్రాన్సుమీఁది దాడివెడలుటకు జర్మనులకు రెండు మార్గములు కలవు. మొదటి మార్గము ఉత్తరమున బెల్జియము, లక్సెంబర్గు లను, దక్షిణమున స్విట్జర్లండును మధ్య ఫ్రెంచి-జర్మనీవారి సరిహద్దుగానున్న రెండువందల మయిళ్ల పొడుగుభూమి. రెండవమార్గము బెల్జియములో ప్రవేశించి ఉత్తర ఫ్రాంసు నాక్రమించుకొనుట. కాని రెండవ మార్గమున మయిళ్ల సరిహద్దులలో ప్రతి ముప్పది మయిళ్లకును అత్యంత బలముగా కోటలను ఫ్రెంచివారు కట్టిరి. ఈకోటలలో వర్డన్, టూల్, ఎపినాల్, బెల్ఫోర్టు అనునవి ఒకటిక్రింద నొకటి గలవు. వీనిలో 10 లక్షల సైన్యము సకల యుద్ధపరికరములతో జర్మను లెత్తి వచ్చినయెడల ఎదిరించుటకయి సర్వసిద్ధముగా నుంచఁబడెను. ఒక కోటకును మరియొక కోటకును మధ్యనున్న స్థలములో జర్మనులు పోవుటకు వీలులేనంత దూరము పోఁగల ఫిరంగు లుంచబడినవి. ఇచ్చట



ఫ్రెంచి, జర్మను సరిహద్దులు. వానియందలి కోటలు

మ్యూజూనదిని దాటుట మరియొక పెద్దయిబ్బంది. దేశప్రకృతి దండెత్తివచ్చు సైన్యమునకు గొప్ప ఆటంకములను గలిగించుచుండెను. ఈ పేజిలోని మ్యాపులో జర్మను ఫ్రాంసు సరిహద్దులు, వానియందు గల కోటలు, ఆల్సేస్ లోరైన్ రాష్ట్రములు చూడనగును. ఈ మార్గమును బట్టిన యెడల మృత్యువు నోట బడుటయేయని బెల్జియము త్రోవను బోవుటకయి జర్మనులు నిశ్చయించిరి. బెల్జియమునకును ఫ్రాన్సునకును మధ్యనున్న సరిహద్దులలో కోటలు గట్టబడలేదు. కారణము శత్రువులుయుండుదురుగా బెల్జియమువారి నోడించుచు అనాయాసముగా ముందు నడచియు, ఇంగ్లాండు ఫ్రెంచి సైన్యములను నష్టము చేయుటకయి కాలముండదనియు ఫ్రెంచి ఇంజనీయరులు తలంచుటయే. అదిగాక బెల్జియముమీందనెవరును పడకూడదని యొడంబడిక జర్మను ప్రభుత్వమువారి సంతకముతోగూడ నుండెనుగదా. ఈ యొడంబడికనే పనికిమాలిన కాగితమని జర్మను ముఖ్యమంత్రి గారు త్రోసివేసిరి.

44 సం.ల క్రిందట ఫ్రెంచివారి నోడించి, ప్యారిసును పట్టుకొని, గొప్పకప్పమును గొని, ఆల్సేస్ లోరైన్ జిల్లాలను జర్మనులు ఫ్రెంచివారివద్దనుండి తీసికొనిరి. కాని ప్రజల సానుభూతియు, ప్రేమయు ఫ్రెంచివారి మీందనే చెదరకుండ నుండెను. వీరిని జర్మనులనుగా జేయుటకు జర్మను ప్రభుత్వమువారు చేసిన ప్రయత్నములు బాగుగా ఫలింపలేదు. ఈ జిల్లాలను తిరిగి సంపాదించుటకంటె రఘువు కేతోటపగమానదిశేదని ఈ యాగఱతాబ్దమునుండియు ఫ్రెంచివారు తలంచుచునే యున్నారు. అందుచే యుద్ధము ప్రారంభము కాంగానే ఫ్రెంచి సేన ఈ జిల్లాలలోనికి ఆగస్టు 7 వ తేది శుక్రవారము నాడు పంపబడెను. జనుల యానందమునకు మితిలేదు. ఆపాలగోషాలము ఫ్రెంచి సైన్యమును జూచినప్పుడు వెక్కి వెక్కి యేడ్చిరి. ఫ్రెంచివారికి సకల సన్మానములను జేసిరి. కాని పంపబడిన సైన్యము చాలదు. 6000లకు మించియుండదు. వీరు 8000 ప్రజలు గల ఆల్టుకిర్కుకు వెళ్లిరి. అచ్చటనున్న జర్మనులు 7000 మంది సైన్యముతో పోరాడిరి. ఫ్రెంచిసైన్యమును ఆపుచేయుటకు నానాయుక్తులను జేయుచున్నారు. జర్మనులకు విమానముల యుద్ధమునకు కావలసిన ఆకాశపు ఓడలను గూడ తెచ్చిరి. కాని అచ్చట ఆకాశముననెగురు శత్రుసేనలను గనిపెట్టుటకు కనుగొనుటకును గాల్చుటకయి గురిపెట్టి గుండుల వర్షము కురిపించుచున్న దొక ఆకాశవిమానము చాల సహాయము చేసెను. ఈ విమానమును గురిపెట్టి జర్మనులు కాల్చిరి. అది క్రిందికి ఒరిగినను తిరిగి నాకసమున కెగురం గలిగి తప్పించుకొని బెల్ఫోర్టుకు సురక్షితముగా జేరెను. జర్మను లప్పుడు వెనుకకు తగ్గిరి. మరునాడు ఫ్రెంచిసేన మార్గమధ్యమందున్న కొద్దిపాటి జర్మను సేనల నోడించుచు సాయంకాలము పదింటి లకు ముల్హౌసు పట్టణమును జేరినది. కాని ముల్హౌసులో ప్రవేశించిన ఫ్రెంచిసేన స్వల్పకాలము గుటకలలన న్యూబ్రెయిసాక్ కోటలనుండి వచ్చిన జర్మను సేన మరునాడు రాత్రి వారిని నగరము విడిచిపోవునట్లు చేసెను.



ఆల్సు కొండలలో ఫ్రెంచి సైనికులు జర్మనులను బల్లెములతో బొడుచుట



ఆల్టుకిర్కువద్ద ఫ్రెంచి విమానము శత్రువులుండు స్థలములకు జూపుటకయి యెగురుట

వోస్‌జస్ ప్రాంతమున నయిదుదినములు ఫ్రెంచివారు పోరి ఆల్సేసు మాగాణములకు మార్గములగు కనుమల నన్నింటిని పట్టుకొనిరి. ఫ్రెంచిసైన్యముల వెనుకభాగముమీఁదపడినయెడల ఆల్సేసును వదలునట్లు చేయవచ్చునని తలంచి మేజ్‌కోటను పట్టుకొనుటకయి జర్మనులు సేనను బంపిరి. ఒథయిన్ నదివద్ద జర్మనులు ఫ్రెంచివారిని పరాజితులనుగా జేసి కనుమలనుండి తరిమిరి. క్రొత్తసైన్యమువచ్చుట వలన మరునాడే ఫ్రెంచివారు యుద్ధమునకు గడంగి జర్మనులను పూర్తిగానోడించి 1000 మంది ఖయిదీలను పట్టుకొనిరి. ఆగస్టు 12 మొదలు 14 వఱకును శాల్మంటు, సైరే, ఆవ్రికోర్టులవద్ద తీక్ష్ణమయినపోరు జరిగెను. ఇచ్చట జర్మను లోడిపోయిరి. వోస్‌జస్ మార్గములన్నియు ఫ్రెంచివారికి తిరిగి వశమయ్యెను. పిదప సైన్యమును తిరిగి ఆల్సేసునకు జనరల్ పా గారి యధ్యక్షతక్రింద పంపిరి. బెల్ఫోర్టునుండి వెడలి, థాన్‌నుండి 14-వ ఆగస్టున జర్మనులను పారదోలి మల్హౌసునకు 12 మైళ్లలోనున్న థర్ గ్రామము నీయన పట్టుకొనెను. మరునాడు డన్నిమేరి గ్రామము వశమయ్యెను. కొన్నిదినములీప్రాంత్యమున అటు నిటు జయము సమకూరుచు వచ్చెను. తరువాత డోర్నాకువద్ద జర్మనుల నోడించి పా గారు 24 ఫిరంగులను పట్టుకొనిరి. ఈ జయమువలన ఫ్రెంచివారు బెల్ఫోర్టుమొదలు కొల్మరువఱకు దేశము వశము చేసికొనిరి. మల్హౌసు రెండవపర్యాయము ఫ్రెంచివారికి లభించెను. ఆగస్టు 18 వఱకు జరిగినపోరులో ఆల్సేసు కున్న కనుమమార్గములును, ఉత్తర ఆల్సేసును ఫ్రెంచివారివశ మయినవని చెప్పవచ్చును. మున్ముందు జర్మను లెంతగొప్పసైన్యమును బంపి ఆల్సేసునెట్లు తిరిగి వశముచేసికొనినదియు చూడగలము.

సముద్రయుద్ధ ప్రారంభము

ఈ మహాసంగ్రామము ప్రారంభము కాకముందు మూఁడుసంవత్సరములనుండియు సముద్రయుద్ధాంగమంత్రియగు విన్‌స్టన్ చర్చిలు గారి యాధ్యక్ష్యముక్రింద బ్రిటిషు యుద్ధనావ లధికముగా నిర్మింపబడుటయే కాక ఏక్షణమందు యుద్ధము ప్రాప్తించిన ఆక్షణమందు సిద్ధముగా నుండునట్లొనరింపఁబడినవి. జర్మను యుద్ధనావలాకస్మికముగా వచ్చి పడకుండుటకయి యన్నిప్రయత్నములును చేయబడెను. యుద్ధము ప్రకటింపఁబడగానే ఈశాఖయందు దెబ్బతీయుటకును, ఆలస్యమునకును అవకాశము లేకుండెను. జర్మనునావలు ఇంగ్లీషురేవులలోగాని అట్లాంటిక్ సముద్రములోగాని ప్రవేశించుటకున్న మార్గములన్నియు మూయబడెను. వయస్సునుబట్టి చిన్నవాఁడయినను బుద్ధిసామర్థ్యమునందు నిరుపమానుఁడగు సర్ జాన్ జెల్లికో గారు సర్వసేనాధిపతిగా నియోగింపఁబడిరి. ఆయన బాల్యసహాధ్యాయుఁడును ప్రియమిత్రుఁడును నగు రేర్ అడ్మిరల్ మూరస్ గారు ముఖ్యసహాయులలో మొదటివాఁడు నేర్పఱుపఁబడియెను.

వర్తక మార్గములు

ఉత్తరసముద్రమునందు నావలను బ్రిటిషుద్వీపములను గాపాడుటకయి చక్కఁగా నియమించిన తరువాత భోజనపదార్థములును, ఇతరసామగ్రియు, పరదేశములనుండి రావలసిన వర్తకమార్గములను కాపాడవలసిన పనిని అడ్మిరల్టీ (నౌకాంగశాఖ) వారు పెట్టుకొనిరి. ఇంగ్లీషువారి వర్తకనావలను ముంచుటకయి పంపబడిన జర్మను క్రూయిజర్లు బ్రెస్లా, గోబెన్ అనునవి మధ్యధరాసముద్రములోను, డ్రెస్‌డన్ కార్లస్రూ అనునవి అట్లాంటిక్ మహాసముద్రములోను దిరుగుచుండెను. వీనిని ముంచుటకయి పెక్కుక్రూయిజర్లు పంపబడినవి. చైనాలోని కియోఛావుహార్బరులోనున్న స్కార్నహార్స్టు, నైసినౌ, ఎమ్డెన్ న్యూరెన్‌బర్గు క్రూయిజరులు తప్పించుకొని పారిపోకుండను, ఒకవేళ పారిపోయినను వానిని పట్టుకొని నోడించుటకును త్రయంపుయుద్ధనావయు, రెండు ఆర్మర్డు క్రూయిజరులు, రెండు లయిటు క్రూయిజరులు, అనేకములయిన టార్పిడో బోటులు, రెండు సబ్మెరయినులు, ఆస్ట్రేలియావారి హాటిల్ క్రూయిజరు, ఆస్ట్రేలియను లయిటుక్రూయిజరులు మొదలగునవి సిస్లీయందు నిలిచియు, వాని వెనుక అత్యంతపరాక్రమవంత మయిన యాహాను యుద్ధనావలన్నియు సముద్రములను గాచుటకయి యుండెను. ఇంగ్లీషు యుద్ధనావలన్నియు ఉత్తర సముద్రమును, ఫ్రాన్సునుత్తర దిశను గాపాడుటకయి యుండుటచే, ఫ్రెంచినౌకలన్నియు మధ్యధరాసముద్రమును గాచుటకును, ఆస్ట్రియానావలు ఏడ్రియాటిక్ సముద్రమును వదలి మధ్యధరాసముద్రములో ప్రవేశింపకుండ కాపలాయుండుటకును నిర్ణయింపఁబడెను. రష్యావారికి బాల్టికుసముద్రములోనున్న 4 యుద్ధనావలు, 1 ఆర్మర్డుక్రూయిజరు, కొన్ని చిన్న క్రూయిజరులు డిస్ట్రాయరులు, సబ్మెరయినులు, అవసరమయినప్పుడు జర్మనులకు తొందర కలిగించుటకున్నవి. మిత్రమండలివారికున్న ఇంత నౌకాబలము నుండు, జర్మను, ఆస్ట్రియనుల కెంత బలము గలదో యీక్రింద వివరింపఁబడినవి.


వివరము	ఇంగ్లండు	ఫ్రాన్సు	రష్యా	మొత్తము	జర్మని	ఆస్ట్రియా	మొత్తము
(1) డ్రెడ్నాటులు	22	10	...	32	18	8	16
(2) బేటిల్ క్రూయిజర్లు	10	...	...	10	4	...	4
(3) డ్రెడ్‌నాటులు కాని యుద్ధ నావలు	38	13	10	61	22	12	34
(4) ఆర్మర్డు క్రూయిజర్లు	47	27	12	86	9	2	11
(5) లైట్ క్రూయిజర్లు	66	8	2	76	45	11	56
(6) డిస్ట్రాయర్లు	202	80	95	377	133	15	148
(7) టార్పెడోబోట్లు	106	153	25	284	80	58	138
(8) సబ్మెరయినులు	70	50	25	145	24	6	30
మిత్రమండలివారివి అన్నియు గలపి 1071					శత్రువులవి మొత్తము 487		

ఇంక ఫిరంగులమాట విచారించెదమనిన 3.5 ఇంచి ఫిరంగులు ఇంగ్లీషు యుద్ధనావలలో 188 గలవు. ఈ శ్రేష్ఠమయిన ఫిరంగులు ఇంకొకరికి లేవు. 12 ఇంచి ఫిరంగులు మిత్రమండలికి 500 లును, శత్రుమండలికి 168 యు గలవు. 11 ఇంచి ఫిరంగులు శత్రువులకు 90 ఎక్కువగా గలవు. 4.7 యించి ఫిరంగులు, 4 ఇంచివి, 3.9 ఇంచివి మిత్రమండలివారికి 302 అధికముగా గలవు. 65 ఇంచి, 6 ఇంచి 5.5 ఇంచి ఫిరంగులు శత్రుమండలికి 110 హెచ్చుగా నున్నవి. ఇటలీగూడ యుద్ధములో దిగుటవలన మిత్రమండలియొక్క బలము మిక్కుటమయినదని వ్రాయనవసరము లేదు.

యుద్ధము ప్రకటింపబడిన పదిదినములలో జర్మనుపతాకను సెగురవేయుచున్న సముద్రమునీద నున్న నావలన్నియు ఇంగ్లీషు యుద్ధనావలచే ఒక్క ఫిరంగికాల్పబడకయే పట్టుకొనబడెను. ఈపది దినములోనే జర్మనీవారి ఎగుమతి వ్యాపారము అంతరించెను. కొన్ని జర్మనువ్యాపారనావలు తటస్థదేశముల నౌకాశ్రయములకు బరుగెత్తి శరణుజొచ్చెను. జర్మనీవారికున్న నౌకల మొత్తము 100 టన్నులకు మించినవి 2090. ఇంగ్లీషువారివలన పట్టుకొనబడినవి 129. జర్మను రేవులలో నున్నవి 738. బాల్టికు, నల్లసముద్రములలో నుంచబడినవి 71. మిత్రమండలివారి రేవులలో నున్నవి 166. తటస్థదేశపు రేవులలో శరణుజొచ్చినవి 646. లెక్కకురాకుండ 500 టన్నులకు పైగానున్న నౌకలు 125. లెక్క తేలని చేపలబోట్లు 353. చిన్న పడవలు మాయమయినవి 381. జర్మనీవారి క్రెసెస్ డెర్ క్రూయిజరు ఆగస్టు 5-వ తేదిన లూసిటానియను నావను ముంచ జూచెను గాని యది చిక్కలేదు. ఈలూసిటానియాయే తరువాత ఈసంవత్సరము మే నెలలో సబ్మెరయినుకలన ముంచివేయబడినది. లూసిటానియాకు సోదరనౌకయగు మారిటానియాయు కాల్పుచు క్రూయిజరు అట్లాంటిక్ సముద్రములో పట్టుకొన జూచెను గాని ఎసెక్సుక్రూయిజరు వచ్చి దానిని రక్షించెను. ఆగస్టు


అమెరికా సంయుక్తరాష్ట్రములకు రాజధానియగు న్యూయార్కులోని హడ్సనునదిలో
శరణుజొచ్చిన జర్మను వ్యాపారనావలు

5-వ తేదిని సముద్రములో గనులను విచ్చలవిడిగా వెదజల్లుచున్న జర్మనువారి కోనిగిన్ లూయి యను నావను అంఫియన్ అను ఇంగ్లీషు లైటుక్రూయిజరు ముంచివేసెను. కాని అంఫియన్ యుద్ధనౌకయు మరు నాడుదయమున కోనిగిన్ లూయి వెదజల్లిన మందుగని యొకటి తగిలి మునిగిపోయెను. ఇందలి నావికులలో 139 మంది తప్ప తక్కినవారు కాపాడబడిరి. ఆగస్టునెలయంతయు జర్మనుయుద్ధనావలు బయలు దేరి యుద్ధమునకు వచ్చునేమోయని ఆంగ్లనౌకలు నోరుతెరచుకొని యుండెను. కాని యొక జర్మను అడ్మిరలు జర్మను యుద్ధనావ లెందువలన బోరాడవో కారణములనిట్లొక యుపన్యాసమునందు దెలిసెను. "మనము హోరాహోరిగా ఇంగ్లీషువారితో సముద్రముమీద బోరితిమేని యోడిపోవుదుమనుట నిక్కువము. పోయిన నావలకు బదులుగా క్రొత్తనావలను కట్టుటకును, అవి ఈయుద్ధమునకు పనికివచ్చుననుటకును, వీలు ఎంతమాత్రమును లేదు. సముద్రయుద్ధములో తక్కువ బలముగల మనము ఓడిపోతిమేని మన సముద్రతీరమంతయు శత్రువులచేత ధ్వంసము చేయబడి జర్మనుభూమిపయిని మనశత్రువులు దిగి యుద్ధము చేయుట కవకాశము సమకూరును. మన యుద్ధనావలను కదల్పకుండ కాపాడుకొంటిమేని సంధి జరుగునప్పుడు మనమాటలు ఆదరముతో ఆలకింపబడును. మన మప్పుడు బలహీనులముగా పలుక వలసిన యవసరముండదు." ఇందువలన సముద్రయుద్ధమునకు జర్మనులు దిగక సబ్మెరయినులచేత హానిని కలిగింప వలయునని తలపెట్టియున్నారు. ఆగస్టు 11-వ తేదిన జర్మనుసబ్మెరయినులు బ్రిటిషు క్రూయిజరగు బర్మింఘమును టార్పిడో వేసి ముంచుటకయి రాగా ఈ యుద్ధనావయు, కొన్ని బ్రిటిషుడిస్ట్రాయరులును వానికి సత్వము కలుగచేసి తరిమివేసెను. ఈరోజుననే జర్మనుసబ్మెరయిను 15 యను నెంబరుగలదానిని బర్మింఘము క్రూయిజరే సముద్రములో ముంచివేసెను.



గనులు:—300 మొదలు 1000 [illegible] బరువుగల తుపాకి మందుతోను [illegible] ప్రేలుడుపదార్థములతోను జేయబడును. [illegible] పై భాగమునకు 9 లేక 10 అడుగుల లోతున నిలుకడగ నిలిచియుండును. ఆమార్గమున ప్రయాణము చేయు [illegible] నావకు తగులగానే గంధకద్రావకము యున్న యొకగొట్టము పగిలి లోపలనున్న ప్రేలుడువస్తువగు క్లోరేట్ ఆఫ్ పొటాషియము [illegible] లోపలనున్న [illegible] పదార్థములకు నయితము నిప్పంటించి పిడుగువంటి ధ్వనితో నావను బ్రద్దలుచేయును. [illegible] పెట్టబడు గనులు [illegible] గలవు. పెట్టె [illegible] గనియొక్క శత్రునావ రాగానే చూచి ఒడ్డునుండి విద్యుచ్ఛక్తితో గనిని ప్రేల్చి నావను ముంచుదురు.


ఎ. (క) [illegible] పడవనుండి [illegible] లోపలి [illegible] చూపుచున్నది. (ఖ) క్రిందనున్న బరువు గలగ లంగరు పెట్టె క్రిందికి జారును. (గ) [illegible] నీటి [illegible] తేలను చేయుట. (ఘ) లంగరు పెట్టెపైభాగముకలన బరువు బలముతగ్గి మైను నీటి క్రిందికి జారుట.


[illegible] నావ మైనుకు [illegible] ప్రేలు [illegible] చూపు [illegible]. [రెండవ విధమైన మైను] బి. (గ) జీలగబెండులవలన నీటియందు తేలు [illegible] చేయబడును. (జ) మైనులందు [illegible] త్రాడు. (ఠ) త్రాడను [illegible] బరువు. (ద) మైనును తేలనిచ్చెడి పెట్టె. (బ) మైను [illegible] మైనులందు నావలు త్రాడును [illegible] మైను ప్రేలి నావను ముంచును.


1 కేపు. 5 మైనుకు కట్టిన త్రాడు. 8 లంగరు పెట్టె. 10 నీటియడుగున [illegible] మైనుయుండవలయునో [నిర్ణయించెడి త్రాడు.


2 ప్రేల్చు [illegible] 6 తేలుటకై గాలి నింపిన పెట్టె. 11 మైనురూపము.

3 పొడిచెడి మేకు. 7 మొదట పొగగొట్టమునకు తగిలెడి [illegible]. 9 బరువు. 12 త్రాడుచుట్టిన గిలక బి. మైనును ప్రేలాడదీయుటకు [illegible]









పొగయోడలపైన మైనులు నీటిలో వేయుటకు పూర్వము ప్రేలాడుచుండెడి విధము.	మైను నీటియందు నిలిచియుండునది.	మేకు ఊడి (ము) యందు గనుపరచిన గీనుల అడుగుముట్టి నిలుబడగా తిరుగుట.	ఊడిపోయిన మేకు ప్రేల్చుటవలన మైను ప్రేలి యోడలను ముంచును.



రుష్యా రణరంగమున ప్రవేశించుట

యుద్ధమునకు కొంతకాలమునకుపూర్వము రష్యాదేశ మశాంతి భూయిష్ఠముగ నుండెను. పరిశ్రమలవలన జీవించువారు సమ్మెకట్టులు కట్టి నానాయల్లరులు సేయుచుండిరి. "వీరా జర్మను యాక్షౌహిణుల నెదిరింపగలట్టివారు!" అని జర్మనులు నవ్వుచుండిరి. కాని యుద్ధమశాంతిని రాజభక్తిగా మార్చివేసెను. తమ 'చిన్నితమ్ములగు' సర్వియనులను ఆస్ట్రియా దురాక్రమునుండి కాపాడుటకయి, రష్యను భల్లూకము కత్తిని దూసెను. రష్యా ప్రభుత్వము యెడ అపనమ్మకము కలిగియున్న పోలండులకు స్వరాజ్య వాగ్దానములు చేసియు, ఫిన్లండు ప్రజలకు స్వపరిపాలన నొసంగెదనని ప్రకటించియు, ఆస్ట్రియాలోని భాగమగు గలీషియాలోని స్వజాతివారగు స్లావులకు నొసంగెదనని స్వాతంత్ర్యాభ్యుదయమును గోరుదని యుత్సాహపఱచియు, రష్యాలోని యూదులను తృప్తిపఱచియు, వారి కట్టిన పన్నులను లేకుండ చేసెను, గను సామ్రాజ్యమంతటను బాగుగాను దేశభక్తి నటించునట్లుగా బురికొల్పిరి. జూలయి 28-వ తేది యుద్ధము ప్రారంభమయినది. 2 వ ఆగస్టున కిప్పుడే కొంత రష్యనుసేన జర్మనీలో ముఖ్యరాజ్యమగు ప్రష్యా సరిహద్దులలో ప్రవేశించెను. ఇంతకుముందు స్వల్పముగు రష్యా నావికబలమును జర్మని ఫిన్లండును గల్ఫునందు మాసివేసి ఆలాండు ద్వీపములను వశముజేసికొనియెను. రష్యామీద నేల యుద్ధమునకు జర్మని 15 లక్షల సైన్యమును సిద్ధముగా నుంచినది. రక్షణములేని సరిహద్దులలోని అనేకమగు రష్యాగ్రామములను ముందుగా జర్మనులు తగులబెట్టి ప్రజలను నానాకష్టములపాలు సేసిరి. ఈ యుద్ధములో మొట్ట

మొదటి 15 దినములును చిన్న చిన్న పోరాటములతో సరిపోయినది. తూర్పుప్రష్యాలో ముఖ్యపట్టణములలో నొక్కటియగు ఇట్కూనెన్‌ను రష్యావారు పట్టుకొనిరి. జర్మనులు వారము దినములు భగీరథ ప్రయత్నములను పట్టణమును తిరిగి సంపాదించుటకయి చేసిరిగాని జయింపలేదు.

రష్యా యుద్ధభూమికి 80 లక్షలసైన్యమును సిద్ధముచేయుచున్నదియను వార్తను విని గ్రహించి, ఇంగ్లీషువారికి గలిగిన యానందమింతంతకాదు. బెల్జియముదేశములో సైన్యబాహుళ్యముగలదై యిష్టమువచ్చినట్లు విజృంభించుచున్న జర్మనీ వెనుకభాగమును రష్యా తాఁకుట మిత్రమండలికి పశ్చిమ రంగమున నెంతో సహాయకారియని తలంపబడెను. మహాప్రభు నికోలస్‌గారి సైన్యాధిపత్యముక్రింద ఒక సైన్యము గలీషియామీఁదికిని, సరి యొకసైన్యములో సగము విల్నా నుండియు, రెండవసగము వార్సానుండియు తూర్పుప్రష్యామీఁదికిని వెడలెను. ఈప్రయత్నములు కన్నింటికిని ఒక్కనెల పట్టినది. ఈ రెండవసైన్యముమీఁద గూటో, బాజోరస్, కైబేకిలోనులవద్ద జర్మనులుపోరాడి దెబ్బలుతినిపారిపోయిరి. స్టాల్లుపోనెన్ వద్దజరిగిన యుద్ధము తూర్పురంగమున జరిగినవానిలో మొట్టమొదటి గొప్పయుద్ధమని చెప్పవచ్చును. ఇచ్చటజర్మనులు రష్యావారితో కడు తెంపుతో పోరాడిరి. వెనుకభాగమునుండి వార్సామీఁదుగా వచ్చుచున్న సైన్యము సైతము జర్మనులనిచ్చటముట్టడించెను. జర్మను సేనాధిపతి కిచ్చట నేమియు తోఁపలేదు. అతని పన్నుగడలన్నియు మంటఁగలిసెను. తన ప్రక్కన చచ్చిన జనులను పూడ్చిపెట్టుటకయిన కొంతకాల మొసంగవలసినదని రష్యా సేనానినడుగగా నాయన ఒప్పుకొనలేదు. జర్మనులు రెండు సైన్యములమధ్య ఆరుదినములు పోరి పూర్తిగా నోడిపోయి పరుగెత్తిరి. గంబిన్నెను అను మరియొక ప్రదేశమున జర్మనులుమంచి అనుకూలమయిన స్థలమునుండిపోరినను, జయింపజాలకపోయిరి. ఈ యుద్ధములో రుష్యాలోని గొప్పకుటుంబములకు జెందినయావనులును రుష్యాపార్లమెంటు అగు డ్యూమాసభ్యులును, సాధారణ సైనికులవలె పోరి తమ మాతృదేశచారిత్రమునకు గీర్తి దెచ్చిరి. ఇచ్చటనుండి ఇన్‌స్టర్‌బర్గ్, కోనిగ్సుబర్గ్, అలెన్‌స్టైన్ మున్నగుసుప్రసిద్ధ దుర్గములను 100 మైళ్లు రణరంగమునుండి నడచుచు, పట్టుకొనుటకయి రుష్యనులు పెద్ద సైన్యములను దెప్పించుకొనిరి. జర్మనులకును కావలసినంత సహాయముపంపబడెను. నీడెంబర్గ్, విల్లెన్‌బర్గ్, ఆర్టెల్సుబర్గ్‌కోటలు తరువాత రష్యనుల వశమయ్యెను.

ఆస్ట్రియామీఁద దాడి

పెక్కువందల మైళ్ల సరిహద్దులు రుష్యాకుండుటవలన ఎచ్చటనయినను కొద్దిపాటి యల్లరులు కలిగించుటకు శత్రువులకు సులభము. ఒక ఆస్ట్రియను గుఱ్ఱపుదళము నిరాటంకముగా లెంబర్గ్ మీఁది కరిగెను. వారు బైలోగాగాజ్ పట్టణము వఱకు వెళ్లి దోఁచుకొని వచ్చుచుండగా లూబిన్ గవర్నరుగారు 5000 కోసక్కు అశ్వసైనికులను ఒక నదీతీరమునందు దిట్టముగా గడ్డిపెరిఁగినచోట దాచియుంచిరి. లూబ్లిన్ ప్రాంతమున ఆస్ట్రియను గుఱ్ఱపుదళమును భస్మముజేసిన కోసక్కు అశ్వసైనికులు ఆస్ట్రియనులు సామీప్యమునకు రాగానే ఆకస్మికముగా వారిమీఁద పడి అందరిని బురదలో త్రొక్కివేసిరి. ఈసేనలోనున్న ఒక్క ఆస్ట్రియనయినను స్వదేశమును తిరిగి చూడలేదు. గలీషియామీఁదికి పంపబడిన రష్యనుసేన చాలపట్టణములను బట్టుకొనెను. బుకోవినాయను రాష్ట్రములోని ప్రజలు రష్యనులకాహ్వాన మొసంగి తమ రక్షకులని వారిని మన్నించిరి. ఆస్ట్రియను దేశములోని గంబిన్నెన్ మెర్కెనెన్ కోవల్లెన్, లైక్ మొదలగు తావులు రష్యనులచేతిలో బడెను. ఈయుద్ధములో రష్యనులు 240 మైళ్ల పొడవునన్న రణరంగమునందు పోరుచుండిరి.



లూబ్లిన్‌ప్రాంతమున ఆస్ట్రియను గుఱ్ఱపుదళమును భస్మముచేసిన కోసక్కు అశ్వసైనికులు

రష్యనుభూమిలో ప్రవేశించిన జర్మనులు రష్యను పోలండులోని కలీష్ అను కోటను బట్టుకొని డంబ్రోవ అను జిల్లానంతయు నాక్రమించి, ఈజిల్లా గనులతోనిండినదగుటచేత, తమకు వీలయినంత బొగ్గును జర్మనీకి నెగుమతి చేసిరి. ఈ కలీషునగరపు ప్రజలను లెస్సగా హింసించిరఁట. ఈనగరముమీఁద 50,000 రూబులు అపరాధము విధింపబడెను. ఈ క్రూరకృత్య చారిత్రమును వినిన రష్యనులు రోషావేశులయి మరింత దృఢముగా బోరుటకు సంకల్పించుకొని యుండిరి.

GRAND DUKE NICHOLAS



గ్రాండ్‌డ్యూక్ నికోలస్. రుష్యా సర్వసేనాధిపతి

GENERAL IVANOFF



జనరల్ ఇవనోఫ్. రుష్యా నైఋతి సేనాధ్యక్షుడు

GENERAL RENNENKAMPH



జనరలు రెన్నెన్‌కాంఫ్

GENERAL SAMSONOFF




కీర్తిశేషుడయిన జనరలు సాంసనోఫ్

M. SOZONOFF



రుష్యా విదేశాంగ మంత్రి ఎం. సోజొనోఫ్

ADMIRAL GEORGEOVITCH



అడ్మిరలు జార్జివిచ్ రుష్యను ముఖ్య నావాంగమంత్రి

KING OF MONTENEGRO



మాంటినీగ్రో రాజు

CROWN PRINCE OF AUSTRIA



ప్రకృతి ఆస్ట్రియా యువరాజు


బ్రుసెల్సులో జర్మనులు ప్రవేశించుట

19-వ ఆగస్టు బుధవారమునాడు లొవెయిను నుండి బెల్జియను సైన్యము మేలిన్సుకు వెళ్లెను. బ్రుసెల్సునగరములో ప్రష్యనులు గురువారమునాడుదయమున బ్రవేశించిరి. ఈ ముఖ్యపట్టణమునకు రక్షణములగు కోటలు లేనందున రాజుగారును మంత్రులును ఇతరముఖ్యోద్యోగులును ఒక రాత్రి రహస్యముగా రయిలుమీద ఆంట్వెర్పు నగరమునకు వెళ్లిపోయిరి. జర్మనుల నెదిరించుటకయి ముఖ్యపట్టణములో నుంచబడిన 20,000 సివిలుగార్డు సైన్యము శత్రువుల బలముముందర ఆగ లేదని వెనుకకు తీసికొనిపోబడెను. జర్మనులతి యాడంబరముతో నగరమును బ్రవేశించి బెల్జియను పతాకముల స్థానములలో జర్మను పతాకములను పాతి, ప్రజలకు భీతి కలుగునట్లనేక దుష్టకార్యములను జేసిరి. ఉద్యానములను ప్రష్యను గుఱ్ఱపు రౌతులు యిద్దరు బెల్జియము సైనికోద్యోగులను తమ కాళ్లకు కట్టుకొని బజారులలో లాగి చేసిన యవమానమును బెల్జియను ప్రజ లెప్పటికిని మఱువజాలరు. పయిగా అగ్నిలో ఆజ్యము పోసినట్లు ఖర్చులకయి 12కోట్ల రూపాయిలను ప్రజలవద్ద వసూలు చేయుటవలన వారికెంత యనురాగము జర్మనులయెడ సంభవించునో వ్రాయవలయునా?

ఇక లొవెయిన్ నగరపు ప్రజలకష్టములును మితిమీరియుండెను. జర్మనులు జయింపబడిన ప్రదేశములోని జనుల నెన్ని విధముల హింసించుటకు మార్గములు కలవో అన్నింటిని ఈ ప్రజలపై నుపయోగపఱచిరి. 25-వ ప్రొడక్ బర్గుపాలను లోకఖ్యాతమును, అమూల్యమునగు లొవెయిన్ పుస్తకాగారమును భస్మముచేసి లోకచరిత్రమునందు శాశ్వతమయిన నపకీర్తి నార్జించిరి. ఈ లొవెయిన్ నగరములోని ప్రధాన భవనములలో హోటల్ డివిల్లి తప్ప తక్కిన వన్నియు జర్మను ఫిరంగుల కాహుతి యాయ్యెను.

నామూరు ముదలు అస్తమించువరకు

బ్రుసెల్సులో కొంత సేనను వదలి మాన్సునను ఛార్లెరాయికిని మధ్యనున్న స్థలముగుండ ఫ్రాన్సుమీద పడవలయునని జర్మనీవారి యుత్నము. ఆగస్టు 23-వ తేదినాటికి 10,000 జర్మను సైన్యము కోభల్బర్గు వద్ద నుంచబడెను. గ్రమ్మాంటు, జొడొగ్నార్జి వద్దకు ఫిరంగి సేన మోటారుబండ్లలో బంపబడెను. నామూరు, ఛార్లెరాయి, మాబ్యూగు వద్దకు రెండు సైన్యములును, బెల్జియనులను ఆంట్వెర్పు వద్ద నాపుటకు మారిన్సు మీదికింకొక సైన్యమును పంపబడెను. వారి నెదిరించుటకయి మిత్రమండలివారి సైన్యములు మూడుండెను. లక్సెంబర్గు నుండ వచ్చుచున్న సైన్యమును ఫ్రెంచి వారెదిరించిరి. లెస్సి, మ్యూజులకు మధ్యనున్న సైన్యముతో తలపడుటకయి రెండవ ఫ్రెంచి సేన ఆర్డెన్సు పరగణాగుండ పంపబడెను.. సాంబ్రె, మూజ్యులకు మధ్యనున్న జర్మనుల కుడిభాగముతో బోరుటకై మూడవ ఫ్రెంచి సైన్యము నడుచుచుండెను. ఈ కడపటి సైన్యముతోనే ఇంగ్లండునుండి వచ్చిన సేనయు కలిసియుండెను.



నామూరు ముట్టడి

14-వ ఆగస్టు తేదిన జర్మనువారి మూడు షెల్లులు నామూరు మీద పడెను. నాలుగవ బెల్జియను డివిజను సేన యుద్ధమునకు కోటను సిద్ధముజేసెను. 13-వ తేదిన బెల్జియము అశ్వదళము జర్మనుల కొంత అశ్వదళము నోడించెను. 21-వ ఆగస్టునాటికి గాని పట్టుదలతో నామూరు ముట్టడింపబడలేదు. శుక్రవారము మొదలు ఆదివారము రాత్రివఱకును ఒక్క నిమిషమయినను ఫిరంగిగుండ్లు కోటలమీదను నగరములోను పడుట ఆగలేదు. కోటలలోని బెల్జియము ఫిరంగులు 8.4 ఇంచివి. జర్మనుల ముట్టడి ఫిరంగుల ముందు ఆగజాలినవి కాదు. మార్చొవ్లెట్టె, ఛాంపియన్, మైజరెట్, అండాట్ ఎమిన్సుకోటలు జర్మనుల బారి కాగజాలకపోయెను. ఈకోటలకు నగరమునుండి క్రొత్తసైన్యము పంపుటకయినను జర్మనులు వీలుకలుగజేయలేదు. కోటలలో మందుగుండు సామాను దాదాపు అయిపోయెను. అప్పు డింకొక మార్గము లేక బెల్జియను సైనికులు నామూరు వదలి వెనుకకు పోయిరి. ఇట్లు పోయిన 26,000 మందిలో 12000 మాత్రమే ఆంట్వెర్పు చేరగలిగిరి. 25-వ ఆగస్టున రాత్రి యొనిమిదిగంటలకు జర్మనులు నామూరు ప్రవేశించిరి.

ఈ నామూరు ఇంతశీఘ్రముగా పడిపోవుట మిత్రమండలికి మహోపకారి యయ్యెను. వీరు తమ యుద్ధవిధానము నంతయు మార్చుకొనవలసివచ్చెను. మ్యూజుమార్గము లన్నియు జర్మనుల వశమయ్యెను.

ఈ కోట పడకుండనున్నచో ప్యారిసు సామీపమునకు సయితము, శత్రువులు వెళ్లుట కవకాశముండ నట్టిది. ఫ్రెంచివారు నామూరును రక్షించుటకయి పంపిన సహాయము ఆలస్యముగా జేరినందున ప్రయోజనము లేకపోయెను.

మాలిన్సు, ఆస్టెండులు జర్మనుల వశమగుట

24-వ తేదిన బెల్జియము సేన ఆంట్వెర్పునువదలి బ్రుసెల్సుకు పడమట 14 మైళ్లలో నున్న లోండర్ జీలు అను చోట మూడు జర్మను డివిజనులతో దలపడెను. జర్మనులు విల్వోర్డి వరకును తరమబడిరి. మను గొత్తుమ వీరు మాలిన్సు కైరిస్తవా గారమును పాడుచేసి పోయిరి. జర్మనులు బ్రుసెల్సునుండి, తిరిగి 40,000 సేనతోవచ్చి బెల్జియనుల నోడించుటచే వారు ఆంట్వెర్పుకు పరుగెత్తిరి. మాలిన్సువద్ద బెల్జియము రాజుయొక్క మోటారుబండి ముందగనే ఒక షెల్లు బ్రద్దలాయెను. దైవవశమున ఆయన కపాయము కలుగ లేదు. బండియొక్క చక్రములు తునక లయినవి. మాలిన్సునుండి జర్మనులు సముద్రతీరమున నున్న ఆస్టెండుకు వెళ్లిరి.

ఇక్కడ కొన్ని వందలు మట్టుకేయున్న బెల్జియము సేన బాగుగా పోరాడెను. ఇంగ్లీషు సముద్ర సేన 7000 ల మంది నేలమీద నావికా ఫిరంగులతో ఆస్టెండులో ప్రవేశించి బెల్జియనులకు చాల సహాయముచేసి ఆనగరమును కొన్ని దినములు కాపాడెను. కాని జర్మనులు అనేక వేలతో వచ్చుటవలన ఇంగ్లీషు నావికలు యోడలెక్కి తరలి పోయిరి. ఆస్టెండు జర్మనుల వశమాయెను.

ఛార్లిరాయి యుద్ధము

ఇప్పటికి ఇంగ్లీషువారి సేనయు ఫ్రెంచివారి సేనయు నధికముగా బెల్జియమునకు చేరను. ఇంగ్లీషువారు మాన్సు నాక్రమించుట



ఫ్రాన్సులో మొట్టమొదట దిగిన ఆంగ్ల సైనికులను ఫ్రెంచివారాహ్వానించుట



జర్మనులతో బోరాడుటకయి వచ్చిన టర్కో (నీగ్రో) సైనికులకు ఫ్రెంచి గృహస్థులాహ్వాన మొసంగుట

కయి పంపబడిరి. ఛార్లిరాయిని రక్షించుపని ఫ్రెంచివారు పెట్టుకొనిరి. 21-వ ఆగస్టు శుక్రవార ముదయ మారుగంటలకు శత్రువులు వచ్చుచున్నవార్త తెలిసినది. 7 గంటలకు వారి మొదటి ఫిరంగిగుండు ఛార్లిరాయిలో పడినది. జర్మనుల మీదపడుటకయి ఫ్రెంచివారి ఆఫ్రికా అధినివేశములనుండి వచ్చిన (అరబ్బులకును, నీగ్రోలకును బుట్టినవారగు) టర్కోలు వదలబడిరి. వీరందరును మహామ్మదీయులకుండు వీరావేశముతో జర్మనులతో నతిసాహసముతో బోరిరి బల్లెములతో జర్మనుల శరీరములను చీల్చిరి. కాని ఒక ప్రాతకర్మాగారములో దాచియుంచబడిన యంత్రపు ఫిరంగులు వీరి రూపుమాపెను. ఒక్కపటాలములో 100 మంది మాత్రమే గాయములు తినక తిరిగి ఫ్రెంచివారిలో గలియ గలిగిరి.

సంఖ్యాధిక్యత గల జర్మనులు ఛార్లిరాయి నగరములోనే తరువాత ప్రవేశించిరి. మరునా డుదయమున ఛార్లిరాయివద్ద తిరిగి గొప్పపోరు జరిగెను. పురవీథులు పీనుగల కుప్పలతో నిండియుండెను. ఈ పురము ఫ్రెంచివారి వశమయ్యెను. ఈవిధముగా నయిదుపర్యాయము లీ నగరము చేతులుమారెను. ఒక్కపర్యాయము టర్కోలు జర్మనులను రెండుమయిళ్లవరకును దరిమి కసిదీర వారిని జంపిరి. ఫిరంగి యుద్ధము తీవ్రముగా నిచ్చట జరిగెను. కాని జర్మనులకున్న అధిక సంఖ్యవలన ఛార్లిరాయివద్ద పోరుట జననష్టము గాని లాభము లేదని ఫ్రెంచివారు వదలిపెట్టి వెళ్లిపోయిరి. ఛార్లిరాయి యుద్ధమును జర్మనులే జయించిరి.

మాన్సువద్ద జరిగినపోరు

ఇంగ్లీషు సేన ఫ్రాన్సులో దిగగానే ఆ జనుల యానంద మింతంత కాదు. బ్రిటిష్ సైనికులకు ఫ్రెంచిస్త్రీలు పూలహారములు వేసిరి. అన్నము, పానీయములు కొదువ లేకుండ నొసంగబడెను. అప్పుడు పొలము లన్నియు పంటలతోను, పండ్లతోను పుష్పములతోను పండి నేత్రోత్సవ మొసంగుచు ఉండెను. జనులు శాంతచిత్తులయి హాయిగా కాలము గడుపుచుండిరి. కొన్ని దినములలో నీ స్థితి యంతయు మారవలసియున్నది. ఇండ్లు పంటలు పొలములు పాడుపడ వలసియున్నవి. సంసారములు కూలవలసియున్నవి.



మాన్సును వెళ్లుచున్న ఆంగ్లసైనికుల దప్పిని ఫ్రెంచిగ్రామస్థులు తీర్చుట.

21-వ ఆగస్టున ఇంగ్లీషువారు పోరవలసియున్నదనియు, సర్ జాన్ ఫ్రెంచిగారికి [illegible]. సాంబ్రెనదినుండి ఫ్రెంచి వారు ముందుకు పోవుచున్న సైన్యమును రక్షించుటకయి [illegible] మాన్స-కాండే యను ప్రదేశములనుండి [illegible] పంపబడిరి. మాన్సు కాలువకు తూర్పున నున్న భాగమును రెండవసైన్యముతో సర్ హొరేస్ స్మిత్ డోరియన్ గారు కాపాడుటకయి నిర్దేశింపబడిరి. మాన్సువద్ద యీసైన్యములో నొక భాగము బ్రిటిష్ మొదటి సేనాధిపతియగు సర్ డగ్లస్ హేగు గారి ఎడమప్రక్కను కాపుచుండెను. అశ్వసేనాధిపతియగు అలన్బీ గారిసేన రిజర్వులో నుండునట్లును ఎవరి కెచ్చట సహాయము కావలయుననిన నచ్చటికి పంపబడునట్లును పరిష్కరింప బడినది. బ్రైగేడియరు జనరలు సర్ ఫిలిఫ్ ఛాట్వుడ్ గారి గుఱ్ఱపురౌతులు కొందరు శత్రువులజాడ తీయుటకయి పంపబడిరి. ఈ భాగమున ఒకటి రెండు ఆర్మీకోరులకంటెను; † ఒక అశ్వసేన డివిజను కంటెను, హెచ్చుగా ముట్టడికి జర్మనులు పంపరని ఫ్రెంచి సేనాధిపతి జోఫ్రేగారు ఇంగ్లీషు సర్వసేనాధిపతికి చెప్పియుండెను. ఆకాశ విమానములును, ఛాట్వుడ్ గారి రౌతులును అదే వర్తమానములను దెచ్చిరి. ఈవిషయములో ఫ్రెంచి ఇంగ్లీషు సేనాధిపతులు మోసపోయిరి. జర్మను లిచ్చట నొక చమత్కారమయిన యుక్తి చేసిరి. వారు బ్రసెల్సును పట్టుకొనిన తరువాత వారిసైన్యము మూడు పెద్ద భాగములుగా విభజింప బడెను. ఒకభాగము వాటర్లూగూడ నీవెల్లి సునద్దకు వెళ్లి, అచ్చటనుండి తిరిగి రెండు భాగములయి ఒకటి మాన్సు మీదికిని, రెండవది బించి-ఛార్లరాయి మీదికిని నడచెను. మూడవది ఈ సేనాధ్యక్షుడు జనరలు వాన్ క్లాక్ క్రింద హాలుపట్టనము మీదుగా తిరిగి ఎంఘెయిన్, ఆతుల గుండ టొర్నైయిమీదికి వెళ్లెను. దినమునకు ముప్పదిమైళ్లు నిద్రాహారములు లేక, రాత్రింబవళ్లు జర్మనులు నడుచుటవలన నింతసేన నొక్కపర్యాయము ఫ్రెంచివారును, ఇంగ్లీషువారును కాచుకొన లేకపోయిరి. వారిసైన్యముకంటె జర్మనుసైన్యము పదిరెట్లుండెను.

ప్రారంభము

ఇంగ్లీషువారి సేనలమీద నొకవిమాన మొక బాంబును వేసి నల్లపొగ బయటికి వచ్చుటతో మాన్సుయుద్ధము ప్రారంభమయినది. ఇరువది నిమిషములలో జర్మనుఫిరంగులు వడగండ్లవలె విరామములేక నాలుగు దినములవరకు గురిసెను. ఈ నాలుగు దినములును ఒక్క అంగుళము స్థలమయిన నొసంగక బ్రిటిషుసేన రాక్షసులవలె పోరాడి అనేకవేల జర్మనులను బరిమార్చెను. బ్రిటిషువారికిని గొప్ప నష్టము కలిగెను. బ్రిటిషుమిడిలు సెక్సు రెజిమెంటులో 4000మంది యుండగా

† ఈపుస్తకము కడపటిభాగమున సైన్యము క్రింద కోరు అను నేమిటో చూడదగును.

200కంటె యుద్ధానంతర మెక్కువ కానరయిరి. కారదరు పటాలము 1700 మందిలో 250 మంది తేలిరి. రాయలుస్కాట్సు, ఆర్గయిల్, సదరులాండ్సుపటాలములు ఈ యుద్ధములో బాగుగా నష్టమును పొందెను. జర్మను యక్షౌహిణీలు నష్టమునకు సరకుచేయక పయికి వచ్చుచుండగా "ఆహా, ఒక్కనికి ముగ్గురయినను వారిని భేదింపగలము. ఒక్కనికి పదిమం దయినచో ఎంత ధైర్యమున్న నేమి" అని యొక సైన్యోద్యోగి వ్రాసియుండుటను బట్టి చూడగా జర్మనులెంత సైన్యమును దెచ్చినదియు దెలిసికొనసగును.

ఆదివారమునాడు సాయంకాలము 3 గంటలకు ఇంగ్లీషువారి స్థితి తారుమారగుచుండెను. అయిదుగంటలకు ఇంగ్లీషువారిమీద మరి మూడు జర్మను కోరులు (కోరనగా 42,000) నడచుచున్నవని జోఫ్రేగారు వార్త నంపిరి. ఇంగ్లీషువారి సైన్యమంతయు నేబది వేలు లేదు. ఫ్రెంచివారును వెనుకకు తగ్గుచున్నారు గాన, మీరును వెనుకకు తగ్గవలసిన దని తెలుపబడెను. జనరలు క్లాక్ ఎడమవైపునను ఇంకొక జర్మను సేన కుడివైపునను వచ్చుచుండగా చుట్టును ముట్టడింపబడి హానిము చేయబడ నను భయముతో ఇంగ్లీషు సేనాధిపతి ఆదివారమునాడు ప్రొద్దు పోవుచుండగా నెమ్మదిగా నన్ని యుద్ధ పరికరములతోను బెల్జియములోని మాన్సు ప్రాంత్యమును వదలి వెనుకకు పోయెను. దూరమునున్న కొన్ని సైన్యములను వెనుకకు తగ్గవలసినదని మోటారుసైకిలుల మీద వార్తలంపబడెను. ఈ మోటారు సైక్లిష్టులలో కొంతమంది జర్మనులచేత జంపబడుటవలన ఈ కబురు వారి కందలేదు. అందుచే జర్మనులకు చాలమంది వీరిలో ఖయిదీలుగా చిక్కిరి. మరి కొంతమంది సైక్లిష్టులు జర్మనులనే పిస్తోలులతో జంపి పరుగెత్తిరి.



మాన్సు యుద్ధములో సేనాధిపతి యాజ్ఞలను దీసికొని వెళ్లుచున్న ఇంగ్లీషు మోటరుసైక్లిస్టు

జర్మను రాక్షసకృత్యములు

మాన్సు చుట్టుపట్లగల గ్రామములకు జర్మనులు నిప్పంటించిరి. వైద్యశాలలమీద గాల్చి అసహాయులగు రోగులను జంపిరి. కాడవై అను గ్రామములో ప్రవేశించి స్త్రీలను చెరిపి బిడ్డలను చంపిరి. ఒక పందొమ్మిది వత్సరముల ప్రాయముగల పడుచుయొక్క చనుకట్టు నొక ఉహ్లాను కోయుటను జూచి 300 గజముల దూరమునుండి యొక బ్రిటిషు సైన్యోద్యోగి వానిని జంపివేసెను. ఆపిల్ల మృతి నొందినది. ఇంకొక పడుచుపయి పూర్తిగా బట్టలను దీసివేసి ఆమెకు మాన భంగముచేసిరి. ఆపిల్ల మానమును కాపాడుటకు బ్రిటిషుసైనికు డొకడు తన వస్త్రమును తీసి కప్పెను.

వెనుకకు తగ్గుట


వెనుకకు తగ్గుటయనగా పిక్క బలమును జూపి పరుగెత్తుట కాదు. యుద్ధముచేయుచు శత్రువులు దొర్లి మీదపడకుండ నెమ్మది నెమ్మదిగా నడవవలయును. పదాతుల నశ్వసేన మోసము కలుగకుండ ముందుండి రక్షింపవలయును. అనేక సమయముల, ఫిరంగులను, మందును, గుండ్లను, భోజనపదార్థములను ఇతర యుద్ధపరికరములను దీసికొని పోవలయును. మోసుకొని పోలేని ఫిరంగులను శత్రువులచేతిలో బడకుండ లోపలి యంత్రములను పాడుచేసి వదలి పెట్టి పోవలయును. అనవసరమయిన గుఱ్ఱములను వస్తువులను శత్రువుల వునకు ధైర్యముతో బోవుచున్నట్లు జూపి తగ్గవలయుననుట ముఖ్యావసరము. నాలుగుదినములు ఈవిధముగా మాన్సును వదలిన తరువాత ఫ్రెంచి ఆంగ్లసేనలు పోరుచు పారిపోవలసి వచ్చినది. 26-వ ఆగస్టు తేదిన అయిదు జర్మను ఆర్మికోరులు ఇంగ్లీషువారిని వెంబడించెను. వర్షమమితముగా కురియుచుండుటచేత వెనుకకు మరలుట కష్టసాధ్యమయ్యెను. అప్పుడు ఇంగ్లీషు సైన్యములోని కోల్డుస్ట్రీము గార్డులు, 2-వ అశ్వసేనపటాలము, 9-వ లేంసరుల పటాలము చేతిలో బడకుండ కాల్చివేయవలయును. ఎదుటనున్న శత్రు

అమితధైర్యస్థైర్యములతో బోరి ఇంగ్లీషువారిసేన చుట్టుసుముట్టడింపబడి హతముగాకుండ జేసెను. ఈవిధముగా స్మిత్ డోరియన్ గారిసేన చాలకష్టమునుబొంది డౌన్ క్యాంబ్రిన్ ఫ్రామిరీసులకు మధ్యనున్న పంక్తులను జేరెను. సర్ డోగ్లస్ గారిసేన బావై-మూబ్యూజ్ ప్రాంత్యమును జేరెను. సర్ ఛార్లెసు ఫర్గ్యుసనుగారి సేన అపాయస్థితియందున్నదని తంత్రీవార్త నంపగా జనరలు ఆలన్బీగారు రశ్వసేనను రక్షణార్థమై పంపిరి. ఈ పుస్తకమందు ముద్రింపబడిన మూడవ చిత్రపటములో ఆలన్బీగారి 9_వ లాంసరు అశ్వసేన ఎట్లు జర్మనులమీదబడి బ్రిటీషువారిని ధ్వంసము చేయుచున్న ఫిరంగులను పాడుచేసి ఆబాధ తప్పించినదియు చూడనగును. ఫ్రెంచివారు వీరి సహాయార్థమయి కొంతసేనను పంపెదమనిరి. గాని పంపలేకపోయిరి. 26_వ తేదిన కింగ్సు ఓన్ రాయల్ లాంకాస్టరు సేనయు, టౌర్నాయివద్ద 700 మంది ఇంగ్లీషు గుఱ్ఱపురౌతులును 3000 మంది ఉహ్లానులతో డీకొని వారిలో చాలమందిని చంపి తాముసు హతులయిరి.

ఫ్రెంచివారి సాహసము

25_వ తేదిన జనరలు డి ఐఅమాండేగారిక్రింద అర్రాసుకు చుట్టుపట్ల 61, 62 ఫ్రెంచి రిజర్వు డివిజనులు నడచి గట్టిగా జర్మనులతో బోరాడి యిరిగి ఫ్రెంచిసైన్యములు శీఘ్రముగా వెనుకకు తరలిపోవు సదుపాయములను జేసెను. ఫ్రెంచి బైరిగేడియరు జనరలు డి విల్లారెట్ 11 మైళ్లదూరము మిన్నటికి పయనించుచుకొని వచ్చి వాన్ క్లాక్కుగారి ఎడమ పార్శ్వముతో డీకొనిరి. జర్మనులు కాల్పులను కదలనీయక నాయన పట్టియుంచుట మిత్రసేనలకు మేలయినది.

ఇంగ్లీషువారి నాలుగవ డివిజన్ 25_వ తేది సోలెస్మాసువద్ద దిగెను. ఈ సేనాధిపతి స్నోగారు సోలెస్మెస్‌కును కాంబ్రాయ్ లేకాటోకును మధ్యనున్న ప్రదేశమును కాముటకియి ఆజ్ఞాపింపబడెను. ఈయన చక్కగా నిర్వహించి పోరి, నిలువబడుట జర్మనుల తీక్ష్ణతను కొంతవరకు తగ్గించెను. ఇచ్చట ఆంగ్లసేనలపయి కొక జర్మనువిమానము రాగా అది సైనికుల బారికి గురియై ఆంగ్లయుద్ధభూమిమీద కూలెను.




ఆంగ్లసైనికులచేత కొట్టబడి నేలమీద కూలిన విమానము.

హైగ్నీసువద్ద 300 మంది బ్రిటీషుసైనికులు రాత్రిఅంతయు దస్సి నడచియున్నను 1½ గంట జర్మనులతోడ బోరిరి. గాని చాలమంది మృతులయిరి. మిగిలినవారు తప్పించుకొనిరి. కాంబ్రాయి లీకటూవద్దను, లాండ్రిసీసువద్దను ఇటులనే మితిమీరిన సేనలతో డీకొనుటయు, నష్టముకలిగించుటయు, పొందుటయు, వెనుకకు పారిపోవుటయు సంభవించెను. సోలెస్మెసువద్ద తూర్పు లాంకషయిరు పటాలము ఒక్కదినములో రెండు బిసికత్తులను మాత్రమే తిని 800 గజముల భూమినుండి ముందుకు నడచి జర్మనులను బల్లెములతో బొడిచి చంపెను. 26_వ తేది సాయంకాలము 6½ గంటలకు అశ్వసేనలను సయితము వెనుకకు మరలుచుట కాజ్ఞయొసంగబడెను. అప్పుడు బ్రిటీషు సైన్యమంతయు నోయడ్ ఛానీలాఫెస్ ప్రాంతమునకు వచ్చి చేరెను. ఆగస్టు 27_వ తేదిన జర్మనులు వారిని వెంబడించుటకు వీలు లేనంతగా అలసిపోయి విశ్రాంతి దీసికొనిరి. ఈ సమ్యాయములు మాన్సును వదలినది మొదలు ఇంగ్లీషువారితో జర్మనులు, నిలబడుటయు, ఇంగ్లీషు సైన్యము కొద్దిదయినను వారిని పూర్తిగా నాశము చేయలేక పోవుటయు, నింగ్లీషు జనరలుల శక్తి శాస్త్రములకలన వని వ్రాయనవసరములేదు. ఈయుద్ధమునకు సంబంధించిన రెండుపటములు 160 వ పేజీలో గానవగును. 28_వ తేదిన శ్లాకువాచి అశ్వసైన్యము సెయింటు క్వెంటన్‌వద్ద సర్ ఫిలిఫ్ ఛెట్‌వుడ్ గారు వ్రాసినట్లు కాగితములను చింపివేసినట్లు జర్మనులను చింపివేసిరి. ఐరిషు ఫసిలియర్సు గూడనిచ్చట బాగుగా బోరిరి. కాని మన్‌స్టరులకు వెనుకకు దిగ్గవలసిన దని తెలియనందున వీరందరును జర్మను పీనుగులను కుప్పలు కుప్పలుగా పేర్చి తాము హతులయిరి.


యుద్ధస్థితి

28_వ ఆగస్టునాటికి ఇంగ్లీషు ఫ్రెంచిసేనలు జర్మనులచేత నాశనముకాకుండ చాల నష్టముతో వెనుకకు మరలుచుండెను. బెల్జియములో చాలభాగమును వశముజేసికొని, ఫ్రాంసు యుత్తర జిల్లాలలో జర్మనులు ప్రవేశించి, ప్యారిసును పట్టుకొనవలయునని


మెడిటరేనియన్ సముద్రము
స్పెయిన్
బిస్కే అఖాతము
అట్లాంటిక్ మహా సముద్రము

చూచుచుండిరి. తూర్పున లోరయిను వోస్ జెసులలో ఫ్రెంచివారే ముందుకు జర్మనులను తరిమి వెళ్లుచుండిరి. నాన్సీలోను, దక్షిణ నోవర్ లోను గొప్ప పోరాటము లేవియు జరుగలేదు. వెర్డన్, మెజ యిన్సకుమధ్య జర్మనీ యువరాజు సేన కదలకుండ జేయబడినది. ఏడవ ఫ్రెంచి ఆర్మీకోరు ఎమియన్సకు దక్షిణమునకు రయిలుమీద తీసి కొని రాబడినది. ఆరవ ఫ్రెంచి ఆర్మీకోరు బ్రిటీషుసేన కెడమపార్శ్వ మున నుంచబడెను. అయిదవ ఫ్రెంచి ఆర్మీకోరు ఆయి నదికి వెనుక లా ఫెర్- గైలకు మధ్య స్థలమాక్రమించుకొనెను. ఈ కడపటి సైన్య మున కెదురుగా జర్మను వారి అయిదవ కోరులును ఇంగ్లీషువారి కెదురుగా రెండును, ఆరవ ఫ్రెంచిసేన కెదురుగా మూడు నాల్గును నుండెను. ప్రతి మిత్రమండలివారి సేనను జర్మనులు మూడు నాలుగు సేనలతో నెదిరించు చుండిరి.

28-వ ఆగష్టు తేదిన గై వద్ద జనరలు పౌ గారు జర్మను సైన్య మును చిందరవందరచేసి సరికి నదిలోనికి త్రోసెను. ఈ యుద్ధము సందొక జర్మను విమానము నింగ్లీషు సేన గురిపెట్టి కాల్చగా నది ఇంగ్లీషు పంక్తులలో బడెను. వైమానికుడును వానితో నొక ఆరేండ్ల బాలుడును గాయములు తిని నేలమీద బడిరి.



గై వద్ద జరిగిన పోరులో జర్మనువైమానిక దారువర్షముల బాలునితో నేలమీదగూలుట.

29-వ తేది మధ్యాహ్నము 1 గంటకు జనరలు జోఫ్రెగారు సర్ జాన్ ఫ్రెంచిగారి విడిదికివచ్చి బ్రిటీషువారు కాంపేను సాయి సన్సు పంక్తినుండి వెనుకకు వెళ్లునట్లును 5-వ ఫ్రెంచి సేన బ్రిటీషు వారికి ముందుండి తోడ్పడునట్లును ఏర్పాటు చేసినట్లును తాము నిశ్చయిం చితిమని చెప్పిరి. సెప్టెంబరు 1-వ తేదిన విల్లర్సు కోటెరెట్సువద్ద ఆంగ్లే యుల ఐరిషు గార్డులు, స్కాట్సు, కోల్డు స్ట్రీము లకు కలిసి అర మైలు సమీపమునున్న కొండకును మధ్యలో ఘోరయుద్ధము జరిగెను. జర్మనులు యిరువది ఫిరంగుల సహాయమువలన ఇంగ్లీషువారి నాపి కొండను ముందుగా నాక్రమించుకొనిరి. వీరు జర్మను ఫిరంగులు వారికి నాశకారకములై యుండెను. నూటికిగా జర్మ నుల పక్షములోనికి బలుగత్తి చాలనష్టమును పొందెను 13 ఫిరంగులను బట్టుకొని జర్మనులను తరిమివేసిరి. రెండు ఫిరంగులను మాత్రము జర్మ నులు తీసికొని పోగలిగిరి. ఇదొకచోట రెండవ డ్రాగూను గార్డు లును, క్వీన్సుబేలను అశ్వసేనవారును, ఏల్ బాటరి ఆర్. ఎచ్. ఎ. వారును సూర్యోదయమునకు పూర్వము జర్మను షెల్లుల బాధ యపరిమితము కాగా వారి ఫిరంగులను పట్టుకొనవలయునని నిశ్చయించు కొనిరి. బ్రిటీషువారి ఫిరంగులు నాలుగును, జర్మనుల 12 క్రప్పు ఫిరంగు ముందు చాలకపోయెను. కాలిబలముగానే వారు శత్రువులను ఛేదించుకొని వెళ్లి 11 క్రప్పు ఫిరంగులను పట్టుకొని తిరిగి వచ్చిరి. ఇచ్చ



టకు 50 అడుగుల స్థలములో 9 మంది ఉహ్లానులును, 16 గుఱ్ఱములును, చంపబడెను. అయిదవ బ్రిటీషు డ్రాగూనుగార్డ్సు యిరువదిమందితప్ప తక్కినవారందరును చంపబడిరి. కాంపేనువద్ద పయివిధమున బోరినను

జర్మనుల అత్యధికసంఖ్య ముందు ఇంగ్లీషువారికి నిలువ వీలులేక పోయెను. అందువలన నింక కొంతదూరము వెనుకకు పరుగెత్తిరి. ప్యారిసునగర మిక 45 మైళ్లదూరములో నుండెను. ఫ్రెంచి గవర్నమెంటు వారు రాజధానిని 3-వ తేదిన బోర్డోకు మార్చుకొనిరి. జనులు నగరమును విడిచిపోవ మొదలిడిరి. బాంబులను నగరముపయిన జర్మను విమానములు విచ్చల విడిగా వేయుచుండెను. 1870-వ సం. నందు వలెగాక జనులు చాలమట్టుకు శాంతమును ప్యారిసులో వహించి యుండిరి. ప్యారిసు నగరపు కోటలలోని ఫిరంగులవారికి కడ్డముగా వచ్చు ఫ్యాక్టొరీలు, ఇండ్లు కొట్టివేయబడెను. ముట్టడి ప్రారంభమయ్యినేని బాధ పడకుండుటకయి భోజనసామగ్రి పుష్కలముగా సమకూర్చబడెను. అనేక వేల పశువులు మాంసమునకయి తోలుకొని రాబడెను. నాటకశాలలు మూయబడినవి. వేషధారులందరు రణరంగమున నుండిరి. మోటారుబండ్లు, ఇతర వాహనములు ప్రభుత్వమువారి పనులకయి జనులవద్దనుండి తీసికొనబడియెను. రాత్రి 8 గంటలు కాగానే వీధిదీపములన్నియు ఆర్పబడుచుండెను. బుధవారము నాడు ప్రెసిడెంటుగారి పతాకము రాచమందిరమునుండి తీయబడెను. బ్యాంకులలోని బంగారమంతయు మోటారుబండ్లమీద దక్షిణమునకు పంపబడెను. ప్యారిసు చుట్టును 28 మైళ్లు పడమట మార్లీ మొదలు తూర్పున షెల్లేసు వఱకును, ఉత్తరమున డోమాంటు కోట మొదలు దక్షిణమున పలైసావఱకును, సైన్యములు వ్యాపించియుండెను. ప్యారిసుకు ఆఖరుకోట 90 మైళ్లదూరములో నున్నది. ఈమధ్య నున్న కోటల నన్నింటిని బట్టుకొని నగరమునకు 16 మైళ్లదూరమునకు రాగలిగిరని వారిని ధ్వంసము చేయగల మహా గొప్ప ఫిరంగులు కోటలమీద కిలకని ప్రతీతికలదు.



క్ష్వస్సుబేలు ... సకయు ఇతర ఇంగ్లీషు సైనికు లభినందించుట

రెండవ సెప్టెంబరు తేదిన సేనునదీ పంక్తి యగు మార్నే వఱకును మిత్రమండలి సేనలు రాగలిగెను. సీడనువద్ద జర్మనులు 1870-వ సం. యుద్ధములో ఫ్రెంచివారి నోడించి జర్మనులు 80,000 ఖయిదీలను జేసినదినము సెప్టెంబరు 2. ఆ దినముననే ప్యారిసులో నుండుటకయి జనరలు వాన్ క్లక్కుగారు సంకల్పించుకొని యుండిరి. వారెట్లాశాభంగమునొంది వెనుకకు మరల వచ్చినదియు ముందుప్రకరణమునందు జదువగలము.

జర్మను ప్రవాహ మాపబడుట

మాన్సు మొదలు మార్నేకు ఇంగ్లీషువారు వచ్చునంత వఱకు వారు పొందిన నష్టము 15,000 మంది సైనికులు, సైనికోద్యోగులు. 19,000 క్రొత్తసైన్యమును వచ్చిచేరెను. జనరలు జోఫ్రేగారు మార్నే నది ప్రాంతమున లాగ్నే-పిగ్నే-సిగ్నెట్టులకు మధ్యనున్న భూమిని కాపాడవలసిదనియు, సామర్థ్యము లేని యొడల వంతెనలను పగులగొట్టి, 12 మైళ్లు సీనునదికి వెనుక వెళ్లవలసిన దనియు ఫ్రెంచిగారిని కోరెను. మాన్సు మొద లింతవఱకును వెనుకకు తగిన ఫ్రెంచి సహాయము లేక బ్రిటిషువారు తగ్గిపోవు చుండుట చీకాకును కలిగించుచుండెను. సెప్టెంబరు మూడవ తేదిన జర్మనులు సిస్వాస్సు, విల్లాసర్ టూర్చు, ఛాటారిగ్లేవద్దకు వచ్చిరి. 6-వ తేదిన ల-ఫర్టి-సోస్-జోరే వద్ద మార్నే నదిని దాటిరి. జర్మనులు మూడవ తేదిన తమ సంకల్పములలో మార్పులను గలుగ జేసిరి. యుద్ధమునకు నూటిగా దిగుటకు బదులుగా ఫ్రెంచివారి ముఖ్యసేనయొక్క ఎడమభాగము మీద తలపడి చుట్టును చుట్టుకొనవలయునని నిశ్చయించిరి. సైన్యముల విభాగమును జూచుచున్న వైమానికు లీ సంగతిని మిత్రమండలి వారికి దెలుపగా వారును దగిన ప్రయత్నములను జేసిరి. ఈ పన్నుగడ జర్మనులకు గొప్ప మోసకారి యాయి జర్మనులు తరిమివేయ బడుట కవకాశమును గల్గించెను.

సెప్టెంబరు 6-వ తేదిన మిత్రమండలిసేన జర్మనుల నెదుర్కొనుటకయి ముందును నడిచెను. బ్రిటిషువారికి వచ్చిన క్రొత్తసేనయు, ఫ్రెంచివారి ఆరవ అయిదవ సేనయు సహాయము జేయుటవలన జర్మనుల వెనుకభాగముతో ఒర్కునదీ ప్రాంతమున తలపడిరి. పక్షము దినములనుండియు మాన్సు నుండి మిత్రులను తరుముచున్న జర్మనులు వెనుకకు పోనారంభించుట ఆశ్చర్యమును కలిగించెను. ఇందుకు కారణము జర్మను వెనుక భాగము విడియాయి ఇంగ్లీషువారిచేతిలో బడుటకు సిద్ధముగ నుండుటయే. జనరలు క్లక్కుగారికి ప్యారిసుమీద నున్న ఆశలు నీటగలిసెను. కాని మార్నే ప్రాంతమున జరిగిన యుద్ధములు లోకచారిత్రమునందు సుప్రసిద్ధములని చెప్పక తప్పదు. జర్మనులు తగ్గిపోవుట ఇంగ్లండు ఫ్రాన్సులలోని ప్రజలకు గుక్కుత్రిప్పుకొనుట కవకాశమును గలిగించి సంతోషమును పుట్టించెను.

ఫ్రాన్సులో నాక్రమించుకొనిన భూమిలో జర్మనులు బెల్జియములో జేసిన ఘోరకృత్యములనే జేసిరి. మంచి మంచి సరకు

GERMAN ATROCITIES ON FRENCH FAMILIES



ఒక ఫ్రెంచి గ్రామములో గృహిణిని బిడ్డలతో వెడలగొట్టి ఇంటిలోని పడక మీద జర్మను సైనికుడు నిదురించుచున్నాడు.
ఒక చేతియందు సారాయిబుడ్డి రెండవ చేతిలో తుపాకి వీనికిగలదు.

FIERCE HAND TO HAND FIGHT WITH HUNS IN A BED ROOM



ఒక యింటిలోని పడకగదిలో స్త్రీలకు బదులుగా ఫ్రెంచి సైనికులు దాగియుండి జర్మనులను పొడుచుట

A FRENCH FAMILY MURDERED



[illegible]

THE MURDERER KILLED




హంతకుని [illegible] అశ్వసైనికులు చంపుట

THE MURDERERS TAKEN PRISONERS



ఇట్టి హంతకులను చాలమందిని ఖయిదీలుగా చేయుట



ఉత్తరసముద్రము
ఇంగ్లాండు
బిస్కే
ఖాతము
1915

GENERAL VON KLUCK



జనరలు వాన్ క్లక్

FIELD MARSHAL VON HINDENBURG



ఫీల్డుమార్షలు వాన్ హిండెన్‌బర్గ్

DUCHESS OF LUXEMBURG



లక్సెంబర్గు ప్రభ్వీణి

f

QUEEN OF HOLLAND



హాలెండు రాణి

EMPEROR OF JAPAN



జపాను చక్రవర్తి

COUNT OKUMA



జపాను ముఖ్యమంత్రి ఒకూమా ప్రభువు

PRINCE HENRY OF HOLLAND



హాలండు రాణిగారి భర్త ప్రిన్సు హెన్రీ

A VETERN SUBADAR MAJOR



46 వ రాటర్సు పటాలములోని ముసలి సుబేదారు మేజరు

దొరికినప్పుడు పెట్టెలలో బెట్టుకొని యిండ్లకు పంపుకొనిరి. స్త్రీలను చెఱచిరి. బాల బాలికలను కత్తులతో పొడిచి చంపిరి. సెన్‌లిస్ నగరమునకు నిప్పంటించిరి. పురపాలకుని తుపాకితో గాల్చిచంపిరి.

తరువాత ఫ్రెంచి టర్కోసుపటాల మిచ్చటికి వచ్చి వారి పొడుగు కత్తులతోను వాడి బల్లెములతోను సెన్లిసులోనున్న జర్మనుల వెచ్చ వెచ్చని రక్తమును వీధులలో కాలువలుగ జేసి మిగిలిన వారిని పారద్రోలిరి. కొంతవరకీ కృత్యములవలన సెన్లిసుమీద చేయబడిన పాపము పరిహరింప బడెను.

సెప్టెంబరు 5-వ తేదిని రష్యా, ఫ్రాన్సు, ఇంగ్లండు లీ యుద్ధము ముగియువరకును పోరునట్లును, ఒకరి యిష్టములేక ఇతరులు శత్రువులతో సంధి జేసికొనరాదనియును కాగితములను వ్రాసికొనిరి.

మార్నే యుద్ధము

ఈ యుద్ధములో తొమ్మిది జర్మను ఆర్మీకోరులను 3 అశ్వసైనికుల డివిజనులను మిత్రమండలివారివి 11 ఆర్మీకోరులు, 11 గుఱ్ఱపు దళముల పటాలములు ఎదుర్కొనెను. ఓర్కునదిని దాటకుండ ఫ్రెంచివారితో కఠినముగా జర్మనులు పోరాడిరి. ఫ్రెంచివారానదిని దాటి మాంటిస్కాక్సుశత్రువులను బల్లెములతో పొడిచి పట్టుకొనిరి. బ్రిటిషువారితోను జర్మనులు పోరాడి, 2, 9, గార్డు కావలరీ పటాలముల సహాయమువలన వెనుకకు మరలిరి. ఇచ్చట జర్మను అశ్వసేన బ్రిటిషు అశ్వసేన ముందు చాలకపోయెను. గ్రాండుమారిన్ నదిని ముందు దాటిన జర్మనులను బాగుగా నాశముజేసి ఇంగ్లీషువారు ఖయిదీలను బట్టుకొనిరి. ప్యారిసుకు యిరువదియిదుమైళ్ల దూరమున నున్న మ్యూపట్టణముకద్ద ఘోరమయిన యుద్ధము జరిగెను. జర్మనుల ప్రయత్నము మార్నే నదినిదాటి ప్యారిసుకు మార్గ మేర్పఱచుకొన వలయునని. ఒకచోట 16 పర్యాయములు దాట యత్నించిరి. ఫ్రెంచిఫిరంగులన్నిచోటులలోను వారి తాత్కాలిక వంతెనలను పాడుచేసి వారి మనోరథమును సఫలము చేయలేదు. ఒక పంచదార కర్మాగారము వద్ద 2000 మంది జర్మనులలో 200 బ్రతుకగలిగిరి. ఒక జర్మను కందకములో 6000 పీనుగలు లెక్కింపబడెను. జర్మనుల కీ యుద్ధములో మందుసామానుగూడ తక్కువ యాయెను. వారి కొఱకయి వచ్చుచున్న మితిలేని ఫిరంగిగుండ్లబండ్లను క్రోపీ ఎన్-వాలోయికద్ద జనరలు పౌగారి అశ్వసేన ముట్టడించి అన్ని బండ్లను పాడుగా స్వాధీనము చేసెను. మాడిమాంటు ఫారా కొఱకయి నాలుగు పర్యాయములు జరిగిన పోరులో ఆప్రదేశము రెండుపర్యాయములు ఫ్రెంచివారికి, రెండుపర్యాయములు జర్మనులకు వశమయ్యెను. నాలుగవపర్యాయము బల్లెములతో జర్మనులను పొడిచి శాశ్వతముగా ఫ్రెంచివారు వశము చేసికొనిరి. ఇచ్చటి యుద్ధమునకు సంబంధించిన చిత్రపట మీసంచికలో కలదు. ఈపోరు మార్నే యుద్ధములో సుప్రసిద్ధమయినది. ఫ్రెంచివారిసుప్రసిద్ధపరాక్రమమును నిలువబెట్టినట్టిది. ఆయి, సోయిజి-బోయి, ఎట్రేన్యా ఫార్జనల్లి, వాంటిల్లను గ్రామములకద్దను గొప్ప జగడము జరిగినది. ఎస్టర్నే గ్రామములోని కాఫీ దుకాణదారుని యిరువది సంవత్సరముల చెల్లెలు జర్మనుద్యోగీయులతో వ్యభిచారము నకంగీకరింపనందున ఆమె చంపబడెను. ఈ దుర్మార్గుల నందరిని ఆతరువాత వచ్చిన ఫ్రెంచిసేన చంపి పాపపరిహారమును జేసెను. ఇచ్చట జర్మనులు 3000 బుడ్లు అత్యుత్తమసారాయియును పానము జేసిరి. చేరగలిగిన గాఢుసులవలె త్రాగిరి. ఒక సప్పించుకొనిన ఫ్రెంచిపెద్దు 18 మంది జర్మనులను పొడిచిన తరువాత సెజన్నెవద్ద చంపబడెను. గొన్ని భోజనములు జర్మనీనుండి రానందున జర్మను లీ యుద్ధములో వచ్చి దుర్గగడ్డలను, వరి యేది దొరకిన దానిని తినవలసి వచ్చెను. ఆగ్రిస్త్రీగా యిరువద్ద ఇంగ్లీషువారు జర్మనుల నెదుర్కొనిరి. ఫ్రెంచి సహాయము వలన వఱలికి వారిని తరిమి వేసిరి.

సెప్టెంబరు 10-వ తేది యాగునప్పటికి మార్నేవద్ద నిలువలేక ప్యారిసులో ప్రవేశించుఅదృష్టమును పోగొట్టుకొని జర్మనులు వచ్చిన మార్గమును కొంతదూరము పట్టిరి. జర్మనులు మార్గమధ్యమున పెక్కు సామానులను-బూటులు మొదలు పెద్ద ఫిరంగుల వఱకును వదిలి వెళ్లిరి. ఆతరువాత వానలు కురియుటవలన మిత్రమండలిసేన ఫ్రాన్సునుండి పూర్తిగా జర్మనులను తరిమివేయుటకు వలసిన బాటలులేక యిబ్బందిపడవలసి వచ్చినది. ఇంతలో జర్మనీనుండి కావలసినంతసేన, పదార్థములు వచ్చుటయు, కందకములయుద్ధము ప్రారంభమగుటయు సంభవించినది.

పర్గను ప్రాంతమునందున్న జర్మనీ యువరాజుసేన నాన్సీనగరము ప్రవేశించుటకును, ఆ మహోత్సవమును జూచుటకయి జర్మను చక్రవర్తి వచ్చుటయు తటస్థించెను. కెయిజరుగారు గొప్ప అశ్వసేనతో జర్మనుసేనల వెనుక నిలువబడి యుండెను. పాపమాయన నాన్సీని ప్రవేశించు నోము నోచుకొనలేదు. ఆశాభంగుడయి వెనుకకు తిరిగిపోవలసి వచ్చెను.

మార్నే మొదలు సాయిసన్సువరకు

మార్నే మొదలు సాయిసన్సువఱకును మిత్రమండలి వారి సేన జర్మనులను తరిమివేసిన తరువాత సాయిసన్సు ప్రాంత్యమున ఏన్ నదిని మిత్రులు దాటకుండ జనరల్ వాన్ క్లక్కుగారు సర్వప్రయత్నములను చేసిరి. ఈనదిని దాటుచున్నప్పుడే జర్మనులు తమకు బరువయిన ఫిరంగులను నీటిలో బారవేసిపోయిరి. ఈ ఏన్ నది 150 మొదలు 200 అడుగులవఱకు వెడల్పును, 15 అడుగుల

లోతును గలిగియుండెను. బ్రిటీషు వారి వైపునున్న 11 వంతెనలను జర్మనులు నాశనము చేసిరి. ఒక్క వంతెన నెందుచేతనో వదలి పెట్టి వెళ్లిరి. 23 వ తేది ఆదివారము ఈ స్థలమున యుద్ధము జరిగెను. నదిని దాటుటకయి ఇంగ్లీషుసేన ఉత్తరమున కయిదుమైళ్లదూరము పంపబడెను. ఇంజనీయరులు క్రొత్తవంతెనలను ఎంతో కష్టముమీద, అనేక ప్రయత్నములు విఫలముకాగా గట్టిరి. అనేకపర్యాయములు జర్మను ఫిరంగులు వంతెనలను ఇంజనీయరులను కొడిచివేసెను. ఫ్రెంచి టర్కోలు గూడ నదిని దాటి ఎదుటనున్న కొండలనుండి జర్మను ఎడమప్రక్క నోడించుటకయి తుపాకులను గాల్చుచుండిరి. సాయంకాల మగునప్పటికి శత్రువులు తమస్థానములను వదలి నది కుత్తరమున రెండు మైళ్లలోనున్న ఉన్నప్రదేశమునకు వెళ్లిరి. కాని నాలఫిరంగులను, పదాతులను వారి శత్రువుల సేనకు గ్రక్కునుక్కై యుంచి వెళ్లిరి. మరునాడుదయము 10 గంటలకు ఇంగ్లీషువారి ఒకటవ రెండవ సేనలకు మధ్య జర్మనులు ప్రవేశించి రెండింటికిని సంబంధము కలుగకుండ విడదీయవలయునని గట్టి ప్రయత్నమును



మార్నే మొదలు ఏన్ నదివరకు వెళ్లుచున్న ఫిరంగులు.

చేసిరి. ఎంతమందో రెండుప్రక్కలను పడకిన తరువాత ఇంగ్లీషువారు జర్మనుల బాధను తప్పించుకొన గలిగిరి. ఇంగ్లీషు సైనికోద్యోగులను గాల్చి చంపుటకయి చక్కగా గురిచూచి కొట్టుటకు ప్రసిద్ధికెక్కిన షార్పుషూటర్సు అని పిలువబడు వారిని జర్మనులు చెట్లమీద నెక్కించి అఫీసరుల కనబడినప్పుడెల్ల వారిని జపించిరి. అందుచే ఇంగ్లీషు ఆఫీసరులలో గలిగిన నష్టము మెండు. ఫావోన్సు సాయి నన్సు రోడ్డువద్ద ఆంగ్లసేన శీల్డు, మెషీను ఫిరంగులను కొన్ని వందలమంది ఖయిదీలను బట్టుకొనెను.

ముట్టడి ఫిరంగులు మాబ్యూజి నుండి వాన్ క్లక్కుగారికి వచ్చెను. 12 గంటలు ప్రయత్నములవలన మిత్రమండలివారు ముందుకు వెళ్లలేక పోయిరి. అప్పుడు సైన్యము లన్నింటిని జేర్చుకొని ఆయి నది తరువుడిప్రక్కను రక్షించగా క్లక్కుగారి జర్మను లిదివరకు ముందే ఎంతో దూరదృష్టితో కందకములను, ఇతరసదుపాయములను అమర్చి సిద్ధము చేసియున్న బలవత్తరమయిన ప్రదేశములకు వెళ్లిరి. ఏన్ యుద్ధములని ప్రతిదినము వార్తాపత్రికలో జదువు పోరాటము లిచ్చటనే జరిగినవి.



ఏన్ నదినిదాటుచున్న సైన్యముపై జర్మనులు కాల్చుట

సముద్ర యుద్ధము.

మెడిటరేనియను, ఏడ్రియాటిక్, అట్లాంటిక్ సముద్రములు

మధ్యధరాసముద్రములో నున్న జర్మనీవారి క్రూయిజరులు, బ్రెస్లా, గోబెన్ అనునవి ఫ్రెంచి యింగ్లీషు యుద్ధనావలను తప్పించుకొని, ఇటలీ రేవులకు వెళ్లి 24 గంటలలో వారు వెళ్లవలసినదని ఆజ్ఞాపించినందున ఎటుల, డార్డినల్సుజలసంధికి ఆగష్టు 10 వ తేదిన చేరెను. తుర్కీ అప్పటికి యుద్ధమునిగనందున ఈ రెండు యుద్ధములో

నావలను తుర్కీకి జర్మనులు అమ్మివేసినట్లు కాగితములను పుట్టించి వానికి తురుష్కపు పేరులను బెట్టిరి. ఇప్పటికిని నవి తురుష్కుల వశమందే కలవు. అప్పుడప్పుడు నల్లసముద్రములోని రష్యా రేవులమీద కాల్చుటకు వెళ్లుచుండును.

ఏడ్రియాటికు సముద్రములో మాంటినీగ్రినుల రేవగు ఆంటివారిమీద కాల్చుటకయి పంపిన ఆస్ట్రియనుల యుద్ధనావలు, ఫ్రెంచి వారి నావలు పోరుటకయి వచ్చుచున్నవనిన వార్తవిని పోలా రేవుకు పరుగెత్తెను. కాని ఫ్రెంచివారు జంటా యను నొక క్రూయిజరును, ఇంకొక నావను ముంచివేయగలిగిరి. యుద్ధప్రారంభమయిన పిదప దినములలో ఆస్ట్రియా సముద్రవ్యాపారము [illegible] ఏడ్రియాటికు ముఖద్వారమును (45 మైళ్ల వెడల్పు) ఫ్రెంచివారి నావలు మూసివేయుటచేత అంతరించెను. మధ్యధరా సముద్రములోను, ఆసియా ఖండములోను, ఆస్ట్రేలియాలోను, ప్రయాణము చేయుచున్న ఆస్ట్రియా వ్యాపార నావలన్నియు మిత్రకూటమివారి వశమాయెను. ఆస్ట్రియా రేవులు ఫ్రెంచి యుద్ధనావల [illegible] యుండెను. ఒక యాస్ట్రియా వ్యాపారనావ ఆస్ట్రియావారు పెట్టినమందుగుండు తగిలి 300 మంది ప్రయాణికులతో మునిగిపోయెను. పోలా రేవు మాత్రము బాగుగా కాపాడబడి యుండుటచేత మిగిలిన యుద్ధనావలన్నియు నందు దాగుకొనెను. ఆఫ్రికాలో లేకు న్యాసా యొద్దనున్న బ్రిటీషువారి గ్వెండోలెన్ అను స్టీమరు కొన్ని ఫిరంగులను దీసికొని వాన్ విస్మాను అను పేరుగల జర్మనువారి ఫిరంగినావను ముంచివేసి నావికులను ఖయిదీలనుగా బట్టుకొనెను. పరష్యాఖాతమున షెత్తలారబు నద్ద జర్మనువారి సర్వేపడవను ఒక బ్రిటీషు క్రూయిజరు ముంచెను.

అట్లాంటిక్ మహాసముద్రము:

ఈ సముద్రములోనున్న జర్మనువారి కార్ల్స్రూ, డ్రెస్డన్ క్రూయిజరులును, వర్తకనావమీద ఫిరంగులు పెట్టుటచే యుద్ధనావగా మారిన క్రోన్ ప్రింసు విలియం నావయు బ్రిటీషు వర్తక నావలను ముంచుటకయి తిరుగుచుండెను. బ్రిటీషు ఆర్మరు క్రూయిజరు సఫక్కు కన్నొకపర్యాయము కార్ల్స్రూ పడెను గాని దాని వేగమధికముగుటవలన తప్పించుకొనెను. తరువాత బ్రిస్టల్ అను ఇంకొక బ్రిటీషు క్రూయిజరుకు దూరమున కనుపడి వేగముగా పారిపోయి రెండవపర్యాయము తప్పించుకొనెను.

ఈ జర్మను క్రూయిజరులకే సముద్రములో కర్గోసి నావికులు వగయిరా అందించుచున్న లెడా అను వర్తకనావను సఫక్కు క్రూయిజరు పట్టుకొని ఒక బ్రిటీషు రేవులో నొప్పజెప్పెను. కెయిజరు విలియం డర్ గ్రోసియను 14,000టన్నుల వర్తకనావ యుద్ధనావగా మార్చబడి, యుద్ధము ప్రారంభమయిన రెండుదినములకే అట్లాంటిక్ సముద్రములోనికి జర్మనులచేత పంపబడగా ఐస్లండువద్ద నొక బ్రిటీషు చేపలబోటును, బెన్ వుడ్, నైయాంజ నావలను, ఇంకొక వర్తక నావను ముంచివేసెను. ఇచ్చటనుండి ఈ కెయిజరు విలియండర్ గ్రోసి నావ ఆఫ్రికాతీరమునకు నావలను ముంచుటకయి వెళ్లెను. కేపుట వును నుండివచ్చుచున్న 'గలీషియను' అను బ్రిటీషు నావలోని సైనికోద్యోగుని, వాని నవుకరుని ఖయిదీలుగా బట్టుకొని, పడవయొక్క కాగితముల నపహరించి, అందుకు గసీదిచ్చి, తీగలులేని తంత్రీయంత్రములయమును చెడగొట్టి "బిడ్డపాపలును స్త్రీలును" ఇందుండుటవలన పడవను ముంచనని చెప్పి కెప్టాను గలీషియను నావను ఇంగ్లండుకు పోనిచ్చెను. తరువాత 'కల్వారా' యను బ్రిటీషు నావయొకటి దీనివలననే ముంచబడెను. ఇంతటితో కెయిజరు విలియండర్ గ్రోసికి ఆయుర్దాయము నిండెను. బ్రిటీషువారి క్రూయిజరగు హైఫ్లయర్ యనునది ఒక్కగంట పోరాడి దీనిని స్పానిషు ఆఫ్రికాతీరమున రయోడీ ఓరో వద్ద సముద్రమున కొప్పజెప్పెను. జర్మను నావ ఉద్యోగులు ఖయిదీలుగా బట్టుబడినను తగిన మర్యాదలు చూపబడెను.

బాల్టికు సముద్రములో రష్యనులకున్న నావలు కొద్ది. జర్మనీకున్న యుద్ధనావలముందు వీనికిని ఆగవు. లీబానగరముమీదను, ఆలండు ద్వీపములమీదను జర్మనునావలు ఫిరంగులను కాల్చి అప్పుడప్పుడు నష్టము కలిగించినవి. లైటుహౌసులను పడగొట్టినవి. గల్ఫ్ ఆఫ్ ఫిన్లాండువరకు వెళ్లి సంచారము చేసి వచ్చినవి.

హెలిగోలాండు బైట్ లో సముద్రయుద్ధము.

ఆగస్టు 28-వ తేదిని రెండు బ్రిటీషు సబ్మెరైనులు జర్మను నౌకాశ్రయము హెలిగోలాండు బైటువద్దకు వెళ్లి, గ్రోవగప్పిపోయి [illegible] కదలుచు సముద్రపు పైభాగమున నుండెను. వీనిని పట్టుకొనుటకయి ఫియర్ లెస్ అను బ్రిటీషు క్రూయిజరు పరుగెత్తుకొనివచ్చుచుండెను. ఈ మాటిని గూడ నిముషములో పట్టుకొనవచ్చునని, జర్మను టార్పిడో బోట్లు, డిస్ట్రాయరులు, క్రూయిజరులు రేవునుండి బయటికి వచ్చెను. బ్రిటీషునావలు కదలజొచ్చెను. జర్మనులు వెంబడించిరి. ఈ విధముగా వంచి ఎత్తువేసి జర్మను నావలను వారి కోటలలోని ఫిరంగుల సంరక్షణము నుండి తప్పించి, కమాండరు కీసుగారు ఉత్తర సముద్రములోనికి లాగుకొనిపోయిరి. జర్మనుల వెనుకకు పోకుండుటకయి యిచ్చట బ్రిటీషు డిస్ట్రాయరులు, లైటుక్రూయిజరులు పెనకబ్రగనలె వ్యూహము పన్ని సిద్ధముగానుండెను. ఆ సమయమున 5 గంటలకు మంచు కురియుచుండగా, ఏమియు కనపడకపోయినను యుద్ధము ప్రారంభమయ్యెను. జర్మనులు మిగుల ఆవేశముతో బోరిరి. ఇంగ్లీషువారి ఆరెతూసా డిస్ట్రాయరును జర్మనువారివి రెండు డిస్ట్రాయరులును 55 నిమిషములు ముట్టడించి యూపిరాడకుండ జేసినవి, ఇతర సహాయమువలన నీ రెండును ముంచివేయబడెను. ఇంగ్లీషువారి లిబర్టీ, లార్టిస్ డిస్ట్రాయరులను జర్మనువారివి ముట్టడించి చీకాకుపరచెను. లార్టిసు నావకు కప్టను అగు బార్ట్లెట్ మీద ఒక షెల్లు పడుటవలన నతడు మృతినొందెను. ఈ నావకు దెబ్బలు పూర్తిగా తగులుటవలన వెనుకకు తగ్గిపోయెను. మరి రెండు జర్మను డిస్ట్రాయరులలో నొకటి ఫిరంగిగుండ్లవలన బొత్తలుపడి మునిగిపోయెను. రెండవది మునిగిపోయినను నావికులు బ్రిటీషువారివలన రక్షింపబడి ఖయిదీలు

చేయబడిరి. ఈ యుద్ధమును త్వరలో పూర్తిచేయుటకయి డ్రెడ్నాటులతో సమానమయిన బ్రిటిషు బేటిలుక్రూయిజరులు, లయను, ప్రిన్సెస్ రాయల్, న్యూజీలాండు, ఇన్విన్సిబిల్ అనునవి రంగములో అడ్మిరలు బియాటీగారి నాయకత్వముక్రింద ప్రవేశించెను. ఈ మహా యుద్ధనావలలోని 13 ఇంచి ఫిరంగుల ముందర జర్మనునావలలోని 4 యించి ఫిరంగులు గాలికుసాకు లాయెను. మేనిజ్, కోలన్ అను రెండు జర్మనుక్రూయిజరులు బ్రిటిషు ఫిరంగులచే తగులబెట్టబడి ముంచివేయబడెను. అరియాడ్ని యను నౌక క్రూయిజరుకు గూడ నిదే గతిపట్టెను. మిగిలిన జర్మనునావలు దెబ్బలుతిని తప్పించుకొని విల్హెల్మ్సు హేవెన్ హార్బరులోనికి పరుగెత్తెను. హార్బరుయొక్క ఫిరంగులను తప్పించుకొనుటకు వీలుపడనందున ఇంగ్లీషువారు యుద్ధము నాపిరి. జర్మనులు 4 డిస్ట్రాయరులను, మూడు క్రూయిజరులను, 1000 మనుష్యులను పోగొట్టుకొనిరి. మిగిలిన ప్రతినావకును దెబ్బలు తగిలెను. ఇంగ్లీషువారినావలలో ననేకములకు దెబ్బలు తగిలినవిగాని ఒక్కటియు మునిగిపోలేదు. 15 దినములలో నావలకు తగిలిన మరమ్మతులు చేయబడి తిరిగి సముద్రములో తమ నిర్ణీత స్థానము నాక్రమించుకొనియెను. ఇంగ్లీషువారిపక్షమున నీ పోరులో 34 మంది ఆఫీసరులును, మనుజులును మృతినొందిరి.

సెప్టెంబరు 5-వ తేదిని స్కాట్లండుతీరమున సెయింటు ఆబ్సుహెడ్డు అనుచోట ఒకజర్మను సబ్మెరయిను, పాత్‌ఫైండరు అను బ్రిటిషువారి వేగుపడవను టార్పెడోవేసి 268 మనుష్యులతో ముంచివేసెను. సెప్టెంబరు 13-వ తేదిన బ్రిటిషువారిది "ఇ 9" అని పిలువబడు జలాంతర్గామి హెలిగోలాండుపైపునకు వెళ్లి జర్మనువారి హేలాయను క్రూయిజరును రెండు టార్పెడోలువేసి ముంచి పాత్‌ఫైండరును ముంచినందునకయి జర్మనులు చెల్లింపవలసిన ఋణమును తీర్చుకొనివచ్చెను. కాని సెప్టెంబరు 22-వ తేదిన ఇంగ్లీషు తీరమున ఒక జర్మను సబ్మెరయిను పెద్ద ఆర్మర్డుక్రూయిజరులగు అబౌకర్, హోగు, క్రెస్సీలను ముంచివేయుట ఇంగ్లీషువారికి జర్మను సబ్మెరయిను లెంత నష్టమును కలుగజేయగలవో చూపింప గలిగెను.

ఆస్ట్రియా-సర్వియాల రెండవయుద్ధము

హాజ్జా-లోస్‌నిట్జాలవద్ద సర్వియనులచేత పరాజితులయినను, ఆస్ట్రియనులు రెండవపర్యాయము తిరిగి సర్వియాపై వెడలిరి. అయిదు దిక్కుల నీపర్యాయము అయిదు కోరులసేన ($2\frac{1}{2}$ లక్షలు మొదలు 3 లక్షలవరకు) పంపబడెను. సేవు డ్రీనా నదులవద్దనున్న సైన్యము పూర్వమువలెనే గట్టిగా నెదుర్కొనబడి తరిమివేయబడెను. ఇచ్చట ఆస్ట్రియనులకు సాయముజేసిన డాన్యూబునదిలోని యుద్ధనావల బారులకు సయితము సర్వియనులు జడియలేదు. వాలియేలోవో దిక్కున దేశప్రకృతినిబట్టి ఆస్ట్రియనులు గెలిచిరి. సర్వియనులు కొద్ది సైన్యములనుమాత్రమే యుంచిరి. ఇచ్చటికి ఆస్ట్రియనులు కావలసినంత సేనను బంపి వాలియేలోవోను బట్టుకొనిరి. బెల్గ్రేడు ముఖ్యనగరముపయి ఎప్పటియట్లే ఫిరంగులను వదలుచుండిరి రోజాను అనుకొండవద్ద సర్వియనుల నోడించి పారదోలి ఆస్ట్రియావారు దానిని పట్టుకొను నప్పటికి బెల్గ్రేడు నగరమును కాపాడుకొను సదుపాయము లేదో యను భీతి సర్వియనులకు విశేషముయ్యెను. అదృష్టవశమున నింతలో ఒక్కదినములో 25 మైళ్లుపరుగెత్తుకొనవచ్చిన పటాలమొకటి సర్వియనులకు సాయపడెను. వీరప్పుడు ఆస్ట్రోహంగేరియనుల నత్యుత్సాహముతో కొనిరి. మూడుదినములు నత్యంత పరాక్రమముతో బోరి శత్రువులను వారికిందకములనూడ సయితము పారదోలి గుక్కతిప్పుకొనుట కవకాశమయినను గలిగించలేదు. ఈసమయముననే సర్వియా యువరాజు రణరంగమునకు వచ్చి సేనల కత్యుత్సాహమును బురికొల్పెను.

ఈయుద్ధములో నతి సాహసవంతమగు కార్యము సెమిలిను నగరమును సర్వియనులు పట్టుకొనుట. ఈనగరమునుండి ఫిరంగులనుగాల్చి బెల్గ్రేడుకు నష్టము శత్రువులు కలుగజేయుచున్న సంగతిని గురించి మనము చదివియేయున్నాము. డాన్యూబునదికి తాత్కాలిక వంతెనలు కట్టుకొనిదాటి, ఆస్ట్రియాభూమిలోని సెమిలినును సర్వియావంటి స్వల్పరాజ్యము పట్టుకొనుట సాధారణమయినపని కాదు. ఇచ్చట కావలసినన్ని యుద్ధసామానులు, భోజనపదార్థములు సర్వియనుల వశమయ్యెను. ఇంతటితో దమవిజయయాత్ర నాపక హంగరీకి ముఖ్యపట్టణమగు బుడాపెస్టునే రష్యనులకు సహాయము జేసి పట్టుకొనవలయునని యాచిన్ని దేశపువా రుద్యుక్తులయి యుండిరి. హంగరీ ప్రజలు భయకంపితులయి బుడాపెస్టును రక్షించుట కనేక ప్రయత్నములను జేయుచుండిరి. కాని అధిక సేనలు ఆస్ట్రియానుండి వచ్చినవి. సెమిలినును సర్వియనులు వదలిపెట్టి పోవలసినవారయిరి. సర్వియాకు పడమటి హద్దులలో ఆస్ట్రియా తొందరలుకలుగుటచే ఉన్న సైన్యమంతను పోగుజేసికొని ఎదిరించుట యావసరమగుట సెమిలినునువదలి పెట్టవలసివచ్చుటకు గారణము. సర్వియావారలనకలుగుచున్న బాధలను తప్పించుకొనుటకయి అనేకలక్షల సైన్యమును సరిహద్దులలో ఆస్ట్రియా యుంచవలసివచ్చి, తన యావచ్ఛక్తితోను రష్యానెదుర్కొన జాలకుండుటయే మిత్రమండలికి సర్వియా జేయుచున్న సహాయము. బోస్నియాలోనికి పంపబడిన సర్వియాసేన నచ్చటి విషెగ్రాడు నగరమును పట్టుకొనెను. మాంటినీగ్రో బోస్నియా కుత్తర భాగములను పట్టుకొనెను. మాంటినీగ్రో సేనకట్టారో దుర్గమును పట్టుకొనుటకయి కొంత పంపబడెను. సెరజేవో నగరముమీదికి మరికొంత వెళ్లెను.

ఆకాశయుద్ధములు

అక్టోబరు ఎనిమిదవ తేదిన డసెల్డార్ఫులోని జర్మను జెప్పెలిను కర్మాగారము మీద బాంబులనువేసి బ్రిటిషువైమానికులు అందరి జెప్పెలినులను తగలబెట్టిరి. ఇంతకు ముందాగస్టు 21వే దిన, ఆంట్వెర్పు ఆస్టెండు నగరములమీద జర్మనులు బాంబులను వేసి నిప్పంటించిరి. ప్యారిసు మీద ననేకపర్యాయములు జెప్పెలినులు బాంబులను వేసినట్లు వినుచునే యున్నాము. ఇటీవల ఇంగ్లీషుతీరమున చాలపర్యాయములు బాంబులు వేయబడెను. లండనుమీద సయితము ప్రయోగింపబడినవి. జర్మనీలోని నగరముల మీదను తఱుచుగా మిత్రమండలి వారు బాంబులను ప్రయోగించి నష్టము కలుగజేయుచున్నారు. ఒక నెలక్రిందట కార్ల్సురూపట్టణ మీవిధముగా నష్టపడినందున కెయిజరుగారు నాప్రయిసను సయిత కాగల్సు ప్రజలకు శత్రువిమానములు నష్టము



డసల్డార్ఫులోని జెప్పెలిను కర్మాగారము పయిన బాంబుల నాంగ్ల వైమానికులు వేయుట


కలుగజేసినందున కడుపుమండుచున్నదని తంత్రీవార్త నొసంగియుండిరి. జూన్ నెల మధ్యమున వార్నెఫోర్డు అను ఆంగ్లవైమానికుడొక జెప్పెలిను మీద నెగిరి నాలుగు బాంబులను వేసి దానిని భస్మముజేసినందునకయి జార్జిచక్రవర్తిగారు విక్టోరియా క్రాసు బిరుదమునొసంగిరి. శత్రుదేశముల హద్దులన్నియు రాత్రింబగల్లును అనేకవందల విమానములచేత శత్రువిమానములు రాకుండ కావలి కాయబడుచున్నవి. అయినను ఆకాశమార్గ మతి విశాలమయిన దగుటచే కొన్ని తప్పించుకొని నష్టము కలుగజేయుచునేయుండును. పెద్ద పెద్ద పట్టణములలో భవనముల శిఖరముల మీదికెక్కి దూరదర్శనీ యంత్రములను బెట్టుకొని నిరంతరము శత్రువిమానములు వచ్చుచున్నవేమోయని చూడబడుచుండును. సెప్టెంబరు 6-వ తేదిన రష్యాసైన్యముల మీద నెగురుచున్న యొక జెప్పెలును భూమిమీద సెగజువద్ద కూల్పబడి ప్రయాణికులందరు ఖయిదీలు జేయబడిరి. ఫవుంటెను పెకాలవలెనుండు విమానబాణములను గురించియు, వివిధ విమాననిర్మాణమును గురించియు, ఈసంచికలో వేఱొకచోట వ్రాయబడిన వ్యాసములను ముద్రింపబడిన పటములను జదువరులు చూడనగును.




ఓడ తెప్పలను యుద్ధశాల పయిన బాంబులను వేయుటకయి ఎగురుట



బాంబులను తెప్పలను నుండి వేయు నూతన పద్ధతి




విమానము, అందలి ఫిరంగి



టార్పిడో మర



టార్పిడో



టార్పిడో నేలమీద పడువిధము

రష్యా జయములు

జనరలు వాన్ క్లక్కుగారి సైన్యపు ఫిరంగులధ్వని ప్యారిసునగరములో వినబడుచుండగా రుష్యనులు తూర్పుప్రష్యాను, గలీషియాను పట్టుకొనుటకయి సర్వప్రయత్నములను జేయుచుండిరి. మొట్టమొదట ఆకస్మికముగా ఫ్రాన్సునోడించి తరువాత రష్యాను మట్టుపెట్టవచ్చునని తలంచిన కైయిజరుగారి యుక్తులేవియు కొనసాగలేదు. రష్యా తూర్పుప్రష్యాలో ప్రవేశించుటవలన పడమట ఫ్రాంసు ఇంగ్లండులమీద దుడుకు తగ్గెను. జనరలు సాంసనోఫ్ క్రిందను చాలదేశమును రష్యను లాక్రమించుకొనిరి. జర్మనీవారు ఒకదిక్కునుండి రష్యనుపోలండులో ప్రవేశించుటకును, ఆస్ట్రియావారు గలీషియానుండి దక్షిణమున రష్యారాష్ట్రమగు లబ్లినును నాక్రమించుకొని, ఇచ్చట జర్మనులతో గలిసి రష్యనుసేనలను హతము చేయుటకును వ్యూహములు పన్నబడి యుండెను. ఇందుకయి ఆస్ట్రియనులు లబ్లినుమీదికరిగిరి. ఆస్ట్రియావారి సత్తువ నెరిగియున్న రష్యావారు సైన్యమును రెండుగా విభజించుకొని త్రికోణమువలె వ్యూహమును పన్ని రెండుసేనలును ఆస్ట్రియాలోని గలీషియాకు ముఖ్యపత్తనమగు లెంబర్గులో గలుసుకొనునట్లు సంకల్పించిరి. లెంబర్గులో లబ్లినుకు వెళ్లిన సేనకు సహాయము జేయుటకయి ఆస్ట్రియను లుంచిన మూడు ఆర్మీకోరులును, మూడు అశ్వసేనలును (డివిజనులు) గలవు. వీనిమీద రష్యనులుపడి జనరలు రసీగారి యాధిపత్యము క్రింద లెంబర్గు నాక్రమించుకొనిరి. లెంబర్గెప్పుడు పడినదో అప్పుడే

వెనుకనుండి రష్యనులువచ్చి మీదపడకుండుటకయి లబ్లినుఆస్ట్రియను యనులు విడిచిపెట్టవలసివచ్చెను. జ్లాటాలీపాపానదీ ప్రాంత్యమున 20000ఆస్ట్రియనులు హతులయిరి. 140 మైళ్ల దేశమును 17 దినములలో దాటి గలీషియాలోనున్న ఆస్ట్రియను సేనను రష్యను లోడించుచుండిరి. హాలిక్సువద్ద జరిగిన పోరులో ఆస్ట్రియనులు 5000 సైన్యమును గోలుపోయిరి. ఒకచోట 25 మందికోసక్కులు 282 మందిఆస్ట్రియనులుండుటను జూది 8 ఒట్టేలుగాచీలి అశ్వైపుల నుండియు ఘోల్లుకేకలు వేసిరి. అనేక వందలనుంది వచ్చుచున్నారని ఆస్ట్రియనులాయుధముల నేలమీద వేసి "మాదేవుడును మీ దేవుడే" యనివశమయిరి."

లెంబర్గు నాస్ట్రియనులు వదలి పరుగెత్తినప్పుడు అనేకవేల తూటాలు, 300 ఫిరంగులు 30 రయిలు ఇంజనులు ఇతర సామానులు విజయుల వశమాయెను. రష్యనులకు చిక్కిన ఖయిదీల మొత్తము డెబ్బదివేలు. అనేక పురజనులు నగరమును విడిచి వియ్యన్నాకు బరుగెత్తిరి. కాని పురజనులమీద ఒక్క ఫిరంగి యయిన కాల్చబడ లేదు. ఒక్కదమ్మిడి రొక్కమయిన సంగ్రహింపబడలేదు. ఒక్క దౌర్జన్యమయిన చేయబడలేదు. తరువాత జనులే రష్యనుల కాతురతతో నాహ్వానముసంగిరని రష్యావారు ప్రకటించిరి. లెంబర్గుకు ముప్పది మైళ్లదూరములో నున్న హాలిక్సు అనుపట్టణము లెంబర్గు పడిన 24 గంటలలో రెండు దినములు కఠిన యుద్ధము జరగిన పిమ్మట జనరలు బ్రుసిలోఫ్ గారిచేతిలో బడెను. లూబ్లినుపట్టుటకయి వెళ్లిన 4లక్షల ఆస్ట్రియను సేనగతి శోచనీయ మయినది. లెంబర్గును బట్టిన రుస్కీగా రొకదిక్కునుండి, హాలిక్సునుబట్టిన బ్రుసిలోఫ్ గారింకొక వయిపున, అంతకు ముందు లూబ్లిను ప్రాంతములో నున్న రుష్యను సేన మూడవ పార్శ్వమునుండి ముట్టడించగా ఆస్ట్రియా జనరలు వాన్ ఆఫెనుబర్గుగారు తాళజాలకపోయిరి. రష్యను లీసేనలో జాలభాగము నోడించి ఖయిదీలను జేసిరి. ఈ యపజయమునకయి ఆఫెన్‌బర్గుగారును, మరి యయిదుగురు జనరలులును పనినుండి తొలగింపబడిరి. లూబ్లిను యుద్ధము 3 వారములు 200 మైళ్లవిశాలభూమిమీద జరగినది. జర్మను సైన్యములుగూడ సహాయమునకు వచ్చెను.




కోసక్కు సైనికుడు

జర్మనులవి కెయిజరుగారి దస్కతు గల 30 ఫిరంగులు సయితము రష్యనుల వశమయ్యెను. ఆస్ట్రియావారి బుకోవినా రాష్ట్రమును, దాని ముఖ్యనగరమగు ఛర్నోవిక్కును రష్యను లాక్రమించుకొని రష్యను పురపాలకుడే రష్యావారు ప్రజలను బహున్యాయదష్టిలో జూచుచున్నారని ప్రకటించ వలెను. దీనితో పోలెండులో జర్మనులు పట్టుకొని పాడుచేసిన కాలిష్‌నగరదుస్థితిని విచారించినప్పుడు రష్యా జర్మనుల పరిపాలనా పద్ధతులలో గొప్ప తారతమ్యము జూపట్టకపోదు. ఇప్పటి రష్యను ప్రజలలో పశుచువారిని పట్టుకొని, పటాలములలో జేర్చినను సైన్యమునకు ముందు బెట్టి, రష్యనులపయిన జర్మనులు కాల్చుచునిరి. కాల్చనియెడల చంపివేసెదమనిరి. నగరమును ఇష్టము వచ్చినట్లు మేజరుఫ్రూకుగారు దోచుకొనిరి.

ఆస్ట్రియావారు రష్యావారి మీదికి పంపిన లూబ్లిను, లెంబర్గు సైన్యములు . వెనుకకు పారిపోయి ఒకటి క్రాకోకును, రెండవది జెమిసులుకును చావు తప్పి చేరెను. ఈ జెమిసిలుకోట ఈ సంవత్సరములో ఏప్రెలు నెలలో రష్యనుల వశమయినది. తిరిగి జూన్ నెలలో ఆస్ట్రియా, జర్మనీ సేనలు రష్యనులనోడించి, పారదోలి జెమిసిలునువశముచేసికొనియెను. ఈగలీషియా యుద్ధములలోరష్యను సేనలో సగముభాగము మృతినొందిరో, జబ్బు పడిరో, గాయములుతినిరో పనికిరారయిరి ఆస్ట్రియనులలో 2,50,000 మంది నిహతులయిరి. 1 లక్షమంది ఖయిదీలుగాజిక్కిరి. 400ఫిరంగులు రష్యావారిచేతిలో బడెను ఈ గలీషియాలోనున్న ప్రిజెవద్ద కెరోసి నాయిలు భూములు సాలుకు 117 కోట్ల రూపాయిలు లభించునట్టి యావత్తును రష్యనుల వశమయి వారికి మహదైశ్వర్యమును సమకూర్చెను. ఈ నూనె భూములు ఆస్ట్రియా జర్మనీలకువిమానములకు, మోటరులకు కావలసిన నూనెనుసప్లయిచేయుచుండెను. ఇప్పుడది పోవుటచే కెరోసినాయిలు సప్లయివిషయమయి వారికి భయము కలిగెను. కార్పేథియను కనుమలను వశముచేసికొని అతిసారవంతమయిన హంగరీలోని డాన్యూబు మాగాణములమీద దిగవలయునని రష్యను కోసక్కులు తగిన ప్రయత్నములను జేయుచుండిరి.

ADMIRAL SIR JOHN JELLICOE



ఆంగ్లయుద్ధనౌకాదళాధిపతి: అడ్మిరల్ సర్ జాన్ జెల్లికో

ADMIRAL LORD FISHER



అడ్మిరల్ లార్డు ఫిషర్

REAR ADMIRAL MADDEN



రేర్ అడ్మిరల్ మాడన్: ఆలోచనసభాధిపతి

REAR ADMIRAL MOORE



రేర్ అడ్మిరల్ మూర్

ADMIRAL SIR HENRY JACKSON



మధ్యధరాసముద్రములోని యుద్ధనౌకాధిపతి: అడ్మిరల్ సర్ హెన్రీజాక్సన్

COMMODORE TYRWITT



కమడోర్ టైర్విట్

REAR ADMIRAL BEATTY



రియర్ అడ్మిరల్ బియాటి

COMMODORE KEYS




కమడోర్ కీస్

GURKHAS MARCHING TO THE FRONT



గూర్ఖాలు రణభూమికి నడచుట

THE DEADLY KUKRI



క్రూరమగు గూర్ఖాల ఖడ్గము

ఒరనుండి దీని నొకపర్యాయము దూసినయెడల గూర్ఖాలధర్మము ప్రకారము రక్తమును కార్చి తీరవలయును. ఒరలో నున్న రెండు చిన్న ఖడ్గములును ఉండును.

KILLING THE ENEMY



జర్మనులను గూర్ఖాలు పొడుచుట

GURKHAS ON A DEADLY ERRAND



గూర్ఖాలొక నదినిదాటి రాత్రివేళ జర్మనులను జంపుటకయి బయలుదేరుట

CUTTING THE THROATS OF GERMANS WITH THE KUKRI



కుక్రీలతో జర్మనుల గొంతుల కోయుట



అశ్వారోహులైన కోసక్కు సైనికులు

తూర్పు ప్రష్యాలో యుద్ధారంభమున ప్రవేశించిన రష్యాసేన లైక్, ఆలన్‌స్టేన్, గోల్డాపు గుంబిన్నెన్, ఇంస్టీరుబర్గు పట్టణముల బట్టుకొనెను. టిల్‌సిట్, కోనిగ్సుబర్గు రాష్ట్రములలోనికిని సైన్యము లంపబడెను. రష్యను జనరలు సాంసనోఫు అప్పటికే విశేష సహాయ్యము వెనుక లేక తూర్పు ప్రష్యాలో ప్రవేశించుటవలననితని సోల్డా నీడెన్బర్గు ఆస్టెరోడ్ కోటల పంక్తుల యెదుట మంచి అనుకూలమయిన స్థలములోనుండి జర్మను ఫీల్డు మార్షలు హిండెన్బర్గు ఎదిరించెను. జర్మనులు రయిలుమీద కావలసినన్ని సేనలను దెచ్చిరి. వారి త్రిప్పు ఫిరంగుల ముందర రష్యనులపని చాలకుండెను. రష్యనులు గట్టిగా ఓడగొట్టబడిరి. సేనానాయకుడగు సాంసనోఫుగారు ఒక మ్యాపును పరీక్షించుచుండగా ఒక షెల్లు ప్రేలి ఆతని మరికొందరుద్యోగీయులను జంపివేసెను. రష్యనులు పూర్తిగా తూర్పు ప్రష్యానుండి తరుమివేయబడిరి.

ఫ్రాన్సు

ఎన్‌కద్ద యుద్ధములు ప్రారంభమయిన పని గత ప్రకరణమునందు వ్రాయబడెను. నవంబరుమాసమంతయు ఒక కోటనో, ఒక కొండనో ఒక గ్రామమునో కొంతస్థలమునో జర్మనులు పట్టుకొనుట, తిరిగి వానిని ఫ్రెంచివారాక్రమించుకొనుట, ఘోరయుద్ధములు జరుగుట, ముందునకువచ్చుట, వెనుకకు పోవుట వీనితోనే శత్రువులకు సరిపోవుచుండెను. కర్గనమీద నవంబరు 2_వ తేదిన కొన్ని ఫిరంగులను జర్మనులు వేసిరి. కాని ఒక్కరోజు అయిన పిమ్మట వెనుకకు తరలిపోయిరి. పోల్లిబీకును, మెస్సీన్సును, ఫ్రెంచి మొరాకా సైన్యములును, హైందవ సైన్యములును జర్మనులవద్దనుండి పట్టుకొనిరి. ఈ ఎమిజాయుద్ధములో ఇంగ్లీషు సైనికులు పోరాటరీతిని జూచి జర్మనులే [illegible]. బ్రిటిషు కాల్బలము, హైందవకాల్బలములును [illegible] జర్మనీలో [illegible] కేజర్ ప్లాటె అను [illegible] పత్రికా ప్రధానసంపాదకుడే వ్రాసి, బ్రిటీషువారి యుద్ధసామర్థ్యమును [illegible] జర్మనీవారికి [illegible]. ప్రిన్సు ఆఫ్ వేల్సు [illegible] పంపబడెను.

[illegible] ఫ్రెంచి ఆర్మీ బులెటిక్ పత్రికయందు వ్రాసెను:— వైప్రసు యుద్ధము మన దేశయుద్ధశాస్త్రమునందు సుప్రసిద్ధమగును, ఇంగ్లీషువారు కాలమునకు దగినట్లు చేసిన సహాయము [illegible] జేయును. ఆల్సేసు లోరేయినులో ఫ్రెంచివారు [illegible] రైనునదీ ప్రాంతమునుండి వోస్జెసుకు జర్మనులు గొప్ప సేనను [illegible]. ఫ్రాన్సుదేశములో డిసెంబరు మాసాంతమునకు జర్మను లాక్రమించుకొనిన భూమి దేశమునకు [illegible] 100 కి $3\frac{3}{4}$ వంతులు లేక 20,100 కిలోమీటరులు. 10 దినములు [illegible] జబ్బుజేసినందున [illegible] 20 వ డిసెంబరున [illegible] కేగిరి. క్రిస్మస్ పండుగ దినమునకు ఆంగ్ల-హాయిందవ సైనికులకును అధనివేశముల వారకని శ్రీరాజదంపతులు [illegible], వారి దస్కతుగల [illegible] పంపి వారి నానందింపజేసిరి. ఫ్రెంచివారిపక్షమున ఆర్గోన్ని యుద్ధములో బోరుచున్న ఇటాలియాను దేశభక్తుడగు గారిబాల్డీగారి మనుమడు కందకములను బట్టుకొనబోవుచుండగా మృతినొందెను. ఈయన అయిదుగురు సోదరులతో యుద్ధమునకు బోయెను.

భారతీయ సైనికులు

యుద్ధము ప్రారంభము కాగానే హైందవుల రాజభక్తిని చక్కగా నెఱింగియున్న మన రాజప్రతినిధిగారు సకల యుద్ధపరికరములతోను 75,000 మందిని ఫ్రాన్సునకు సర్ జేమ్సు విల్‌కాక్సుగారి నాయకత్వము క్రిందపంపిరి. మార్సెయిల్సు నగరములోదిగి 'లామార్సెయిల్సు' అను ఫ్రెంచి జాతీయగీతమును వీధులలో నడచుచున్న బెలూచీసైనికులు బ్యాండుమీద పాడినప్పుడు ఫ్రెంచివా రానంద పరవశులయిరి. మా దేశమును తూర్పునుండి రక్షింప వచ్చిన వీరులని పొగడిరి. వీరి సంసారములకు సహాయార్థమయి రాజప్రతినిధిగా రొక కోటిరూపాయలు వసూలుచేసిరి. రణరంగమునందు కులకట్టుబాటుల ప్రకారము భోజనసదుపాయము లేర్పాటుచేయబడెను. వీరికి హిందూదేశపు భోజనసామాను ననేకమంది పంపిరి. వైద్యశాలలు ఉష్ణప్రదేశములలో గట్టబడెను. వీరికి కావల

సిన వస్తువుల నొసంగుటకయి గ్రేటు బ్రిటనులో కొన్ని నిధులేర్పడెను. రాజుగారు స్వయముగా వెళ్లి యుద్ధభూమిలో జూచిరి. లార్డు రాబర్ట్సుగారును, నగువాగ నిటీషల ముఖ్యమంత్రిగారును చూచి వారి ధైర్యసాహసముల గొనియాడిరి. చేతులు చేతులకలిసి బల్లెముల నుపయోగించు నప్పుడు ఒక భారతీయునికి పదిమంది జర్మనులయినను ఆగలేరని జర్మనులీ యుద్ధములో ననుభావముమీద తెలిసికొనిరి.



రాంయుకాపెల్లివద్ద ఒక సిక్కులాంసరు సైనికుడు జర్మనుని బల్లెముతో పొడవగా నతడు, అనివాడు చేయినెత్తుట.

భారతీయ సైన్యముచే చాల చోట్ల నోడింపబడుట జర్మనులకు బహులజ్జాకరముగా నుండెను. ఇండియనులతో చేతులు చేతులు కలిసి పోరాడుట కేవలము గన్నాధ్యానని జర్మనులు గ్రహించి సిగ్గుపడ జొచ్చిరి. ఇండియనులు వీరిగా నవంబరు మాసము మొదలు రణరంగమునందు ప్రవేశ పెట్టబడిరి. వారి సాహస పరాక్రమములను గొనియాడుచు సర్ జాన్ ఫ్రెంచిగారే వ్రాసి యుండిరి. ప్రాణముల మీద వారి కింత యలక్ష్యమో స్వయముగా కండ్లతో జూచిన అనేక వార్తాపత్రికలవారు వ్రాయను మొదలిడిరి. కొన్ని మాసములలో రాజప్రతినిధిగారు 1,25,000 మంది భారతీయ సైనికులను దిరిగి ఫ్రాన్సుకుబంపిరి. రాంసుకాపెల్లి వద్ద 5000 మంది బెంగాలు లాంసరులు జర్మనులమీద పడి ఓడించి 12 నాకాఫిరంగులను 1000 మంది ఖయిదీలను బట్టుకొనిరి. వీరి సాహసమును గూర్చి ఫ్రెంచి పత్రికలును శేషునివలె గొనియాడుచు వ్రాసినవి. అనేక పర్యాయములు అనవసరముగా జచ్చిపోయెద రను భయముతో జర్మనులమీద పడకుండ కూడ ఆఫీసరులు హైందవుల నాపవలసి వచ్చుచుండెను. గుర్ఖాలుఅనేక సాహసకృత్యములను రాత్రివేళను, కందకములలోను జేసిరి. ఈ సంబంధమయిన చిత్రపటము లీ సంచికలో గలవు.



ఒక భారతీయసైనికుని ఇద్దరు హైలాండు సైనికులు నూతన మిత్రత్వము



తుపాకిమందుచే బంధీయమును పేల్చిన కందకము

నవంబరులో మూడువారములు ఈప్రెసు లాబాసి ప్రాంత్యములనున్న హైందవసేనయు నిలుచుటకు నీడ నీయక ఫిరంగులను జర్మనులు విడిచిరి. ఆ దినమున హైందవసేన సన్నగిలుచుండెను. శత్రువులున్న తావు కనపడదు. చేతితో పోరుచుటకు వీలుపడదు. పనిచేయునది ఫిరంగులు. ఈయవస్థ నిత్యనాటకముగా నుండెను. ఒక గూర్ఖాకంపెని జర్మనుల కందకములలోని కొక రాత్రివేళ కప్పలవలె ప్రాకిపోయి అందున్న వారిలో నవేకలగొంతులు కోసిరి. ఇంకొక కందకమునకు గుంటలత్రవ్వి అందు తుపాకిమందు పెట్టి దానిని పేల్చుటచే ఆ కందకమంతయు బద్దలయి లోని జర్మనులు చచ్చిరి.

ఈజిప్టు సరిహద్దులలో తురుష్కులకును బికనీరు ఒంటె పటాలమునకును ఈ వారములోనే పోరుజరుగగా బికనీరువారు గెలిచి తురుష్కులను దరిమివేసిరి.

ఈ చిత్రపటము సంచికలో గలదు. నవంబరు 20వ తేదిన బికనీరు పటాలము వలన 70 మంది బెహూసియనులు చంపబడిరి. ఈ మాసమందే జర్మనుల నతిసాహసముతో జంపినందునకు గంగాసింగు నేగీకి విక్టోరియాక్రాస్ ఒసంగబడెను. ఈతనికి రెండు చేతులలోను, రొమ్ములోను గుండు దెబ్బలు తగిలెను. ఒక జర్మను నావ్యగిని చంపి వానికత్తిని లాగుకొనెను. నాలుమంది జర్మనులను జంపెను.

25వ తేదీ అక్టోబరున లాహోరు డివిజన్, న్యూషాపెల్ వద్ద తీవ్రముగా బోరెను. అక్టోబరు 29వ తేదిని 47 పటాలపు సిక్కులు, సాపర్లు మైనర్లువారికిదివరకున్న గొప్పకీర్తిని కాపాడుకొనగలిగిరి. నవంబరు 22న గూర్ఖాలున్న పంక్తులు శత్రువులచేత భేదింపబడినవి. రెండవ గూర్ఖాపటాలము కర్నలు నోరిగారిక్రింద సాహసముతో బోరి శత్రువులనుదరిమెను. "నేను చూచినంతవరకు హైందవులు క్రొత్తభూమిలో క్రొత్త పద్ధతుల ప్రకారము పోరాడవలసి వచ్చినను, తమ గొప్ప కీర్తిని నిలుపుకొనుచున్నారు." అని జనరలు ఫ్రెంచిగారు యుద్ధాంగమంత్రికి తెలిపియుండిరి. డిసెంబరు నెలలో శ్రీజార్జి చక్రవర్తిగారు యుద్ధభూమికివెళ్లి అన్ని సైన్యములను జూచి హైందవసైనికులను ప్రత్యేకముగా నభినందించి వారికపరిమితానందమును గలుగజేసిరి. బెల్జియము రాజుగారిని, ఫ్రెంచిప్రెసిడెంటును, జనరలు జోఫ్రె ప్రభృతులను చూచి వారితో ముచ్చటించిరి. ఈజరుకాలువ వద్ద 12 జర్మను ఆర్మీకోరులు 4 అశ్వసేనలు 3 వారములు మిత్రమండలి నెదిరించి 1,20,000 మందిని కోలుపోయి, వెనుకకు పోయిరని ఫ్రెంచి వారు డిసెంబరు 2వ తేదిన ప్రకటించిరి.

"మొట్టమొదట మనము ఇండియను సేనకు శౌర్యము కలదా యని నీచముగా చూచితిమి. ఇప్పుడా యభిప్రాయమును మార్చుకొన వలయును. వారి దెబ్బలకు మనము తాళజాలము. వారు మన పయిన ఆకాశము పగులునట్లు అరచుచు మీద పడిరి. వారి అరపుల




పిల్లులవలె సులభముగా జర్మనుకందకములలో దుముకుటకై పరుగెత్తుట

ముందర మన హస్తములు పనికిరావు [illegible]. పిల్లులు సులభముగా గోడలు దూకునట్లు ఆ నేరములు [illegible] కత్తులు [illegible] [illegible] జర్మను "[illegible]" [illegible] వ్రాసెను.

ఆగాఖానుగారు డార్డనెల్సు మీదికి పోవుటకును, ఈజిప్టును కాపాడుటకును కూడిన హైందవసేనను సూయజుకాలువలోని పోర్టుసెడ్‌లో చూచి యుత్సాహపూర్వకముగా వారితో ప్రసంగించి, ఆనందమును బుట్టించిరి.

బెల్జియము

సెప్టెంబరు 22-వ తేదీని ఒక జెప్పెలిను ఆంట్వెర్పుపయి నెగిరి బాంబులు వేసెను. ఇప్పటికి 2,500 మంది జర్మనులను కొద్దిపాటి బెల్జియను లెదిరించి పారద్రోలిరి. 26-వ తేదీని బెల్జియనులు ఆంట్వెర్పును వదలి జర్మనుల్నెదిరించి పారద్రోలి అలోస్టు నాక్రమించుకొనిరి. 28-వ తేదీని జర్మనులు తిరిగి ఈ నగరములోని మూడు కోటలమీద దాడి చేసిరి; కాని లాభము లేకపోయెను. ఈ ప్రాంతములలోని పొలాలు, ఫ్యాక్టరీ గ్రామములను జర్మనులు తగులబెట్టిరి. అక్టోబరు 1-వ తేదీన ఆంట్వెర్పులోని పశ్చిమకోటలమీద ఫిరంగులు విస్తారముగా కాల్పబడెను. అక్టోబరు 5-వ తేదీన కోటలు నాశము చేయనిచో నగరముమీద కాల్చెదమని జర్మనులు తెలిపిరి. నెత్తునదిని దాటి నగరములో ప్రవేశించుటకు జర్మనులు చేసిన ప్రయత్నములు విఫలములాయెను. అక్టోబరు 8-వ తేదీన బెల్జియము రాజు ఆంట్వెర్పును వదలి సల్జేటు గ్రామమునకు వెళ్లెను. పట్టణములో ఫిరంగిగుండ్లు కొల్లలుగాపడి భవనములకు నిప్పంటుకొనెను. వేనవేలజనులు ఆస్టెండునకు పరుగెత్తిరి. హైకోర్టు తగులబడెను. 5 లక్షల శరణార్థులు హాలెండు సరిహద్దులలోనికి చనిరి. నీటిచెరువులయొద్దలు [illegible] చేయబడెను. కిరోసినాయిలు చెరువులకు నిప్పంటుకొనెను. బెల్జియముసేన ఆంట్వెర్పును వదలి పరుగెత్తిపోయెను. ఆంట్వెర్పుకోటలు వశమయ్యెను. జర్మనులు నగరమును ప్రవేశించిరి. బెల్జియములో నుండుట క్షేమకరము గాదని రాజుగారును మంత్రులును ఫ్రాంసులోని హావ్రేకు తమ రాజధానిని మార్చుకొనిరి. అక్టోబరు 12 వ తేదీన జర్మనులు బ్రూజెస్ నగరము నాక్రమించుకొనిరి. ఘెంటువద్ద 1,00,000 జర్మనులు కాపలాకయి యుంపబడిరి. ఈ నెలలో బెల్జియమునుండి డోవరుజలసంధికడకును వెళ్లి బ్రిటిషునావలను నాశనము చేయవలయునని జర్మనులు చేసిన ప్రయత్నము నిష్ప్రయోజనమైనది. ఆంట్వెర్పు, ఘెంటు, బ్రూజెసు నుండి, జర్మనులు ఫేరూట్ వెస్టెండులకు నడచుచుండిరి. ఈజరు కాలువ ప్రాంత్యదేశమును బెల్జియను లతిసాహసముతో రక్షించుచుండిరి.



ఆంట్వెర్పుపట్టణము

ఈజరు కాలువ లాకులను తెరచుటవలన కాలేకు వెళ్లుటకు ప్రయత్నించుచున్న వేనవేల జర్మనులు పల్లపునేలలలో మునిగిపోయిరి. ఎలుకలు బోనులలో చిక్కినట్లు వీరిపని యయినదని తెలుపబడెను. ఇచ్చట నొక్క వారములో 7-8 వేల మంది జర్మనులు ఖయిదీలుగా పట్టుకొనబడిరి. బెల్జియము రేవులకు చేరి కాలేకు వెళ్లుటకయి ప్రయత్నించుచున్న జర్మనుల మీద పశ్చిమ తీరములకు పయిగా ఇంగ్లీషు యుద్ధనావలును ఫిరంగినావలును ఫిరంగిధారలను కురిపించి వారి ప్రయత్నములన్నింటిని భిన్నము చేసివేసెను. ఫ్రాన్సులో ఏస్ నదియొద్దనుండి రయిలుల మీదను మోటారుబండ్లమీదను అర్ధరాత్రివేళ బ్రిటిషుసైన్యము పంపబడి బెల్జియముతీరమును ప్రవేశింపనున్న జర్మనులకు సైంధవులవలె నడ్డము పడి వారి విజృంభణము నాపివేసిరి. జర్మను లీకాలేప్రయత్నమువలన కొన్ని దినములలో 50,000 మందిని పోగొట్టుకొనిరి. 5,00,000 మంది సైనికు లీకాలేను పట్టు మనోరథము మీడేగలేక చాల నష్టపడి బ్రుసెల్సునగరమునకు తరలిపోయిరి.

బెల్జియములో నింగ్లీషువారు పోరుచున్న దిక్కునందు కెయిజరుగారు కొన్ని దినములు గడపి వెళ్లిరి. వారి విడిదిని వదలిన 20 నిమిషములలో బ్రిటిషు వైమానికుడు బాంబులను వేసి దానిని తగులబెట్టెను. కెయిజరుగా రదృష్టవశమున చావు తప్పించుకొనిరి. లాబాసె ప్రాంత్యములోను, డిక్సుమూడువద్దను జర్మనులు నవంబరు 15 వ తేది మొదలు అతిసాహసముతో బోరిరి. ఒక్క సైనికుడు తిరిగివచ్చినను కాల్చి వేసెదమని జర్మనులు త్తరువు లొసం

గిరి. అందుచే జర్మను పటాలములలో 100 కి 90 మంది యిచ్చట కీర్తిశేషులైరి. శైప్రెసు యుద్ధ మనేకదినములు జరిగినది. ఇంగ్లీషువారు ఫ్రాంసు నుత్తరతీరమునకు జర్మనులను వెళ్లనీయకుండ ఇనుపగోడలవలె నిలబడిరి. జర్మను లెన్నో వేల సైన్యమును గోలుపోయిరి. ఫ్రెంచి బెల్జియము ఇంగ్లీషు సేనలకును కావలసినంతనష్టము కలిగినది. కాని జర్మనువారి మనోరథ మీడేరినది కాదు. అటు తూర్పున వార్సా పడలేదు. ప్యారిసు, కాలేలు పశ్చిమమున వశము కాలేదు. అందుచే కైజరుగారికి కలిగిన మనస్సంతాపమునకు మితిమేరలేకుండెను.

సముద్ర యుద్ధము

అక్టోబరు కడపటి వారములో బ్రిటీషువారి హైటు క్రూయిజరు డన్కిర్కునుండి తిరిగివచ్చుచుండగా డోవరు జలసంధిలో ముంచబడినది. జర్మనులు ఐరిషుసముద్రములో ఇష్టమువచ్చినట్లు మందుగనులను వెదజల్లిరి. వర్తకమార్గములును గనులతో నిండియుండెను. అమెరికా, ఇంగ్లీషువారలకు కొన్ని స్టీమరులు మునిగి పోయెను. ఒక బ్రిటీషు గనికి తగిలి యోర్కు అను జర్మను క్రూయిజరు 382 మంది నావికులతో జర్మనీ కర్తవ్యము నున్న జాహాడ్షావెన్ యందు మునిగిపోయెను.

దక్షిణ అమెరికాలోని ఛిల్లీతీరమందు కొరొనెల్ వద్ద వ్యాపార నావలను ముంచుచున్న ఆరు జర్మను క్రూయిజరులు స్కార్న్‌హోర్టు న్యూరెన్‌బర్గు, నైసెనవ్, బ్రెమెన్, లీప్సిగు, డ్రెస్డెన్ అనునవి వానిని వెతకుటకయి వెళ్లిన మాన్‌మౌతు, గుడ్‌హోపు, గ్లాస్గో అను మూడు బ్రిటిషు క్రూయిజరుల నెదుర్కొని




మాన్‌మౌతు గుడ్‌హోపు యుద్ధనావలు తగులబడి మునిగిపోవుట

ఒక్కగంట కాలము పోరాడెను. మాన్‌మౌతు, గుడ్‌హోపు, నావలు మునిగిపోయినవి గ్లాస్గో క్రూయిజరుకు నిప్పంటుకొనినది. అదితప్పించుకొని పారిపోయినది. జర్మను నావలకు కలిగిన నష్టమంతగా గొప్పదికాదు. సముద్రయుద్ధములో జర్మను లింతవరకు గెలిచిన దీయుద్ధమే.

నవంబరు 8వ తేదిని ఎమ్డెనుయుద్ధనావ కీలింగుద్వీపమునొద్ద అస్ట్రేలియావారి క్రూయిజరగు సిడ్నీవలన నోడింపబడి, ఒడ్డునకు తరిమివేయబడి, ముంచివేయబడెను. నవంబరు కడపటివారములో జర్మనుల వశమయియున్న జీబ్రుజ్జినగరముపయి ఇంగ్లీషునావలు అనేకదినములు ఫిరంగులనువేసి, సబ్మెరయినలు కట్టబడుచున్న స్థానమును పాడుచేసి; నష్టములేకుండ ఇంగ్లాండునకు తిరిగివెళ్లెను. జర్మనులు వర్తకనావలను సబ్మెరయినుటార్పెడోలచేత ముంచుట ప్రారంభించి లోకమంతటను హాస్యమునకు పాలయిరి.

డిసంబరు 8వ తేదిని దక్షిణ అమెరికాలో అర్జంటయినా తీరమున ఫాల్కులాండు వద్ద జర్మను క్రూయిజరులు న్యూరెంబర్గు స్కార్న్‌హోర్స్టు నైసినా, లీప్‌జిగ్, అనునవి బ్రిటిషు అడ్మిరలు స్టర్డీగారి నావలచేత ముంచబడినవి. డ్రెస్‌డెన్ నావలు పరుగెత్తినవి. కాని ఇంగ్లీషునావలు తరుముచుండెను. జర్మను అడ్మిరలు తనయిద్దరు పుత్రులతోను. ఈ యుద్ధములో నావలతో మునిగి చనిపోయెను. ఈ యుద్ధమునకు అయిదు గంటలు పట్టెను.



జర్మను యుద్ధనావలు ఫాక్లులాండు యుద్ధములో మునిగిపోవుచుండుట

ఇంగ్లీషువారినావ లేవియు నష్టపడలేదు. డిసంబరు 10-వ తేదిని ఒక బ్రిటీషు జలాంతర్గామి డార్డనల్సు జలసంధిలో ప్రవేశించి అయిదు పంక్తుల గనులను తప్పించుకొని మెసూడీ అను పెద్ద యుద్ధనావను టార్పిడోవేసి ముంచి తప్పించుకొని దాటి పోయెను. జర్మను క్రూయిజరులును ఇంగ్లండునకు తూర్పుతీరమందున్న స్కార్బరో, విట్బీ హార్ట్లిపూలుమీద ఫిరంగులనుగాల్చి డిసంబరు 15-వ తేదిని గొప్పనష్టమును గలిగించెను. 200 మందికి గాయములు తగిలెను. కొంతమంది చచ్చిరి.

ఆకాశ రంగము

ఫ్రాంసులోనొక రయిలుస్టేషనుమీద జర్మనువిమాన మొకటి మొదట నవంబరు మొదటితేదిని రయిలు నెక్కబోవుచున్న యిండియనులు దానిని కాల్చి నేలగూలంజేసిరి. నవంబరు 6-వ తేదిని బెల్జియములోని బ్రూజెసుపయిని మిత్రమండలివారు బాంబులను వేసిరి. కిరోసినాయిలు చెరువుల సామీప్యమున బడెనుగాని నీటిమీద పడలేదు. రైనుకస్ వద్ద రెండు మిత్రమండలివారి విమానములు జెప్పెలిను వసాగారపయి బాంబులను వేసి డాంసు డాంట్ ప్రక్కకు నవంబరు 13-వ తేదిని వెళ్లెను. ఫ్రెంచివారు క్రప్పు కర్మాగారముపై డిసంబరు మొదటివారములో బాంబులను వేసిరి. నష్టమెంత సంభవించినదియు దెలియలేదు. డిసంబరు 24-వ తేదిని ఇంగ్లండులోని షియర్ నెస్ మీద జర్మనువిమానములు బాంబులను వేయుటకయి రాగా ఇంగ్లీషువైమానికులు వారిని పారదోలిరి. అయిదు జర్మను విమానములు వార్సామీద నెగిరి 40 బాంబులను డిసంబరు 28-వ తేదిని వేసెను. 26 మంది వీధులలో చచ్చిరి. కొన్ని యిండ్లకు నిప్పంటుకొనెను.

తుర్కీ

జర్మనుల కుట్రలవలన తుర్కీ కారణము లేకుండ, యుద్ధము ప్రకటింపకుండ బ్రెస్లా, గోబెన్ యుద్ధనావలను రష్యావారి నల్ల సముద్రపు రేవులమీదికిబంపి కాల్పించి యుద్ధములోనికి దిగెను. ఇంతకు ముందే తుర్కీసైన్యము నంతయు జర్మనుద్యోగియులు తరఫీయతు జేయుచుండిరి. కాన్స్టాంటునోపిలును బలపరచిరి. నౌకాశ్రయములలో దగిన యేర్పాటులను జేసిరి. గోబెన్, బ్రెస్లా లలోని జర్మనుద్యోగులను, ఫిరంగులను దీసివేసి ఆనావలను హార్బరులో గట్టివేయవలసినదనియు, బ్లాక్ సీ రేవులమీద అకారణముగా గాల్చినందునకు సమాధాన మొసంగవలసినదనియు మిత్రమండలివారడిగిరి. తుర్కీ కొన్ని కుంటి సమాధానములను జెప్పెను. ఆలస్యము విషమగునని మిత్రమండలివారి రాయబారులు కాన్స్టాంటినోపిలునుండి తిరిగివచ్చుట కాజ్ఞాపింపబడిరి. తుర్కీలో దగవుకు ప్రబలమైన కారణములను చెప్పుచు, యుద్ధారంభమునుండియు జర్మనీవారి చేతిలోపడి ఎట్లు దుర్మార్గమునకు దిగినదియు మన రాజప్రతినిధిగారు తేటతెల్లముగా వెల్లడించిరి. మహమ్మదీయుల తీర్థప్రదేశములు మక్కా, మెదీనా మొదలగునవి ఇంగ్లీషువారిచే నతి పవిత్రముగా గాపాడబడునని తెలుపబడెను. ఇండియాలోని మహమ్మదీయులు బ్రిటీషు సింహాసనము యెడ దమకుగల రాజభక్తిని దెలుపుచు వేలకొలది సభలను జేసిరి. ఇండియాలో జర్మనులనుకొనినట్టి తొందరలును ముసల్మానులవలన గలుగక వారి నిరుపమాన రాజభక్తియే వెల్లడియయ్యెను. అనేకవేల మహమ్మదీయులప్పటికే పశ్చిమరంగమున బోరుచునే యుండిరిగదా? నిజాముగారును తమ రాజభక్తిని దృఢముగా వెల్లడించి, మహమ్మదీయులను, తమ ప్రజలను శాంతివహించి, రాజభక్తి కలిగియుండవలసినదని ప్రకటించిరి.

ఇంగ్లీషువారి యుద్ధనావ మినర్వాయనునది ఏషియాలోని అకాబా కోటలపైగాల్చి సైనికులను జంపెను. కిరోసినాయిలు చెరువులకు నిప్పంటుకొనెను. డార్డనల్సు జలసంధిమీద ఇంగ్లీషువారి నావలు ఫిరంగులను విడిచెను. కోటలలోని ఫిరంగులు యుద్ధనావలకు తగులునంత దూరము పారునవి గాకుండెను. ఈజిప్టులో మార్షల్ లా ప్రకటింపబడెను. పాలనమంతయు సైనికాధికారుల చేతులలో నుండెను. ఈజిప్టులోని మహమ్మదీయ నాయకులందరును రాజభక్తి గలవారమని సేనానాయకులగు జనరలు మాక్సువెల్ గారి వద్దకువచ్చి చెప్పిపోయిరి. ఈజిప్టులోగాని సరహద్దులలోగాని జరుగు యుద్ధప్రయత్నముల నింగ్లీషువారే భరించెదరనియు, ఈజిప్టు సేనలు తురుష్కులమీద బోరుటకు తీసికొని పోబడవనియు, ఈజిప్టియనులు శాంతము వహించియుండిన జాలుననియు జనరలు మాక్సువెల్ గారు ప్రకటించిరి.

ఇండియానుండి అరేబియా మీదికి పంపబడిన హైందవసేన పరిష్యను గల్ఫులో షాటెల్ అరబ్ నదీ ముఖముననున్న ఫావోను బట్టుకొనెను. తరువాత బాస్రానగరము నాక్రమించుకొనబడినది. ఈనగరము చుట్టునున్న భూములు అత్యంత ఐశ్వర్యవంతమయినవి. అరబ్బులు తురుష్కులు అతిసాహసముతో బోరిరిగాని భారతీయులముందు చాలకపోయిరి. ఈప్రాంత్యదేశమంతయు బ్రిటీషువారి అధినదేశమయినదని బ్రిటిషు జనరలు ప్రకటించి, పన్నులను వసూలుచేసి దేశము నేలుచున్నాడు. ఈసైన్యము షేకుసయ్యదు గ్రామమును పట్టుకొని కేపు బేబిల్ మాండపుకు తూర్పుననున్న కోటలను వశముచేసికొనెను. డిసంబరు నెలలో టైగ్రిస్, యూఫ్రటీసునదులు సంగమించు స్థానమందున్న కుర్నానగరమును గాయుచున్న అరబ్బులను, తురుష్కులను పారదోలి దానిని ఆంగ్లోహయిందవసేన ఆక్రమించుకొనెను.

తురుష్కుల పక్షమున పోరుచున్న అరబ్బీవాండ్రకు యుద్ధము సంతుష్టము లేకయు, చాలమంది వారిలో జచ్చుటవలనను పటాలముల ను వదలి పారిపోవు చుండిరి.

కాకేసస్ కొండలు

ఈ ప్రాంత్యమునందున్న తుర్కీరాష్ట్రములమీదికి వెళ్లవలసినదని రుష్యాచక్రవర్తిగారు కాకేసస్ రాజప్రతినిధి కాజ్ఞలను బంపిరి. కాకేససులో మైసోస్, ఈయాడిక్, అనుచోటుల తురుష్క సైన్యములు హతముచేయబడెను. కర్దుపటాలములు పారదోలబడెను. నవంబరు 4 వ తేది రుష్యనులు బేయాజిదు నాక్రమించుకొనిరి. కరాకిలీషియా ప్రాంతమునుండు తురుష్కులను ముందడుగిడకుండ రష్యావారు పారదోలిరి. ఎజిరం ప్రాంత్యమున జర్మను యుద్యోగీయుల క్రింద కూడియున్న 90,000 తురుష్కులను రష్యను లనేక దినములు పోరాడి ఓడింపగలిగిరి. యూజువేరనువద్దను తురుష్కులను రుష్యను లోడింపగలిగిరి. నవంబరు కడపటివారములో ట్రెబజాండు కోటలపయిన గాల్చిరి. యూఫ్రటీసునదీ తీరమందున్న డాటాను రష్యనులు పట్టుకొనిరి. తురుష్కసేన రష్యాలోని బాటుంరాష్ట్రము వద్ద కనుపడెను. కాకేషియనులలో కారకిల్లిస, ఎర్జెరం, అలాస్ కర్డు, ఖన్నెసులలో తురుష్కసైన్యము లోడింపబడినవి. వారి మందుగుండు, సామానులు పట్టుకొనబడినవని నవంబరునెల అంత్యమున రుష్యను అధికారులు ప్రకటించిరి.

ఈజిప్టు

తురుష్కులతోను, జర్మనియావారితోను కుట్రలు పన్ని ఇంగ్లీషువారిమీద తిరుగబడుటకయి ఈజిప్టు ఖెడీవు యత్నములను జేయుటవలన బ్రిటీషువారివలన పదభ్రష్టుడు చేయబడెను. ఇతని స్థానమందు హుస్సేను సుల్తానను బిరుదుతో రాజ్యాధిపతిగా జేయబడి, రాజ్యము నేలు భారము ఇంగ్లీషుప్రతినిధియగు సర్ హెన్రి మక్మహోనుగారిమీద పెట్టబడెను.

సర్వియా

ఆస్ట్రియనుల సైన్యముల ముందర నిలువలేక సర్వియనులు వారి ముఖ్యనగరము బెల్గ్రేడును వదలిపెట్టి రాజధానిని నిష్ నగరమునకు మార్చుకొనిరి. ఆస్ట్రియనులు బెల్గ్రేడును ప్రవేశించిరి. తరువాత వేలోకచోట సర్వియా భూమిలో జరిగిన యుద్ధములో 24,000 ఆస్ట్రియనులు పలువురు జనరలులతో ఖయిదీలుగా బట్టుకొనబడిరి. నిష్‌నగరమును పట్టుకొనుటకయి ఆస్ట్రియాసేన ఆ నగరముమీదికి జనుచుండగా సర్వియనులు తలపడి గట్టిగా నోడించి బెల్గ్రేడువైపుకు పారిపోవునట్లు ఒనరించిరి. 2500 ఆస్ట్రియను సిపాయిలు భూమిమీద లెక్కింపబడినవి. సాబట్జా-లోనిట్జా ప్రాంతములకు సర్వియను సేన నడచుచుండెను. 28,000 ఖయిదీలు, 7, ఫిరంగులు, 44 క్విక్ ఫైరర్సు పట్టుకొనబడినవి. సర్వియను లింతటితో నూరకుండక గొప్పసైన్యమును జమచేసికొని 1,35,000 ఆస్ట్రియనుల నోడించి వారి ముఖ్యనగరమగు బెల్గ్రేడును తిరిగి పట్టుకొనిరి. రాజుగారు సకల రాజ్యచిహ్నములతోను తన నగరమును ప్రవేశించెను.

తూర్పురంగము

గలీషియాలో క్రాకో మొదలు థారన్ వరకును జరిగిన పోరాటములలో 23-వ అక్టోబరు మొదలు నవంబరు 4-వ తేదివరకును రష్యనులు 274 మంది ఆఫీసరులను, 18,800 సైనికులను, 40 ఫీల్డుఫిరంగులను, 58 క్విక్‌ఫైరరు ఫిరంగులను, 3 హావిజరులను, అనేక నుగుని తీరయుద్ధ పరికరములను ఆస్ట్రియనులవద్దనుండి పట్టుకొనిరి. కాని తిరిగి రష్యనుల నోడించుటకయి 30 లక్షల సైన్యమును శత్రువుండలివారు పంపిరి. క్రాకోకు నవంబరు 17-వ తేదిన రుష్యనులు సమీపించిరి. 18-వ తేది నిప్పంటుకొని నగరము కాల్చబడినది. కాని రష్యనుల వశము కాలేదు. కార్పెథియను కొండలమీద కంపబడిన సేన కొన్ని కనుమలను పట్టుకొనెను.


లోడ్జువద్ద జరిగిన యుద్ధములో రష్యనులకే జయము సమకూరినదని అధికారులు ప్రకటించిరి. తరువాత రష్యనులు లోడ్జు వద్ద దెబ్బలు తిని పారిపోయిరి. జర్మనులు పోలండులో రష్యావారి కుడి యెడమ ప్రక్కల చివరను ముందు తాకి ఓడించి, తరువాత మధ్యనున్న సైన్యము నోడించుటకై గొప్ప వ్యూహమును పన్నిరి. "బసోవ్డోన్నివద్ద వారోడింపబడిరని 1,70,000 సైన్యముతో ఆస్ట్రియనులు కార్పెథియనులనుండి దూకి వారి స్థితిని భయంకరముగ జేయగలరు. రష్యావారి పంక్తులు భేదింపబడునను భయములేదు." అని లండను టైమ్సుపత్రిక డిసంబరు కడపటి వారములో వ్రాసెను. అప్పటికి పోలండుస్థితి ఆవిధముగా నుండినది. జర్మనీవారి పోలండు దండయాత్రయొక్క యుద్దేశము గలీషియాను రష్యను లాక్రమించుకొనకుండ జేయుట, సైలీషియా మీదికి వెడలకుండ జేయుట, క్రాకోవారిచేతిలో పడకుండ కాపాడుటయై యుండెను. ఈవరకు యుద్దేశము లేమాత్రమును కొనసాగలేదు. ఈనెలలోనే రష్యాలో సారాయి సైనికుల కమ్మకూడదని శాసనము చేయబడెను.

తూర్పుప్రష్యాలో మసూరియను సరస్సులవరకు రష్యనులు వెళ్లిరి. అచ్చట ఘోరయుద్ధములు స్టాల్లూ పేనన్ ఎక్స్టంసరక్ హాస్టులలో జరిగినవి. సోల్డా నెయిడను బర్గులమొద్దను జర్మనులు రష్యనులను ముట్టడించిరి. ప్లాక్ మొదలు వార్సా వరకును ఇంకొక యుద్ధము మొదలిడెను. ఓజుదుబ్రకోవోవద్ద జర్మనులు రష్యనులను వెనుకకు త్రోసివేసిరి. కలిక్జా మొదలు సెయిర్ డాజ్ వరకును పోలెండులో జర్మనులు సైన్యము నుంచగా ప్రష్యను గార్డులను రష్యనులు పారదోలిరి.

పోలండులో రష్యనులు ఇంగ్లీషు 'టి' అను అక్షరమువలె వ్యూహమును పన్ని జర్మనుల నాశము చేయజూచిరి కాని వారు పారిపోయిరి. జనరలు రెన్నెంకాంపుకు రష్యను సైన్యములలో చేరకు చేరక పోవుట. జర్మనుల భాగ్య మయినది

కయోఛా

జర్మనీవారు చైనానుండి అపహరించిన కయోఛారాష్ట్రమును పట్టుకొనుటకయి జపానువారు పంపిన సైన్యములో అక్టోబరు నెలలో నిండియానుండి పంపబడిన కొంతసేనయుం గలిసెను. నవంబరు 2-వ తేదిని తీక్ష్ణముగా సింగ్టావోపైబడిరి. జపానీయులు ఫిరంగిబోగులను నడిపిరి. ఇక్ట్రిసు నౌకవలు చాల నష్టము కలిగినది. ముట్టడి వారిబహిరాగ్నిము సలుపుచు వచ్చిరి. షెల్లులు సింగ్టావీధులలో బడుచుండెను. కొన్ని దినము లీముట్టడి అతితీవ్రముగా జరిగెను. రాత్రింబగల్లను జపానువారు శతఘ్నులనుపయోగించుచుండిరి. ఈ ధాటిని తాళజాలక నవంబరు 5-వ తేదిని జర్మనులు ఉదయము ఏడు గంటలకు తెల్లబావుటా నొక కోటపయిని లేవనెత్తిరి. మంగళవారము నాడు కోట వశము చేయునట్లు నిశ్చయింపబడెను. జపానుచక్రవర్తి బ్రిటిషుసైనికులకును తమ సైనికులకును సింగ్టావు పట్టుకొనినందునకయి అభినందించుచు సందేశము నంపిరి. జర్మనుఖయిదీ లిచ్చుట 25,000 మంది లభించిరి. శనివారముసాయంకాలము 7½ గంటలకు జపానువారి షరతుల నన్నింటి నంగీకరించి జర్మను సేనాధిపతి సంధికాగితముమీద సంతకము పెట్టెను. "దుర్గమును చేతనయినంతవఱకు రక్షించితిని. నాకిక చేతగానందున జపాను వారివశము చేయవలసి వచ్చినది." అని కెయిజరుగారికి జర్మను జనరలు తంత్రీవార్త నిచ్చెను. సింగ్టావు జపానువారివశము చేయకముందు హార్బరులోని నావలనన్నింటిని సేనాధిపతి పాడుచేసి ముంచివేసెను. వారి కనుకూలమయిన వస్తువులనన్నింటిని కాల్చివేసెను. సింగ్టావులో జపానువారికి దొరకినవస్తువులు 2500 తుపాకులు, 100 యంత్రపు ఫిరంగులు, మూడు ఫీల్డు ఫిరంగులు, 40 మోటారు బండ్లు, 5000 మనుష్యులకు మూడు నెలలకు సరిపోవు భోజన పదార్థములు. హార్బరులోనున్న నావలన్నియు పాడుచేయబడినవి.



సింగ్టావును ముట్టడించుచున్న జపానుసైనికులు

యుద్ధస్థితి

జనవరి, ఫిబ్రవరి, మార్చి, ఏప్రల్, మే, జూను.

వర్తమాన మహాసంగ్రామముయొక్క యథార్థస్థితి నూహించుటకైనను నలవిగాదు. యుద్ధము మూడు ఖండములందు వ్యాపించియున్నది. జర్మనీ, ఆస్ట్రియా, టర్కీ, రుష్యా, ఫ్రాన్సు, జపాను, బ్రిటీషుసామ్రాజ్యము, సర్వియా, మాంటినీగ్రో యుద్ధమునందు చేరినవి. చేరిన సైన్యములయొక్కయు చేరనున్న సైన్యముయొక్కయు సంఖ్య రెండు కోట్లను దాటవచ్చును. రెండుకోట్లసైనికులకు కావలసిన యుద్ధోపకరణములకు, ఆహారపదార్థములకు, దుస్తులకు, వైద్యసహాయమునకు కావలసిన ద్రవ్యమును లెక్కించిన గుండెలు జల్లుమనును. అనుదినము 15,00,00,000 రూప్యములు వ్యయమగుచుండ వచ్చును. యుద్ధసామగ్రులను సిద్ధముచేయుటకై లక్షలకొలది పనివాండ్రు నియమింపబడుచున్నారు. యంత్రశాల లన్నియు యుద్ధ ద్రవ్యములను నిర్మించుటకై యుపయోగింపబడుచున్నవి. భూమిమీద యుద్ధరంగములు ఫ్రాన్సు, బెల్జియము, ప్రష్యా, పోలాండు, గలీషియా, ఆస్ట్రియా, సర్వియా, కాకేషియా, పర్షియా, ఈజిప్టు, ఆఫ్రికా మొదలగు దేశములందు వ్యాపించియున్నవి. సైన్యముఖము లన్ని దేశములందును 3,000 మైళ్లదూరము వ్యాపించియుండును.

భూమిమీద రంగము లింతటి విశాలమైన ప్రదేశము నాక్రమించుకొనియుండగ, సముద్రరంగ మెంతటి ప్రదేశము నాక్రమించుకొని యున్నదో, యోచించవలసి యున్నది. ఉత్తర సముద్రము, మధ్యధరా సముద్రము మిత్రమండలి నౌకాదళముచే నావరింపబడినది. జర్మనుయోడల రాకపోకలు బంధింపబడినవి. బాల్టికు సముద్రమునందు మాత్రము జర్మనుయోడల రాకపోకల కవకాశము గలదు. జర్మనుల వ్యాపారనౌకలు మాయమైనవి. యుద్ధనౌకలు కీలుకాలువ కావల దాగియున్నవి. యుద్ధనౌకలమీద 8,00,000 నౌకాసైనికు లుండవచ్చును. నావికులు రేయింబవళ్లు ఏమరక యుద్ధమునకు సంసిద్ధులైయున్నారు.

భూరంగమునకును సముద్రరంగమునకును హద్దులు గలవు కాని యాకాశ రంగమునకు హద్దులులేవు. నూరు గాలియోడలు 2000 విమానములు ఆకసమునందనవరతము పోరు సలుపుచున్నవి. వైమానికుల చూపు సాహసధైర్యము లాశ్చర్యప్రదములు. యుద్ధస్థితిని గ్రహించుట కనుదినమును భూమిమీదను జలముమీదను ఆకసమునందును జరుగుచున్న యుద్ధముల ఫలమును గ్రహింపవలయును.

THE CHARGE OF THE BENGAL LANCERS AGAINST THE GERMANS



బెంగాలు లాంసరులు జర్మనులపై ఉరుకుట

CHARGING ON FOOT WITH THE LANCE



జర్మను కందకములను బెంగాలు లాంసరులు పట్టుకొన బోవుట

HAND TO HAND FIGHTING



కందకములో జర్మనులను తుపాకులతో పొడుచుట

THE TRENCH CAPTURED



కందకములోని శత్రువుల నందరినిజంపి దానిని వశము జేసికొనినట్లు పొకానూగుట.

ENVER PASHA




తుర్కీ యుద్ధాంగమంత్రి ఎన్వర్ పాషా

FIELD MARSHAL VON DER GOLTZ




జర్మను ఫీల్డుమార్షల్ వాన్ డర్ గోల్జు. తుర్కీ సర్వసేనాధిపతి

THE EX-KHEDIVE OF EGYPT




పదభ్రష్టుడయిన ఈజిప్టు పాలకుడు

SULTAN HUSSAIN



ప్రస్తుత ఈజిప్టు పాలకుడు సుల్తాన్ హుస్సేన్

BIKANER CAMELRY ENGAGING THE TURKS



ఈ జిపు సరిహద్దులలో బికనీరు ఒంటెలపటాలము తురుష్కుల నోడించుట

HAND TO HAND FIGHT



ఒక హైందవ సైనికుడు శత్రువును లొట్టిపిట్టతో జంపివేయుట

ఈ దారుణ సంగ్రామమునం బట్టి ఫలమును ప్రయోజనమును నిర్ణయించుట దుస్తరము.

జయాపజయములు సైన్యబలమును నౌకాబలమును విమానబలమును ననుసరించియె కాక ముఖ్యముగ ద్రవ్యబలము ననుసరించి యుండును. యుద్ధస్థితిని నిర్ణయించుటకుఁగాను సైన్యబలమును, నౌకాబలమును, విమానబలమును, ద్రవ్యబలమును, ధర్మబలమును మూడు ఖండములందుఁ గల రంగములకు సమన్వయము చేయవలయును. ప్రతిభావంతులైన సేనాధ్యక్షులకు సయితమిది యలవిగాని పని యని గ్రహించినపుడు సామాన్యులమాట వేఱుగ చెప్పవలసిన పని లేదు. ధీమంతులు సకల బలములను సమన్వయము చేసి యుద్ధస్థితిని నిర్ణయింపవలసి యుండును. యుద్ధవార్తలందు మనము ప్రతిదినమును చదివెడి జయాపజయముల వార్తలవలన యుద్ధస్థితిని గ్రహించుటకు వీలుండును కాని యుద్ధఫలమును నిర్ణయించుటకు వీలుండదు. యుద్ధఫలమును ప్రస్థానక్రమముయొక్క సకలమైన సాధకబాధకములను సమన్వయము చేసి నిరూపించుట ప్రయోజనకరము.



ముగ్గురు బ్రిటీషు సైనికులు జర్మను కందకములో ఖయిదీలను పట్టుకొనుట

జర్మనులతంత్రము

జర్మనుల యుద్ధప్రస్థానక్రమము మొదట ఫ్రాన్సును పిమ్మట రుష్యాను తదనంతర మింగ్లాండును నోడించుట యనియు నీపని యతిశీఘ్రముగ ముగియవలయు ననియు జర్మను యుద్ధతంత్రజ్ఞుఁడు బర్న్‌హార్డి గారు రచియించిన గ్రంథమునందు వివరముగ తెలుపఁబడినది. ఆ వ్యూహమునందు జర్మనుల మనోరథములు విఫలములైన వని ధ్రువపడినది. జర్మనీ బెల్జియము నోడించి యా దేశము నాక్రమించుకొనినది. ఫ్రాన్సునందును రుష్యాయందును కొంతభాగము నాక్రమించుకొనఁజాలినది. కాని ఫ్రాన్సు, రుష్యా, ఇంగ్లాండులను నోడింపఁజాలకున్నది. జర్మనులు తమ మొదటి సంకల్పము నెఱవేఱదని గ్రహించినపుడు క్రొత్త వ్యూహమును పన్న నారంభించిరి. యుద్ధ మంతయు శత్రువుల దేశములందు జరగవలయు ననియు జర్మను దేశము యుద్ధోపద్రవమునకు లోనుగాకుండవలయు ననియు జర్మనులు తలపెట్టిరి. ఈ పద్ధతి నవలంబించుటవలన జర్మనులకు యుద్ధము చిరకాలము చేయుట కవకాశము కలుగును. జర్మను దేశమునందు యథాప్రకారము పంటలు పరిశ్రమలు సాగుటకు వీలుండును. అన్ని ప్రక్కలను జర్మనికి గమనాగమన మార్గములు బంధింపఁబడినవి. దీనికి తోడు యుద్ధములు జర్మను భూములందు జరిగిన జర్మనులు బ్రతుకుటకు వెరవు లేకుండును. జర్మనులీ రహస్యమును గ్రహించి తమ భూమిని యుద్ధోపద్రవమునుండి కాపాడుటకై విశేషమైన నష్టమును భరించుచున్నారు. జర్మనులు శత్రువుల దేశములందు కందకములను స్థిరనివాసములను నిర్మించి శత్రువు లాకస్మికముగ మీఁద పడకుండుటకు తగిన సదుపాయములను కల్పించి సమయము వచ్చినపుడు శత్రువులపైఁ బడుచున్నారు. కాలహరణము గాకుండుట జర్మనుల యుద్ధతంత్రమునందు మొదటి యంతరము. తప్పని సరిగ కాలహరణమైనపుడు యుద్ధములను శత్రువుల దేశములందు చేయుట రెండవ యంతరము.

మిత్రమండలి యుద్ధతంత్రము

మిత్రమండలి యుద్ధతంత్రములో మొదటి యంతరము శత్రువులను తమ దేశమునుండి వెడలఁగొట్టుటయె యది సాధ్యము గానపుడు కాలహరణము చేయుటయునై యున్నది. జర్మనులు తమ పూనికను నెగ్గించుటకు పూర్వరంగమునుండి పడమటిరంగమునకును పడమటిరంగమునుండి పూర్వరంగమునకును నవసరమునుబట్టి మాఱుచుందురు. మిత్రమండలివారు జర్మనుల పూనికను పాడుచేయుటకై పూర్వరంగమునందును పడమటిరంగమునందును జర్మనుల సైన్యమును పెడత్రోవలు పట్టించుచుందురు. మిత్రమండలి నిష్కారణముగ సైన్య వినాశనమున కంగీకరింపదు. ఈ విషయమును గమనించినవారల కుభయ పక్షముల సైన్యములు ముందునకు వెనుకకు పోవుటకుఁ గల కారణంబులు విదితములు. ఆ కారణంబుల నరయుచు యుద్ధప్రస్థాన క్రమం

జూను నిలోకించినపు డుభయపక్షముల జయాపజయములు, బలదౌర్బల్యములు, బాధనష్టములు సుబోధ్యము లగుచున్నవి.

ముట్టడి యుద్ధము

మిత్రమండలి సైన్యములు ఫ్రాన్సు బెల్జియము దేశములలోని కొన్ని ప్రదేశములందు జర్మను సైన్యములను కొన్నివందల గజములు ముందునకు నెట్టినవనియును, మరికొన్ని ప్రదేశములందు జర్మను సైన్యములు మిత్రమండలి సైన్యములను వెనుకకు నెట్టినవనియును వార్తల సారాంశమై యున్నది. కాని పడమటి రంగమునందు ముఖ్యముగ గమనింపదగిన విషయ మొకటి గలదు. ఆల్సేసునందు ఫ్రెంచి సైన్యములు క్రమక్రమముగ చొరబడుచున్నవి. ఆ మార్గముననె ఫ్రెంచి సైన్య నివహములు జర్మను దేశమునందు చొరబడు ననియును జర్మను



గాయపడిన ఫ్రెంచి సైనికుని హైందవ సైనికుఁడు శిబిరమునకు తీసికొనిపోవుట

సామ్రాజ్యాంతర్భాగమైన బవేరియాయందు కలవరము గలుగుచున్నటులును వదంతి. జర్మనులు మిత్రమండలి సైన్యములను కలై, ఈప్రెస్, సిస్సోన్సు మార్గములనుండి గాక ఫ్రాన్సు దేశమునందలి ఆగ్నేయ దిశనుండి భేదింప బ్రయత్నించుటకై 20,00,000 సైన్యనివహంబుల నాయత్తపఱచుచున్నటులు యుద్ధక్షేత్రజ్ఞు లూహించుచున్నారు.

రుష్యనులు వెనుకకు మరలుట

పడమటి రంగపు స్థితి యిటు లుండఁగా, తూర్పు రంగపు స్థితియును సందిగ్ధముగ నున్నటు లూహింపఁదగియున్నది. తూర్పు ప్రష్యాయందు రుష్యనుల పురోగమనమునకు జర్మను సైన్యములవలన నిరోధ మేర్పడినటులు రుష్యనుల ప్రకటనలవలన స్పష్ట మగుచున్నది. టిల్సిటునకు పోయిన రుష్యను సైన్యములు విపులములైన జర్మను సైన్యనివహముల యొత్తిడివలన వెనుకకు తగ్గుచున్నటులు తెలియుచున్నది. జర్మను చక్రవర్తి సేనాధ్యక్షుఁడు హిండెనుబర్గు ఇన్‌స్టర్‌బర్గునందుఁ గూడి యుద్ధప్రస్థానక్రమమును యోచించునటులు తెలియుచున్నది. తూర్పు ప్రష్యా ప్రాంతములందు రుష్యనులు యుద్ధారంభమునందువలె వెనుకకు పడవలసివచ్చునటులు తోఁచుచున్నది. పోలాండునందు జర్మను రుష్యను సైన్యము లెప్పటి స్థితియం దున్నవి.

గలీషియాయందు రుష్యనుల గెలుపు

కార్పేతియను కనుమలందు రుష్యనులకు విజయమును నాస్ట్రియనులకు పరాజయమును గలుగుచున్నవి. తూర్పురంగమునందు పదునైదు దినములలో 40,000 మంది జర్మను ఆస్ట్రియను సైనికులు నిహతు లైనటులు దృష్టాంతము గలదు. తురుష్కులు ఆర్మీనియ, పరిషియ, సూయజు ప్రాంతములందు పరాజితు లగుచున్నటులు వార్తలవలన తెలియుచున్నది. నల్ల సముద్రమునందును డార్డినెల్సునందును మిత్రమండలి యుద్ధనౌకలు తురుష్కుల నావలను సైన్యములను పదార్థములను నాశనము చేయుచున్నటులు తెలియుచున్నది. ఆఫ్రికాయందు రాజద్రోహులు వశులైరి. జర్మనుల దేశమునందు ఆంగ్ల సైనికులు చొరబడుచున్నారు. సర్వియనుల వృత్తాంత మిటీవల తెలియుట కవకాశము లేదు. మొత్తముగ యుద్ధ ప్రస్థాన క్రమము భూమియందు మిత్రమండలి కనుకూలముగ నున్నదని గ్రాహ్యమగుచున్నది. ముట్టడి యుద్ధ మారంభమైన తరువాత యుద్ధ ప్రస్థాన క్రమమునందు నూతన విధాన మేర్పడినది. విచిత్రములైన వ్యూహములను పన్నుటకుఁ గాని గొప్ప విజయములను పొందుటకుఁ గాని యవకాశములు తగ్గినవి. ఉభయ పక్షముల సైన్యము లొండొరులను మార్కొనుటకు కందకములు నడుమ నున్నవి. గుండ్లవానతో కందకములను నాశనము చేసినఁ గాని సైన్యనివహంబుల కొక గజమైనను ముందునకు పోవుటకు వీలు గలుగుట లేదు. అందువలననె యీ యుద్ధము ముట్టడి యుద్ధముగ పరిణమించుచున్నది.

ఫ్రాన్సు

ఫ్రెంచి సేనాధ్యక్షుఁడు జోఫ్రే మార్ని యుద్ధము ముగిసిన తరువాత సైన్య నివహంబులను సిద్ధము చేయుచుండెను. జనవరి మొదట మ్యూజునదీతీరమునం దున్న స్టీన్‌బాచియొద్ద గుండ్లవానను కురిపించి జర్మనులను పరాసు లోడించిరి. జనవరియం దంతటను సిస్సోన్సువద్దను ఈప్రెసువద్దను నుభయ పక్షముల సైన్యములు ముందు వెనుకలకు పోవుచుండినవి. జర్మను చక్రవర్తి రణరంగమునకు స్వయముగ 17-వ తేదిని వచ్చియుండెను. సిస్సోన్సువద్ద జర్మనులు 1,000 మంది పరాసు సైనికులను పట్టుకొనిరి. వానలు కురి



రీమ్సు పట్టణమందలి యొక్క భవనము జర్మను శతఘ్నులచే నాహుతి యగుచుండుట

యుటవలన యుద్ధము బాగుగ సాగుటకు వీలు లేకుండెను. ధ్వెన్సెలు ప్రాంతమునందు జర్మనులు గెలిచిరి. జర్మను లప్పుడపుడు రీమ్సు పట్టణమును మంగ గుండ్లతో నాశనము చేయుచుండిరి. ఆస్సైండు క్రీక్ఫిల్డు ప్రాంతములందు జర్మనులు వెనుకకు నెట్టఁబడిరి. పడమటి రంగమునందు 20,00,000 మంది జర్మను సైనికులు యుద్ధము చేయుచున్నారు. లక్షల మంది మృతినొందిరి. ఆస్సైండు మొదలు వాజ్జెసు వఱకును వ్యాపించియున్న బెల్జియము బ్రిటీషు ఫ్రెంచి సైనికులు కూడ విశేషముగ నిహతులైరి.

పరాసుల నిశ్చయము

వాన్ క్లక్కు నాయకత్వమున జర్మనుల పునర్వృద్ధి నాఁపుటకు ఫ్రెంచిసైన్యము సెయింటు మిహేలు వంతెనను పాడుచేసెను. జనవరి మధ్యమున ఫ్రెంచి పార్లమెంటు కూడినపుడు సభ్యులత్యంతోత్సాహముతో యుద్ధము సంపూర్ణజయము కలుగువఱకు చేయుట యవసర మని తీర్మానించిరి. జర్మనులను తఱుముట, బెల్జియమునకు విముక్తి కలిగించుట, ఆల్సేసు లొరేయినులను తిరిగి స్వాధీనపఱచుకొనుట ముఖ్య మని ధర్మ మని తీర్మానింపఁబడినది.

బ్రిటిషు సైన్యములు జనవరి మాసమునం దత్యంత సాహస ధైర్యములతో తమపై గుండ్లవాన కురియుచున్నను, లాబాసి యను పట్టణమును జర్మనులయొద్ద నుండి లాగుకొని స్వాధీనము చేసికొనెను. ఈసరు ప్రాంతమునందు జర్మను లాంగ్లసేనను తాఁకిరి కాని, ప్రయోజనము కలుగలేదు. బెల్జియము సైన్యము లాంగ్లసైన్యములతో కలసి పోరాడినవి.

తూర్పురంగము

తూర్పు రష్యారంగము బాల్టిక్కు సముద్రమునుండి నల్ల సముద్రమువఱకును వ్యాపించియున్నది. తూర్పు ప్రష్యా, పోలాండు, గలీషియా కకేషియా, ప్రదేశము లీ రంగమునందు చేరియున్నవి. రష్యనులు ప్రష్యాయందలిలోట్జెను, గుంబినెను, పిలైలెను ప్రాంతములందు జర్మనుల నోడించి టిల్జిటు ధారనువఱకును పోయిరి. కాని, ఫిబ్రవరి మాసాంతమునందు జర్మనుల యొత్తిడివలన రష్యనులు వెనుకకు పోవలసివచ్చెను.

పోలాండునందు జర్మనులు విస్టులానదియొక్క యెడమవైపునకు వ్యాపించిరి. బుజురానదిని దాటఁ యత్నించినపుడు రష్యనులు వారి ప్రయత్నములకు విఘ్నమును కలిగించిరి. ఫిబ్రవరి మాసారంభమునందు వార్సా నగరమునకు సమీపమున జర్మనులు కందకములను త్రవ్వి స్థిరావాసములను నేర్పఱచిరి. కోసకులు జెస్కిడు కనుమల యొద్దను జూరానదియొద్దనను జర్మనుల నోడించి ఖైదీలను పట్టుకొనిరి; వాలియాదిల్లు నాక్రమించుకొనిరి. బర్జిమాప్ దగ్గఱ విజయము నొందిరి. రష్యా చక్రవర్తి పోలండు రణరంగమున కేగి సైనిక నివహంబులను చూచి యభినందించెను.

గలీషియాయందు రష్యనుల గెలుపు

గలీషియాయందలి వాలిగ్రాడు, కర్ల్సాబా, బుకోవినా ప్రాంతములందు రష్యనులు ఆస్ట్రియనుల నోడించి 5000 మంది ఖైదీలను పట్టుకొనిరి. కార్పేథియను పర్వతములలోని కిర్లీబాబాకనుమ మార్గము రష్యనుల వశమైనది. ఫిబ్రవరి నెలను బుకోవినా ప్రాంతమునందు రష్యనులు ఓడింపఁబడిరి, 1010 మంది ఖైదీలుగ పట్టుకొనఁబడిరి. టార్నను పట్టణము రష్యనుల వశమైనది. ఒక నెలలో రష్యనులు 48, 331 మంది ఖైదీలను 135 ఫిరంగులను పట్టుకొనిరి. రష్యనులు కార్పేథియను పర్వతమును దాటి హంగరీరాష్ట్రమునందు ప్రవేశింప నారంభించిరి; రాకానదిమీఁది వంతెనను పాడుచేసి మూఁడు జర్మను పటాలములను నాశనము చేసిరి.



లాబాసీవద్ద జర్మనులు పట్టుకొనిన ఫిరంగుల నింగ్లీషువారు వదలించుకొనఁబోవుట

ఆస్ట్రియనులు సర్వియా రాజధాని యైన బెల్‌గ్రేడును నిప్పుగుండ్లతో కాల్చిరి. సర్వియనులు సెమిలినును కాల్చిరి.

రుష్యను సైన్యముల విధి

తూర్పు రంగమునందు రుష్యనులు నెఱవేర్పవలసిన యుద్ధ తంత్రము పడమటి రంగమునందలి జర్మనుల యొత్తిడిని తగ్గించుటయై యున్నది. ఆ భారమును నిర్వహించుటకు రుష్యను బలములు చాలియున్నవి. సంఖ్యయందు రుష్యను బలములు జర్మను బలములతో తులతూగఁగలవు. కాని యుద్ధసన్నాహములందు తులదూగఁజాలవు. ఆంగ్ల ఫ్రెంచి సైన్యములు యుద్ధోపకరణములందు సమానత్వము వహించినను, సంఖ్యలయందు సమానత్వము వహింపఁజాలవు. జర్మను యుద్ధతంత్రజ్ఞులకీవిషయము తెలిసియున్నది. కావుననే వారు తూర్పు సరిహద్దునుండి పడమటికిని పడమటి సరిహద్దునుండి తూర్పునకును నతిశీఘ్రముగ సైన్యనివహంబులను కొనిపోవుటకు చాలిన రైలు మార్గములను దేశమునందంతటను వలవలె నిర్మించిరి. ఇందువలన నవసరమును బట్టి 20 లక్షల మంది సైనికులు తూర్పునుండి పడమటకు పడమటనుండి తూర్పునకు యుద్ధ మారంభమైన పిమ్మట రెండు మూడు సారులు మార్చఁబడిరి. పడమట జర్మనుల యొత్తిడిని తగ్గించుటకై రుష్యనులు తూర్పు ప్రష్యాయందును దక్షిణమున హంగరీయందును కార్పెసునందును ప్రవేశించిరి. ఈ వ్యూహమునకు ప్రతివ్యూహముగ రష్యన్ పోలండునందు జర్మను సైన్యములు స్థిరముగ నిలిచినవి. పోలాండు ప్రష్యాకును గలీషియాకును నడుమ నున్నది. పోలాండులోని జర్మను సైన్యములు శత్రుసైన్యముల చేరికవలన బలవత్తరము లై యుత్తరమున ప్రష్యాకును దక్షిణమున గలీషియాకును వ్యాపించి రుష్యనుల యుద్ధప్రస్థానమునకు విఘ్నము కల్పింపఁగలవు.

పోలాండు ప్రస్థానము

వర్షాకాలమునందును శీతకాలమునందును తూర్పురంగమున మార్గములు బురదతో నిండియుండుటవలన విశేషసంఖ్యాకంబులైన సైన్యనివహంబులు నడచుటకు వీలు లేదు. చైత్రమాసానంతరము వీలు కలదు. ఆ సదుపాయమును బట్టి రుష్యనులు మార్చి యేప్రిలు మాసములలో తూర్పు ప్రష్యాయందును గలీషియాయందును చొఱఁబడ నారంభించిరి. మార్చి మొదటి భాగమున రుష్యనులు పోలాండునందు ప్రాస్నిష్, మ్లావా ప్రాంతములందు గెలుపొంది జర్మను ఖైదీలను యుద్ధసామగ్రిని పట్టుకొనిరి. పోలాండులో నీమను ప్రాంతములందు జయాపజయములు రెంటికిని సమానముగ నున్నవని చెప్పవచ్చును. జూను నెల యారంభమునుండియు యుద్ధప్రస్థానము జర్మనుల కనుకూలముగ నున్నటులు వార్తలవలన తెలియుచున్నది. జర్మనులు పడమటి రంగమునుండి తూర్పురంగమునకు 20 లక్షల మంది సైనికులను మార్చుటయే యీ యానుకూల్యమునకు కారణము.

ఆస్ట్రియనుల దుర్దశ

గలీషియా యుద్ధరంగము మెయి చివరవఱకు రుష్యనుల కత్యంతానుకూలముగ నున్నది. ఆస్ట్రియాకు చెందిన గలీషియా రుష్యాకు దక్షిణమునందున్నది. ఆ దేశము నడుమ కార్పెథియను పర్వతములు గలవు. ఆ పర్వతములను దాఁటినపుడు హంగరీ దేశము స్వాధీనము కాఁగలదు. ఆ కొండల కుత్తరమున సుబలరక్షితములైన లెంబర్గు క్రాకో ప్రెమిసిలు కోటలు గలవు. కొండలందు కూడ సురక్షితములైన కనుమలు గలవు. రుష్యనులు కోటలను కనుమలను స్వాధీనము చేసికొనినఁ గాని హంగరీలో చొఱఁబడుట సాధ్యము కాదు. ప్రెమిసిలు ముట్టడిని రుష్యనులు యుద్ధారంభమునందారంభించిరి. మార్చి 23-వ తేదిని పట్టణము రుష్యనులకు లోఁబడినది. లక్షమంది ఖయిదీలు ఫిరంగులు విశేషమైన యుద్ధద్రవ్యములు రుష్యనులకు దక్కినవి. మార్చి 25-వ తేదిని హంగరీయందలి స్ట్రాగోస్టినయొద్ద రుష్యనులు గెలిచిరి. కార్పెథియనులలోని దూక్లా, ఉజ్జోకు, లుపోక్ఫు మొదలగు కనుమలు రుష్యనుల వశమైనవి. ఏప్రిలు మాసమునందు రుష్యనులు తిరిగి యాస్ట్రియనుల నోడించి హంగరీదండయాత్ర కుపక్రమించిరి. హంగేరియనులు భయకంపితులై వెనుకకు మరలిరి. జర్మనులు వెంటనే సహాయము చేయకున్న, వారు సంధిచేసికొనెదరను వదంతి కలిగినది. వియన్నా బర్లిను నగరములందు విభ్రాంతి కలిగినది. రుష్యా చక్రవర్తి గలీషియాకు వచ్చి సేనానాయకులను సైనికులను సంస్తుతించి వారిని సన్మానించెను. మెయి నెల మధ్యభాగమువఱకును రుష్యనుల విజయయాత్ర కడ్డు లేకుండెను.

జర్మనుల నూతనప్రస్థానము

అపుడు జర్మను యుద్ధమంత్రులు కార్యాలోచన కుపక్రమించిరి; పడమటి రంగమునుండి సైన్యములను తూర్పు రంగమునకు మార్చిరి. ముప్పది లక్షల సైనికులను, అమితమైన యుద్ధసామగ్రిని, మహత్తరములైన శతఘ్నులను జర్మనులు తూర్పురంగమునందు ప్రవేశపెట్టిరి.




గలీషియాలో శత్రుసైనికులొకరి నొకరు నఱుకుకొనుచుండుట

జూను నెల మొదట వారు బాల్టికు సముద్రతీరమునం దున్న లీబా పట్టణమును వశపఱచుకొనిరి; వార్సాకు దక్షిణదిశ నుండి రుష్యాదేశమునందు చొఱంబడి రుష్యనుల యుత్తర దక్షిణ సైన్యములను చీలదీసి యోడించుటకై మహావ్యూహమును పన్నిరి. జర్మనుల యొత్తిడికి తాళఁజాలక రుష్యనులు వెనుకంబడ నారంభించిరి; కార్పేథియనులనుండి వెనుకకు పోయిరి. కనుకనే ప్రెమిసులు పట్టణము తిరిగి యాస్ట్రియనుల వశమైనవి. పోలండునందును గలీషియాయందును జర్మనుల బలము హెచ్చినది.


మిత్రమండలి యుద్ధతంత్రము

కాని, యీ విజయఫలమును నిర్ణయించుటకు తగిన సాధనములు లేవు. 1870-వ సంవత్సరమున జరిగిన ఫ్రెంచి జర్మను రాజ్యముల యుద్ధములందు ఫ్రెంచి సైన్యములు దుర్గములం దుండినవి. వేలువేలుగ దుర్గములు ముట్టడింపఁబడి పట్టుకొనఁబడినవి. ఫ్రెంచి సైనికులను జర్మనులు ఖయిదీలుగ చేసిరి. ఆ యనుభవమును ఫ్రెంచి సేనాధ్యక్షుఁడు మఱువలేదు. సెప్టెంబరు మాసమునందు జర్మను సైన్యములు ఫ్రాన్సుదేశముపైకి దాడి వెడలినపుడు సేనాధిపతి కోటలలోని సైనికులను కోటలను వదలి వెనుకకు పోవునట్లు ఉత్తరువు చేసెను. మారు కోట మాత్రమీ పద్ధతి నవలంబింపనందున నచట ఫ్రెంచి సైన్యమునకు విశేషమైన నష్టము కలిగినది. జర్మను సైన్యములకు చిక్కకుండ ఫ్రెంచి సైన్యములు క్రమక్రమముగ వెనుకకు పడినపుడు జర్మను సేనాధ్యక్షుఁడైన వాన్ క్లక్కుగారి యుద్ధతంత్రము సాగలేదు; జర్మనులు పారిసును పట్టుకొను ప్రయత్నమును నిరాశ చేసికొని వెనుకకు మరలిరి. సైన్యసంయోగమువలన బలమును, విభాగమువలన దౌర్బల్యమును కలుగునను సిద్ధాంతము సర్వజనవిదితము. గలీషియా ప్రస్థానమునందు రుష్యా సేనాధ్యక్షుఁడు నికోలసు ప్రభువు సైన్యముల ప్రతిభకై బలమును కోల్పోక సైన్యసంయోగమునకు భంగము గాకుండుటకై సైన్యములను వెనుకకు పోవ నాజ్ఞాపించినట్లు యుద్ధతంత్రజ్ఞులు తలంచుచున్నారు. ఇంతవఱకును రుష్యను సైన్యములను భేదించుటకు జర్మనులకు సాధ్యము కాలేదు. గలీషియా దండయాత్రయందు జర్మనులకు జయము కలిగినను విశేషమైన నష్టము కూడ కలిగినదని వార్తలవలన తెలియుచున్నది. రెండు రంగములందును నీ విధముగ విశేషసంఖ్యాకులగు జర్మను సైనికులను వినాశనముపాలు చేసి విజయమునకై కాలధర్మమును నమ్మియుండుట మిత్రమండలివారి యుద్ధవ్యూహతంత్రమని వారి పక్షపు యుద్ధకళాభిజ్ఞులు తలంచుచున్నారు. గలీషియాయందు జర్మనుల విజయయాత్రకు ముఖ్యకారణము వారికిఁ గల పుష్కలమైన యుద్ధసామగ్రియే. రుష్యనులు చాలినన్ని యుద్ధపరికరములు లేక వెనుకకు మరలిరి. ఈ యుద్ధపరికరములు రుష్యాలో చాలినంత చేయుటకు వీలుపడలేదు. ఇంగ్లండు, ఫ్రాంసు, ఇటలీలనుండి పంపుటకు డార్డినల్సు మార్గములను తురుష్కులు మూసివేసిరి. బాల్టికు సముద్రము జర్మనుల వశమందున్నది. అమెరికాలో కొని జపాను తీరమునకును పంపి, వ్లాడివాస్టకునుండి 10,000 మైళ్లదూరము రుష్యా సైబీరియా రయిలుమీఁద తెప్పించుచున్నారు. జపానునుండి గావలెనన్నను ఇంతదూరము రయిలుమీఁద పంపవలసినదే. ఇచ్చట ముద్రింపఁబడిన పటమును చూడదగును. రుష్యను లింకను కొన్ని ప్రాంతములందు వెనుకకు పోవుచున్నారు. ఏప్రిలు మేయి నెలలయందు జర్మనులు విషవాయువులను విషద్రవములను ప్రయోగింప నారంభించిరి. ఇవి కూడ రుష్యనుల పరాజయమునకు కారణములైనవి.



పశ్చిమ రంగము

పడమటి రంగమునందు యుద్ధక్రమము సంపూర్ణముగ ముట్టడి యుద్ధమునకు మారినది. జర్మనుల కందకములను మిత్రమండలియును మిత్రమండలి కందకములను జర్మనులును నాక్రమించుకొనుటయే విజయమునకు మూలమైనది. పడమటి రంగమునందు లిల్లీ కీలక



లిల్లీకోట

మైనది. లిల్లీకి పెక్కు రైలు మార్గములు బాటలు గలవు. దాని యాక్రమణమువలన జర్మనుల కనేకసదుపాయములు కలిగినవి. మిత్రమండలికిని కలుగఁగలవు. సర్ జాన్ ఫ్రెంచి లిల్లీ నాక్రమించుటకై ప్రయత్నించెను. ఈసరు కాలువతో నారంభ మైన ప్రస్థానక్రమము న్యూషాపలెతో నంతము నొందినది. న్యూషాపలెయొద్ద మిత్రమండలికి విజయము కలిగినను, జర్మనుల దూరదృష్టివలనను సేనానాయకుని విలంబమువలనను లిల్లీ పట్టుపడలేదు. ఈసరు, న్యూషాపలె, 60-వ నెంబరు కొండ, డిక్సుమాండు మొదలగు ప్రదేశములందు ముట్టడి యుద్ధములు జరిగినవి. బెల్జియను లాంగ్లేయులకీ యుద్ధములందు తోడ్పడు చుండిరి.



కందకములయందు యింటికి ఉత్తరము వ్రాయుట

పరాసులు మెల్లఁగా ముందునకు పోవుట

ఫ్రెంచివారు అర్రాసు, షాంపెయిను, అర్గాయిన్, అల్సేసు, లోరయిన్, వాస్జెసు, సెయింటు జార్జి మొదలగు ప్రదేశములందు క్రమ క్రమముగ విజయములను పొందుచుండిరి. ఫ్రెంచి సేనాధ్యక్షుఁడు జోఫరు యుద్ధతంత్రజ్ఞుఁడు. ఆయన వర్తమాన సంగ్రామమునందు క్రొత్త యెత్తు నెత్తెను. ఆయన యనవసరముగ తన సైనికుల నాశనమున కొప్పుకొనఁడు; నెమ్మదిగ శత్రుసైన్యమును నాశనము చేయుటకు యత్నించును. ఈ యుద్ధతంత్రము ఫ్రాన్సును రక్షించినది. గంటకు రెండు లక్షల షెల్లుల వంతున ప్రయోగించెడి సామర్థ్యము కలుగనంతవఱకు శత్రుసైన్యముపైఁ బడుట కవకాశము లేదని జోఫరు మతము. ఫ్రాన్సుదేశమునుండి జర్మనులు నెమ్మదిగ నెట్టఁబడుచున్నారు. అల్సేసు లోరయిను ప్రాంతములందు పరాసులు నెమ్మదిగ జర్మను దేశములో చొరఁబడుచున్నారు. జర్మనులు తిరిగి కలెయిమార్గమున ప్యారిసును సమీపించుటకు యత్నించి విఫలమనోరథులైరి. ఆ సమయమునందు జర్మను చక్రవర్తి స్వయముగ నాయకత్వము వహించి సేనలను విజయమునకు పురికొలిపెను. మే జూన్ మాసములందు హంగరీదేశమునకు సిద్ధముగ నున్న ముప్పును తప్పించుటకై జర్మను బలములలో విశేషభాగము పడమటి రంగమునుండి తూర్పురంగమునకు మరల్పఁబడినది. ఆ మార్పువలన ఫ్రాన్సునందు జర్మను సైన్యములకు బలము తగ్గి పరాజయమును, తూర్పు రంగమునందు బలము హెచ్చి విజయమును కలిగినవి. జూను మాస మంతమువఱకును పడమటి రంగమునందలి కందకములను స్వాధీనపఱచుకొని ముందునకు మెల్లఁగా పోవుటయే మిత్రమండలి ప్రస్థానక్రమమై యున్నది.




ఒక బ్రిటిషు సైనికుఁడు జర్మను కందకములో చేసిన వధ

తుర్కీ

రుష్యనుల విజయము

కాకసను ప్రాంతములందలి తెరుక్కాయి సరికామిషు ఆర్డహాము గ్రామములను రుష్యనులు వశపఱచుకొని 41,300మంది ఖైదీలను ఫిరంగులను పట్టుకొనిరి. కారొగ్గాను ఎనికనై ఆర్గనెముల దగ్గఱ రుష్యనులు సంపూర్ణముగ తురుష్కుల నోడించిరి. సినయి యొద్ద తురుష్కు లోడింపఁబడిరి. టాబ్రిజి నాంగ్ల సేనలు వశపఱచుకొనినవి. ముస్కతు మశెరావద్ద బ్రిటిషు సైనికులు తురుష్కుల నోడించిరి. హార్డింజి ప్రభువు పారసీక సంయుక్తాగ్రగుడమునకు పోయి బసా్రి మోమెగ మొదలగు స్థలములను సందర్శించెను. రుష్యనులు ట్రెబిజాండును వశపఱచుకొనిరి. డార్డినెల్సు జలసంధిని వశపఱచుకొని కాన్‌స్టాంటినోపిలును స్వాధీనపఱచుకొనుటకై మిత్రమండలి ప్రయత్నించుచున్నది. అచ్చటి మందుగనులు తీసి వేయఁబడుచున్నవి.



డార్డనెల్సు ముట్టడి

తుర్కీ దండయాత్రయందు మంచి ప్రయోజనము కలదు. తురుష్కుల రాజధాని యైన కాన్‌స్టాంటినోపిలును ముట్టడించుటకై మిత్రమండలి చేయు ప్రయత్నము తురుష్కుల సైన్యమును సూయజు ప్రాంతమునుండియు ఆసియాభాగములనుండియు స్వదేశసంరక్షణార్థమై మరల్చుచున్నది. తురుష్కుల సహాయమునకై జర్మను సైన్యమునందు విభాగ మేర్పడుచున్నది. డార్డనెల్సు జలసంధియు బాస్ఫరసు జలసంధియు స్వాధీన మైనపుడు రుష్యా దేశపు సంపదలు వెలువడుటకును రుష్యాకు యుద్ధసామగ్రి శీఘ్రముగ చేరుటకును వీ లేర్పడును. అన్ని కారణములకంటె ముఖ్య మైనది బాల్కను రాష్ట్రములందు మిత్రమండలి ప్రతిష్ఠ హెచ్చి సంశయావస్థయం దున్న బాల్కను రాజ్యములు మిత్రమండలి పక్షమున చేరవచ్చును. ఈ కార్యసిద్ధికై నల్లసముద్రమునుండి రుష్యనులును డార్డనెల్సునుండి యాంగ్ల ఫ్రెంచి సైన్యములును ప్రయత్నించుచున్నారు.

మార్చియం దాంగ్ల ఫ్రెంచి యోడలు డార్డనెల్సునుండి నిప్పుగుండ్లను ప్రయోగింప నారంభించినవి. ఎలిజబిత్తు యుద్ధనౌకనుండి పెద్ద షెల్లులు డార్డనెల్సు ముఖద్వారమునం దున్న కిల్డబహారు, కాంక తేసి, సుల్తానె, మెజ్డి, కోశి, నగర కోటలపై ప్రయోగింపఁబడి కోటలు నాశనము చేయఁబడినవి. ఆంగ్ల జలాంతర్గాములు యుద్ధనౌకలు డార్డనెల్సునందు చొఱఁబడి తురుష్కులకు భయము పుట్టించినవి. మెయి నెల మొదటి భాగమునందు బ్రిటీషు సైన్యములు గ్యాలిపోలియందును ఫ్రెంచి సైన్యములు లాప్యాకియందును దిగి తురుష్కులను పారఁద్రోల నారంభించినవి. రుష్యా యుద్ధనౌకలు బాస్ఫరు ప్రాంతములందు నష్టము కలిగించినవి. మెయి చివరగను లు తగిలి యాంగ్ల యుద్ధనౌకలు ట్రయంఫు మెజెస్టికు డార్డనెల్సునందు మునిఁగిపోయినవి. ఇపుడు తిరిగి డార్డనెల్సుముట్టడి మెల్లమెల్లగ సాగుచున్నది.


కాకసను యుద్ధము

కాకసను ప్రాంతములం దేప్రిలు మేయి నెలలలో తురుష్కులు పరాజితులైరి. ఊర్జఫ్రుంయను తురుష్కుల కవచాయము గెలిచిరి. సూయజుకాలువను రక్షించుటకై గొంత కాలవపాలము నాంగ్లేయులు నియమించిరి. సర్ ఇయాన్ హేమిల్టను మధ్యధరా సముద్రములోని యాంగ్ల సైన్యమునకు సేనాధ్యక్షుడుగ నియమింపబడెను. ఆయన నాయకత్వముక్రింద డార్డనెల్సు యుద్ధప్రస్థానము శీఘ్రగా ముగియగల దని విశ్వసింపబడుచున్నది. తురుష్కులు మెసపొటేమియా సూయజు ప్రాంతములందును నోడింపబడిరి. మిత్రమండలి సైన్యము స్మర్నాను ముట్టడించిరి. సామోవానుండి తురుష్కులు వెడలగొట్టబడిరి.


సముద్రసంగరము

జర్మనుల పరాభవమున కాంగ్లేయులు పన్నిన నౌకావ్యూహము ప్రశస్తము. ఆంగ్లనౌకాదళము జర్మనుల వ్యాపార నౌకాదళమును పాడుచేసి వారి దేశమునకు రాకపోకలను బంధించినది. ఆవ్యూహము జర్మనుల కాగ్రహమును కలిగించినది. అన్ని రేవులను విడచుటకు లేక ముందుకు జర్మనులు ఫిబ్రవరి నెలలో సిద్ధపడిరి. జనవరి ఫిబ్రవరులందు ముంచబడిన మిత్రమండలివారి నౌకల వివరము:— ఫార్మిడేబులు (యుద్ధనౌక) మునిగినపుడు 517 గురు నావికులు మృతినొందిరి; మిత్రమండలివారి నాలుగు పొగయోడలను క్రోన్ ప్రింసిపల్ హెల్మ్ ముంచినవి; రెం డాంగ్లస్టీమరులు, ఒక ట్రాలరు, ఒక ఫ్రెంచి జలాంతర్గామిని, డర్వార్డు స్టీమరు ముంచివేయబడినవి. వింకాపు మునుగుటచే న 270 మంది మృతి నొందిరి. సుందార్లాంచి, కాన్ ప్రుఅజన్, టోకొమారు, వైద్యనౌక ఆస్ట్రియస్, ఇకారియన్, డల్విచి, కాంబాంక్, డినోరా, ఎకిటను, ఫ్రాక్స్ మువైన్, రిమోహాన్న, నార్పాలిసన్, ఓక్బి, కాన్ మాక్నాటను, కరబ మునిచివేయబడినవి.

డార్డనెల్సునందును నల్లసముద్రమునందును కొన్ని తురుష్క నౌకలు, బాల్టికునందు 5 జర్మను స్టీమరులు, ఉత్తరసముద్రమునందు కొన్ని జర్మను స్టీమరులు ముంచబడినవి.




THE DARDANELLES




డార్డనెల్సు జలసంధిమార్గమున మిత్రమండలివారి యుద్ధనావలు బంధించుట.

A DREADNAUGHT




డార్డనెల్సులో యుద్ధము చేయుచున్న ఒక డ్రెడ్నాటు, అందలి భాగముల వివరము.

THE GUNS OF THE "QUEEN ELIZABETH" IN ACTION



క్వీన్ ఎలిజబెత్ యుద్ధనావయందలి ఫిరంగులు గ్రీకు నావలనుండి డార్డనెల్సులో 20 మైళ్ల దూరమునకు గాల్చబడుట

DISTANCE COVERED BY THE MODERN NAVAL GUNS




డార్డనెల్సులో బ్రిటిషువారి యుద్ధనావనుండి గాల్చిన 12 యించి ఫిరంగిగుండ్లు 22,500 అడుగుల యెత్తున పోయి 15 మైళ్లదూరములో సైనికుల నెక్కించుకొని పోవుచున్న తురుకీవారి నావమీద పడుట

ఉత్తరసముద్రమునందు నౌకాయుద్ధము

సముద్రరంగమునందు జనవరి 22-వ తేది నాంగ్ల జర్మను నౌకాదళంబులకు యుద్ధము సంభవించినది. జర్మనుల యుద్ధనౌకలు బ్రిటీషు ద్వీపములయందలి కొన్ని స్థలములపై నిప్పు గుండ్లను వేసి ప్రజలను భయభ్రాంతులను జేయు నెంచి వెలువడినవి. కాని, ముందున్న బ్రిటీషు సంచారనౌకలీయుదంతమును నౌకాధ్యక్షుండగు సర్ దేవిడు బియాటికి దెలిపెను. రెండు నౌకాదళములకును 15 మైళ్ల దూరము గలదు. జర్మనుల యుద్ధనౌకల ముఖమునందు 'బ్లూచరు' గలదు. 18,000 గజముల దూరమునం దుండునప్పుడు బ్రిటీషు యుద్ధనౌక 'లయను' బ్లూచరుమీద నగ్నిగోళములను ప్రయోగించినది. ప్రిన్సెసు రాయలు, టైగరు. లయను మార్గము నవలంబించినవి. బ్లూచరు మండ నారంభించినది. ఒక నిప్పుగుండు లయనునకు తగిలి జానియందలి తొట్లు చెడినవి. అప్పుడు లయను వెనుకపడినది. టైగరు, ప్రిన్సెసు రాయలు, న్యూజీలండు, ఇండామిటెబులు నౌకలు జర్మనుల డర్ ఫ్లింగరు, సెయిడ్లిజ్ మోల్ట్కే, బ్లూచరు మొదలగు నౌకల నెదుర్కొనినవి, బ్లూచరు కాలుచు మునిగిపోయినది. మరికొన్ని టార్పిడో బోటులు, క్రూయిజరులు, యుద్ధనౌకలు చెడి మరలిపోయినవి. ఈ నౌకాయుద్ధమునందు జర్మను లాంగ్లనౌకాబలముయొక్క ప్రాశస్త్యమును చవిచూచిరి. పిమ్మట నొకసారి యైనను నింతవఱకును ముఖాముఖి నాంగ్ల నౌకాబలము నెదుర్కొనుటకు జర్మనులు సాహసింపలేదు. సముద్రరంగమునం దాంగ్లనౌకాబలమునకు చాలిన బలము లేదని స్థాపితమైనది. యుద్ధపరిణామము సముద్రరంగమునం దాంగ్లనౌకాదళబలము వలన నిర్ణీతము కాగలదు.

జర్మనుల నౌకా నిరోధవ్యూహము

జర్మను లాంగ్లనౌకాబల వ్యూహముకలనను విజయమువలనను భయకంపితులై సముద్రరంగమునందు నూతనవిధానము నవలంబించిరి. బ్రిటీషు ద్వీపముల నావరణమైన యందు సముద్ర మెల్ల శత్రువుల ప్రదేశమనియు, ఆ ప్రదేశములందు సంచరించెడి నౌకలు ముంచివేయఁబడు ననియు జర్మనులు తమ నౌకావరోధధర్మమును ప్రకటించి ధర్మాధర్మములతో నిమిత్తము లేకుండ, కనఁబడిన యోడల నన్నిటిని ముంచివేయుట కుపక్రమించిరి. యుద్ధోపకరణములు సైనికులు గల యోడలను ముంచుట యుద్ధధర్మమైనను, నిరపరాధులు గల యోడలను ముంచుట యుద్ధధర్మముగాదు. లూసిటానియాను ముంచి నిరపరాధులైన పిల్లలను స్త్రీలను సముద్రముపాలు చేసి జర్మనులధర్మవిదూరులైరి. జర్మనుల క్రౌర్యముకలన నిరపరాధు లెందరో సముద్రముపాలైరి. బ్రిటీషు రాజ్యాధికారులు పన్నిన నౌకావ్యూహము జర్మను పౌరజనుల కాహారపదార్థముల నందనీయకుండుట ధర్మవిరుద్ధమనియు నధర్మమున కధర్మమే ప్రతీకారమనియు జర్మను రాజ్యాధికారులు ప్రకటించిరి. కాని పట్టణముల ముట్టడియందు వలె దేశముల ముట్టడియందు నాహారపదార్థముల కవరోధమును గల్పించుట యుద్ధధర్మముగా ననియు ధర్మశాస్త్రజ్ఞుల యభిప్రాయము. ధర్మాధర్మ నిర్ణయమెటు లున్నను నిరపరాధుల సంహారము ధర్మప్రతికూలము, నింద్యము.



జర్మను జలాంతర్గామి ముంచిన నౌకతో పాటు దిగిపోక బ్రతికియున్న నావికులను కాపాడుట

ఇతర నౌకాయుద్ధములు

సముద్రరంగమునందు మూడు చిన్న యుద్ధములు జరిగినవి. మేయి మూడవ తేదిను త్తరసముద్రమునందు జరిగిన యుద్ధములో నొక యాంగ్ల క్రూయిజరు నష్టమయినది. జర్మనుల టార్పిడో బోటులు మూడు నాశనము చేయఁబడినవి. బాల్టికుసముద్రమునందు రష్యను నౌకలకును జర్మను నావికులకును మేయి జూను నెలలలో యుద్ధము

నది. రెండు యుద్ధములందును నష్ట మధికముగ జర్మనులకే కలిగిన దని తెలియుచున్నది. జర్మనులు తా మవలంబించిన మార్గమునుబట్టి యనేక వ్యాపారనౌకలను ముంచిరి.

జర్మనులుముంచిన నౌకలు

సిటి ఆఫ్ కేంబ్రిడ్జి, క్రౌన్ఆఫ్ కాస్టయిలు, సెలెన్ సిక్, ఎమ్మా, సౌతుపాయింటు, లాక్వుడు, డౌరో, పియర్మింగు, ఎలిస్ ఫెంటెసు, ఉనిల్లా, క్లాండియా, రూతు, ఈడేలు, గల్ ఫైటు, లూసిటానియా, గోలియతు, ట్రయాంఫు, కొన్ని నార్వే, పోర్చుగీసు, స్వీడను, డచ్చి స్టీమరులు, కొన్ని ట్రాలరులు జర్మనులచే ముంచ బడినవి.

మిత్రమండలిముంచిన నౌకలు

మిత్రమండలివారు జర్మనుల డ్రెస్డెను, కారల్ స్రూహి, ప్రాసియన్గు, డ్యాచిలాండు మొదలగు యుద్ధనౌకలను, ఏడెనిమిది జలాంతర్గాములను, కొన్ని టార్పిడోబోట్లను, కొన్ని వ్యాపారనౌకలను ముంచిరి మరియును నల్లసముద్రమునందును, మార్మొరా సముద్రమునందును తురుష్కుల నౌక లనేకములు మిత్రమండలిచే నాశనము చేయఁబడినవి.



ఒక జర్మను విమానము బ్రిటిషు నావపయి బాంబులను వేయుట

జర్మనులనౌకా వరోధఫలము

జర్మనుల నౌకావరోధపద్ధతివలన తటస్థరాజ్యముల ప్రజలకును వ్యాపారమునకును నష్టము కలుగుచున్నది. నిరపరాధులు జర్మనుల దౌర్జన్యమువలన మడియుచున్నారు. అమెరికా ప్రభుత్వమువారు జర్మనుల పద్ధతిని నిందించిరి, ఆగ్రహపరవశు లైరి. కాని యింతవఱకును జర్మనులు ప్రతీకారమును కల్పింపలేదు. జర్మను లవలంబించిన నౌకావరోధ పద్ధతివలన నాంగ్ల వ్యాపారమునకు విశేషమైన నష్టము కలుగలే దని వార్తలవలనే తెలియుచున్నది. ఆంగ్ల నౌకావ్యూహము మహాత్తరముగ జర్మనులను బాధించుచున్నది. ఆంగ్ల నౌకాధికారులు జర్మనుల దుర్నయములకు చలింపక తమ వ్యూహమును నిర్విఘ్నముగ నడపుచున్నారు. యుద్ధఫల నిర్ణయ మాంగ్లనౌకాదళ వ్యూహమువలననె తేలు నని యుద్ధతంత్రజ్ఞులకు ధృఢ నిశ్చయము గలదు.

ఆకాశరంగము

భూరంగమునందు జర్మనుల బలము మొదట హెచ్చుగ నున్నను, కాలక్రమమున మిత్రమండలి బలము కూడ హెచ్చుచున్నది. జలరంగమునందు బ్రిటీషు నౌకాబలము జర్మనుల నౌకాబలము మించుట దుర్లభము. ఆకాశరంగమునందు రెండు పక్షముల బలాబలములను నిర్ణయించుట దుస్తరము. జర్మనులకు జెప్లినులందు నమ్మకము గలదు ఫ్రెంచివారికి విమానములయందు విశ్వాసము గలదు. ఆంగ్లేయులకు రెంటియందును సమానాదరణముగలదు. ఆకాశయానములను గురించి ప్రకటించిన వ్యాసమును చదివినపుడు పాఠకమహాశయులకు వాని గుణాగుణములు బోధకాఁగలవు. కాని జెప్లినులును విమానములును నూతననిర్మాణము లగుటంజేసియు, యంత్రనిర్మాణములందు లోపము లుండుటవలనను వాని ప్రయోజనమును బలమును చక్కఁగ నిర్ణయించుట సాధ్యము కాదు. జెప్లినులాకృతి యందు పెద్ద వైనను, నుపయోగమునందు విమానలకు సాటిరావని వర్తమానసంగ్రామమునందు ఋజు వగుచున్నది. మొత్తమున నాకాశరంగబలమునందును మిత్రమండలి పక్షము జర్మనులకుఁ దీసిపోవని జరిగిన విషయములను బట్టి నిర్ణయింపవచ్చును. జనవరి ఫిబ్రవరి మాసములం దాకాశరంగమున నడచిన విషయము లీ క్రింద వివరింపఁబడినది.

జర్మనువైమానికులు దుండగములు

జనవరి మొదట జర్మనులు జెప్లినులనుండి నిప్పుగుండ్లను కలేయిడంకర్కు నాన్సీ పట్టణంబులమీఁద ప్రయోగించి జనసంక్షోభమును కలిగించిరి. ఈ నెల 16-వ తేదిని జర్మను విమానము తుపాకితో కాల్పఁబడినది. 20-వ తేదిని ఛాంపెయిను ప్రాంతమున నలువురు వైమానికులు పట్టుపడిరి; జర్మనులు 21-వ తేదిని నార్ఫకు మండలమునందలి యార్మతుమీఁదను 23-వ తేదిని ఏయిటూపలుమీఁదను నిప్పుగుండ్లను ప్రయోగించిరి; రుష్యాలోని లిబామీఁద కూడ బాంబులను వేసిరి కాని, రుష్యనులు విమానమును తుపాకులతో కాల్చి

వైమానికులను పట్టుకొనిరి; ఫిబ్రవరియందు జర్మనులు తిరిగి డంకర్కు మీదను నింగ్లాండులోని యెస్సెక్సుమీదను బాంబులను వేసిరి.

మిత్రమండలివైమానికులు ఆధిక్యత

మిత్రమండలి వైమానికులు జనవరి 16-వ తేదిని న్యూపోర్టు ఆంట్వెర్పులమీదను, 23-వ తేదిని జీబర్గు ఆస్టెండులమీదను, 30-వ తేదిని బ్రూజెసుమీదను, ఫిబ్రవరి 12-వ తేది జీబర్గు మీదను, 18-వ తేదిని యుద్ధశాలలమీదను బాంబులను ప్రయోగించి నష్టమును కలిగించిరి. ఆకాశరంగమునందు జర్మనుల యాకాశయానములకును మిత్రమండలివారి యాకాశయానములకును గలిగిన యుద్ధములందు మిత్రమండలి వైమానికులకే తఱచుగ విజయము సంప్రాప్తమైనది. గతచరిత్రను విమర్శించినపు డాకాశరంగమునందు కూడ బలము మిత్రమండలికే హెచ్చుగ కలదని తేలుచున్నది.

ఆకాశరంగమునందు జర్మనుల బలమంత హెచ్చుగ లేదని గతించిన మాసములందు సంభవించిన విషయములను పరీక్షించినపుడు విశదమగుచున్నది. జర్మనులు కలెయి, డీలు, ప్యారిసు, రీమ్సు, నార్తంబర్లాండు, ఎస్సెక్సు, కెంటు, ఇప్స్విచి, డంకర్కు మొదలగు చోట్ల బాంబులను వేసి సంక్షోభము కలిగించిరి. కాని ప్రజలీ బాంబుల కలవాటుపడి స్థైర్యము వూనియున్నారు. మిత్రమండలి వైమానికులు జీబర్గు, మజీమ్సు, పాస్లవెల్లి, ఆస్టెండు, స్ట్రాసుబర్గు మొదలగు ప్రదేశములమీద నిప్పుగుండ్లను ప్రయోగించి జర్మనులను విషాదాయత్తచిత్తులను చేసిరి. ఏప్రిలు 22-వ తేది జరిగిన యాకాశయుద్ధమునందు ఫ్రెంచివైమానికుల నైపుణ్యము స్థైర్యసాహసములు వ్యక్తములైనవి. గతించిన యాను మాసములందును జర్మనుల జెప్లినుల నేకములు నాశనము నొందినవి. యుద్ధారంభమునందు వివిధరాజ్యములకుఁ గల యాకాశయానములీ క్రింద వివరింపబడెనవి:—


	గాలి మోడలు	విమానములు
ఆస్ట్రియా	7	100
ఫ్రాన్సు	16	834
గ్రేటుబ్రిటను	6	250
జర్మని	30	400
ఇటలి	8	220
రుష్యా	10	160
సర్వియా		20

పై లెక్కలను బట్టి విమర్శించినపు డాకాశరంగమునందు జర్మనుల బలము మిత్రమండలి బలమును మీఱి యుండదని ధ్రువపడుచున్నది. యుద్ధమారంభమై పండ్రెండుమాసములు ముగిసినవి. లక్షలకొలది ప్రజలు నాశనము నొందిరి. కోట్లకొలది రూప్యములు పాడయినవి. జర్మనులు లూహించినటులు మూడుమాసములలో విజయము గలుగలేదు. పండ్రెండు నెలలకైనను గలుగు నని నమ్ముటకు వీలులేదు.


మెయి 24వ తేది ఇటలి యుద్ధరంగమునందు జేరినది. జర్మనులకు మఱొకయుద్ధరంగము తటస్థించినది. ఇన్నిరంగములందింత ప్రబల వైరులతో జర్మను పోరాటము సలిపి విజయమును గాంతురను కలగా నుండగలదు. కాని దైవనిర్ణయము లలంఘనీయములు. లోక పరిణామమునకై యేర్పడిన మహాసంగ్రామము భగవదిచ్ఛ సఫలమగువరకును పరిసమాప్తి నొందుట యసంభవము.

ఆఫ్రికా రంగము.

యూరపుఖండమునందు రెండు పక్షములవారికిని జయాపజయములు నిర్ధారణ చేయుటకు వీలు లేకపోయినను, ఆసియా ఆఫ్రికా ఖండములందు నిర్ధారణ చేయుట సుకరము. ఆసియాఖండములోని జర్మను రాజ్యభాగములు మిత్రమండలికి వశమైనవి. కియాచౌ సామోయి ద్వీపములు జపాను ఆస్ట్రేలియా రాజ్యముల వశ



మైనవి. ఆసియాతుర్కీయందును నాంగ్లరుష్యను బలములకుఁ జయము గలిగినది. ఆఫ్రికాఖండమునందు కూడ మిత్రమండలిపక్షమునకే విజయము గలుగుచున్నది. జనవరి మొదట కామరూన్సునందు పరాసులు జర్మనుల నోడించిరి. జనవరి నడుమ నీజిప్టు ఖెడీవు మిత్రమండలికి ప్రతికూలముగ ప్రవర్తించుట నాంగ్లేయులు కనుఁగొని వానిని రాజ్యమునుండి తొలగించి సుల్తాను హుస్సేనును రాజ్యాధీశుని చేసి యీజిప్టును బ్రిటీషు సామ్రాజ్యమునందు చేర్చిరి. మిత్రమండలి బలములు ఎల్ కాంతారా ఇస్మాలియా, సినయి, సూయజులయొద్ద తురుష్కుల నోడించినవి. ఈజిప్టుపూర్వమందు మధ్యప్రాకారములయందు పారసీకమునందు భారతీయులు తురుష్కుల నోడించుటలో శౌర్యప్రతాపములను కనబఱచిరి. పోరాడిన వీరులలో నాథాసింగునకు గాయములు తగిలినవి. తురుష్కులు సూయజు కాలువను నుపయోగముగ చేయవలయు, నని చేసిన ప్రయత్నములు విఫలములైనవి, జర్మనులను హైందవసైనికులు తూర్పుఆఫ్రికాయందు నోడించిరి. మిత్రమండలి సైన్యము లుంబాకనుమల ద్వారా పోయి షిరాటియా గ్రామమును పట్టుకొనినవి. జర్మనుల మాఫియా లంకలు మిత్రమండలి వశమైనవి.



సేనాధిపతి బోథా ఆఫ్రికాయందు జర్మనుల నోడించెను. దక్షిణ పశ్చిమ ఆఫ్రికాలలోని జర్మనులు గ్రూటుఫాంటీకి తరలి పోయిరి. దక్షిణాఫ్రికా సైన్యములు వార్మబాదును, కాల్కుఫాంటీను, మరువారును పట్టుకొనెను. క్రమక్రమముగా నాఫ్రికాలోని జర్మనుదేశ మంతయు మిత్రమండలికి వశమగుచున్నది.

కోటలు కందకములు మొదలైనవి


కోటలు

జర్మనుల దిగ్విజయయాత్రకు బెల్జియనులు లీజి నామూరు కోటల యాధారమువలన సైంధవునివలె నడ్డపడి ఫ్రెంచి సైన్యము కూడుటకు నవకాశము కల్పించి వారికి చేసిన సహాయము పత్రికాపాఠకులకు విదితము. కాని, కోటలలో నవీనపద్ధతి ననుసరించి బ్రియాల్మాంటు అనునతండు నిర్మించిన కోటలకును ప్రాంత కోటలకును వ్యత్యాసము కలదు. ఆ కోటల నిర్మాణక్రమమును నీ పటము తెలుపుచున్నది.





కోట యొక్క రక్షణమునకై యనేక సాధనములు నిర్మింపబడినవి. కోటల పునాదులు మాత్రము సామాన్యముగ సిద్ధము చేయబడియుండును. యుద్ధము ప్రారంభము కాగానే, అదివరకు కనుర్పబడియుండిన భాగములందు యుద్ధోపకరణము లుంచబడి శత్రుబలములను భేదించుటకు తగియుండును.



1. ఫిరంగు లమర్పబడిన కోట. 2. ముండ్లతీగెలను దాటుటకై శత్రుసైన్యములు బల్లలను తీసికొనిపోవుట. 3. ముళ్లతీగెలు. 4. భూమియందు మందును నింపి పైన రాళ్లను వేసి కప్పి శత్రువులు వచ్చినపుడు మెఱుపుశక్తివలన ప్రేల్పబడెడి మందుగనులు. 5. ముళ్లతీగెలు. 6. కాల్బల ముందు స్థలము. (పదాతులు నీరు లేని కందకములందు దాగియుందురు.) 7. ఫిరంగుల దళము. 8. యంత్రశతఘ్నుల దళము. 9. ముట్టడి యంత్రశతఘ్నులు. 10. యంత్రశతఘ్నులు. 11. లోపలి కందకపు బాటలు, రైలుమార్గములు.

శత్రుబలము ముళ్లతీఁగెలను సమీపించినపుడు వారి ఫిరంగుల శబ్దము మూయఁబడును. అపుడు కోటలోని ఫిరంగులు శత్రువులపై కాల్పఁబడును. మందుతో నింపిన గనులు ప్రేల్పఁబడును. శత్రువులు కోటను రాత్రివేళలందు ముట్టడించినపుడు విద్యుద్దీపము వారిపై ప్రసరింపఁజేయఁబడును. వారి చూపులు మెఱుపుకాంతివలన కనుపింపకుండును. కందకములందు పొంచియుండు పదాతులు శత్రువులను తాఁకి నాశనము చేయుదురు.


ఇట్టి కోటలను బెల్జియనులు జర్మనులు ఫ్రెంచివారు తమతమ సరిహద్దు ప్రదేశములందు శత్రుసైన్యముల నాఁపుటకై కట్టిరి. కాని యవి 12,14,15 అంగుళముల ఫిరంగులవలన నుగ్గునుగ్గుగ చేయఁబడిన విషయము లీజి నామూరు ఆంట్వర్పు లిలీ మాబ్యూజ్ మొదలగు కోటల చరిత్రమువలన తెలియుచున్నది.

సరిహద్దు మార్గములను నౌకాశ్రయములను నదీముఖములను పరసైన్యమునుండి రక్షించుటకై వర్తమానకాలమునందు ఇనుపకోటలు నిర్మింపఁబడుచున్నవి. వానికి క్యుపోల యని పేరు గలదు. ఆ కోటలయందు యంత్రశతఘ్నులమర్పఁబడి గుండ్రమైన గోపురములను పోలియుండును. ఆవరణము దట్టమైన యుక్కుచే నిర్మింపఁబడును. ఆ కోటలు సిమెంటు పునాదిమీఁదఁ గాని యుక్కు పునాది మీఁదఁ బుట్టి గాని యమర్పఁబడి చుట్టిచుట్టి తిరుగుచుండును. నున్నని శిఖరములు మాత్రము కనుపించుచుండును. అవసరమైన దిక్కులందు కోట తిరుగుట నాఁపి గుండ్లవాన కురిపించి శత్రుసంహారము చేయుటకు వీలు గలదు. ఈ క్రింద చూపిన పటములోని కోట యిట్టి విధమున నిర్మింపఁబడినదే.

కందకములు

కందక మను పద మింతవఱకు కోటకు చుట్టును నుండు నట్టి యగడ్తకు వాడఁబడుచున్నది. కాని యిచట కందక మను పదము సైనికులు భూమియందు గుహలవలె నిర్మించుకొనిన పొడవైన స్థలముల కన్వయించుచున్నది. రెండు సైన్యములును యుద్ధమునకు సిద్ధముగ నున్నపుడు సంరక్షణార్థమై కందకములు నిర్మింపఁబడుచున్నవి. సైనికుల మొన పెక్కు మైళ్ల దూరము వ్యాపించియుండును. కొన్ని ప్రదేశములందు కదలుటకు వీలు లేకుండును. కొన్ని ప్రదేశములందు సులభముగ శత్రువులు మీఁదఁ బడుటకు వీలుండును. అట్టి సులభమైన స్థలములందు కందకములు నిర్మింపఁబడి సైన్యరక్షణోపాయములు బలపఱుపఁబడును. ఒక పక్షపు సైన్యములు కందకములను దాఁటినఁ గాని రెండవ పక్షపు సైన్యమును తాఁకుటకు వీలుండదు. సైన్యసమూహములు కందకముల చాటున నుండి కందకములలోని సైనికులకు విశ్రాంతి నిచ్చుచు బదులు పంపుచు వీలైనప్పుడు శత్రువులతో యుద్ధము చేయుచుండును. కందకములందు సేనానాయకులకు సైనికులకు ఫిరంగులకు యుద్ధద్రవ్యములకు భోజనాదులకు యథాయోగ్యముగ వీలు చేయఁబడియుండును.

కందకములలో సైనికులు వరుసగా తుపాకులను పేల్చుచున్నారు. ఒక కందకమునుండి యింకొకదాని కిందుమార్గములు గలవు.



ఈకందకము నందు పిల్లగోడలు, గుంటలు, ముళ్లతీగలు నాయకుని వద్దయు గలవు. ఇట్టి రక్షణములలో చిన్న పట్టణమును గాని గ్రామమును గాని కాపాడుదురు. పటమునందు చూపబడిన భాగములు వివిధరక్షణములను చూపించును.





కందకములు భూమియందును దా రడుగుల లోతు కలిగి యుండును. కందకముల గోడలు నేల సిమెంటు పూయబడి నివసించుటకు తగియుండును. పైభాగము కప్పు కలిగియుండును. కొన్ని ప్రదేశము లందలివి సామాన్యపు నేలవలెఁ గన్పించుచుండును. సైనికులు తుపాకులను ఫిరంగులను కాల్చుటకును కాపరులు చూచుచుండుటకును కంతలుండును. కందకముల మధ్యమున నచ్చటచ్చట యంత్రశతఘ్నులగోచరముగ సమర్పింబడియుండును. కందకములముందు ముండ్లతీఁగెలుండును. ఫిరంగిగుండ్లు కందకములను సంపూర్ణ


ముగ పాడుచేయఁజాలవు. శత్రువులపై పడుటకు ముందు ముండ్లతీఁగెలను కందకములను పాడుచేయవలయును. లకుల కొలఁది ఫిరంగిగుండ్లు వానవలె కురిపించి కందకములను పాడుచేసి శత్రువులను తాఁకి యోడింప వలయును.

గ్రెనేడులు






గ్రెనేడు అనుపదము దానిమ్మపండు అను నర్థము నిచ్చుమాటనుండి పుట్టినది. అవి దానిమ్మ పండువంటి యాకృతిని గలిగియుండుట వలన నీపేరుగలిగినది. ఇవి మొదటను 16 వ శతాబ్దమునందు వాడుకను వచ్చినవి. 1660 సంవత్సరానంతరము సాధారణముగ గ్రెనేడియరులను ప్రత్యేక సైనికులచే వాడబడుచుండినవి. పది [illegible] పదునెనిమిది శతాబ్దములోని యు ద్ధములందివి తిరుగుచున్నను పందొమ్మిదవ శతాబ్దమునం దివి అనుపయోగము లాయెను. కాని [illegible] మొట్టమొదటి యుద్ధమున తిరిగి ఇవి వాడుకకు వచ్చినవి. అప్పుడు వాటియందు [illegible] బలముగ ప్రేలెడు [illegible] వాడుకకు వచ్చినది. [illegible] ప్రేలి నష్టమును గలుగజేయుగలవు. [illegible] సాగ్రామము [illegible] వివిధములుగ నుప యోగించుచున్నారు. [illegible] పదునాఱు పదునేడు శతాబ్దములను గ్రెనేడులను వేసెడి విధము, ప్రస్తుతము వాటిని వేసెడివిధము చేసెడి విధము చూపబడినది.






[illegible] కందకములను పాడుచేసి కందకములలోని సైనికులను చంపుటకు గ్రెనేడులను నాగ్నేయగోళములు వాడఁబడుచున్నవి. ఫ్రెంచి సైనికులు వానిని [illegible] వలె కాల్చి జర్మనుల కందకములపై వేసి సంక్షోభము కలిగించుచున్నారు. గ్రెనేడుల నడుమ గంధకము సురాకారము తుపాకిమందుగలవు. ఇవి యినుప గుల్లయందుంచఁబడి నిప్పంటించి రగిలినపిదప శత్రువులపై వేయఁబడును.





గుండ్లు ప్రేలి ముక్కలగుట


ఫిరంగుల ముఖములనుండి వెలువడెడి గుండ్లు ష్రాప్నెలులు షెల్లులు అని రెండు విధములుగ నున్నవి. ష్రాప్నెలులందు సుమారు 300 చిన్న రవ్వ లుండును. ఫిరంగిని కాల్చిన తరువాత ష్రాప్నెలు కొంత దూరము పోయి ప్రేలినపుడు కవచము చిన్నచిన్న ముక్కలగును; రవ్వలన్ని దెసలందును వ్యాపించును. ఇనుపముక్కలు రవ్వలు జనులను చంపుటకు చాలియుండునే కాని కోటలను గృహములను భేదింపజాలవు.




షెల్లులు నిర్మాణమునందు ష్రాప్నెలును బోలియున్నను, కవచమునందు తుపాకిమందు లిడ్డైటు మొదలగు ప్రేలెడు పదార్థము లుండును. షెల్లు ప్రేలుటకు రెండు కారణములు. షెల్లుమొన వేరొక పదార్థమునకు కొట్టుకొనవలయును; లేక షెల్లునందు, ఫిరంగులను కాల్చుటవలనఁ గలిగెడి వేడిచే రగిలెడి వత్తి యుండుట వలన, నది ప్రేలవలెను. షెల్లు ప్రేలి ముక్కముక్కలుగ బ్రద్దలై సర్వసంహారము చేయును. షెల్లుల బరువు 60 మొదలు 2,500 రతులవఱకుండును. ఈ పటమునందొక షెల్లు పగిలిన విధము చూపబడినది.

గుండ్లవాన కురిపించు యంత్రము

జర్మనులు తమ కందకములనుండి షెల్లులవాన కురిపించుటకై యొక యంత్రమును నిర్మించిరి. ఆ యంత్రము ముఖమున షెల్లులను బాంబులను నుంచి మఱను త్రిప్పిన, నవి దూరమునం దుండు శత్రువులపైం బడి శత్రుసంహారమునకు తోడ్పడును. ఈ పట మా యంత్రాకారమును చూపుచున్నది.



జర్మనులు రాత్రులందు షెల్లులను గాల్చునపుడు చీకటివలన గురిపెట్టుటకు వీలుండుటకై ఒక యుపాయమును గనిపెట్టిరి. ప్రతిషెల్లునకును నొకపారచ్యూటు కట్టియుండును. పారచ్యూటు ముడచబడియుండును. షెల్లు పగిలినపుడు పారచూటు వీడి షెల్లులోని రవ్వలంటుకొని పెద్దదీపమువలె కొన్ని నిమిషములు వెలుతురు నిచ్చును. ఆ వెలుతురునుబట్టి



శత్రుసైన్యములను గుర్తించుచు షెల్లులను గాల్చుటకు వీలుగలుగును. దీనిని క్రూపు యంత్రాలయాధిపతులు నిర్మించిరి. ఇట్టి నిర్మాణము లితరరాజ్యములకునుగలవు. వాటికి నక్షత్రగుండ్లని పేరు గలదు.

ఈ పటమునందు జర్మనులు షెల్లునకుగట్టిన పారచ్యూటు వీడివెలిగి వెలుతురు నిచ్చెడి విధము చూపబడినది.

పోలండు రాజ్యచరిత్రము

నూరాఱు వందల సంవత్సరముల క్రిందట ప్రష్యా రష్యా ఆస్ట్రియా దేశములు ప్రబలని కాలమున ఐరోపా మధ్యభాగమునందు పోలండు రాజ్యము వర్ధిల్లుచుండెను. ఇది నిరంకుశ ప్రభుత్వముకాదు; ప్రజాస్వామికము, స్వతంత్ర రాజ్యము. ప్రజలు బల సంపన్నులు. ప్రష్యా స్వల్పరాజ్యముగనే యుండెను; ప్రజలును నాగరకము తక్కువ. ఆస్ట్రియా కూడ యొక్కటి చిన్న రాజ్యము. రష్యా దేశపు పునాది కట్టుపెట్టుటయే లేదు. ఉత్కృష్టవైభవము ననుభవించిన పోలండునకు కాలాంతరమున పరుల దాస్యము తప్పలేదు. అది సమీపరాజ్యములవలన నేటికిని అష్టకష్టములను పొందుచున్నది. దైవదుర్విపాకమువలన పోలండు దేశ మిప్పుడు రణరంగముగ మారినది. పీటరు మహాశయుడు రష్యాదేశము నుద్ధరించెను. ఫ్రెడరికు జర్మను సామ్రాజ్యమును నిర్మించెను. తెరెసా రాణి ఆస్ట్రియా ప్రభువు రాజనీతివలన జగద్విఖ్యాతి రాజ్యమున కుండుటకు వచ్చినది. ఒకప్పుడు తురుష్క సామ్రాజ్యములలో చేరిన బోస్నియా హెర్జిగోవినా పరగణాలు ఆస్ట్రియా హంగరీ రాజ్యములలో చేరినవి. రష్యా జర్మనీలతోపాటు ఆస్ట్రియా కూడ విజృంభింప నారంభించెను. ఈ మూడు రాజ్యములకు ఆశ హెచ్చఁగి, నేడు పోలండునందు ఘోరసంగ్రామమహారూపమును దాల్చి లోకమును తల్లడిల్లఁ జేయుచున్నది. ఇప్పుడు పోలుల దురవస్థ వర్ణనాతీతము. తినుటకు అన్నము లేదు. నిలువ నీడ లేదు. దేశములోని దార్ఢ్యవంతులందఱు పోరాడుచున్నారు. వృద్ధులును స్త్రీలును కూడ సైనికులకు కావలసిన వస్తుసామగ్రిని తయారుచేయుచున్నారు. సుఖసాధనమైన వృత్తులు లేవు. వర్తకము మూలపడినది. వ్యవసాయము జరుగుట లేదు. ప్రజలు తమ శక్తిసంపదలను శత్రువులను నాశనము చేయుటకై వినియోగించుచున్నారు. ఇంత కాలమునుండియు దురవస్థలో నున్న పోలండు దేశము ప్రస్తుతసంగ్రామఫలితముగ విముక్తి నొందును అను నమ్మకము కలుగుచున్నది. ఐరోపా మధ్యరాజ్యముల గతి పోలండురణరంగమున నిర్ణయింపఁబడి, పోలండు రాజ్యచరిత్రమునందు నూతనశకము ప్రారంభ మగు నని యుద్ధనిపుణులును రాజ్యవేత్తలును చెప్పుచున్నారు. పోలులు వీర్యవంతు లయి సుఖస్థితికి వచ్చుటకు చిరకాలము పట్టును. ఎప్పటికైనను రెండు కోట్ల పోలుజనుల మనోరథము నెఱవేఱి పోలండునకు స్వాతంత్ర్యాధికార మబ్బి గౌరవస్థితి రాకపోయినను, సంయుక్తపాలన మైనను స్థాపింపఁబడు ననెడి యాశ కలుగుచున్నది.

జాతులు క్షీణించుటయు వర్ధిల్లుటయు సహజములే. ఏ జాతియు పూర్తిగ నంతరింపదు; ఎన్ని దురవస్థలు పొందుచున్నను, తన సహజపౌరుషమును వ్యక్తీకరించుచునే యుండును. దేశము అన్యాక్రాంత మగుఁగాక! సంపద క్షీణించుఁగాక! దేశములో నొక్కఁడు మిగిలియున్నను ఆ జాతీయలక్షణములు వానియందే చిరస్థాయిగా నుండును. జాతి యను శరీరమునకు ప్రజలే యంగములు. శరీరమునకే కాలగతి. ఆత్మ నిత్యము. తాత్కాలికముగ జాతీయాంగములు కృశించి, సౌష్ఠవము తొలఁగుచుండవచ్చును. కాని జాతి నశింపఁజాలదు. జర్మను సేనలు బెల్జియము దేశముపై దండెత్తఁగలిగినవి కాని, దేశము సహజపౌరుషమును తీసివేయుట కెట్లు శక్యము? చెల్లాచెదరై యున్న బెల్జియము సేన ఫ్లాండర్సులో నేటికిని జర్మనులను మార్కొని పరిమార్చుచున్నది. ఆస్ట్రియా జర్మనీ రష్యా దేశములు పోలండును పంచుకొని రాజ్య మేలుచున్నను, పోలుల సాంప్రదాయమును మాపలేదు. భాష పూర్వమువలెనే వీర్యవంతమై యున్నది; దేశాభిమానమును పెంపఁజేయు గ్రంథము లెన్నియో బయలుదేఱుచున్నవి; దేశము యొక్క కీర్తిని గానముచేయు గాయకులకును కవిసార్వభౌములకును తక్కువ లేదు; మాతృభూమి యొక్క మాననీయమూర్తిని వివిధవర్ణములతో చిత్రింపఁగల కళానిపుణులకు కఱవు లేదు; వీరులును సూరులును నేటికిని ఉదయించుచునే యున్నారు; ప్రజల స్వాతంత్ర్యాభిలాషయు కార్యదీక్షయు పట్టుదలయు తగ్గలేదు. విశ్చులా నీమెను ద్వినా నదులు పూర్వము వలెనే కూలంకషముగ నిండి ప్రవహించి బాల్టికు మహాసముద్రమున సంగమ మగుచున్నవి. ఇవి ప్రవహించునంతవఱకును, దేశము పూర్వము వలెనే ఫలవంతముగ నుండును; ఎప్పటివలెనే సుందరవనములు అమూల్యమగు తరుసంపద నొసఁగుచున్నవి.

పోలుల చరిత్ర మెప్పుడు ప్రారంభమైనదియు మొదట వీ రెక్కడనుండి వచ్చినదియు సరిగా తెలియదు. దీనినిగుఱించి పలువురు పలు తెఱఁగుల తెలియఁజేయుచున్నారు. పదియవ శతాబ్దమునకు పూర్వము వీరినిగుఱించి గ్రంథములలో నొక్క విషయమైనను కానవచ్చుట లేదు. ప్రథమమున స్లావుజాతిలో ననేకశాఖ లుండెను. పోలు లీశాఖలలో నొకదానికి సంబంధించినట్లు ప్రతీతి. వీరి పూర్వులు డాన్యూబునది ప్రవహించుచున్న ప్రదేశములనుండి, అప్పుడప్పుడు విశ్చులా నదులచే పవిత్ర మగుచున్న నిమ్నప్రదేశములకు వచ్చి యుండిరట్లు చెప్పుదురు. వీరు శాంతస్వభావులు, వ్యవసాయమువలన జీవించువారు.

పదునొకండవ శతాబ్దము ప్రారంభమున, పోలులు క్రైస్తవమతమును స్వీకరించిరి. స్లావులలో ననేక శాఖలవారు గ్రీకు ఆర్థడాక్సు మతస్థులు. అయినను పోలులు నేటివఱకును రోమను కేథలికు మతస్థులుగనే యున్నారు.

పదునాల్గవ శతాబ్దమున పోలండు రాజ్యము వృద్ధిపొంద

నారంభించెను. కాశిమీరు మహారాజు 1333-వ సంవత్సరము మొదలు 1370-వ సం. వఱకును రాజ్యము చేసెను. ఈయనకు రైతుల యెడ మిక్కిలి యభిమానము. "రైతుల ప్రభు"వని యీయనకు సార్థకనామము. సుప్రసిద్ధమగు క్రాకో విశ్వవిద్యాలయము నీయనయే స్థాపించెను. గెలీషియా రాష్ట్రమును, లెంబర్గ్ వోలుహీనియా పరగణాలును ఈయన రాజ్యకాలములోనే సంపాదింపఁబడినవి. జనభరితమగు లిథూనియా రాష్ట్రము ఈశాన్యభాగమున బాల్టికు సముద్రప్రాంతమునుండి తూర్పుభాగమున దాదాపు మాస్కో పట్టణము వఱకును వ్యాపించియుండెను. 1386-వ సంవత్సరమున నీ రాష్ట్రము పోలెండుదేశమునకు కలుపఁబడినది. ఇందువలన దీని విస్తీర్ణము ద్విగుణీకృత మయ్యెను. ఈ క్రొత్త రాష్ట్రమును పోలెండులో కలుపుటకు ప్రయత్నము జరిగినదే కాని చివర కది కొనసాగలేదు.

పదునాలు పదునేను శతాబ్దములందు పోలెండు దేశము మిక్కిలి యుత్కృష్టదశయం దుండెను. అప్పుడైనను దీనిలో నయిదారు రాష్ట్రము లేకమో చేరియుండెనే కాని యిది యేకరాజ్యముగ నుండలేదు. వీనికి పూర్ణమైన స్వాతంత్ర్యము లేదు. భాషయందును, ఆచారవ్యవహారములందును, ధర్మమునందును ఒక రాష్ట్రములోని ప్రజలకును, మఱియొక రాష్ట్రములోని ప్రజలకును పరస్పర వైరుధ్యము కలదు. వీరియందు సమానప్రత్యయభావము లేదు. ఒకరిని మాఱిన మఱియొకరికి చుక్కయెదురు. చిట్టచివరకు పోలెండునకు దారుణమైన యవస్థ సంభవించినది. దేశములోని లోతుపాతులను కొంచెము చూచిన వారికి సయితము, దీని కిట్టి యవస్థ తప్ప దను సంగతి మొదటినుండియు గోచరించుచునే యుండెను.

వొరగునము విపులమై యోచించితిమా, పోలెండు పేరునకు మాత్రము ప్రజాస్వామికమే యైనను నిజముగ నెల్లప్పుడును నియమబద్ధమగు పాలనముక్రిందనే యుండెను. ఆరంభదశలో పాలకునకు రాజ్యాధిపత్యము వంశపారంపర్యముగ వచ్చెడిది. పండ్రెండవ శతాబ్దమధ్యమున సామంతులు కొందఱు బయలుదేఱి క్రమక్రమముగ రాజ్యవ్యవహారముల నన్నిటిని లోఁబఱచుకొని తామే స్వయముగ నిర్వహింపసాగిరి. రాజుల మరణానంతరము ఈ సామంతులు రాజ్యాధికారముకొఱ కొకరితో నొకరు పెనఁగులాడుచుండెడివారు. వీరికి వేఱువేఱుగ ఆస్ట్రియా రష్యా ఫ్రాన్సు సాక్సనీ స్వీడను రాజకుటుంబములు సహాయభూతములై నిలిచి వీరి కక్షలను పెంచుచు, దేశమును కేవల మరాజకస్థితిలోనికి తెచ్చినవి. ఈకారణమున రాజ్యాధికారము వంశపారంపర్యముగ వచ్చు పూర్వాచారము తఱచుగ నతిక్రమింపఁబడుచుండెను. ఇట్టి పారంపర్యనియామకము చెడినందున సింహాసనముకొఱకు లెక్కలేని కుట్రలును దురంతములును ప్రబలుచుండెడివి. మేటి కుతంత్రపరాయణులగు మేక్యవిలి మేజీనుల నాఁటి యైరోపా యందు కూడ నిట్టి దారుణములు జరిగినట్లు తోఁచదు.

పోలుల దేశపాలనాతంత్రమునం దొక విశేష ముండెను. లోకమునం దెన్నియో ప్రతినిధిసభ లున్నవి. వీనిలో కొన్నిటియందు ఎక్కువమంది సభ్యుల మాట చెల్లుచుండును. కొన్నిచోట్ల రెండు వంతులమంది యభిప్రాయమును బట్టి వ్యవహారములు నిర్ణయింపఁబడుచుండును. కాని, పోలెండులో సభ్యు లందఱు నంగీకరించిన యే వ్యవహారము నైనను ఒక సభ్యుఁడు వ్యతిరేకముగ నిలిచి సాగనియ్యక పోవచ్చును; "నా కిష్టము లే" దని పలికి వ్యవహారమును నిలిపివేసి, సభను విచ్ఛేదము చేయవచ్చును. రాజ్యాంగమునం దిట్టి దురాచార మెక్కడను లేదు. ఈ "సర్వజనాంగీకారపద్ధతి" పోలుల దేశవినాశనమును తెచ్చిపెట్టినది. సామంతులలో దుర్నీతి హెచ్చసాగెను. ఇందువలన ఏ విదేశప్రభుత్వమో లేక యభిమానము కల మఱియొకరో, ముందునకు వచ్చి కొందఱు అధికారులను నియమించి ప్రతినిధిసభాకార్యములను జరుపుట సులభసాధ్య మయ్యెను.

దేశములోని నడిమితరగతివారు జర్మనులు. వీరు వర్తకులు, కమ్మరము వడ్రము మున్నగు చేతిపనులం దారితేరినవారు. వీరిలో కొందఱు జ్యాయస్థులును కలరు. పోలులలో సామాన్యజనులు వ్యవసాయకులు. వీరు గ్రామములలో నివసించుచుందురు. వీరి దురవస్థ వర్ణనాతీతము, వ్యసనకరము. వీరికి స్వాతంత్ర్యము లేదు. వీరు పాలివారము చేయుచు ధనికుల భూములను దున్ని జీవించెదరు. వీరి మాట నడువా రెవ్వరు? యజమానులు నిరంకుశవిహారులు. తమకు తోఁచినట్లు వారు చేయుదురు.

వ్యవహారములందును సాంఘికార్థికస్థితిగతులలోను 17-18 శతాబ్దములందు పోలెండుదేశము తక్కిన యైరోపా రాజ్యముల ముందఱ వెనుకఁబడియుండలేదు. ఈ దేశములకంటె నుత్తమనాగరకలక్షణములందు పోలులే శ్రేష్ఠులుగ నుండిరి. లెక్కలేనన్ని విశ్వవిద్యాలయములును పాఠశాలలును నుండెను. ప్రజలు విశేషముగ వీనిలో చదువుకొనుచుండిరి. భాష ప్రవర్ధమాన మయ్యెను. వేలకొలఁది గ్రంథములు వెలువడుచు వచ్చినవి. క్రాకో విశ్వవిద్యాలయమునుండి కోపెర్నికసు బయలుదేఱి, విశ్వవైభవమును నవ్యవిధమున సమన్వయింపఁజేసి సంకుచితహృదయులగు మానవులకు బోధింపనారంభించెను. ఈయన బోధించిన ప్రకృతితత్త్వమును న్యూటను మహాశయుఁడు తరువాత సంపూర్ణముగ లోకమునకు ప్రదర్శించెను. గానమునందును తదితరకళలందును పోలుల ప్రతిభ యిప్పటికే లోకప్రసంశాపాత్రమైనది.

రాజ్యాంగమునం దేమి, కార్యతంత్రమునం దేమి, శౌర్యవిజృంభణమునం దేమి, పోలెండుదేశము వన్నెకెక్కుచు వచ్చెను. 1683-వ సంవత్సరము పోలెండురాజ్యచరిత్రమునందు సుప్రసిద్ధము. పరాక్రమశాలి యగు జాను సాబిస్కీ నాయకత్వముక్రింద పోలెండుదేశపు సేనలు తురుష్కసైనికనికాయమును చీల్చి చెండాడి వియన్నా నగరపు ముట్టడిని విడిపించినవి; ఈ నగరరాజమును ఐరోపా పడమటి భాగముల నాగరకమును తురుష్కసేనల కాహుతి గాకుండ రక్షింపఁగలిగినవి.

స్వార్థపరత్వము సకలానర్థములకును మూలము. ఈ సిద్ధాంతము

మానవులందువలెనే జాతులకును రాజ్యములకును కూడ వర్తిల్లుచున్నది. ప్రజలకు స్వార్థపరత్వము హెచ్చినకొలఁదిని దేశాభిమానము క్షీణించి దేశ మంతఃకలహములకును పరపీడనములకును లోనగుచుండును. పోలండు దేశపు సామంతులలో స్వలాభము పెరిగినది. మాత్సర్యము వృద్ధియైనది. ద్రోహచింత దృఢపడినది. రాజ్యాంగము నానాఁటికి దుర్బల మయ్యెను. ప్రష్యా ఆస్ట్రియా రష్యా రాజ్యములు పోలండు రాజ్యపు సరిహద్దులలో నున్నవి. పోలండు రాజ్యపు క్షీణదశకీ మూఁడు రాజ్యముల యాశాపరత్వమును తోడుపడినది. మానవుల సంపదవలెనే రాజ్యముల సంపద కూడ నస్థిరము, చంచలము. రెండు శతాబ్దములనుండి పోలండులో స్వేచ్ఛగ విహరించుచున్న రాజ్యలక్ష్మి క్రమక్రమముగ రష్యా ఆస్ట్రియా దేశముల నాశ్రయించెను. దీనికి తోడు, దేశమునందలి కేంద్రీకృతాధికారము లుప్తము కాసాగెను. సకల రాజ్యాధికారములను కేంద్రీకృతము చేయఁగల నాయకులు లేకపోయిరి. సామంతుల యధికార ప్రాబల్యమే యొక విధమున పోలండు రాజ్యపు క్షీణతకు కారణ మని చెప్పవచ్చును.

పదునెనిమిదవ శతాబ్ద మారంభమున స్వీడను రాజగు రెండవ ఛార్లెసువలన దేశము నాశనమగునంతటి స్థితి వచ్చినది. కాని రష్యాదేశపు రాజగు పీటరు మహాశయుని ప్రయత్నమున అప్పటికా స్థితి తప్పినది.

ప్రష్యాదేశపు రాజగు ఫ్రెడరికు మహాశయుండు ప్రజ్ఞావంతుఁడు, స్వకార్యసంగ్రాహ్యుఁడు. క్షీణదశకు వచ్చియుండిన పోలండు రాజ్యమును పంచుకొను తలంపు పుట్టుట మొదట ప్రెడరికు రాజునకుదయించినట్లు చెప్పవచ్చును. సమయము దొరకునా మ్రింగుదమా యని కనిపెట్టుకొనియున్న సమీప రాజ్యములకు కొంత భాగము నిచ్చి మిత్రత్వమును సంపాదించుట కింక యోచించెను. ఫ్రెడరికు 1740-వ సం. న రాజ్యాధికారమునకు వచ్చినది మొదలు తన శక్తిసామర్థ్యములను రాజ్యవ్యాప్తికై వినియోగింప సంకల్పించెను.

ఇతఁడు ఆస్ట్రియా సామ్రాజ్యముతో పోరాడి పాంత్రములకు నిలయమగునట్టి సైలీషియా మండలమును సంపాదింపఁగలిగెను. పిదప డాంజిక్కు సమీపమునందున్న పోలండు రాజ్యములోని భాగములను మ్రింగుటకై సమయము వేచియుండెను. అందుకు పూర్వమునుండియు రష్యాదేశపు చక్రవర్తిని యగు రెండవ కాథెరైను పోలుల రాజ్యవ్యవహారముల నమిత శక్తితో మాఱుమ ప్రసక్తి కలిగించుకొనుచుండెను. రష్యా సమ్మతించిననే గాని దేశమును పంచుకొనుటకు వీలు లేదని ఫ్రెడరికు గ్రహించియుండకపోలేదు. అందువలన ఫ్రెడరికు తనదృష్టిని రష్యావైపునకు మరలించి 1760-వ సంవత్సర మారంభమున దేశమును పంచుకొను విషయమును మెల్లగ రష్యాదేశపు రాణికి సూచించెను.

ప్రథమమున నీ భావము రష్యావారికి కంటకముగ నుండెను. పోలండు రాజ్యమును విభజింపఁగూడ దని యైరోపా రాజ్యములన్నింటిలోను రష్యారాజ్య మొక్కటే తన యసమ్మతిని గట్టిగా ప్రకటించెను. కాని యాస్ట్రియా సాక్సనీ టర్కీ మున్నగు నితర రాజ్యము లిందునకు తమ యంగీకారము నిచ్చినవి. తదితర రాజ్యములు సయితము విభాగము కూడ దని చెప్పలేకపోయినవి.

దేశబలము నానాఁటికి క్షీణింప నారంభించెను. అంతఃకలహములు వృద్ధి యైనవి. కక్షలు పెరిగినవి. పోలండు ఛిద్రావస్థయం దుండెను. ఎవరికి తోఁచినది వారు పంచుకొనఁదలఁచిరి. నోరు కలవారికి పలుకుఁబడి యుండుటయు తక్కువవారి మాట చెల్లకపోవుటయు సహజము. దీనివలన అధికాల్పరాష్ట్రముల వ్యత్యాసము వృద్ధియగును. ప్రబలరాజ్యభంజననీతి యుద్ధరింపఁబడదు. అందుచేత రాజులు సమష్టిమీఁద పోలండును పంచుకొనుట సంభావ్య మని యెంచిరి.

పోలులకు రానుండిన కష్టదశను తలఁచుకొనిన నెంతటి కఠినాత్ముల కైనను గాఢమగు విచారము కలుగకమానదు. పోలండు రాజ్యపు భాగమును మొదట ఫ్రెడరికు సూచించెను. దీనికి నాలుగు సంవత్సరములకు ముందే దేశస్థితి శోచనీయముగ నుండెను. రాజ్యవ్యవహారములను రాజు చూచుట మానివేసెను. దేశము దుర్జనాక్రాంత మైనది. సేన తీసివేయఁబడినది. కోశాధికారులు ప్రజల ధనము నపహరించి దాఁచుకొనుచుండిరి. దేశ మరాజకమై క్రుంగ నారంభించెను.

1766-వ సంవత్సరమున ప్రజ లొకసారి కన్ను తెఱచిరి. కాని యీ ప్రబోధము చాల కాలము నిలిచినది కాదు. అనర్థదాయకంబగు "సర్వజనాంగీకార పద్ధతి" రద్దుచేయఁబడినది. ఫ్రెడరికు మహానుభావుని కుట్రలవలన దుస్థితి తిరిగి నెలకొన్నది. పోలులు తమ రాజ్యము నుద్ధరించుకొని స్వాతంత్ర్యమును నిలుపుకొనుట యీ చక్రవర్తికి కొంచమైన నిష్టము లేకుండెను.

దైవనిర్ణయమును గుర్తింపఁజాలము. శత్రువులు మిత్రులుగను మిత్రులు శత్రువులుగను మారుచుందురు. ఆస్ట్రియా ప్రష్యాల నిరంతర వైరము క్రమక్రమముగ మిత్రత్వముగ మారి ఫ్రెడరికు పన్నాగము ఫలించెను. పోలండు రాజ్యపు భాగమునకు రష్యా వెనుకదీసి నప్పుడు ఫ్రెడరికు తన వైపున కాస్ట్రియావారిని త్రిప్పుకొనెను. హాప్సుబర్గు రాజ్యము నేలుచుండిన మేరియా తెరీజారాణి పోలండు రాజ్యపు భాగము గిట్టలేదు. కాని యామె కుమారుఁడు రెండవ జోసఫును ప్రధానమంత్రి యగు కౌనిట్జును కోరుకున్న యామె మారుకుండనియ్యక ప్రష్యావారును రష్యావారును పోలండును పంచుకొనుచుండ తాము చేతులు ముడుచుకొని మిన్నకుండుట యనుచిత మని చెవి నిల్లు కట్టుకొని పోరిరి. ఈ స్వార్థపరత్వవాదమును మతిగురువులు కూడ తమకు సాధ్యమైనంతవఱకు బలపఱచుచు, రాజ్యనీతికిని వ్యక్తినీతికిని సంబంధ మెంత మాత్రము లే దని వాదించి యామెను తన నిజాభిప్రాయమునుండి మరలించి వంచించిరి. ఈబలవత్ప్రోత్సాహము నామె నిరోధింపలేక యొక మూల హృదయము కంటగించుకొనుచుండినను పోలండు విభాగమునకు తన యనుమతి నియ్యలేక యియ్యలేక యిచ్చెను.

మేరియా తెరీజావలెనే రష్యాచక్రవర్తినియు నీ సామ్రాజ్య

విభాగమును కంటగించుకొనెను. పోలండు రాజ్యమును చెక్కుచెదర నీయనని యీమె నిష్కపటభావముతో పలుచు వాగ్దానము చేయుచు వచ్చినది. రష్యా ప్రాబల్యమును వ్యాపింపఁజేయుటయే యీమె యుద్దేశము. పోలండు పంచుకొను తలంపు యీమెకు కలుగలేదు. కాని యాస్ట్రియావారి సంకల్పమునకీమె కూడ లొంగిపోవలసివచ్చెను.

ఫ్రెడరికు మహాశయుని తంత్రప్రాబల్యము ఫలవంతమైనది. ఆస్ట్రియా రష్యా దేశముల వైరమును వృద్ధిచేసి తన మనోరథమును నెఱవేర్చుకొని వారిచేత తన కిష్టము లేని కార్యమును చేయుట కితఁడు సమకట్టించెను. ఫ్రెడరికు చేసిన యీ మహోపాయమును కేతరైను రాణి తెలిసికొనలేదు. జర్మనీ రష్యాల వైరమునకీ వ్యవహారములే కారణములని యూహింపఁబడుచున్నది.

పోలండును పంచుకొనుటకు 1772-వ సంవత్సరము ఆగస్టు నెల 5-వ తేదిని పెట్రోగ్రాడు (సెయింటుపీటర్సుబర్గు)లో సంధి జరిగెను. దేశములోని స్థితిగతులు బాగుగ నుండనందున సమీపరాజ్యముల శాంతికి భంగము కలుగునని రష్యా ఆస్ట్రియా ప్రష్యా దేశములవారు జోక్యము కలుగఁజేసికొనవలసివచ్చెనని చెప్పినను, వీరు రెండుకోట్ల పోలుల కేమియు సమాధానము చెప్పలేకపోయిరి. పిరికిముక్కలై పోలులతో నాలోచింపనైనను లేదు. వీరు తమ దేశమును పంచుకొందురని పోలులు కలలోనైన ననుకొని యుండలేదు.

ఈ విభజనమువలన పోలండులో నాల్గవ వంతుకంటె నెక్కువ రాజ్యము మిగిలిపోయినది. ఆస్ట్రియాకు ఎక్కువ వంతు వచ్చెను. ప్రష్యా చక్రవర్తి తాను ప్రత్యేకముగ కోరుకొనిన భాగమును తీసికొనెను. దీనినే యిప్పుడు తూర్పుప్రష్యా యని పిలుచుచున్నారు. లిథోనియా రాష్ట్రములో కొన్ని జిల్లాలను రష్యావంతునకు వచ్చెను. న్యాయము మాటలో విచారించినయెడల, నీ జిల్లాలో కొంత కాలము రష్యారాజ్యములో నుండినట్లు చెప్పవలసియున్నది.

ఈ విభాగములవలన పోలండు రాజ్యమునకు నే విధమైన యిబ్బందియు కలుగలేదు. ఆస్ట్రియా రష్యా జర్మనీలు పంచుకొనిన భాగములన్ని విధముల మంచి స్థితిలోనికి వచ్చినవి. దీనిని చూచి, పంచుకోఁగా మిగిలియున్న పోలండులోని ప్రజలు తమ దేశమును కూడ మంచి స్థితిలోనికి తెచ్చుకొనుటకై ప్రయత్నింపసాగిరి. రష్యావారి రాజ్య ప్రకృతి ననుసరించి 1775-వ సంవత్సరములో పోలండు రాజ్యమునందు నూతనపద్ధతు లేర్పాటు చేయఁబడినవి. మూఁడు సంవత్సరముల తరువాత, పార్లమెంటువారన్ని రకముల సంస్కరణములను చేసిరి. బలసంపదలకు నిలయము లగు రష్యా ప్రష్యా ఆస్ట్రియా సామ్రాజ్యములు పోలండునకు కిరుగుపొరుగ నున్నవి. చివరకు పోలులు వీరు చెప్పినట్లు నడుచుకొనవలసినవారైరి. ఈ సామ్రాజ్యములవారు సమయము దొరకినప్పుడు దేశములోని యితరభాగములను కూడ మ్రింగివేయుటకు కనిపెట్టుకొని యుండిరి.

అట్టి సమయము 20 సంవత్సరములకు వచ్చినది. 1791-వ సంవత్సరములో దేశమున నూతనోద్యమము బయలుదేఱినది. ఇతరుల సంబంధము లేకుండ పోలులు నూతనరాజ్యపద్ధతి నేర్పాటు చేసికొనిరి. రాజ్యము వంశపారంపర్యముగ రావలయు ననెడి యాచారము తిరిగి నెలకొల్పఁబడినది. "సర్వజనాంగీకారపద్ధతి" రద్దుచేయఁబడినది. పట్టణపు ప్రతినిధులు పార్లమెంటు సభ్యులుగ నంగీకరింపఁబడిరి. వ్యవసాయకుల యోగక్షేమముల కేవిధమైన యిబ్బందియు కలుగకుండ తగిన శాసనములు శాసింపఁబడెను. ఎన్నఁడును రైతు లిట్టి రక్షణమును పొందియెఱుంగరు. పోలులు స్వతంత్రించి రాజ్యాంగమునం దిట్టి మార్పులను చేసికొనుట ప్రష్యా రష్యాలకు తలనొప్పిగ నుండెను. పూర్వము రష్యావారు చెప్పిన రాజ్యపద్ధతికి పోలు లంగీకరింపలేదు. రష్యాప్రష్యాలకు కోపము వచ్చినది. వారు పోలండుమీఁద పడి యుద్ధము చేసి రష్యా చెప్పిన రాజ్యపద్ధతి నంగీకరించుటకు నిర్బంధపఱచిరి. రాజ్యాంగములో మంచి పద్ధతుల నేర్పఱచుకొనుటకు యత్నించుటయే గొప్ప నేరమైనది. పోలండులో పోఁగా మిగిలియున్న సగము దేశమును వారి కపరాధముక్రింద ముడుపు చెల్లింపవలసివచ్చెను. ఈ పర్యాయము ప్రష్యా రష్యాలు మాత్రమే పంచుకొనినవి. 1793-వ సంవత్సరము జనవరినెల 4-వ తేదిని చేసికొనఁబడిన సంధిలో నీయేర్పాటులు జరిగినవి.

ఇఁక పోలండునకు లక్ష నలుబదియొక్క వేలచదరపు మైళ్లు మిగిలియున్నవి, అనఁగా చెన్నరాజధానిలో సుమారు సగము భాగ ముండెను. రష్యా ప్రష్యాలు చేసిన కార్యము పోలులకు కడుపు మంటను కలిగించినది. కాసియస్కో యను మహాధీరుఁ డమెరికా విప్లవమునందు పని చేసెను. ఇతఁడీ సమయమునకు నాయకత్వము వహించి, పోలుల కావేశము కలిగించెను. వీరందఱు నేకీభవించి స్వాతంత్ర్యమును సంపాదించుటకు సంసిద్ధులై నిలిచిరి.

యుద్ధము ప్రారంభమైనది. పోలు లతిధైర్యముతో పోరిరి. కాని విజయలక్ష్మి శత్రువుల వశమైనది. ఫ్రాన్సు ప్రజాప్రభుత్వమేమో వీరికి సాహాయ్యము చేయునని పోలులు గంపెఁడాశ పెట్టుకొనిరి. చివరకా యాశ నిరాశ యయ్యెను. రష్యా ప్రష్యా ఆస్ట్రియా లేకము కాకుండ పోలులు ప్రయత్నించిరి. కాని యదియు భగ్నమయ్యెను. దేశమునందు ప్రజల కంతఃకలహములు పుట్టినవి. దేశవిమోచనమునకై యేడు నెలలు ప్రాణములకు తెగించి హోరాహోరిగ పోరాడిన పోలుల రక్తము ప్రవాహములై పాఱినది. సేన క్షీణించినది. నిర్జనమై యున్న దేశము శత్రురాజుల కధీనమైనది. పోలండుదేశపు రాజగు స్టానిసును ప్రజానాయకుఁడగు జనరలు కాసియస్కోయు రష్యాముఖ్యపట్టణమునకు ప్రవాసము పంపఁబడిరి.

పోలండధోగతికి వచ్చుకాలము సమీపించినది. దీనిని పంచుకొనఁ దలఁచినవారిలో కలఁతలు వచ్చినందున కొంతకాలమువఱకు ఊరకుండి 1795-వ సంవత్సరము జనవరినెల 3-వ తేదిని రష్యా ఆస్ట్రియాలు పోలండును మూఁడవ సారి పంచుకొనినవి. దీనికి ప్రష్యా

యొప్పుకొనెను. ఓడరు బగు నీమెను నదుల మధ్యమున నున్న రాష్ట్రము ప్రష్యా వంతునకు వచ్చినది. ఆస్ట్రియాకంతునకు క్రాకో, దాని దగ్గఱ నున్న మరి రెండు రాష్ట్రములును వచ్చినవి. మిగిలినది రష్యావా రైనది. పోలులు వేయి సంవత్సరములనుండి యనుభవించిన సౌభాగ్య మప్పటితో నష్టమించినది. వేయి సంవత్సరములనుండి స్వాతంత్ర్యమును నిలుపుకొనుటకై ధారవోసిన రక్తము వృథా యైనది. నాఁటితో స్వాతంత్ర్యసహితముగు పోలండు ప్రపంచపటమునుండి తుడిచివేయఁబడినది. పోలులు తమ దేశమును వదలి పదేశములకు వెళ్లి సేనలలో చేరిరి. నెపోలియను నాయకత్వము క్రింద వీరు తమ రక్తమును నీరువలె నైగోషారణరంగములందు ప్రవహింపఁజేసిరి.

రష్యాచక్రవర్తి యగు మొదటి అలెగ్జాండరు సంహామీఁద 1807-వ సంవత్సరములో నెపోలియను వార్సాను స్వతంత్రమండలముగా చేసెను. దీనివలన పోలుల యాశ మేల్కొనినది. ముందు వెనుక లాలోచింపకుండ వార్సాపరగణా నిర్మింపఁబడినది. ప్రష్యా వంతునకు వచ్చిన పరగణాలు కొన్ని దీనిలో చేరినవి. 1809-వ సంవత్సరము నాఁటికి దీని యందు 15 లక్షల జను లుండిరి. తరువాత తూర్పు గలీషియా కూడ నిందులో చేర్పఁబడినది. ఫ్రాన్సు దేశపు రాజ్యాంగము వంటి రాజ్యాంగ మేర్పఱుపఁబడినది. "నెపోలియనుకోడ్డు" అనునది లో పెట్టఁబడినది. మతస్వాతంత్ర్య మియ్యఁబడినది. పేరునకు మాత్రము బానిసత్వము రద్దుచేయఁబడినది. ఫ్రెడరికు ఆగస్టసు దీనికి రాజుగ చేయఁబడెను. అతఁడు జర్మనుదేశీయుఁడు. నెపోలియనునకు మిత్రుఁడు.

దీనివలన పోలండులో స్వాతంత్ర్యము మరల నంకురించు చున్నదని పోలు లనేకులు తలఁచిరి. కాని కాసియుస్కో మున్నగు వారి కనుమానముగనే యుండెను. తిరిగి స్వాతంత్ర్యపు హక్కులను కలుగఁజేయుదు నని వాగ్దానముగ చెప్పినగాని నెపోలియను నొద్ద సేవ చేయుటకు కాసియుస్కో సమ్మతింపలేదు.

పోలండు దేశాభిమానుల కోరె యింకను వదలలేదు. 1812-వ సంవత్సరములో నెపోలియను రష్యామీఁదికి దండెత్తుచు పోలండులో ప్రయాణము చేసెను. అప్పుడు కూడ పోలులు తమకు స్వాతంత్ర్య మిప్పింపవలసిన దని యాతని వేఁడుకొనిరి. 60 వేలమంది సేనలో చేరిరి. మాస్కోనగరమునకు వెళ్లిన నెపోలియను సేన వెనుకకు మరలునప్పుడు నానాబాధలు పడినది. వీరితో పాటు పోలండు సైనికులు కూడ ననేకబాధలను పొందిరి. కాని నెపోలియను వీరి మాట నైనను దలఁపలేదు. తరువాత రెండు సంవత్సరములకు నెపోలియను నధికారము నస్తమించినది. దానితో పోలుల యాశాజ్యోతి కూడ చల్లారినది.

ఐరోపారాష్ట్రములు 1814-వ సంవత్సరములో వియన్నా నగరమునందు సభ చేసి పోలండును గుఱించి కొంత విచారించినవి. దీని నేకరాజ్యముగ చేసి తన యధికారముక్రింద నుంచుకోవలయు నని రష్యాచక్రవర్తి యలెగ్జాండరు కోరెను. ఇతఁడు తన యభిప్రాయమును 1811-వ సంవత్సరము నాఁటికే పోలండు ప్రజానాయకులకు తెలియఁజేసెను. ఎప్పటికైన పోలండు దేశ విముక్తి రష్యావలననే గాని ఫ్రాన్సువలన గాదని కూడ చెప్పెను. కాని పోలండు నేకరాజ్యముగ నిర్మించు భావము వియన్నా సభలో సమావేశమైన రాజ్యము లొప్పుకొనలేదు. నాల్గవసారి దేశము పంచుకొనుటకే చివరకు తీర్మానింపఁబడినది.

1772, 1793, 1795 సంవత్సరములందు జరిగిన విభాగములలో లిథూనియా మొదలగు జిల్లాలిప్పుడు కూడ రష్యావారిక్రిందనే యున్నవి. ఆస్ట్రియా ప్రష్యాలకు వచ్చిన భాగములలో కొన్ని మార్పులు కలిగినవి. గలీషియా జనసంఖ్య 15 లక్షలు. ఈ రాష్ట్రము నాస్ట్రియావారు పుచ్చుకొనిరి. పోసెను ప్రష్యా వశమగుటచే భాగమును ఇరువురలోను ప్రష్యా యధికారముక్రింద వచ్చినవి. దీని జనసంఖ్య పది లక్షలు. మిగిలిన రాష్ట్రమును పోలండురాజ్యముగ నిర్మించి దానిని రష్యాచక్రవర్తి యధికారముక్రింద నుంచుట కేర్పాటు జరిగెను.

ఇంతటితో వ్యవహారము పూర్తి కాలేదు. క్రాకో పట్టణము తిరుగులేని మైనది. జనసంఖ్య 60 వేలు. దీనికి సర్వస్వాతంత్ర్యము గల చిన్న ప్రజాప్రభుత్వముగ నిర్మించి, ప్రష్యా రష్యా ఆస్ట్రియాలు దీని చిన్నభాగమునకు రక్షణ కలుగఁజేయుదు మని వాగ్దానము చేసెను.

ఈ యేర్పాటులవలన పోలులకు సంతోషము కలిగినది. "పోలండు" అను పేరు తిరిగి ప్రపంచపటమున నగపడినది. ఈ క్రొత్త రాజ్యమునకు రాజ్యపద్ధతి యేర్పాటు చేయఁబడెను. దీనివలన మంత్రులను నియమించుకొను నధికారము ప్రజలకు కలిగినది. ప్రజలు పార్లమెంటు సభ్యుల నెన్నుకొనవచ్చును. ఇంగ్లండు ఫ్రాన్సు ప్రజలకంటె వీరి కెక్కువ హక్కు లియ్యఁబడినవి. జాతీయపతాకము గాత్రము సేనయేర్పాటు చేయఁబడెను. ప్రజలే యాయవ్యయములను వర్ణించుకొనవచ్చును. మతస్వాతంత్ర్యము పత్రికాస్వాతంత్ర్యము నొసఁగఁబడెను. కచ్చేరీలలో దేశభాషను వాడుకొనవచ్చును.

తన రాజ్యముక్రిందికి వచ్చిన పరగణాలను పోలండురాజ్యములో తిరిగి కలుపుటకు రష్యాచక్రవర్తి వాగ్దానము చేసెను. కాని యది యట్లు జరుగలేదు. పోలండుదేశప్రభుత్వమునకును రష్యాకును తీఱని కలఁతలు ప్రారంభ మైనవి.

1830-వ సంవత్సరములో ఫ్రాన్సు బెల్జియము ప్రజలు స్వాతంత్ర్యమును సంపాదించిరి. దీనివలన పోలుల కావేశము కలిగినది. రష్యావారి దాస్యమునుండి విముక్తి నొందుటకు పోలు లొక్కసారి తిరుగుఁబాటు చేసిరి. వార్సానగరమందలి సేనలలో నీ సంక్షోభము కొలుచిమ్మవలె ప్రజ్వరిల్లినది. ఈ తిరుగుఁబాటు నణఁచుట సులభమే కాని, సాహసించి యీపనిని తలపెట్టినవా రొక్కరైనను

లేక పోయిరి.

తుదకు 1831-వ సంవత్సరములో తిరుగుబాటు అణచి వేయబడినది. పోలండు రాజ్యము నాశనమైన తరువాత రష్యా ప్రష్యా ఆస్ట్రియా దేశములలోని పోలుల బలము తగ్గినది. వారు నానా బాధలకును పాల్పడవలసివచ్చెను.

పోలండులో స్వాతంత్ర్యము ననుభవించుచుండిన క్రాకో ప్రజా ప్రభుత్వము కూడ ఆస్ట్రియాలో కలిపివేయఁబడినది. దీని నెప్పటికైన నాస్ట్రియాలో కలుపుకొనవలయునని మాటిమాటికి పోలండును వదలుకొనిన రాష్ట్రములు పదునైదు సంవత్సరముల క్రిందటనే యాలోచించుకొనెను. దీనితో పోలుల పరిపాలనక్రింద నుండిన పోలండు లేకుండ నంతరించినది.

ప్రష్యారాజ్యముక్రింద నుండిన పోలులు నిరు యోగ్రహము నణఁచుకొని జర్మను ప్రభుత్వమునకు భయపడి శాంతచిత్తులై యుండిరి. 1863-వ సంవత్సరములో రష్యను పోలండునందు పెద్ద విప్లవము పుట్టి లిథూనియా యుక్రేను పాంతములన్నిటికిని వ్యాపించెను. కొంతకాలము కుదాని స్వభావుండగు రండవ యలెగ్జాండరు రష్యా చక్రవర్తి యాయెను. ఇతని దేశములలో, ముఖ్యముగ నిటలీయందు, జాతీయ విజయము పొందుచుండెను. ఈ కారణముల వలన వారు కూడ విజయము కలుగు నని పోలులలో నుత్సాహము కలిగెను. కాని వీరి కిష్టమగు సేన లేదు. స్వదేశ ప్రభుత్వము లేదు. ధనము లేదు. కాఁబట్టి వీరు తమకు విజయము పరదేశముల సాహాయ్యము లననే కలుగగలదని భావించి యితర రాజ్యముల సాహాయ్యమును కోరిరి. కాని యొక్కరైనను పట్టుమని సాహాయ్యము చేయలేక పోయిరి.

ఆస్ట్రియా సామ్రాజ్యముక్రింద నుండిన పోలుల స్థితిగతు లంత హీనముగ లేవు. 1866-వ సంవత్సరములో ప్రష్యావలన నోడింపఁబడిన మొదట ఆస్ట్రియావారు తమ రాజ్యములోని వివిధజాతులను సరిగ నాదరింపవచ్చిరి. పోలులు మిత్రులై ముక్తపే ప్రాన్సును బోధనను మెప్పించి, 1869-వ సంవత్సరములో గెలీషియా రాష్ట్రమునకు స్వాతంత్ర్యమును సంపాదించిరి. దీనివలన ఆస్ట్రియా పార్లమెంటునకు 80 మంది సభ్యులను పంపుకొను నధికారము వీరికి వచ్చినది. పాడెని పోలుపౌరులు కొందరు బుద్ధిసంపన్నులు గెలీషియాలో నుద్భవించి యాస్ట్రియా సామ్రాజ్యమునం దమాత్యపదవుల నలంకరించి దేశమునకు కీర్తి తెచ్చిరి.

ప్రష్యాలో పోలులు నేఁటికిని చాల బాధింపఁబడుచున్నారు. పోలులు జర్మను ప్రాబల్యమును తొలఁగించుకొని తిరిగి తలయెత్తుదురేమో యను జర్మను సామ్రాజ్యములో నాయకత్వము వహింపవలెనని నెడ యాత్మైక్యముతో నుండిన ప్రష్యా భయపడసాగెను.

అనాదికాలముగా ప్రష్యనులు పోలుల లక్షణములను రూపుమాపుటకు పూనుకట్టిరి. పోలులను నిర్దయులై నానా బాధలు పెట్టి తమ ప్రాబల్యమును వ్యాపింపఁజేయ నారంభించిరి. ముఖ్యముగ ప్రష్యనులు పోలండునకు నెలవేర్పు కొనుటకై రెండుపద్ధతుల నవలంబించిరి. పోలండులో జర్మనుభాషను నిర్బంధముగ చేయుట. జర్మనులను పోలండునకు వలస పంపించుట రెండవది. వీనివలన పోలుల నాగరికమును ప్రత్యేక జాతి లక్షణములును అంతరించునని వారు తలఁచిరి. జర్మనీ భాషలోనే పిల్లలకు చదువు చెప్పవలసినదని 1872-వ సంవత్సరమునాటికే యధికారు లుత్తరువు చేసిరి. విద్యార్థులు దైవ ప్రార్థనను జర్మనీ భాషలో చేయుటకు నిరాకరించినప్పుడు కొరడా దెబ్బలు కొట్టించిరి. 1906-వ సంవత్సరములో లక్షమంది విద్యార్థులు సమ్మె కట్టిరి. వీరు చేసిన యపరాధము మరేమియు లేదు. జర్మనీ భాషలో పరీక్షా పత్రములను వ్రాయలేదు.

పోలండులో భూములను కొని జర్మనుల కిచ్చుటకై 188-వ సంవత్సరమున నొక సంఘము మేర్పాటు చేయఁబడినది. ఇందులకై రమారమి 7 కోట్ల 50 లక్షల రూపాయలు వెచ్చింపఁబడినవి. పది సంవత్సరములయిన తరువాత దీనికి రెండురెట్లు సొమ్ము కర్చు చేయఁబడెను. పదునైదు సంవత్సరములలో కొనఁబడిన 6-వందల చదురపుమైళ్ల భూమిలో నాలుగు వేల కుటుంబములవారు స్థిరావాస మేర్పఱచుకొని దానిని స్వదేశముగ భావించుకొనిరి. కాని తూర్పు సరిహద్దుల దిగువభాగముల నుండి జర్మనులకంటె నెక్కువగ పోలులే వచ్చిపడ నారంభించిరి. తరువాత తూర్పు ప్రష్యాలోని జర్మనుల సంఖ్య క్రమక్రమముగ క్షీణింప నారంభించెను.

ఈ సృష్టిలో నుండుచున్న యాధునిక ప్రపంచమునం దెజాతియు నిట్టి కష్టములననుభవించి యుండలేదు. ఒకానొకప్పుడు తలయెత్తి తిరిగిన పోలండు రాజ్యమునందు నేఁడు రెండు కోట్ల మహాజనులు నివసించుచున్నారు. వీరిలో కోటి సందివరకు పోలిషు భాష నే మాతృభాషగా మాట్లాడుచున్నారు. పోలుల నామమునుధరించుట కానాఁటివారికే చెల్లును. నేఁటివారికి స్వాతంత్ర్యమును జాతిని ఉద్ధరించుకొను నీ లుండియుండినయెడల, వీరు కూడ పోలుల మని పిలుచుకొనఁ బోదురా? కాని కాలమాహాత్మ్యము వలన నీనాఁటికి వీరిలో సగము రండిరష్యాకును మూడవవంతుమంది యాస్ట్రియాకును మిగిలినవారు ప్రష్యాకును లోఁబడవలసివచ్చినది. రష్యా ప్రష్యాలలో పోలుల జాతీయచిహ్నము లన్నియు నన్నె తగ్గి నామరూపములు లేకుండ పోయినవి. ఆస్ట్రియాలో కూడ వీరు పడిన కడగండ్లు ముండ్లవలె ప్రక్కప్రక్కను పట్టి జాతీయ వినాశనము ననుక్షణమును స్ఫురణకు తెచ్చుచున్నవి. ఎన్ని యిక్కట్టులు వచ్చినను అంతరాత్మకు చావు లేదు కదా. పోలుల వర్ణవిజ్ఞాన రేణువు మాత్ర మిప్పటికిని సజీవమై ప్రాణప్రతిష్ఠా సమయమును నెదురు చూచుచున్నది. ఏవైపు చూచినను వాఙ్మయ సంపదయందేమి శిల్పలేఖన చిత్రలేఖనగానాది కళలయందేమి శాస్త్ర పరిచయమునందేమి పారంగతులైన ప్రవీణులందరు పోలులే. ఇంతకంటె పోలుల జాతీయ లక్షణములకు వేరే నిదర్శన మేముండును? గతశతాబ్ద మధ్యమున దేశాభిమానులు కొందఱు "పోలిషు రివ్యూ" అనుపత్రికను 1860-వసంవత్సరములో నెలకొల్పి నేఁటివఱకును పూర్వ జాతీయ తేజోలీలలను రష్యా ప్రష్యా ఆస్ట్రియా దేశములలో చెల్లాచెదరై యున్న పోలుల హృదయాంతరాళములందు నిరంకుశముగ వెదఁజల్లి పూర్వజ్ఞానమును మేల్కొలిపి వారిని నవీనోద్యమముల కాకర్షించుచు సర్వకాల సర్వావస్థలందును తజ్జాతీయోద్ధరణమునకు పాటుపడుచున్నారు. ప్రస్తుతమహాసంగ్రామాంతమునందైనను నీ దేశసేవాపరాయణుల ప్రయత్నములు సఫలీకృతము లగును గాక!

మాంటినీగ్రో చరిత్రము

కసావో యుద్ధమువఱకు బాల్కను రాష్ట్రములలో నొక్కటగు మాంటినీగ్రో యేడ్రియేటిక్కు సముద్రతీరమున నున్నది. మాంటినీగ్రినులు కూడ సర్వియనులవలె శూరులును, స్వేచ్ఛాపరిపాలనాపరులును స్వరాజ్యవిజృంభణాసక్తి గలవారును నగుటచే వీరు తమప్రక్క నుండిన యేడ్రియేటిక్సముద్రములో రోమకసామ్రాజ్యమువారి స్వేచ్ఛావిహారమున కాటంకముగ నుండిరి. అందువలన రోమకసామ్రాజ్యమువారు, అగస్టసు రాజు ప్రభుత్వము పర్యంతము నీదేశమునకు స్వాతంత్ర్యము లేకుండ జేసి దీనిని సామంతరాజ్యముగ నుంచుకొనిరి. రోమకసామ్రాజ్యమునకును గ్రీకు సామ్రాజ్యమునకును నడుమ నుండుటచేత ముఖ్యముగ గ్రీకు సామ్రాజ్యము కంటియుండుటచేత మాంటినీగ్రోకు గ్రీకువారితో సంబంధ మెచ్చుగ నుండెను. అయినను సర్వియా ప్రభ హెచ్చుగ నుండిన దినములలో ముఖ్యముగ డ్యూసన్ ప్రభుత్వకాలమున, నిది సర్వియాకు సామంతరాజ్యముగ నుండెను. కొంత కాలమునకు పిమ్మట స్వతంత్రరాజ్యముగ నుండినను, తురుష్కుల ప్రభ హెచ్చుటచే, కసావో యుద్ధములో వారిచే పూర్ణముగ నోడింపఁబడెను. ఈ యపజయము మాంటినీగ్రోవారిని తరతరములు ఖేదపడునట్లు చేసినది.

కడపటి రాజు వఱకును

1389-వ సం. మొదలు 1516-వ సం. వఱకు మాంటినీగ్రోకు తఱచుగ తుర్కీపై కలహములతోడనె సరిపోయెను. స్టీఫెన్ క్రొనేవిక్ అను మాంటినీగ్రోరాజు కాలములో 1424-1436 సం. లోపల 63 యుద్ధములు జరిగి యన్నిటిలోను తురుష్కులు జయింపబడిరి. అయినను, క్రొనేవిక్ రాజు తురుష్కుల బాధకు జడిసి, యవసర మగునపుడు తనకు సహాయముల చేయుటకు రోము చక్రవర్తితో సంధి చేసికొనెను. తుర్కీవా రేషియా మైనరు, సర్వియా, ఆల్బనియాలతో యుద్ధము చేయుచుండిన సమయమునందు స్టీఫెన్ క్రొనెవిక్ ఆల్బనియా సేనాధిపతితో చేరి తురుష్కులపైకి పోయెను. కాన్‌స్టాంటినోపిలు రాజగు రెండవ మహమ్మదు మాసిడోనియా లోనికి పారిపోవునట్లు చేయఁబడెను. 1466-వ సం.లో క్రొనెవిక్ చనిపోయెను. జ్యేష్ఠపుత్రుఁడగు ఇవాన్ రాజయ్యెను. తురుష్కులు 1459-వ సం.లో సర్వియాను, పిమ్మట బాస్నియా, ఆల్బేనియా హర్జగోవినా మున్నగు రాజ్యముల నన్నిటిని ఒక్కొక్కటిగ వశపఱచుకొనిరి. ఇంతవఱకును, పలాయితులగు సర్బులకు శరణముగ నుండిన మాంటినీగ్రోపై తురుష్కుల దృష్టి ప్రసరించెను. తుర్కీ సుల్తానగు సాలొమను పాషా స్కుటరీని ముట్టడించెను. మాంటినీగ్రో కొత్తిడి కలిగెను. మాంటినీగ్రోకు ముఖ్యపట్టణమగు జబల్‌జాక్ ముట్టడింపఁబడెను. తన ముఖ్యపట్టణమును తురుష్కులకు స్వాధీనము కానీయక దానిని నిలబెట్టి యివాను మరొక చోట ముఖ్యపట్టణము నేర్పఱచుకొనెను; పిమ్మట కొంతకాలము వఱ కేవిధమగు తొందరలు లేక 1190-వ సం.లో మరణించెను. ఇతని కుమారుడు ఇవాన్ అనునతఁడు రాజ్యమునకు వచ్చెను. ఇతడు నాగరకాగ్రణి యగు వెనీసు స్త్రీపుత్రుఁడగుటచేతను తాను వెనీసు నాగరికుణిని పెండ్లాడుటచేతను, దంపతు లిరువురు నీయనాగరకపు కొండదేశమునం దుండ లేకపోయిరి. కావుట్టి యతఁడు తన దేశమునకు తన తరువాత ముఖ్యుఁడగు బావిలాన్ అను మతగురువును సామంతరాజులను ప్రజలను సమకూర్చి తన దేశపు ప్రభుత్వము నామతగురువు కొప్పగించెను. 1516-వ సం. లో ప్రారంభమయిన యీ యేర్పాటు కొంచెము కొంచెము మార్పులతో 1851-వ సం. వఱకు జరిగెను. ఈ మతగురువు రాజ్యాధిపత్యము నందఱు నంగీకరించిరి. పిమ్మట జార్జియను నతని భార్యయును సామంతరాజులతో కూడ కాటరో పట్టణమునకు బయలుదేరిరి. ఈ పరిణామము ప్రజలకు చాల కష్టముగ నుండెను. చక్కని రాష్ట్రము లన్నియు తురుష్కుల యధీనములో నున్నను మాంటినీగ్రో మాత్రము స్వాతంత్ర్యముగ నుండుటను జూచి, యందఱును వీరు స్వాతంత్ర్యమును నిలుపుకొనగలరా యని యాశ్చర్యము నొందుచుండిరి.

ప్రజాప్రాతినిధ్యము

1516—1696

తోడి సామంతులలో నొకఁడు గాక, పవిత్రమగు మతగురువు సింహాసనమునకు వచ్చుటచే, సామంతులలో నసూయ యంతరించి యంతఃకలహము లణఁగెను. బిషప్పొకఁడే నిరంకుశాధికారము వహించి యుండవలెనని జార్జి తలంపలేదు; బిషప్పుతోపాటు దేశరక్షణకై సైనికశాఖాపరిపాలకు నొకనిని సివిల్ గవర్నరు నొకనిని నియమించెను. ఈయన ప్రజాప్రాతినిధ్యనిర్మాత యగుటచే సర్వజనాంగీకృతుఁడు. బావిలాసునకు పిమ్మట ముగ్గురు మతగురువులు (వ్లాడికాస్) శాంతిస్థాపనముతో ప్రభుత్వముచేసిరి. ఈ కాలమునందు వీరు బైబిలు ప్రచారమును హెచ్చుగ చేసిరి. తురుష్కురాజైన ఆలీపాషాకు శూరులగు మాంటినీగ్రోవారు కప్పము కట్టుటకు నిరాకరించినందున, 1604-వ సం. లో మాంటినీగ్రోపై తురుష్కులు దండెత్తివచ్చిరి; కాని విశేషనష్టముతో ఓడిపోయిరి. ఈ పరాభవమువలన తురుష్కులతి రోషముతో ఎనిమిది సంవత్సరములకు పిమ్మట 1613-వ సం. లో మరల మాంటినీగ్రోపైకి వచ్చిరి. ఈసారి మాంటినీగ్రోను పూర్తిగ తుడిచివేయవలెననియే వారి సంకల్పము. యుద్ధమునందలి జయాపజయము లొక సైనికసంఖ్యపైనే యాధారపడి యుండినచో మాంటి

నీగ్రో లధోగతి చెందడివారే. కాని మాంటినీగ్రో పర్వతప్రాంతములలో, తమ యశ్వబలము నిరుపయోగమైనందున తుర్కీవా రపజయము పొందిరి. తుర్కీవా రింకేటి నష్ట మెప్పుడు నొందియుండలేదు. అర్ స్లాన్ పాషాకు గాయములు తగిలెను. రెండవ సేనానియొక్కయు నతి నాయక రధికారులయొక్కయు తలలు గొనిపోబడి సెటింజి కోటయొక్క బురుజులపై తగిలింపబడెను.

ఈ యాపజయములవలన తురుష్కుల కపకీర్తి వచ్చెను. మాంటినీగ్రోనుల ప్రతిభ ప్రబలెను. 1623వ సం. లో సాలొమన్ పాషా యను తురుష్కప్రభువు 80,000 సైన్యముతో మాంటినీగ్రోను ధ్వంసము చేయ నడుకట్టి యుద్ధమున దినము లఖండముగ పోరు సలిపి మాంటినీగ్రోనులను వారి ముఖ్యపట్టణమగు సెటింజికి తఱిమివేసెను. సెటింజి నాక్రమింపలేకపోయెను. మాంటినీగ్రోనులు లోబడిరి; తురుష్కులకు కప్పము కట్టవలసిన వారైరి. కాని మాంటినీగ్రోనులు తమ దేశమందలి యుద్ధములలో గొప్ప సేనలు క్షుద్బాధచే నశించుననియు స్వల్పసైన్యాధిపతులు జయింతురనియు నిదివఱ కుండిన సిద్ధాంతమును మనసునందుంచుకొని కొంత సైన్యము సాల్వేనియా వైపునుండి మరల్చి తురుష్కులను ముట్టడించి వారిని మరల జయించిరి.

మాంటినీగ్రోనులకును ఆల్బేనియనులకును గల మతభేదము వీరి నైకమత్యహీనులను జేసి యుద్ధములను తురుష్కులయొక్క ప్రతాపమునకు లోబడునట్లు చేసెను. మాంటినీగ్రోనులకును తురుష్కులకును జరిగిన పోరాటముల నెన్న జొచ్చిన వేలకొలంది గలవు. పాఠకులకు విసుకు పుట్టును. తురుష్క లోకసార్వ అధమోటు పాషా యాధిపత్యముక్రింద 60,000 సైన్యముతో మాంటీనీగ్రోపైకి వచ్చినపుడు జరిగిన ఘోరయుద్ధములో నిరువదివేల మంది తురుష్కులు రణరంగమున చనిపోయిరి. మున్నూరుమంది మాంటినీగ్రోలుమాత్రమే నష్టమైరి. మాంటినీగ్రో విశేషించి పర్వతప్రదేశ మగుటచే నెంతటి సంఖ్యగల వైరులను నవలీల యుద్ధమున గెలుతురు. తరువాత యిరువది సంవత్సరములలో తురుష్కులు మాంటినీగ్రోపైకి మూడుమారు దండెత్తిపోయి ఓడింపబడిరి. ఒక యుద్ధములో వేయిమంది మాంటినీగ్రోలు 20 వేల మంది గల తురుష్కసేన నిరువది సారులు పాఱద్రోలిరి. ఈ నిరంతర కలహములవలన నొక జిల్లాలో పురుషులగు మాంటినీగ్రోలు 40 మంది మాత్రమే మిగిలిరి. కాని క్రైస్తవదేశము లన్నిటిలోను వీరి ప్రతాపము వ్యాపించెను. 1735వ సం. లో మాంటినీగ్రో రాజగు మొదటి డానిలో మరణించినపు డతని కుమారుడగు సావాకు దక్కినది యాతనికీర్తిమాత్రమే.

సావా రష్యా జర్మనులతో స్నేహము చేసికొనెను. రష్యా చక్రవర్తి యితనిని గౌరవముగ చూచెను; ఇతని దేశమునకు సాలునకు 3000 రౌబిళ్లను నాణెము లొసంగుచుండెను; తుర్కీతోడి కలహములలో నంతరించిన పాఠశాలల యుద్ధారణము నిమిత్తమితని దేశమునకు సాలునకు 1000 డ్యూకట్లు నిచ్చుచుండెను. సెంటు పీటర్సుబర్గులో నున్న సైనికశిక్షణాలయములో మాంటినీగ్రో బాలురు పదునైదుగురకు విద్యాశిక్షణ మొసంగుచుండెను. పిమ్మట 1766వ సం. లో సావా మరణించెను.

1782—1830

ఒకటవ పీటరు కడుసమర్థుడు, శూరుడు, పట్టుదల గలవాడు. ఈతని పరాక్రమమువలన ఆస్ట్రియా రష్యా యింగ్లండులు కూడ నితని సహాయ మపేక్షించుటకు సంశయింపబడుచుండెను. ఆతని మొత్తము సైనికులు నెపోలియనును గూడ నాటంకపఱుప గలిగిరి. 1788వ సం. లో ఆస్ట్రియా రష్యాలు తుర్కీపై యుద్ధము ప్రకటించినపుడు మాంటినీగ్రోవారి సహాయమును గోరెను. 1807వ సం. లో జరిగిన టిల్సిట్ సంధివలన బొకె ఫ్రెంచివారి క్రిందికి వచ్చెను. నెపోలియను మాంటినీగ్రోను లసాధ్యులనియు వారి నణచుటకు ప్రయత్నించుటకన్న వారితో మిత్రభావము గలిగియుండుట శ్రేయస్కర మని గ్రహించెను; తన సొంత ఖర్చుతో మాంటినీగ్రోలో బాటలను వేయించెద నని చెప్పెను. కాని మాంటినీగ్రోనులు బండ్లు రాగలిగిన బాటలలో శత్రువులు కూడ సులువుగ తమ పైకి రాగలరని గ్రహించి యీబాటల సదుపాయమును నిరాకరించిరి. తమ దేశములలో రాకపోకలకు తగిన సదుపాయములు లేమియే, తమ స్వాతంత్ర్యమును కాపాడుచున్నదనియు, ఆ ప్రకృతిరక్షణ సాధనములను మార్చుట తమకు హానికరమనియు వీరి సిద్ధాంతము. మాంటినీగ్రోను నీరీతిని తన్ను నిరసించినను కోపముచే నెపోలియను వారి దేశము రూపుమాపుటకు శపథము చేసెను.

1830—1860

మొదటి పీటరు తనసంతాన మగుని పుత్రుడు. రెండవ పీటరు సింహాసనమునకు వచ్చెను. ఇతడు మహాబలిష్ఠుడు. 1820వ సం. జరిగిన యుద్ధములో మొదలు తురుష్కులు మాంటినీగ్రో మాట తలపెట్టరైరి. 1832వ సం. లో ఆల్బేనియా తిరిగి తురుష్కులకు స్వాధీన మాయెను. కాని తురుష్కులు మాంటినీగ్రోనుల శౌర్యపరాక్రమములను మఱువలేదు. వీరిని నయమున సాధింపవలెనను సంకల్పముతో 1856వ సం. లో మాంటినీగ్రో రాజవంశముయొక్క పారంపర్యపు హక్కును తా మొప్పుకొనెద మనియు మాంటినీగ్రోకు మఱికొంత దేశమును గూడ నిచ్చెద మనియు తురుష్కుల యధికారమును మాత్రము మాంటినీగ్రోను లంగీకరింపవలయుననియు తురుష్కులు మాంటినీగ్రోనులను కోరిరి. దీనిని మాంటినీగ్రోనులు నిరాకరించిరి. స్వల్పదేశమున కాశపడి సుల్తానులకు తలయొగ్గుటకే మాంటినీగ్రో మానవుడును నొప్పుకొనడాయెను. తురుష్కులు తిరిగి దండెత్తివచ్చి పూర్ణముగ నోడిపోయిరి. రెండవ పీటరు మిగుల శూరుడు; 6 అడుగుల 9 అంగుళములయెత్తు గలవాడు; దయాసహితుడు 1845వ సం. న తన దేశమున గలిగిన క్షామములో నితడు తన నగల నన్నిటి నమ్మి స్టీమరులకొలంది ధాన్యమును తెప్పించి ప్రజలకు పంచిపెట్టించెను. ఇట్టి మహామహుడు 1851వ సం.లో మరణించెను. ఈతనికి పిమ్మట రెండవ డానిలో రాజయ్యెను.

ఇతఁడు విశేషము మతభక్తి గలవాఁడు కావుటచే, నితని కాలములో రాజ్యాధికారము మతాధికారము వేఱుచేయఁబడెను. రెండవ పీటరు కాలమున శాంతముగ నుండిన తురుష్కులు తిరిగి రెండవ డానిలో కాలమున మాంటినీగ్రోపైకి వచ్చిరి. ఓమర్ పాషాను తురుష్కులు మాంటినీగ్రోపైకి పంపిరి. తుర్కీ నౌకాబలము ఆల్బేరియా రేవును ముట్టడించెను. డానిలో రష్యా ఆస్ట్రియాల సహాయమునకై రాయబారి నంపెను కాని రాయబారి తిరిగిరాక పూర్వమే 1850-వ సం॥ జనవరి నెల 20 వ తేది రాత్రి మాంటినీగ్రోనులు ఓమర్ పాషా సైన్యముమీఁద పడి 17 పటాలములను నాశనము చేసి 370 మంది గోరితురుష్కుల తలలను గొనిపోయిరి. ఇంతలో ఆస్ట్రియా రష్యాలు కాన్‌స్టాంటినోపిలులో సంధి సాగింప మొదలుపెట్టెను. ఇవి యన్నియు లక్ష్యపెట్టక ఓమర్ ఆస్ట్రాగ్ వఱకు వచ్చెను. కాని, విశేష నష్టము నొందెను. ఇంతట వర్షకాలము వచ్చెను. నదులు దాఁటుట కలవికాకుండెను. దీనికి తోడు సుల్తాను యుద్ధము నాఁపుట కుత్తరువులిచ్చెను. ఈ యుద్ధము జరిగిన మూడు మాసములలోను 4,500 మంది తురుష్కులు యుద్ధభూమి కర్పితులైరి. ఇంతకంటె నెక్కువమంది వికలాంగులైరి. 900 మంది ఖైదీలుగ పట్టుకొనఁబడిరి. ఈ విధముగ తురుష్కులతో వీరు పోరాడిన యుద్ధములు లెక్కకు మిక్కిలిగ నున్నవి. వాని నన్నిటిని గూర్చియు చదివినచో, నెట్టి మానవునకును మాంటినీగ్రోనులకు సాటి యోధులు లేరని తోఁచకమానదు. ఎన్ని యుద్ధములం దెన్ని సారులపజయము నొందినను క్రౌర్యముతో, తమ వైరుల శౌర్యము నెఱింగియు నిరుత్సాహులు గాక, యుద్ధమునకు పునఃప్రయత్నములు చేయు తురుష్కుల చరిత్ర సంగమాన మని కూడ తోఁచకమానదు.

నూరుల కొలంది యుద్ధములం గలిగిన యనుభవముచే సైనిక శిక్షణ మవశ్యమని తోఁచి 1853-వ సం. న డానిలో సైనిక శాసనమును నిర్మింప మొదలిడెను. ఇప్పటివఱకును మాంటినీగ్రో సైనికులకు శిక్షణము లేదు. యుద్ధము వచ్చిన దనినతోడనే మూలమూలలనుండి ప్రజలందఱు కొన్ని గంటలలో ప్రోగగుదురు. ప్రాచీనాయుధము లగు కత్తులు కటారులే వీరికిఁ గల యాయుధములు. వీనికి తోడు శత్రువులనుండి యప్పుడప్పుడు యుద్ధములలో పట్టుకొనిన యసంఖ్యాకము లగు ఫిరంగులు తుపాకులు కూడఁ గలవు. యుద్ధము ముగిసినతోడనే యెవరి పల్లెలకు వారు పోయి సేద్యము చేసికొను చుండెడివారు. డానిలో 18 మొదలు 60 సం. ల వయసు గల ప్రతిమానవుని సైనికునిఁగ చేర్చుకొనెను.

1854-వ సం. లో క్రిమియన్ యుద్ధము పొసఁగెను. మాంటినీగ్రోను తటస్థముగ నుండు మని యాస్ట్రియా రా జొత్తిడి చేసెను. యుద్ధధ్వని వినినతోడనే యుత్సాహితు లగు మాంటినీగ్రో ప్రజలు కలహమునకు కాలు ద్రవ్వుచుండిరి; సరిహద్దులలోని తురుష్కులను వధింపసాగిరి.

1857-వ సం. లో డానిలో ప్యారిసును సందర్శించినపుడు సుల్తానునకు నామమాత్రము తాను లోఁబడినచో దానికి ప్రతిఫలముగ కొంత దేశము నిచ్చెద ననియు, సముద్ర రేవులలో మాంటినీగ్రో పతాక ముండునట్లు చేసెద ననియు చెప్పిరి. ఈ పద్ధతి నిరువదియైదు సంవత్సరముల క్రిందట రెండవ పీటరు నిరాకరించెను. కాని నిపుడు రెండవ డానిలో యంగీకరించెను. ఈ నిర్ణయపు నేర్పాటులు స్వాతంత్ర్యప్రియులును స్వతంత్రులును నగు మాంటినీగ్రో ప్రజల కనిష్టము కలిగించెను. దేశమునం దసంతుష్టి ప్రబలెను. సామంత నాయకు లనేకులు తిరుగఁబడిరి. వారి నణఁచుటకు డానిలో కెంతో శ్రమ యయ్యెను.

ఇదంతయు నిట్లుండఁగ, సంధిని సరకుచేయక తురుష్కులు 7,000 మంది సైనికులతో హుసేన్ పాషాను ఉత్తర ప్రాంత దేశముపైకి పంపిరి. ఆస్ట్రియా రష్యాలు డానిలో మొఱకు చెవి నిడెను. ఫ్రెంచి చక్రవర్తి యగు మూడవ నెపోలియను మాత్రము వీరికి తోడ్పడి తన నౌకాదళమును రగూసాకు పంపెను. డానిలో సోదరుఁ డగు మిర్కో సైన్యము నడపెను. గ్రాహోవో యొద్ద యుద్ధము జరిగెను. మే నెల 13-వ తేదిని యుద్ధ మారంభ మాయెను. మధ్యాహ్నం బైనంతనే తురుష్కులు మాంటినీగ్రోపైకి కదలినట్లు మిర్కో తురుష్కసైన్యములను తుత్తునియలు చేసెను. ఎక్కడి ఫిరంగులక్కడ నుండు యోధు లక్కడనే వధింపఁబడిరి. మరలిపోవుటకు వీలు లేకుండ కనుమ ద్వారమున నొక సేన కావలి యుండెను. కొన్ని వారములకు పిమ్మట యుద్ధభూమిని చూచిన యొక యాస్ట్రియ నధికారి యప్పటి కింకను 2,237 శవములు యుద్ధభూమియం దున్నట్లు చెప్పెను. 4,500 మంది మాంటినీగ్రోనులలో 400 మంది మాత్రము హతులైరి. తురుష్కుల నష్ట మింత కనిమిది రెట్లు కధిక మాయెను.

1858 వ సం.లో గొప్ప రాజ్యముల రాయబారు లందఱును కాన్‌స్టాంటినోపిలులో సమకూడి మాంటినీగ్రోకును తుర్కీకిని గల సరిహద్దు వివాదము నాలోచించిరి. కాని వీరి తీర్పేమియు సఫలము కాకపోయెను. పిమ్మట జరిగిన రెండు యుద్ధములలో నిది స్పష్ట మయ్యెను. 1855-వ సం. న డానిలో వ్రాసిన న్యాయశాసనము 1888-వ సం. వఱకు నమలులో నుండెను. పిమ్మట విశేషకాలము గడువకమునుపే 1860-వ సం. లో నితఁడు చంపఁబడెను.

ఒకటవ నికోలాస్ ప్రభుత్వము

1860-1896

డానిలోకు పిమ్మట నతని యన్న కుమారుఁ డగు మొదటి నికోలాస్ సింహాసనమునకు వచ్చెను. ఇతఁడు కడు సమర్థుఁడు; ప్యారిస్ నగరములో విద్యాశిక్షణ మొందెను, ఫ్రెంచి భాష నతి చాకచక్యముతో మాట్లాడెడివాఁడు. ఇతనిని చూచినవారిలో నితని గొప్ప లక్షణములను కనిపెట్టనివారు లేరు. ఇతని ప్రభుత్వ మారంభము ననే తురుష్కులతో యుద్ధము పొసఁగెను. ఇందుమాత్రము తురుష్కులకే జయము కలిగెను. కాని తుదకు స్కుటరీయొద్ద సంధి జరగెను. ఇం దతికఠిన మైన షరతులు మాంటినీగ్రోనులపై నిర్ణయింపఁబడెను. పదుసార్లు గ్లేంద్లు గడచిన తర్వాత దేశములో క్షామము ప్రవేశించెను, కలరా వ్యాపించెను. ఈసందర్భమందు ఫ్రెంచివారు చాల సహాయము చేసిరి. దైవానుగ్రహమున నివి త్వరలో శాంతి నొందినవి.

కడచిన యుద్ధమునకు ఫలితముగ, నింతవఱ కుండిన యుద్ధపు కట్టుఁబాట్లు చాల వని గ్రహించి నికోలాసు ఫ్రాన్సులో పెక్కు తుపాకులను లాటరీలో కొనెను. మూడవ నెపోలియను, జారు, సర్వియా రాజగు మికెయిల్, మఱియొక సర్బ ప్రముఖుఁడును కలసి సొమ్ము పెట్టుఁబడి పెట్టిరి. సర్వియా రాజు ఫిరంగుల కర్మాగారమును నిర్మించువాని నొకనిని పంపెను. దీనిని సెటింజీలో స్థాపించిరి. ఇవి యన్నియు సమకూర్చుకొని నికోలాస్ సైనికాభివృద్ధికి ప్రారంభించెను. 1870-వ సం. లో కప్టెన్ వ్లాహోవిక్ అనునతఁడు సైన్య శిక్షణప్రకరణము వ్రాయ మొదలిడెను. యుక్తవయసు వచ్చిన ప్రతిమనుజునకును ఒక తుపాకియు కొన్ని తోటాలును నొసంగఁబడెను. వారు తుపాకులను తమ పిల్లలకన్న నెక్కుడుగ ప్రేమించిరి. 1895-వ సం. లో రష్యనుజారు తన పేరున బహుమతిగ 30,000 తుపాకులను పెక్కు ఫిరంగులను తోటాలు మున్నగువానిని అంటివరికి పంపెను. రష్యన్ సైనిక శిక్షకులు పోడ్గోరికాలో నొక సైనికోన్నత శిక్షణాలయమును స్థాపించిరి. సెటింజియొద్ద సైనికు లుండుటకొరకు యుద్ధశాల కట్టఁబడెను. ఈ విధముగనే విద్యాశాఖ గూడ నేర్పడి విద్య యభివృద్ధి యయ్యెను. అప్పటికి ప్రయుక్తి విద్య ముఖ్యముగ నెంచఁబడెను. కాని యుద్ధసమయములో వీ రందఱును కలములకు బదులు కత్తులను మార్చెడివారు.

1876-వ సం. లో మాంటినీగ్రోనులు తురుష్కులపై యుద్ధము ప్రకటించిరి, ఇందు కూడ పూర్ణముగ జయము నొందిరి. ఈ యుద్ధమునందు వీ రేడ్రియాటిక్ సముద్రతీరమున ముప్పది మైళ్ల దేశమును సంపాదించిరి. ఇది యింగ్లీషువారి సహాయమువలన వచ్చిన దని నేఁటి వఱకు ప్రతిదేశభక్తుఁడును గ్లాడ్స్టన్ మంత్రివర్యుని నామము స్మరించుచుండును. దేశమునందు బాటలు విస్తరిల్లుట దేశమున కపాయకర మను ప్రాచీన సిద్ధాంతమును విడిచి, నికోలాసు దేశమునందలి ముఖ్యపట్టణముల నన్నింటిని మంచి బాటలతో కలిపెను. పిమ్మట తుర్కీతో నొకసారి కలహము కలిగినను, అన్ని వైపులను చుట్టుకొనియుండుటచే ఆస్ట్రియా తుర్కీకన్న గొప్ప శత్రువాయెను. రష్యా చక్రవర్తి కుటుంబముతో చేసిన సంబంధములవలన మాంటినీగ్రోకు రష్యా పరమమిత్ర మాయెను.

రుమేనియా రాజ్యము

రుమేనియా యూరపుదేశ మంతటిలో ఫలవంత మయినది. ఇయ్యది, బాల్కాను రాష్ట్రములలో చేరినది కాకుండుటచే 1912-13 లో జరగిన బాల్కాను యుద్ధమునందు జోక్యము కలుగఁజేసికొనలేదు. కాని చిట్టచివరకు బల్గేరియా తక్కిన బాల్కాను రాష్ట్రములతో వ్యతిరేకముగ నుండినపుడు రొమేనియా బల్గేరియాపై దండెత్తి బల్గేరియానుండి 2,85,000 మంది జనులు గల 7,609 చతురపు మైళ్ల భూమిని సంపాదింపఁగలిగెను.

ఈ దేశపు వైశాల్యము 52,700 చతురపు మైళ్లు. జనసంఖ్య 7,500,000; ఆదాయము 22,000,000 సవరనులు; ఋణము 88,000,000 సవరనులు; వ్యాపారము 41,000,000 సవరనులు; సైన్యము శాంతిసమయమునందు 98,000 మంది, యుద్ధసమయమునందు 420,000 మంది; ఇందు 56,164 టన్నుల పరిమాణము గల 34 వర్తకపుస్టీమరులును, 56,842 టన్నుల పరిమాణము గల 86 సాధారణపు టోడలును గలవు.

రష్యా సామ్రాజ్యము

వ్యక్తులకువలె జాతులకును బాల్య కౌమార యౌవన వార్ధక్యములు సహజావస్థలు. ఇప్పటి యూరపుజాతుల స్థితిని గమనించిన నీస్థితి తెలియుచున్నది. గ్రీకు రోమక జాతులు గతించినవి. వాని స్థానములందు క్రొత్త జాతులు పుట్టి విజృంభించినవి. ఆ జాతులిపుడు దశాభేదములం దున్నవి. కొన్ని జాతులు యౌవనదశను దాటినవి; మరికొన్ని జాతులు యౌవనదశయం దున్నవి. మరికొన్ని యౌవనదశను పొందనున్నవి. జర్మనుజాతి యౌవనదశయం దున్నది. ఆ జాతియొక్క తబ్బిబ్బుల కా దశయే కారణమై యుండును. రష్యాదేశమునకు యౌవనదశ యింకను రానున్నది. ఇదియే యీ జాతి వెనుకఁబడి యుండుటకు కారణ మయియున్నది. రష్యాదేశ చరిత్రము 9-వ శతాబ్దముతో నారంభమైన ట్లున్నను, నిశ్చయముగ 17-వ శతాబ్దమునందు పీటరు మహామహునితో నారంభమైన దని యెంచవచ్చును.

రషియాసామ్రాజ్యపు వైశాల్య మఖండము. జనసంఖ్య యతి బహుళము. తక్కిన రాష్ట్రముల చరిత్రముల రీతిని దీని చరిత్రమును వ్రాయుట యన్న గ్రంథములు నిండుటయే యగును. వైశాల్యమున బ్రిటీషు సామ్రాజ్యమునకు పిమ్మట నిదియే పెద్దది. ఈ దేశ మంతయు దాదాఁ పేకఖండముగ నున్నది. యూరపుఖండమునందు సగపాలును ఆసియాఖండమునందలి యుత్తరభాగ మంతయు నిది యాక్రమించి యున్నది. పూర్వార్ధగోళమునందలి యుత్తరభాగము నంతటి నిది యాక్రమించియుండుటచే నిది యతిశీతలముగా నుండును. దీని తీరములు సంవత్సరములో సగముకంటె నెక్కువ కాలము ఘనీభవించియే యుండును. ఆ ప్రాంతములు పంటలకననుకూలములై కొంత కాలము వఱకు మాత్రము పచ్చికబయళ్లుగ నుపయోగపడును. ఈ సామ్రాజ్యపు వైశాల్యము 8,770,703 చతురపు మైళ్లు, జనసంఖ్య 173,359,900. ప్రజలలో నూటికి 65 గురు మాత్రమే రషియనులు, 6 గురు పోలులు; తక్కినవారిలో జ్యూలు ఆర్మీనియనులు కకేషియనులు టార్టారులు ఫిన్‌లు మంగోలియనులు మున్నగు ననేకజాతులవారు గలరు. రష్యనులు చాలమంది గ్రీకు చర్చికి సంబంధించిన క్రైస్తవులు.

ఈ యఖండ మయిన విశాలదేశము, జనసంఖ్యను బట్టి చూచినచో, దాదాఁపు నిర్మానుష్యప్రదేశమువలె నగపడును. యూరోపు రష్యాలో, బాల్టిక్ బ్లాక్ సముద్రముల నడుమ నుండు దేశము మాత్రము ప్రజాబాహుళ్యము గలది. ఇదియే కొంతవఱకు ఫలవంత మయిన భూమియు నయియున్నది. 1912-వ సం. పు లెక్కలను బట్టి యింత విశాల మగు దేశములో 361,045 636 ఎకరములు మాత్రమే సాగుఁబడిలో నున్నవి. ఈ విధముగ పశుసంరక్షణమునకు తగిన భూమి తక్కిన ప్రదేశములలో సమృద్ధిగ నుండుటచే, 1912-వ సం. లో 48,896,000 పశువులును, 74,066,000 గొఱ్ఱెలు మేఁకలు మున్నగునవియు, 13,508,000 పందులును, 33,169,000 గుఱ్ఱములును రష్యాదేశమునం దుండినట్లు తేలినది. దీనిని బట్టి ప్రస్తుతమహాసంగ్రామములో వీరికిఁ గల యాశ్వికబలాధిక్యత నిర్వివాదాంశము.

సైన్యము

రషియా సామ్రాజ్యములోని యాసియా భాగములలోను యూరపునందలి ఫిన్లండులోను తప్ప, తక్కిన రష్యాలోని ప్రజ లందఱకు సైనికశిక్షణము విధియై యున్నది. 21—45 సం. ల నడిమి వయసు గలవా రందఱును సైనికశిక్షను పొందవలసినవారే.

విద్య

ఒక్క ఫిన్లండులో తప్ప, తక్కిన రష్యాదేశ మంతటిలోను ఏదో యొక భాషను చదువను వ్రాయను నేర్చినవారు నూటికి పది మందికంటె నెక్కువ లేరు.

రైలుమార్గము

1913-వ సంవత్సర మారంభమున నీదేశములో 46,839 మైళ్ల రైలుమార్గము గలదు. దీనిపై 1912-వ సంవత్సరములో ప్రయాణము చేసిన 235,179,600 మంది ప్రయాణికులవలనను, కొనిపోఁబడిన 229,283,479 టన్నుల సరకులమీఁది సుంకమువలనను 113,419,600 సవరనుల యాదాయము వచ్చెను.

వర్తకపు టోడలు

1913-వ సం. లో 790,075 టన్నుల పరిమాణము గలిగిన 716 పొగయోడలును 181,103 టన్నుల పరిమాణము గలిగిన 500 సాధారణపు టోడలును రషియన్ పతాకముతో సముద్రముపై నడచుచుండెను. పొగయోడలపై 17,157 గురును సాధారణపు టోడలపై 12,333 గురును నావికులుగ నుండిరి. సముద్రముపై వీరి నౌకాస్థితి తక్కువగ కనఁబట్టుచున్నను, దేశాంతస్థితములగు సరస్సులలోను నదులలోను నింతకు మించిన పరిమాణము గల నావలును వానికి తగినంతమంది నావికులును నుండుట కవకాశము గలదు.

ఆదాయ వ్యయములు

1914-వ సం లో 300,000,000 సవరనుల యాదాయము వచ్చెను; దేశఋణము 945,000,000 సవరనులు; 268,000,000 సవరనుల వర్తకము జరిగెను; సైనికవ్యయము 2,82,20,000 సవరనులు; నౌకావ్యయము 26,149,294 సవరనులు.

నిర్బంధ సైనికశిక్షణము

శాంతి సమయమునందు 15,00,000మంది సైనికు లుందురు; యుద్ధసమయములందు వీరికి తోడు మొదటి రెండు పంక్తులలోను మాత్రము 19,25,000మంది సైనికు లధికముగా నుందురు. అసాధారణ సమయములందు విశేష సైన్యము సమకూడుట కవకాశము కలదు.

నౌకాదళము

నౌకావివరణము	ఇదివఱ కున్నవి	సిద్ధమగుచున్నవి
యుద్ధనౌకలు	9	7
బాటిల్ క్రూయిసర్లు	,,	4
ఆర్మర్డు క్రూయిసర్లు	6	,,
ప్రొటెక్టెడ్డు క్రూయిసర్లు	6	6
ఇతరమైన క్రూయిసర్లు	4	,,
డిస్ట్రాయర్లు	96	45
టార్పిడో బోట్లు	26	,,
సబ్మెరైనులు	29	,,
మొత్తము	176	73


ఆర్కిటిక్ మహాసముద్రం
నల్లసముద్రం
సమర

ఇటలీ సామ్రాజ్య చరిత్రము

ఇటలీ సామ్రాజ్య ప్రాచీన చరిత్రము అత్యుత్సాహకర మయినది. ప్రస్తుత చరిత్రము క్రీ. శ. 476-వ సం. తో ప్రారంభ మగును. హెరూలియను లనంబడు జర్మనీజాతికి చేరిన ఒడోసరను నాయకుండీ కాలములో నిటలీపైకి దండెత్తి వచ్చి యిటలీకి రాజయ్యెను. పండ్రెండు సంవత్సరములకు పిమ్మట నీ రాజ్యము తియొడోరిక్ ది గ్రేటను అస్ట్రోగతు వంశస్థుని పర మయ్యెను. పిమ్మట బిజాంటైన్ సేనలవలన వీరు జయింపంబడుటచే, ఇటలీ తూర్పు చక్రవర్తుల పరిపాలనములోనికి వచ్చెను. 568-వ సం. లో లాంబార్డు లను నొక జర్మనుజాతికి చేరిన ఆల్బాయిన్ అను రాజు పో యను నది ప్రాంతముల దేశమును స్వాధీనము చేసికొని పావియాను ముఖ్యపట్టణముగ చేసికొనెను. ఈ లాంబార్డుల క్రింద ఇటలీ యుత్తరభాగమును టస్కనీ అంబ్రియాలును కొన్ని సరిహద్దు జిల్లాలును చేరియుండెను. వీరికి ముఖ్యపట్టణము రావెనా. కాని యీశాన్యప్రాంతమునందలి వారు స్వతంత్రులుగనే యుండి, 697 వ సం.లో వెనీసు ప్రజాస్వామ్యము (రిపబ్లిక్)ను స్థాపించిరి. అయినను రావెనా రోమా గ్నా ఆంకోనాలును, అడ్రియాటిక్ సముద్రతీరమునందలి పెక్కు రేవు పట్టణములును, సిసిలీ యును, రోముతో కూడ దాదాపు ఇటలీ దక్షిణ భాగ మంతయు వీరికి స్వాధీనము కాకయే యుండెను. ఎనిమిదవ శతాబ్ద మారంభమున నీ దేశముపై బిజాంటియ ప్రభుత్వమునకుం గల యధికార మంతరించెను. ఈ సందర్భమున లాంబార్డు రాజుల తోడి కలహములలో పోపుయొక్క యధికారము క్రమక్రమాభివృద్ధి నొందెను. అస్టోల్ఫస్ రాజు నెదుర్చునిమిత్తము తనకు సహాయము కావలసియుండుటచే, మూడవ స్టెఫెన్ అను పోపు ఫ్రాంకుల రాజగు పెపిన్ అనునాయనను పరిశుద్ధుని చేసి రోమునకు గవర్నరుగ నియమించెను. దీనికి ప్రతిఫలముగ పెపిన్ రావెనా ప్రభుత్వమువారికి అయిదు రేవుల నిచ్చెను. ఈ విధముగ పోపుయొక్క యధికారము హెచ్చెను.

ఒకటవ హాడ్రియన్ అను పోపుయొక్క యాహ్వానముమీంద ఫ్రాంకుల రాజగు చార్లమేను లాంబార్డుల రాజగు డెసిడేరియసుతో యుద్ధము సలిపి, యాతనిని 774-వ సం. న తన ముఖ్యపట్టణ మగు పావియాలో ఖయిదీగ నుంచుకొని. వాని రాజ్యమును ఫ్రాంకిష్ సామ్రాజ్యమునకు చేర్చెను. 774-వ సం. లో బెనెవెంటో రాజ్యమును దక్షిణ ఇటలీయు తప్ప, మిగిలిన యిటలీ యంతయు ఫ్రాంకుల ప్రభుత్వములో నుండెను. 800 సం.లో చార్లమేను పాశ్చాత్య కిరీటమును ధరించెను. కార్లోవిజియన్ రాష్ట్రము భిన్న మయి పోయినపుడు, ఇటలీ ప్రత్యేకరాష్ట్ర మయి ట్యూటనిక్ దండయాత్రికుల కాటపట్టయ్యెను.

961-వ సం. లో ఆటో ది గ్రేటను నతండు రోము సింహాసనమునకు వచ్చి మరుసటి సం. న పవిత్ర మయిన రోమకసామ్రాజ్యమునకు చక్రవర్తి యాయెను. పిమ్మటి శతాబ్దములలో ఉత్తరఇటలీ మధ్యఇటలీలలోని జిల్లాలును పట్టణములును స్వాతంత్ర్యము చెంది, ప్రత్యేకపరిపాలకసంఘములుగను రాష్ట్రములుగను మారినవి. ఇట్టి స్థితిలో పెపిన్ వలన నీయంబడిన దేశములతో కూడ మధ్య ఇటలీలో విశేషభాగము పోపుల ప్రభుత్వములో నుండెను. ఈ దేశము పిమ్మట ననేకసమయములలో వ్యాప్తిని చెందెను. దక్షిణ ఇటలీలో చార్లమేను కాలమునందనేకస్వతంత్రమండలము లుండెను. తొమ్మిదవ శతాబ్దమున నీ భాగము సిసిలీతో కూడ సరాసెనులచే నాక్రమింపబడెను. పదునొకండవ శతాబ్దములో నిది యంతయు నార్మనులకు స్వాధీన మాయెను. పిమ్మట పెక్కుసారులు దీని రాజులు మారినను, 1282-వ సం. వఱకు నిది విభక్తముగనే యుండెను.

ఆ సంవత్సరమునం దప్పటి ప్రభువులగు ఫ్రెంచివార యధికారమునుండి సిసిలీ స్వాతంత్ర్యము నొంది 1435-సం. వఱకు ప్రత్యేకముగ నుండెను. అది పిమ్మట 1458 మొదలు 1504-వ సం. వఱకును కూడ స్వతంత్రముగనే యుండెను. కాని, ఆసమయమునం దిటలీ సిసిలీలు రెండును 1713-వ సం. వఱకు స్పెయినునకు సంబంధించి యుండెను. అప్పుడు యుట్రెచ్టి సంధివలన నేపిల్సు ఆస్ట్రియా వారికిని, సిసిలీ సావాయి ప్రభువునకును చెందను. 1720-వ సం.లో నివి రెండును తిరిగి ఆస్ట్రియాకు సంక్రమించెను ; కాని 1734-వ సం. లో ఆస్ట్రియావా రోడిపోవుటచే స్పెయిను దేశములోని బోర్బన్ కుటుంబమునకు చేరెను.

ఇటలీదేశము యొక్క మధ్యకాలపు చరిత్రము గ్వెల్ఫ్సు ఘిబెల్లైన్సు అను తెగలవారికి కలిగిన కలహములతోడను మధ్యఇటలీ ఉత్తరఇటలీలయొక్క విరోధములతోడను నడిపోయినది. టస్కనీలో గ్వెల్ఫ్సు తెగవారు ప్రజాస్వామ్యమునకై ఫ్లారెన్సు అనువాని నాయకత్వముక్రింద నొక సంఘము నేర్పఱచుకొనిరి. ఘిబెల్లైనుల పక్షమున పిజా అరెజ్జో లుండిరి. వీరికిం గల వర్తకవ్యాపారముల పోటీ వీరని యుద్ధములలోనికి దించెను. 1284-వ సం. లో మెలోరియాయొద్ద జరిగిన నౌకాయుద్ధములో పిజనుల నౌకలను నాశనము చేసి, 1298-వ సం. న కర్జోలాయొద్ద జరిగిన యుద్ధములో జినోవా వారు సముద్రముపై తమ యధికారమును నెలకొల్పుకొనిరి.

నెపోలియను యుద్ధకాలమువఱకు ఇటలీ యంతర్భాగముల కలహములతోడనో ఆస్ట్రియా స్పెయిను సావాయి కుటుంబముల దురాక్రమంతాంగములవలననో కలవరము చెందుచునే యుండెను. నెపోలియను కాలమునం దిటలీ పెక్కు మార్పులను చెందెను. 1815-వ సంవత్సరపు వియన్నా కాంగ్రెసు ఆక్టు ప్రకారము ఇటలీ పది ప్రత్యేకరాష్ట్రములుగ విభజింపంబడియుండెను.


స్విట్జర్లాండు
ఆస్ట్రియా-హంగరి
ఇటలి
N. GOPAUL & Co.

ఈ రాష్ట్రముల యన్నిటి యైక్యమునకై కుతూహలము గలిగి ఆయా రాజధానుల ముఖ్యపట్టణము లగు నేపిల్సు రోము లాంబార్డీ మున్నగు పట్టణములలోని ప్రభుత్వములవారు తఱచుగ కుట్రలు పన్నుటతోడనో, యుద్ధములు చేయుటతోడనో కాలము వెళ్లఁబుచ్చిరి. 19వ శతాబ్దము ప్రారంభమునందీ కలహములలో ముఖ్య నాయకుఁడును ఇటలీ మోక్షకారకుఁడును అయిన మహాపురుషుఁడు గ్విసెప్పీమజ్జిని 1848వ సం. పు ఫ్రెంచి కలవరములో లాంబార్డీ వెనీసు మున్నగు పరగణాలవారు తిరుగఁబడి ఆస్ట్రియా సైన్యమును వెరోనా పర్యంతము పాఱద్రోలిరి. సార్డినియా రాజగు చార్లెసు అల్బర్టు ఆస్ట్రియాపై యుద్ధము ప్రకటించి మొదట జయించినను, పిమ్మట నోవరాయొద్ద 1849వ సం. న జరగిన యుద్ధములో నోడింపఁబడెను. అప్పు డాల్బర్టు తన కుమారుఁడైన విక్టర్ ఇమాన్యుయలునకు సింహాసనము వదలివేసెను.

ఇంతలో పోపు రోమునుండి తఱిమివేయఁబడి, మాజినీ గారిబాల్డీలచే ప్రజాస్వామ్య ప్రభుత్వము స్థాపింపఁబడెను. కాని 1849వ సం. న పోపు ఫ్రెంచివారి సహాయము పడసి, వారి సంరక్షణక్రింద 1850వ సం. నుండి తన నిరంకుశాధికారము సాగింప మొదలిడెను. సిసిలీ నేపిల్సులలోని యరాజక సంఘములు కూడ నణఁచివేయఁబడినవి. కాని రహస్యపు సంఘములు మాత్రము తమ పనిని తాము చేయుచునే యుండెను. 1859వ సం. న ఆస్ట్రియావారితో ఫ్రెంచివారును సార్డినియావారును చేసిన యుద్ధమునకు పిమ్మట, ఆస్ట్రియావారు లాంబార్డీని సార్డినియా కియ్యవలసినవారైరి. ఆ సంవత్సరములోనే, రోమాగ్నా మోడెనా పార్మా టస్కెనీ మున్నగునవి కూడ చేర్చుకొనఁబడెను. కాని సావాయి నిస్ పరగణాలను మాత్రము ఫ్రెంచివారి కియ్యవలసివచ్చెను. దక్షిణమున సిసిలియనులు కలహించిరి. జినోవానుండి వెయ్యిమంది సైనికులతో గారిబాల్డి సహాయముగ వచ్చి సిసిలీలో నున్న బోర్బన్ ప్రభుత్వమును గ్రోసివేసెను. విక్టర్ ఇమాన్యుయల్ పక్షమున గారిబాల్డి యాజ్ఞాపకుఁడుగ ప్రకటింపఁబడెను. ఆగస్టునెలలో గారిబాల్డి నేపిల్సునకు పోయి యక్కడి ప్రభుసైన్యము నోడించి రెండవ ఫ్రాంసెస్సును గెయిటాకు తఱిమివేసి 7వ సెప్టెంబరున ముఖ్యపట్టణము ప్రవేశించెను. ఇంతలో సార్డినియా కూడ నీ పోరాటములో చేరి జయమును కొనసాగించెను. అంతట గారిబాల్డి తాను జయించిన భూములను రాజభటుల కప్పఁజెప్పి కాప్రిరాకు వెళ్లెను.

విక్టరు ఇమాన్యుయల్ ఆల్ప్సు పర్వతములనుండి సముద్రపర్యంతము గల యిటలీదేశ మంతటికిని రాజుగ ప్రకటింపఁబడెను. కాని వెనీసుపరగణాయును రోమను రాష్ట్రమును నివి రెండును మాత్రము బయటనే మిగిలియుండెను. 1866వ సం. న ఆస్ట్రియావారితో ప్రష్యాకు యుద్ధము కలిగినప్పుడు జరగిన వీన్నా సంధిలో వెనీసు ఇటలీకి చేరెను. 1870వ సం. లో ఫ్రాంకోజర్మను యుద్ధము సాగినపుడు ఫ్రెంచివారు తమ సైన్యములను ఫ్రాన్సునకు తీసికొనిపోక నటుడను పోపును కాపాడుచునే యుండిరి. అప్పుడు ఇటాలియను సైన్యములు రోమును తీసికొనెను. 30-6-1871 లో ఇటలీ ముఖ్యపట్టణము ఫ్లారెన్సునుండి రోమునకు మార్పఁబడెను. 1878వ సం. లో విక్టర్ ఇమాన్యుయలు చనిపోఁగా, అతని కుమారుఁడు మొదటి హంబర్టు రాజ్యమునకు వచ్చెను. 1900 సం. లో నితఁడు చంపఁబడెను. ఇతని పుత్రుఁడు మూడవ విక్టర్ ఇమాన్యుయల్ సింహాసనమునకు వచ్చెను. కొన్ని సంవత్సరములనుండి శాంతిస్థాపనార్థ మాస్ట్రియా జర్మనీలతో నిటలీకి సంధి యుండెను. అది యీ యుద్ధములో నిటలీవారిచే నిరాకరింపఁబడెను.


ఈ దేశముయొక్క 1914వ సం. పు లెక్కల ప్రకారము 35,000,000 మంది జనులు కలరు; 134,324,000 సవరనుల సరకులు దిగుమతి చేయఁబడెను; 86,772,000 సవరనుల సరకు లెగుమతి చేయఁబడెను; ఆదాయము 114,000,000 సవరనులు; వ్యయము 103,000,000 సవరనులు; ఋణము 593,590,398 సవరనులు; 1,430,475 టన్నుల పరిమాణము గల 637 స్టీమరులును, 237,821 టన్నుల పరిమాణము గల 523 ఓడలును గలవు; 310,000 మంది గల ప్రధానసైన్యమును 250,000 మంది గల మూలబలమును గలవు.

నౌకాబలము


నౌకావివరణము	ప్రస్తుత మున్నవి	తయారగుచున్నవి
యుద్ధనౌకలు	9	5
ఆర్మర్డు క్రూజర్లు	11	,,
లైట్ క్రూజర్లు	,,	3
స్కౌటులు	3	,,
డిస్ట్రాయరులు	25	10
టార్పెడోలు	76	24
సబ్మెరైనులు	12	8
మొత్తము	136	40

ఉ. ఎవ్వని బాహువిక్రమము హిందుజనాళి శిరస్సుమంబులన్
నొవ్వఁగనీక సంతతవినోదము సల్పుచునుండె ధాత్రిలో
నవ్వసుధాతలేంద్రుఁ డు సకలాధిపు జార్జి యురస్సమాలికన్
బువ్వులు గందనీక గెలుపుం గలిగింపుము శ్రీజనార్దనా!


బ్రిటిషు సైన్యోద్యోగ చిహ్నములు




ఫీల్డుమార్షలు మొదలు బ్రిగేడియరు జనరలువఱకు భుజముమీఁద ధరించునవి



కర్నలు మొదలు రెండవ లెఫ్టినెంటువఱకు భుజమునిూఁద ధరించునవి. ౧,౨లలోని నక్షత్రములు కిరీటములు లోహముతో చేయఁబడినవి



కర్నలు మొదలు రెండవ లెఫ్టినెంటువఱకు చొక్కాలు చేతులయొద్ద ధరించునవి



హైలాండు పటాలములలో కర్నలు మొదలు రెండవ లెఫ్టినెంటువఱకు చొక్కాయికి చేతులయొద్ద ధరించునవి
౩, 4 నెంబరులలోని నక్షత్రములును, కిరీటములును జల్తారుతో చేయఁబడినవి.

THE GZAR & GZAREVITCH OF RUSSIA



రుష్యాచక్రవర్తి, యువరాజు

THE GZARINA OF RUSSIA



రుష్యాచక్రవర్తిని

THE MPRESS OF RUSSIA AS COLONEL-IN-CHIEF



యోధవేషధారిణి, రుష్యాచక్రవర్తిని

THE GRAND-DUCHESS OLGA AS COLONEL-IN-CHIEF



యోధవేషధారిణి, రుష్యారాకొమారి



A RUSSIAN PRIEST BLESSING THE SOLDIERS

యుద్ధమునకు వెళ్లుచున్న రుష్యనుసైనికులను మతాధిపతి ఆశీర్వదించుట

COSSACKS CROSSING THE VISTULA ON THEIR FAVOURITE HORSES



కోస్సకులు గుఱ్ఱములమీఁద నిలఁబడి విస్తులానదీప్రవాహమును దాఁటుట

TELEPHONING TO RUSSIAN SOLDIERS



రుష్యనుసైనికోద్యోగియులకు టెలిఫోనులో సందేశములు పంపుట

చిత్రపటముల వివరణము

అబ్రుజ్జి ప్రభువు:—ఇటలీ యుద్ధనౌకాంగములో నైను అడ్మిరలు. కొన్ని ఇటాలియను యుద్ధనావలకు సేనాధిపతి. హిందూదేశమునకువచ్చి హిమాలయ పర్వతములలోని అత్యున్నత శిఖరముల కెక్కి పర్వతాన్వేషణమును జేసెను.

అశ్వసేన:---ఈసైన్యము పదాతులు కనపడకుండ వారినిదాచుటకును, వారుపరుగెత్తునప్పుడు రక్షించుటకును, పదాతులు పోరగానే శత్రుసేనలప ఱబడి జయమును పూర్తిగా గ్రహించుటకును, శత్రుసేనల అంతు యుద్ధమునకు ముందుగా తెలిసికొనుటకును, ఉపయోగింపబడును. ఈసైనికులకు తుపాకి, ఖడ్గము, ఈటె యుండును. ఒక్కదినమునకే సైన్యము 30 మొదలు 50మైళ్ళు నడచును. 326 అశ్వసైనికులు, ఒక్క ఆఫీసరు కలిపి ట్రూప్ అని పిలువబడును. ఇటువంటివి మూడు ట్రూపులు ఒక్క స్క్వాడ్రను. మూడు స్క్వాడ్రనులు ఒక్క లెఫ్టినెంటు కర్నలు క్రిందనుండి రెజిమెంటు యనిపించుకొనును. రెండుమూడు రెజిమెంటులు ఒక్క బ్రిగేడియరు జనరలు క్రిందనుంచబడి బ్రిగేడుఅని పిలువబడును. నాలుగు బ్రిగేడులు కలిసి ఒక్క డివిజను యగును. డివిజలులో 3000 మొదలు 4000 వరకు గుఱ్ఱపురౌతులుందురు.

ఆకాశ విమానములు:—యుద్ధ ప్రారంభమున ఫ్రాన్సుకు 16 గాలియోడలు 834 ఆకాశవిమానములు, గ్రేట్బ్రిటనుకు 6 గాలియోడలు 250 విమానములు, జర్మనీకి 30 గాలియోడలు, 400 విమానములు, ఆష్ట్రియాకు 7 ఓడలు, 100 విమానములు, రుష్యాకు 10 ఓడలు, 160 విమానములు, ఇటలీకి 8 ఓడలు, 220 విమానములు, సర్వియాకు 20 విమానములు ఉండెను. ఇప్పుడున్న దేశములవారును వీనిసంఖ్య నపరిమితముగా వృద్ధిచేసి యున్నారు.

ఆలన్బీ మేజరు జనరలు:—ఇన్నిస్కిలింగు అశ్వసైన్యములో జేరి మేజరుజనరలు పదవిని పొందునంత వృద్ధిలోనికి వచ్చెను. జూలూలాండ్, దక్షిణాఫ్రికా యుద్ధములలో రాజాశ్వారోహకసేన నాలుగు గొలుసులకును, రాజుగారి పతాకమును రెండు గొలుసులతోను బడసెను. యుద్ధమునకు ముందు అశ్వసేనాధిపతిగా ఇంగ్లండునం దుండెను. మాన్సు యుద్ధములో, ఇంగ్లీషువారు వెనుకకు తగ్గవలసి వచ్చినప్పుడు పదాతులు హతము కాకుండ తన యశ్వసేనతో శత్రువులను దాకి సర్ జాన్ ఫ్రెంచిగారి కపరిమితమయిన సహాయ మొనరించెను. సామ్మెనది యొద్ద శత్రువులతో దలపడి, వారి నాపి తరువాత వెనుకకు తగ్గిపోయెను.

ఆల్బర్టు:—బెల్జియము రాజు. జర్మనుల బాధల ననుభవించుచున్న ప్రజలతో పాటియీయన నానా కష్టములను గుడుచుచున్నాడు. మాలిన్సునగరముపై జర్మనులు శతఘ్నులను కాల్చుచున్నప్పుడు సైనికులతోగీయు లీయనను సురక్షితమైన ప్రదేశమునకు వెళ్లుమని ఎంతో బ్రతిమాలవలసివచ్చెను. సాధారణ సైనికుని యుడుపులను ధరించి ప్రాణములు పోవునను భయము లేక రణరంగమంతయు తిరుగుచుండును. ఈయన డిసంబరు 17,1907 వ సం.లో సింహాసన మెక్కెను. యూరపురాజులలో నింతపొడుగువాడు లేడు. యంత్రాదుల నడపువిద్యను బాగుగా నేర్చెను. రయిలింజనులను తనదేశమందు స్వయముగా నడపిన మొదటిరాజు. పూర్వము సైన్యములో కొలువుచేసెను.

తన భర్తతో పాటు రాణియు నానాకష్టములను పడుచున్నది. వీరి ముగ్గురుబిడ్డలును ఇంగ్లండులో కర్జను ప్రభువుగారి గృహమునందుంచబడినారు. ఈమె జర్మనీలోనొక భాగమగు బవేరియాకుప్రభువగు కారల్ థియొడోరు కుమార్తె. ఈమె బెల్జియములో దేవదూతయగురాణి యని పిలువబడుచున్నది.

ఆస్క్విత్ రైట్ ఆనరబిల్:—— యార్కుషయిరు నివాసి. జీవితమునందు వృద్ధికివచ్చుటకును స్వశక్తి తప్ప మరియొకసహాయమును లేదు. లండనునగర పాఠశాలలో జదివి, బాలియలు కళాశాలలో విద్యార్థివేతనమువలన జదివి, సుప్రసిద్ధ బ్యారిష్టరు, పార్లమెంటులో ప్రవేశించి నిరుపమానశక్తివలన ముఖ్యమంత్రియయ్యెను. ప్రధానమంత్రిగాను ఈయుద్ధపుదినములలో అన్ని కక్షులవారి మన్నలకును పాత్రుండాయెను.

సైన్యవిభాగములు

ఆర్మీకోరు:——బ్రిటిషుసేనలో ఒక్కకోరు అనగా 38,000 మంది సైనికులు, 152 ఫిరంగులు. కోరు రెండు డివిజనులుగా విభజింపబడియుండును. అందశ్వసేనయు నుండును. ఫ్రెంచి ఆర్మీకోరులో 34 వేలు మొదలు 48 వేల వరకు పదాతులు, 1200 మొదలు 1800 వరకు గుఱ్ఱపుదళము,5000 మొదలు 6000 వరకు ఫిరంగులను మాత్రమే ప్రయోగించుసైన్యము ఉండును. ఫిరంగులు 148 మొదలు 160 వరకుండును. రష్యాకోరులో 600 మంది అశ్వసైనికులు, 32,000 కాల్బలము, 4500 శతఘ్ని సేన, 152 ఫిరంగులు, ఉండును. జర్మను కోరులో 1200 గుర్రపుదళము, 30,000 పదాతులు, 6000 ఫిరంగిసేన, 160 ఫిరంగు లుండును. ఆస్ట్రియను కోరులో:---1600 గుఱ్ఱపురౌతులు 42,000 కాల్బలము, 5000 శతఘ్నిసేన, 120 ఫిరంగులు ఉండును. ఈసేనలుగాక మోటారు సైకిలు లెక్కిపోరు సైనికులు, మోటారుబండ్లమీద నుండి పోరువారు వేరుగా గలరు. బ్రిగేడు:---ఇందు పదాతులు, అశ్వసేనలు ఉండును. పదాతులు 4000 మొదలు 7000 వరకును, అశ్వసేన 1000 మొదలు 2000 వరకును ఉండును.

రెజిమెంటులో 2000 మొదలు 4000 వరకు పదాతులు. 500 మొదలు 1000 వరకు అశ్వసేనయు నుండును.

కంపెనీ యనగా 120 మంది సైనికులుండు ఫటాలము.

ఆర్మీమెడికలు కోరు:---యుద్ధములో దెబ్బలు తినినవారికి శస్త్రములు చేయుట, ఔషధమిచ్చుటయు ఈ యుద్యోగీయులపని. ఇంగ్లీషు సైన్యములో 5000 మంది యుద్యోగులు, పరిచారకులును గలరు. కానియీమెడికలు ఆఫీసరుల సంఖ్య మహాసంగ్రామముచే అనేకరెట్లు వృద్ధిపొంచబడినది.

ఆర్మీఆర్డినన్సుకోరు:--- ఇందుండువారు కమ్మరపనివాండ్రు, కంచరపనివాండ్రు, ఫిట్టరులు, వీలరులు, కాలరుమేకరులు, గుమాస్తాలు మొదలగునవారును వారిపై యుద్యోగులును. వీరిపని యుద్ధభూమినుండి తిరిగివచ్చిన తుపాకులు, ఫిరంగులు వగైరాలను మరమ్మతుచేయుట,క్రొత్తతుపాకులను, ఫిరంగులను, మందుగుండు సామానులను, ఇతరయుద్ధ పరికరములను క్రమముగా మూటలుకట్టి యుద్ధభూమికి బంపుట.

ఆర్మీసర్వీస్ కోర్:--- భోజన పదార్థములను సైనికులకు బంపుట ఈ కోరుయొక్కవిధి. పలుగా గుడ్డలు కుట్టుట, గుర్రములకు నాడాలుకొట్టుట, జీనులనుకుట్టి సిద్ధముచేయుట వడ్రంగిపని వీరిది.

ఇటలీరాజు:——1869లో జన్మించెను. 1900లో జంపబడిన తనతండ్రికి నసంతరము రాజ్యాధిష్ఠాతయయ్యెను. 1896లో మాంటినీగ్రో రాకుమారి ప్రిన్సెస్ హెలీనును పెండ్లియాడెను. ఈయుద్ధమునకు జనులను పురికొల్పుచు జేసిన ప్రసంగములు వారిహృదయముల నమితముగా రమింపజేసినవి.

ఇవనోఫ జనరలు.——జరోస్లావును పట్టుకొనిన జర్మనుసేనానాయకుడు.

ఇంగెనోల్ అడ్మిరలు వాన్:——జర్మను నౌకాసేనాధిపతి. 40 సంవత్సరములు కొలువుజేసెను. కైజరుగారికి ప్రియతముడు. జర్మను యుద్ధనౌకాబలమును వృద్ధిచేసి గ్రేటుబ్రిటను బలమయిన తరువాత లోకములో రెండవదిగా జేసినవాడు.

ఎమ్డెను యుద్ధనావ

కోకోస్ కీలింగు దీవులు:—ఎమ్డెన్ యుద్ధనావ యిచ్చట సిడ్నీ క్రూయిజరుచే ముంపబడెను. 1609లో కెప్టెన్ కీలింగువలన కనుగొనబడెను. ఈ దీవులు సింహళమునుండి ఆస్ట్రేలియాకు వెళ్లు సముద్రమార్గమునందున్నవి. ఈ లంకలు రాస్ అను స్కాచి కుటుంబము వారి హక్కు. సిడ్నీ రాస్ అనునతడు గవర్నరు. శీతోష్ణస్థితి రమణీయము. కాని తుపానులు ఘోరనష్టమును కలుగజేయుచుండును.

ఎమ్డెనుయుద్ధనావ చైనాలో జర్మనివారిదేశమగు కైయోచాహార్బరునుండి ఆగస్టునెలలో తప్పించుకొని బంగాళాఖాతములోజేరెను. దీనిబరువు 3600 టన్నులు. ఇది గంటకు 24 మైళ్లు పరుగెత్తును. నాలుగు ఇంచి ఫిరంగులు12ఉండెను. చెన్నపట్టణముమీద 15 నిమిషములు గతించిన సెప్టెంబరునెల 22-వ తేది రాత్రి 9 గంటలకు సుమారు 25 ఫిరంగులను గాల్చెను. బర్మా ఆయిల్ కంపెనీ వారివి రెండు కెరోసినాయిలు తటాకములకు నిప్పంటించి నాశముచేసెను. హైకోర్టు ప్రాంత్యమునను, చూళలోను, హార్బరులోని స్టీమరులమీదను గుండ్లు పడెను. 8 మంది జనులు మృతులయిరి. 30 మందికి గాయములు తగిలినవి. జనులు చెన్నపట్నమును భయముచేత విడువ మొదలిడిరి. ఎమ్డెనునుగురించి లెక్కలేనన్ని పుక్కిటిపురాణములు బయలుదేరెను. ఎమ్డెను ముచ్చటలలో దేశమంతయు మునిగిపోయెను. నవంబరు మాసములో కోకోస్‌ద్వీపమునందలి(వైర్ లెస్)తీగలేని తంత్రీ సమాచారపు కార్యాలయమును పాడుచేయుటకయి ఎమ్డెనువెళ్లగా, ఆస్ట్రేలియావారి సిడ్నీయను క్రూయిజరుచే 10నిమిషములలో నోడింపబడి,ఒడ్డునకు తోలివేయబడి, కాల్చివేయబడెను.చాలమంది సైనికులిందు చనిపోయిరి. ఎమ్డెన్ కెప్టెనగు ముల్లరుకును, అందున్న జర్మను రాకొమారుడు ప్రిన్సు ఫ్రాంసిస్ జోసెఫున కును గాయములు తగులలేదు. ఖయిదీలుగా బట్టుకొనబడిరి. సిడ్నీనావలో పదునల్గురు మృతినొందిరి. 15 మందికి గాయములు తగిలినవి.

ఎమ్డెను 23 నావలను ముంచెను. అది కలిగించిన నష్టము 1 కోటి 50 లక్షల రూపాయలకు తక్కువ యుండదు. మారువేషము వేసికొని, సింగపూరునద్ద జెంఛగ్ అను రష్యన్‌క్రూయిజరును, మూసుకెట్ అను ఫ్రెంచిటార్పెడో బోటును ముంచివేసెను. దీనిని పట్టుటకయి సముద్రముల నన్నింటిని ఫ్రెంచి, రష్యా, జపాను, ఇంగ్లీషు క్రూయిజరులు అనేకదినములు శోధించెను. బెనోమ్మొరు, ఛిల్కానా, క్లాన్‌గ్రాంటు, క్లాన్‌మథేసన్, డిప్లొమాట్, ఇండస్, కామాగటమారు (జపాను) కిల్లిన్, కింగులడ్, లోవట్, రిబేరియ, ట్రాబోక్, ట్రోయిలస్, టైమెరిక్ అనునావలు ముంచబడిన వానిలో ముఖ్యమయినవి. బుర్సెక్, ఎక్సుఫర్డు, అనురెండు బొగ్గుస్టీమరులలోనిబొగ్గు సంగ్రహింపబడి అవి ముంపబడెను. కాబింగా యను స్టీమరును సెయింటు ఎగ్బర్టు అనుస్టీమరును పట్టుకొని, వానిని ముంచక, ఇదివరకు ముంచిన స్టీమరులలోని నావికులను, ప్రయాణికులను వానిపై కూర్చుండబెట్టి దగ్గరిరేవులకు బంపివేసెను.

ఎన్వరు పాషా:—తుర్కీదేశమునకు యుద్ధాంగమంత్రి. జర్మనికి ముఖ్యమిత్రుడు. ఈ యుద్ధములోనికితడేతుర్కీనిదించెను. అశ్వసైన్యమును నడపుటయందు మంచిప్రవీణుడు. రెండవబాల్కను యుద్ధములో ఏడ్రినోపిలును బల్గేరియనులనుండి లాగికొని తిరిగి దానిని తురుష్కుల వశము చేసెను. ఇందుకయి తురుష్కసామ్రాజ్యమునం దంతటను అభినందనములకు పాత్రుడాయెను.

ఎం. గయోల్టి:— ఇటలీకి విదేశాంగమంత్రి. ఈ ఇటలీ నీ యుద్ధములోనికి దించుటకు గారకులయిన వారిలో నొక్కడు.

ఐరన్‌క్రాస్:—బ్రిటిషు సైనికులకు విక్టోరియా క్రాసు ఎంత యమూల్యమయినదో జర్మనుసైనికులకు ఐరన్‌క్రాసంత శ్రేష్ఠతమమయినది. ఇది గొప్పయుద్ధములో జయించినప్పుడు, గొప్పశత్రువును పట్టినప్పుడు,కోటలను ధైర్యముతో గాపాడినందుకు నొసంగబడు చుం

జేశెదియఁట. ఈయుద్ధములో 38,000 ఐరన్‌క్రాసులను కైజరుగారు సైనికులకు పంచిపెట్టిరట. ఈక్రాసు ఇనుముతోఁ జేయఁబడి కొన వెండితో పూయఁబడి యుండును.

ఒకూమా ప్రభువు:— జపాను ముఖ్యమంత్రి. 1838 లో జన్మించెను. జపాను నింత గొప్ప సామ్రాజ్యముగా జేసిన వారిలో నొక్కఁడు. కోశాధ్యక్షుఁడు, విదేశాంగ మంత్రి, వ్యవసాయ మంత్రి, వర్తక వ్యాపార మంత్రి మొదలగు పనులను జేసెను. జర్మనీతో యుద్ధమునకు దిగి, కైయోచౌ రాష్ట్రమును వశము జేసికొని, జర్మనీవారిని పసిఫిక్ సముద్రమునుండి తరిమివేసెను. చైనాను బలవంతపెట్టి తన కిష్టమయిన సంధిని జేసికొనెను.

ఓస్టా ప్రభువు:— ఇటలీరాజుగారి పినతండ్రికొమారుఁడు. ఇటలీవారి యొక్క యుద్ధసేనల కీయుద్ధమందు నాయకుఁడు.

కప్పములు:— జర్మనులు పట్టుకొనిన పట్టణములలో నీక్రిందివిధముగా కప్పములనుగొనిరి. ఇది ప్రాచీనాచారముగాని ఆధునికాచారము కాదు. డబ్బులేకపోవుటచే బెల్జియనులనీవిధముగా దోఁచిరని అందరు అనుచున్నారు. సొమ్ము నియ్యనియెడల పట్టణములను కాల్చి భస్మము చేసెదమనిరి.

	రూపాయలు
బ్రుసెల్సు	12,00,00,000
లీజ్‌రాష్ట్రము	3,00,00,000
లీజ్‌నగరము	60,00,000
వావేన్	60,000
బ్రాబంటురాష్ట్రము	27,00,00,000
లిల్	42,00,000
ఆర్మెంటియర్సు	3,00,000
ఏమియన్సు (1 లక్ష సిగరెట్లుసహా)	6,00,000
లెన్సు	4,20,000
రాబే, టూర్కోనగరములు	6,00,000
టర్నాండి	6,00,000
మొత్తము.	43,27,80,000

ఘెంటు 1 లక్ష సిగరెట్లు, 2200 గాలనుల కెరోసినాయలు, 220 టన్నుల పానీయపదార్థములు, 150 టన్నుల ఓట్లు, 100 బైసికిలులు, 10 మోటారు సైకిలులు.

కందకములు:— మొట్టమొదట నివి కొలఁదిపాటి గుంటలుగా నుండెను. ఈయుద్ధములో ననేకమైళ్లవఱకును భూమిలో త్రవ్వఁబడి ఒకకందకమునుండి యింకొక కందకమునకు మార్గమేర్పఱుపబడి యుండుటయేగాక టెలిఫోనులతోను, విద్యుద్దీపములతోను, వంటకు సదుపాయములతోను, పడుకకుతగిన వీళ్లతోను అమర్పఁబడి యున్నవి. చాలకందకములు సిమెంటుతో కట్టబడి సిద్ధము చేయబడినట్టివి. ఈకందకముల యుద్ధము దీర్ఘకాలము పట్టును. కందకములలోని శత్రువుల నోడించిగాని వారినిదాఁటి పోవుటకు ఎవటివారికి వీలులేదు.

క్రప్ నిర్మాణము:— యుద్ధపరికరములను నిర్మించుటయం దింతకంటె పెద్దకర్మాగారము భూలోకములో మఱెచ్చటను లేదు. జర్మనీదేశములో వెస్టుఫేలియా రాష్ట్రములోని ఎస్సెన్ అనుపట్టణమునం దిది గలదు. మొట్టమొదట నొక పయిసయినను లేని పీటర్ ఫ్రెడరిక్ క్రపి అనువానివలన స్థాపింపబడెను. ఈతనికుమారుఁడు అతుకులులేనిరయిలు చక్రములను జేయుపద్ధతిని కనుఁగొని దానివలన ననేకలక్షలార్జించెను. ఆసొమ్మంతయు నీకర్మాగారములో ఫిరంగులు చేయుపనికయి వినియోగింపబడెను. మూఁడుతరములవారిబుద్ధిబలమును, పరిశ్రమయు నీకర్మాగారము నింతమహోన్నతస్థితికి దీసికొని వచ్చినవి. 1870లో ఫ్రెంచివారిపై పూర్ణజయమునుగొనినవి వీరిఫిరంగులే !! ఈ కర్మాగారము ప్రజలసైనిక నావిక భాండార మని పిలువఁబడుచున్నది. ఈక్రప్పు నిర్మాణములో నఱువది కర్మాగారములు మొత్తముమీఁద గలవు. ఒకకర్మాగారమునుండి యింకొకకర్మాగారము

నకు సామానును తీసికొని వెళ్లుటకు 30 మైళ్ల పొడుగున రయిలు ఆవరణములోపల కలదు. ఇంకను సిద్ధముచేయ బడిన సామానును బాహ్యప్రపంచమునకు తీసికొని వెళ్లుటకయి ప్రత్యేకముగా నిర్మింపబడిన రయిలు 40 మైళ్ల పొడవున కర్మాగారములచుట్టును గలవు. యుద్ధమునకుపూర్వము 40,000 పనివాండ్రును, 4000 మంది యుద్యోగులును నిచ్చట పని జేయుచుండిరి. ఇప్పుడు 1,50,000 మంది పనివాండ్రు దూరము పోగు ఫిరంగులనుమాత్రమే (అన్ని పనులనువదలి) చేయుచున్నారట. ఇవిగాక జర్మనీలోని వీరి సొంతభూగర్భగనులను త్రవ్వి కర్మాగారములకు పంపుటకయి 10,000 మంది త్రవ్వువారి కూలివాండ్రుగలరు. ఆనెన్, గులసనులలో వీరికి గల రోలింగుమిల్లులలోను, రైన్‌హాసెన్, మాగ్‌బర్గు, న్యూవీడ్, ఎంగరు గ్రామములలో వీరికున్న బ్లాస్టుఫర్నేసులలోను 15,000 మంది కూలివాండ్రు పనిచేయు చుందురు. కీలునగరములో వీరికున్న నౌకానిర్మాణ కర్మాగారమునందు 7000 మంది పనిచేయుచున్నారు. స్పెయినులో వీరు కొనిన యినుపగనులలో 5000 మంది త్రవ్వుచున్నారు. ఈవంశములో నాలుగవవాడగు క్రాప్ గారే వీనికిన్నింటికిని ప్రొప్రయిటరు.

క్లక్, జనరలువాన్:— 68 సంవత్సరముల వయస్సు. ప్యారిసును పట్టుకొనుటకయి ఈయుద్ధములో కైజరుగారివలన ఉత్తరప్రాంతమునుండి 2 లక్షల సైన్యముతో పంపబడెను. ప్యారిసువఱకు పోగలిగినను మార్నేవద్ద మిత్రమండలివారిచే నోడింపబడి తిరోగమి వేయబడెను. అందుచే కైజరుగారియనుగ్రహమును గోలుపోయెనట.

కానేవ జనరలు:—ఇటలీకి సర్వసేనాధిపతి 'ఇటలీ కిచన' రని పిలువబడుచున్నాడు. బుద్ధిశాలి, కీర్తి నొందిన సేనాని.

కిచెనరు ప్రభువు:—ఇప్పటి యుద్ధాంగమంత్రి. ఇండియా కేడుసంవత్సరములు సర్వసేనాధిపతిగా నుండెను. యుద్ధమునకు పూర్వము ఈజిప్టులో కాన్సల్ జనరలుగా నుండెను. ఈయన గతించిన 40 సంవత్సరములనుండియు పోరాడని బ్రిటిషువారియుద్ధము లేదు. లెఫ్టినెంటు పదవినుండి స్వశక్తివలన నిప్పుడనుభవించుచున్న యున్నతపదవిని బడసెను. బోయరుయుద్ధమును సామోపాయముగాజయించి సంధిచేసినదీయన. అప్పుడు పార్లమెంటువారు 7 లక్షల 50 వేలరూపాయలు బహుమతిగానిచ్చిరి. మొట్టమొదటనుండియు జర్మనీతోపోరుటకయి అనేకలక్షలసైన్యము గావలయునని గుర్తెఱిగి 11 మాసములలో 20 లక్షల సైన్యమును సిద్ధముచేసి రణభూమికంపెను. ఈయనకార్యనిర్వాహణశక్తి అపారము. ఈయుద్ధములో బ్రిటిషువిజయభారము కిచనరుగారి భుజములపై గలదు. ఈయన కున్న దేశీయ, విదేశీయ బిరుదములకు లెక్కలేదు. వయస్సు 65 సంవత్సరములు.

క్విక్ ఫైరింగ్ ఏర్ గన్:—ఫ్రెంచి ఏకపక్ష ద్విపక్ష విమానములలో నీఫిరంగులు తీసికొనిపోబడుచున్నవి. నేలమీదనుండు శత్రుసేనలను, ఆకాశమున నెగురు శత్రువిమానములను వీనితో గాల్చెదరు.

కీలుకాలువ:— బాల్టికు సముద్రతీరమునందున్న కీలుహార్బరు మొదలుకొని హాంబర్గు నగరము వఱకును త్రవ్వబడినది. ఇటీవల డ్రెడ్‌నాటు యుద్ధనావలు సయితము నడచుటకును, లంగరువేసికొనుటకును, రెండింతలు విశాలము చేయబడి కైజరుగారిచే 14-వ జూన్ 1914న తెఱువబడెను. పొడుగు 60 మైళ్లు, లోతు 360 అడుగులు, వెడల్పు పైభాగమున 334 అడుగులు. కాలువ లోపలి భాగమున వెడల్పు 147 అడుగులు. కాలువకు మొదటను కడపటను నున్న లాకులపొడుగు 1082 అడుగులు, వెడల్పు 147 అడుగులు, లోతు 45 అడుగులు. 60 మైళ్ల పొడుగునను కాలువ విద్యుచ్ఛక్తితో రాత్రివేళ వెలిగింపబడుచున్నది. బాల్టికుసముద్రమునుండి యుత్తర సముద్రమునకు జర్మనీ తనయుద్ధనావ లన్నింటి నిప్పుడు పదునారు గంటలలో బంపగలదు. విపత్కాలమున నే యపాయము లేకుండ యుద్ధనావ లన్నింటిని ఈ కాలువలో పెట్టికొని కాపాడుకొన వచ్చును.

కీస్, కమడోర్:—ఇప్పుడు సబ్మెరయిను నావల కధిపతిగా నున్నాడు. చైనా, దక్షిణాఫ్రిక, తూర్పు ఆఫ్రికాలలో యుద్ధమును చేసెను. పైకి వచ్చుచున్న నౌకాసేనాధిపతులలో నొక్కడు. హెలీగోలాండు బైటు యుద్ధములో మొదటివాడు.

కెయిజరుగారి పుత్రులు:—ఆరుగు రున్నారు. యుద్ధభూమియందున్నవారు (1) యువరాజు (2) ప్రిన్సు ఈటెల్ ఫ్రెడరిక్ (కర్నలు) (3) ప్రిన్సుఆస్కార్ (5-వ లైటుగార్డ్సుపటాలము) (4) ప్రిన్సు అడల్ బర్టు అను నాలుగవ వాడొక యుద్ధనావలో దెబ్బతిని మృతినొందెనని వదంతిగలదు. ప్రిన్సుజోఛిం అను కడపటివాడుఒకపర్యాయము ఫ్రెంచివారిచేతిలో పడకుండ ఆకాశవిమానమెక్కి పారిపోయెను. ఆయిదవవా డెచ్చట నున్నాడో తెలియదు.

కోసక్కులు:—రష్యాసామ్రాజ్యమునందు దక్షిణ రాష్ట్రముల సరిహద్దులలో నుండువారు. వారు లోకములోని అశ్వసైనికులలో సుప్రసిద్ధులు. ఈ సేన మొత్తము 1,80,000. వారికున్న అశ్వములు 1,70,000. ఫిరంగులు 240. ప్రభుత్వము వారిచ్చిన జమీనుల ననుభవించుచు వీరు సైనికసేవ చేయుచుందురు.

గంగాసింగునేగి:—గూర్ఖా పటాలములో సైనికుడు. జర్మను కందకములలో జొరబడి అనేకమందిని తా ననేకగాయములు తినినను జంపెను. అందుకయి శ్రీరాజచక్రవర్తిగారు విక్టోరియా క్రాసును స్వహస్తములతో నితని వక్షస్థలమునకు రణరంగమున గ్రుచ్చిరి.

గ్లాడ్ స్టన్ ప్రభువు:—మహా మంత్రి గ్లాడ్ స్టన్ గారి పుత్రుడు. ఇంగ్లండుకు స్వదేశాంగ మంత్రిగానుండి దక్షిణాఫ్రికాకు గవర్నరు జనరలుగా వెళ్లెను. వీరి యుద్యోగ కాలమప్పుడే నిరపరాధనిరోధకమును గాంధిగారుప్రారంభించుటయు, తరువాత వ్యవహారము పరిష్కారమగుటయు దటస్థించెను. వీరి యుద్యోగ కాలము ముగిసిన మీదట నిప్పుడింగ్లండుకు తిరిగి వచ్చినారు.

గూర్ఖాలు:—నేపాలుదేశమునుండివచ్చు పర్వత సైనికులు. వారి సాహసము సుప్రసిద్ధము. వారి ఖడ్గములగు కుక్రీలతో నొకమనుజుని రెండుగా శీఘ్రకాలములో నరకగలరు. వారి తుపాకిగురి అమోఘము. వీరి పటాలములు 10 గలవు. ఈపటాలములో వీరి మొత్తపుసంఖ్య 20,000. వీరందరును యుద్ధమునకు వెళ్లిరి. హిందూదేశమును ఇంగ్లీషువారికి 1814 మొదలు జయించిపెట్టుటలో వీరు చేసిన యుపకారము మెండు.

గ్రే, సర్ ఎడ్వర్డు:—పది సంవత్సరములనుండి బ్రిటిషు విదేశాంగమంత్రి. ఈయుద్ధము జరుగకుండ నెన్నో ప్రయత్నములను త్రికరణశుద్ధితో చేసెను. కాని ఫలము లేకపోయెను. నైట్ఆఫ్‌ది గార్టర్ అను సాధారణముగా నెంతగొప్పవారికయిన నొసంగబడని బిరుదీయన కీయబడెను. జర్మనులు యుద్ధమునకు పూర్వమున్ను, తరువాతను జేయుచున్న దురాగతముల విషయమయి కొన్నిపుస్తకములను వ్రాసి పార్లమెంటువారి యెదుటను, నాగరికలోకము యెదుటను బెట్టి వారిని పరిహాస పాత్రులనుగా జేసెను.

చర్చిలు విన్‌స్టన్:—యుద్ధనావాంగ మంత్రిగా నుండెను. సైన్యములో గొన్నిసంవత్సరములు కొలువుచేసి, సాహసవంతుడను కీర్తి నార్జించి, పార్లమెంటు మెంబరయి, సహాయకార్యదర్శిగా నుద్యోగములను జేసి చివరకు గొప్పమంత్రి యయ్యెను. ఈయన మేధాశక్తి నిరుపమానమైనది. లోకసంచారి యగుటచే నీసంబంధమున గొన్నిగ్రంథములను వ్రాసెను. తన తండ్రిలార్డు రాండొల్ఫు చర్చిలుగారి చారిత్రమును మూడు గ్రంథములుగా రచించెను. ఇంతకును నలుబది సంవత్సరములు 1914 నవంబరు 30-వ తేదిన నిండినవి. ముఖ్యమంత్రి కాగల సూచనలన్నియు గలవు.

జగో; హాక్ వాన్:—50సంవత్సరములవయస్సు. జర్మను విదేశాంగమంత్రి. రాచకార్యములను నడపుటయందు ప్రవీణుడు. ఇంగ్లండునెడ యుద్ధారంభము వఱకును అనురాగమున్నట్లు నటించెను. రోములో జర్మనురాయబారిగా గూడ నుండెను.

జాక్సను అడ్మిరలు:— మధ్యధరా సముద్రములోనున్న బ్రిటిషు యుద్ధనౌకల కధిపతి. ఇప్పుడు నౌకాయుద్ధాంగ మంత్రికి సహాయుడుగా నున్నాడు.

జినోవా ప్రభువు:— ఇటాలియను యుద్ధనావలు కొన్నింటికి అడ్మిరలు. 1854-లో జన్మించెను. ప్రిన్సు ఫర్డినాండు మృతినొందిన పిమ్మట రాజైన జినోవా ప్రభువయ్యెను.

జెల్లికో అడ్మిరలు:— ఇప్పుడు సముద్రముమీద నున్న బ్రిటిషు యుద్ధనావల కన్నింటికి అధిపతి. 1872 లో నౌకా సేనలో ప్రవేశించెను. ఈజిప్టియను యుద్ధములోను, బాక్సరు యుద్ధములోను సముద్రముమీదను నేలమీదను బోరెను. చైనా బాక్సరుల తుపాకి గుండొకటి ఈయనయూపిరితిత్తులలో ప్రవేశించినను బ్రతుకగలిగెను. కంట్రోలర్ ఆఫ్ నేవి, డైరక్టర్ ఆఫ్ నేవల్ ఆర్డినెన్సు, మొదలగు నుద్యోగములను జేసెను. 1912 మొదలు రెండవ "సముద్రప్రభువు" గానున్నాడు. ఈయుద్ధము మొదలు కాగానే సర్వసేనాధిపత్యమొసంగబడెను. ఫిరంగులను సరిగా గురికి కొట్టుటలో స్వయముగా నతిప్రసిద్ధుడేగాక అందరు నావికసైనికులను ప్రవీణులనుగా జేయగలిగెను.

జోఫ్రే జనరలు:— ఫ్రెంచి సర్వసేనాధిపతి. రెండవ లెఫ్టినెంటుగా సేనలో ప్రవేశించి, ప్యారిసు ముట్టడిలో 1870 లో బోరాడెను. టింబక్టూ పట్టణమును బట్టుకొనినవారిలోను, ఇండుచైనాలో బోరిన వారిలోను నొక్కడు. మెడగాస్కరుకు మూడుసంవత్సరములు గవర్నరుగానుండి ఆద్వీపపుసంరక్షణములను వృద్ధిచేసెను. క్రింది వారిని పనిని జేయించుటయందు కఠినుడే యని చెప్పవచ్చును. ఫ్రెంచివిన్యాసములలో నయిదుగురు జనరలులు క్రమముగా బనిచేయలేదని యుద్యోగమునుండి తొలగించెను. గణితశాస్త్రమునందు గొప్పప్రావీణ్యము గలదు. ఇతనిసంకల్పము లమోఘములు. మనోదార్ఢ్యము ఉక్కువంటిది. తొందరపడడు. నెమ్మదిగా తనసంకల్పముల నీడేర్చును. ఫ్రెంచిసేనకాతనియందు పితృవాత్సల్యమున్నది. సముద్రములో దూకుమనినను దూకుదురు. జర్మనులను నెమ్మది నెమ్మదిగా ముట్టడించుచు, కాలము తినపడకుండ నుండుటచేత నోడింపగలనను ధైర్యమును గలిగియున్నాడు.

టార్పెడో:— ఉక్కుతో జేయబడిన ఆయుధము. 300 రతుల తుపాకీప్రత్తితోను, నర్ యుతెరిపెళ్లు పదార్థములతోను పొదుగబడును. ఈటార్పెడో 28 హండ్రెడు వెయిట్లు బరువును 24 అడుగుల పొడుగును గలిగియుండునుగాన నది యొక పెద్ద యింజననియే చెప్పనగును. ఇవి పెద్దపెద్ద యుద్ధనావలందును, డిస్ట్రాయరులు క్రూయిజరులు, టార్పెడోబోటులు, సబ్మెరైనుల యందును నుండు టార్పెడో గొట్టములనుండి ప్రయోగింపబడుచుండును. 800 గజములు మొదలు 7000 గజములవఱకివి పోగలవు. 7000 గజములు (సుమారు నాలుగు మయిళ్ళు) పోవుటకు 4 నిమిషములు పట్టును. ప్రయోగింపబడిన నావకుతగులగానే టార్పెడోయొక్క ముక్కు చిలికి లోపలనున్న ప్రత్తికి నిప్పంటించి పిడుగు వలె ప్రేలునట్లు చేయును. ఆదెబ్బకు నావ బ్రద్దలగును.

టిర్ప్ అడ్మిరల్ వాన్:- జర్మనుయుద్ధనౌకాంగ మంత్రి. గతించిన 25 సం. ల నుండియు పెక్కువందల కోట్ల రూపాయలను వ్యయము జేయించి జర్మను నావికా దళమును ఇంగ్లీషువారి దళము తప్ప లోకమునం దద్వితీయముగా జేసెను. సబ్మెరీనులు చేయుచున్న దుష్కృత్యములను ప్రేరేపించుచున్న దీయనయె.

టిర్విట్ కెప్టిన్:— హెలిగోలాండు బైటు యుద్ధములో జర్మనునావలను ముంచిన ఆంగ్లనౌకాధిపతులలో నీయన యొక్కడు.

ట్రీష్కీ:— 19 వ శతాబ్దములో జర్మనుదేశ చరిత్రము అనునొక సుప్రసిద్ధగ్రంథమును వ్రాసి వన్నె కెక్కెను. ఈయనవ్రాతలు జర్మనులలో దేశభక్తి నమితముగా బురికొల్పినవి. 1834 లో బుట్టెను. ఇతడు 1896 లో మృతినొందెను.

డెల్కాసి. ఎం:— ఫ్రాంసునకు యుద్ధాంగమంత్రిగను, అధినివేశ మంత్రిగను నుండెను. 1905న రాజీనామా నొసంగెను. యుద్ధారంభమున విదేశాంగమంత్రిగా నెన్నుకొనబడియెను ఈతడనిన జర్మను ప్రభుత్వము వారికి బహుకంటకము. ఫసోడా సంబంధమున ఇంగ్లీషు వారికిని ఫ్రెంచివారికిని గొప్పతగవును పరిష్కరించి ఆంగ్లో-ఫ్రెంచిమైత్రికి కారకుండయ్యెను.

డైనమైటు బాంబు:— ఒక్కబాంబు 90 రతులుండును. శత్రుసేనల బరిమార్చుటకు, నిర్మాగారముల గూల్చుటకు, సంతెనల ధ్వంసము చేయుటకు, నగరములను నాశము జేయుటకు నివి యుపయోగింపబడును. వైమానికులకు మూడుముప్పులు గలవు. (1) అకస్మాత్తుగా వారివిమానము నిర్మాణలోపమువలన గూలుట. (2) శత్రుఫిరంగులు తగిలి నాశనమగుట (3) విమానములోనున్న తుపాకినుండే ప్రేలి విమానము భస్మమగుట. కాని యీ యుద్ధమందు వైమానికులు చేయుచున్న సాహసకార్యములు వర్ణనాతీతములు.

నికోలస్. గ్రాండ్ డ్యూక్:— రష్యా సర్వసేనాని రుష్యాచక్రవర్తిగారికి జ్ఞాతి. అశ్వసైన్యాధిపతులలో గొప్పప్రఖ్యాతి గలెను. వ్యూహములపన్నుటయందు ద్వితీయుడు. ఇదివఱకు పెక్కు గొప్పసైనికోద్యోగములను జేసెను. ఈయుద్ధములో మిత్రమండలివారి ఆశలన్నియు ఈయనమీఁద గలవు. వయస్సు 58 వత్సరములు

నీట్జే:- జర్మనీలో బుట్టినవారిలో నతిసాహసికుండయిన వ్రాతగాఁడు. ఆధునిక జర్మను విజ్ఞానము లోకమంతటను ప్రసరింపవలయునను సిగ్గుమాలిన తలంపులకును, ప్రయత్నములకును ఈతని వ్రాతలే మూలాధారములు. 1844 లో జన్మించెను. బాన్ విశ్వవిద్యాలయమునందుపాధ్యాయుఁడుగా నుండెను. పుట్టినప్పటి నుండియు నేదో యొకశరీరబాధను తీసికొనుచుండెడివాఁడు. 1900 వ సం॥లో నొక ఉన్మత్తవైద్యాలయమునందు కీర్తిశేషుఁడాయెను.

నౌకాఫిరంగులు:— 16 ఇంచి ఫిరంగులు 22 మైళ్ళు, 15 ఇంచి ఫిరంగులు 15 మొదలు 21 మైళ్ళు 13. 5 ఫిరంగులు 12 మైళ్ళు, 12 ఇంచివి 10 మైళ్ళు, 11 ఇంచివి 10 మైళ్ళు, 9.4 ఫిరంగులు 9 మైళ్ళు, 9.2 ఫిరంగులు 9 మైళ్ళు 8.2 ఇంచివి 8 మైళ్ళు, 7.5 ఇంచివి 7 మైళ్ళు 6 ఇంచివి 6 మైళ్ళు దూరమును పోవును.


నౌకాసేనాధికార పదవులు:— మొదటివానిని 'అడ్మిరల్ ఆవ్ ది ఫ్లీట్' అని పిలిచెదరు. రెండవవాఁడు అడ్మిరల్ ఆతనిక్రిందివాఁడు వైస్ అడ్మిరల్. ఇంతకు తక్కువవాఁడు రేర్ అడ్మిరల్, దీనితరువాతిది కమ్మొడోర్, పిమ్మట కెప్టెన్, కమాండర్, లెఫ్టినెంటు, సబ్ లెఫ్టినెంటు, అను నధికారపు పదవులు గలవు.

పుల్టని జనరలు:— మార్నె యుద్ధమునకుముందు మూడవ ఆర్మీకోరుకు సైన్యాధిపతిగా నియమింపబడెను. ఇచ్చట తనసాహస కార్యములవలన సర్ జాన్ ఫ్రెంచి గారు వ్రాసినట్లు మంచి శక్తివంతుడని ప్రకటింపగలిగెను

ప్రతాపసింగు; మహారాజాసర్:— ఇడారుమహారాజు. యోధపురమునకు రాజప్రతినిధిగా నుండెను. చైనా యుద్ధమునందును, తిరాదండయాత్ర యందును మరియుతర యుద్ధములలోను బోరిన రాజపుత్ర సింహము. 70 ఏండ్లు నిండినను జర్మనీమీద పోరుట తనవిధియని, యనేక కష్టములను గుడుచుచు పశ్చిమ రణరంగమునం దున్నారు.


పింఛనులు:— చచ్చిపోయిన, లేక రోగమువలన గాని దెబ్బలవలనగాని మృతినొందిన నావికుల లేక సైనికుల భార్యలకు వారము 1-కి రూ 5-10-0 లు, వారి మొదటి బిడ్డకు వారము 1-కి రూ 3-12-0 తరువాత నున్న బిడ్డలకు తల 1-కి రూ 1-14-0 లు పింఛనుగా నొసంగబడును. మరీ దారిద్ర్యపు స్థితిలోనున్నచో వృద్ధాప్యవేతన కమిటీవారు సిఫారసు చేసినచో భార్యకు వారము 1-కి రూ 9-6-0 ల వరకు పింఛ నొసంగవచ్చును. ఈపె తిరిగి వేఱొకనిని పెండ్లి చేసికొన్నచో

CARRIED INTO THE OPERATION ROOM



సైనికుడు శస్త్రవైద్యశాలలోనికి కొనిపోబడుట

GIVING HIM MEDECINE



ఔషధము నొసంగబడుట

A WOUNDED SOLDIER CARRIED FROM THE FIELD



గాయపడిన సైనికుడు రణరంగమునుండి రెడ్‌క్రాస్ వారివలన

TAKING HIM TO HIS BED ROOM



పడకవద్ద కాతడు తీసికొనిపోబడుట



NURSING THE INDIANS IN ENGLAND

గాయపడిన హైందవ సైనికులకు పరిచర్యలు చేయుచున్న ఇంగ్లీషు దాదులు

THE KING EXAMINING A WOUNDED INDIAN'S HAND



...పడిన హైందవసైనికుని చేతిని రాజుగారు పరీక్షించుట

THE QUEEN CHATING WITH THE INDIANS



రాణిగారు రోగులగు హైందవసైనికుల కుశలమునరయుట

GERMAN PRISONERS PAYING RESPECTS TO THEIR MAJESTIES




జర్మను ఖయిదీలు వైద్యశాలలో రాజదంపతులను దర్శించుటకయి వచ్చుట

THEIR MAJESTIES' DEPARTURE



శ్రీరాజదంపతులు వెడలి పోవుట

THE INTERIOR OF LADY HARDINGE HOSPITAL.IN.IOMBAY



బొంబాయి లేడీ హార్డింజి ఆసుపత్రిలో పడకలున్న భాగము. రణరంగమునుండి వచ్చిన రోగుల కిచట చికిత్సచేయబడుచున్నది

OPPORTUNE HELP




ఒక రెడ్ క్రాస్ దాయి దెబ్బతిని పడియున్న భటునికి వేళకు సహాయముజేయుట

GERMAN SHELL ON A RED CROSS HOSPITAL



రెడ్ కాస్ వైద్యాలయము మీద జర్మనులొక ఫిరంగిగుండును వేయుట

సైనికులకు పరిచర్యలు జేయుటకయి వెళ్లిన స్త్రీ పురుషు లెంతో ధైర్యవంతులయి యుండవలయును. వారిసేవ యెల్లప్పుడును ప్రాణోపద్రవములతో గూడియున్నట్టిది. గాయపడిన సైనికులను వీరు ఫిరంగిగుండ్లొకప్పుడు మీద పడుచున్నను వెళ్లి తీసికొని వచ్చుచుందురు. వీరు ప్రాణములకు సయితము సరకుజేయక సేవనే దృఢవ్రతముగా నైకొనుట కడుంగడు శ్లాఘనీయముగదా! వైద్యశాలలమీద గాల్చగూడదని నియమములున్నను జర్మనులు లెక్కసేయక ఇట్టి పరిచారకులను, రోగులను ఫిరంగులువేసి చంపుచున్నారు.



THE "EMDEN" DRIVEN ASHORE AND BURNT


జర్మను క్రూయిజరు ఎమ్డెనను ఒడ్డునకు త్రోసి కాల్చి ముంచుట



THE EXPLOITS OF THE "EMDEN"

ఎమ్డెను క్రూయిజరు తిరిగిన త్రోవలు, చేసిన పనులు


SURVIVORS FROM THE "EMDEN"



ఎమ్డెను తిరుగబడుచుండగా బోటెక్కి నావికులు తప్పించుకొనుట

THE GUNS OF THE "SYDNEY" IN ACTION





సిడ్నీ యుద్ధనావనుండి ఎమ్డెనుమీద ఫిరంగులు ప్రయోగింపబడుట

పింఛను ఆపబడునుగాని రెండు సంవత్సరముల పింఛను 585 రూ.లు పెండ్లి కాగానే కట్నముగా గవర్నమెంటు వారివలన నొసంగబడును. ఆపెబిడ్డల కొసంగబడు పింఛను యివ్వబడుచునే యుండును. కుమార్తెల కీ పింఛను 16 సం.ల వయస్సువఱకు, బాలురకు 14 వఱకు మాత్రమే యియ్యబడును. బాలుడు 16-వ యేటవఱకు చదువుకొన దలచెనేని అంతవర కియ్యబడును.

యుద్ధమువలన పూర్తిగా సంగవిహీనులగుచున సోల్జరులు, సెయిలరులకు బ్రహ్మచారులుగా నుండిరేని వారము 1-కి రూ 16-8-0 లు ఉపకారవేతన మొసంగబడును. వీరిలోనే పెండ్లియయి బిడ్డలు లేనివారికి రూ 12-6-0 లు వారమున కీయబడును. బిడ్డలు సయితమున్న వానికి వారము 1-కి రూ 17-4-0 లు యివ్వబడును.

పోపు:—లోకములోనున్న రోమనుక్యాథలిక్కు మతస్థులందరకును నధ్యక్షుడు. పూర్వము యూరపు ఖండమునంతయు నీపోపులు బొటనవ్రేలిమీద త్రిప్పిరి. ఇప్పుడదిపోయినను వారికి చాల ప్రాబల్యము ఈలోకములో కలదు. ఈప్రకృతపు పోపుగారిపేరు పయస్. ఈయుద్ధములో సంధి జేయుంపవలయునని చాల ప్రయత్నములు చేసెనుగాని లాభము లేకపోయినది.

ఫిషర్. లార్డు:—1854 లో ఆంగ్ల నౌకాసేనలో ప్రవేశించెను. క్రిమియనుయుద్ధము, చైనీసు యుద్ధము, అలెగ్జాండ్రియా ముట్టడులలో సముద్ర నౌకాధికారిగా నుండెను. తరువాత ననేకోద్యోగములను జేసి 1904 మొదలు 10 వరకును నౌకాసేన కధ్యక్షుడాయెను. బ్రిటిషు యుద్ధనావల నభివృద్ధికి దెచ్చుటయం దీయన జేసిన కృషి లెస్స. సముద్రయుద్ధానుభవములో నీతనికి మించినవారు లేరు. 74 సంవత్సరములు నిండినను ఈయుద్ధమారంభము కాగానే సముద్రయుద్ధాంగ మంత్రి తరువాత రెండవ యుద్యోగ మొసంగబడెను. ఈయనకును, సముద్రయుద్ధాంగ మంత్రియగు చర్చిలుగారికిని డార్డనెల్సు జలసంధిని బట్టుకొను విషయమయి భేదాభిప్రాయము లంకురించి యిద్దరును వారివారిపదవులకు రాజీనామానిచ్చిరి.

ఫిరంగులు.

ఫీల్డుగన్సు:— ఇవి గుఱ్ఱములవలన లాగబడును. 13¾ రతుల బరువుగల ఫిరంగి గుండ్లు మొదలు 35 రతుల గుండ్లవఱకును 5500 మొదలు 9000 గజముల దూరము ప్రయోగింపబడగలవు. హావిజరులు:—వీటినుండి విడువబడుగుండ్లు ఆకాశము నైపునకు వెళ్ళి, పగిలి, శత్రుసేనలమీద గురియును. ఇందు 300 సీసపు చిన్నగుండ్లుండును. ఈగుండ్లు పైవానికంటె కొంచెము ఎక్కువగా బరువుండును. ఇంతకంటె పెద్ద గుండ్లను ప్రయోగించు ఫిరంగులను హోవి ఆర్టిల్లరీ అని పిలిచెదరు. గుండు బరువు 60 మొదలు 90 రతులు. పోవుదూరము 10,000 గజములు. సీజిఆర్టిల్లరి:—ఈ ఫిరంగులు కోటలను ముట్టడించుటయందుపయోగపడును. వీనినుండి 250 మొదలు 2000 రతులవఱకు బరువుగల గుండ్లు ప్రయోగింపబడుచున్నవి. జర్మనులు లీజి నామూరు ఆంట్వెర్పు కోటలను పట్టుకొనునప్పుడు 880 మొదలు 2000 రతులవఱకు బరువుగల యీ గుండ్ల నుపయోగించి వానిని పట్టుకొనిరి. ఈమధ్య జర్మనులును, ఫ్రాంచివారును ఒక్క టన్ను బరువును 5 అంగుళముల ఎత్తునుగలిగి, 8 మైళ్లు దూరము పోగల గుండ్లను గొప్ప ఫిరంగులనుండి ప్రయోగించిరి. ఈ విచిత్రము లోకము నాశ్చర్యమగ్నమానసము జేసినది. ఇట్టి పెద్ద ఫిరంగులు మోటరు బండ్లమీద నుంచబడి కాల్చబడుచున్నవి. వీటిని రయిలుమీద మోసికొని వచ్చెదరుగాని ఏగుఱ్ఱములును లాగలేవు. మెషీన్ గన్:—ఇది తుపాకులలో బెట్టుతోటాలనే నతిశీఘ్రముగా గాల్చును. ఒకసారి విడువబడిన తోటాల వలన గలుగు చలనము వలననే యితరతోటాలు యంత్రములోని కెక్కునుగాని చేతితో కూర్చవలసిన పనిలేదు. గురి బహుసరిగా నుండును. చేతితో మోసుకొని పోవచ్చును. బహు ప్రాణోపద్రవ కరమగు యంత్రము. నిమిషమునకు 228 తోటాలను విడువగలదు. తుపాకి:—దీనిని ఆధునిక రైఫిల్ అని పిలిచెదరు. ఇంగ్లీషు సైనికుల తుపాకిలోని గుండు 2500 గజములు లేక 1 మైలు, 3 ఫర్లాంగుల,

106 గజముల దూరము పోగలదు. దాని బరువు 8 రతుల 10 ఔన్సులు. పది తోటాల నొక్కపర్యాయ మందెక్కించి యుంచవచ్చును. ఇటువంటి రైఫిలులే యూరపు సేనల కన్నింటికిని గలవు గాని ఒక్కపర్యాయము 5కంటె తోటాలు ఎక్కించుటకు వీలు లేనట్లుగా వారు నిర్మించుకొనిరి. తుపాకి గుండు:—ఇది రాగి, తుత్తునాగములతో చేయబడును. ప్రేల్చబడునప్పుడు రాగి తుపాకి కంటుకొనకుండ పయిభాగము నికెలుతో (మన దేశములోని అణా నాణెము చేయబడు లోహము) గప్పబడును. బ్రిటిషువారి తుపాకిగుండు 1¼ తులము బరువుండును.

ఫ్రెంచి. ఫీల్డుమార్షల్ సర్ జాన్:—వయస్సు యిప్పుడు 62 సంవత్సరములు. మొట్టమొదట నౌకా సేనలో ప్రవేశించి తరువాత అశ్వ సేనోద్యోగిగా జేరెను. బోయరుయుద్ధమునందు జనరలు బుల్లరు క్రిందను, లార్డురాబర్ట్సు క్రిందను బాగుగా సేవజేసి వారి మన్ననలకు పాత్రుడాయెను. 1907-మొదలు 1911 వఱకు సైన్యములో ఇన్‌స్పెక్టరు జనరలు పదవిని నిర్వహించెను. 1913లో ఫీల్డుమార్షలను అత్యున్నత సైనికగౌరవ మొసంగబడెను. ఆధునిక యుద్ధవిధానమును బాగుగా నడపుటయం దీయనతోడివారు ఇంగ్లీషుసేనాధిపతులలో బహుకొద్దిగా గలరు. ఈ యుద్ధమును నతి జాగరూకతతోను, ధైర్యసాహసములతోను నడుపుచున్నాడు.

బికనీరు మహారాజు:—ఆంగ్ల సైన్యమునందు కర్నల్ ఇన్ ఛీఫు పదవియందున్న రాజపుత్ర యోధుడు. యుద్ధభూమిలో బోరి కొంతకాలము స్వదేశమునకు వచ్చియున్నారు. రాజ్యకార్యవేత్త. దేశమును చక్కగా పరిపాలించుటయేగాక శాసనసభను గూడ ప్రజల కొసంగెను. బికనీరులో ఎడారు లుండుటవలన ఒంటెలసేనలు తయారు చేయబడును. వీరి ఒంటెలసేన లిప్పుడు ఈజిప్టు, అరేబియాలలో బోరి వీరికి కీర్తి నార్జించుచున్నవి.

బియాటి. అడ్మిరల్:--1884లో బ్రిటిషునౌకా సేనలో బ్రవేశించెను. నైలునదీ యుద్ధమందు, పీకింగును పట్టుటయందును బోరెను. రెండు పర్యాయములు గాయముల దినెను. 38-వ సంవత్సరము నిండకమునుపే వైస్‌అడ్మిరలు అను గొప్పపదవిని పొందెను. ఇప్పుడు మొదటి బ్రిటిషు స్క్వాడ్రను కధిపతి. హెలీగోలాండు బైటులో అయిదు జర్మను డెస్ట్రాయరులను ముంచి ఘనత కెక్కెను. ఇంగ్లండులో తూర్పుతీరపు పట్టణములను కొన్ని నెలల క్రిందట గాల్చుటకయి వచ్చిన బ్లుచ్చెరను జర్మను బాటిల్ క్రూయిజరును ముంచి, మరిమూడింటికి గొప్పనష్టము కలుగజేసెను. ఈయన పతాకమెరుగు లయన్ యుద్ధనావలోని బాయిలరు శత్రువుల గుండుచే బ్రద్దలగుటవలన మరమ్మతుకయి పంపబడెను. ఈ సముద్రయుద్ధములో జయించుటవలన బియాటీగారి కీర్తి మరింత వృద్ధియయినది.

బెత్మన్ హాల్వెగ్. హర్ వాన్:—జర్మనీ ముఖ్యమంత్రి "సంధులు పనికిమాలిన కాగితపుముక్కలు. మేమాగజాలము. పారిసు పట్టుకొనవలయును. అందుచే లక్సెంబర్గు, బెల్జియముల గుండ సమీపమార్గమున మేము వెళ్లకతీరదు" అని జర్మను పార్లమెంటులో నుడివి జర్మను మర్యాదయందు నమ్మక మంతవఱకును గల వారి భ్రాంతిని పోగదోలెను.

బోనర్ లా:—కన్సరు వేటివుల నాయకుడు. అన్నికక్షులవారును మంత్రులుగా నియమింపబడిన తరువాత అధినివేశమంత్రిత్వ మొసంగబడెను. మంచివక్త. ముఖ్యమంత్రి కావలసినట్టివాడు.

మందుగుండుసామాను:—ఒక్కసైనికునికి 120 తూటాలును అశ్వసైనికునికి 100 ను ముందుగా ఇచ్చి యుద్ధములోని కంపుదురు. ఒక యంత్రఫిరంగికి 21,000 మొదలు,30,000 వఱకు సాధారణమయినతూటాలుతీసికొనిపోబడును. హావిజర్ పెద్దఫిరంగులకు 100 రతుల షెల్లులు 50 గొంపోబడుచుండును. యుద్ధభూమికి వెనుక సప్లయిచేయుట కనేక డిపోలుండును. ఈ డిపోలనుండి మందుగుండ్లు, శరీరములో రక్తమెట్లు ప్రవహించుచుండునో ఆవిధముగా నిరంతరము బంపబడుచుండును. ఫిరంగులు:--అనేక రకములవి. అన్ని రకముల ఫిరంగులును

ఆస్ట్రియాకు 2500, బెల్జియమునకు 204, ఫ్రాన్సుకు 4200, గ్రేటుబ్రిటను ఇండియాకలిపి 1070, జర్మనీ 5500, ఇటలీ 2200, రష్యా 6000, సర్వియ 500, టర్కీ 600, జపానుకు 2000 లును గలవు. యుద్ధారంభమునుండి ఈ సంఖ్య విశేషము పెరిగియున్నది.

మర్రే. జనరలు:—సర్ జాన్ ఫ్రెంచిగారి సహోద్యోగులలో నధ్యక్షుడు. జూలు యుద్ధమునందు బోరెను. దక్షిణాఫ్రికా యుద్ధములో అపాయకరమగు గాయములను దినెను. ఎడతెగక యెల్లప్పుడు పరిశ్రమ జేయుచుండును

మాడన్. అడ్మిరల్:—అడ్మిరల్ జెల్లికోగారి సహోద్యోగులలో ప్రథముడు. ఆయన బావమరిది. 1882 ఈజిప్టుయుద్ధమం దుండెను. 1905 లో నేవల్ అసిస్టెంటు కంట్రోలరుపనిని జేసెను. ఇంక చాలగొప్ప పనుల నిర్వహించెను.

మాంటినీగ్రోరాజు:—74 సంవత్సరముల వయస్సుగల సుప్రసిద్ధరాజు. యూరపులోని రాజులకందరి కంటె తక్కువభూమికలదు కాని పరాక్రమవంతుడు. తుర్కీని బాల్కనుయుద్ధములో నోడించినవారిలోనొకడు. అప్పుడు రాజ్యమును వృద్ధి జేసికొనెను. ఇప్పుడు ఆస్ట్రియామీద యుద్ధమునకు దిగెను. కవి. తనప్రజలకు కీర్తనలను పాడుటకయి వ్రాసిపెట్టుచుండును. సాధారణమయిన గుఱ్ఱము నెక్కి అనేక చోటుల సంచారము సామాన్యపౌరునివలె జేయుచుండును. ఈయన కుమార్తె ఎలేనా రాణీమారి ఇటలీరాజును పెండ్లాడినది.

మారిస్.ప్రిన్సు:—జార్జిచక్రవర్తిగారికిదాయాది. 23 సంవత్సరముల వయస్సు. కింగ్సురాయిల్ రైఫిల్సు కోరులో లెఫటినెంటుగానుండి గాయములుతిని మృతినొందెను.

మూర్. రేర్ అడ్మిరలు:—ఇప్పుడు మూడవ సముద్రప్రభువు. ఈజిప్టు సముద్రయుద్ధమునందు కొలువు చేసెను. 1907లో నేవలు అసిస్టెంటు పదవిని, 1908లో ఛీఫ్ ఆఫ్ ది స్టాఫ్‌పదవిని నిర్వర్తించెను. వయసు 63 సంవత్సరములు.

మూపూరప్ప. రాయ బహదూర్:—మదరాసు దక్షిణమహారాష్ట్ర ఇనుపదారి ఏజెంటుగారికి పర్సనల్ అసిస్టెంటు. ఈగొప్పపదవి లభించిన రెండవ హైందవుడీయన.

మోనిటరులు:—లోతులేని నీటిలో ఒడ్డుకుసామీప్యముగా ప్రయాణముజేయుచుండు ఒకతరగతి గన్ బోటుయుద్ధనావలు. వీటి బరువు స్వల్పముగా నుండును. నీనిలోని 6 ఇంచి ఫిరంగులనుండి 100 రతులగుండును 5 మైళ్లదూరమునకు వేయవచ్చును. ఇంగ్లీషువారి సెవరన్, మెర్సి, హంబరనుమోనిటరులు బెల్జియము తీరము జేరకుండ జర్మనులమీద గాల్చి వారికి జాల నష్టమును గలిగించెను.

మోల్కి. జనరలు వాన్:—జర్మను జనరలు స్టాఫకు ముఖ్యుడు. 1870 లో ఫ్రెంచివారి నోడించిన జనరలు మోల్కికి సోదర కుమారుడు.

యుద్ధనిధులు:—ఈయుద్ధమువలన నష్టమును బొందుచున్నవారి సహాయార్థమయి అనేకనిధులు స్థాపింపబడినవి. ఈనిధుల కన్నిటికిని ప్రజలే ధనసహాయమును చందాలమూలకముగా జేయుచున్నారు. అందులో నీ క్రిందివి కొన్ని. (1) యువరాజుగారి యుద్ధనిధి. దీనికింతవరకు వసూలయినసొమ్ము $4\frac{1}{2}$ కోట్ల రూపాయలు భర్తలుపోయిన భార్యలకు, అనాధలయిన బిడ్డలకు, కుమారులు పోయిన తల్లితండ్రులకు, సైనికులమీద నాధారపడియున్న సామీప్యబంధువులకు ఈసొమ్ము వినియోగింపబడును. (2) మేరిరాణిగారి కుట్టుపని సమ్మేళనము. ఇందలి స్త్రీలు సైనికులకు నావికులకు వారువదలివెళ్లిన సంసారములకు గుడ్డలనుకుట్టి ఉచితముగా నొసంగుదురు. (3) బ్రిటిషు రెడ్‌క్రాసు సొసయిటి. రణరంగమున దెబ్బలుతినినవారికి సమస్త యుపచారములను చేయుదురు. వీరివలన ననేకవైద్యశాలలు పోషింపబడుచున్నవి. (4) బెల్జియము సహాయనిధి. ఆదేశపు దిక్కుమాలిన ప్రజలకు సహాయముజేయునది. (5) సర్వియను సహాయనిధియునిట్టిదియే (6) మేరీ రాణీమారినిధి. ఇదిక్రిస్‌మస్ బహుమానములను సైని

కులకును, నావికులకును గతడిసెంబరు నెలలో పంపుటకై స్థాపింపబడినది. ఈ రాకుమారి వీరందరికిని మిఠాయిలను. పాలడబ్బాలను, పొగాకును, కొన్ని గుడ్డలను క్రిస్మస్ పండుగరోజుకు పంపెను. (7) ఇండియను సోల్జరుల ఫండు. ఇది భారత సైనికులకు ఆపరదేశమందు కావలసిన యుపకరణములను తినుబండారములను పంపుటకయి స్థాపింపబడినది. (8) ఇంపీరియల్ రిలీఫ్ ఫండు. ఇది ఇండియానుండి వెళ్లిన సైనికుల సంసారపోషణమునకయి రాజప్రతినిధి హార్డింజి ప్రభువువలన స్థాపింపబడెను. దీనికి మహారాజులు మొదలు పేదకాపులవరకును చేతనయిన సహాయము జేసిరి. సుమారొక కోటి రూపాయలవరకును ఈనిధికి సొమ్ము పోగయినది.

యువరాజు. జర్మను:—1882 లో జన్మించెను. ఫుట్‌గార్డ్సులో లెఫ్టినెంటుగా నుండెను. బాన్ విశ్వవిద్యాలయము నందభ్యసించెను. 1910 లో హిందూ దేశమును జూచివెళ్ళెను. ఈప్రయాణములను గురించి యొకపుస్తకమును సొంతము వ్రాసెను. ప్యారిసుపట్టు కొనుటకయి ఈయుద్ధములో బంపబడినసేన కధ్యక్షుడుగానుండెనుగాని సంకల్పము నెరవేరలేదు. ఈయుద్ధములో నంత గొప్పగా పేరుకీర్తి వహించినట్లులేదు. ఇప్పుడు తూర్పురంగమున రష్యాపై పోరుచున్న సైన్యమున కధిపతిగా నున్నాడని వినికిడి కలదు.

రాలిన్సన్. జనరలు:—బర్మా, సూడాన్, దక్షిణాఫ్రికాలలో కొలువుచేసెను. ఇంగ్లండులో సేనానివాసములగు ఆల్డరుషాటు, సాలిస్‌బరీ మైదానములలో సైన్యాధికారిగానుండెను. 1887లో ఇండియా సర్వసేనాధిపతియగు సర్ ఫ్రెడరిక్ రాబర్ట్సుగారికి సహోద్యోగి. ఈయుద్ధములో 1915 మార్చి 9 వ తేదిన న్యూషాపెలులో జర్మనులను తన నాలుగవ సైన్యముతో తాకి వారి నాప్రదేశమును విడిచి పోవునట్లు చేసెను.

రాయలు ఇంజనీయరు పటాలములు:--- ఇందు 10,000 సైనికులు, (సాపర్సు, మైనర్సు) 1000 ఆఫీసరులు గ్రేటుబ్రిటనునకు గలరు. వీరు చేయవలసినపని యుద్ధభూమిలో కందకములు వగయిరాలను త్రవ్వి దానినిపోరు సలుపుటకయి సిద్ధముగా నుంచుట. నదులు వగయిరాలుదాటుటకయి వంతెనలుతాత్కాలముకట్టుట, చెట్లను నరుకుట, టెలిగ్రాపుతీగెలను, టెలిఫోనులను భూమిలో నెలకొలుపుట, తదితర యింజనీయరింగుపనులను జేయుట. ముందుగా వీరువెళ్ళి పనిజేయవలసిన వారగుటచే వీరిజీవిత మెల్లప్పుడుగొప్ప యుపద్రవములతో గూడుకొని యుండును.

రుష్యాచక్రవర్తి:---1868 మే6వ తేదిజన్మించెను. జార్జిచక్రవర్తిగారి తల్లి ఈయనతల్లి అక్కచెల్లెండ్రు. నిరంకుశాధికారియయినను ఈయుద్ధముచే ప్రజలకభేద్యమగు ప్రేమాబాధములచే బాధింపబడియున్నారు. వారికి రాజ్యపాలనమందు నూతనాను భోగముల గల్పించెను. రణరంగమునకు స్వాంతగా వెళ్ళుచుండును. సారాయి అమ్మకమును దేశములో నాపి 100 కోట్ల రూపాయలకు పయిగా రాజాదాయమును పోగొట్టెను. ఈయొక్క సంస్కరణమాయనకీర్తి నెల్లకాలములకును వ్యాపింపజేయగలదు. ఈయన భార్యయు, ప్రథమపుత్రికయు, రుష్యాపటాలములలో గౌరవోద్యోగులగుటచే యోధవేషములను పటములలో ధరించియున్నారు.

రెన్నెన్‌కాంఫ్. జనరలు:—జనరలు కురుపాట్కినుక్రింద జపానువారిమీద రష్యాజపాను యుద్ధములో బోరెను. అశ్వసేనాధిపత్యమునందు గొప్పనిపుణుడని ప్రతీతికలదు. యుద్ధారంభమున తూర్పుప్రష్యాలో ప్రవేశించి జర్మనులను గూంబెన్నెన్‌వద్ద నోడించెను. కాని తరువాత జనరలు హిండెనుబర్గుచే పూర్తిగా నోడింపబడి తరిమివేయబడెను.

రెడ్మాండు. జాన్:—ఐరిషు జాతీయ నాయకుడు. అత్యంత దేశభక్తుడు. ఐర్లండుకు స్వపరిపాలనము నొసంగు శాసనమును జేయించెను. ఆ శాసనము యుద్ధానంతరమున నాచరణములోనికి దేబడును. యుద్ధమారంభమయిన పిమ్మట ఐర్లండు దేశమంతటను దిరిగి ఉపన్యాసములిచ్చి, అనేక వేలమంది స్వదేశీయులను యుద్ధమునకు సిద్ధము జేయించి పంపెను. వారయిర్లండుకు శాశ్వత కీర్తి నార్జించుచున్నారు.

లక్సెంబర్గు రాష్ట్రము:—ఫ్రాంసు బెల్జియము, జర్మనీలకు మధ్యనున్న యొక చిన్నరాష్ట్రము. వైశాల్యము 1000 మైళ్లు. జనసంఖ్య 2½ లక్షలు. పార్లమెంటు కలదు. పాలకురాలు గ్రాండ్ డచెస్ మేరీ అనునామె. జర్మనులు ఫ్రాంసుపయిన పడుటకయి సంధుల నుల్లంఘించి ఈరాష్ట్రమును ప్రవేశించిరి. ఆదివారము ఆగష్టు రెండవ తేదిన ఈరాష్ట్రములో బ్రవేశించుచున్న జర్మను సైన్యము నెదుటతనమోటారుబండి నెక్కి రావలదని ఈమె అడ్డముగా నిలిచెను. పిస్తోలుతో జర్మనులీమెను చంప బోయిరి. ఇది అక్రమమని ఈమె కెయిజరుగారికి తెలియ జేసెను. ఈమె మొరల నెవరును వినినది లేదు. జర్మనీకి ఖయిదీగా తీసికొని పోబడినదను వదంతి గలదు. ఈ రాష్ట్రమునంతయు జర్మనులు బెల్జియమును వశము చేసికొనినట్లు వశము చేసికొని యేలుచున్నారు.

లాయడ్ జార్జిగారు—1890లో పార్లమెంటులో బ్రవేశించెను. సొలిసిటరుగా జీవిత మారంభించెను. సంగ్రామప్రసంగములయందు పెట్టినది పేరు. కోశాధ్యక్షుడుగా నుండి, ఇప్పుడు యుద్ధపరికరముల మంత్రిగా నియోజింపబడెను. మహాసక్తి. వృద్ధాప్య వేతనముల నింగ్లండులోని బీదల కిప్పించెను. జబ్బుపడిన పనివాండ్ర కును, అవయవములు కర్మాగారములలో పోయినవారికిని ఉపకారవేతనము లిచ్చుపద్ధతిని ఆచరణములోనికి దెచ్చెను. ఈయన కుమారు లిద్దరు యుద్ధభూమిలో నున్నారు.

లూసిటానియా:—32,500 టన్నుల బరువుగల వర్తక నావ. దీనివంటి నావలు లోకములోనయిదారు కంటె నెక్కువ లేవు. నిర్మించుటకయినవ్రయము 1కోటి 85½ లక్షల రూపాయలు. మే 7 వ తేదీన ఐర్లండు తీరమునకు 20 మైళ్ల దూరములో నుండగా జర్మను సబ్మెరయిను టార్పెడో వేసి ముంచెను. ఇందు 1959 మంది ప్రయాణికు లుండిరి. 900 మంది రక్షింపబడిరి. మిగిలినవారు మరణించిరి.

లేమన్. జనరలు:—లీజుకోటల ననేకదినములు జర్మనుల వశము కాకుండ జేసి లోకప్రసిద్ధినొందిన సేనానాయకుడు. నగరము శత్రువుల వశమయినపిమ్మట లోసింస్ కోటలోనికి వెళ్లి ఫ్రెంచివారి సహాయము వచ్చునేమో యను ఆశతో చాలరోజులు పోరాడెను. జర్మను లాకోటను పిండిపిండిజేసి ఈకోటను వశముచేసికొనినప్పుడు కోటకప్పు కూలుటవలనకాళ్లకు దెబ్బతగిలి స్మారకముతప్పి పడియుండెను. తరువాత జర్మను జనరలువచ్చుకు తీసికొనిపోగా లొంగిపోతినని సూచించుట కాతనికి తనఖడ్గము నందించెను. ఆయన విశాలహృదయముతో "నీవే ఉంచుకొనుము. నీ ఖడ్గము సైనికమర్యాదల నుల్లంఘించియుండలేదు." అని యనెనట. లేమన్‌గా రిప్పుడు జర్మనీలో ఖయిదీగా నున్నారు.

వాండరుగోల్జు. ఫీల్డుమార్షాల్:— జర్మనుసేనలో గొప్ప నాయకుడు. బెల్జియముకు గవర్నరు జనరలుగా నియోగింపబడెను. కాని యిప్పుడు కాన్‌స్టాంటు నోపిలులో తురుష్కసైన్యముల కధిపతిగానుండి యుద్ధమును నడపుచున్నాడు. డార్డెనల్సు జలసంధి కిరుప్రక్కలనున్న కోటల నెంతో గట్టిపరచెను.

విక్టోరియా క్రాస్:—క్రిమియను యుద్ధమయిన తరువాత 1850 సం.లో నీపతక మేర్పడుచబడెను. అద్భుత ధైర్యకార్యములకు మాత్రమే సత్కృతుగా సైనికులకు నావికులకు ఒసంగబడుచుండును. బ్రాంజులోహముతో చేయబడును. విక్టోరియా క్రాసు సంపాదించిన వాడు బ్రిటిషు సామ్రాజ్యమునందంతటను గౌరవింపబడు చుండును.

వియోగవేతనము:—భర్తలు సేనలోగాని నావలలోగాని యుద్ధము జేయుచున్నంతకాలమును వారికొసంగబడు జీతములుకాక భార్యలకు వారము 1కి బ్రిటనులో రు.9-6-0లు వేతన మొసంగబడును. ఇందులో రు. 2-10-0 లు మాత్రము సైనికుని జీతమునుండి తీసి యియ్యబడును. నలుగురుబిడ్డలవరకు బిడ్డ 1 కి రు. 1-14-0 లును, అటుపయిననున్న బిడ్డలకు రు 1-8-0 లును వారమున కొసంగబడును.

వియాలి, అడ్మిరలు:—ఇటలీవారి యుద్ధ నౌకాశాఖాధ్యక్షుడు. ఈయుద్ధములో ఆస్ట్రియావారి యుద్ధ

నౌకలు నిర్మించు ప్రదేశము నప్పుడే పట్టుకొని, 14 అన్ని రకముల యుద్ధనావలను ఇటలీకి దీసికొని, పోయెను.

విమానములందుండు ఆయుధములు:---ఉక్కుటమ్ములు:—ఒక్కఅమ్ము 2½ తులముల బరు వుండును. 1000 అమ్ముల నొక్క పెట్టెలో పెట్టి శత్రుసైన్యముల మీఁద ఫ్రెంచి వైమానికులు చల్లుచుందురు. భూమి మీఁదికి వచ్చునప్పు డొక్కొక బాణము 100 రతుల బలముతో వచ్చి స్వారిని, గుఱ్ఱమునుగూడ చీల్చుకొని పోవును. ఇట్టిపెట్టె లనేకములు ప్రతివైమానికుడును గొంపోవుచుండును.

సబ్మెరయినులు:— మొట్టమొదటి సబ్మెరయిను ఇంగ్లీషువారివలన1901-వసం.నవంబరు 2వ తేదినిర్మింపబడెను. మొట్టమొదట వీని శక్తినిగురించి చాలమంది కనుమానములు కలిగినను ఈ యుద్ధములో సబ్మెరయినులు చేయుచున్న ఘోరకార్యములవలన అట్టి అనుమానము లన్నియు అంతరించినవి. ఇది ఉక్కుతో చేయబడి పొగచుట్ట ఆకారమును గలిగియుండును. నీటిలోనికి మునుగుటకయి బోటులోపల నున్న తలుపులను తెరచెదరు. అప్పుడు నీరు కొన్ని తటాకములలో నిండును. అంతట పడవ మునుగును. నీటిని పదినిమిషములలో పారబోయగల సాధనమువలన తేలికగా కావలసివచ్చి నప్పుడు బోటు సముద్రముపయికి వచ్చును. కెరోసినాయలు మండుటవలన సబ్మెరయినులు నడుపబడుచున్నవి. కాని బొగ్గువలనగాదు. నీటిలో మునిగి యున్నప్పుడిందుండు విద్యుచ్ఛక్తి యింజను పనిచేయును. సబ్మెరయినులలోని కెరోసినాయలు చెరువులు నిండి యుండెనేని మూడువేలమైళ్లు గంటకు 21మైళ్ళ చొప్పున ప్రయాణముజేసి రాగలవు. వీనిలో నీటిబరువు 2000 టన్నులుండును. సుమారు నలువదిమంది మనుష్యులకు పీల్చుటకయి కావలసిన గాలి కొన్నిగదులలో వత్తియుంచబడును. కాన వారికి నిర్మలవాయువు లేదను భయములేదు. ఈబోటులకు కోనింగు టవరను శిఖరముండును. అది యొక తెరచాప కొయ్యవలె నీటి పైభాగమున నెల్లప్పుడును కనబడుచుండును. దీనిలోనే పెరిస్కోప్ అను ఒక యంత్రము కలదు. ఈ పెరిస్కోపు సులోచనములవంటిది. నీటి పైభాగమునం దేమి జరుగుచున్నదియు దీనివలన బోటులోనివారు తెలిసికొనుచుందురు. ఒకవేళ పూర్తిగా శత్రువులకు కనపడగూడదనినచో శిఖరమునుగూడ నీళ్ళలో ముంచవలయును. అప్పుడు సబ్మెరయిను కన్నులు మూసికొనిపోవు మనుజునివలెనే సముద్రములోపల నడవవలయును. వీనియందు 6 టార్పెడోగొట్టము లుండును. ఆగొట్టములనుండియే టార్పెడో శత్రునావపయిని ప్రయోగింపబడును. ఒక్క టార్పెడోవిలువ 1 లక్ష రూపాయలుమొదలు 1 లక్ష 50 వేల రూపాయలవర కుండునట. 12 రతుల గుండును ప్రయోగింపగల నాలుగు ఫిరంగులును వీనియందుండును.

సాంసనోఫ.జనరలు:—అగస్టు 1914లో తూర్పు ప్రష్యాపైన వెడలిన జనరలు రెన్నెన్ కాంపుగారికి చాల సాయము జేసెను. ఇంతకుముందు రష్యా జపాను యుద్ధములో కీర్తిగడించినవాడు. టానెన్‌బర్గువద్ద జరిగిన ఘోరయుద్ధములో మృతినొందిన రష్యను జనరలులు ముగ్గురిలో నొక్కడు.

సాలాంద్ర. సినర్:—ఇటలీకి ముఖ్య మంత్రి. పోపు మొదలగు మతాధిపతులును మరి యితర గొప్పవారును యుద్ధము వల దని తమశక్తి కొలఁది నివారించినను, లెక్కసేయక ఇటలీనుండి యిదివఱకు ఆస్ట్రియా యపహరించిన రాష్ట్రములను తిరిగి సంపాదించి ఇటలీకి శాశ్వతకీర్తి నార్జించుటకయి యుద్ధములోనికి దిగెను. ప్రజల కాతనియందు గౌరవము మెండు.

స్మిత్ డోరియన్. జనరలు:—వయస్సు 56 వత్సరములు. తన జీవితకాలములో నిప్పటికి పది యుద్ధములలోనయిన బోరిన రణవీరుడు. దక్షిణాఫ్రికా యుద్ధములో ప్రసిద్ధివడసెను. మాన్సునుండి ఇంగ్లీషుసేనను ఈ యుద్ధములో హతముగాకుండ బహు తెలివితేటలతో రక్షించి మార్నేవరకును తీసికొనిపోయిన ధీరుడు. ఇంగ్లీషువారి రెండవసేన కధ్యక్షుడు.

సింగ్టా:—1898 లో ఇద్దరు జర్మనుమిషనరీలను చైనావారు చంపినారను మిషమీద వారితావునుండి జర్మనీవారు 117 చతురపుమైళ్ళభూమి నపహరించిరి. అదియే కియోఛాజిల్లా. దానికి ముఖ్య రేవుపట్టణము సింగ్టా. దీనిని జర్మనులు బహు దిట్టముగా బలపఱచి యుద్ధనావల కునికిపట్టుగా పసిఫిక్ సముద్రములో జేసిరి. చేపలగ్రామమునుండి ఐశ్వర్యవంతమయిన రేవుపట్టణముగా మారెను. చక్కని భవనములును, బాటలును గలవు.

సైనికోద్యోగ చిహ్నములు:— ఈ చిహ్నములను కోటుకు చేతులవద్దగాని, భుజమువద్దగాని, వక్షస్థలమునగాని ధరించెదరు. సెకండు లెఫ్టినెంటుకు 1 నక్షత్రము, లెఫ్టినెంటుకు రెండు నక్షత్రములు, కెప్టనుకు మూడు, మేజరుకు కిరీటము, లెఫ్టినెంటు కర్నలుకు 1 కిరీటము 1 నక్షత్రము, కర్నలుకు 1 కిరీటము రెండు నక్షత్రములు, బ్రిగేడియరు జనరలుకు వక్షస్థలమున అడ్డముగా దాటునట్టి ఖడ్గములు, మేజరు జనరలుకు ఖడ్గములు, నక్షత్రము, శంగోలును, లెఫ్టినెంటు జనరలుకు పైవన్నియు పయిగా నొక కిరీటము, జనరలుకు లెఫ్టినెంటు జనరలుకున్నవి గాక పయిన నొక నక్షత్రము, ఫీల్డు మార్షలుకు అడ్డ శంగోలులు, కిరీటము, పతకముల మాల యుండును.

ష్రాప్‌నెల్:—ఇది షెల్లు మోస్తరుగానే యుండును గాని పైకప్పు బహుపలచగానుండి ఎక్కువ సీసపుగుండ్లు పోయుటకు వీలుండును. బ్రిటిషు ష్రాప్‌నెలులో 375 గుండ్లుండును. గురికి కొంచెము దూరముండగా భగ్గున బ్రద్దలయి గుండ్లను నానాముఖముల చల్లును. మనుష్యులను చంపుటయందు ష్రాప్‌నెలు బహు ప్రయోజనకారిగాని యిండ్లకట్టి యపాయమును గలుగ జేయజాలదు.

షెల్లుపిస్టలు:—జెప్పెలిను మోడలపయి ప్రయోగించుటకు నిర్మింపబడినవి. ఒక్కగుండు వీనినుండి జెప్పెలినుకు దగిలినయెడల నది నిరర్థకమగును.

షెల్లు:—ఇది విచ్ఛయిటుతో గాని తుపాకిమందుతో గాని చేయబడును. 10 రతులషెల్లుమొదలు 1టన్ను బరువుగల షెల్లువఱకును ఫిరంగులనుండి ప్రయోగింపవచ్చును. ఈ షెల్లులు విడువబడిన పిమ్మట భూమిమీదపడి ఆదెబ్బకు బ్రద్దలయి లోపల 100 మొదలు 1000 వఱకుండు సీసపుగుండ్లను శత్రువులమీదను, గుఱ్ఱముల మీదను వెదజల్లి చంపివేయును. పెద్దషెల్లులు ఇండ్లను ధ్వంసముచేయగలవు. రెండవ రకపు షెల్లులు ఫిరంగి నుండి విడువబడగానే వానికొకప్రక్కనుండు దారము నకు నిప్పంటుకొనును. ఆనిప్పు అర సెకండులోనో, ఒక సెకండులోనో, లేక కొన్ని సెకండులలోనో షెల్లులో ప్రవేశించి దానిని బ్రద్దలగునట్లు చేయును.

హాలండు రాణి:— ఈమె పేరు విల్హెల్మినియా. ప్రిన్సు హెన్రీని పెండ్లియాడెను. హాలండు, జర్మనీకి సామీప్యమున నుండుట చేత ఎప్పుడేమి మూడునోయని సైన్యమును, యుద్ధనౌకలను సిద్ధముజేసికొని యున్నది.

హాల్డేను ప్రభువు:—బ్రిటిషు యుద్ధాంగమంత్రిగా 6 సం. లుండి ఈ యుద్ధమునకు సేనను బాగుగా తఱిఫీయతు చేయించెను. జర్మను భాషలో గొప్పగా పరిశ్రమ జేసిన పండితుడు. తత్వశాస్త్రమునందు పేరు పొందిన వేత్త. మూడు సంవత్సరము లార్డు ఛాంసెల్లరు (ప్రీవీకౌన్సిలులో మొదటి న్యాయాధిపతి) పనిని జేసెను. ఇప్పుడు మంత్రులలో మార్పు జరుగుటవలన నా పనిని మానుకొనెను.

హార్కోర్టు లూయి:—ఈయన తండ్రి గ్లాడ్‌స్టన్‌గారి కాలమందు మంత్రిగా నుండెను. ఈయనయు లిబరలు ప్రభుత్వములో బ్రిటిషు అధినివేశములకు మంత్రిగా నుండెను. ఇప్పుడన్ని కక్షులవారును మంత్రులగుటవలన నీయన తన యుద్యోగమును బోనర్‌లాగారి కొప్పజెప్పెను.

హామిల్టను. జనరలు సర్ ఐయన్:—ఆఫ్ఘను యుద్ధము, బోయరు యుద్ధము, చిత్రల్ దండ యాత్రలలో నుండెను. సైనిక వ్యవహారములను గురించి ఉత్తమ గ్రంథములను వ్రాసెను. ఇప్పుడు డార్డెనెల్సు జల

సంధి కోటలపయికి పంపబడిన మిత్రమండలి సేన కధ్యక్షుడు. కాన్‌స్టాంటినోపు లీయన చేతిలో బడవలసి యున్నదట.

హిండెన్‌బర్గు. ఫీల్డుమార్షాల్:— 1870 లో ఫ్రెంచివారితో బోరిన సైనికులలో నొక్కడు. యుద్ధారంభమున నుపకారవేతనమును గైకొనుచుండెను. కెయిజరుగారు రష్యా నోడించు పనిని బెట్టి తూర్పు సేన కధ్యక్షునిగా జేసెను. టన్నెంబర్గు నద్ద జనరలు రెన్నెన్‌కేంఫు నోడించెను. రష్యను సేనలను తూర్పు పరిష్యాలో నోడింప జేసి సరస్సులలోనికి త్రోసెను. పోలండులో రష్యనులపయి కురికి వార్సాను పట్టుకొను నంత విజయమును పొందెను. రష్యనులను విస్చులా వార్టా ప్రాంతములందును తరిమివేసెను. కాని రష్యను లీతని సైన్యమును రెండుగా జీల్చి చాలభాగమును నాశము జేసిరి. ఈతడు తూర్పు రంగమున పొందిన జయములతో జర్మనీ దేశమాతయు ప్రతిధ్వనించుచున్నది. ఈతనిని దేవతగా ప్రజలు పూజించుచున్నారు. హిండెన్‌బర్గుగారి నభినందించుచు పంపబడిన తంత్రి వార్తలను నందజేయుటకయి టెలిగ్రాఫు శాఖ వారికి శక్తి లేక పోయినదట.

హేగ్. సర్ డౌగ్లస్:—ఫ్రాంసులో ఇంగ్లీషు వారి మొదటి సైన్యమున కధిపతి. ఏన్ యుద్ధములో బ్రిటిషుసేన నతిసాహస పరాక్రమములతో బోరించెను. ఈయుద్ధమును నడపుచున్న బ్రిటిషుజనరలులలో సర్‌జాన్ ఫ్రెంచిగారంతవాడు. ఇంతకుముందు సూడన్, బోయరు యుద్ధములలో పోరు సలిపెను. ఇండియాలో సర్వ సేనాధిపతి యుద్యోగమును మూడేండ్లు జేసెను. యుద్ధారంభమునకు బూర్వము ఆల్డరుషాటులోని సేనల కధిపతిగానుండెను. ఈయనస్కాట్లండువాసి.

హైందవ మహారాజులు:—70 సం.ల వయస్సుగల సర్ ప్రతాపసింగు, అతని అన్న కొడుకు 16 సం. ల ప్రాయమున్న జాదుపూరు మహారాజు, బికనీరు, జాంనగరము, ఇడన్ మహారాజులును మరికొంత మంది యు శత్రువులతో బోరుటకు వెళ్లిరి.

హైందవ సేన:— పదాతులు 138 బటాలియనులు, 40 రెజిమెంటులు, సాపర్సు మైనర్సు 27 కంపెనీలు, పర్వత బేటరీలు 12 ను గలవు. మొత్తపు సంఖ్య 1,59,000 మంది సైనికులు. రిజర్వులో నుండువారు 35,000. పదాతులకు జీతము నెల 1-కి 11 రూపాయలు. ఈ జీతముతో పొట్టబోసికొని కొన్ని సైనిక యుడుపులనుగూడ కొనవలయును. సాధారణముగా 32 సంవత్సరములు వీరు కొలువుచేసి పింఛను పుచ్చుకొనెదరు. గుఱ్ఱమును స్వంతముగా దెచ్చుకొని దానిని పోషించుకొనుచుండు రౌతునకు నెల 1-కి 35 రూపాయలు జీతమొసంగబడును. గుఱ్ఱము లేనివానికి 13½ రూప్యములు.

టర్కీ రాజ్యము

ఈ రాజ్యముయొక్క ప్రాచీనచరిత్ర మత్యుత్కృష్టమైనది. సర్వియా మాంటినీగ్రో అస్ట్రియాల చరిత్రములను పఠించినవారికిది స్పష్టము కాఁగలదు. దీనికి సంబంధించినది యూరపులోని టర్కీ మాత్రమె కాదు; ఆసియాలోని టర్కీయు, ఆఫ్రికాలోని ట్రిపోలీ బార్కాలును కూడ దీనికి చెందియుండినవియే. యూరపులోని టర్కీలో బాల్కను ద్వీపకల్ప మంతయు చేరియుండెడిది. ఏషియాలోని టర్కీలో అరేబియా, ఆర్మీనియా, ఏషియామైనరు, పెలస్టయినును, సిరియాలు చేరియున్నవి. 1898-వ సం. లో వీరికి చెందియుండిన క్రీటునకు గ్రేటుబ్రిటను ఫ్రాన్సు ఇటలీ రష్యాల యాజమాన్యముక్రిందను, టర్కీవారి నామమాత్రపు టధికారముక్రిందను స్వాతంత్ర్య మీయఁబడెను. ఈ రాష్ట్రివాసులలో పెక్కండ్రు బలిష్ఠులును స్వమతస్థులును స్వతస్సిద్ధశూరులును నగువారు ఏషియామైనరులోఁ గలరు. వీరు సంఖ్య కనేక లక్షలుండి, తక్కిన తుర్కీ రాష్ట్రప్రజలలో ప్రతి జాతివారికంటెను మొత్తముకంటెను నెక్కుడుగఁ గలరు. సామాస్ సైప్రస్ నివాసులవలెఁ గాక, వీరు స్వయముగా తుర్కీ ప్రభుత్వము (పోర్టీ) క్రింది పరిపాలనలో నున్నవారు. దీని ప్రాంతములందు ఎజ్జిసముద్రము పరిసిస్ సింగశాఖ గలవు. ఈజిప్టు నామమాత్రమున టర్కీప్రభుత్వమునకు చేరినదయినను 1841-వ సం. నుండియు స్వతంత్రముగనే యుండి తుదకు 1881-వ సంవత్సరములో బ్రిటీషువారి యధినివేశ మయినది.



సూయజుకాలువను గాపాడుచున్న మిత్రమండలివారి సైనికుడు

1912-13-వ సం. లో జరగిన టర్కీ బాల్కను యుద్ధములో యూరపులోని భాగము చాలవఱకంతరించినది. ప్రస్తుతపు యూరోపియను టర్కీక్రింద యేజియన్ సముద్రతీరమందలి ఈనాస్ వద్దనుండి ఏడ్రియనోపిలుమీఁదుగ బ్లాకు సముద్రతీరమునందలి మిడీయావఱకును గల రేఖకు దక్షిణభాగమున నుండు దేశము మాత్రమున్నది. 1911-12-వ సం. లో ఆఫ్రికాలో టర్కీకిఁ గల ట్రిపోలీ సిరెనెయికాలను ఇటలీవారు లాగుకొనిరి. టర్కీ ప్రస్తుతయుద్ధములో 1914-వ సం. నవంబరు నెలలో శత్రుమండలివారి పక్షమున చేరినది. ఈయుద్ధములో వీరికి కలుగఁబోవు ఫలితముయొక్క చిహ్నములు అనుదినమును తంత్రీవార్తలవలన పాఠకు లూహించుచునే యున్నారు.

ఇటలీ—యుద్ధరంగము

ప్రస్తుత మాస్ట్రియా దేశములోని భాగములగు ట్రీస్టు, టైరోలుపరగణాలు పూర్వము ఇటలీ దేశమునకు చెందినవి. ట్రీస్టు పరగణా ఇటలీ సరిహద్దులకు తూర్పున, టైరోలు ఇటలీకి పడమట గలవు. ట్రీస్టు పరగణాకు వెనిస్‌నుండి సేన పంపబడినది. టైరోలుకు ట్రెంటినోనుండి పంపబడెను. ఇటలీ బలహీనముగా నున్నప్పుడా పరగణాలను ఆస్ట్రియా అపహరించెను. ఆల్సేసు-లోరయిను పరగణాలను జర్మనులవద్దనుండి సంపాదించుటకయి ఫ్రెంచివారెంతగొప్ప దీక్షను వహించి యున్నారో అంత దీక్షను ఇటాలియనులు తమ రెండు పరగణాలను సంపాదించుటకయి ఇంతకాలమును వహించిరి. ఈ రెండుపరగణాల ప్రజలలో 100 కి 80 పాళ్లు ఇటాలియనులే యని వ్రాయనవసరములేదు. ఈయుద్ధ ప్రారంభమునుండియు ఇటలీదేశము ఆస్ట్రియా జర్మనీలతో జేరక తన పరగణాలను సంపాదించుకొనుటకయి యుద్ధసన్నాహములను జేయుచు, ఆస్ట్రియా ఎట్టిరాజీకియినను వచ్చునేమోనని రాయబారములు 10 మాసముల వఱకును చేసెను కానివారికిసంధి షరతులు కుదరనందువలనను, ఇటలీ ప్రజలు యుద్ధము యుద్ధమని ఘోషమిడుచుండుటవలనను మంత్రులిక యంతమాత్రమాగుటకు వీలులేక కత్తిని దూయవలసిన వారయిరి. ఆస్ట్రియా కింకొక ప్రక్కనుండి బలవంతమగు శత్రువు లెదుర్కొనుట వలన రష్యా యొక్క భారము కొంతవఱకు తగ్గగలదు. మిత్రమండలి వారి పక్షమున నొక గొప్ప దేశము చేరుటవలన వారి పక్షము మరింతబలపడినది.



ఇటలీకి తూర్పున జ్యూలియన్ ఆల్ప్సు కొండలు, ట్రీస్టు రాష్ట్రముకలవు. ఈ కొండలు సముద్రపు టొడ్డున నున్న ట్రీస్టునగరము వర కేటవాలుగాదిగును. ఈ కొండలలోనే ముఖ్యమయిన ఇటాలియను సేన ప్లెజ్జో, 7300 అడుగుల యెత్తున నున్న మాంటు నీరో, వోలారియ, కాపోరెట్టో, టోల్మినో, ఇసోంజోనదీ ప్రాంత్యము, సాన్ ఫ్లోరియన్, గోరిజియ, గ్రాడిస్కా, మాన్ ఫాల్కోన్ అను చోటుల పేర్చబడియున్నది. మాన్ఫాల్కోను మీద ఇటాలియను యుద్ధనావలును ఫిరంగులను గాల్చి టార్పిడో స్థానములను పాడుజేసెను. ఈ తూర్పు సైన్యము యొక్క గమ్యస్థానము ట్రీస్టు నగరము. ట్రీస్టు రాష్ట్రము. ఇసోంజో నదీదేశము. ఇప్పటికి సేన అనేకవేల అడుగులను యెత్తునమన్న కొండలకు ప్రాకి గొప్ప శౌర్య సాహసములతో ఆస్ట్రియనుల పై నుదహరించిన సన్నితావుల నోడించి పారదోలుచున్నది. ట్రీస్టు నగరపు రయిలు బాంబులవలన పాడు చేయబడుట వలన బాహ్య ప్రపంచముతో సంబంధము లేకుండ చేయబడినది. ఇది పూర్వము ఇటాలియనుల దేశమగుట వలన ఇటాలియను సేన ఎచ్చటికి వెళ్లినను సోదరులవలె నాదరింపబడుచున్నారు. ఈ యుద్ధములో నతి కఠినమయిన దెబ్బ లిప్పటికి ఈ తూర్పుసేనవలననే ఆస్ట్రియనులకు తాకుచున్నవి. గలీషియా రంగమునుండి సేనను ఫిరంగులను పోరుటకయి ఈ రంగమునకు తీసికొని రావలసి వచ్చినది. ఆస్ట్రియాకు యుద్ధనావల స్థానమగు పోలామీద ఇటాలియను విమానములు బాంబులను వేసి చాల నష్టమును గలుగజేసినవి.

ఇటలీ పశ్చిమసేన ట్రెంటినో రాష్ట్రమునుండు బయలుదేరి దాని పయిననున్న ఆస్ట్రియా వారి టైరోలు రాష్ట్రములో బోవుటను ప్రారంభించినది. కాని 10,000 అడుగుల యెత్తున యిచ్చట రార్ష్నికు ఆల్ప్సు కొండలుగలవు. రయిలు మార్గములులేవుగదా, మంచి బాటలయినలేవు. దేశము పర్వతమయ మగుటచేత ఆస్ట్రియను లనేక సంవత్సరముల నుండియు దృఢమయిన కోటలను గట్టి, కందకములను త్రవ్వి, ఫిరంగులను నెలకొలిపి, ఇటలీని రూపుమాపుటకయి సన్నద్ధులయి యున్నారు. అందుచే యిచ్చట యుద్ధము బహు నెమ్మదిగా జరుగును. ఎవరికి హెచ్చు దూరము పారగల ఫిరంగులును, పుష్కలముగా యుద్ధ పరికరములును నుండునో వారిదే ఈ దిక్కున విజయము. ఈ టైరోలు-ట్రెంటినో ప్రాంతమున నిటాలియనులు ఆలాను పట్టుకొని స్థిరవాసమేర్పరచిరి. ఇద్రో సరస్సుమీదనున్న స్టోరో నాక్రమించుకొనిరి. గార్డా సరస్సుకు తూర్పున నున్న ప్రదేశములో జేరిరి. ట్రెంటు కయిదు మైళ్ల దూరముననున్న బోర్గోను పట్టుకొనిరి. వారిశతఘ్నులసేన లావరేని-పోగారియా పంక్తులమీద కాల్చుచున్నది. ఆస్ట్రియా వారి రోవరెడో కోటమీద గాల్చగల వేటొక కొండనువశముచేసికొనినది. కాని యింతవరకును పశ్చిమమున జరిగిన పోరాటములు పిల్ల పోరాటము లనియే చెప్పవలయును. రోవరేడో ట్రెంటుకోటలు ఇటాలియనులకు పడినప్పుడు టైరోలు రాష్ట్రములో కాలుకుదుర్చుకొనినారని చెప్పవచ్చును. ఇచ్చట బెల్జియము ఫ్రాంసులలోవలె కందకముల యుద్ధము ప్రారంభమగును. అప్పుడెన్ని మాసములు పోరినను ఏపక్షము వారికయినను 10 మైళ్ల దేశము దొరకుట దుర్లభము.


జర్మనీ
ఆస్ట్రియా
అడ్రియాటిక్
సముద్రము

DUKE OF ABRUZZI




అబ్రుజ్జిప్రభువు అడ్మిరలు

THE POPE



రోమనుకాథలిక్కు మతాధ్యక్షుడగు పోపు

KING OF ITALY



ఇటలీ రాజు

QUEEN OF ITALY



ఇటలీ రాణి

SIGNOR SALANDRA




సినర్ సాలంద్ర. ముఖ్యమంత్రి

ADMIRAL VIALE




అడ్మిరలు వియేల్. యుద్ధనౌకాధ్యక్షుడు

DUKE OF AOSTA




ఓస్టప్రభువు. సేనానాయకుడు

M. GIOLITTI



ఎం. గైయోలిట్టి. విదేశాంగమంత్రి

GENERAL CANEVA



జనరలు కనేవ. సర్వసేనాధిపతి

DUKE OF GENOA



జినోవాప్రభువు. అడ్మిరలు

యుద్ధములో వైద్యసహాయము

యుద్ధమున దెబ్బలు తగిలిన వారికి వైద్యసహాయము చేయు నేర్పాటిపుడు సర్వత్ర వ్యాపించి యున్నది. ఇట్టి పద్ధతి యేర్పడి నూరేండ్లు దాటినది. అంతకు పూర్వము దెబ్బలు తగిలిన సోల్జరులను మిత్రులెవరైన వచ్చి పటాలముల వెనుకకు దీసికొని పోయిన పోయెడివారు. లేదా నాటి జగడము ముగియువఱకు నచ్చట నేయుంచి ఆమఱునాడో ఇంకను వాలస్యముగనో సహాయము చేసెడివారు. ఇందువలన చాలమంది తగు వైద్యోపచారము లేక మృత్యువు పాలగుచుండిరి. స్థితిగతు లీవిధమున నుండగా 1792-వ సం. మున ఫ్రెంచిసేనకు సంబంధించిన ఒక యుద్యోగి దెబ్బలు తగిలిన వారిని



దెబ్బలుతగిలిన సైనికుని ప్రక్క నిలువబడిన సైనికుడు [illegible]

శీఘ్రముగా తీసికొని పోయి శస్త్రసంబంధమగు ప్రారంభసహాయము చేయు వసతి నేర్పఱచెను. దీనికి నెపోలియన్ చక్రవర్తి మిగుల సంతసించి ముందుగ తనసేనయందే యీ క్రొత్త విధానము నుపక్రమించెను. ఈసమయముననే మఱి యొక పరాసు సైనిక వైద్యుడు దెబ్బలు తగిలిన వారిని మోసికొని పోవు సిబ్బందిని సిద్ధము చేసెను. వీరందఱు సోల్జరులు. దెబ్బలు తగిలి పడిపోయినవారిని సురక్షితమగు స్థలమునకు గొనిపోవుటయే వీరిపని. అచ్చట తగువైద్య సహాయము సంసిద్ధముగ నుండును.

1864-వ సంవత్సరమున గాని దెబ్బలు తగిలినవారికి సరియైన సదుపాయము కలిగినదికాదు. ఆయేడు జెనీవాలో ఒకసంధి జరిగినది. దానిప్రకారము దెబ్బలు తగిలినవారిని, వారి వైద్యోపచారమునకై ఏర్పడినవారిని, ఖయిదీలుగ పట్టుకొనగూడదు. ఇందునకు సంబంధించిన వస్తు సామగ్రిని తీసికొనిపోవరాదు. ఈ పరోపకార సేవకు బూనిన వారి కే బాధయు హానియు చేయగూడదని యంగీకరింప బడినది.



[illegible]

అసలు, అమెరికా సివిల్ యుద్ధమున గాని ఆధునిక పద్ధతుల ప్రకారము వైద్యోపచారము ప్రారంభమైనదికాదు. ఈ యుద్ధమున, దెబ్బలు తగిలిన వారికి సహస్రవైద్య సదుపాయములు సమకూర్చి, రయిలుబండ్లలో గొనిపోయిరి. ఇదే విధమున 1870 సం. న ఫ్రాన్సు జర్మనీలకు జరిగిన యుద్ధమునందును రణాంగణమునుండి సముద్రతీరము నందలి వైద్యశాలకు రోగులను వైద్యశకటములపై దీసికొనిపోయిరి. అప్పటినుండి యీ యేర్పాటు లన్ని దేశములందును నవలంబింప బడుటయే గాక, వాని లోపములను సంస్కరించి క్రొత్త సదుపాయములు సహితము చేయబడినవి.

వైద్యోపచార సంఘములు జర్మనీ, ఫ్రాన్సు, రష్యామున్నగు అన్ని దేశములయందును స్థాపింపబడినవి. కాని, ఈ వ్యాసమునం దాంగ్లేయదేశ పద్ధతి మాత్రము వివరింపబడును. రణాంగమున దెబ్బలు తగిలినది మొదలు ఇల్లో లేక స్వస్థత జెంది తిరిగ పటా

లమో చేరువలకు గల మధ్య వ్యవస్థలనన్నిటిని విశదీకరించిన వరుసల కీవిషయము బాగుగ బోధ పడగలదు.

యుద్ధమువందు ఒక సైనికునికి దెబ్బలు తగిలి పడిపోవుటతోడనే ఆ పటాలమునకు సంబంధించిన వైద్యుడును, వాహకులును వెంటనే వచ్చి రక్తమెక్కువైన స్రవించుచుండిన యెడల నాపి, గాయములకు కట్టు గట్టెదరు. ఈ పనికి గావలసిన వస్తువులన్నిటిని సాధారణముగా ప్రతిసైనికుడును వెంటనే తీసికొని పోవును. ఇట్టి సామాన్యపు గాయముల చికిత్సకు సరిపోవును. కట్లుకట్టిన పిమ్మట వాహకులు రోగిని పట్టెపైవేసి దెబ్బలు తగిలిన వారినెల్ల జేర్చు స్థలమునకు మోసికొని పోవుదురు. అచ్చట రోగిని తిరిగి యొక బండిలో పరుండబెట్టి చికిత్సాలయమునకు బంపుదురు. ఇచ్చట తిరిగి గాయములను వైద్యుడు పరీక్షించి అవసరమగు చికిత్స చేయును. రక్తము కారుచుండెనో, ఏదిగాని యెముక విరిగెనో, మొదటికట్టును విప్పవలెను గాని, లేనియెడల దాని జోలికి పోరు. శస్త్రచికిత్స యేమైన నవసరమైన యెడల చేసి, బాగా తినవలసిన యాహారము లిచ్చి, బండిలో పరుండబెట్టి రణరంగపు వైద్యశాలకు బంపుదురు. సాధ్యమైనంతవరకు రయిలు బండ్లలో నెక్కించి, జనరల్ ఆస్పత్రికిని, అచ్చటనుండి దేశ దగ్గరనుండు వైద్యశాలకును పంపివేయుదురు. ఇక్కడ కొంతకాలముండిన పిదప తిరిగి పటాలమునకు చేరగల వారిని పటాలములకును, అట్లు వీలులేనివారిని వారివారి స్వస్థానములకును పంపుదురు. ఇది సాధారణముగా జరుగు కథ.



హాస్పిటల్ ... యుద్ధభూమియందు


ప్రతిపటాలమునకు, రణరంగమునకు బోవునపుడు, ఒక వైద్యుడు నియమింపబడును. ఈయన సోల్జరుల ఆరోగ్య రక్షణమునకును, పారిశుద్ధ్యమునకును, సంబంధించిన సలహాల నిచ్చుచుండును. దెబ్బలు తగిలినవారిని మోయుటకేర్పడిన వాహకులనేకు యీ జమాన్యము కూడ వహించును. వీరు సాధారణముగా నిరువురుండెదరు. దెబ్బలుతగిలినవారికి తచ్చాంతి క్రియల నవలంబించుటయందును, వారిని జాగ్రతగా మోసికొని పోవు పనియందును, శిక్షితులై యుండెదరు. వీరివెంట నాయుధములుండవు. ఎఱ్ఱశిలువ

చిహ్నమును ధరించెదరు. ఈ చిహ్నము గల మనుష్యులకు, వాహనములకు, గృహములకు జంతువులకు హానియేమియు చేయగూడదు. అయినను, నేంతయో దూరమునందుండి యంత్రసహాయముచే యుద్ధము జరుగు ఆధునిక కాలమున నెట్టి హాని సంభవించుటయందు వింతయేమియు లేదు. ఎఱ్ఱశిలువ జెండాను బూని, కొందఱు మిక్కిలి సాహసపద్ధతుల నవలంబించుటయు గలదు. వాహక సంఘములకు జేరినవారు రోగులకు శాంతి క్రియల నొనర్చి, వీరందఱును జేర్చు నిర్ణయస్థలములకు గొనిపోవుదురు. అక్కడనుండి బండ్లలోనో, మఱియొక విధముననో కట్లు కట్టు స్థలమునకు పంపివేయుదురు. ఇది సాధారణముగా శిర గిరుండ్లు పడనంత దూరమున నుండును. మంచి నీటికవసతిగూడ నుండవలయును. ఇక్కడ రోగికి తగిన యాహారమును కంబళులను నిచ్చి, పటాలపు వైద్యశాలకు బంపివేయుదురు. మిక్కిలి ప్రమాదసమయములందును, దెబ్బలు తగిలిన వారిని వెంటనే తీసికొని పోవలసి వచ్చినప్పుడును, సరియైన రోడ్లు, బండ్లు లేనప్పుడును, వాహకులు విశేషముగా నియమింపబడుదురు. అవసరముకొలది ఆయాప్రదేశములవారినే యీ కార్యమునకు నియోగించి పెద్దపెద్ద శిక్షణ నిచ్చెదరు.



ఆఫ్రికాలో ట్యూగోలాండునందు జరిగిన యుద్ధమునందు వేలకొలది సైనికులు దెబ్బలు తగిలి పడిపోయిరి. అపుడు సైన్యమునకే గాపించిరి. ఇట్లే జపానువారును మంగోలియాలోని చీనా కూలీలను నియమించిరి. వీరు డోలీలను మోయువారగుటచే నీపనిని బహు చాకచక్యముతో నెఱవేర్చిరి. మన హిందూదేశమునందు పాలకీలు, డోలీలు, మున్నగువానిని మోయు జాతులనుండి యిట్టి పనులకు మనుజుల నియోగించుదురు. వంశపారంపర్యానుగతమగు వృత్తి యగుటచే వీరీపనిని శ్లాఘనీయముగ నెఱవేర్చుచు, రణరంగమున నిరుపమానమగు ధైర్యస్థైర్యములతో వర్తించెదరు.

అయిననీకాలమున సవారీలు, పాలకీలు, డోలీలు మున్నగునవి క్రమముగా నశించిపోవుచున్నవి. అందువలన నీవృత్తి నవలంబించు జాతులకు జీవనోపాధి లేక వేఱుమార్గము చూచుకొనవలసి వచ్చుచున్నది. ఈకారణమును బట్టి మనదేశపు అంబ్యులెన్సు పద్ధతికిని, ఆంగ్లరాజ్యమునందలి ఇతరభాగములలోని దానికిని చాలభేద మున్నది. రాయల్ ఆర్మి మెడికల్ కోరునకు సంబంధించిన వైద్యులిప్పుడు నియమింపబడి యున్నను, తక్కిన పనులు చేయవలసినవారు నియమింపబడుట లేదు. నాన్ కమిష్ణన్డు ఉద్యోగస్థులకు బదులు యూరేషియనులు నియుక్తులగుచున్నారు. రాయల్ ఆర్మి మెడికల్ కోరు సభ్యులకు బదులుగా దేశీయసైన్యశాఖకు సంబంధించిన నాన్సుపకస్లు, వంటవాండ్రు, నీళ్లు మోయువాండ్రు, చాకివాండ్రు, మంగలివాండ్రు మున్నగువారు నున్నారు. దెబ్బలు తగిలినవారిని మోసికొనిపోవు పల్లకీలు, సవారీలు, డోలీలు మున్నగువానిని మోయుటకు కూలీలనుండి యేర్పాటు చేయబడుచున్నారు.



వైద్యశాలలో పరిచర్యచేయు నర్సుమణులు

యుద్ధభూమియందుండు వైద్యశాలలలో ఒకొక్కదానియందు నూర్గురు రోగులకు వసతి యేర్పాటు చేయబడి యుండును. వీరికి మంచములు, దుస్తులు ఇయ్యరు. గడ్డివేసి, దానిపై మైనపు గుడ్డలను, దుప్పట్లను కప్పుదురు. భోజనపదార్థములు సైనికులకిచ్చు రీతినే యుండును. ఈవైద్యశాలలు సైన్యముల వెంటనే పోవుచుండును. అందువలన రోగులను మహాశీఘ్రముగ స్థిరమైన స్థలములకు పంపవలసి యుండును.



గాయపడిన సిపాయిని మోసుకొనిపోవుట

... వైద్యశాలలయందలి ... గుండా పోవలయునన్నచో పోవు రోడ్లు, రైళ్లు, కాలువలు, నదులు మున్నగువానినుండి ... వైద్యశాలలకు ఒక్కొక్కదానికి మిలటరీ ... ప్రదేశమునందలి వైద్యశాలకును పంపబడును. ఇందు రెండవస్థలమునందలి వైద్యశాలా పరిమాణము పరిస్థితులను బట్టి యుండును. రోగుల కిప్పటి వైద్యశాలల నియమముప్రకారము ఆహారమిచ్చెదరు. పడుకొనుటకు మంచము, కట్టుకొనుటకు బట్టలు నొసగెదరు. వైద్యోపచారమునకై నర్సులు నియుక్తులై యుండెదరు. ఇప్పటినుండి, సేనలు, ఆయుధసామగ్రి భోజనపదార్థములు, ఇతరవస్తువులు సరఫరా చేయబడు ప్రదేశమునుంచి రోగులు పంపబడి యున్నచో జనరల్ ఆస్పత్రులలో చేర్చుకొనబడుదురు. ఈయాస్పత్రుల కనుబంధముగా ఉద్యోగియుల వార్డుకూడ

నొకటి యుండును. సివిల్ వైద్యశాలలకు రాయల్ ఆర్మీ మెడికల్ కోరునకు సంబంధించిన వైద్యుడొకడు యాజమాన్యము వహించి యుండును. తక్కిన వైద్యులు, శస్త్రచికిత్సకులు, నర్సులు, డ్రెస్సర్లు వీరందఱు సివిలియనులుగ నుండెదరు. ఈ సైన్య సంబంధమగు వైద్య శాఖకే ఎఱ్ఱశిలువ సంఘములు మున్నగు పరోపకార సహాయ్యసంఘములు అనుబంధముగ కూడ పనిచేయును.

[illegible] సైనికులు

ఇట్టి వైద్యశాల లన్ని [illegible], రోగులు [illegible] వైద్య శాల [illegible] ఓడలలో పనిచేయుచుండును. ఈ [illegible] ములు అరమ్మాది 200 మొదలు 250 [illegible] రోగులకును [illegible] కలిగియుండును.

వైద్యశాలలోని [illegible]

సెయింటు జాన్ అంబ్యులెన్సు అసోసియేషను అని పిలువబడు వైద్యసహాయ సంఘమువారీయుద్ధములో హిందూదేశపు శాఖా సమాజములనుండి గొప్పసహాయమును దెబ్బలు తినిన రోగులకు జేసి యున్నారు. 10 లక్షల రూప్యములు విలువగల సామానులను యుద్ధరంగమునకు వీరు పంపిరి. 14 మోటారుబండ్లను రోగులను నేలమీద వైద్యశాలలకు గొంపోవుటకును, పరిషియను గల్ఫులో నీళ్లమీద తీసికొని పోవుటకు మోటారు అంబ్యులెన్సు బోటులను పంపిరి. ఇండియాలో సైనికుల చికిత్సార్థమై స్థాపింపబడిన వైద్య శాలల కిన్నింటికిని వారే కావలసిన యుపకరణముల నొసంగిరి. [illegible] దేశములలోనున్న యెఱ్ఱశిలువ సమాజములకు [illegible] సహాయము నొసంగిరి. ఫ్రాంసు [illegible] సెయింటు జాన్ ఆఫ్ జెరూసలెం సంఘమువారు స్థాపించిన వైద్య శాలలో 1½ వార్డుల [illegible] ఇండియా సంఘమువారు భరిం [illegible].

[illegible]

[illegible] ఇండియాలో వైద్యశాలలను స్థాపించుచున్నారు. [illegible] సహాయములు, [illegible] రాజులు [illegible] కట్టి సైనికులకు [illegible] పంపుచున్నారు. కావలసినన్ని మిఠాయీలను [illegible] పంపిరి. [illegible] వీరిచే స్థాపింపబడిన చిన్న కమిటీ లట్టిపనులను జేయించుచుండును. టాంకు మొదలు తిరుచునాపల్లి వరకును ఆవా మొదలు గోవావరకును వీరు చేయుచున్న సేవ లెస్స అని రాజప్రతినిధిగారు జూన్ 20వ తేదిని సింలాలో ఈ అసోసియేషను వారి సాంవత్సరికోత్సవదినమున జెప్పిరి.

ఆస్ట్రియా-హంగరీ దేశచరిత్రము

ఆస్ట్రియా నామమునకు "ప్రాగ్రాజ్య" మని వ్యుత్పత్త్యర్థము. అవేరియనుల నోడించి, 8-వ శతాబ్ద మంతమున "ఫ్రాంకు" జాతీయాధిపు డగు "షార్లమేను" తన దండయాత్రను కొనసాగింప గోరుటకు "ఎన్సు" నదిని దాటవలసివచ్చెను; కొంత ప్రయత్నముచే దీనిని దాటి, తత్ప్రాంతముల నుండు అనరులఁ బారద్రోలి, యచట తన ఫ్రాంకు రాజ్యమునకు పరిహద్దు నేర్పాటు చేసెను. దీనికి తన హితులగు సామంతులను భూపాలకులుగ నియమించి తత్సరిహద్దు సీమలందు తిరుగుచు అనరులు స్లావులు మున్నగు శత్రువర్గముల వలని యనరు తన రాజ్యమునకు లేకుండ నతఁడు కాపుచేసికొనెను. అన్వర్థాభిధాన మగు నీ "ద్వారపాలక" రాజ్యమునకే ఫ్రాంకులు ప్రాగ్రాజ్య మని పేరిడిరి. కాపుదల యేర్పాటులలో లోటు లేకున్నను, పోరాటంబులవలననే జీవించుచుండు తెగ లూగకుండక తఱచు తమ దోర్దర్పమును విజృంభింపఁజేయుచుండిరి. క్రమక్రమముగ ఫ్రాంకుల సాటవము కూడ వెనుకబట్టెను. తుదకీ తూర్పు సరిహద్దును మాపుటకు మొరేవియనులు మాగియారులు (హంగేరియనులు) మొదలగు నాగరికతాపూర్వజాతులు వెంటవెంటనే దండెత్తి 902-వ సం.న ఫ్రాంకులను పూర్తిగ నాశనము చేసిరి; ప్రాగ్రాజ్యమును తుడిచి పెట్టిరి. కాని, ౯౫౫-వ సం.న జర్మను రాజ్యాధికారము వహించిన "ఆట్టో" మహామహుఁడు ఆ యరాజకజాతుల పీచమణఁచి, ప్రాగ్రాజ్యమును పూర్వపు స్థానముననే పునస్సృష్టి చేసెను.

బాబినుబర్గువంశపాలనము

ఇట్లు జర్మను రాజుచే స్థాపిత మగుటంబట్టి, పూర్వము ఫ్రాంకులచే పాలితమైన రాష్ట్రపు సరిహద్దు ఇపుడు జర్మనుపాలిత మయ్యెను. నాటినుండి జర్మనీ యాస్ట్రియా ప్రాగ్రాజ్యముల బాంధవ్యము 16-వ శతాబ్దమువఱకును విడిపోలేదు. అంతవఱకును లోలోపల ఆస్ట్రియా ఎన్ని మార్పులను ఎన్ని యాధిక్యములను గాంచినను, స్వతంత్రరాజ్యము గాక సంరక్షితరాజ్యముగనే యున్నఁబడుచుండెను. రక్షితరాజ్యమగుటచే దీని పాలకులు జర్మనుప్రభువున కధీనులై, వానిచే పడయు హక్కులను మాత్ర ముపయోగింపుచు, ఆ హక్కులకు ప్రతిఫలములను కొన్నిటిని నిర్వర్తింపవలసినవారైరి. రెండవ ఆట్టో కాలమున ఈ ప్రాగ్రాజ్యమునకు లియపాల్డను నాతఁడు పాలకుఁ డయ్యెను. అతనితో బాబినుబర్గు వంశపాలన మారంభ మయ్యెను. ఈ సంతతిలోనివాఁ డగు డ్యూకు హెన్రి యొక్క పాలనకాలములో 1156-వ సంవత్సరము గణుతి కెక్కినది. అప్పటి జర్మనుప్రభు వగు ఒకటవ ఫ్రెడరికు అంతవఱకు కేవలము రాష్ట్రపు సరిహద్దుగ నుండి రాజపీఠాధికారంబు లేనిదాని నొక "డచ్చీ"గా నిర్మించి, నియమానస్వాతంత్ర్యముతో హెన్రీని దానికి నాధిపు "డ్యూకు"గా నియమించెను. ఈ రాజ్యాధికారము హెన్రీ వంశమునకు పారంపర్యముగ సంక్రమింపునట్లును, పురుషసంతతి లేకపోయినను స్త్రీలకు హక్కు వచ్చునట్లును, సంతతియే లేనియెడల అప్పటి రాజు తన కిష్టుడగు వారసుని నిర్ణయించినచో ఆ వారసు రాష్ట్రాధికారమును స్వీకరింపఁగలుగునట్లును నేర్పాటు చేయఁబడెను. ఈ హక్కులకు ప్రతిఫలముగ, మాతృక యగు జర్మను రాజ్యమునకు చేయవలయు విధులు కూడ కడు సులభములును స్వల్పములు నయి యుండెను. అవసరము వచ్చినపుడొక సైనికదళమును మాతృరాజ్యార్థము పంపుటయు, అప్పుడప్పుడు జర్మను చక్రవర్తి బవేరియాలో సమావేశపఱచు సభలకు డ్యూకు హాజరగుటయు దక్క, వేఱు విధులు నిర్ణయింపఁబడలేదు. ఈ యేర్పాటువలన, బహిర్విషయములు జర్మను రాజ్యాధీన మయ్యెను, స్థానికవ్యవహారములను డ్యూకు స్వేచ్ఛానుసారము నడపుకొనుటకు వీలు కలిగెను. అందుచేతనే 1156-వ సం. తరువాత బాబినుబర్గువంశజుల వ్యవహారదక్షత పాలకత్వము రాజ్యవ్యాపకశక్తి మున్నగు రాజధర్మంబులు వ్యక్తము లయ్యెను. వీరి పరిపాలనకాలంబున ప్రాగ్రాజ్యము జర్మను రాష్ట్రములలో ప్రముఖత గాంచఁగలిగెను. వియన్నా నగరము పేరు వహించి జర్మను పట్టణములం దెల్ల ఖ్యాతి కెక్కెను. వీరు క్రమక్రమముగ ఎన్సునదిని దాటి డాన్యూబునదీప్రాంతములలో ప్రవేశించి, అంతకంతకు తూర్పునకు పాకుచుపోయి, పూర్వము ముఖ్యపట్టణ మగు "పహ్లారను" నుండి "మెల్కు" వఱకును, మెల్కునుండి "టలను" వఱకును, తుదకు టలనునుండి "వియన్నా" నగరమునకును రాజ్యమును వ్యాపింపఁజేసి, దాదాపిప్పటి యాస్ట్రియా విస్తీర్ణమును గడింపఁగలిగిరి. దేశవ్యాప్తియే గాక, వ్యాపారవిజృంభణమును ధనార్జనమును కూడ మెండుగ చేసి, వీరు నాటి సామంతులలో పెద్దగ కొనియాడఁబడిరి. మొత్తముమీఁద, వీ రిచ్చటికి పోయినను పట్టిన దెల్ల బంగారమై, శత్రువులు మిత్రులై, త్రొక్కిన చోటు లెల్ల తోఁటలై, సిరిసంపదలు వెంట వచ్చుచుండెను. వీరి యుచ్ఛదశ బాబినుబర్గువంశపు రాజులలో కట్టకడపటి రాజునకు పూర్వుఁ డగు డ్యూకు రెండవ లియపాల్డు పాలనకాల (1184-1230)మని చెప్పవచ్చును. వీని తరువాత నిరువది సంవత్సరములకే యంతకు పూర్వము మూడు శతాబ్దములనుండి యేలుచుండిన బాబినుబర్గువంశ మంతరింపవలసి వచ్చెను. "అతి సర్వత్ర వర్జయే"త్తను లోకోక్తి నెఱుఁగనివాఁ డగుటవలననో, స్వల్పజ్ఞానావేశమున నుద్భవించిన సర్వజ్ఞత్వముననో, బాబినుబర్గువంశాంతిముఁ డగు ఫ్రెడరికు తన కులధర్మ మగు రాజభక్తిని వీడి, 1156-వ సంవత్సరమున మాతృరాజ్య మగు జర్మను రాజ్యమునకు ప్రమాణంబు చేసిన విశ్వాసవిధేయతలను వెలి

పెట్టి, గనుక మిన్నెలుగని యుండినవలె జర్మను ప్రభుత్వమునకే యధీనులు సాగెను. పోపులుగూడ లయ్యును కార్యజ్ఞానసామాన్య లగు దర్బారీకులకు గర్వభంజనమును కార్యభంగమును అనివార్యఫలము లగుచున్నవి. అప్పటి జర్మను ప్రభువును ధిక్కరించి, ప్రభువు తన్ను రాజ్యభ్రష్టుని చేసినను సరకుగొనక, అతఁడు వైటికి వనఁజూచి దొంగకుక్కవలె రాష్ట్రమునకు వచ్చి ప్రజలను హింసింపఁ దొడఁగెను. కాని, 1246 వ సం. న హంగేరియనుల వారిఁ బడి తనతో తిన వంశము నంతను గూడ నాశము పొందించెను.

మధ్యదశ

హాప్సుబర్గువంశ మంతమున కేశవరాజకముగ నుండెను. జర్మను రాజ్యస్థానము కేవ దూరస్థమగుటచే ప్రభువునకు సముద్రాధికారమును చెలాయించుట కిరవు గాకుండెను. పరిశీయమును, ఆకాలమున జర్మను ప్రభువునకును పోపునకును వైరములు ప్రజ్వరిల్లుచుండెను. ఈ గర్భములకు నిషుఁడగు పరిపాలకుఁడు లేకపోవుట సంగతి యయ్యెను. ఎట్టులో "ఆస్ట్రియా" నను నాతని నేర్పాటు చేసిరి కాని, ఈ గర్భములకును న... వాదికారలయు వాఁడు ఒకరికిని స్వాధీనము కాక జర్మను రాజ్యాధికారము తిరిగి ధిక్కరింపఁబోయెను. తుదకిప్పటి జర్మను ప్రభువగు రుడోల్ఫు ఒక యాలోచన చేసెను. ఆ రాజ్యముతోఁబాటు ఆస్ట్రియా రాష్ట్రమును నెట్టెటులో తానే కొంతకాలము పరిపాలించి, జర్మను రాజ్యమునకు ఆస్ట్రియా పయనమున నిల్లుచున్న కలఁతలన్నియు, ఆస్ట్రియా పరవంశజుల యధీన మగుటవలన సంభవించుచున్నవని గ్రహించెను. అందుచే, ఆస్ట్రియాకు పరవంశజులను నియమించుటకంటె, దానిని స్వార్జితముగ నెంచి స్వీయవంశజులకే యొసఁగ నెంచెను. ఈ యేర్పాటువలన జర్మనీ ఆస్ట్రియాల కేకవంశసంజాతులు పరిపాలకు లయి, ఇంతవఱకు నగరాధీన రాష్ట్రములుగ నున్నఁబడు రాజ్యములు రక్తబాంధవ్యమునఁ గలయుట సంభవించెను. పరిశీయము నిట్టి ఆస్ట్రియా రాష్ట్రమున స్వీయవంశము (హాప్సుబర్గు వంశము)ను స్థాపించి. ఆస్ట్రియా చరిత్రయందు తృతీయ దశ నారంభింపఁజేసెను.

హాప్సుబర్గువంశపాలనము

నాఁటినుండి యిప్పటివఱకును ఈ హాప్సుబర్గు వంశజులు రాజ్యాధికారము ననుభవించుచున్నారు. వీరి కాలములో ఆస్ట్రియా రాష్ట్రమునకు సహజములగు నన్నివిధముల కలహములును, విప్లవములును, పరద్వేషములును అప్పుడప్పుడు ఆవేశించుచునే యుండెను. అయినను, వీరు కాలానుగుణముగ నేలుఁబడి నల్పుచు. ఆస్ట్రియా రాజ్యసమస్యలను నిర్వహించి, ప్రస్తుతసామ్రాజ్యము స్థాపింపఁగలిగిరి. నిశ్చయముగ, ఆస్ట్రియా హంగరీ సామ్రాజ్యమందు ఒక్క జాతి గాని, ఒక్క మతము గాని సర్వప్రధానాంగకారమై యుప్పటికను నుండలేదు. ఈ సామ్రాజ్యము చుట్టును జర్మనీ, రషియా, రుమేనియా, బల్గేరియా, తురుష్కము, గ్రీసు, ఇటలీ, స్విట్జర్లాండు, బవేరియా మున్నగు దేశము లాక్రమించియుండుటచేత, సామ్రాజ్యమునందు నానాజాతియు లగు జర్మనులు, స్లావులు, మాగియారులు, యూధులు, జిప్సీలు అర్మేనియనులు, రూథినులు, రుమేనియనులు, ఇటాలియనులు మొదలగు లెక్కలేనన్ని జాతులుండుట స్పష్టమయ్యెను. మతములన్ననో, గ్రీకును కేథలికు మతమును, దానియొక్క త్రిశాఖలును, ప్రొటెస్టెంటు మతమును, దాని వివిధశాఖలును అవలంబింపఁబడుచుండెను. ఇట్లు గంపలోని కప్పలవలె నొకరితోనొకరు పొందనట్టి యనోన్యసక్యవైషమ్యముల కాటపట్టయిన యీ సామ్రాజ్యము కడు విస్తీర్ణమై, రాష్ట్రానేకమై జాతిబహుళమై, పరిపాలనక్రమంబునకు బహుకష్టంబులను కల్పించుచుండెను. అట్టిగాని నేకరాజపరిపాలనకు లోఁబడుచుటయు, ఏకపతాకలంబనిని ప్రశాంతియుక్తను చేయుటయు హాప్సుబర్గు వంశజుల మేధాశక్తికిని సౌశీల్యమునకును రాజనీతిపాటవమునకును నిదర్శనము లగుచున్నవి

ఈ మహాకార్యనిర్వహణమున రాజకీయమును మరిన్నా నగర విశ్వవిద్యాలయ స్థాపకుఁడగు నాల్గవ రుడాల్ఫు సంపాదించెను. ఇతని యాకాలమున ఆస్ట్రియాను జర్మనుబంధమునుండి విడఁదీసి సర్వస్వతంత్రరాజ్యముగ చేయ సమకట్టెను గాని, యంతటి ప్రజ్ఞను గాంచలేకపోయినను, ఇంతవఱకు "డచీ" గా నున్న దానిని "ఆర్చి డచీ" గా నెంచి యాస్ట్రియారాష్ట్రము నవిభాజ్య మనియు, హాప్సు బర్గువంశజుల స్వకీయరాజ్య మనియు నిర్ధారింపఁగలిగెను. ఆరవ చార్లెస్సు తనకు పురుషసంతతి లేక విశ్వప్రయత్నములమీఁద తన కొమార్తె మేరీ థెరీసా రాణికి రాజ్యాధికారమును పొసఁగఁ జేయుట ద్వితీయజర్మనుకు కారణ మయ్యెను. అప్పుడు ప్రాన్సు దేశాధిపు లగు బోర్బనువంశజులకును ఆస్ట్రియాపాలకు లగు నీ హాప్సుబర్గువంశజులకును చిరకాలమునుండి వచ్చుచుండిన మనస్పర్థలు బలవత్తరము లయ్యెను. 1740_వ సం.న చార్లెస్సు చనిపోవునప్పటికి రాజ్యము అంతఃకలహములపాలయి పరుల కాళ్లు గొల్పుచుండెను. చార్లెస్సు తన కొమార్తె పక్షమున చేసిన యేర్పాటు సర్వసామాన్యముగ గౌరవింపఁబడలేదు. ఎవరికి వారు దేశాపహరణము కొఱకు యత్నించుచుండిరి. 1740_వ సం.ననే ప్రెడరికు మహామహుఁడు గొప్ప సేనతో "సైలీషియా"పై దండు వెడలెను. 'సైలీషియా' యనఁగా ధననిధి యన్నమాట. దీనిని వదలుట కెవ్వరును నిచ్చగింపరు. ఇప్పటి కర్థిలుచున్న పరిశ్రమలవలన నేమి, వ్యాపార విశేషములవలన నేమి, ఖనిజసంపదవలన నేమి, ఇది ప్రతివారికిని నమితి గొలుపుచుండెను. ఇట్టిది ప్రషియావారిచేతఁ బడెను. ఇదియే యదను ప్రాన్సు, బవేరియా, స్పెయిను, సాక్సనీ, సార్డీనియాలు కూడ నడుము కట్టి యాస్ట్రియాపై కత్తి దూసెను. శత్రురాజుల భయము బయట బాధించుచుండ, దేశములోని వ్యవహారములు కడు దుస్థితియం దుండెను. ధనమా లేదు. సైనికబలమా తగ్గియుండెను. అధికారులా దుర్వ్యసనారాధనపరులు. అందుచేత, ప్రజ లసంతుష్టులై భయభక్తులు వదలివేసిరి. తురుష్కులతో పోరాడి పోరాడి తీసికొనిన హంగరీరాష్ట్రము కూడ ఆస్ట్రియానుండి విడఁబడుట కుత్సహించుచుండెను. ఇట్టి సమయమున రాజ్యభారము ఒక స్త్రీపై నావ


బవేరియా
బొహీమియా
మొరావియా
హంగెరీ
ట్రాన్సల్వేనియా
రుమేనియా
బోస్నియా
సర్వియా
బల్గేరియా
మాంటినిగ్రో
ఇటలి

హించెను. మేరియా థెరీజా రాణి సహజసౌందర్యవంతురాలు. రూప లావణ్యములకు తోడు ఆమెకు బుద్ధికుశలత గూడ మెండుగ కలదు. ఆమె యీ గొప్ప ప్రార్థనము వలనను ప్రజల మనముల నాకర్షించి ఆయా జాతులకు గల హక్కులను సమంజసముగ నిచ్చుచు, వారి తోడ్పాటును సంగ్రహించి, కొంతవడి శాంతికాలముల నడచి, సంక్షోభమును తప్పించుకొల్పి, ఆస్ట్రియాను శత్రురాజుల బారినుండి దప్పించి, తన యింగ్లీష సముద్దేశము సఫలీకృతము జేసి లోకవిఖ్యాతిని సంపాదించెను. ఈమె పరిపాలనకాలమునందు హంగేరియనులు గూడ తమ కాస్ట్రియనులతో నుండు సమత్వమును తెలిసికొని, వారితో నవరే వారిధక్యము లేకున్నను. ఏకరాజపాలితత్వబంధమైనను కలదని గ్రహించిన ఘాతుక సంబంధము ఆస్ట్రియనులతో నైక్యమయి యున్నదనియు గ్రహించిరి. నడుమ నడుమ నేదో వైకల్యము లక్షు పడినను, థెరీజా రాణి యీవిధమున పాదుకొలిపిన భావబంధమే మూలస్థాపనమయి ప్రస్తుతపు ఆస్ట్రియా హంగరీ సంయుక్తసంస్థానము నకు ముఖ్యబల మగుచున్నది. తదనంతరము 1848, 1861, 1865 సంవత్సరములందు హంగేరియనులకును ఆస్ట్రియనులకును హితము లగు రాజ్యతంత్రములను పన్నిరి గాని, యొక్కటియు జయప్రదము గాకపోవుటచే, కడపటి సంవత్సరమున ప్రస్తుత చక్రవర్తి యగు ప్రాంసిసు జోసెపు స్వయముగ హంగరీకి వెంచేసి హంగరీ ముఖ్య పట్టణ మగు బుడాపెస్టు నగరమున హంగరీయొక్క స్వతంత్ర్య స్వాతంత్ర్యము నామోదించి, సామ్రాజ్య సమపరిపాలనము నంగీకరించెను. తరు వాతి రెండు సంవత్సరములకు, ఆస్ట్రియా హంగరీలు సమకూడి సమ ష్టిగ కార్యములు నడుపు రాజ్యతంత్రము నాలోచించి ఆస్ట్రియా హంగరీ సామ్రాజ్యమును స్థాపించినవి.

రాజ్యతంత్రము

ఇట్లేర్పడిన యాస్ట్రియా హంగరీ సామ్రాజ్యము పరిపాలనకు తగిన పద్ధతిలోనున్న పూర్వరోమక రాజ్యాగ్రహశేషమయి. ఇతర సామ్రాజ్యములలో గలవంటిది గాక వారిదికొని కల్గియున్నది. ఇది నిర్ణయమున ఏక రాజపాలితమయ్యును, రాష్ట్రద్వయము గావున, విదేశవ్యవహారముల నుమ్మడిగ నడపుకొనుచున్నను, కొన్నింటి సంగతి విషయములను ఆస్ట్రియా హంగరీలు వేరువేరుగ నిర్వహించుకొనుచున్నవి. విదేశంబులకు రాయబారుల నంపుటయు, సామ్రాజ్య సంరక్షణకు సైనికదళమును నిర్మించుటయు, ఉమ్మడి వ్యయముల కొక కోశస్థానము కల్పించుటయు — ఈమూడు విషయములను రాష్ట్రద్వ యమునకు సమష్టిపరిపాలనము జరుగుచున్నది. వీనికి విదేశవ్యావహారిక మంత్రి యనియు, సేనాంగమంత్రి యనియు, కోశామాత్యుం డనియు ముగ్గురు మంత్రులు లేర్పాటుపఱుపబడియున్నారు. తమ శాఖాధికారం బులను వేర్వేరుగ నిర్వర్తించుచు, రాష్ట్రికపరిపాలనతో నెంత మాత్రము సంబంధము కలుగఁజేసికొనక, వీరు సంయుక్తసామ్రాజ్య పరిపాలనము చేయుచున్నారు. ప్రథముఁడగు వైదేశికమంత్రి రాజ కుటుంబమునకుఁ గూడ నమాత్యుఁడగుటవలన చక్రవర్తికి విదేశ వ్యవహారముల నెప్పటికప్పుడు నివేదించుట తటస్థమగుచున్నది. అన్యజాతీయులతో సంధులు సలుపుట, కాలానుసారంబుగ వారితో యుద్ధమునకుఁ గడంగుట మున్నగు బహిర్విషయము లన్నియు వీరి పరములయి యున్నవి. సేనాంగమంత్రి సంగ్రామసమయములందు యుద్ధనాయకత్వము వహించి, దానికి తగు నేర్పాట్లు చేసి, సామ్రా జ్యసంరక్షణభారమును వహింపవలసియున్నది. ఆస్ట్రియాకును, హంగరీకిని వేర్వేరుగ నుండు సైన్యములపై వీరి కధికారము లేదు. ఈ ప్రత్యేకసైనికదళములును, సామ్రాజ్యసైనికదళములును, అన్నియు సామ్రాజ్యాధికారి యగు చక్రవర్తికి స్వాధీనములయి యున్నవి. విశేషాంశ మంత్రి స్వీయకుటుంబమంత్రి యగుటచే విదేశవ్యవహార పక్షమున చక్రవర్తి కట్టి సన్నిహిత సంబంధ మేర్పడెనో, అట్లే, సైని కవిషయమున కంతకును సర్వాధికారము తనయం దుంచుకొనుట వలన సైన్యాంగమంత్రితో గూడ నట్టి సన్నిహితసంబంధము చక్ర వర్తికి కుదిరియున్నది. ఇంక, ఉభయరాష్ట్రములును సామ్రాజ్య ముఖమున చేసిన ఋణద్రవ్యములను సరిగా వ్యవహరించుట, సామ్రాజ్యమున కంతకును సమ మగు నాయవ్యయములను నిర్ణయిం చుట మున్నగు సామ్రాజ్యకోశాధికారము నంతయు కోశాంగ మంత్రి నిర్వర్తింపవలసియున్నాఁడు.

ఈ ముగ్గురు మంత్రులును సామ్రాజ్యప్రతినిధ్యసభకు జవా బుదారులై యున్నారు. దీనికి నూట యిరువది మంది ప్రతినిధు లను రెండు సగముగ ఆస్ట్రియా - హంగరీ రాష్ట్రములు పంపును. ఐనను, సభ యేకస్థముగ సమకూడదు. హంగరీ ప్రతినిధులు 60 మందియు హంగరీలోను, ఆస్ట్రియా ప్రతినిధులు 60 మందియు ఆస్ట్రియాలోను సభ కూడుదురు. వీరు నేక కాలమునందు సమకూర్పక, వారంతుల ప్రకారము ఒకసంవత్సరము ఆస్ట్రియా వారని వియన్నా నగరమునందును, మఱి సంవత్సరము హంగరీవారిని బుడాపెస్టునగర మునందును చక్రవర్తి సమావేశము చేయుచుండును. ఇట్లు చక్రవర్తిచే నుపపాదింపఁబడిన సమావేశమున ముమ్ముఱు నిర్ణయింపఁబడిన సారాంశములు రెండవ రాష్ట్రముయొక్క సామ్రాజ్యసభాభాగము నకు తెలియఁజేయుబడును. అప్పుడు వారు నిర్ణయవిషయములకు తమ యంగీకారమును చక్రవర్తికి నివేదింపవలసియున్నది. ఇట్లు ఒకరి తరు వాత నొకరికి సంవత్సరము విడచి సంవత్సరమున కుపపాద్యాధికారము లభ్యమగుచుండును. ఆ సారాంశములు ద్వితీయాంగీకారమును వడసిన వయ్యెను సామ్రాజ్యమునకంతకు ననువర్తించుటకు చక్రవర్తియొక్క యనుమతిని వడయవలసియున్నది. ఒకవేళ సామ్రాజ్యసభాభాగములు రెండును, ఒకటితో నొకటి యేకీభవింపక పోయినయెడల, తద్విషయ ములను ఉపపాదనసభవారు పునర్విచారణ చేసి, తదనంతరము తిరిగి రెండవసభాభాగమునకు తెలియఁబఱచి వారి యంగీకారమును రెండవ పర్యాయము కోరుదురు. అప్పటికిని వారి యంగీకారము రానియెడల, మరియొకసారి పునర్విచారణయు, అంగీకారాహ్వానమును జరుగును. ఇట్లు ముమ్మాఱు రెండు భాగములును భావపరివర్తనము సలిపినను,

వారి కేకీభావము కుదురని యెడల, రెండు భాగములనుండియు సమ భాగములుగ సభ్యుల నొకచో చేర్చి వారి వోట్లు మూలకముగ సారాంశమును నిర్ణయించెదరు. కట్టకడపటి యీసమావేశమున యేక భావముతో తమ యంగీకారమును వ్యక్తపఱచుటకు తప్ప చర్యప్రకర్ష యుండదు. ఈ ప్రకారము సామ్రాజ్యప్రాతినిధ్యపద్ధతి ద్విముఖమున నాలోచన సల్పినను, సామ్రాజ్యవిషయముల నేకాత్మ్యముననే నిర్ణయించుచుందురు.

పై నుదహరించిన సామ్రాజ్యాంగ్రేయమునకు మూడు మూలాధారములు కలవు. 1:61-వ సంవత్సరమున నాల్గవ యుడ్వర్డు వంశజుల సర్వస్వామ్యములను అవిభాజ్యము లని చేసిన స్థిరనిర్ధారణమును, 1713-వ సంవత్సరమున ఆఱవ చార్లెసు పురుషసంతతి లేనివాఁడయి తనకొమార్తె మేరియా థెరీజాకు సామ్రాజ్యాధికారము లనవడవలయు నని కోరి యేన్నిశ్చయమున కైరోపాభూపతుల యంగీకారము నేకస్థముగ పొందిన "సాంక్షనుగిరాపత్రిక"యు; 1818, 1860, 1867 సంవత్సరములలో ఒకటవ జోసెఫు ఆస్ట్రియా హంగేరీల మహజర్లను సమర్పించి, వారి ప్రస్తుతసంయోగస్థితిని నిబంధపఱచు సమరపాలనమును నిరూపించు రాజీనామా పత్రికయును — ఈ మూడును ముక్యాలిపేటస్థమై ఆస్ట్రియా హంగేరి సామ్రాజ్య పాలనానిర్వాహకత్వమున కాధారభూతము లయి నిలుచున్నవి.

ఆంగ్లేయవిజయప్రార్థనము

[illegible]రాల వేంకటాద్రిగారు

కృపికుని నస్త్రముల్ సుజను కీర్తినలెన్ గనుమాయుకుంపెంగెన్
సుమముగ నుంచునే సుగుణశోభితు సత్పరిపాలనంబు నా
ధిపుఁడుఁను జార్జి భూవరుఁడు దిగ్విజయంబొనరించు మిన్నులు స
ద్విషయుని శ్రీజనార్దనుని విష్ణుని నెప్పుడు భక్తిఁ గొల్చెదన్. 1


మ. మహిమాస్యంబు జనార్దనుండు సురసన్మాన్యుండు దేవుండు స
ద్విమలుం డో జార్జి నృపేంద్రు సద్ద్విజ యిలన్ విక్రోవ్స్పుతుండై వెలుం
గ దిగంతంబుగ ఖ్యాతిఖ్యాతి మగుడన్ గాన్పించఁగాఁ జేయుఁగాఁ
గవనంబున రిపుషమాంతులును గాఁడోయి మిక్కిలి గా
నదరుంగుండలు చేసి పాలించెను జేయున్ ద్రుత్ మాత్ర్యమన్ 2


చ. హాశుఁడుం దుష్టమదంగి హాల్మగము చేతను గిటకామలున్
సలిలిలి సాముఁ జచ్చు క్రియ నాశనమొంద రిపుక్షితీశ్వరుల్
కిలహాముసంపు జార్జినృపు ఖడ్గముచేతను శ్రీజనార్దనుం
డలఘుతరంబుగాను గనుమానృతి స్పష్టపు జేయుఁగాత్రుతన్. 3

శా. శ్రీరమ్యంబుగ లాపసన్నరముకన్ జోగ్వాద నెమ్మోముఁడై
మేరీరాణిని గూడి సంతసమునన్ మిత్త్రాళి యుప్పొంగఁగన్
భారంబుం జని యొంచ కీర్తృతిపన్ బాలించు జార్జిప్రభున్
గారుణ్యంబునఁ బ్రోవఁగాత భువిన్ గాశీశ్వరుండే యెదన్. 4

ఉ. హైందవరాజ్యలక్ష్మిఁ దగ నందినకుతూహలుఁ డౌచు జాయతో
నందముగాను హస్తిపురమందున గద్దియ నెక్కి మేలునే
రొందఁగఁ జేసినట్టి కడు యోగ్యుని జార్జిధరాధినాథు సా
నందునిఁ జేయుఁగాత దగ న్యాయమునన్ భగవంతుఁ డెప్పుడున్. 5


AMRUTAN


రష్యా
టర్కీ ఆసియా
స్మిర్నా



18
20
22
24
26
28
56
54
52
50
48
రష్యా
వార్సా
హంగరీ
బుడాపెస్టుకు

☞ ప్యాకింగు పోస్టేజి, వేరు.

సంస్కృతాంధ్ర గ్రంథములు

శ్రీమదాంధ్ర భారతము

(పద్యకావ్యము.)

వ్రాతప్రతుల సహాయమున సుప్రసిద్ధులగు పండితులు చిరకాలమునుండి సంపూర్ణ పరిశ్రమముతో బరిష్కరించుచున్నారు. భారతముద్రణ పూర్తికాంగానే ఎఱ్ఱాప్రెగ్గడ హరివంశమును ముద్రించెదము. కొన్నిప్రతులే ప్రకటింపఁబడును కావున వలయువారు త్వరలోనే మాకు తెలియచేయవలెను. ఆది, సభా, విరాట, ఉద్యోగ, శాంతి, అనుశాసనిక పర్వములు విడిగా దొరకును. గ్రంథము వాల్యూములుగా నుంచి కాలికో బైండు చేయఁబడి, మేలు కాగితములపై స్ఫుటముగ అచ్చొత్తింపఁబడుచున్నది.

ఆది, సభాపర్వములుగలసంపుటము.	1-కి రూ	1 12
ఆరణ్యపర్వము సంపుటము.		1 12
విరాటోద్యోగపర్వములుగల సంపుటము	,,	1 12
ఆదిపంచకము, ఒకటే సంపుటము	,,	5 0

తక్కినసంపుటములు అచ్చగుచున్నవి.

ఆంధ్ర భాగవతము

బమ్మెర పోతనామాత్యప్రణీతము ఇదివఱకు ముద్రితములైన ప్రతులకన్న అన్ని విధముల బాగుగ నున్నది. ప్రతి 1-కి ఖరీదు రూ. 3-0-0 [illegible] ప్రతి రెండువాల్యూములు ఖరీదు రూ. 5-8-0

మనుచరిత్ర, సటీక

చిన్నసైజున మేలు కాగితములపై చక్కఁగ ముద్రించియున్నాము. ఇందు శ్రీకృష్ణదేవరాయల యొక్కయు వావిళ్ళ. రామస్వామి శాస్త్రిగారియొక్కయు ప్రతిమలు గలవు. ప్రతి 1-కి రూ, 1-8-0

ఆంధ్రవచన భాగవతము

బ్రహ్మశ్రీ శతఘంటము. వేంకటరంగశాస్త్రి కృతము. 1-కి రూ. 6-8-0.

శ్రీగురుజాడ శ్రీరామమూర్తిగారి

కవి జీవితములు

ఇదివఱలో వెలువడిన యాంధ్రకవిజీవితములలో నెల్ల మొదటిది. ఇందు పూర్వకవుల గాథలు సమగ్రముగా వ్రాయఁబడుటయేగాక, ఆధునిక కవుల చరిత్రలుకూడ సమగ్రముగా వర్ణింపఁబడినవి. దీనిం జేరిన ముఖ్యకవుల చాయాచిత్రములు చిత్రపటములు ఈ పూర్వచరిత్రాంశములు ముఖ్యముగ దీని నొందును గానవచ్చు. రూ. 2-8-

శబ్దార్థ చంద్రిక

శ్రీ మహాకాళి సుబ్బారాయకృత అకారాది నిఘంటువు. పూర్వముద్రణములలోని లోపములెల్ల సవరించి లక్ష్మీనారాయణీయము శబ్దరత్నాకరము మొదలగు నిఘంటువులనుండి యపూర్వములగు పదముల జేర్చి రమ్యముగా ముద్రింపఁబడియున్నది.

రూ. 2-8-0

ఇవి మొదలుగాగల సంస్కృతాంధ్రగ్రంథములు అనేకములు మావద్ద దొరకును. క్యాటలాగులను కోరినవారికి పంపుదుము.

అనేకులు కోరుటచే మాఆదిసరస్వతీ నిలయ ముద్రాక్షరశాలను 69, ములయ పెరుమాళ్లువీధి, ఎస్ప్లనేడుకు చేర్చినారము.

ఇంగ్లీషు, తెనుగు, అరవము, అచ్చుపనులు చక్కఁగ చేసి యిచ్చెదము.

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండు సన్స్,

192, ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ.

జింటాన్

అద్భుతమైన టానిక్

అరోచక హారి




జింటాన్ అనునది యొక ప్రసిద్ధమైన యౌషధము. ఇది జీర్ణకోశమునకు గల్గు బాధలకు ముఖ్యముగ నుపయోగకరమై సర్వవిధ రోగములను నివర్తి జేయు శక్తిగలది.

ఇది నీ దిగువ కనుపరచబడిన ప్రసిద్ధికెక్కిన రాజ వైద్యులచే కనిపెట్టబడి మోరిష్టా కంపెనివారివల్ల శుద్ధమయిన ఓషధులచే జేయబడ్డది.

రాజవైద్యులగు ప్రొఫసర్ నోరిహిరోషిగావా ఎం. డి. గారివల్లనున్ను ప్రొఫసర్ జెంజిరో ఇనౌయి, గారివల్లనున్ను తయారు చేయబడి వాటి మాహాత్మ్యమును జపానుదేశపు రాజుగారి సైన్యమునకు సర్జన్ ఇనిస్పెక్టర్ జనరల్ గారైన బారన్ జె. మాట్సుమొటో ఎం. డి. గారివల్లనున్ను, ఓడయాత్ర సైనికులకు సర్జన్ ఇనిస్పెక్టరు జనరల్ టి. మిటాముగారివల్లనున్ను పరీక్షింపబడి శ్లాఘింపబడ్డది.

జీర్ణశక్తిని వృద్ధిచేయుటలో నిది అసమానమయిన ద్రవ్యమగది. జీర్ణకోశము ముఖ్యముగ బలహీనమయి యుండినను, దాని స్వాభావమునకు నెట్టి దుర్గుణమును గల్గు జేయక ముఖ్యముగ నుపయోగకరమై యుండెను.

ఇందు జేరియుండు ఓషధుల పరిశుద్ధతచేత యీ యౌషధము సమస్త రోగములను నివర్తి చేయు శక్తి గలిగియున్నది. దీనినుపయోగించిన శ్వాసమునుండి వచ్చెడు దుర్గంధ వాయువులను పోగొట్టి మనోహరమయిన సువాసనను కలుగజేయును. దీనియందు సువాసన యుండుటబట్టి పొగాకు సారాయి మొదలగువాటి యొక్క దుర్వాసనలను వెలిపుచ్చనివ్వదు.



ఇదిగాక నాదములను శుద్ధిపరచుటవలన మహాసభలయందు అనాయాసముగా ప్రసంగించుటకును, పాటకులు ఉపయోగించిన సాధనస్వరము శారీరశుద్ధిని కలుగజేయును.

30 మాత్రలు గలిగిన పొట్లముయొక్క ధర		0-1-6
65	,, ,, ,,	0-3-0
195	,, చిన్న మెటల్ డబ్బి సహా	0-8-0
455	,, మంచి అందమైన మెటలు డబ్బి	1-0-0

సోల్ ఏజంటు:—ఎస్, వైద్యా అండ్ కంపెని,
33 నైనియప్ప నాయకన్ వీధి, మదరాసు.

మరియు:—గంధులు, తలనూనెలు, సువాసన ద్రవ్యములు మొదలగునవి తయారు చేయునట్టి ఎలెంబిక్ కెమికల్ వర్క్సుకంపెని లిమిటెడ్ వారికిన్ని,

2. ప్రొఫెసరు గజ్జెర్సు, చవుకయగు గృహోపయోగ ఔషధము. టానిక్ ఫర్మసి గిరిగాం బొంబాయి వారికిన్ని,
3. డోంగ్రేగారి బాలామృతమునకున్ను,
4. బెలుమారుగారి నొప్పులమందునకున్ను సోల్ ఏజెంట్లు:—
5. ఇత్తడిమైన పువత్తుల స్టేండులు తయారుచేయుదురు.

మీరు సౌఖ్యమును, ధనమును, కోరుదురేని

వైద్యవిద్య లేక ప్రాణవిక్రేతము

అను 144 పుటలుగల పుస్తకమును చదువుడు

మీ యింటివద్దనే కర్చులులేక పోస్టేజి ఖర్చులుకూడ లేక మీకు యిప్పించుచున్నట్లయినను తీసుకొనుటకు యిష్టములేదా ?

రాజవైద్య నారాయణజీ కేశవజీ వారికి నేడే ఒక పుస్తకమునకు వ్రాయుడు

20 చీనాబజార్ రోడ్, మద్రాస్.

పోలిక సెంటులను కొని మోసపోకుడు.

పురాతనమైన, మిక్కిలి ప్రసిద్ధిచెందిన అందరిచేత అంగీకరింపబడిన దీర్ఘకాలము వరకు సువాసన యివ్వగల సెంటు మన

ఓటోమోహిని (రిజిష్టర్డు)


ఒకటేరకం. ఈ అత్తరుయొక్క సువాసన నాలుగు రోజుల వరకుండును. ఎవ్వరైనను దీనిని పోలినదని నిరూపించు వారికి 100 రూపాయలు బహుమతి యివ్వబడును.

వెల, ½ అవున్సు బాటిల్ రూ.	2	0	0	1 డ్రాము బాటిల్ రూ.	0	12	0
½ డ్రాము బాటిల్	0	8	0	1 డజన్ కార్డ్లు	0	12	0

ఉత్తమ ఔషధయుక్తమైన సువాసన మాత్రలు. ఇంటియందును ప్రయాణమందును అవశ్యమైనవి.

ఎల్లప్పుడు **శేసింతాను.** వాడుడు

ఆరోగ్యమునిచ్చు నమ్మదగిన, మంచి పూతగలిగిన తాంబూల రంజని.



గుణములు:—తలనొప్పి, వమనము, పైత్యబాధలు, కఫసంబంధమైన దగ్గు మున్నగు వ్యాధులకు వజ్రాయుధము. మనసునకు ఉల్లాసము, మెదడునకు జ్ఞాపకశక్తిని, శరీరమునకు బలమును, నోటికి సువాసనయు గలిగించును ఆరోగ్యమును పొందును.

ఒక తేప వాడిన ఎల్లప్పుడును వాడెదరు:—80 మాత్రల సుందరమైన డబ్బి 0—4—0

95 మాత్రల పాకెట్టు	0—1—0	100	,,	సుందరమైన డబ్బి	0—4—6
200 ,,	పాకెట్టు	0—7—0	200	,,	సుందరమైన డబ్బి	0—9—0
550 ,,	మూను పెట్టె	1—0—0	1200	,,	సుందరమైన పెట్టె	2—0—0

నాగరికత ! ఆశ్చర్యములలో ఆశ్చర్యము

కారొనేషన్ సోపు.



ఇది దేహమునందు అనావశ్యమైన స్థలముల యందుండు రోమములను కత్తిలేక తీసివేయుటకున్ను, చర్మమునకు గాయము మొదలైనవి కలుగ చేయక తీసివేయుటకున్ను ఒక క్రొత్తసోపు. సమయ సహాయమును కోరుట అనావశ్యకము. మిక్కిలి సులభము! మిక్కిలి సొగసు ! మిక్కిలి సరసము!!!

దీనిని వుపయోగించు విధానము సోపుపెట్టె యందుంచిన కాగితములో చూడవచ్చును.

3 సోపులు వుండు పెట్టె 1-కి రూ 1-0-0 సోపు 1-కి రూ 0-6-0

అన్ని చోట్లను మాకు యేజంట్లు కావలయును. మొత్తముగా కొను వ్యాపారస్థులకు మంచి కమీషన్ దొరుకును,

షా భగవాన్‌దాస్ చూనిలాల్ అండు కంపెని.,

177 చీనాబజార్, మదరాస్.

సిద్ధౌషధము ! దివ్యామృతము !

ఆనందనిధి

సకలజనులకు సాధారణముగాగలుగు వీర్యనష్టకారణములను, తత్పరిహారమును సాంగోపాంగముగ నెఱింగిన వైదిక పండితులకడ నౌషధముల బుచ్చుకొనినచే గాని, దేహపుష్టిని వీర్యవృద్ధిని ఆనందాతిశయమును ప్రజలు పొందరనుట యెల్లరెఱింగినదియే. అభిని మొదలగు లాహిరిపదార్థములఁగలిపి మందుల జేసియిచ్చెడివారు లోకంబున గలరు. అట్టిమందులచే తత్కాల మేదోయొక విధంబగు మనస్సంతసంబు గలిగినను వెనుక దాని చేగలుగు చెడుగులకు మేరలేదు. కావున నట్టి మందులను బుచ్చుకొని తీరని దుఃఖములకు లోనుగాకుండుటకై హెచ్చరించెదము.



పూర్వకాలమున మనవారలు కందమూలముల భుజించుచుండినందున వారలందఱును చాలకాలము బ్రతుకువారలుగను బలశాలురగ నుండిరి. అపుడేగాక యిప్పటివారగు ఇటలీ దేశస్థులలో ననేకులు, “కందమూలముల భుజించుటచే దేహము బలపడుచున్నది. వీర్యము వృద్ధియగుచున్నది. దానిచే వ్యాధులధికముగా రాదు. బలమైన పుత్రులు పుట్టుదురు. ఆ బిడ్డలకును, తీట గజ్జి కురుపులు, అల్పాయువు మొదలగు దుర్గుణము లడుగంటును. ప్రాణులును చిరజీవులై యుందురు” అని చెప్పెదరు. అట్లగుటచే వనమూలికలు చేరిన మందుల సేవించుట యుత్తమోత్తమ మార్గము.

అట్లగుటచే మేమిపుడు మూలికల చేరికచే “ఆనందనిధి” యను మాత్రలచేసి తక్కువవెల కిచ్చుచున్నాము. ఈ యానందనిధి యానందనిధియే యని సేవించు ప్రతివారును వెనుదీయక చెప్పగలరు. ఈ మాత్రలను సేవింపవలసినవార లెవరనిన:—

(1) యౌవనవంతులైనను బలహీనులు, (2) గణకాశ, మశూచి మొదలగు రోగములచే చిక్కిన దేహము గలవారు, (3) చదువునందే తమ కాలమును వినియోగింపుచుండుటచే కపాలమునకు ఉష్ణమెక్కి జ్ఞాపకశక్తిలేని వారలు (4) స్వప్నస్ఖలనము గలవారలు (5) మనోనిబ్బరము లేక రోగములపాలయిన వారలు (6) కన్నమందులు తిని యుష్ణాధిక్యముచే నిస్సారులయినవారు (7) దేహమునకు బలమెక్కించి యోగాదులభ్యసింప గోరువారు.

ఈమాత్రలలు పురుషును మాత్రమెగాక స్త్రీలును నిర్భయముగ నుపయోగింపనగును, ఈ మాత్రలింతమాత్రమేగాక, యెన్నిమందులు తినినను పోని ఒంటితలనొప్పిని తెప్పున మాన్పును. అటుల మాన్పుటకు గారణమేదియనిన:— విషయాసక్తులగువారికి తలయందు నొకవిధమైన పోటునునరముల యీడ్పును సోమరితనమును, బలహీనమును గలుగును. ముఖమువాడును. ఈ దుర్గుణము లన్నిటిని ఆనందనిధిమాత్రలు పోగొట్టుటయే. కావున నందఱును ఈమాత్రలను సేవించి మహానందము నందుదురనియే తక్కువవెల నుంచియున్నాము. 48 మాత్రలుగల బుడ్డి 1 టి వెల 1-0-0 పోస్టేజి 0-3-0.

మంచిసమయము ! వేనవేలు ఖర్చుబడినవి !! వెనుక దొరకవు !!! ఈపంచలు కొనువారికి, పంచ 1-కి అత్తరు లేర్పాటము. కోర్వని కోదండ్రప్రలాపము అను గ్రంధమొకటి ఇనాము.

మేలైన జపాను పట్టు పంచలు



వాచకులారా! శృంగారమున్ను నాగరికతయున్నుగల పట్టుపంచలు పండుగ దినముల ఆనందముకొరకు తెప్పించి విక్రయించినది పోగా మిగత కొద్ది పంచెలుమాత్రమే యున్నది. ఇందులో ఎరుపు పచ్చ ఆకుపచ్చ, రోజా, మేఘవర్ణం ఇత్యాదిరంగులుగలవి, శ్లాఘనీయమైనవి, త్వరపడుడు.

5¼ మూరనిడివిన్ని 2¼మూర వెడల్పుగల పట్టుపంచె1కి 2-0-0

పంచ 1-కి తపాల ఖర్చులు 0-4-0

డిటో రెండు పంచలు కొనువారికి తపాలఖర్చులు ఇనాం.

ధనలక్ష్మీకంపెని, 6. వెంకటేశ మేస్త్రీవీధి, సాహుకారుపేట, మద్రాసు.

కప్పుమందు



ఇది ద్రవ రూపమున నుండును. దీని యందు గొంచెమెత్తి పూసినచెర సిన వెంట్రుకలు నలుపగును. రెండు మూడు మందులు పూయవలయునను శ్రమయుందు లేదు. ఒక్కటేమందే. దీనినుపయోగించిన వెనుక ముఖమునకు నూతనమైన కాంతియు వశీకరమును కల్గుట చేత వృద్ధులును యవ్వనరూపమున నుందురు. గవర్నమెంటు ఉద్యోగస్థులకులను ఇతరులకు నిది యమూల్యమైనది. దీనిని పూయుటచే దేహమున కెట్టియాపదను కలిగింపదు.

సీసా 1-టికి వెల	1—0—0
పోస్టేజి	0—3—0

సన్నిపాత తైలము

యవ్వన పురుషులు కొందఱు మోహాంధులై అభ్యంగనము క్షౌరము చేసికొను దినములందును. జాగ్రతమెయి నంచె కుండుటచే



దేహబలము తగ్గనుతగ్గను జన్నిరోగము ప్రాప్తించును అట్టి జన్నులు, ఈ తైలమున స్నానము చేసిన పటాపంచలగును. ఇంతే గాదు. జ్వరము వదలినవారు ఈ తైలముచే నధిక లాభము నందగలరు. విద్యా ధనులొక్కరొక్కరును దీనిని వాలాయముగ నుపయోగించుటచే నష్టములు తలత్రిప్పుకనులు మంట సోమరితనము మొదలగు వానిని జిక్కరు దీనినే తైలామృతమని వ్యవహరింతురు. ప్రతి యింటి యందు దీనిని మంచి నూనెకు బదులు స్నానము చేయునప్పుడంతయు నీతైలము నుపయోగించు చుండినయెడల నెట్టి వ్యాధులు రావని చెప్పనగును.

15 తులముల టిన్ను 1-టికి వెల రుప	1—0—0
పోస్టేజి	0—3—0

వాజీకరణ లేహ్యము



దేహపోషణకు దగిన లేహ్యములయందు నిది మిక్కుటమైనది. ఎట్టి కారణముల చేత దేహ దార్ఢ్యమును బోగొట్టి కొనినను ఎప్పటి వలె నాపలత్వము గలుగుటకు నీ లేహ్య సేవనమే ప్రధానము ఈ లేహ్యము విశేషముగా కేరళ దేశస్థులచే వాడబడుచున్నది. ఈ లేహ్యమును సేవించుటచే వాయువు లన్నియు, తల త్రిప్పు, నీరూరుట పసరు పడుట, ఓకరింత మొదలగునవియు, కాళ్లుసేతుల నలుపులు మేహములు, రొమ్మునొప్పి, సెగరోగములు మొదలగుభయంకర వ్యాధులు పోవును ఈ లేహ్యమును మండలము రోజులు సేవించిన యెడల వృద్ధ చిహ్నముల బోగొట్టి యమితానందమును గల్పించును. వాన కాలము మంచు కాలము చలికాలముల యందును ఈ లేహ్యమును దిన్న వారలకు వణుకుండదు అనగా నధిక బలము గలుగునని యభిప్రాయము.

24 తులములు లేక ఒకసేరు లేహ్యము వెల	2—0—0
పోస్టేజి.	0—4—0

రెండు సేర్లు ఒక్కటే తడవ తీసిన పోస్టేజి ఉచితము.

దారుఢ్యప్రద ద్రావకము

ధాతువృద్ధికి సేవింపదగిన లోహము ఇనుము. ఇనుము తిన్నవారికి నఱపు రాదు ముసలితనము లేదని అగస్త్యాదులు వచించియున్నారు. వీనిని సేవించుటచే మునుపుండిన బలముకన్న విశేష బలము వచ్చుననుటకు తూచుకొని పరీక్షింపవచ్చును. ఈ ద్రావకమును తీసి సేవించి గుణముల గ్రహింపుడు.

ద్రావక సేవనముచేగలుగు గుణములు.

1, ఉష్ణముచే రాలెడి వెంట్రుకలు పెరుగును. , కాలిచేతులు కండ్లమంటలు పోవును 3, ముఖమునకు తేజస్సు నిచ్చును. 4, వాతమును ఉష్ణమును పోగొట్టును. 5, కాళ్లు సేతుల దుర్బలమునణచి నొప్పులను పోగొట్టి బలము నిచ్చును 6, ఆకలికిని జీర్ణశక్తిని కలిగించును 7, సడలిననరముల బలిష్ఠముగ జేయును, 8, పచ్చకామిలా, పాండువు, గుల్మము, కాళ్లుచేతులు వాపు, గుండె నొప్పికలవారు 8 రోజులు సేవించినజాలును.

(అర్థమండలం) 20రోజులకువచ్చు ద్రావకం	సీసా 1-కి	1-4-0
(ఒకమండలం) 40 రోజులకువచ్చు ద్రావకం	సీసా 1-కి	2-0-0

మా కంపెనీ యందుండు ఏ సామానులు తీసినను పోస్టు ఖర్చులు తీయువారే భరింపవలయును.

చిరునామా:-ధనలక్ష్మి అండుకో. నెం 6, వెంకటేశ మేస్త్రీవీధి. మద్రాసు.

